~~2246~~

B 177

W,L. 4418
35HLR

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

W,14418 7484
35H1R
Rao, V Lakshman.
Andhra empire.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

W.1.4418
35H1R

7484

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY.
Jangamwadi Math, VARANASI.
Acc. No.............

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ బాలవిజ్ఞానమండలీ గ్రంథమాలా ప్రచురణములు

ద్వితీయ కుసుమము

ఆంధ్ర మహా సామ్రాజ్యము

రచయిత

మహారాజశ్రీ లేటు పురాతత్త్వవిశారద ప్రొఫెసర్,

నడింపల్లి జగన్నాథరావు పంతులుగారు

శ్రీ రామా బుక్ డిపో
బుక్ సెల్లర్స్ అండ్ పబ్లిషర్స్
సికింద్రాబాదు (ప్రకాశకులు)

వి. లక్ష్మణరావు గుంటూరు

Rights Reserved

ఫెదర్ వెయిట్ క్యాలికో బౌండు	రు. 4—0—0
రఫ్ - క్యాలికో బౌండు	రు. 3—0—0
రఫ్ - పేపరు బౌండు	రు. 2—0—0

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ బాలవిజ్ఞానమండలీ గ్రంథమాల, గుంటూరు.

స్థాపితము 2-4-1941

W.3.4498
35H1R

మహారాజపోషకులు

1. శ్రీమత్ మహారాజరాజశ్రీ రేట్ సీతారామభూపాల్ వారు,
గద్వాలసంస్థానాధిపతి, గద్వాల.
2. శ్రీ రాజా రేట్ రామచంద్రరావు బాప్ వారు,
దోమకొండసంస్థానాధిపతి, దోమకొండ.
3. [illegible] చంద్రా రెడ్డిగారు,
[illegible], బ్యాంకర్, నిడదవోలు.

SHRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7484

1. మ. రా. రా. శ్రీ రాజా మానూరు వెంకటశేషాచలపతిరావుపంతులు గారు,
యం. ఏ, బార్-ఎట్-లా, సబ్ జడ్జి, కాకినాడ.
2. ,, సర్. వేపా రామేశంపంతులుగారు, కె. టి.
మదరాస్ హైకోర్టు న్యాయాధిపతి, రిటైర్డు.
3. ,, మొరుపల్లి వేంకటకృష్ణారావుపంతులు గారు, యం. ఏ.,
ఎం. యస్. సి.
మైసూరు గవర్నమెంటు ఇంజనీయరింగ్ సర్వీస్.
4. శ్రీ రాజా రాఘవరాజు ఎర్రంరాజు గారు, జమీందారు, నూగూరు ఎస్టేటు.
5. మ. రా. రా. శ్రీ నాళ్ళచెర్వు మాధవరావుపంతులు గారు, బి. ఏ.,
ఏజంటు, ఆంధ్రబ్యాంకు.
6. ,, శ్రీ రాజా కుందూరు వెంకటలక్ష్మీకాంతరావు బహద్దరువారు
జమీందారు, సూర్యాపేట.
7. ,, శ్రీ మానూరు జానకీరావుగారు, ల్యాండ్ లార్డు, గుంటూరు.
8. ,, శ్రీ ఈదర వెంకటాద్రివుపంతులు గారు, ఏలూరు.
9. ,, శ్రీ రాజా మానూరు వెంకట పాపకాలునరసింహ
రావుపంతులు గారు.
ఇంజనీయర్, అండ్ మానేజర్, సిటిరేడియోకంపెనీ, గుంటూరు.
10. ,, శ్రీ రాజా నాయని వేంకటరంగారావు బహద్దరువారు,
మునగాల రాజా గారు, హైదరాబాద్.
11. ,, శ్రీ మురుసుపల్లి నరసింహారావుపంతులు గారు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

12. మ. రా. రా. శ్రీ మాధవపెద్ది కాళిదాసుగారు, వకీలు, బాపట్ల.
13. ,, శ్రీ వెలగపూడి సుబ్బారావుపంతులుగారు, వకీలు, బాపట్ల.
14. ,, నడింపల్లి వేంకట హనుమంతరావుపంతులుగారు, వకీలు, నర్సారావుపేట.
15. ,, అన్నంరాజు సీతాపతిరావుపంతులుగారు, అడ్వకేటు, గుంటూరు.
16. ,, పురాతత్వవిశారద ప్రొఫెసర్ లేటు నడింపల్లి జగన్నాథరావుపంతులుగారు, వకీలు, నరసారావుపేట.
17. ,, లేటు రాజా మానూరు వేంకటశేషాచలపతిరావుగారి భార్య లేటు వెంకటరాయమ్మారావువారు, పొలిటికల్ పెన్షనర్, గుంటూరు,
18. ,, లేటు పేరినారాయణమూర్తిగారు, వకీలు, మైలాపూరు.
19. ,, వి. గోపాలశర్మగారు, పాటూసింగారం, నైజాంస్టేటు.
20. ,, ఏ. యస్. కృష్ణమూర్తిగారు, పొగాకు ఎక్స్‌పోర్టర్, [గుంటూరు.
21. ,, కోతే నారాయణరావుపంతులుగారు, ఎస్టాబ్లిషర్, బ్యాంకర్, మర్చెంటు, గుంటూరు.
22. ,, పత్రి శ్రీనివాసరావుపంతులుగారు, అగ్రహారందారు, [గుంటూరు.
23. ,, జీవనిగ నరసింహంపంతులుగారు, రిటైర్డ్ పి. డబ్ల్యూ. డి. ఓవర్‌సీయరు, గుంటూరు.
24. ,, గోపరాజు పూర్ణయ్యపంతులుగారు, ఈనాందారు, గుంటూరు.
25. ,, డాక్టరు. మందపాటి సత్యనారాయణపంతులుగారు, యం. బి. బి. యస్. గుంటూరు.
26. ,, కొంపల్లి కోటేశ్వరరావుపంతులుగారు, కంట్రాక్టర్, గుంటూరు.
27. ,, చిలంకూరి కోటిరత్నం, ఉప్పాపురపు లింగయ్యగార్లు, మర్చెంట్సు, కమీషన్ ఏజంట్లు, గుంటూరు.
28. ,, రేకపల్లి చినవెంకటప్పయ్య సన్సువారు, కమీషన్ ఏజంట్సు,
29. ,, అధరాపురపు కృష్ణారావు సన్సువారు, [గుంటూరు. ల్యాండుహోల్డర్స్, పొన్నూరు.
30. ,, నాదుమంచి వెంకటేశ్వర్లుగారు, మర్చెంటు, బెజవాడ.
31. ,, పులికొండ వెంకటకృష్ణయ్యగారు, రైస్‌మర్చెంటు,
32. ,, [illegible] గారు, ఈనాందారు,
33. ,, మురుసుపల్లి తిరుపతిరావుపంతులుగారు, [గుంటూరు.
[illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

34. మ. రా. రా. శ్రీ తాటికోల భీమారావుపంతులు గారు,
అగ్రిహారందారు, మర్చంటు, గుంటూరు.

35. ,, సాబాదా నారాయణరావుపంతులు గారు,
ఈనాందారు, ఇంజనీయరింగ్ సర్వీస్, గుంటూరు.

36. ,, శేటు పంకమామిడి వ్యాసప్రసాదరావు గారు,
ల్యాండుహోల్డరు, గుంటూరు,

37. ,, శేటు అఘరాపురపు హయగ్రీవరావుపంతులు గారు,
ల్యాండులార్డు, గుండుగొలను.

38. ,, చింతలపాటి లక్ష్మీనారాయణగారు, ప్రొప్రైటరు,
శ్రీ ఆయుర్వేదనిలయం, తెనాలి.

39. ,, కిడాంబి క్రిష్ణామ్మాళ్ వారు శేటు వేదాద్రి వెంకట
లక్ష్మీనరసింహాచార్యులవారి భార్య, గుంటూరు.

40. ,, రాజా మానూరు వేంకటజానకిరావుపంతులు గారు,
బి. ఏ., బి. ఎల్,
పొలిటికల్ పెన్షనర్, గుంటూరు.

41. ,, అఘరాపురపు లక్ష్మీనారాయణగారు,
మర్చంటు, గుంటూరు.

42. ,, శేటు మురుసుపల్లి రామలక్ష్మీబాయమ్మగారు,
అగ్రిహారందారు, వినుకొండ.

43, ,, (శైత్యేకంట్రాక్టరు) శేటు కొండా సుబ్బారాయుడు
గారి భార్య రంగనాయకమ్మగారు, తెనాలి.

44. ,, రాజా మానూరు వెంకటశేషశయనరావు అండు బ్రదర్సు,
పొలిటికల్ పెన్షనర్సు, గుంటూరు.

45. ,, యం. రామకృష్ణరావు, ల్యాండులార్డు, నందివెలుగు.

46. ,, అనిశెట్టి కోటిలింగంగారు, మర్చంటు అండ్ మునిసిపల్
కవున్సిలర్, నర్సారావుపేట.

47. ,, ఏశా ఆంజనేయులు గారు, టొబాకో మర్చంటు,
గుంటూరు.

వి. లక్ష్మణరావు,

రిప్రజంటేటివ్

శ్రీ [illegible] గుంటూరు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తొలిపలుకు

రసగ్రహణైక పారీణులార!

ఆంధ్రమహాసామ్రాజ్యమను నా యీ గ్రంథమును వృత్త్యంతరలగ్నమానసుండనయి యూపిరిదిప్పుకొనుటకుం గూడ నవకాశములేని స్థితియందుండియుం బ్రాచీనార్వాచీన చారిత్రకగ్రంథ పరిశోధనమునం దనురక్తుండ నగుటచే వ్యయ ప్రయాసలకు లోనయి మన్మనోభీష్టముందీర్ప నేఁటికవకాశ మొదవినందులకుం బరమేశ్వరున కనేకవందనముల నాచరించు చున్నాఁడను.

ఆంధ్రమహాజనులు నా యీ పరిశ్రమను సార్థకమొన ర్చిరేని ధన్యుఁడనయ్యెదనని మనవిచేయుచు విమర్శాదర్శకు లును— విమర్శకాగ్రేసరులును— నగు బుద్ధిమదగ్రగణ్యు లిందలి దోషములనెన్నక గుణమున్నచో గ్రహించి క్షీరోదక న్యాయమున మెలంగుదురని కోరుచున్నాఁడను.

నరసరావుపేఁట
(గుంటూరు మండలము)
9—12—34.

సుధీ విధేయుఁడు.
పురాతత్త్వ విశారద, ప్రొఫెసర్,
నడింపల్లి జగన్నాథరావు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఓం.

శ్రీమత్సౌభాగ్య విద్యేశ్వరీదేవతాయైనమః.

మ॥ చతురాస్యుండనుపేరు సార్థకముగా జాతుర్య మొప్పం,బురా
కృత కర్మానుగతప్రచారమగు చక్కం జేసి భూతాళి, బ్ర
స్తుతి పాత్రుండు,చరిత్ర కారవరుఁడన్,సుశ్లోకముంగొన్న వా
క్పతి, సమ్యక్కృతి, మత్కృతిన్, మనుచుతం గారుణ్య
వారాశియై॥ 1

మ॥ మనుజారాతిఘటశ్రేవుండు, జగముల్ భ్రమింపగా నిర్దయం
బనిగాఁగోరఁదలంప, వానితలఁపున్ భంగంబుఁగావించి, ని
ద్రనుగోరించి, జగంబుమంచిన, కృపాధౌరేయ,మజ్జిహ్వ,నా
త్మనుఁబాణిన్వసియింపఁగొల్చెద సముద్యద్భక్తివాగంబికన్

చ॥ ఒకటిపవల్, నిశల్ మఱియు నొక్కటిసేయఁగఁ జాలునేత్ర
ముల్
సకలదిగీశ్వరా భయదశస్తములైన సుహస్తముల్, జగ
న్నికరపవిత్రదాన చణనిర్ఝరిణీజన కాంఘ్రులొప్ప, న
ప్రకటితమూర్తి, విఘ్నుఁడనపాయశుభస్థితి,నాకుగూర్చుతన్

ఉ. ఏయమలేని మందిర మదెంతటిదైనను బాడుబోను, వి
ద్యాయుతుఁడౌ మహాత్మకుఁడునైనను నేయమ పాపిపుఁ
గోరు, ద
చ్ఛీప్రియయువతీమణిన్, గలశసింధుసుతాగ్రణినిన్ భజింతు,నా
ప్యాయన మొప్ప,నన్నహరహంబుఁ గటాక్షసువీక్షఁజూడగన్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మ॥ ధననాథుండు, ధరాధినాయకుఁడు, మిత్రశ్రేష్ఠులై యొప్ప, న
క్కనకాద్రీంద్రము, రాజితాచలము, వీఁకన్ విల్లుగా నిల్లుగా
దనకున్ గల్గినదానికిన్ ఫలము, భక్తవ్రాతసంరక్షణం
బునఁ జూపించుమహేశ్వరుండు, శివుఁడెప్డున్, నన్ను
రక్షించుతన్. 5

సీ॥ శక్తిత్రయైక ప్రశస్తరూపిణియయ్యు
దానొకశక్తిగాఁ దనరుదేవి,
నిగ్రహానుగ్రహ నిరుపమాధ్యాత్వంబు
నందియు, నొకవృత్తినమరుదేవి,
సర్వసమత్వ ప్రశాంతసుస్వాంతయై,
స్వమతరక్షాదీక్షఁదనరుదేవి,
సకలచరాచర ప్రకటనామాత్మయై,
యేకనామనిరూఢి నెసఁగుదేవి,
భక్తహృదయైకసంచార, ప్రబలసార,
హ్రీం మహాబీజనిలయ, దుర్వృత్తవిలయ,
మామకేష్టాప్తి రాణింపమనుచుఁ గాత,
బ్రీతి, శ్రీరాజరాజేశ్వరీ సవిత్రి. 6

ఉ॥ వేలుపుఁ బెద్దలేయెవని "విఘ్నహరాయ! కళాధిపాయ! లో
కాళినుతాయ! దేవతిలకాయ! నమోస్తు"ని కొల్తురాతనిన్
బ్రీలనిభక్తి భావమున, విఘ్నపతిన్ భజియింతు, విఘ్నముల్
వ్రాలకయుండమత్కృతినిరంతరముంగృపఁజూచుకాంక్షనై.

శా॥ హిందూదేశచరిత్రమాంధ్రమునసెంతేనాంధ్రమర్త్యాళి, య
స్పందానూనసుభక్తిపూర్వకముగాఁ బ్రార్థింపఁగన్ వ్రాసియూ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నందంబయ్యమరాధినాయకుఁడు పొందంగన్, సుధర్మాసభన్
మం దేహారిగ వెల్గు, లక్ష్మణసుధీమాన్యుం బ్రశంసించెదన్.

చం॥ అలఘుగతిం 'జరిత్రచతురానన' యన్ బిరుదంబొసంగు నాం
ధ్రులచరితంబు వ్రాసి, యితరుల్ సరియౌ తని కెట్టులన్న ని
స్తులయశమందినట్టి, బుధతోషకరున్, చిలుకూరివంశ్యు, ను
జ్జ్వలగుణు, వీరభద్రబుధవర్యుని నార్యుఁ బ్రశస్తుఁ బల్కెదన్.

మ॥ సరసుండాప్తుఁడు నాకు, నాంధ్రుల మహాసామ్రాజ్యమున్నా
వలెన్,
విరచింపన్ సమకట్టినట్టి సుగుణిన్, వేనూర్లు గావ్యాసముల్
పరులాత్మీయులు మెచ్చ వ్రాసెడు, సుధీభాస్వంతునిన్, సోమశే
ఖరశర్మం దలఁపోయ నాకగు నహంకారంబు లేకున్కినిన్.

మ॥ పిననాఁడే జనయిత్రి స్వర్గమునకున్ వోఁ జేయ మన్మాతగ
ల్గనిలోపం బిసుమంత నెమ్మదులనుం గానంగరానీక, మ
జ్జనకున్ మూఁగురమ్ము సోదరులనిచ్చల్ వెంచు వేంకాంబ, మ
జ్జనకాంబన్, స్మరియించి ధన్యతమముం జల్పంగ నౌ జన్మమున్

మ॥ అతిబాల్యంబుననుండియున్ జరితవ్రాయన్నాకు బ్రోత్సా
హియై
మతిమంతుం బొనరించు మాతులు ననామాన్యప్రబోధున్,
యశోం
చితునిన్, వేంకటకృష్ణశర్మ యుతునిం, జిల్లావ్వాయు, న్నేఁగృత
జ్ఞతమై, సంస్తుతిసేతు, స్వర్గనిలయున్ సమ్యక్కవిత్వోవేదయున్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సీ॥ ఎవ్వానికులకర్త, యీడితగుణరాశి
కౌండిన్యనామ కోద్దండతపసి
ఎవనిపితామహుఁ డిద్ధయశోవర్తి
పట్టాభిరామ ధీభవనమూర్తి
ఎవ్వానిజనకుండ హీనతేజశ్శాలి
సౌమిత్రి నామక సత్యశీలి
ఎవ్వానికులకాంత పృథుదయాసుస్వాంత
సీతరామమ్మసుశ్రీనిశాంత

ఆతఁడు కవీంద్ర బుధభాంధవామరాగ
కల్పుఁ డతితరసిద్ధ సంకల్పబుద్ధి
వైద్య విద్యాధురీణుండు, సద్యశుండు,
వేంకటప్పాఖ్యుఁ డగు పిత, వేడ్కఁగొలుతు.

మ॥ గురుఁడున్ దైవముఁ దండ్రిగా, బుధులు పేర్కొంటన్, వినం
గల్గుటన్
వరకాశ్యాదిక పుణ్యతీర్థములఁ దీర్పంగం బిత్రృణంబుఁగొం
దలు, నేనంతకు హెచ్చుగాఁ దగు చరిత్రగ్రంథనాథత్వమి
చ్చి, రహిందో్రియ బిత్రృణ, మీచరితకుం జేతుం బతిన్
మత్పితన్

సీ॥ మండలేశ్వరు కార్యమందిరంబునఁ గర్మ
సచివుఁడై జ్యేష్టాను జన్మివెలయ,
న్యాయవాదియుఁ గవియై యనవరతంబు
దండద్వితీయానుజుండు పరఁగ,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సోదరపుత్రికల్ నాదు పుత్రకుఁడును
నాంగ్లవిద్యఁ గృతార్థులగుచునుండ,
అల్లుంద్రు, సూతుంద్రు, నాత్మజుల్, కోడంద్రు
నతివిధేయత సంతసంబనుసరింప,

వీఁక సౌభాగ్య విద్యేశ్వరీకరుణను
న్యాయవాది సువృత్తిఁగో, నాకరంబుఁ
బట్టినవెలంది మహాలక్ష్మి భక్తిఁగొలువ
జగ, జగన్నాథరావనఁ దగెడు నేను. 15

గీ॥ షట్సహస్రాన్వయుండను, త్ర్యామ్సురుండ
నడిమిపల్లి సమాఖ్యోప నామకుండ;
గర్తమండల భాగభాగంబమైన,
నరసరాయని నగర మందిరమువాఁడ. 16

మ॥ చరితల్ వ్రాయుమటంచు మాతులుఁడు ప్రజ్ఞావల్లికాంకూర
ముల్
పరఁగంగాదగునాఁడె తెల్పె, మఱియు ప్రౌఢత్వముందల్పకే
చరితల్ సూడఁగ, వ్రాయఁగందివురు, నేచందంబులం
జూచినం
దరమౌనంతఁ, జరిత్ర వ్రాయుటకె స్వాంతంబొప్పి జాగొప్ప
మిన్. 17

మ॥ కలశక్తిన్ లిఖియించె, రక్తినయినంగాదంచు వాదింప క
గ్గలమౌసక్తిబుధుల్ గ్రహింతు,రితరుల్ కాదన్న నాకేమియాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధ్రుల సామ్రాజ్యము వ్రాసి, యాంధ్రుఁడను నేనుంగాన, నా
యాత్మనుం
గల విశ్వాసపుఁ జిహ్నమందునిది యింకన్ జంపునాకేటికిన్.

ఉ॥ నేరుపుసాలువారు, తమనేర్పునుగూర్పును బేర్పుజూపి, పెం
పారలిఖింపవచ్చుఁగద! యంపులకీయది యడ్డురాదుగా!
నేరమియున్నవీడఁదగు, నేరిమియున్న గ్రహింపఁగాఁదగున్,
వేరములేనిచిత్తముల వేత్తలుమెచ్చ శ్రమంబుతీరెడిన్. 19

గీ॥ గహనమున మార్గమురచింపఁ గడఁగనొకఁడు
శక్తిచాలమి నదికొనసాగకుండుఁ
గాని, పిదపటివారి కాకడఁకకొంత
సాయపడకుండఁ బోదను జాడఁగనుడు. 20

ఆ॥ వె॥ ఎఱుఁగునంతమాత్ర, స్ఫురియింపనగుమాత్ర
దెలివిగల్లుమాత్రఁ దేటపఱతు,
నధికబుద్ధిశాలురల తొల్లిటివి, దీని
నరసి పిదపఁబల్కు న్యాయమనుచు. 21

ఉ॥ కొందఱధిక్కరించెనని, కొందఱనైక్యము సూపెనంచు, డీ
కొందమటంచు నెమ్మదులకుంబురివెట్టియు, నమ్మఁగట్టి, న
న్నొందగులంగఁబూనక, కనుండఖిలంబును నానుపూర్విగాఁ
గుందఁగనీయఁబోకుఁ డనుగుంజెలికారముఁ గోరునన్నొగిన్.

గీ॥ అలసరస్వతి యొకముఖంబందులేదు
"కాపికాపి" యటన్న వాక్యమునువినరె!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గుణమ, యుండినమెచ్చుఁడు కొంచెమేని;
తెల్పుఁడీ లేదయేని నేదిగులుసెంద. 23

గీ॥ కృతి, జగస్తుతిపాత్రమై యతితరైక
కీర్తికరమైనఁగాకున్న, మూర్తి జగము
నకునుఁజూపిన యస్మజ్జనకున కంకి
తము నొసఁగితన్న తృప్తియెంతకునుఁజాలు॥ 24

క॥ అనుచు రసజ్ఞులకొకపరి
వినయమతి నమస్కృతులను వెలయించిముదం
బుననొక శుభలగ్నంబున
ననువుమెయిఁ రచనఁ బూననయ్యెన్నాకున్. 25

— గ్రంథకర్త.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అవతారిక.

దేశాభ్యుదయమునకు దేశచరిత్ర లావశ్యకములు. అయ్యవి దేశభాషలందుండు టత్యావశ్యకము. కాలచక్రి పరిభ్రమణము ననుసరించి యొకకాలంబున నవనవోన్మేషములతోఁ దనరారినవన్నియుఁ దరువాతికాలంబుల రూపఱినామ రూపక్రియలు దొల్లింటివలెలేక యొదిగియుండుటఁ బ్రకృతిస్వభావము. ప్రాచీనకాలమునఁ బ్రపంచచరిత్రయం దగ్రస్థానము వహించి విరాజిల్లిన సామ్రాజ్యములు నశించి నామరూప రహితంబులగుటయేగాక కాలప్రభావంబున విస్మృతిపథంబున నుండెనని ప్రాచీన ప్రపంచచరిత్రి నొక్కించుక సింహావలోకనము గావించినచోఁ దెలియకపోదు. అట్టివానిలో మన యాంధ్ర మహాసామ్రాజ్య మొకటియై యున్నది.

పూర్వ మాంధ్రు లొక ప్రత్యేక పరిపాలకపుఁ జెగవారుగనుండి భరతఖండమునం దొకభాగమును బరిపాలించియుండిరనిగాని, కాలక్రమమున దాదాపుగ భరతఖండము నంతయును లోఁబఱచుకొని యాంధ్రమహాసామ్రాజ్యము నెలకొల్పి పాటలీపుత్త్రిము (Patna) ను బ్రధానరాజధానిగఁ జేసికొని పరిపాలన సల్పియుండిరనిగాని చరిత్రి పరిశోధకులగు నే కొలఁదిమందికో తప్ప నితరుల కెవరికిని అనఁగాఁ బ్రజాసామాన్యమున కేరికిని నేటికింగూడఁ దెలియదనియే జెప్పనొప్పును. ఇచటి విద్యావిధానమునందును- దేశచరిత్రలఁ జదువు విద్యార్థులకు గ్రీసు, రోము,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంగ్లండు, యూరపు, అమెరికా మున్నగు దేశచరిత్రములఁ దెలుపునటుల మన హిందూదేశచరిత్రమును దెలుపుటలేదు. హిందూదేశచరిత్రను దెలుపునపుడేని నవీన చరిత్రాంశములఁ దెలుపునటులఁ బ్రాచీన చరిత్రాంశములఁ దెలుపుటలేదు. అందున నాంధ్రదేశముయొక్కయు, నాంధ్రులయొక్కయు, యథార్థచరిత్రమును బొత్తుగ నేర్పుటలేదనియే జెప్పనొప్పును. ఆకారణమున విశ్వకళాపరిషత్తులలో చారిత్రకపరీక్షలయం దుత్తీర్ణులయిన యాంధ్రులలోఁ బెక్కురకు నితరదేశచరిత్రలు సమగ్రముగఁ దెలియునటులఁ దమ మాతృదేశమగు నాంధ్రదేశముయొక్క యథార్థప్రాచీన చరిత్రము దెలియుటలేదనియే చెప్పఁ దగియున్నది.

ఇంతకుఁబూర్వ మాంధ్రులచరిత్రమును బ్రహ్మశ్రీ చరిత్ర చతురానన చిలుకూరి వీరభద్రరావుపంతులుగారును, హిందూదేశకథాసంగ్రహమును కొమర్రాజు వేంకటలక్ష్మణరావుపంతులుగారును, ఆంధ్రమునరచించి యాంధ్రభాషయందుఁ జారిత్రక పరిజ్ఞానమునకుఁదోడ్పడు సాధనాంతరములు, గ్రంథములు లేవను గొఱంతను గొంతవరకుఁదీరిచి యాంధ్రులయొక్కయు, నాంధ్రదేశముయొక్కయు, నాంధ్రభాషయొక్కయు, మన్ననలకుఁ బాత్రులయి శశ్వద్యశస్సును గడించియుండిరి. కాని యాంధ్రమహాసామ్రాజ్యమును బ్రతిష్ఠించి పరిపాలన సల్పిన యాంధ్రరాజన్యులపరిపాలనాది కాలనిర్ణయముగావించుపట్టున నిరాధారములగు నూహలచేఁ గాలనిర్ణయసిద్ధాంతములఁ గావించిన పాశ్చాత్య విద్వాంసులయొక్కయు, వారి యనుయాయుల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొక్కయు మార్గములనే యనుసరించి చారిత్రక కాలములఁ దెలియఁజేసియుండిరేగాని స్వతంత్ర పరిశోధనా విమర్శలఁ గావించి కాలనిర్ణయములఁ గావించినట్లు లగపడదు. బ్రహ్మశ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు ఆంధ్రమహాసామ్రాజ్య మను గ్రంథమునుఁ దెలుఁగుబాసను రచింపమొదలిడి కొంతవఱకు వ్యాసరూపమున భారతి యనుమాసపత్రికయందు బయల్వెఱచియుండిరి. శ్రీశర్మగారును అలెగ్జాండరు దండయాత్రాకాలమున భరతఖండమునఁ బ్రాచ్యదేశమును బరిపాలించుచుండినటుల గ్రీకురచయితలచేఁ బేర్కొనఁబడిన సాండ్రకొట్టసు (Sandra Cottas) మౌర్య వంశకర్తయగు చంద్రగుప్తుఁడే యని పాశ్చాత్యవిద్వాంసులు గావించినసిద్ధాంతములనే యాదర్శముగనిడుకొని కాలనిర్ణయాదులఁ జర్చించినట్లు లగపడెడిని. శ్రీశర్మగారు—

" ఆంధ్రరాజుల చరిత్రమంతయుఁ బెక్కుసందేహములతో నిండియున్నది. అందొకటి కాలనిర్ణయమునుగుఱించినది. ఆంధ్రరాజులరాజ్య పరిపాలనకాలము ఇంతవరకు సంతృప్తికరముగ నిర్ణయింపఁబడి యుండలేదు. అనేకులు అనేకవిధములయిన సిద్ధాంతములను జేసియున్నారు. కాని యవిఅన్నియు పునాదిదిట్టములేని కట్టడములవలె కూలిపోవుచున్నవి. కారణమేమన ఆయాసిద్ధాంతముల కాధారభూతములైన ప్రమాణములంత బలమైనవికాకపోవుటయే! ఆంధ్రసామ్రాజ్యచరిత్రమును వ్రాయుటకు మనకాధారములు చాలకొద్దిగనుండుటవలన ఊహలే యెక్కువగఁ జేయవలసివచ్చును. ఒక్కొకయూహ ఒక్కొకసిద్ధాంతము ఒక్కొక క్రొత్తప్రమాణముదొరకిన బడిపోవుచున్నది. అయినను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఉన్నయాధారములతోనే చరిత్రకారులెప్పటికప్పుడే యూహలనల్లి సిద్ధాంతములఁజేసి చరిత్రను నిర్మించుచున్నారు.*

అని చెప్పియున్నారు. ఇదివఱకీ యాంధ్రరాజన్యుల కాలనిర్ణయములనుగుఱించి పాశ్చాత్యవిద్వాంసులవలనను దన్మార్గానుచరులగు భారతీయవిద్వాంసులవలనను గావింపఁబడిన సిద్ధాంతములేవియును సంతృప్తికరముగఁ గన్పట్టుట లేదనియే వారిభావమయినటుల సుస్పష్టము. అట్టి యసంతృప్తికిగారణము, అలెగ్జాండరు దండయాత్రకాలమున భరతఖండము మౌర్యవంశీయుఁడగు చంద్రగుప్తుఁడు పరిపాలనసల్పుచుండినట్టులెంచి ప్రాచీనహైందవ వాఙ్మయమునఁజెప్పఁబడిన కాలపరిమాణములాయభిప్రాయమునకు ప్రతిబంధకముగఁ గన్పట్టుటచే వానిని నిరసించుచు కాలనిర్ణయముగావింపఁదలపెట్టుటయేమైయున్నది.

ఈసిద్ధాంతమును దొట్టతొలుతఁ బ్రతిపాదించి ప్రాచీన హైందవ కాలనిర్ణయాదులఁగావింపఁ మొదలిడినది పాశ్చాత్య విద్వాంసులు. అట్టియెడ మౌర్యవంశకర్తయగు చంద్రగుప్తుఁడు క్రీ. పూ. 327 సంవత్సరప్రాంతమునఁ బరిపాలనసల్పుచుండినటుల నిర్ణయించుకొనిరి. హైందవుల ప్రాచీనపురాణేతిహాసాది వాఙ్మయ మట్టిసిద్ధాంతమున కొక గొప్పప్రతిబంధకముగఁ గన్పట్టెను. ఆయాతంకమును దాఁటుటకై హైందవుల పురాణేతిహాసాదివాఙ్మయమునఁ జెప్పఁబడిన కాలనిర్ణయాదులు సరికావనియు, నెక్కుడు ప్రాచీనతనుగలుగఁజేయు తలంపున వానిని

---

* ఆంధ్రమహాసామ్రాజ్యము-కాలనిర్ణయసమస్య-pp. 1&2

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రచించిన కవిపుంగవులచే నతిశయోక్తులుగఁ బరిపాలనాకాల పరిమితు లధికముగఁ జెప్పఁబడియుండెననియు, దేశచరిత్రను రచించుట కయ్యవి యుపకరింపజాలవనియుఁ, బ్రాచీనహైందవులు చరిత్రగ్రంథములు రచించియుండలేదనియు, వారికట్టిరచనలు గావించుధీశక్తి లేదనియు నేమేమోజెప్పుచుఁ బ్రాచీనహైందవ వాఙ్మయముపయి నొక్కగీటుగీఁచి వారిష్టమువచ్చినటు లూహాపోహలపై సిద్ధాంతములఁగావించుచుఁ జరిత్రకాలనిర్ణయాదుల గావించియుండిరి. వానినే మన భారతీయవిద్వాంసులుసైత మనుకరించుచు లోకమునఁజాటుచుండిరి. ఈ సిద్ధాంతములనే చేయూఁతఁగాఁగొని యథార్థ చరిత్రకాలనిర్ణయములఁ జేయ గడంగినకొలఁది జరిత్రాంశములు తాఱుమాఱగుచుఁ బెక్కు చిక్కులు గలుగుచున్నవి. ఒక్కతప్పుసిద్ధాంతమును నిర్వహించుటకుఁ బెక్కు తప్పుసిద్ధాంతములఁ గావింపవలసివచ్చుచున్నది. ప్రాచీనహైందవవాఙ్మయమునుబట్టి చూచిన అలెగ్జాండరు దండయాత్రాకాలమునాఁటి సాండ్రకొట్టసు మౌర్యవంశకర్తయగు చంద్రగుప్తుఁడని భావించుటచేఁ జరిత్రాంశములకాలములందు దాదాపు పన్నెండుశతాబ్దముల కాలవ్యత్యాసము గలుగుచున్నది. అనఁగా మౌర్యచంద్రగుప్తుని పరిపాలనాకాలమును వాస్తవమగు కాలమునకంటెఁ బన్నెండుశతాబ్దముల కాలమునకుఁ దరువాతికాలమునకుఁదెచ్చి ప్రాచీనచరిత్రాంశముల సరిపెట్టఁ జూచుచుండిరి. ఈ కాలవ్యత్యస్త మెట్లుగలిగెనో యాలోపమును గనుగొని సవరించిననేగాని చరిత్రాంశముల యథార్థకాలములఁ దెలిసికొనజాలము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ వీరభద్రరావుపంతులుగారు

"దేశముయొక్క పురోభివృద్ధికిఁ బ్రబలశత్రువై, జనసామాన్యము నావహించియుండిన మరభిమాన పిశాచమును బోద్రోలి ప్రజలను నీతి వర్ధిష్ణువులనుగాను, విజ్ఞానవంతులనుగాను జేసి భావికాలపరంపరాభి వృద్ధిభవమునకు మూలబంధమై యొప్పునది దేశచరిత్రమైనను దేశచరిత్ర ముయొక్క ప్రయోజన మెరుంగనివారగుటచేత మన పూర్వులు మన కొఱకు దేశచరిత్రమును వ్రాసిపెట్టి యుండలేదు."*

అనియు,

"ఇట్లు చరిత్రరచనకుం బూనుకొని ముందుగ మన ప్రాచీనగ్రంథ పరిశోధనకుం గడంగిన యథార్థచరిత్రమునకు బ్రతిబంధకము లనేకములు గన్పట్టినవి. ప్రాచీనమైనదానియందు జనసామాన్యమునకు గౌరవబుద్ధి యత్యధికముగా నుండుటచేత తమ తమ మతములును, తమ తమ కుల ములును, మిక్కిలి ప్రాచీనములయినవగుటచే ఘనమైనవనియు, లోక మునకు వ్యక్తీకరింప నెంచి మతాభిమానులును, కులాభిమానులును, తమకుం గల గాఢాభిమానముచే దమ దేశమును, తమ భాషలును మిక్కిలి పురా తనమైనవగుటచే ఘనమైనవనియు లోకమునకు వ్యక్తీకరింప నెంచి దేశాభి మానులును, దేశముయొక్క యథార్థచరిత్రమును దెలిసికొనుటకు వెలిగా కుండఁ బ్రాచీనగ్రంథములలో గ్రొత్తగ నవీనవిషయములను జేర్చియు, నూతన గ్రంథములను, నూతన కథలను గల్పించియు జిక్కులను పెక్కింటి నుత్పాదించిరి. క్షేత్రమహాత్మ్యములును, నదీమహాత్మ్యములను స్థలపురాణములను బుట్టించిరి. కల్పితకథల నెన్నో యల్లిరి. వేయునేల? క్రొత్త యుపనిషత్తులనే నిర్మించిరి. యథార్థములగు చరిత్రములు లేక పోవుటచేత సత్యమునుండి యసత్యమును విడదీయుటలో గష్ట మెక్కుఁ

* ఆంధ్రుల చరిత్రము—పూర్వయుగము—అవతారిక- p. 6.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డగుచున్నది. ప్రక్షిప్తభాగమును గ్రంథములందు జేర్చియుండుటచేతనే గ్రంథములం దన్యోన్యమైత్రి లేకపోవుటయే గాక యొక గ్రంథమునందే పరస్పర విరోధములుండుటయు దటస్థమగుచున్నది. కాలనిర్ణయమునకు మన గ్రంథములు కలిగించు చిక్కులిన్నియని చెప్ప నలవికాదు. విమర్శ జ్ఞానము నశించుటచేత గాలవిషయమున మనవారు చర్చింపనే చర్చింపరు. కలియుగారంభమున భారతమును నన్నయభట్టు చెప్పినాడనిన మనవారు విశ్వసించిరి.

దేశచరిత్రమంతయు నిట్లవిద్యాతమంబుచేఁ జుట్టుకొనఁబడియుండు టం జేసి చరిత్రరచనముం జేయవలయునని సంకల్ప ముదయించినను బహుసంవత్సరములకు గాని నా సంకల్పము నెఱవేరునట్టి భాగ్యము పట్టినదికాదు."‡

అనియుఁ జెప్పియుండిరి.

నేఁటికాలమున మన పాశ్చాత్యసోదరుల ప్రవచనము ననుసరించిన చరిత్రగ్రంథములుగాకున్నను బ్రాచీనహైందవచారిత్రికగ్రంథములు నేఁటికాలమునఁ గారణాంతరములచే లభ్యము గాకుండినంతమాత్రిన, ప్రాచీనకాలములందు మన పూర్వీకులు దేశచరిత్రలు రచించియుండలేదనిగాని, యట్టి రచనాశక్తి మనపూర్వుల కలవడియుండలేదనిగాని, ప్రాచీనహైందవదేశచరిత్రమును, గాలనిర్ణయాదులను, వైభవనాగరికత మున్నగువాని దెలిసికొనుట కాధారములు ప్రాచీనహైందవవాఙ్మయమునఁ గన్పట్టవనిగాని తలంచుట కెంతమాత్రి మవకాశము లేదు. ప్రాచీనచరిత్రను దెలియఁజేయు గ్రంథములెన్నియో

‡ ఆంధ్రుల చరిత్ర—పూర్వయుగము అవతారిక pp. 8 & 9.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలవాహినిలోఁగలిసి నశించినను, నశింపఁజేయఁబడినను పరిశోధించిన నింకను సమగ్రిముగనేయున్నవి. సముద్రుఁడు రత్నగర్భుఁడనుట సుప్రసిద్ధము. సముద్రినికడకేఁగి పైపైనఁ దడవిన నత్తగుల్లలు, కాకిచిప్పలు మాత్రిమే చేతికందును. ఇంతియకాక క్షారోదకమును దొఱకును. మఱియు నందుఁ బ్రాణహానికరంబులగు మకరాది జలచరంబులు సంచరించుచుండునుగాని వానికి భయంపడక యా క్షారోదకములమునింగి నిపుణతతో మెలంగి పరిశోధనలు సలిపినవారలకు మౌక్తిక ప్రవాళాది రత్నద్రవ్యముల నాసముద్రుఁడే సమగ్రముగనొసంగుచున్నాఁడు. అటులనే ప్రాచీనవాఙ్మయమహోదధినిఁ జొచ్చి పరిశోధనలుగావించిన యథార్థవిషయములు దెలియనగుననుట కేమియు సందియములేదు. ప్రాచీన హైందవవాఙ్మయమునం దచ్చటచ్చటఁ గొన్ని స్ఖాలిత్యములును బరస్పరవిరుద్ధములుగఁ గన్పట్టు వాక్యములును గొన్నికొన్ని తావులయందుఁ గన్పట్టుచున్నవనుట యథార్థమే! అయ్యవి ముద్రిణాలయము లేర్పడకపూర్వ మొకప్రితినిఁజూచి మఱియొకప్రితిని వ్రాయుటలో నస్పష్టముగఁ గన్పట్టు యక్షరములను లేక రూపఱిన యక్షరములను బూరించుపట్టుననో లేక ప్రమాదవశముననో సంభవించిన స్ఖాలిత్యములు, లోపములునై యుండునని చెప్పఁదగియుండునేగాని యవి తమదేశ, భాష లతిప్రాచీనమయినవగుటచే ఘనమైనవని వ్యక్తీకరింపనెంచి దురభిమానముచే దేశాభిమానులును, భాషాభిమానులును దేశముయొక్క యథార్థ చరిత్రమును దెలిసికొనుటకునై తిగాఁకుండ నిఱికించి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండిరను నభిప్రాయమునకుఁ దావొసంగుట పొరపాటు. అటులఁగాక తన నాగరకతా వైభవములఁ గళల సమస్తదేశము లకు వ్యాపింపఁజేసి ఇతరదేశములకుఁ దలమానికమై ప్రపంచ చరిత్రయం దగ్రస్థానమును వహించి యెన్నియో కోట్లసంవత్సర ములనుండి యున్నట్టు లగపడు హైందవప్రాచీనత కాధునికత్వ మారోపించు తలంపున యథార్థచరిత్ర కాలనిర్ణయాదుల రూపు మాపి నిరాధార–నిష్ప్రయోజక–భావతరంగములఁ గల్పించి యా తరంగములఁ నుక్కిరిబిక్కిరియగుచుఁ దమ యిచ్ఛవచ్చిన రీతిఁ జరిత్రకాలనిర్ణయ సిద్ధాంతములఁ బ్రతిపాదించునపుడు ప్రతిబంధకములుగఁ గన్పట్టు ప్రాచీనహైందవ వాఙ్మయమును నిరసించి త్రోసిరాజనుటకై నిర్మించిన స్ఖాలిత్యములయియుండు నేమోనని తలంచుట కవకాశము లేకపోలేదు. ఎట్లయిననేమి, ప్రాచీనహైందవ వాఙ్మయమును జక్కఁగఁ బరిశోధనముఁ గావించి విమర్శముసేసి యథార్థ చరిత్రాంశముల గ్రహించి కాలనిర్ణయము గావించుట పరిశోధకులకు, విమర్శకులకుఁ, జరి త్రకారులకు విధియని ప్రాజ్ఞులనుచుందురు. తరువాతి కాలము లందు క్షేత్రమాహాత్మ్యముల, స్థలపురాణముల, నుపనిషత్తుల మనవారు వ్రాసియుండిరనుట నిర్వివాదాంశమే! అయ్యవి మన వారి భాషాభివర్ధిని గుఱించియు, విజ్ఞానాభివృద్ధిని గుఱించియు లోకమునకు వేనోళ్ళఁ జాటుచున్నవి. అందలి యథార్థచరిత్రాం శములను బరిశోధించి కనుఁగొనుట చరిత్రకారుల ధర్మమని చెప్పఁదగియుండునేగాని యట్టి వాఙ్మయమును నిరసించుచు మన పూర్వికులకుఁ జరిత్రలు వ్రాయు ధీశక్తిగాని, కాలనిర్ణయ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విమర్శనాశక్తిగాని లేదని యభిప్రాయపడుట సముచితముగఁ గన్పట్టదు. కలియుగారంభమున భారతమును నన్నయభట్టు వ్రాసినాఁడనిన మనవారు విశ్వసించుచుండిరను దానియందు యథార్థముండినను లేకుండినను, యెన్నియో శతాబ్దముల క్రిందట మనపూర్వులచే వ్రాయఁబడిన పురాణాది ప్రాచీనవాఙ్మయమునఁ జెప్పఁబడిన కాలనిర్ణయాది చరిత్రాంశముల యథార్థమును స్వతంత్రముగఁ బరిశోధనమొనర్చి విమర్శించుశక్తి యిటీవలి మనవారికినశించి మొదటినుండి తుదివఱకు నిరాధార—నిష్ప్రయోజక—ఊహాప్రవాహములమునింగి తేలుచు గావింపఁబడిన సిద్ధాంతములను గనులుమూసికొని విశ్వసించుచుండిరనిన నెక్కుడు సమంజసముగాఁ గన్పట్టుచున్నది.

పాశ్చాత్యవిద్వాంసులు మనదేశమునకు వచ్చినపిమ్మట మనప్రాచీనచరిత్రమును దెలిసికొనుట కెక్కువ కృషిసల్పియుండిరి. మనప్రాచీనవాఙ్మయమును బరిశోధించమొదలిడిరి. ఇప్పటి కెన్నియో లక్షలవత్సరములనుండియు భారతీయుల విజ్ఞాన, వైభవ, నాగరకములు ప్రపంచచరిత్రయం దగ్రస్థానము వహించినట్టు లగపడుచుండెను. ఆధునిక ప్రపంచముయొక్క సృష్ట్యారంభకాల మిప్పటికెన్నియో కోట్లవత్సరములక్రిందట నయియుండినటులఁ దోఁచుచుండెను. బైబిలులోఁ జెప్పఁబడిన కాలనిర్ణయములనుబట్టి యీప్రపంచసృష్టి యిప్పటికాఱువేలసంవత్సరములకంటెఁ బూర్వమున జరగియుండుననుట కవకాశముగన్పట్టదయ్యె. ఇయ్యది పాశ్చాత్యవిద్వాంసులను సంపూర్ణముగ విభ్రాంతిలో ముంచివేయుటయేగాక మిగుల కలవరపఱచెనను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టకు సందియములేదు. మన ప్రాచీనవాఙ్మయమునఁ జెప్పఁబడిన కాలనిర్ణయములనుబట్టి యెన్నియోకోట్ల సంవత్సరముల క్రిందట జరగిన సృష్ట్యాదినుండియుఁ జెప్పఁబడిన చరిత్రాంశములను బైబిలులోఁ చెప్పఁబడిన సృష్ట్యాదినుండియుజరగిన ఆఱువేల సంవత్సరముల కాలపరిమితిలో నిముడ్చి సరిపుచ్చనెంచిరి. అయ్యది యసంభవమగునని వేఱఁ జెప్పనవసరములేదు. రెంటికిని బర స్పరసంఘట్టన మేర్పడుచుండెను. ఆకారణమున మనప్రాచీన వాఙ్మయమునఁ జెప్పఁబడిన కాలనిర్ణయములు యధార్థములు కావనిరి. అతిశయోక్తులనిరి. అందలిచరిత్రాంశములు కల్పితము లనిరి. ఇటీవల నిఱికించిరేకాని ప్రాచీనములుగావనిరి. వేదములు క్రీస్తుజననమునకుఁ బూర్వము పదునేనవశతాబ్దమునుండి యైదవ శతాబ్దమునకు మధ్యకాలములో సృష్టింపఁబడి యుండవలెననిరి. పురాణేతిహాసము లటుపిమ్మట వ్రాయబడియుండెననిరి. ఇటుల గంభీరవాక్కులతో మనప్రాచీనవాఙ్మయముపై నొక్కగీటు గీఁచి త్రోసివైచుచుఁ బ్రాచీనత కాధునికత్వమారోపించుచు నిరాధారములగునూహలచేఁ గాలనిర్ణయములఁగావించి మన దేశచరిత్ర నల్లియుండిరి. దేశచరిత్రాంశముల కాలనిర్ణయము లకు నిరాధారయూహాప్రవాహముల మునిఁగితేలుచుఁ గావిం పఁబడిన సిద్ధాంతములాపరమప్రమాణములు. వానినేమనవారు విశ్వసించుచు మన ప్రాచీనవాఙ్మయమునుబట్టి యథార్థకాల నిర్ణయములుగావించుట నవకాశముగలదా? లేదా? యని పరి శోధనలుగావించి విమర్శలుజేసి కనుఁగొను ప్రయత్నములఁ గావింపకనే మనపూర్వులు మనకొఱకు దేశచరిత్రలను వ్రాసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యిచ్చియుండలేదనియు, వారికి దేశచరిత్రలు వ్రాయుధీశక్తి కొఱవడియుండెననియుఁ గాలనిర్ణయములను విమర్శించుశక్తి లేదనియు, వచించుట కడుంగడు శోచనీయము.

ఇప్పటి కొక శతాబ్దమునుండియుఁ బ్రాచ్య,పాశ్చాత్య విద్వాంసులచేఁ బ్రతిపాదింపఁబడు సిద్ధాంతములను బరిశోధించి చూచినకొలఁది యాంధ్రమహాసామ్రాజ్య కాలనిర్ణయ చరిత్రాదులను గుఱించి పెక్కుసందేహము లుత్పన్నములగుచుండెను. వారు హైందవప్రాచీనచరిత్ర కాలనిర్ణయాదులఁ గావించుపట్ల మన ప్రాచీనవాఙ్మయమును సంపూర్ణముగ నిరసించుచునో లేక యందలివిషయముల కపార్థములఁ గల్పించుచునో, లేక తామూహించి కావింపఁదలఁచిన సిద్ధాంతములఁ గనువగునట్లు సవరణ లుపపాదించుచునో ప్రాచీనచరిత్రకాలనిర్ణయ సిద్ధాంతములఁ బ్రసాదించుచుండిరి. అయ్యవి మన ప్రాచీనవాఙ్మయమునఁ జెప్పఁబడిన చరిత్రకాలాదులకును, సంప్రదాయములకును విరుద్ధముగనుండుటయేగాక శ్రీయుత సోమశేఖరశర్మగారు చెప్పినట్టు లాయాసిద్ధాంతముల కాధారభూతములగు ప్రమాణము లూహలపైఁ గల్పింపఁబడి బలమైనవి కాకపోవుటచేఁ బునాదిదిట్టములేని కట్టడములవలెఁ గూలిపోవుచున్నవి,

ఒకదేశముయొక్క ప్రాచీనచరిత్రకాలాదులను గనుఁగొనుట కాదేశమునంగల ప్రాచీనవాఙ్మయమునఁ జెప్పఁబడిన కాలనిర్ణయాదులను సంపూర్ణముగ నిరసించి యితరదేశ చరిత్రలలో నేదేనొక యసంపూర్ణవిషయమును గ్రహించి పదధ్వను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లనుఁబట్టియు, నామసామ్యమునుఁబట్టియు, నూహలపై నూహ లఁగల్పించి యాదేశచరిత్ర కాలనిర్ణయాదులఁ గావించుచుండి నంత కాల మొక్కొక్కఱొక్కొక్కఁ క్రొత్తయూహానుబంధములు చేరఁదీసినకొలఁదిని బూర్వపుసిద్ధాంతములు పూర్వపక్షమగుట దటస్థించుచు యథార్థచరిత్ర కాలనిర్ణయాదులఁ దెలిసికొనుట కవకాశముగలుగనేఱదు. కావున నొకదేశముయొక్క ప్రాచీన చరిత్ర కాలనిర్ణయాదులఁగావించి తెలిసికొనవలయుననిన యాదే శీయుల ప్రాచీనవాఙ్మయమునఁ జెప్పఁబడినవిషయములను గ్రహించి పరిశోధించి విమర్శించిననేగాని యథార్థచరిత్రమును దెలిసికొనఁ జాలము.

మన ప్రాచీనవాఙ్మయమును—అందుముఖ్యముగఁ బురాణేతిహాసాదులను—జరిత్రాత్మకముగఁ బరిశోధించి చూచిన మహాభారతయుద్ధకాలమునకుఁ బూర్వపుఁ జరిత్రాంశములు గాలనిర్ణయాదులు గావింపఁబడక సంగ్రహములగు కథారూపకములుగఁ జెప్పఁబడియున్నవి. మహాభారతయుద్ధకాలమునుండియుఁ జరిత్రాంశములు కాలనిర్ణయములతో విస్పష్టముగఁ దెలియఁజేయఁబడియుండెను. పురాణములు మగధరాజ్యమును మహాభారతయుద్ధకాలమునుండియుఁ బరిపాలించిన రాజవంశములను, ఆయావంశములం బరిపాలనసల్పిన రాజన్యులనామములను జెప్పుచున్నవి. అందుఁ గాలనిర్ణయ విధానములును జెప్పఁబడియున్నవి. ఒక్కొక్కవంశములోని రాజులొక్కొకఁడు పరిపాలనసల్పిన వత్సరములసంఖ్య చెప్పఁబడియుండుటయేగాక యొక్కొకవంశమువారు మొత్తముమీఁద నెన్నివత్సరములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిపాలనసల్పినదియుఁ జెప్పఁబడియున్నది. మఱియు భవిష్య త్కాలమున నొకప్రతినిజూచి మఱియొకప్రతిని వ్రాయుటలో లేఖకప్రమాదములచేఁగాని మఱియేయితర కారణములవలనఁ గాని యాయాసంవత్సరసంఖ్యలలో స్ఖాలిత్యములు, లేక లోప ములు సంభవించుటఁ దటస్థమగునెడల వానిఁగనుఁగొనుట కను వగునటులఁ గొందఱు ప్రధానపురుషులను బేర్కొ-నివారికిని- వారి కిని- మధ్యగల కాలవ్యవధులును, వారికిని ఇతరపరిపాలకులకును మధ్యనుండు కాలవ్యవధులును జెప్పఁబడియున్నవి. వానియందు గూడ లేఖకప్రమాదములు, లోపములు సంభవించిన కనిపెట్టు టకై 2700 (యిఱువదియేడువందల) సంవత్సరముల కొకతూరి నక్షత్రమండలమును జుట్టివచ్చు సప్తర్షిమండల మేయేకాల ములయం దెచ్చట నుండినదియుఁ దెలియజేయఁబడియుండెను. ఇవియునుగాక కొన్ని కొన్ని చరిత్రాంశముల కాలములయం దుత్తరాయన దక్షిణాయనకాలము లెప్పుడారంభమయినదియుఁ జెప్పఁబడియుండెను. జ్యోతిషసిద్ధాంతముల ననుసరించి యా యా చరిత్రకాలములకును నిప్పటికాలమునకును మధ్యఁగల కాల వ్యవధి నెఱుంగుట కవకాశమును గలుగఁజేసియుండిరి. ఇన్ని కట్టుబాట్లతోఁ బ్రాచీనచరిత్ర కాలనిర్ణయాదులఁ గావించి తెలిసికొనుట కవకాశము లేర్పఱిచి మన ప్రాచీనవాఙ్మయ మునఁ జెప్పఁబడియుండఁగా, ముద్రణాయంత్రములు లేనికాల మున నొక తరమునుండి మఱియొకతరమునకు నోటితోఁ జెప్పు కొనుచుండు పట్టుననో, ఒక వ్రాతప్రతినిఁజూచి మఱియొక ప్రతిని వ్రాయుటలోఁ బ్రిథమ ప్రతియందస్పష్టముగఁ గన్పట్టు నక్షర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములను వాక్యములను బూరించుపట్టుననో లేఖకప్రమాదము వలనఁ గలిగిన స్ఖాలిత్యములను, లోపములను సాదృశ్యముగఁ జూపుచు వానికిఁ బూర్వోత్తరములందుఁ జెప్పఁబడిన విషయములను బరిశీలించిన నయ్యవి స్పష్టముగఁ బ్రమాదజనితములని కనుఁగొనుటకును, వాని యథార్థరూపములఁ దెలిసికొనుటకును నవకాశము గలిగియుండనట్టులఁ బరిశీలింపకను, మన ప్రాచీన వాఙ్మయమునఁ జెప్పఁబడిన చరిత్రాంశములు సరిగావనియుఁ బరస్పరవిరుద్ధములనియుఁ జరిత్రకాలనిర్ణయాదులఁ గావించుట కెంతమాత్రి మనుకరింపవనియు, విశ్వసింపఁబడఁజాలవనియుఁ దోసిపుచ్చుచుండుట విషాదకరము. అట్టి స్ఖాలిత్యములు, లోపములు, మార్పులు మున్నగునవన్నియు ముద్రితప్రతుల యందే—అందు ముఖ్యముగ అలెగ్జాండరు దండయాత్రాకాలమునఁ బ్రాచ్యదేశమును బరిపాలించుచుండినటుల గ్రీకురచయితలచేఁ బేర్కొనఁబడిన సాండ్రకొట్టసు అను నతఁడు మౌర్యవంశకర్తయగు చంద్రగుప్తుఁడే నను సిద్ధాంతమును గావించి యూహలచేనిర్మించిన కాలనిర్ణయాది సిద్ధాంతముల కనుకూలముగఁ గన్పట్టునటుల మౌర్యవంశమునుండియుఁ దరువాతఁ బరిపాలనసల్పిన రాజవంశములయొక్కయు, రాజన్యులయొక్కయు, బరిపాలనావత్సర పరిమితులయందే— యెక్కుడు ముఖ్యముగఁ గన్పట్టుటయుఁ జూడనట్టి స్ఖాలిత్యములు, లోపములు, మార్పులు, పాఠాంతరములు మున్నగునవి తరువాతికాలమున నుద్దేశపూర్వకముగఁ గావింపఁబడినవయి యుండినవేమోనని తలంచుటకు నవకాశము లేకపోలేదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రులను గుఱించియు నాంధ్రదేశ నిర్ణయమునుగుఱించియుఁ బెక్కు సిద్ధాంతములు ప్రతిపాదింపఁబడియున్నవి. మంగోలియనులు సిథియనులుసంతతికి సంభవించిన తురేనియనులనువారు తొట్టతొలుత నార్యులకంటె ముందుగ హిందూదేశముపై దాడివెడలి హిందూదేశవాసులగు నాటవికజాతులను జయించి ప్రథమమునం దుత్తరహిందూస్థానమున స్థావరమేర్పఱచుకొనియుండిరనియుఁ దరువాతకాలమునం దార్యులు దాడివెడలి వారి ధాటికోర్వఁజాలక దక్షిణ హిందూస్థానమునకుఁ బాఱిపోయివచ్చి స్థావరమేర్పఱచుకొని యుండిరనియు, నా కారణమున దక్షిణ హిందూదేశము ద్రావిడదేశమనియు, వారు ద్రావిడులనియుఁ బిలువఁబడుచుండెననియుఁ దెలుఁగు, కన్నడము, అరవము, మళయాళము భాషలను మాటలాడువారు వారిసంతతివారలేననియు, నాంధ్రు లార్యేతరులనియుఁ గొందఱు విద్వాంసులు సిద్ధాంతములఁ గావించియుండిరి. ఇట్టి సిద్ధాంతములకును మొట్టమొదట దారిజూపినది పాశ్చాత్యపండితులు. వానినే కొందఱు భారతీయవిద్వాంసు లనుకరించుచుండిరి. ఇదియును విచారణీయాంశముగనే యున్నది.

ఆంధ్ర మహాసామ్రాజ్యచరిత్రమును దెలిసికొనఁ దలఁచినఁ దొలుత నాంధ్రుల యుత్పత్తిని గుఱించియు నాంధ్రదేశ నిర్ణయమును గుఱించియు, నాంధ్రులేకాలమునుండి ప్రత్యేక పరిపాలకపుఁ దెగగఁ బరిగణింపఁబడుచున్నదియు, నాంధ్రులు పాటలీపుత్త్రమును రాజధానిగఁజేసికొని యాంధ్రమహాసామ్రాజ్యమును నెలకొల్పి యెప్పటినుండి యెప్పటివఱకుఁ బరిపాలన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సల్పియుండినదియుఁ దెలియునట్లు చరిత్రి కాలనిర్ణయాదులఁ గావించుట యవసరముగఁ గన్పట్టును. కావున నాంధ్రులను గుఱించియు, నాంధ్రిదేశనిర్ణయమును గుఱించియు, నార్యులు తురేనియులు మున్నగువారలు పూర్వకాలమునం దితరదేశముల నుండి భరతఖండమునకు వలసివచ్చియుండిరా? ఆంధ్రులు వారి సంతతివారలా? అను విషయములను గుఱించియు, నాంధ్రు లెప్పటినుండి ప్రత్యేకముగఁ బరిపాలన సల్పుచుండెడి యొక తెగ వారుగఁ బరిగణింపఁబడుచువచ్చినదియుఁ దెలిసికొనుట కను వగు కాలనిర్ణయాదుల నాంధ్రమహాసామ్రాజ్య కాలనిర్ణయ మును,ఆంధ్రుల విజ్ఞాన, వైభవ,నాగరకములు మున్నగువానిని గుఱించియు, నాంధ్రమహాసామ్రాజ్యమును బాలించిన రాజన్యు లను గుఱించియు వారి పరిపాలనాదికములను గుఱించియు వ్రాయనెంచితిని. నే నీగ్రంథరచనకుఁగడంగి చరిత్రికాలనిర్ణ యాదులఁగావించు సందర్భమున నిదివరలో గావింపఁబడిన పెక్కు సిద్ధాంతములను బరిశీలించి విమర్శము సేయవలసివచ్చు టచే గ్రంథవిస్తరమగుటకుఁ గారణమయ్యెను.

ఈ గ్రంథరచనయందు నాకుఁదోడ్పడిన గ్రంథముల నామముల నాయాగ్రంథకర్తల నామముల నాయాసందర్భ ములఁ జేర్కొనియుంటిని. అవియేగాక ఇంకను నాయావిషయ ములగుఱించి యితరగ్రంథకర్తలచే రచింపఁబడిన గ్రంథము లను, ఆయావిషయములగుఱించి పెక్కురు విద్వాంసులచే రచి యింపఁబడిన వ్యాసములుమున్నగువాని నెన్నింటినో చూచి యుంటిని. నాకు లభ్యముగాని వ్యాసములు, గ్రంథములు—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇంకఁ బెక్కులుండవచ్చును. శ్రీయుతులు పావగీపండితుని యార్యావర్తగృహమును, టి. యస్. నారాయణశాస్త్రిగారి శంకరునికాలమును నాకెక్కుడు సాహాయ్యకారులయ్యెను. భవిష్యత్కాలమున దేశచరిత్రల సులభముగ నెఱుంగుట కవకాశము గలుగఁజేయుచు గ్రంథములను వ్యాసములను రచించిన ప్రాచీనాధునిక ప్రాచ్య పాశ్చాత్యగ్రంథకర్త లందఱకును గృతజ్ఞతాపూర్వకవందనము లర్పించుచున్నాడను.

రాజ్య విజగీషులగు యవనులు, పారశీకులు గ్రీకులు మున్నగు విదేశీయుల దండయాత్రాపరంపరలకులోనై దాదాపు రెండువేల వత్సరములకుఁ బై కాలమునుండియు భరతఖండము మత, సాంఘిక, రాజకీయ, విజ్ఞాన, వైభవ, నాగరకతాది రంగములయందుఁజెందిన దుస్సహమగు మార్పులనుగాంచి భారత దేశముయొక్క ప్రాచీన చరిత్రకాలాదులనుగురించి భారతీయులే విస్మృతులై యుండుతఱి భారతదేశప్రాచీన చరిత్రమును దెలిసికొనుటకై యెంతయోకృషిసల్పి యేవిధముగనో యొక విధముగఁ బ్రాచీనచరిత్రలనల్లి భారతీయులకొసంగి, తమ మాతృదేవతయొక్క ప్రాచీనమత, సాంఘిక, రాజకీయ, విజ్ఞాన, వైభవ నాగరకతాదుల యధార్థరూపమును దెలిసికొనుటకై కుతూహలురై కృషిసల్ప భారతీయుల మనోదృష్టులనాకర్షించుటకు మార్గదర్శకులై శాశ్వతయశస్సు గడించిన పాశ్చాత్య విద్వాంసులు కడు కృతజ్ఞతాపాత్రులు.

దేశచరిత్రలు వ్రాయుటయందుఁగల కష్టములు—

అందు ముఖ్యముగ చరిత్రకాలనిర్ణయాదులయం దొకచరిత్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారునితో మఱియొకచరిత్రికారుఁ డేకీభవింపక వివాదాంశములతోఁ గూడుకొని నిరాధారపుటూహలచేఁ గావింపఁబడిన సిద్ధాంతములచేఁ దాఱుమాఱుసేయఁబడిన భారతదేశ ప్రాచీన చరిత్రను వ్రాయుటయందుఁగలకష్టములు—నే నెఱుంగనివాఁడను గాను. మఱియు నట్టిదుర్ఘటకార్యమును బూనుకొనుటయందు నాకుఁగలకష్టములు అనఁగా వృత్త్యంతరలగ్నమానసుఁడ నగుటంబట్టి నాకుఁగల యత్యల్పకాలవ్యవధియు, నేవసించుగ్రామము చరిత్రిపరిశోధనకు వలయుగ్రింథసామాగ్రిలభ్యముగాని మారుమూలనుండు నొక చిన్నిపట్టణమనియు, వలయుగ్రింథములకై గొప్పగొప్ప పుస్తకభాండాగారములున్న ప్రదేశములకు వ్యయప్రయాసములతో వెళ్ళిననేగాని లభ్యముగానేఱవనియు, నటుల గావించుటకుఁ దగినస్థితియు, గాలవ్యవధియు సంపూర్ణముగలేనివాఁడననియుఁ జరిత్రగంథమును వ్రియుటయందు నాయసమర్థతను నేనెఱుంగనివాఁడనుగాను. అయిన నాంధ్రిదేశముయొక్క ప్రాచీనచరిత్రిమును దెలిసికొనవలయు ననుగుతూహలముతోఁ బ్రిచీనాధునిక గ్రింథపరిశోధనముగావించి నేఁ గనుగొనినవిషయముల నా యాంధ్రిసోదరులకు విన్నవించుకొనవలయున నెడి యభిలాషతోడను ఆంధ్రిభాషయందుఁగల యభిమానముతోడను, ఆంధ్రిమహాసామ్రాజ్యచరిత్రిను నాంధ్రిభాషయందే వ్రాయఁదలపెట్టి యెట్టులోయొకవిధముగ నిప్పటికై దువత్సరములకిందటనే పూర్తిగావించితిని. వెనువెంటనే బ్రచురించుటకవకాశము కలుగమిచే కాలహరణము గావించవలసినవాఁడనైతిని. కాని నిప్పటికై నను గ్రంథమునంతయు నొక్కసారిగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బ్రచురించుట కవకాశముకలుగమి మూఁడుసంపుటములుగ వెలువరింపదలఁచి యందుఁగొంతభాగ మీప్రథమసంపుటముగ బ్రకటించితిని. ఇందు ఇదివఱ కనేకమందిప్రముఖులచేఁ జెప్పఁబడినవిషయములనే నేఁగనుఁగొనజాలినంతవఱకుఁ గనంబఱచియుంటిని. నేఁ జూడని గ్రంథములును, వ్యాసములును, గనుఁగొనఁజాలని విషయములును బెక్కులుండవచ్చును. తప్పో! యొప్పో! నేఁగావించిన సిద్ధాంతములనే నెగ్గించుకొనవలెనను మొండిపట్టుగలవాఁడనుగాను. ప్రాచీన హైందవయథార్థచరిత్రి నెఱుంగగోరుటయే ముఖ్యోద్దేశముగాఁ గలవాఁడను. ఇందేవియేని లోపములుండిన సహేతుకముగఁ దెలియజేసిన సవరించుకొనఁదలపెట్టని యవజ్ఞుడనుగాను.

నడింపల్లి జగన్నాథరావు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయసూచిక

పేజీలు

ప్రథమాశ్వాసము 1-100

ఆంధ్రులు-ఆంధ్రదేశము 1
ఆర్యులాదిమవాసులు కారా? వలసవచ్చినవారలా? 8
వలసవిధానమందలి ప్రధానసిద్ధాంతములు 16
ఉత్తరధ్రువసిద్ధాంతము 17
ఐరోపాఖండసిద్ధాంతము 19
మధ్యఆసియాసిద్ధాంతము 23
వలసవిధానసిద్ధాంతముల విమర్శనము 28
భాషాసంప్రదాయములన్నిటికి సంస్కృతభాషమాతృభాషకాదా? 31
మానవోత్పత్తి ఎచటజరిగెను-భరతవర్షమునఁగాదా? 44
భూగర్భశాస్త్రసిద్ధాంతములు 46
ఇతరాధారములు 49
భరతఖండమే ఆర్యుల ఆదిమనివాసము 50
హిమప్రళయకాలము-దాని గుఱించినగాథలు 81
వేదప్రామాణ్యము 84
దస్యు, దాస, రాక్షసాదు లార్యేతరులా? 86
దాసులు 88
రాక్షసులు 88
ఆంధ్రదేశము-ఆంధ్రము-తెలుఁగు 92

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వితీయాశ్వాసము 101-314

ఏకాలమునుండి యాంధ్రులును-నాంధ్రదేశమును
ప్రశంసింపఁబడియున్నది 101
సృష్టికాలపరిమితి-భూగర్భశాస్త్రపరిశోధనము 104
హైందవులసృష్టికాలపరిమితి-ప్రస్తుతకలియుగప్రారంభకాలము 107
గోపాలయ్యరుగారి సిద్ధాంతము 116
చరిత్రాధారములు 124
జ్యోతిషసిద్ధాంతములు 133
మహాభారతయుద్ధకాలము 137
రామాయణకథాకాలము 138
భారతయుద్ధకాలనిర్ణయము 144
పర్గిటరుపండితుని సిద్ధాంతము 146
శ్రీశచంద్రవిద్యార్ణవుని సిద్ధాంతము 147
కల్హణపండితుని సిద్ధాంతము 156
దీక్షితు, సుధాకరద్వివేదిపండితుల సిద్ధాంతములు 158
గోపాలయ్యరుగారి సిద్ధాంతము 159
లౌకికాబ్దము-లేక-సప్తర్షి యుగము 166
రాజతరంగిణీరచనకాలము 177
వరాహమిహిరుఁడు చెప్పిన శకకాలము శాలివాహన
శకకాలమా? 179
శ్రీహర్ష శకము లేక శ్రీహర్ష విక్రమాదిత్యశకము 180
శకులప్రశంస 181
శకులచరిత్ర-శకసామ్రాజ్యస్థాపనము 182
సైరసుచక్రవర్తి 187

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వరాహమిహిరుని కాలము 209

కాళిదాసు 211

నేపాళవంశావళీప్రశంస 215

హర్ష శకప్రశంస 219

విక్రమశకప్రశంస 225

భాస్కరాచార్యుల కాలప్రశంస 227

భట్టోత్పలుని కాలప్రశంస 234

ఆర్యభట్టు కాలప్రశంస 239

జోన్సుపండితుని సిద్ధాంతము 244

గర్గ-పరాశర-వరాహమిహిరుల కాలనిరూపణ 257

గర్గ-పరాశరుల కాలము 264

వరాహమిహిరుని కాలము 265

స్వామికన్నుపిళ్లగారి సిద్ధాంతము 266

మహాభారతయుద్ధకాలము-స్వామికన్నుపిళ్లగారి సిద్ధాంతము 280

జ్యోతిషసిద్ధాంతములకుఁ గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రమా? 298

తిలకుపండితుని సిద్ధాంతము 301

గోపాలయ్యరుగారి సిద్ధాంతము 307

తృతీయాశ్వాసము 315-431

ఏకాలమునుండి యాంధ్రులును, నాంధ్రదేశమును బ్రశంసింపఁబడియుండెను (contd)

సప్తర్షి మండలము-కాలనిర్ణయము 315

యుధిష్ఠిరుని కాలము 349

మహాభారతము-యుద్ధకాలనిర్ణయము 354

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఓం

ఆంధ్రమహాసామ్రాజ్యము

ప్రథమాశ్వాసము

ఆంధ్రులు—ఆంధ్రదేశము.

ఆంధ్రదేశవాసు లాంధ్రులు. ఆంధ్రవంశ నృపులచేఁ బరిపాలింపఁబడిన భూభాగ మాంధ్రదేశ మనంబడును. అట్టి భూభాగమేదియైనదియు, దానికాపేరెట్లు కలిగినదియు, నెంత కాలముక్రిందట నేర్పడినదియుఁ, దెలిసికొను టావశ్యకము. ఆంధ్రదేశమును త్రిలింగదేశమనియుఁ, దెలుఁగుదేశమనియుఁ బిలుచుచుండిరి. ఆంధ్రులభాష యాంధ్రము. ఆంధ్రభాషను తెలుఁగుభాషయని వ్యవహరించుచుండిరి. ఆంధ్రమునకుఁ "త్రిలింగ", "తెలుఁగు" అను పర్యాయపదము లెట్లుకల్గినదియు విచారింపవలసియున్నది.

శైలాకృతిగనుండిన యనంతుని ధరించిన దేశముగాన, 'అనంతధ్రి' దేశమను పేరుకలిగినదనియు, 'ఇదంమ్రిఁ,డింద్రుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డని పిలువఁబడినటులనే 'అనంతధ్రి' దేశ మాంధ్రదేశమని పిలువఁబడుచున్నదనియుఁ గొందఱిమతమై యున్నది. వారలు

"శ్లో॥ అనంతంధారయచ్ఛ్యేషా దేశశ్శైలాకృతిం తతః
అనంతధ్రస్యఏవాంధ్రః పరోక్షేణేంద్రవస్మృతః॥"

అను శ్లోకమును బ్రమాణముగఁ జూపించుచున్నారు. దీనిం బట్టి యనంతుఁడు శైలాకృతిని ధరించెననియు, నా శైలముండు భూభాగమే యాంధ్రిదేశమని పేర్కొనఁబడి యుండెననియుఁ గన్పట్టుచున్నది. ప్రకృతకాలమునఁ 'దిరుపతి', 'అహోబలము' 'శ్రీశైలము' లను మహాపుణ్యక్షేత్రములను గలిగిన పర్వతపంక్తియే శేషశైలము, శేషాచలమని పిలువఁబడుచున్నది. ఈ శేషశైలమే శైలాకృతిగనుండిన యనంతుఁడనియు, ఫణప్రదేశము విష్ణ్వావతారమని పేరొందిన వేంకటేశ్వరనిలయమగు తిరుపతిక్షేత్రమనియు, మధ్యప్రదేశము నృసింహక్షేత్రమగు నహోబలక్షేత్రమనియుఁ బృచ్ఛభాగము శ్రీశైలక్షేత్రమనియుఁ జెప్పెదరు. ఈ క్షేత్రములుగల పర్వతపంక్తిఁ జూడ నొక సర్పాకృతిగ నుండినటులను, దిరుపతికడ నప్పర్వత మొక సర్పముయొక్క ఫణాకృతిగ నుండినటులను గన్పట్టును. "అనంతుఁడు", 'శేషుఁడు' అనునవి సర్పమునకు నామములు. సర్పాకృతిగ నుండుటచే నీ పర్వతపంక్తిని శేషాచలమని పేర్కొనుచుండిరి. అనంతుఁడే యిటుల శైలాకృతినొందియుండెననియు, నావిధి శైలాకృతినొందిన యనంతుని ధరించిన భూభాగము 'అనంతధ్ర' దేశమైయుండెననియు, నిదంధ్రుఁ డింద్రుఁడని పేర్కొనఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడినటులనే యీ యనంతప్రదేశమే యాంధ్రదేశమని పేర్కొనఁ బడియుండెననియుఁ జెప్పుచున్నారు.

మనుష్యులు వసింపశక్యముగాని యంధకారబంధురం బగుటచే నౌత్తరాహులీదేశమును "ఆంధ్రిదేశము" (అంధ + రక్ =ఆంధ్రి—దృష్ట్యుపఘాతే యని ధాతువు) అని వ్యవహరించుచు వచ్చిరనియు, కేవల మక్షరతత్త్వము నాధారముఁగ దీసికొని శ్రీ పాఁడి వేంకటస్వామిపాతీగారు చెప్పియుండిరి. ‡ అదియునుంగాక కృష్ణా గోదావరీనదుల మధ్యనుండు ప్రదేశము మాత్రిమే యాంధ్రదేశమని చెప్పియుండిరి.

ప్రాచీనకాలమున నాగరకులు వసింప శక్యముగాని యంధకారబంధురమైన మహారణ్యమధ్యమునందుఁ దొలుత వీరు నివసించియుండుటచే నౌత్తరాహులైన యార్యులు వీరి దేశము నాంధ్రిదేశమనియు, వీరి నాంధ్రులనియుఁ బిలిచిరని చెప్పుమాట యుక్తియుక్తముగనే యున్నదని శ్రీ చరిత్ర చతురానన చిలుకూరి వీరభద్రరావుపంతులుగారు చెప్పియున్నారు.*

భరతఖండమునంగల వివిధభాగములకు నాయాభాగములఁ దొల్దొల్తఁ బ్రత్యేకరాజ్యవిభాగములుగాఁ గావించికొని పరిపాలనమొనర్చిన రాజనామములఁబట్టి ప్రత్యేకనామములు

---

‡ (See-ఆంధ్రాక్షరతత్త్వము-page 42 by Mr. P. Venkata swami Pathi)

(* See ఆంధ్రుల చరిత్ర. Vol. I page 12.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గలిగినటులఁ బురాణములు వాకొనుచున్నవి. అందు ముఖ్యముగ దక్షిణాపథస్థరాజ్యవిభాగము లన్నిటికి నారీతిగనే నామములు గలిగినటులఁ గనిపించుచున్నది. యయాతివంశీయుఁడగు మహామనసుని రెండవకుమారుఁడగు తితిక్షువునిసంతతిలో నాలవతరమువాఁడగు 'బలి' యనురాజున కంగ, వంగ, కళింగ, సింహ, పుండ్ర, ఆంధ్రులను గుమారులార్గురు గలరనియు, వారు తూర్పుభాగముననుండు దేశంబుల బాలించుచు నాయాదేశంబులకుఁ దమతమ నామధేయంబులిడి పరిపాలించిరనియు భాగవతపురాణము జెప్పుచున్నది.

"అనోస్సభానరశ్చక్షుః పరోక్షశ్చత్రయస్సుతాః,
సభానరాత్కాలనాథ స్సృంజయస్తత్పురంజయః॥ ౧.

జనమేజయ స్తస్యపుత్రో మహాశాలో మహామనాః ।
ఉశీనర స్తితిక్షుశ్చ మహామనసఆత్మజౌ॥ ౨.

శిబిర్వనః క్రిమిర్దర్పశ్చత్వారోశీనరాత్మజాః ।
వృషదర్పస్సువీరశ్చ మద్రః కేకయ ఆత్మజాః॥ ౩.

శిబేశ్చత్వార ఏవాసన్ తితిక్షోశ్చ రుశద్రథః ।
తతోహోమోఽథ సుతపాబలిస్సుతపసోఽభవత్॥ ౪.

అంగవంగకళింగాద్యాస్సింహ పుండ్రాంధ్రసంజ్ఞకాః ।
జజ్ఞిరేదీర్ఘతమసో బలేః క్షేత్రే మహీక్షితః॥ ౫.

చక్రుస్స్వనామ్నా విషయాన్ షడిమాన్ ప్రాచ్యగాంశ్చతే*

* Vide భాగవతపురాణము-నవమస్కంధము-ద్వావింశోఽధ్యాయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దక్షిణాపథమందలి పాండ్య, చోళ, కేరళదేశములను బాండ్య-చోళ-కేరళులను ముగ్గురు నృపాలురు తొల్లితొలుత ప్రత్యేకరాజ్యములుగ భాగించుకొని పరిపాలనసల్పియుండుటచే నాపేరులు గలిగినటులఁ గన్పట్టుచున్నది. ఈవడువుననే భరత వర్షమునందలి పెక్కుభాగములకుఁ బ్రత్యేకనామము లేర్పడి యుండినటులఁ బురాణస్థచారిత్రాంశములవలనఁ దెలియు చున్నది. అటులనే 'బలి' కుమారుఁడగు నాంధ్రుఁ డనురాజు ప్రత్యేకరాజ్య విభాగముగఁజేసికొని పరిపాలించినదేశమగుటచే నాంధ్రదేశమని పిలువఁబడుచుండినటులఁ జెప్పుటయే సమంజస ముగ నున్నది.

ఆంధ్రులు వలసవచ్చి నివాసమేర్పఱుచుకొనిన ప్రదేశ మాంధ్రదేశమని కొందఱి యభిప్రాయముగానున్నది. మఱియు నాంధ్రు లనార్యులనియు, ననఁగా నార్యులకంటె భిన్నులనియు నార్యు లీభరతఖండమునకు వలసవచ్చుటకుముందే యొకతెగవా రుత్తరదేశములనుండి వలసవచ్చి యిటనుండు దస్యు, దాస, పిశాచ, రాక్షసాది యనాగరకజాతులతోఁ గలసిమెలసియుండి ఆర్యులు వలసవచ్చి యిటనుండువారలను తరిమివైచి స్థావరము లేర్పాటు గావించుకొనుకాలమున వీ రార్యులధాటికాఁగఁజాలక దక్షిణదేశములకు పఱుగువాఱి దక్షిణదేశమున స్థావరమేర్పఱుచు కొని యుండిరనియు, నాకారణమున వీరిని ద్రావిడులనియు, వీరుండు దేశమును దాౢవిడదేశమనియుఁ బిలువఁబడుచుండె ననియుఁ, గొందఱభిప్రాయపడుచున్నారు. ఆర్యు లీభరతఖండ మునఁబ్రవేశించి యిచటనుండు నాదిమనివాసులగు దస్యు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దాస,రాక్షస,పిశాచాదుల నోటువుచ్చి తఱిమివైచి, సప్తసింధు ప్రదేశము నాక్రమించుకొని పాలించుచుండినట్లును, ఆర్యులచేఁ బ్రథమమున నాక్రమించుకోఁబడి పరిపాలనము గావింపఁబడిన దేశముగాన 'ఆర్యావర్తమ'ని పేర్కొనఁబడియుండినట్లును, అయ్యదియే హిమవత్పర్వతములకును వింధ్యపర్వతములకును మధ్యనుండుప్రదేశమై యుండెననియు, దానినే నేఁటి కాలమున హిందూస్థానమని యనుచుండిరనియుఁ గొందఱుజెప్పుచున్నారు. ఆర్యులట్టు లుత్తరదేశమును వశపఱుచుకొని దక్షిణదేశముం గూడ నాక్రమించుకొనుటకయి విచ్చేసిన మార్గమునకు దక్షిణాపథమనిపేరు వచ్చినట్లును, ఈదక్షిణాపథముననుండు దేశములకే దక్షిణాపథస్థదేశములని యనుచుందురనియు, దక్షిణశబ్దమునుండి దక్కనము బుట్టినదనియు నయ్యదియే హిందీభాషను 'డెఖ్కన్' అని పిలుతురనియు, దానినే యీకాలమున నాంగ్లభాషయందు 'డక్కన్'అని పేర్కొనఁబడుచుండెననియుఁ గొందరభిప్రాయముల వెలిబుచ్చియుండిరి.

ప్రాచీన హైందవవాఙ్మయమును బరిశీలించిన దక్షిణసముద్రము మొదలుకొని యుత్తరమున హిమవత్పర్వతములవఱకును నడుమనుండు భూభాగము 'భారతవర్ష'మనియు, నందుండుజనులు భారతీయులనియుఁ బూర్వము పిలుఁబడుచుండినటులఁ గన్పట్టుచున్నది.

శ్లో॥ హిమాహ్వాందక్షిణం వర్షమ్ భరతాయదదాపితా ।
తస్మాచ్చభారతంవర్షం తస్యనామ్నామహాత్మనః॥ *

---

* (see శబ్దకల్పద్రుమము-3 కాండ 501 పేజీ)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ ఉత్తరం యత్సముద్రస్య హిమాద్రేశ్చైవదక్షిణమ్।
వర్షం తద్భారతంనామ భారతీ యత్రసంతతిః॥" *

"శ్లో॥ ఇదంతుమధ్యమంవర్షం శుభాశుభ ఫలోదయమ్।
దక్షిణస్యసముద్రస్య హిమవాహ్వాస్యా పిచోత్తరమ్॥ ౫.
వర్షంతద్భారతంనామ యత్రేమా భారతేప్రజాః।
భరణాత్తుప్రజానాం వై ననుభారతముచ్యతే॥" ౬
నిరుక్తవచనాచ్చైవ వర్షంతద్భారతం స్మృతమ్। ‡

పూర్వకాలమందీదేశ ముత్తరఖండమనియు దక్షిణఖండమనియు రెండు విభాగములుగ నుండినట్లును, ఆరెండు విభాగములను వేరుపరుచుసరిహద్దు వింధ్యపర్వతములుగఁజేసి వింధ్యకు త్తరభాగమును "ఉత్తరాపథమనియు, దక్షిణభాగమును దక్షిణాపథమనియుఁ బేర్కొనఁబడుచుండినట్లు గన్పట్టుచున్నది.

"శ్లో॥ దక్షిణాపథజన్మానః సర్వేనరవరాంధ్రకాః॥
గుహాఃపుళిందాః శబరాశ్చుచుకామద్రకైస్సహ॥ 42
ఉత్తరాపథజన్మానః కీర్తయిష్యామితానపి।
యౌన,కాంభోజగాంధారాఃకిరాతాబర్బరైస్సహ॥" 43

* * *

పురాణములయం దుదాహృతమైన దేశవిభాగముల క్రమమును బరికించిన ప్రాగ్దక్షిణ భాగములరెంటను నాంధ్రుల

---

* (see విష్ణుపురాణము - అంశ 2. అధ్యా 3, శ్లో 1.)

‡ vide- మత్స్యపురాణము - 113 అధ్యా.శ్లో 5-7)

† vide- మహాభారతము - శాంతిపర్వము. 207 అధ్యా. శ్లో 42-43.]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రశంసయున్నటులఁ గానిపించుచున్నది. ఆరెండు భూభాగము లను దక్షిణాపథమునందుండినటుల గాననగును. కాని యుత్తరా పథమునం దాంధ్రదేశప్రశంసగాని యాంధ్రుల ప్రశంసగాని చేయఁబడియుండలేదు. కాఁబట్టి యాంధ్రు లుత్తరదేశము నుండి దక్షిణాపథమునకు వచ్చియుండిరనిగాని దక్షిణభాగమునఁ దమ పేరనొక జనపథము నేర్పాటుఁగావించుకొని యుండిరని గాని చెప్పుట కవకాశము గాన్పింపదు.

సింధునది ఉత్తరాపథమునందుండినది. సప్తసింధువులని ప్రాచీనులచే బేర్కొనఁబడిన గంగ మున్నగు నదులును ఉత్తరా పథమునందే యుండియున్నవి. "సింధు" శబ్దమును పారశీకులు 'హిందు' శబ్దముగ బేర్కొనుచుండిరి. పారశీకుల భాషయగు జెందుభాషయందు 'స' కారమును 'హ' కారముగ వాడబడు చుండెను. ఆకారణమున ఉత్తరాపథదేశము నానుకొనియుండు పశ్చిమదేశవాసులగు పారశీకు లీదేశమును 'హప్తహిందూ' దేశమని పేర్కొనియుండిరి. అయ్యదియే క్రమక్రమముగ 'హిందూదేశ' మని పిల్వఁబడుచువచ్చెను. అందుండువారు హిందువు లనబరగిరి. హిందువుల కునికిపట్టగుటచే హిందూ స్థానమనియు బిల్వఁబడుచు వచ్చెను.

ఆర్యు లాదిమవాసులుకారా? వలసవచ్చినవారలా?

ఆర్యులీభరతఖండమునకు వలసవచ్చి నివాసమేర్పఱుచు కొనినవారని యిప్పటికి షుమారొకశతాబ్దమునుండియుఁ బాశ్చాత్య చరిత్రకారులచే సిద్ధాంతరాద్ధాంతములు గావింపఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడుచున్నవి. ఈ సిద్ధాంతమునకుఁ దగిన చరిత్రాంశములఁ జూపెట్టక నూహాపోహలచే సృష్టిగావించియుండిరి. అట్టి సిద్ధాంతములనే స్థిరపఱుచుకొని పాఠ్యగ్రంథములలో నెక్కించి బాలురకు బోధసేయ సమకట్టిరి. అయ్యది నానాఁటికిఁ బెఱిగి పెద్దవృక్షమై దినదినాభివృద్ధిఁగాంచి నలుకెలంకుల కావరించుటయేగాక విద్యావిశారదులగు హైందవులలోఁగూడ నార్యులు వలసవచ్చి యిటనివాసమేర్పఱచుకొని యుండినవారేయను మూఢవిశ్వాసమేర్పడుటకుఁ గారణమయ్యెను. పాఠశాలలలో బాలురకు హిందూదేశచరిత్రను బోధసేయుటకై యేర్పడిన పఠనీయ గ్రంథములలో నొకదానియం దీక్రిందివిధి చెప్పబడియున్నది.

1. **Ancient Name.** The name generally given by Early Hindu writers to India is Bharata-Varsha 'the land of Bharata'. This Bharatha is said to have been a celebrated king, who ruled over a vast extent of territory in ancient days.

2. **The Aborigines.** Of the aborigines, that is, the first inhabitants of th country, little is known. The Khonds in Central India, the Bhills in Rajaputana, the Santals in Bengal, the Todas in Southern India and many others are generally regarded as aboriginal tribes.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. The Turanians. The first strangers that entered the country were the ancestors of the four great races of southern India, speaking the four languages Tamil, Telugu, Malayalam and Kanarese. They are generally supposed to have been Turanians of Mangolian and Scythian descent, who came from Tartary and Tibet, and entered India, by the passes of the Himalaya mountains. They have been called Dravidians, from Dravida the name of that part of Southern India peopled by them.

4. The Aryans. Following these Turanians came a people, who called themselves Arya, that is 'Noble'. Their home was in the plateau of Central Asia, somewhere near the sources of the river Oxus. They were a brave and enterprising people, and as they increased in numbers, many of them began to look out for better and richer lands to dwell in. Some of them came South and took up their abode at first on the banks of the river Sindhu (Indus); and their Persian Neighbours, naming them after the river on whose banks they had settled called them Hindus. Fresh swarms of their country-men from time to time

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

came and settled besides these, so that after many years they became so numerous and powerful that they crossed the Sindhu and took possession of the country on its Eastern Banks. But they were not allowed to do so unopposed. The original inhabitants of the country who were at the time called Rakshasas (Giants) Pisachas (Demons) and Dasyas (Demi-gods) were soon up in arms against the invaders, and many fierce fights would seem to have taken place. Steadily, however, though slowly, the Aryans continued to advance, until they overran the valley of the Ganges and occupied Central India. The whole of the country thus conquered by them was called by the Hindu writers 'Aryavarta' abode of the Aryans and it included all the provinces "as far as the eastern and as far as the western oceans between the two mountains" (the Himalaya and the Vindhya mountains). This part of India the Persians called "Hindustan", 'the land of Hindus' while the south of the Vindhya range began to be known as the Dekhan. *

*** Outlines of Indian History by Mr. David Sinclair. M. A., Pages 1 & 2. Printed at S. P. C. K. Press. Vepery. Madras.**

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. పురాతననామము. ప్రాచీన హైందవగ్రంథకర్తలు సామాన్యముగా 'భరతవర్షము' (భరతుని భూమి-రాజ్యము) అని హిందూదేశమును బేర్కొనియుండిరి. ఈ భరతుఁడు ప్రాచీనకాలమునందు బహువిశాల ప్రదేశమును పరిపాలనమొనర్చి ప్రఖ్యాతివడసిన యొక రాజయినటులఁ జెప్పఁబడియున్నాఁడు.

2. ఆదిమనివాసులు. ఆదిమనివాసు లనఁగా నీదేశమునందుఁ దొలుతఁ గాఁపురమున్నవారింగూర్చి తెలియుట లేదు. మధ్యహిందూదేశమునందలి 'ఖాండులు' రాజపుత్రస్థానమునందలి 'భిల్లులు', బెంగాలుదేశమునందుండు 'సంతాలులు', దక్షిణాపథమునందుండు 'తోడులు' ఇంక ననేకమంది సాధారణముగ నాదిమనివాసులుగఁ జూడఁబడుచుండిరి.

3. తురేనియనులు. ఈదేశమునఁ బ్రవేశించిన మొట్టమొదటి పరదేశీయులు దక్షిణాపథమున దమిళము(అరవము) తెలుఁగు, మలయాళము, కన్నడ మను నాలుగు భాషలుమాటాడు నాలుగు గొప్పతెగలకు మూలపురుషులై యుండిరి. వారు తార్తారు, టిబెట్టుదేశములనుండివచ్చిన మంగోలియనులు సిథియనుల వంశీకులగు తురేనియనులై యుందురనియు, హిమాలయపర్వతములలోని కనుమమార్గములగుండా హిందూదేశమును బ్రవేసించిరనియు సామాన్యముగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నూహింపఁబడుచుండెను! వారిచే నివాసమేర్పాటు చేసికొనఁబడిన దక్షిణహిందూదేశములోని భాగమునకు నదివఱకున్న 'ద్రవిడ' యను నామముంబట్టి వారలు 'ద్రావిడు'లని పిలువఁబడుచుండిరి.

4 ఆర్యులు. తురేనియనులపిమ్మట 'ఆర్యుల'మని(ఆర్యఅనగా గొప్ప వంశస్థుఁడు) చెప్పుకొను మఱియొకజాతివారు వచ్చిరి. ఆక్స్యసునది పుట్టినప్రదేశమునకు దగ్గఱగా నెచ్చటనో మధ్యఆసియాలోని సమభూమియె వారి నివాసభూమియైయుండెను. వారు ధైర్యసాహసములుగలవారు. వారిసంఖ్య హెచ్చినకొలఁది వారిలో బహుమంది నివసించుటకు శ్రేష్ఠమును సారవంతమును ఫలవంతమును నగుభూములకై వెదకసాగిరి. వారిలోఁగొందఱు దక్షిణదిశగావచ్చి సింధునదిప్రక్కన మొట్టమొదట నివాసమేర్పఱుచుకొనిరి. అచట వారిసమీపమునందుండు పారశీకులు సింధునది ప్రాంతభూముల నివాసమేర్పఱుచుకొనియుండుటచే దానిపేరునుబట్టివారిని 'హిందువు'లని పేర్కొని యుండిరి. వారిదేశస్థు లప్పటప్పటికి ముఠాలు ముఠాలుగవచ్చి వారిప్రక్కభూములలో నివాసమేర్పఱుచుకొనిరి. పెక్కేండ్ల తర్వాతవారు బహుళసంఖ్యాకులై ప్రబలులై సింధునదినిదాఁటి ప్రాగ్భాగమును స్వాధీనపఱుచుకొనిరి. అట్టిచో వారిని నిరాటంకముగ స్వాధీనము జేసికొననిచ్చియుండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేదు. ఆకాలమున రాక్షసులు, పిశాచులు, దస్యులు అనిపిలునఁబడుచుండు నాదేశపు టాదిమ నివాసులు దండెత్తివచ్చువారిపై తిరుగుబాటొన రించిరి. అట్టియెడఁ పెక్కు ఘోరయుద్ధములు జరిగి నటులఁ గన్పట్టెడిని. గంగానది ప్రవహించెడి పల్లపు భూములనెల్ల జయించువఱకు నిశ్చలముగ మెల్ల మెల్లగ ముందుకుపోసాగి మధ్యయిండియాదేశము నాక్రమించుకొనిరి. వారిచే జయింపఁబడిన దేశము నంతను హైందవ గ్రంథకర్తలు 'ఆర్యావర్తము' (అర్యుల వాసస్థలము) అని పేర్కొనియుండిరి. అందుఁ దూర్పునను బశ్చిమమునను సముద్రముల పర్యంతమును హిమాలయ, వింధ్య పర్వతముల రెంటికినిమధ్యనుండు ప్రదేశమునఁగల రాష్ట్రము లన్నియుఁ జేరియుండెను. హిందూదేశములోని యీభాగమును బారశీకులు 'హిందూస్థానము' హిందువులదేశము, అని పేర్కొనిరి. వింధ్యపర్వత ములకు దక్షిణభాగము'దక్కను'అని వ్యవహరింపఁ బడుచుండెను.[1]

ఇట్టి సిద్ధాంతములనే తదితర పాఠ్యగ్రంథములలో సైత మెక్కించి బాలురకు నుగ్గుబాలవలె నూటిపోయుచుండిరి.

([1] See— డేవిడ్ సింక్లెరుగారి "అవుట్లైన్సు ఆఫ్ ఇండియన్ హిస్టరి- పేజీలు 1 & 2.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అయ్యవి క్రిమ క్రమముగ భారతీయుల మనోహర్మ్యముల నధివసించి సామాన్యముగ విద్యాధికుల మనుకొనెడువారలలో నూటికిఁ దొంబదిమంది కెక్కుడుగ నీ సిద్ధాంతములే వాస్తవ మను భ్రమ ప్రమాదములకు లోనయియుండిరని చెప్పిన భారతీయ సోదరులు మన్నింత్రుగాక !

ఈసిద్ధాంతములవలన నార్యులు భారతీయులుగారనియు, మధ్య ఆసియానుండి భారత దేశమునకు వలసవచ్చినవారనియుఁ, దమిళము, తెలుఁగు, మలయాళము, కన్నడము నాలుగు భాషలను మాట్లాడువారలమూలపురుషులు తార్తారు, టిబెట్టు దేశములనుండివచ్చిన మంగోలియనులయొక్కయు, సిథియనులయొక్కయు సంతతివారనియు, నార్యులకంటె ముందుగనే భరతఖండమునకు వలసవచ్చి దక్షిణ హిందూదేశమును జేరియుండిరనియు, ఖాండులు, భిల్లులు, తోడులు, సంతాలులు మున్నగువారలే భరతఖండమున కాదిమనివాసులనియు, నార్యుల నెదుర్కొనినటులఁ జెప్పఁబడు దస్యు, దాస, రాక్షస, పిశాచాదులు ఆర్యులకంటె భిన్నులనియు, ననార్య (ఆర్యులు కానివారు)లనియు వారలే భారత దేశ నివాసులనియు స్ఫురించుచున్నది.

మధ్యఆసియా ప్రదేశమునుండి యార్యులీభరతఖండమునకు వలసవచ్చినటులఁ జెప్పఁబడు సిద్ధాంతములేగాక ధ్రువఖండ (North Pole Regions) ప్రాంత భూములనుండియు, యూరపుఖండ ప్రాంతభూములనుండియు, తురుష్కస్థానము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(Turkeystan), ఆసియా మైనరు, ఉత్తరమెసపొటోమియా బాక్ట్రియాప్రాంత్రభూములనుండియు వలసవచ్చియుందురనియుఁ జరిత్రకారులు గొందఱు తమ తమ యూహాపోహాలు సాగిన విధమున నిరాధారములగు సిద్ధాంతములఁ బెక్కింటిని బ్రతిపాదించియుండిరి.

ఇప్పట్టునఁ దెలుఁగుభాషను మాతృభాషగ మాటలాడుచు నాంధ్రులమని చెప్పికొనువారు భరతఖండమునందాదిమ నివాసులుకారా? కానిచో నేదేశమునుండి యేకాలమున నెట్లు వచ్చి యిచట స్థావరమేర్పఱుచుకొని యుండిరో తెలిసికొనుట యాంధ్రసామ్రాజ్యచరిత్ర మెఱుంగఁగోరువారల కావశ్యకమని తోఁపక మానదు. భరతఖండమునంగల ఖాండులు, తోడులు, భిల్లులు, సంతాలులు మున్నగు తెగలవారుదక్కఁ దక్కిన తెగలవారలీభరతఖండవాసులుకారా? ఇతర ప్రదేశములనుండి వలసవచ్చియుండిరా? అటులేని యెచటనుండి యెప్పుడెట్లు వలస వచ్చియుండిరను నంశములను సందర్భానుసారముగఁ దెలిసికొన వలసియుండును.

వలసవిధానమందలి ప్రధాన సిద్ధాంతములు.

ఆర్యులీభరతఖండమునకు వలసవచ్చినవారలని ప్రతిపాదింపఁబడిన సిద్ధాంతములలో నుత్తర ధ్రువప్రాంతభూముల (North Pole regions)నుండియు, యూరపుఖండ(European Continent) ప్రాంత భూములనుండియు, మధ్య ఆసియా (Central Asia)ప్రాంతభూములనుండియు వలసవచ్చియుండిరని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతిపాదించిన సిద్ధాంతము లెక్కుడు ప్రాముఖ్యమును వహించి యుండెను.

ఉత్తరధ్రువ సిద్ధాంతము.

ఉత్తరధ్రువ ప్రాంతభూములనుండి 'వలసక్రమము' జరిగియుండునను సిద్ధాంతమును దొల్దొల్త "మానవజాతి పుట్టుక" (Origin of Human Race) యను గ్రంథమును విరచించిన ఫ్రెంచిదేశీయుఁడగు సపోర్టాపండితుఁడు ప్రతిపాదించి యుండెను. సృష్ట్యారంభమున నుత్తరధ్రువ ప్రాంతప్రదేశము సమానమగు శీతోష్ణస్థితులుగలిగి మానవునకు నివాసయోగ్యముగ నుండెననియు, నాకాలమున హిందూదేశము (భరత ఖండము) శీతోష్ణాధిక్యతచే మానవునకు నివాసయోగ్యముగ లేకుండెననియు, నందువలన మానవసృష్టి తొలుత నుత్తరధ్రువ ఖండ ప్రాంతమునందే జరిగియుండవలయుననియు, అచటనుండి మానవుఁడు దక్షిణఆసియాభూములకు వలసవచ్చియుండు ననియుఁ గేవలము వానియూహలనే యాధారముఁజేసి సిద్ధాంత మొకదానిఁ గావించియుండెను.

"The entire human race originated on the shores of the Polar Sea at a time when the rest of the Northern Hemisphere was too hot to be inhabited by man". [1]

---

1 Vide Origin of Human Race by Mr. D. Suporta.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శేషించిన ఉత్తరభూగోళభాగము మానవనివాసమునకత్యుత్కృష్టమైయున్నకాలమున మానవజాతియంతయు ధృవసముద్ర తీరములం దుత్పత్తి యయ్యెను." 1

ఈ సిద్ధాంతము నూతనముగాఁగొని డాక్టరు వారను పండితుఁడు "స్వర్గస్థాపన లేక కనిపెట్టఁబడిన స్వర్గము."(Paradise Found) అను గ్రంథమున మానవజాతియొక్క బాల్యదశ ఉత్తరధృవము దగ్గఱనయి యుండెనని చెప్పియున్నాఁడు.

"The Cradle of human race was at the North Pole" 2

"మానవజాతియొక్క శైశవడోలిక ఉత్తరధృవము దగ్గఱనై యుండెను." (Vide. స్వర్గస్థాపన by Dr. Warran)

లోకమాన్య బాలగంగాధరతిలకు పండితుఁడు ఆర్కిటిక్ హోమ్ (The Arctic Home) అను గ్రంథమున హిమప్రళయ యుగమునకుఁ బూర్వము వైదికమానవుల పూర్వీకుల నివాసము ఉత్తరధృవమున కెచ్చటనో దాపుననై యుండెనని చెప్పియుండెను.

"The home of the ancestors of the Vedic people was somewhere near the North Pole before the Glacial Epoch." 3

---

1 (See మానవజాతి పుట్టుక.)

2 Vide. The Paradise Found by Dr. Warran.

3 Vide. The Arctic Home by Lok. B. G. Tilak.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఐరోపాఖండ సిద్ధాంతము.

ఆర్యుల శైశవడోలిక (Aryan Cradle) అను గ్రంథమునందు టోమశ్చెక్కు మున్నగువారలు యూరపుఖండమందలి ప్రాగ్భాగమునుండియు, వాన్ లోహరు మున్నగువారలు జర్మనీదేశమునుండియు, ఫ్రెడరిక్ ముల్లరు, కూనో మున్నగువారలు యూరపుఖండమందలి యుత్తరభాగమునుండియు, నార్యులు వలసవచ్చినటులఁ జెప్పియుండిరనియు, పెంకా పండితుఁడు స్కాండినీవియా (Scandinavia నార్వేస్వీడను దేశములు) ఆర్యుల కాదిమనివాసమని వాదించియుండిరనియు, వీరందఱీవిధమునఁ బ్రతిపాదనలు సల్పుచుండ విస్తీర్ణమైన "రాకిటినో బాడుప్రదేశ" మార్యుల కుత్పత్తిస్థానమైయుండెనని పోషీ పండితుఁడు సమర్థించుచుండెననియుఁ జెప్పఁబడియున్నది.

"Tomaschech and others are for Eastern Europe. A few such as Von Lohar etc., are for Germany, Frederick Muller, Cuno etc.,are for Central Europe, Linden, Schmidt and others are for Northern Europe; Penka argues that Scandinavia was the cradle of the whole Aryan Race; while Posche maintains that the Aryan race originated in the Great Rokitino swamps." [1]

ఆర్యుల వ్యుత్పత్తి(Origin of Aryans)యనుగ్రంథమును రచియించిన "ఈసాకు టెయిలరు" (Isaac Taylor) పండితుఁడు

1 Vide, Aryan Cradle, Page 35.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యూరపుఖండమందు వ్యవహారమందుండు భాషలన్నిటిలో లిథూనియను (Lithunian) భాష కెక్కుడార్షత్వముఁ గలదనియు, నా లిథూనియనుభాషనుండి సంస్కృతభాషపుట్టి యూరపుఖండమునుండి భరతఖండమునకుఁ జేరియుండుననియు మున్నగు విపరీత సిద్ధాంతములఁ గావించుచు నార్యులు యూరపుఖండము నుండి భరతఖండమునకు వలసవచ్చియుందురని చెప్పియుండెను.

"Sanskrit must have reached India from Europe"§

ఆర్యుల శైశవడోలిక (Aryan Cradle)గ్రంథకర్తయు గూడ అవెస్టా (Avesta- పారశీకుల వేదగ్రంథము) కంటెను, వైదిక సంస్కృతముకంటెను మఱే యేయితర భాషలకంటెను యూరపుఖండమందలి లిథూనియనుభాష మిపులఁ బ్రాచీన మైనటులఁ గన్పట్టుచున్నదనియు, నాకారణమున జాతులన్నిటి కంటెను లిథూనియను జాతివారు మిక్కిలి ప్రాచీనులనియు నిప్పటికి నిలచియున్న అతిపురాతన ఆర్యజాతిచిహ్నమైనటులఁ గన్పట్టుచున్నదనియుఁ జెప్పియున్నాఁడు.

" The Lithunian language of Europe presents an Archaic character which no other tougue neither the Avesta nor even the Vedic Sanskrit does and therefore the Litbunians appear to be the oldest and the only surviving relie of the most ancient Aryan race." (*Aryan Cradle*)

యూరపుఖండమునుండి యార్యులు భరతఖండమునకు వలసవచ్చినటులఁ బ్రతిపాదించు " యీసాకుటెయిలరు "

§Vide. Origin of Aryans by Isaac Taylor- Page 20.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున్నగువారు యూరపుఖండమున జర్మనులు, లెట్టులు, స్లైవో, నియనులు, గ్రీకులు, ల్యాటినులు, కెల్టులు అను నాలుతెగల వారు కలరనియు, హిందూదేశమునుండి యీలు తెగలు బైలు దేరి యీలు పర్యాయములు వలసవచ్చి యీలు జాతులుగ యూరపులో స్థావరమేర్పఱుచుకొనిరని చెప్పుట యసంభవ మనియు, నా యీలు శాఖలవారిలో నొకరు చీలిపోయి భరత ఖండమున (ఇండియాదేశమున) నార్యులుగా నిలిచిరని చెప్పుట సమంజసముగనుండుననియు మున్నగుకుతర్కములఁ గావించి యుండిరి. ఇంతియగాక హిందూదేశమునందలి యార్యులు దేశద్రిమ్మరులనియు, యూరపుఖండమునందు స్థావరముగనుండు జాతులవా రట్టియార్యులసంతతి యనిచెప్పుట కవకాశముండ దనియు, వా రితరదేశములనుండి వలసవచ్చినటుల దృష్టాంత ములు గాన్పించుటలేదనియు సూచించియుండిరి. భరతఖండ ములోని యార్యులు యూరపుఖండమునుండి వలసవచ్చిరను నిరాధారములగు నూహాపోహలచేఁ గుతర్కములు గావించుచు సిద్ధాంతీకరించుటకు 'యీసాకు టైలరు' పండితుఁడు సాహసించి యుండెనుగాని యూరపుఖండములోని జాతు లితరదేశముల నుండి వలసవచ్చినటులఁ జెప్పుట కేయాధారమును గాన్పించుట లేదట! అందుచే వా రితరదేశములనుండి వలసవచ్చినవారని చెప్పుట కవకాశము లేదట!

భరతఖండమునందలి యార్యులు యూరపుఖండము నుండి వలసవచ్చినటు లుపపాదించిన 'యీసాకు టైలరు' పండి తున కుత్తరధ్రువప్రాంతభూములనుండి వలసవచ్చినటుల సపోర్టా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పండితునిచే నుపపాదింపఁబడిన సిద్ధాంతము కంటకముగఁ గన్పట్టెను. ఆసిద్ధాంతమును ద్రోసిపుచ్చినంగాని తమ సిద్ధాంతమునకుఁ బ్రాముఖ్యత కలుగనేఱదని తలంచి యుత్తరదేశమునుండి దక్షిణదేశమునకు 'వలసక్రమము' జరగినటుల నిదర్శనములు గాన్పింపవనియు, విధాయకముగ నుత్తరభూములయందలి తెగలవారిని దక్షిణభూములయం దుంచినను, దక్షిణదేశములందలి తెగలవారి నుత్తరదేశమందుంచినను నామరూపక్రియలులేక నశింతురనియు, నక్కారణమున నుత్తరధ్రువ ప్రాంతభూముల నుండి యార్యులు భరతఖండమునకు వలసవచ్చిరని చెప్పుటకు వీలుండదనియుఁ జెప్పుచు నుత్తరధ్రువప్రాంతభూములనుండి యార్యులు భరతఖండమునకు వలసవచ్చియుందురని 'సపోర్టా' పండితునిచేఁ జేయఁబడిన సిద్ధాంతమును ద్రోసివైచియుండిరి.

యూరపుఖండమునుండి వలసవచ్చినట్లు వాకొనువారి సిద్ధాంతములను బట్టి—

1. భరతఖండమందలి హైందవుల భాషయగు సంస్కృత భాషకంటెను యూరపుఖండమందలి లిథూనియను భాష యెక్కువ పురాతనముగఁగన్పట్టుచున్నదనుటయు, సంస్కృత భాష యూరపునుండి హిందూదేశమునకు వచ్చియుండిన దనుటయు,

2. యూరపుఖండమందలి పలుతెగలవారు పెక్కుసారులు భరతఖండమునుండి (ఇండియాదేశమునుండి) వలసవచ్చి యూరపులో స్థావరమేర్పఱుచుకొని యుండిరనుటకంటె

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వారియందొక తెగవారు వలసవచ్చి హిందూదేశమున స్థావర మేర్పఱుచుకొనిరని చెప్పుట యెక్కుడు సంభవముగఁ గన్పట్టుచున్నదనుటయు,

3. యూరపుఖండమందలి తెగలవారొక్కచోట స్థిరముగఁ గాపురమున్న వారనియు, హిందూదేశములోని యార్యులు దేశద్రిమ్మరులనియు, నాకారణమున నొక్కచోట స్థిరముగఁ గాపురమున్న తెగలవారిలో నొకరు చీలి హిందూదేశమునకు వలసివచ్చిరని చెప్పుట సంభవముగ గన్పట్టుచున్నదనియుఁ జెప్పుటయు,

ముఖ్యముగ గమనింపఁదగిన విషయములై యున్నవి.

మధ్యఆసియా సిద్ధాంతము.

ప్రస్తుతకాలమునం దెక్కుడు ప్రాముఖ్యతకలిగి విద్యార్థులకుఁ బిన్నఁటనాఁటనుండియు బోధించు సిద్ధాంత మార్యులు మధ్యఆసియా పరిసరభూములనుండి హిమాలయ పర్వతముల లోని కనుమమార్గముల ద్వారమున హిందూదేశమునకు వలస వచ్చి నివసించు నాదిమనివాసులగు దస్యు, దాస, రాక్షస, పిశాచాదు లనువారల జయించి దేశము నాక్రమించుకొని యుండిరనుటయే!

ఆర్యులు మధ్యఆసియా ప్రాంతభూములనుండి భరత ఖండమునకు వలసవచ్చినటులఁ దొలుత సిద్ధాంత మొనర్చినది "లాసెన్" పండితుఁడై నటులఁ గన్పట్టుచున్నది. మానవో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్పత్తి తొట్టతొలుత ఆసియాఖండముకోని ఆక్సస్, జాక్సర్టిస్, నదుల వ్యుత్పత్తిస్థాన ప్రాంతభూములయందే యుండుననియు, నచటినుండి 'చలసక్రియము' బయలుదేరి యుండుననియు 'లాసెన్' పండితుఁ డూహించియుండెను. ఆక్సస్, జాక్సర్టిస్ నదులు రెండును మధ్యఆసియా ఖండమునఁజుట్టి పశ్చిమముగఁ బ్రవహించి కాస్పియన్ (Caspean Sea) సముద్రమునఁ గలియుచున్నవి.

"లాసెన్" పండితుని యభిప్రాయమును జేయూఁతఁ గాఁగొని పారశీకుల వేదగ్రంథమగు 'అవెస్టా' ను భాషాంతరీకరించు సందర్భమున "ఇండోజర్మను తెగలకుఁబుట్టుక హిందూ దేశమనెడి యూహను మనము వెంటనే త్రోసివేయవచ్చును. వారిజన్మభూమి యిరేనియన్ దేశమునందలి తూర్పుభాగమగు ఆక్సస్, జాక్సర్టిస్నదుల వ్యుత్పత్తి ప్రదేశమున కనుగొనవలసి యుండుననను లాసెన్ పండితుని యూహను మేమంగీకరించుచున్నాము" అని ప్రొఫెసరు స్పీగెలుపండితుఁడు చెప్పియుండెను.

"We may, therefore, at once set aside the supposition that India was the cradle of the Indo-German races. We prefer to assume with Lassen that their original abode is to be sought in the Extreme East of the Iranian country in the tract, where the Oxus & Jaxarties take their rise"[1]

1, Vide, Avesta by Prof. Spiegal.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మఱియు ప్రొఫెసరు ష్లెగలు (Prof. Schlegal) పండితుండు హిందువుల యుత్పత్తి (Origin of Hindus) అను గ్రంథమునం దీవిధముగఁ జెప్పియుండెను.

"It is no wise probable that the migration which have peopled so large a part of the Globe should have commenced at its Southern extremity, and have been constantly directed from that point towards the North and West. On the contrary, everything concurs to persuade us that the colonies set out from a central region in divergent direction. According to this supposition, the distances which the colonists would have to travel up to the time of their definitive establishment become less immense; the vicissitudes of climate to which they were exposed became less abrupt; and many of the emegrant tribes would thus make an advantageous exchange, as regards fertility of soil and the temperature of the air. And where is this Central country to be sought for, if not in the interior of the great continent in the neighbourhood and to the East of the Caspean Sea." [1]

"భూగోళమందలి దక్షిణపుగోననుండి 'వలసక్రమము' బయలువెడలి విషువకుండ నచలనుండి యుత్తర పశ్చిమ దిశల కేఁగి యంత పెద్దభూభాగమును మానవతరంగములతో నింపె ననుట యేమాత్రమును సంభావితముగాదు. అందుల కతిరిక్తముగ నేదేనొక మధ్యప్రదేశమునుండి నలుకెలంకులకుఁ జీలికలుగ 'వలసక్రమములు' జరగియుండెనని ప్రోత్సహించు

1 Vide Origin of Hindus by Prof. Schlegal.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టకుఁ బ్రతివిషయమును సరిపోవుచున్నయది. ఈ యూహ ననుసరించి వలసపోవువారలు నివాసమేర్పాటుఁ గావించుకొనఁ దలఁచిన గమ్యస్థానమునకుఁ బ్రయాణము సేయవలసినదూరము తగ్గును. శీతోష్ణపరిస్థితులయందలి పరిణామములు స్వల్పవై ప రీత్యముకలవి యగును. వలసపోవు తెగలవారు బహుమంది యీ విధముగ భూసారములందును, శీతోష్ణాది స్థితులయందును, అనుకూలమగు మార్పులు గావించుకొనఁ గలుగుదురు. కాస్పి యన్ సముద్రమునకుఁ దూర్పుఁగ నానుకొనియుండెడి యీ గొప్పఖండము (ఆసియాఖండము) యొక్క మధ్యప్రదేశము గాక కనుఁగొనవలసిన మధ్యప్రదేశ మింకెచ్చట యున్నది?"*

వీరి వ్రాతలనుబట్టి యార్యులు హిందూదేశ నివాసుల నియు, నచటనుండి కొందఱు జర్మనీప్రాంతములకు వలసవెళ్ళి స్థావరము లేర్పఱుచుకొనియుండిరనియుఁ బ్రాసిన సిద్ధాంతము లున్నటుల స్పష్టముగఁ గన్పట్టుచున్నది. పూర్వకాలమున హిందూదేశమునుండి వలసవచ్చి స్థావరమేర్పఱుచుకొనిన యా ర్యుల సంతతివారమని చెప్పుకొనుటకుఁగాని, యితరు లనుకొను టకుఁగాని, లాసెన్, స్పీగెలె, ష్లెగల్ మున్నగు పాశ్చాత్య పండితులు న్యూనతగఁ దలంచియుండినటులఁ గన్పట్టుచున్నది. అట్టి సంకుచిత భావముచే న్యాయమగు (నిజమగు) సిద్ధాంత

* (Vide హిందువుల యుత్పత్తి - by Prof. Schlegal, Origin of Hindus.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములఁ దాఱుమాఱుచేసి నూతనసిద్ధాంతముల సృష్టిచేయఁ బ్రారంభించినటులఁ గన్పట్టుచున్నది.

ఈ సిద్ధాంతమునే బన్సన్ పండితుఁ డామోదించుచు "పరంపరఁగవచ్చు చరిత్ర ప్రారంభకాలమునం దార్యులతెగలు హిమాలయపర్వతములలోని మంచుగడ్డలనుదాఁటి దక్షిణముగ సప్తనదులవైపు వలసవచ్చునటుల మనము చూచుచున్నారము."

"ఈవిధముగ వలసవచ్చుటకుఁ బూర్వము గ్రీకులు, ఇటాలియనులు, శ్లావోనియనులు, జర్మనులు, కెల్టులు అనువారల పూర్వులతోఁగలసి ఉత్తర పరిసరప్రదేశములలో నివసించుచుండిరి."

"సంకుచితములగు హిందూకుష్, హిమాలయ పర్వతలోయలను దాఁటినతరువాత హిమాలయపర్వతముల కీవల నున్న యాదిమవాసులను సులభముగ జయించి ముందుకుఁ దఱిమివైచిరి."

అని చెప్పియున్నాఁడు.

"At the first dawn of traditional History, we see these Aryan tribes migrating across the snow of Himalayas, southwards towards the 'Seven rivers''.

"That before this time they had been living in more Northern regions, within the same precincts with the ancestors of Greeks, the Italians, Slavonians, Germans and Celts."

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"After crossing the narrow passes of the Hindukush or Himalayas, they conquered or drove before them as it seems without much effort, the original inhabitants of the Trans-Himalayan Countries." [1]

లాసెన్ పండితుఁడు మార్గమిదియై యుండునని యూహించెను. ష్లెగలు పండితుఁడంతికన్న వేఱుమార్గము కనుపింపదని చెప్పెను. స్పీగెలు పండితుఁడదియె నిశ్చయమగునని చెప్పి యుండెను. చివఱకు బన్సెన్ పండితుఁడు చూచినటులఁ జెప్పి యుండెను. నల్వురు పాశ్చాత్యపండితు లిటులఁ జెప్పుచుండఁగా నసత్యమగుట యెట్టులని తక్కుంగల పాశ్చాత్యపండితులు కొందఱు తంధానపదములఁ బాడియుండిరి. ఆ సిద్ధాంతమునే విద్యావిధానమున హిందూదేశచరిత్రను బోధించుపట్ల విద్యార్థులకు నూఱిపోయుచుండిరి. కేవలము విదేశీయచరిత్రకారులేగాక విద్యాధికారులగు భారతీయపండితులు గొందఱీసిద్ధాంతములనే స్వీకరించి సువ్విపాటలు పాడుచుండిరి.

వలసవిధాన సిద్ధాంతముల విమర్శనము.

ఇట్టి విపరీతసిద్ధాంతములఁ బ్రసాదించిన పాశ్చాత్యవిద్వాంసులాసిద్ధాతముల నుపపాదించుపట్టున సలిపిన పరిశోధనలయందుఁ దమ నిశ్చితాభిప్రాయములకు (దాము ముందుగనిశ్చయించుకొనిన యభిప్రాయములకు) భిన్నముగఁ గన్పట్టు భారతీయుల శ్రుతి, స్మృతి, తిహాసపురాణములు మున్నగు వాఙ్మయమునం గలచరిత్రాంశములను—ఐతిహ్యములగు చరిత్రాంశము

1 Vide Bemsen's Outlines. Vol. I Pages 129 to 131.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లను—అన్నింటిని హైందవ గ్రంథకర్తలచే నతిమోక్తులుగఁ జెప్పఁబడి యుండెననియు, సత్యేతరములనియు, గల్పితకథలనియు, విశ్వసింపఁదగనివనియు నొక్కగీటుతోఁ ద్రోసిపుచ్చుచుండిరేకాని వానియందలి సత్యాసత్యములను నిష్పక్షపాతదృష్టితోఁ బరిశోధనలు సలిపియుండిరనుట కవకాశము గానిపించుటలేదు. ఆదర్శములందును—సంప్రదాయములందును—సిద్ధాంతములందును— నడవడులయందును— ప్రాక్పశ్చిమములకు హాస్తిమశకాంతరభేదము కలిగియుండఁగా పరిశోధనమున నేమి, పరిశీలనమున నేమి నిష్పాక్షిక దృక్పథ మెట్టులుండునో దురూహ్యముగా నున్నది.

"యాదృశీభావనాయత్ర సిద్ధిర్భవతితాదృశీ"— అని కదా భగవద్గీత—భారతీయులకుఁ జారిత్రిక గ్రంథములే లేనను చుండిరి. కాని భారతీయసిద్ధాంతముల విశ్వసించి పరిశోధనలుసలిపి సిద్ధాంతీకరింపఁ బ్రారంభించినచో వారిగుండియలవియునటుల నెన్నియో కోట్ల సంవత్సరములనుండియున్న భారతీయులచరిత్రను జెప్పవలసివచ్చును గదా! భారతీయ సిద్ధాంతశాస్త్రగణితములనుబట్టి సృష్టిక్రమ మిప్పటికెన్నియో కోట్ల సంవత్సరములు వెనుకకుఁ బోవును. పాశ్చాత్య విద్వాంసుల మతమున కాధారమగు బైబిలులోని సృష్టిక్రమ వత్సరములను దలంచుకొని శకందుకాల మొకవత్సరముగ నెంచుకొనిన సంకను వెనుకకుఁ బోవుచుండెను. ఇట్టి సందర్భమున నెవరి శాస్త్రగణితము నొప్పుకొనవలసియుండును? హైందవ శాస్త్రగణితము సరియనిన తమ తమగ్రంథమగు బైబిలులోని సృష్టిపరిమితి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలాదులను గుఱించిఁ చెప్పినవిషయములు సరియైనవికావని చెప్పుటయేగదా! వారందులకంగీకరింతురా? ఎన్నటి కట్టులంగీకరింపరు. కావుననే భారతీయుల గ్రంథములయందతిశయోక్తులు మెండనియు, విశ్వసింపఁ దగనివనియు నొక్క గీటుపెట్టి కుతర్కములచే సిద్ధాంతముల బయలుదేఱఁ దీసియుండిరి. భారతీయుల ప్రాచీన వాఙ్మయమును గూడ నిష్పాక్షికభావముతోఁ బరిశోధించి విమర్శించి భారతదేశ యదార్థచరిత్ర నెఱుంగఁ బ్రయత్నించుట భారతీయుల విధియని తలంచెద. అయినను పాశ్చాత్య విద్వాంసులచేఁ బ్రకటింపఁబడినసిద్ధాంతము లన్నిటిని సరకుచేయక విడువవలసినదని యభిప్రాయముకాదు. న్యాయముగనుండినంతవర కంగీకరింపఁ దగియుండును. "బాలాదపి సుభాషితమ్" అని కదా!— భారతదేశ యథార్థచరిత్ర నెఱుంగఁగోరు ప్రతి భారతీయునకును దమ వాఙ్మయమునందుఁ జెప్పబడిన చరితాంశములను, సాంప్రదాయములను, విదేశీయుల సిద్ధాంతములు మున్నగు వానినెల్లను న్యాయదృష్టితోఁ బరిశోధనలుసల్పి విమర్శించి వాస్తవమెద్దియో తెలిసికొని లోకమునకు వెల్లడిచేయుట కర్తవ్యమని వేఱుగ జెప్పనవసరములేదు.

ఈ సిద్ధాంతములు పెక్కురు వైదేశికపండితులు వ్రాసిన రచనలనుబట్టియే యెంతవరకొప్పిదములో మున్ముందు కనుఁగొందము.

ఉత్తరధ్రువఖండప్రాంత భూములనుండి యార్యులు వలసవచ్చియుందురని సపోర్టాపండితుఁడు సేసిన సూచనను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యూరపుఖండప్రాంత భూములనుండి వలసవచ్చియుందురని వాదనలు చేయువారలే త్రోసిరాజని. ఇఁక యూరపుఖండ ప్రాంత భూములనుండి వలసవచ్చియుందురను సిద్ధాంత మెంత వఱకొప్పిదమైయుండెనో యోచింతము.

భాషాసాంప్రదాయములన్నిటికి సంస్కృతభాష మాతృభాష కాదా?

యూరపుదేశమందలి లిథూనియనుభాష భరతఖండము నందలి సంస్కృతభాషకంటె నెక్కుడు పురాతనమయినదనియు, యూరపుదేశమునుండి సంస్కృతభాష హిందూదేశమునకుఁ జేరియుండెననియుఁ జెప్పుట యొక కారణముగఁ దీసికొని యుండిరి. ఈ సిద్ధాంతము నుపపాదించిన ఈసాకుటెయిలరు (Isaac Taylor) పండితుఁడు "ఆర్యుల శైశవడోలిక" సంస్కృతము జెందు భాషలు మాటలాడు ప్రదేశమునందయి యుండవలయు న"ని హోఫరు పండితుఁడు చెప్పియుండినటుల నుదాహరించి యుండిరి.

"The Cradle of Aryans must have been in the region where Sanskrit and Zend were spoken." 1

మఱియొకచోట లిథూనియన్ భాషకంటెను సంస్కృత వాఙ్మయము దాదాపు మూఁడువేల సంవత్సరములు పూర్వ కాలమునుండి యుండినటులను, లిథూనియన్ భాషయొక్క స్వరశాస్త్రవిధానము (ధ్వనులను తెలిపెడువిధానము)సంస్కృత

1 Vide Origin of Aryans - Page 39 by Isaac Taylor.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాషావిధానమునకు మాత్రమే తగ్గిపోవుచున్నదనియుఁ జెప్పియున్నారు.

'The Sanskrit literature is older by nearly 3000 years than the Lithunic."

"Its Phonetic System is inferior only to Sanskrit."[1]

"సంస్కృత వాఙ్మయము లిథూనియను వాఙ్మయమునకంటె 3000 సంవత్సరములు ప్రాచీనమై యున్నది."

"దానియొక్క (లిథూనియన్ భాషయొక్క) స్వరశాస్త్ర విధానము (ధ్వనులను తెలియఁజేయు విధానము) సంస్కృత భాషా విధానమునకుమాత్రమే తగ్గిపోవుచున్నది"

ఈ నిర్ణయములు తమచే నిర్ణీతమైనసిద్ధాంతమున కొక కారణముగఁ జూపించిన భాషావైషయక వాదనకు భంగకరముగ నుండుటచే భాషావిషయ మొక జాతియొక్క ప్రాచీనతను స్థాపనచేయఁజాలదని యొక గెంటు గెంటిరి. లిథూనియను భాషకంటెను సంస్కృతవాఙ్మయము మిగుల ప్రాచీనముగఁ గన్పట్టినను లిథూనియను భాషయే ప్రాచీనమనిరి. కాని కారణములఁ జూపినవారు కారు. ప్రథమమున లిథూనియను భాష సంస్కృతమునకంటె ప్రాచీనమగుటచే మానవసృష్టి తొట్టతొలుత లిథూనియను భాష మాటలాడు ప్రదేశమునందేర్పడియుండెననియు, అటనుండి యితర దేశములకు 'వలసక్రమము' జరగియుండుననియు, నా కారణమున సంస్కృతభాష

1 Vide Origin of Aryans- Page 259.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యూరపునుండి హిందూదేశమునకుఁ జేరియుండెననియుఁ జెప్ప సాహసించిరి. కాని సంస్కృతభాషయే మిగుల ప్రాచీనమగు భాషయని తేలినప్పుడు భాషావిషయ మొకకారణముగఁ బరిగణించుటకు వీలులేదనిరి. దీనింబట్టి సంస్కృతభాష యూరపుదేశమునుండి హిందూదేశమునకుఁ జేరలేదనియు, సంస్కృతభాష హిందూదేశములోనిదేసనియు, యూరపు ఖండములోని భాషలన్నిటికంటెను మిగుల ప్రాచీనమయినటులఁ జెప్పఁబడు లిథూనియను భాషకంటె 3000 సంవత్సరములకుఁ బూర్వమే సంస్కృతవాఙ్మయము వ్యవహారములో నుండెననియు స్పష్టముగఁ దెలియుచున్నది. ప్రపంచమునఁగల భాషాసాంప్రదాయములను బరికించినచోఁ బ్రతిభాషయును సంస్కృతభాషాపదముల ననుకరించుచున్నది. మఱియు సంస్కృతభాషయన్ననో సంపూర్ణమగు భాషగానుండి ప్రత్యేకవాఙ్మయము గలిగియుండినది. ఇతర భాషాసాంకర్యములేనిది. ఇతర దేశీయభాషలయందు హిందూదేశమందలి పురాతనంబగు సంస్కృతభాషాపదము లెక్కుడుగ నుండుటచే మిగుల ప్రాచీనకాలములందు హిందూదేశవాసు లాదేశములకు వలసపోయియుందురనియుఁ, గ్రమక్రమముగ వారిభాష సాంకర్యమునొంది యా రూపము మారియుండుననియుఁ జెప్పఁదగియుండును. భాషాసాంప్రదాయములను గుఱించి చెప్పు సందర్భమున కర్జన్ పండితుఁడొక వ్యాసమున "జెండు, గ్రీకు, ల్యాటిన్, గోథిక్ మున్నగు భాషలన్నియు సంస్కృతభాషనుండియే వెవ్వేరుకాలములం దుద్భవించెనని చెప్పియుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"I venture to affirm that they Zend, Greek, Latin, Gothic etc., have all sprung up at different periods from the Sanskrit."[1]

ప్రొఫెసరు బీము (Prof: Beam) పండితుఁడును

"మనకిష్టమున్నను లేకున్నను (అన్ని భాషలయందును) మిగుల ప్రాచీనమగు సపురూపమగు ప్రయోగము లన్నిటికి మూలములకై గత్యంతరములేక సంస్కృతభాషమీఁదనే యాధారపడవలసి వచ్చుచున్నది. నిస్సందేహముగా నా భాషయందే (సంస్కృతభాషయందే) వాటిని మనము కనుఁగొనుచున్నాము."

"We are driven, whether we like it or not to look to 'Sanskrit' the oldest extant forms and we undoubtedly find them there".[2]

అని చెప్పియుండెను.

సంస్కృతభాషనుండి యితరభాషలన్నియు నుద్భవించి నటులఁ జెప్పుటచే సంస్కృతభాష ప్రాథమిక భాషయనియు, నట్టిభాషను మాటాడువారు మానవసృష్టిలో మొట్టమొదటి తెగవారనియుఁ గాన్పించుచున్నది. హిందువుల వేదభాష సంస్కృతభాషయని యెల్లరొప్పుకొను విషయమే యైయున్నది. హైందవుల కాదిభాష వేదభాషయే యైయున్నది. కావున హైందవుల కాదిభాషయగు సంస్కృతభాషనుండియే యితర భాష లుత్పన్నములయి యుండెననియు అట్టిభాషల మాటాడు

1 Vide J. R. A. S. of Great Britain & Ireland Vol. XVI.
2 Vide Prof. Beam's article in J.R. A. S. Vol. V.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వారీ హైందవులనుండి చీలిపోయియుందురనియుఁ జెప్ప నొప్పు చున్నది.

ఫ్రెంచి విద్వాంసుఁడగు "లూయి జకోలియటు" (Mons: Louis Jaccolliat) పండితుఁడు 'ఐరోపాఖండ మం దలి తెగలన్నిటికిని హిందూదేశ మునికిపట్టనియు, హిందూ దేశమే మాతృభూమియనియు, సంస్కృతభాషయే నిరాక్షేప ణీయమైనట్టియు, విస్పష్టమైనట్టియు నిదర్శనముగ నున్నదనియుఁ జెప్పియున్నాఁడు.

"Sanskrit is in itself the most irrefutable and most simple proof of the Indian Origin of the races of Europe and of its maternity." 1

'జకోలియటు' పండితుఁడే సంస్కృతభాషను గురించి చెప్పు సందర్భమున చేకొనఁగోరు "ప్రాచీన నవీనభాషా ప్రయోగములన్నియు నీ యాదినభాష (సంస్కృతము) నుండి యే పుట్టుచున్న"వని చెప్పియున్నాఁడు.

"The primitive language from which ancient and modern idioms are descended" 2

"ఆర్యుల భాషయందలి మిగుల ప్రాచీనమగు ప్రయో గములన్నియు ఋగ్వేదమునందును, అవెస్తాయందును గలవు. కావున నార్యుల శైశవడోలిక సంస్కృతము, జెందుభాషలు మాటాడు ప్రదేశమునందై యుండవలయు" నని ప్రొఫెసరు హాఫర్ పండితుఁడు చెప్పియున్నాఁడు.

---

1 Vide- La- Bible Dance Le'Inde- Page 21 by Louis Jaccolliat.

2 Vide La-Bible Dance Le'Inde- page 178.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"The most archaic forms of Aryan Speech are preserved in the Rig Veda & Avesta and the Crade of the Aryans must have been in the region where Sanskrit and Zend were spoken"

టైలరు పండితుఁడును సంస్కృతభాషా విషయముం గూర్చి వ్రాయుచు నీవిధమునఁ జెప్పియుండెను.

హిందూదేశముపై దండువెడలి యెందఱో గెలుపొంది సర్వమును ధ్వంసముగావించి తమ విజయచిహ్నముల నెలకొల్పి యుండినను, రాజ్యములు మారుచు కాలపరిస్థితులు విషమస్థి తుల జెందుచువచ్చినను, అసమానమైన భాషాసమృద్ధియు, వైచిత్ర్యములుగలిగిన యీభాష,యూరపుఖండమున గ్రాంధిక భాషలనిపేర్కొనఁబడు భాషాసంప్రదాయములకు మూలమగు నీభాష గ్రీకుభాషయందలి మృదుత్వమునకును, రోమను భాష యందలిపటుత్వమునకును మూలాధారమగు నీభాష(సంస్కృత భాష) యిప్పటికిని హిందూదేశమునం దిట్లు లభ్యమగుటఁజూడ నత్యాశ్చర్యమును-వర్ణనాతీతమును-నై యుండెను.

"It was an astounding discovery that Hindustan, over which so many conquerors had passed in wrath and left their foot-prints as they went, possessed, in spite of changes of realms, and chances of time a language of unrivelled richness and variety; a language, the parent of those dialects that Europe has fondly called classical- the source alike of Greek Flexibility and Roman Strength." [1]

---

1 Vide Mr. Taylor's paper on Sanskrit Literature in J. R. A. S. Vol. II

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"హిందూదేశము మనకేమి నేర్పఁగలదు" (India, what can it teach us)అను గ్రంథమును రచించిన ప్రొఫెసరు మాక్సుముల్లరు (Prof: Max-Muller)పండితుఁడు సంస్కృత భాషనుగుఱించి వ్రాయుచు నీక్రిందివిధముగఁ జెప్పియుండెను

" సంఘవిప్లవములచేతను, మతసంస్కారములచేతను, విదేశీయుల దండయాత్రలచేతను బలుమారు విపత్పరంపరలకు లోనైనను హిందూదేశమునందిప్పటికిని బ్రాచీనకాలమునుండి యిప్పటివఱకును అవిచ్ఛిన్నముగ (సంస్కృతభాష) నిలిచియుండుట యాశ్చర్యమై యున్నది. ఇప్పటికిని మిగుల విశాలమగు నీదేశమునం దెల్లెడల మాతృభాష సంస్కృతభాష యనియే చెప్పతగియున్నది. నూఱేండ్లనుండి యాంగ్లేయులు ప్రభుత్వము సేయుచు నాంగ్లేయవిద్యాబోధనముగావించుచుండినను 'డాంటి' కాలమునందు ల్యాటిన్ భాష యూరపులో వ్యవహారమునందుండినదానికంటె నేఁడుగూడ హిందూదేశములో సంస్కృతభాష యెక్కువగా నుపయోగింపఁబడుచున్నది."

" Yet such is the marvellous continuity between past and present in India that in spite of Social convulsions, religious reforms, foreign invasions, Sanskrit may be said to be still the only language that is spoken over the whole extent of the vast country. Even at present moment after a century of English rule and English teaching, I believe, Sanskrit is more widely understood in India than Latin was in Europe at the time of Dante." 1

---

1 Vide- India what can it teach us- Page 80.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇటులనే పలువురు పాశ్చాత్య విద్వాంసులు భరతఖండ వాసులకు మాతృభాషయగు సంస్కృతభాష ప్రపంచమునఁ గల సంప్రదాయ భాషలన్నిటికంటెను మిగుల ప్రాచీనమగు భాషయనియు, నితర భాషలన్నిటికిని మూలమగు భాషయై యుండినదనియు, నంగీకరించియుండిరి. అట్టి యంగీకారము లను బట్టియే యితర భాషలకన్న మిగుల ప్రాచీనమగు సంస్కృత భాషను మాతృభాషగాఁగల భారతీయు లితర దేశములనుండి భరతఖండమునకు వలసవచ్చి యుండురనుట సంభావ్యముగఁ గన్పట్టుటలేదు. మఱియు సంస్కృతభాష యూరపుఖండ మందు సంప్రదాయముగ నుపయోగింపఁబడుచున్న భాషల (Classical Languages) నుండి వెలువడినది కాదనియు, నట్టి భాష లన్నింటికిని సంస్కృతభాషయే మూలమైనటులఁ గన్పట్టు చున్నది. భాషాసాంప్రదాయమునుబట్టి ప్రాచీన హైందవులు లేక ప్రాచీనార్యు లితర దేశములనుండి హిందూదేశమునకు వలస వచ్చియుండురని యూహించుటకైన నవకాశము గన్పట్టుట లేదు.

ఇఁక భరతఖండవాసులు యూరపుఖండమునుండి వలస వచ్చియుందురను సిద్ధాంతమును వెలిబుచ్చినవారి కారణము లలో మఱియొకటి "యూరపుఖండమునందలి పలుతెగలవారు పెక్కుసారులు భరతఖండమునుండి వలసవచ్చి యూరపుఖండ ములో స్థావరమేర్పఱుచుకొని యుందురనుటకంటె నా తెగల వారలలో నేదే నొక తెగవారు వలసవచ్చి హిందూదేశమున స్థావర మేర్పఱుచుకొని యుందురని చెప్పుట యెక్కువ సమంజ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సముగఁ గన్పట్టుచున్నదనుట"యై యున్నది. ఈ కారణము నంతగాఁ గమనింపఁ దగియుండదు. ఏలన మొట్టమొదట క్రైస్తవమతము ఆసియాఖండములోని పాలస్తీనదేశమునఁ బుట్టి క్రమక్రమముగ యూరపుఖండమునందలి దేశములన్నిటికిని వ్యాపించి యిప్పుడు యూరపుఖండమందంతటను ప్రధానమతముగఁ బ్రబలియున్నది. యూరపుఖండమునందే గాక ఆఫ్రికా, అమెరికా, ఆసియా, ఆస్ట్రేలియా ఖండములందును వ్యాపించియున్నది. బౌద్ధమతము తొలుత హిందూదేశమునం దుద్భవించి యభివృద్ధిఁగాంచి దేశదేశములకు వ్యాపించి చైనా జపాన్, మున్నగు ప్రదేశములయందు నేఁటికాలమునఁ బ్రాధాన్యమతముగఁ బ్రబలియున్నది. ఈ కాలమునఁ గ్రైస్తవమతము పాలస్తీనదేశమునందును, బౌద్ధమతము హిందూదేశమునందును నామమాత్రావశిష్టములుగ నున్నవి. "ఈసాకు టైలరు" పండితుని సిద్ధాంతమును బట్టి యా మతములు అనఁగాఁ గ్రైస్తవమతము యూరపుఖండములోని పెక్కుదేశములలో నేదేనొక దేశమునుండి చీలివచ్చిన యొక శాఖవారివలన పాలస్తీనదేశమునందును, బౌద్ధమతము చీనా, జపాన్ మున్నగు దేశములలో నేదే నొకదేశమునుండి చీలివచ్చిన యేదేనొకశాఖ వారివలన హిందూదేశమునందును స్థాపింపఁబడియుండునని చెప్పుటయే యెక్కుడు సంభవముగఁ గన్పట్టునని చెప్పవలసియుండును గదా! అటులఁ జెప్పుట కడు హాస్యాస్పదముగనుండునని వేఱుగఁ జెప్ప నగత్యములేదు. ఇట్టి కుతర్కములనుగావించుచుఁ జరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాృంశముల నిర్ధారణ చేయుబూను టంతకంటెను హాస్యాస్పద మని చెప్పనలెనా!

ఇఁక యూరపుఖండమునుండి వలసవచ్చియుందురని చూపఁబడిన కారణములలో

"యూరపుఖండమునందలి తెగలవారు స్థావరముగ నొకచోటఁ గాపురమున్న వారలట! హిందూదేశమందలి యార్యులు దేశద్రిమ్మరులఁట! ఆకారణమున స్థావరముగ నొకచోటఁ గాఁపురమున్న తెగలవారిలో నొకరు చీలి ఇండియాకు వలస వచ్చిరని చెప్పుట సంభవముగఁ గన్పట్టుచున్నద"నుట మఱి యొకటియై యున్నది.

ప్రాచీన హైందవులు గోవులను దమ సర్వస్వముగ నెంచి కొనుచుండిరి. వేదములు మున్నగువానియందు గోపరిభావ మధికముగ వర్ణింపఁబడి యున్నది. గోవు లధికముగాఁగలవానిని సంపన్నునిగఁ బరిగణించియుండిరి. యజ్ఞయాగాది క్రితువుల యందును, శుభాశుభ కార్యములందును గోవులనే బహూకరణ మొనర్చుచుండిరి. ప్రభువులుమున్నగువారు దానములు, బహుమతులు మున్నగువానినిచ్చు పట్టున గోవులనే యిచ్చుచుండిరి. పందెములు వేయునప్పుడుసైతము గోవులనే యొడ్డుచుండెడివారలు. వీనినన్నిటిని గమనించినచోఁ బ్రాచీన హైందవులు ధనముకన్న గోధనమునే యెక్కువగఁ బరిగణించుచుఁ గాపాడుచు వచ్చియుండిరని విస్పష్టమగుచున్నది. అంతియె గాక హైందవులు వ్యవసాయమునం దెక్కుడభిలాష గలిగి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్యవసాయమువలన జీవనము చేయుచుండినటులఁ దెలియు చున్నది. వ్యవసాయమున కెద్దులావశ్యకములయి యుండెను. ఆకారణమునఁగూడ గోవులు ముఖ్యావసరమయినవే యుండెను. ప్రాచీనహైందవులు (ఆర్యులు) గోవులనే తమసర్వస్వముగా నెంచి కాపాడి వృద్ధిచేసికొనుచుండుటనుబట్టియే వారలు దేశ దిమ్మరులని తలంచుట కెక్కుడు ప్రతిబంధకముగఁ గన్పట్టు చున్నది. ఆలమందలఁజేర్చక గొఱ్ఱెలమందలఁజేర్చుకొని గొఱ్ఱెల కాపరులై యున్నయెడల స్పష్టముగ దేశదిమ్మరులని చెప్పిన విశ్వసించుట కొక్కింతబాగుండెడిది. దేశదిమ్మరులకు గొఱ్ఱె లుపకరించినట్లు గోవులుపకరింపవు. దేశములఁ బర్యటించు పట్టున శీతోష్ణాదిభేదములను గొఱ్ఱెలవలె గోవులు సహింపఁ జాలవు, దూరదేశములు ప్రయాణముసేయుటకును గోవులు పనికిరావు. ఎచ్చటనో స్థావర మేర్పాటుచేసికొనుటకై తగు ప్రదేశమును వెదకికొనుచు దేశదేశములు తిరుగువారలు తమ గోవులను బ్రతిదినమును జక్కఁగఁ బరామర్శ చేసికొనుట కేమాత్ర మవకాశ ముండనేఱదని వేఱుగఁజెప్పనగత్యములేదు, ప్రతిదినము గోవును బరామర్శింపక యుపేక్షించినను, దూర ప్రయాణములు సలిపినను దిగులునడి, భీతిఁజెంది క్షీణించును. కాళులు మెత్తవడి గిట్టలు పుండ్లుబడి రోగములకాకరమగును. ఆకారణమున నయ్యవి క్రమముగా నశించిపోవును. పూర్వము నుండియు గోవులనే తమసర్వస్వముగ నలవఱచుకొన్నదియు, వ్యవసాయము తమవృత్తిగా నలవఱచుకొన్నట్టియు నేజాతి యైనను స్థావరముగ నొకచోటనుండు జాతిగనే పరిగణింపఁబడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వలసి యుండును గాని వేఱువిధముగ నెంచ వీలులేదు. వేద యుగమునాఁటి హిందూదేశ (Vedic India) మను గ్రంథమును రచించిన 'జినైడి రగోజిన్' పండితుఁడును, ఋగ్వేదమును భాషాంతరీకరించిన 'ప్రొఫెసర్ విల్సన్' పండితుఁడు మున్నగు పాశ్చాత్యపండితులే యీ యభిప్రాయములను వెల్లడించి యుండిరి.

"The cow unlike the sheep is unfit for a nomadic life and incapable of bearing the hardship of a continued change and marching. The least neglect in the case of them, the least pressure of overwork, causes loss of flesh and spirits, agonising sorehoofs, then illness and death in a very short time."[1]

"గొఱ్ఱెలవలెఁ గాక గోవులు దేశ దేశములు దిరుగు వారి (దేశద్రిమ్మరుల) జీవనమున కనుపయోగములు. ఎడ తెగని ప్రయాణములు చేయుటవలన, శీతోష్ణస్థితుల మార్పులవలనఁ గలుగు కష్టములను సహింపఁజాలవు. వానినిఁ (గోవులను) బరామర్శించుటలో నేమాత్ర ముపేక్షజరగినను, ఎక్కువ పనివలన నేమాత్రము బాధకలిగినను, అయ్యవి చిక్కి, అధైర్యముఁజెంది, గిట్టలువేదనతోఁ గూడిన పుండ్లునడి, రోగములకుఁ బాలై స్వల్పకాలములో మృతిఁ జెందును."[2]

"It has been a favourite notion with some eminent scholars that the Hindus at the period of the composition of Hymns were a nomadic and pastornal people. This opinion seems to rest only upon

1 Vide- Vedic India- Page 63

2 Vide Vedic India page 68

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

the frequent solicitations for food, horses, and cattle which are found in the Hymns and is unsupported by any more positive statement. That the Hindus are not nomades is evident from the repeated allusions to fixed dwellings and villages and towns. They were in a still greater degree, an agricultural people as is evidenced by their supplication for abundent rain and for the fertility of the earth and by the mention of agricultural products particularly barely."[1]

"హైందవులు (హిందువులు) వేదమంత్రములను రచించు కాలమున దేశద్రిమ్మరులనియుఁ, బసులకాపరులనియుఁ గొంతమంది ప్రఖ్యాతివహించిన పండితులకుఁ బ్రియమైన యభిప్రాయమయి యుండెను. ఆహారముం గూర్చియు, గుఱ్ఱములు, పశువులు, మొదలగువానిం గూర్చియు వేదమంత్రములయందుఁ బలుతావులనున్న ప్రార్థన శ్లోకములఁ బట్టి యట్టి యభిప్రాయముఁ జెందినటులఁ గన్పట్టుచున్నది. ఇంతకంటె నితర కారణము లెవ్వియును బలపఱుచుటలేదు. స్థిరనివాసములను గుఱించియుఁ బల్లెలు, పట్టణములను గుఱించియుఁ బదింబదిగఁ జెప్పఁబడు గాథలను బట్టి హిందువులు దేశద్రిమ్మరులు గారని స్పష్టముగఁ గన్పట్టును. సువృష్టికొఱకును, ఫలవంతముగ భూమి యుండు నిమిత్తమును గలవారి ప్రార్థనలఁ బట్టియు వారిచేఁ బేర్కొనఁబడిన ధాన్యములఁ బట్టియు నందు ముఖ్యముగ యవలను బేర్కొనుటను బట్టియు వా(హిందువులు) రెక్కువ పేర్గాంచిన వ్యవసాయ మవలంబించిన శాఖవారై యుండిరి.[2]

---

1 Vide. Prof. Wilson's Translation of Rig Veda.
2 Vide. Prof. Wilson's Translation of Rig Veda;

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ రీతిగఁ గొందఱు పాశ్చాత్య విద్వాంసులే హిందువులు దేశద్రిమ్మరులుగారని స్పష్టీకరించుచుండిరి. హైందవార్యులు దేశద్రిమ్మరులనియు స్థిరనివాసముగల యూరపుఖండమందలి తెగలవారలలో నొక తెగవారు చీలి హిందూ దేశమునకు వలసవచ్చియుందురనుట సంభవముగఁ గన్పట్టుచున్నదనుట యెంతమాత్రము విశ్వసనీయము గాదు.

మానవోత్పత్తి ఎచటజరగెను—భరతవర్షమునఁగాదా?

ప్రథమమున మానవోత్పత్తి యూరపుఖండముననై యుండుననియు, నటనుండి యితర భూభాగములకు వలసపోయి యుందురనియుఁ గనఁబడుచుటకై

"మానవజాతి నాల్గవయుగాంతమున ఫ్రాన్సు, బ్రిటను, దేశములందు నివసించియుండవలెను. ఖగోళశాస్త్ర సిద్ధాంతముల ననుసరించి డాక్టరు క్రోలు, ప్రొఫెసరు గీకీగార్లు చెప్పినటుల 80,000 సంవత్సరముల ప్రాచీనతఁగల క్రిందటి హిమప్రళయానంతరము వెనుక కరుగు హిమము ననుసరించి మానవజాతి పోయియుండవలెను"[1]

"Man must have inhabited France and Briton at the close of the quaternary period, and must have followed the retreating ice of the last Glacial Epoch, to the close of which Dr. Croll and Professor Giekie assign on astronomical grounds an antiquity of some 80,000 years."[2]

---

1 Vide- Origin of the Aryans Page 19

2 Vide: Origin of the Aryans, Page 19.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని యీసాకు టెయిలరు పండితుఁడు చెప్పియుండెను.

స్కాట్లండు దేశమునఁ బ్రభుత్వమువారిచే నియమితుఁడు కాఁబడిన భూగర్భశాస్త్రజ్ఞుఁడగు (Geologist) డాక్టరుక్రోలు (Dr: croll) పండితుఁడు స్కాట్లండు దేశమున భూగర్భ పరిశోధనలు గావించి "శీతోష్ణస్థితియు- కాలము" (Climate and Time) అను గ్రంథమును రచించియుండెను. అందు భూగర్భ పరిశోధనలనుబట్టి క్రిందటి హిమప్రళయకాలము ముప్పదిలక్షల వత్సరముల క్రిందట జరగియుండుననియు, భూమియొక్క సృష్టిపరిమితకాలముదియే యైయుండుననియుఁ జెప్పియుండిరి. (Vide Climate & Time by James croll pages 312 & 313) ఈ పండితుఁడే చివరకుఁ బ్రకృతపు భూమియొక్క సృష్టికాల పరిమితి పదికోట్ల వత్సరముల కాలముకంటెను మించియుండఁ జాలదనియు, క్రిందటి హిమప్రళయకాల మిప్పటికి 240,000 సంవత్సరములకు మించియుండఁ జాలదనియుఁ జెప్పియుండెను.

"The entire Geological history of our own Globe must be comprised within less than 100 millions of years, and that consequently the commencement of the Glacial Epoch cannot date much further back than 240,000 years"[1]

భూగర్భమును బరిశోధనలు సల్పు నపుడు ఫ్రాన్సు, బ్రిటను దేశములయందు 80,000 సంవత్సరములక్రిందట సంభవించిన కాలవైపరీత్యముచేఁ దటస్థించిన హిమప్రళయమునకు ముందు మానవజాతి యుండినటుల సూచించుచు డాక్టరుక్రోలు, ప్రొఫెసరు గీకీగార్లు చెప్పియుండిరేగాని 'యీసకు' టైల రూహించి

1 Vide- Climate & Time- Page 355

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నటులఁ దక్కిన భూభాగము మానవవిరహితమనిగాని, ఫ్రాన్సు, బ్రిటను దేశములయందే ప్రథమమున మానవోత్పత్తి జరగి యుండినటులఁ గన్పట్టుచున్నటులఁగాని, యఁటనుండి హిమపరిశ యూనంతరము వెనుక కరుగు హిమమునను సరించి మానవజాతి వలసపోయి యుండుననికాని సూచనలనేనిఁ గావించియుండలేదు.

భూగర్భశాస్త్రి సిద్ధాంతములు.

మానవోత్పత్తినిగుఱించి భూగర్భశాస్త్రజ్ఞులు (Geologists) గావించిన సిద్ధాంతములఁ గనుఁగొందము.

భూగర్భశాస్త్రజ్ఞులు సృష్టిపరిణామమును గుఱించి విమర్శలుసలిపి యీభూమియొక్క నైఖరినిబట్టి ప్రథమమున గ్రావరూపముగ నుండెననియుఁ, బిదపఁ గ్రమక్రమముగ గట్టిపడి యుండెననియుఁ దలఁచి యాకాలమునకు "అజాయిక్ యుగ" (Azoic Age) మని పేరిడియుండిరి. తరువాతి కాలములను సిలూరియన్, కంబ్రియన్—లారెంషిన్ యుగములని విభజించియుండిరి. కంబ్రియన్ యుగప్రారంభమునుండి యీకాలమువఱకు 7,00,00,000 (యేడుకోట్ల) వత్సరములకుఁ బైకాలమై యుండునని వాల్కాటు (Walcott) పండితుఁడును, 60 (అఱువది)కోట్ల వత్సరములై యుండునని మేక్‌గీ (Mac Gee) పండితుఁడునుఁ జెప్పియున్నారు. అజాయిక్ యుగమంతకుఁ బూర్వమైయుండెను. భారతదేశమున భూగర్భశాస్త్ర పరిశోధనలు గావించిన మెడ్లికాట్ (Meddlecot) బ్లాంఫోర్డు (Blamford) డాక్టరు ఓల్డుహామ్ (Dr. Oldham)డాక్టరు నోట్లింగు మున్నగు పండితులు గావించిన సిద్ధాంతములను గమనించిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మొట్టమొదట మానవోత్పత్తి భారతదేశమునందే యైనటులఁ జెప్పు సిద్ధాంతమును బలపఱుచుచున్నవి.

" Aryavarta seems to have enjoyed mild climate from the end of Azoic Age and the commencement of Palazoic Epoch."

" There are some very curious indications of a low temparature having prevailed in the Indian Area at very ancient times"[1]

"అజాయిక యుగాంతమునుండియు పాలక్జాయిక యుగప్రారంభమునుండియు నార్యావర్తము మంచి శీతోష్ణస్థితిని గలిగియుండినటులఁ గన్పట్టుచున్నది."

"అతిప్రాచీనకాలములందు హిందూదేశమునఁ దక్కువైన శీతోష్ణస్థితులు వ్యాపించియుండినటుల మిగుల యపురూపమైన చిహ్నములు గొన్ని కలవు."[2]

" The combrian fossils in the Salt Range of the Punjab are decidedly a solid proof in favour of a Low Temperature having prevailed and the consequent origin of vitality in Aryavarta, in the extremely ancient period of the Earth's History."[3]

"పంజాబు దేశమందలి కంబ్రియన్ యుగీయములగు శిలాజములు (భూమిలోనుండి త్రవ్వి యెత్తఁబడిన శిలారూపమైపోయిన జంతుసంబంధమైనట్టియు, ఉద్భిజ్జసంబంధ మైనట్టియు

1 Vide. Mannual of Geology of India by Meddlicot & Blamford preface Page 22

2 Vide- Mannual of Geology of India by Meddlicot & Blamford - preface page 22.

3 Vide Manual of Geology of India by R. P. Oldham Page 109.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వస్తువులు) ప్రపంచచరిత్రయందతిప్రాచీనకాలమున నార్యావర్త మునఁ దక్కువైన శీతోష్ణస్థితి ప్రబలియుండెననియు, నాకారణ మునఁ దొలుత నట మానవోత్పత్తి జరగియుండెననియు ఖచిత ముగాఁ జెప్పుటకుఁ బ్రబలనిదర్శనములై యున్నవి."

"The elevation of the Aravalli Range probably dates from the Pre-Vindhyan times. The Vindhyans are the latest Azoic rocks of the Peninsula."[2]

"ఆరావళీపర్వతపంక్తియొక్క ఔన్నత్యము ప్రాయశః వింధ్యావళికిఁ బూర్వకాలమునుండియుండినటులఁ గన్పట్టుచున్నది. వింధ్యావళి యీ ద్వీపకల్పమున (హిందూదేశమున) అజాయిక యుగాంతమునందుండిన గుట్టలై యున్నవి." 2

మఱియు నభివృద్ధిసెందిన ఖండము తూర్పుదేశముగా నుండెననియు, నభివృద్ధిఁ జెందుటయందయ్యదియే ముఖ్యస్థా నము నాక్రమించి యుండెననియు, భూతకాలమున జరగిన సం దర్భములఁబట్టి యీమహత్తర ప్రాగ్దేశమున నొకచోట మాన వోత్పత్తి జరగియుండుననియు, మానవజాతి విస్తృతమగుటకు ఆసియా ఖండమునందు నైఋతి (South-western Asia) భాగముకంటె వేఱుభాగము తగియుండుటలేదనియు, నట్టి కేంద్ర స్థానమునుండియే గొప్పఖండములగు ఐరోపా, ఆసియా, ఆఫ్రికా ఖండములకు మానవజాతి వ్యాపించియుండెననియు ప్రొఫెసరు దానా(Prof. dana)పండితుఁడు చెప్పియుండెను. 4

---

1 Vide Manual of Geology of India by R. P. Oldham page 109.
2 Prof. Meddlicot & Blamford
3 Prof: meddicot & Blamford.
4 Manual of Geology by James D. Dana pages - 585 - 586, Ed. 863.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇతరాధారములు.

ప్రొఫెసరు మాక్సుముల్లరు పండితుఁడు "మనమందరము ప్రాగ్దేశమునుండి వచ్చియున్నారము. మనమెక్కువ గొప్పగాఁ దలఁచునదెల్లను (మనవిజ్ఞానమంతయు) మనకుఁ బ్రాచ్యఖండమునుండి వచ్చినదే" నని చెప్పియుండెను.

"We all come from the East, all that we value most has come to us from the East."[1]

హైందవుల దేవతలవంశావళి (Theogony of Hindus) అను గ్రంథమును రచియించిన కౌంటు బోర్నస్టుజర్నా (Count Bjornstjerna) పండితుఁడు

"బ్రాహ్మణమత శైశవడోలిక నిమిత్తమేగాక క్రమక్రమముగఁ బశ్చిమమున యెతోపియా, యీజిప్టు, ఫినోషియా దేశములకును, దూర్పున సయామ్, చైనా, జపాన్ దేశములకును, దక్షిణమున సిలోన్, జావా, సుమత్రా ద్వీపములకును, ఉత్తరమున పరిషియా, చాల్డియా, కొల్చిస్ దేశములకును, అటనుండి గ్రీసు రోములకును గట్టకడపట వానికుత్తరముననుండు మండలములకును వ్యాపించిన హైందవులయొక్క శ్రేష్ఠమగు నాగరకత శైశవడోలిక నిమిత్తముకూడ నచ్చటనే (భారతదేశమునందే) మనము వెదుకవలయు" నని చెప్పియున్నాఁడు."[2]

"It is there we must seek not only for the Cradle of the Brahmin Religion, but for the Cradle

1 Vide. India - What can it teach us - Page 32.

2 Vide Theogny of Hindus - Page 168.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

of the High Civilisation of the Hindus, which gradually extended itself in the west to Ethopia to Egypt, to Phaenicia; in the east to Siam, to China, to Japan; in the south to Ceylone, to Java, and to Sumatra; and in the north to Persia, to Chaldea and to Colchis whence it came to Greece and to Rome, and at length to the remote abode of the Hyperboreans".[1]

భరతఖండమే ఆర్యుల ఆదిమనివాసము.

హిందువు లాదినుండియు భరతఖండవాసులేకాని యితర దేశములనుండి వలసవచ్చినవారుకారు. అట్టి యభిప్రాయములను వెలిబుచ్చుచు సిద్ధాంతములు సలిపిన పలువురు చరిత్రకారులు పండితులు మున్నగువారి రచనల కొన్నింటి నీక్రిందఁ గనఁబఱిచెదను.

"To say that it (emigration) spread from a central point is a gratutious presumption and even contrary to anology for emigration and civilisation has not spread in a circle but from east to west."[2]

"'వలసక్రమ' మొక మధ్యప్రదేశమునుండి వ్యాపించియుండె ననెడియూహ నిరాధారమేగాని వేఱుగాదు. ఇంతియె గాక సామాన్యపద్ధతికి విరుద్ధము. ఏలన వలసవిధానమును, నాగరకతావ్యాప్తియు, వలయాకారముగ నడచియుండలేదు. తూర్పునుండి పశ్చిమమునకు వ్యాపించియుండెను."

1 Vide Theogony of Hindus - Page 168.

2 Vide Lord Elphinston's History of India. Page 95.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"It is opposed to their foreign origin, that neither in the Code of Manu, nor I believe in the Vedas, nor in any book that is certainly older than the Code, is there any allusion to a prior residence, or to a knowledge of more than the name of any country out of India. Even Mythology goes no further than the Himalayan chain in which is fixed the inhabitation of Gods."[1]

"మనుధర్మశాస్త్రమునందుఁగాని, లేక నాకుఁ దెలిసి నంతవఱకు వేదములయందుఁగాని, లేక మనుధర్మశాస్త్రమున కంటె నిశ్చితముగఁ బ్రాచీనములగు మఱి యేయితర గ్రంథముల యందుఁగాని వారి (హిందువుల) పూర్వపు వాసస్థలమును గుఱించిగాని, భరతఖండమునకు బాహిరమునందుండు నేయితర దేశనామములను గుఱ్ఱెఱిఁగియుండినటులఁగాని, చెప్పఁబడియుం డమి వారు పరదేశజులని చెప్పుటకు ప్రతిబంధముగ నున్నది. వారి పురాణగాథలు సైతము దేవతల నివాసములు హిమపత్ప ర్వతములను దాఁటిపోవుటలేదు."

అని చెప్పియున్నాఁడు. ఇయ్యది హైందవులు వలస వచ్చినవారలుకారని సిద్ధాంతీకరించుచున్నది.

సంస్కృతవాఙ్మయమును బరిశోధన సల్పిన మూయర్ (Mr. Muir) పండితుఁడు—

"I must however begin with a candid admission that, so far as I know, none of the Sanskrit books, not even the most ancient, contain any distinct

1 Vide History of india by Lord Elphinstone.

SRI JAGADGURU VISHWARADHYA JNANA SIMHASAN JNANAMANDIR LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 7484
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

reference or allusion to the foreign origin of the Indians."[1]

"నాకుఁ దెలిసినంతవఱ కే సంస్కృత గ్రంథమునందుఁ గాని, అతి పురాతనమగు నే యితర గ్రంథమునందుఁగాని, హిందూదేశస్థులకుఁ బరదేశజన్మత్వ మారోపింపఁదగిన సంబంధములుగాని, గాథలుగాని కాన్పించుటలేదని యథార్థముగ నొప్పుకొనుచునే ప్రారంభింపవలయును."[2] అని చెప్పియున్నాఁడు.

ఆర్యులు హిందూదేశమునకు వలసవచ్చినవారలా యను విషయమును జర్చించుచు కర్జ్ఞ్ పండితుఁ డీవిధముగ వ్రాసియుండెను.

"This region is not acquired by invasion or subjugation, when, had such an event really happened, or had any tradition of any such event existed, it is more probable that the circumstances would have been mentioned with some degree of national pride, or been alluded to in some manner or other. No such tradition is to be found throughout the whole extent of Sanskrit Literature ancient or modern."[3]

" ఈప్రదేశము దండయాత్రలవలనఁగాని, జయించిగాని సంపాదింపఁబడి యుండలేదు. అట్టిసందర్భమే నిజమై యుండిన, లేక అట్టిసందర్భమేదియైనను జరగియుండినట్టు లేవిధ

1 Vide Muir's Original Sanskrit Texts Vol. II page 322.

2 Vide- Original Sanskrit Texts Vol II p. 322.

3 Vide- J. R. A. S. Vol. XVI Page 191.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగనో సాంప్రదాయసిద్ధముగఁ జెప్పుకొనఁబడుచుండిన, అట్టి విజయమును జాతీయపరాక్రమగర్వముతో నెచ్చటనేని యేదో నొకవిధముగ సహజముగఁ జెప్పుకొనియుందురు. ప్రాచీనాధునికసంస్కృతవాఙ్మయమునం దెచ్చట నట్టి వృత్తాంతమే కానరాదు.''§ అనియు,

"Assuming the Aryans to have been immigrants in India, let us inquire from what quarter they are likely to have entered India?

1. *Firstly*. Could they have penetrated from the West?

From an examination of the structure of the Persic and Zendic, the oldest forms of dialects of ancient Persia, it is evident that both have been derived from Sanskrit, thus proving that ancient Persians derived both the names of Personages mentioned in their scriptures and their language itself from the Aryans.

2. *Secondly*. Did the Aryans enter India from the North or North-West?

History does not record the existence of any civilised people....with a language and religious system similar to those of the Aryans from whom they might have decended and who could have entered India.

3. *Thirdly*. Did the Aryans migrate from the East?

---

§ Vide J. R. A. S. Vol. XVI - Page 191.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

The only people who could have penetrated into India from this quarter are the Chinese who belong, I need scarely remark, to a race entirely distinct in Language, Religion, Laws, Manners, from the Aryans who have clearly no geneological relations with them.

4. *Fourthly.* Did the Aryans originally issue from the table-land or Tibet in the North-East?

Independently of the Physical barrier of great chain of Himalayas, which appear to have been one of the causes which determined the westernly and North Westernly direction of the Aryan migrations, the same ethnical objection applies to this hypothesis as to that of their Chinese origin.

5. *Fifthly.* Could they have migrated from any quarter originally inhabited by the Phenicio-Arabian or semitic race?

Under this supposition, words of an undoubted semitic origin would long since have been found in Sanskrit. But the structure of the latter and its total dissimilarity to any semitic dialect, are fatal to such a conjucture.

6. *Sixthly & Finally.* Are the Indians to be traced to an Egyptian Origin?

It would appear that the language of that people belongs rather to the semitic family which would seem to separate them at once from the

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Aryans, thus rendering the descent of the latter from the former highly improbable.

From these considerations, it follows that there is not sufficient foundation for the Hypothesis that the Ancient Aryans, Indians or Hindus entered India proper from some external region. On the contrary, the facts above delineated point out to the conclusion that the rise and progress advanced in arts and civilisation of these remarkable people are the growth of their own land developed during the course of long ages and communicated to the other nations "$

" ఆర్యులు హిందూదేశమునకు వలసవచ్చిన వారలే యని యూహించి, యేవైపునుండి హిందూదేశమున బ్రవేశించి యుందురో విచారింతము.

1. మొదటిది. పశ్చిమమునుండి ప్రవేశించి యుందురా?

ప్రాచీన పర్షియాదేశమునందలి పురాతనభాషారూపము లగు పర్షిక్, జెందుభాషల స్వరూపములను బరీక్షించి చూచి నచో రెండుభాషలును, సంస్కృతభాషనుండియే వెలువడి నటుల స్పష్టముగఁ గన్పట్టుచున్నది. ప్రాచీన పారశీకులకు వారి వేదములయందుఁ జేర్కొనఁబడిన దేవతలనామములును, వారి భాషలును, ఆర్యులనుండి వచ్చినట్లు దీనింబట్టి ఋజువగుచున్నది.

2. రెండవది. ఉత్తర దిశనుండి కాని పశ్చిమోత్తర దిశనుండి కాని ఆర్యులు హిందూదేశమును బ్రివేశించి యుండిరా?

$ Vide J.R, A. S: Vol, XVI pp, 191 to 199

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆర్యులభాషా సాంప్రదాయమునకుఁగాని, మతసాంప్రదాయమునకుఁగాని సరిపోయినట్టి భాషయు, మతమును గలిగినట్టివారిసంతతివారై యుండుననియు, వారీ హిందూదేశమును బ్రవేశించి యుందురనియుఁ జెప్పఁదగిన నాగరకతఁగల జాతివారాప్రాంతములనుండినటులఁ జరిత్రాంశములు సూచించుటలేదు.

3. మూఁడవది. ఆర్యులు తూర్పుదిశనుండి హిందూదేశమునకు వచ్చియుండిరా?

ఈ దిశనుండి హిందూదేశము బ్రవేశింపఁ దగినవారు చైనావారు. వారార్యుల భాష, మతము, ధర్మములు, ఆచారములకును సంపూర్ణ విలక్షణంబులగు భాష, మత, ధర్మ, ఆచారములు గలవారనియు, ఆర్యులకును వారికిని విస్పష్టములగు వంశసంబంధసాదృశ్యము లెవ్వియును లేవనియు నేను బ్రత్యేకించి చెప్పనక్కఱలేదు.

4. నాల్గవది. ఆర్యులు ఈశాన్యదిశయందుండు మిట్టభూమి లేక టిబెట్టుదేశమునుండి ప్రథమమున వచ్చియుందురా?

ఆర్యుల 'వలసక్రమము' పశ్చిమముగను బశ్చిమోత్తరముగను జరిగియుండుననని నిర్ధారణచేయుటకుఁ గారణములలో నొకటియగు (ఉత్తరముగఁ బోవుటకు) హిమాలయపర్వతపంక్తు లడ్డఁదగిలి మార్గమును నిరోధించుచున్నదను గారణమటుండనిచ్చి చూచినను ప్రాగ్దిశనుండి ఆర్యు లీదేశమునకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చియుందురాయను సందర్భరమున) చైనాజాతివారినుండి వచ్చియుండరని చెప్పుటకుఁ గలయధిక్షేపణలే టిబెట్టుదేశము నుండి వచ్చియుండరనుటకు నుపకరించుచున్నవి.

5. ఐదవది. ఆదికాలమునందు ఫొనిషియను, అరేబియనులు లేక సెమిటిక్కు జాతివారు నివసించిన ఏదేశము నుండియైనను వలసవచ్చియుందురా?

ఇట్టి లూహించిన నిస్సందేహముగ సెమిటిక్కు భాషా జన్యపదములు సంస్కృతభాషలో యేనాఁడో కనుఁగొనఁబడి యుండెడిది. అయితే సంస్కృతభాషావైఖరియు, సెమిటిక్కు భాషాసంప్రదాయమునందే సంప్రదాయమునకైనను సంపూర్ణముగ భేదము గలిగియుండుటయు, నట్టి యూహకు వినాశకరములుగ నున్నవి.

6. ఆఱవది. హిందూదేశీయుల జన్మస్థానము ఈజిప్టుదేశమై యుండునా? ఆదేశమునుండియే వలసవచ్చిరా?

ఈజిప్షనులభాష సెమిటిక్కుభాషాసాంప్రదాయ కుటుంబమునకు సంబంధించి యున్నది. ఆ కారణమున ఈజిప్షనుల నార్యులనుండి తత్క్షణము వేఱుసేయవలసినటులఁ గన్పట్టును. ఇయ్యదియే ఈజిప్షనులనుండి ఆర్యులు వచ్చియుందురనుట మిక్కిలి యసంభావ్యముగఁ జేయుచున్నది. ఈ పరిశీలనముం బట్టి ప్రాచీనార్యులు, ఇండియనులు లేక హిందువులు ఇండియా దేశమునకు వెలుపలనుండు నేదే నొకదేశమునుండి ఇండియా దేశమునకువచ్చి యుందురను నూహకుఁ దగిన యాధారము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేమాత్రమును లేవని తేలుచున్నది. పై వివరించిన యధార్థము లన్నియు హైందవార్యు లితరదేశమునుండి యిండియాకు వలస వచ్చియుందురను సిద్ధాంతమునకు వ్యతిరేకముగ సుప్రసిద్ధులగు నీ హైందవార్యుల కళాకౌశల్యనాగరకతాభివృద్ధుల కంతకును అనఁగాఁ గళలును, నాగరికతయును వారి స్వదేశమునందే పుట్టి పెఱిగి పెక్కుయుగములనుండి మహోన్నతాభివృద్ధిఁ గావింపఁ బడి యితర దేశములంగల ప్రజాసంఘములందు వ్యాపింపఁ జేయఁబడినటుల నిశ్చితాభిప్రాయమును గనఁబఱుచుచున్నవి.[1]

ఏదేనొకవిధమగు సిద్ధాంతమును జేయవలయునని ముం దుఁగాఁదలపెట్టక వాస్తవమును దెలిసికొనుటయే ప్రధానోద్దే శ్యముగాఁగొని సుప్రసిద్ధ పాశ్చాత్యవిద్వాంసులలో నొకరగు కర్జన్ పండితుఁడు హైందవులు "ఇండియా దేశజులా లేక ఇతర దేశములనుండి వలసవచ్చినవారా" యను విషయమునుగుఱించి పెక్కుపరిశోధనలుగావించి యనుకూల ప్రతికూలాభిప్రాయ ముల వెలిబుచ్చిన యితరవిద్వాంసుల రచనలను దదనుగుణ్య ములగు వాఙ్మయమును సంపూర్ణముగఁ బరిశీలనలనుసల్పి హిందువు (హిందూదేశవాసు) లితరదేశములనుండి వలసవచ్చి నటులఁ జెప్పుట కాధారములేవియుఁ గాన్పించుటలేదనియు, స్వదేశజులేనని చెప్పుటకే యాధారములు గాన్పించుచున్నవనియు హైందవులు ఇండియాదేశజులేననియు నిరాఘాటముగ సిద్ధాం తముఁ గావించియుండిరి.

---

[1] Vide- J. R. A. S. Vol. XVI pages. 191-199.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆర్యుల యుత్పత్తిస్థానమును గుఱించియు, వలసక్రమములను గుఱించియుఁ బలువురు విద్వాంసులు పలుసిద్ధాంతములు గావించియుండిరి. పెక్కుమంది ఆర్యుల కీభరతఖండమే జన్మభూమియై యుండెననియు, ఇటనుండి పెక్కు దేశములకు వలసపోయి రాజ్యస్థాపనలు గావించుకొని యుండిరనియుఁ దమ కళాకౌశల్యవిజ్ఞానాదికముల నితరదేశములందు వ్యాపింపఁజేసి యుండిరనియు, హైందవకళాకౌశల్యవిజ్ఞానాదికములు, నాగరకత మున్నగునవి నేఁటికిని ఇతరదేశములందు విరాజిల్లుచుండి నటులఁ జెప్పియుండిరి.

"గ్రీసు దేశములో ఇండియా" (India in Greece) యను గ్రంథమును రచించిన ప్రొఫెసరు పోకాకు పండితుఁడు హిందూదేశమును, హైందవార్యులను గుఱించి చెప్పుచు,

" The Greek Language is a derivation from the Sanskrit; therefore Sanskrit speaking people ie., Indians, must have dwelt in Greece and this dwelling must have preceded the settlement of those tribes which helped to produce the corruption of the old language or in other words the people who spoke that language ie., the Indians must have been the primitive settlers; or at least they must have colonised the country so early and dwelt there so long, as to have effaced all dialectic traces of any other inhabitants; just as the Saxons displaced the feeble remains of the dialect of the ancient Britons, in this Island, and imparted a thoroughly Saxon stamp to the genius of the English Language. But if the evidence of Saxon Colonisation in this Island,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(I shall speak independently of Anglo-Saxon History) are strong both from language and political institutions, the evidences are still more decessive in the parrellel case of an Indian Colonisation of Greece. * * *

Not only her language, but her Philosophy, her religion, her rivers, her mountains, her tribes, her subtle turn of intellect, her political institutes, and above all the mysteries of that noble land irresistably prove her colonisation from India."[1]

" The primitive history of Greece is the primitive history of India"[2]

" I shall demonstrate that these evidences were but the attendant tokens of Indian Colonisation with its corresponding religion and language. I shall exhibit dynasties disappearing from Western India appear again in Greece. Clans whose martial fame is still recorded in the faithful chronicles of North-West India as the gallant bands who fought upon the plains of Troy."[3]

" The mighty human tide that passed the barriers of the Punjab rolled on towards its destined channels in Europe and Asia to fulfil its beneficient office for the moral fertilisation of the world."[4]

“గ్రీకుభాష సంస్కృతమునుండి వ్యుత్పత్తి అయియున్నది. కనుక సంస్కృతము మాటాడువారు_ఇండియనులు

---

1 Vide India in Greece pp. 18 & 19

2 Vide Ibid p- 30

3 Vide. India in Greece p. 12

4 Vide. India in Greece- Page 26

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(హైందవులు) గ్రీసులో నివసించి యుండవలెను. ఈ నివాసము ప్రాచీనభాషకు సాంకర్యమును గలుగఁజేసిన జాతులవారి నివాసమునకుఁబూర్వమే యైయుండవలయును. ఆ భాషను మాట్లాడెడుజనులు—ఇండియనులు—ఆదిమవాసులుగ నుండవలెను. లేదా ఆదియందు వలసవచ్చి నివాసమేర్పఱుచుకొని, యీ ద్వీపమునందు (బ్రిటనుదేశమునందు) శాగ్జనులు (Saxons) ప్రాచీన బ్రిటనుల భాషాచిహ్నములను మార్పుచేసి ఇంగ్లీషు భాషకు సంపూర్ణముగ శాగ్జనుభాషాసాంప్రదాయ మలవడఁజేసినటులనే, యితరనివాసస్థుల భాషాచిహ్నము లేమాత్రము గానరాకుండ నశింపగునంత దీర్ఘ కాలముండి యుండవలయును. ఆంగ్లోశాగ్జను చరిత్రసంబంధము లేకుండఁగ నీద్వీపమునందు (బ్రిటనుదేశమునందు) భాషనుబట్టియుఁ, బరిపాలనా విధానముల ననుసరించియు, శాగ్జనులు వలసవచ్చి నివాస మేర్పఱుచుకొనిరనుటకు ప్రబల దృష్టాంతములన్నచో నట్టిసాక్ష్య సాధనములే గ్రీసుదేశమునకు ఇండియాదేశవాసులు (హైందవులు) వలసవచ్చి నివాసమేర్పఱుకొనిరని నిష్కర్షగఁజెప్పుట కింకను ప్రబలతమముగ నున్నవి.” * * * *

“తన భాషనుమాత్రమేకాక తన తత్వజ్ఞానము, తన మతము; తన నదీనదములు — గిరిగహ్వరములు, జాతులు, సూక్ష్మబుద్ధి, రాజ్యాంగవిధానములు—అన్నిటికంటె ముఖ్యముగ నీ దివ్యమైన దేశము (గ్రీసుదేశము) నందలి రహస్యములు, (Mysteries) అన్నియు, ఇండియాదేశమునుండి వలసవచ్చి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నివాసమేర్పఱుచుకొనినటుల నిరాక్షేపణీయముగ ఋజువుసేయు చున్నవి." 1

"హిందూదేశపు ప్రాచీనచరిత్ర గ్రీసుదేశపు ప్రాచీన చరిత్రమై యున్నది "2

"ఈ నిదర్శనము లన్నియు ఇండియనులు తమ మతము తోడను, భాషతోడను,సరియైన మత భాషాసాంప్రదాయముల తోడను, (గ్రీసుదేశమునకు) వలసవచ్చి నివాసమేర్పఱుచుకొను టచేఁ గలిగిన చిహ్నములని నేను ఋజువుచేసెదను. హిందూ దేశమందలి పశ్చిమభాగమం దంతరించిన వంశములు మరల గ్రీసు దేశములోఁ గానుపించినటుల నేను దృష్టాంతములఁజూపె దను. హిందూదేశమందలి పశ్చిమోత్తరభాగముల నిజచరిత్రా వళిలో యేవంశమువారి పరాక్రమ ధౌరేయత యశఃకాంతా పరిష్వంగన సుఖమిప్పటికిని జ్ఞాపకార్థము లిఖయింపఁబడియుం డెనో "ట్రాయి" మైదానములయందు ధైర్యసాహసోపేతంబు లగు పరాక్రమ కృత్యంబులసల్పిన జనసంఘము లయ్యవియే యనియు నిరూపించెదను."3

"పంజాబు సరిహద్దులను దాఁటివెడలిన బ్రహ్మాండ మగు మానవతరంగము (ప్రవాహము) ప్రపంచనైతికాభి వృద్ధికిఁగాను తమ పరోపకారోద్యమమును సఫలీకృతము

1 Vide- India in Greece- Page 18 & 19.

2 Vide- India in Greece- Page 30.

3 vide. India in Greece. p. 21.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గావించుకొనుటకయి యూరపు ఆసియాఖండములలోని గమ్య స్థానములవంకకుఁ దరలిపోయినది." 2

అని చెప్పియున్నాఁడు. వీనిఁబట్టిచూడ ఇండియనులు ఇండియాదేశజులేననియు, నితరదేశములనుండి వచ్చినవారలు గారనియు, ఇండియాదేశమునుండియే బ్రహ్మాండమగు మానవ తరంగములుబయల్వెడలి పశ్చిమమున సరిహద్దురాష్ట్రమగు పంజాబుదేశముపు సరిహద్దులనుదాఁటి వెడలిపోయి చీలికలలై పలుదేశములకు వలసపోయి స్థావరము లేర్పాటుఁ గావించుకొని సట్లును, అటులనే యొకశాఖవారు యూరపుఖండమందలి గ్రీసు దేశమునకుఁజేరి స్థావరమేర్పఱుచుకొని యొక జాతివారుగా మానవ ప్రపంచమునఁ బరిగణింపఁ బడుచున్నట్లును గన్పట్టు చున్నది. అట్టి సిద్ధాంతములను పోకాకుపండితుఁడు కేవల యూహాపోహాలచేఁగాక పెక్కు నిదర్శనములతోఁ గనఁబఱచి యుండెను.

గ్రీసుదేశమందలి పెక్కురాష్ట్రములను గుఱించియు, వాటి యుత్పత్తినున్నగువానినిఁ గుఱించియు పోకాకు పండితుఁడు చెప్పిన విషయములఁగొన్నిఁటి నీక్రింద గనఁబఱచెద. అయ్యవి హైందవులే (ఇండియాదేశజులే) యితరదేశములకు వలసపోయి రాజ్యస్థాపనలు గావించుకొని యుండినటుల స్పష్టముగ ఋజువిచ్చుచున్నవి.

"If the very basis of our geographical knowledge, as derived from the Greeks, is totally

2 vide- India in Greece, - page, 26.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

unsound in its nominclature, not less deceptive in the history in connection with it. Thus Strabo, one of the most judicious writers upon Greek Geography, in presenting us with the antiquarian Origin of the **Abantes,** very gravely tells us that, having settled in Phocis, and built the city of **Abae,** they afterwards removed to Euboca, and in consequence were called "Abantes." The Geographer, however, does not state whence they derived the original appellation "**Abae.**" Yet these are the clans that distinguished themselves permanently on the plains of Troy, as daring and hardy warriors. Justice shall be done to their birth place. Homer has nobely sung their fame, and I feel proud, as the historical exponent of a bard [2] ([2] See col. Tod's Account of the Rajaput Bardai in his Rajastan.), too often gratutiously set down as non-historical, to declare the lineage of these magnificient chieftains of an ancient race. The **Abantes** were the splendid Rajapoot tribes of **Abanti** [3] ([3] written "Avante" the 'V' and 'B' are pronounced indifferently in India, according to provincial use.) in the Province of Malwa." $

" Asins, one of the early poets of Greece, about B. C. 700 makes King Palasgus, the ancestor of Pelasgi, spring from the black earth.........

But how stands the plain historical fact in connection with this? Do we desire truth, and not theory? Then it will be understood that it was Gaya, a sacred city of Pelasa, that broughtforth

---

$ Vide- India in Greece - page 33 by E. Pococke Esq. Ed: 1853

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

King Palasgus, and not Gaia, the earth. This is history in Sanskrit, but fable in Greek. Again Arschylus makes King Pelasgus, the son of Palaecthon and this he undoubted was Palasgus was a son of Pali-cthon or the land of Pali, so called from Pali, the language of Palasa, Magadha or Behar."

(In Ceylon according to Captain Makony, and in Ava, according to Mr. Buchnan, the appellation of Pali, or Bali, and Magadhi are considered as synonymous, at least when applied to their sacred language: which I consider from the circumstances, to be the old dialect of Magadha, which is called also, the Kingdom of Pali by the Chinese. In India, the name for Magadha is unknown but its origin may be traced through the Puranas." Col. Wilfords Ind: Geog: As. Res- Vol. IX p. 33.[1]

"The origin of Cyclopes was attempted to be found out from the sounds of the Grecian Language ...."

"Certain it is, however, that these walls, of which we have been speaking, were built by the Pelasgians and for the same reason, it is equally probable that they were built by Cyclopes and for this I appeal to the Pelasgian Language."

"When these walls were built, the Great Homer was not in existence— the language of Pelasa was still the medium of oral communication in Greece. In short, the term "Cuclopes" is a corrupt form of Goclopes; the Gocula Chiefs:— (From Gokula, and Pa - a prince or chief) that is the chiefs who lived

1 Vide Pococke's India in Greece. Page 34

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

in the "Gocla" country, a district lying along the banks of the Jumna; the "Gocla Pes" being so called from their pastural habits in tending the Goclas or herds of cattle. The Gokla district is the residence of Nanda and of Krishna during his youth and the science of that prince's triumph amongst the Gopies or pastural nymphs and so far Homer is correct in giving to his Cyclopes. "Polyphemus" the character of a Sheppard. That part of Greece which was colonised by those Gocla Pes of the Jumna, was the Gucla Des by the Greeks written Cuclades by us Cyclades, that is the land of Guclas."[1]

"గ్రీకులనుండి మనము తెలిసికొనిన భూగోళశాస్త్ర పరిజ్ఞానమునకుఁగల మూలాధారములు వారి పరిభాషాపద సాంప్రదాయములను బట్టి యేమాత్రము సరికానియెడల, వానితో సంబంధించిన చరిత్రయంతయు స్వల్పభ్రమ ప్రమాదముగాదు. (ఎక్కువ వంచకమైనది, లేక నిజముకానిది.) గ్రీకుల భూగోళశాస్త్రమును రచించిన పండితులలో నొకరగు "స్ట్రాబో" పండితుఁడు "అబంతీస్" యొక్క ప్రాచీనోత్పత్తిని గుఱించి చెప్పు సందర్భమున "ఫోసిస్" నకు వచ్చి నివాసమేర్పఱుచుకొని "ఆబెయి" నగరమును నిర్మించి కొంతకాలమునకుఁ దరువాత "యూబోకా" కు వెళ్ళియుండిరనియు, నా కారణమున "అ బ ం తీ సు" లని పిలువఁబడుచుండిరనియు గంభీరముగఁ జెప్పియుండెను. ఈ

1 Vide. India in Greece pp. 39 - 40

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భూగోళశాస్త్రవేత్త "ఆబెయి అను ప్రథమ నామము వారికెటులఁ గలిగినది చెప్పినవాఁడు కాఁడు. అయినను "టాయి" మైదానములమీఁద ధైర్యసాహసముగల యోధవరులని ముఖ్యముగఁ బ్రసిద్ధిఁజెందినట్టివార లీతెగవారలే యైయుండిరి. వారి జన్మస్థానమునకుఁ దగిన గౌరవ పదవి నొసంగవలయును. "హోమరు" కవి వారికీర్తి నెక్కువగా గొనియాడి యుండెను. చరిత్రకు సంబంధము లేదని పలుమారు రూఢకనే వదలివేయఁబడిన "బార్డు" యొక్క చరిత్రాంశములను వెల్లడిచేయువాఁడనగుటచే నీ ప్రాచీన జాతియగు ప్రఖ్యాతిగలఁ ప్రముఖుల వంశమును వెల్లడిచేయుటకు నేను గర్వపడుచున్నాను. (రాజపుత్ర "బార్డయి చరిత్రకుఁగాను 'కర్నల్‌టాడ్' యొక్క రాజస్థానమును జూచునది.) ఈ 'అబంతీసు'లనువారు 'అబంతి' యందలి ప్రఖ్యాతిఁగల రాజపుత్రవంశములవారై యుండిరి. (ఇండియా దేశమందలి రాష్ట్రీయ పరిభాషలనుబట్టి 'అవంతి' యందలి 'వ' కారమును 'బ' కారముగ "అబంతి" యని భిన్నముగ వాడుచుందురు.) §

భరతఖండమునందలి మాళవదేశభాగమునకే 'అవంతి' యని ప్రాచీన నామధేయమై యున్నది.

"క్రీస్తుకుఁ బూర్వము 700 సంవత్సరముల ప్రాంతమున నున్న గ్రీసుదేశపు బ్రాచీనకవులలో నొకరగు 'అసియసు'

---

§ Vide- గ్రీసులోని ఇండియా—పేజీ 33

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కవి "పెలస్గీల" మూలపురుషుఁడగు "పెలాస్గసు" రాజు నల్లభూమినుండి పుట్టివచ్చినట్లు చెప్పియున్నాఁడు. * * * కాని దీనికిసంబంధించిన యదార్థచరిత్రాంశ మేమి తెలియుచున్నది? మనకు సత్యమే కావలయునుగాని యూహాలతోఁ బనిలేదు. "పెలాస్గసు" రాజునకు జన్మస్థానమని చెప్పఁబడిన "గయా" అనునది "పెలాస" దేశమందలి యొక పుణ్యక్షేత్రమగు "గయా" నగరమనియు, భూమియను నర్థముఁగల "గాయ్" కాదనియు మనము గ్రహించవలసియున్నది. సంస్కృతమున నిది చరిత్రాంశము. గ్రీకులకుఁ గట్టుకథయైనది. మఱియు "ఎయుస్కిలసు" పండితుఁడు "పెలాస్గసు" రాజు "పాలిమెక్తను" నకుఁ గుమారుఁడని చెప్పియున్నాఁడు. అయ్యది నిశ్చయమే. * * * "పలాస్గసు" రాజు "పాలిక్తాను" నకు లేక "పాలి" దేశమునకుఁ బుత్రుఁడే! అయ్యది—పాలిదేశము—'పలాంసా' లేక 'మగధ' లేక 'బీహారు' నందలి భాషయగు 'పాలి' నుండి పాలిదేశమని పిలువఁబడుచుండెను.

("కెప్టన్ మేకనీ—చెప్పినటుల సింహళదేశమునందును, బచ్చినన్ చెప్పినటుల ఆవా దేశమునందును, పాలి- బలి- మాగధియను నామము లొకేనామమునకుఁ బర్యాయ పదములుగ భావింపఁబడుచున్నవి. వారి పవిత్రమగు భాషా విషయమునందల్లే పరిగణింపఁబడుచున్నది. సందర్భములను బట్టి యయ్యది మగధదేశమునందు మిగుల ప్రాచీనమగు భాషయని నేను భావించుచున్నాను. ఈ మగధదేశమే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చైనాదేశీయులవలన పాలిరాజ్యమని పేరొక్కనఁబడుచున్నది. ఇండియాలో మగధ కింకొక పేరు తెలియదు. కాని దాని మూలమును పురాణములద్వారమున గుఱుతింపవచ్చును.[1] (చూ. కర్నల్ విల్ఫర్డుగారి ఇండిగ్రూజాగ్రఫీ—ఏషియాటిక్ రీసర్చి. వాల్యూం IX పేజీ ౩౩.)

"గ్రీకు భాషాశబ్దములఁబట్టి" "సైక్లోపు్స" యొక్క యుత్పత్తిని కనుఁగొనుటకుఁ బ్రియత్నములు చేయఁబడి యుండెను. * * * కాని మనము ప్రస్తావించిన భిత్తికలు "పలాస్గియన్సు" వలనఁ గట్టింపఁబడినవనుట వాస్తవమని చెప్పుటకుఁగల కారణములనుబట్టియే అయ్యది 'సైక్లోపు్స' వలనఁ గట్టింపఁబడినవని చెప్పుటయు నదేవిధముగ నమ్మఁదగియున్నది. ఇందుకు "పలాస్జియను" భాషమీఁద నాధారపడుచున్నాను.

"ఈ భిత్తికలు కట్టింపఁబడినపుడు పేర్వడసిన "హోమరు"కవి పుట్టియుండలేదు. అప్పటికి గ్రీసుదేశమునందు "ప్రిలాస" దేశమునందలి భాషయే ముఖ్యముగ మాటాడుకొను భాషమైయున్నది. ఇంతయేల? "కుక్లోపు్స" అను నది "గోక్లోపు్స" ।(గోకుల ప్రముఖులు) యొక్క సంకరరూపమై యున్నది. గోకుల ప్రముఖులు (గోక్లు + ప పురుషుడు——రాజకుమారుఁడు=నాయకుఁడు) యమునా నదీతీరమునందున్న యొక జిల్లాయగు గోకులదేశమునం

[1] Vide- గ్రీసులోని ఇండియా - పేజీ 33.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుండినవారు. వీరు గోవులమందలను పెంచెడు వ్యవసాయ దారుల యలవాట్లుగలవారగుటచే వీరు "గోక్లపేస్" అని పిలువఁబడుచుండిరి. గోకులమండలము 'నందునకు' ను బాల్యమునఁ 'గృష్ణునకును' నివాసభూమియై యుండెను. అయ్యదియే కృష్ణుఁడు గోపికలు లేక కాఁపుకన్యకలతోఁ స్వేచ్ఛమెయి వర్తించిన ప్రదేశము "సైక్లోప్సు" కు గొల్ల వారిస్థితిని లేక లక్షణములను గలుగఁజేయుటమాత్రము సరిగనే యున్నది.

"యమునానదీ ప్రాంతముననుండు గోకుల బృందారకులు వలసపోయి ఆక్రమించుకొనిన గ్రీసు దేశభాగమే 'గూక్ల' దేశమై యున్నది. దానినే గ్రీకులు "కూక్ల" దేశమనిరి. మనము దానినే "సైక్లేడ్సు" అనుచున్నాము. అయ్యది గోకులులభూమియై యున్నది."*

ఇటులనే గ్రీసు మున్నగు పాశ్చాత్యదేశములకు హిందూ దేశమునందలి పలుభాగములనుండి జనులు వలసపోయి దేశములజయించి నివాసము లేర్పఱుచుకొనియుండినటులఁ బెక్కు దృష్టాంతములతోఁ జెప్పఁబడి యుండెను.

సర్ విల్లియం జోన్సు(Sir William Jones) పండితునకుఁ గాశ్మీరదేశములో దొఱకిన బాక్ట్రియాదేశరాజు వంశావళినిఁబట్టి అలెగ్జాండరు దండయాత్రకుఁ బూర్వము దాదాపు ఆఱువేల సంవత్సరములనుండియు బాక్ట్రియాదేశమును బాలిం

* Vide- గ్రీసులో ఇండియా—పేజీ 39.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిన రాజనామములను, వారిచరిత్రలును బరిశీలనమొనర్చిన వారు హైందవులయినటులఁ దెలియుచున్నది. బాక్ట్రియాదేశమున హైందవులిప్పటికిఁ బూర్వము కనీస మెన్మిదివేల సంవత్సరముల పై కాలముక్రిందటనే పరిపాలనసల్పుచున్నటులఁ దెలియుచున్నది.

ఈనింబట్టి హైందవుల (ఇండియాదేశజుల) లోఁ గొన్ని తెగలవారప్పుడప్పుడు తమదేశమునువదలి వలసపోయినటుల స్పష్టముగఁ గన్పట్టుచున్నయది. వలసవిధానములు సంపత్తి వలసలనియు, విపత్తి వలసలనియు రెండుతెఱంగులుగఁ జెప్పఁదగియుండును. అందు కేవల వ్యాప్తిమాత్రోద్దిష్టమై విజ్ఞాన ప్రసారార్థము జరగినవలసలు సంపత్తి వలసలనియుఁ, గాటకముల చేతను, యుద్ధములచేతను, దేశకాల వైపరీత్యములచేతను జరగిన దేశాంతరగమనములు విపత్తి వలసలనియుఁ జెప్పఁబడుచుండిరి. అట్టి వలస లేయే కాలములయందు జరగియుండినది స్పష్టముగఁ జెప్పుటకవకాశము గన్పట్టదు. ఈ కాలమునఁ గనిపించుచున్న చరిత్రాధారములనుబట్టి భారతయుద్ధకాలమున కావలివలి కాలములయందుకూడ నట్టి వలసలు జరిగియుండినటులఁ జెప్పఁదగియున్నది. "పోకాకు" పండితుని రచనలనుబట్టి హైందవకళలుఁ శాస్త్రవిజ్ఞానముమున్నగునవి ప్రథమమున వలసపోయిన హైందవులు తమతోఁబాటు 'ఛాల్డియన్', 'బేబిలోనియా' దేశములకుఁ గొంపోయి వ్యాప్తిగావించినటులను, అటనుండి ఈజిప్టు దేశీయులు గొంపోయినటులను, ఈజిప్షియనులనుండి గ్రీకులు, రోమనులు నేర్చికొని యుండినటులను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గన్పట్టుచున్నది. ఇంతియెగాక అప్పటప్పటికి వలసలుపోయి గ్రీసు, మున్నగు పాశ్చాత్య దేశములయందు నివాసము లేర్పాటుఁగావించుకొనిన హైందవులవలనఁగూడ వ్యాప్తిఁజేయఁబడి నటులఁ జూపట్టుచున్నది. మఱియు గ్రీకులచేఁ బేర్కొనఁబడెడు "ట్రాయి" మున్నగు యుద్ధములు ఇండియాదేశమునుండి వలసపోయి రాజ్యస్థాపనముఁ గావించుకొనఁ బ్రయత్నములుసల్పు సందర్భమున వలసపోయినహైందవులకును, అదివరలో నచట నుండిన యాదిమనివాసుల (Aborgines) కును సంఘటిల్లిన ప్రతిఘటింపులలో కలిగిన యుద్ధములయ్యుండుననియుఁ దోఁచు చున్నది. "ట్రాయి" మైదానములలో జరగిన యుద్ధముల యందుఁ భారతయుద్ధానంతరము హిందూదేశ చరిత్రయందు బేర్కొనఁబడక విడువఁబడిన హిందూదేశము పశ్చిమోత్తరభాగములందుండు రాజకుటుంబములలోఁ జేరినవారు పాల్గొని యుద్ధములుఁ గావించి జయప్రదులై వారిమోధత్వము ను బ్రకాశింపఁ జేసియుండినటులఁ దగిన నిదర్శనములతో "పోకాకు" పండితుఁడు చెప్పినవిషయము లద్దానికిఁ బ్రబల సాక్ష్య మిచ్చుచున్నవి.

మఱియు హిందూదేశమందలి యుత్తరభాగమునుండి వలసపోయిన "శాక్యుల సంతతివారలే "ఆంగ్లో శాగ్జనులు" (Anglo-Saxons) అయి యుందురనియు సూచించుచుండిరి.[1] దీనిం బట్టి హిందూదేశమునుండి శాక్యులు పశ్చిమదేశములకు వలసపోయి జర్మనీదేశప్రాంతమున స్థానరమేర్పఱుచుకొని యుండి

---

[1] Vide- India in Greece—Page 29.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రనియు, వారు స్థావరమేర్పఱచుకొనిన దేశమే "శాగ్జనీ" (Saxony) దేశమనిపిలువఁబడుచుండెననియుఁ గానిపించుచున్నది. ఇటులనేయూరపుఖండము దలి దేశములన్నియు హిందూ దేశము నుండి వలసపోయి స్థావరముల నేర్పాటుఁ గావించుకొనిన తెగల యొక్క నామములచేఁ బేర్కొనఁబడుచుండినటులఁ గన్పట్టు చున్నది. (యూరపుఖండమునుండి యార్యులువలసవచ్చి ఇండి యాలో స్థావరమేర్పఱుకొని యుందురని కుతర్కముల నెన్నియో గావించుచు విపరీతసిద్ధాంతముల నుపపాదింప ప్రారంభించినది ప్రప్రథమమున జర్మనీ దేశపు బండితులై నటులఁ గన్పట్టుచున్నది. చారిత్రిక పరిణామకతంబునఁ బ్రపంచచరిత్రయందు దగ్రస్థానము వహించి పేరెన్నికఁగాంచిన భరతఖండ మీనాఁటికి పరాధీనమై యుండ నిట్టిపరాధీనుల పూర్వులయొక్క సంతతివారని లోక మెఱుంగుట యొక గొప్ప న్యూనతఁగనెంచి హైందవులే (ఇండి యనులే) యూరపుఖండమునుండి వలసవచ్చినతెగవారి సంతతి వారనియు, హైందవ విజ్ఞానవికాసములకన్న యూరపుఖండ వాసుల విజ్ఞానమే మిగుల ప్రాచీనమైనదనియుఁ బాశ్చాత్య విజ్ఞానమును జూచి హైందవులు నేర్చికొనియుండిరనియు, లోక మును భ్రమింపఁజేయుటకై యట్టి విపరీతసిద్ధాంతములను బ్రతి పాదింపఁ గడంగినటులఁ గన్పట్టుచున్నది.)

మఱియుఁ "దూర్పుదేశములనుండి దండెత్తివచ్చిన వీరు, యూరపుదేశమును బ్రవేశించి యటనుండు ఆదిమనివాసులగు 'తురేనీయు' లను నిర్మూలముఁ గావించియు లేక తమకుబానిస లుగఁ జేసుకొనియు నుండిరనియు, 'బాస్క్యులు' అనువారలు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పెరినీసు" పర్వతములకును, 'ఫిన్సు' అనువార లుత్తరముగ నుండు అడవిప్రదేశములకును, బాడువప్రదేశములకును పారిపోయి తలలు దాఁచుకొనియుండిరనియు, ఆర్యులగుంపులు తూర్పుదిక్కునుండి పశ్చిమదిక్కునకు వలసపోయి జొరఁబడి స్థావరమేర్పఱుచుకొనిన ప్రదేశములయందు "తురు" సంతతి వారు మృగప్రాయులగు మనుజులు నివసించుచుండినట్లును గనుగొనియుండిరి." అని ప్రొఫెసరు మాక్సుముల్లరు పండితుఁడు చెప్పియుండినటుల "ఆర్యోత్పత్తి" అను గ్రంథమును రచించిన ఈసాకు టైలరు పండితుఁడే క్రోడీకరించి యుండెను.[1]

" These invaders penetrated into Europe from the east, exterminating or enslaving the 'Turanians' aborgines; the Basques taking refuge in the Pyrenese, and the Finns in the swamps and forests of the north. This theory has been stated by Prof. Maxmuller with his habitual lucidity. He informs us that wherever the Aryan columns penetrated in their migration from the East to the West they found the land occupied by the Savage descendents of 'Tur'[2]

యూరపుదేశమునుండి ఇండియాదేశమున కార్యులు, వలసవచ్చి నివాసమేర్పాటుఁ గావించుకొని యుండురనియు నార్యులకు జన్మభూమి యూరపుఖండమని యుపపాదింపఁబడిన తమ నవీనసిద్ధాంతమున కయ్యది ప్రతిబంధకముగాఁ గన్పట్టెను. తమ యభిప్రాయములను మాక్సుముల్లరు పండితుఁడు మార్చు

1 Vide- Origin of Aryans- page 215.
2 Vide Origin of Aryans. Page 215

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొనవలసియుండునని యీసాకుసైలరు పండితుఁడు పలుప్రయత్నములఁ గావింపఁబడినటులఁ గాన్పించుచున్నది. కాని మాక్సుముల్లరు పండితుఁడు "అదివరలో నలువదిసంవత్సరములక్రిందటఁ దాఁ జెప్పియుండినటులనే యార్యు లాసియాఖండమునుండియే వచ్చియుందురని యిప్పటికిని చెప్పెదనేగాని యంతకంటె నధికమేమియుఁ జెప్పుటలేద"ని ఘంటాపథముగఁ జెప్పియుండిరఁట.1

"Prof. Maxmuller, the only surviving scholar of the old school, has recently given a final pronouncement on the subject. He thus writes in 1887, "I should still say, as I said forty years ago, 'somewhere in Asia' and no more"2

మాక్సుముల్లరు పండితుని యీ కడపటినిశ్చిత హితవాక్యములు ఈసాకుసైలరు పండితునకు రుచించినవి కావు. వారి రచనలు సంధిగ్ధములైనవనియు, నలువది సంవత్సరములు గడచినను తమ పూర్వపు (ప్రథమ) సిద్ధాంతమును మార్చుకొనకుండుటనుబట్టిచూడ నూతనాంశముల సారమును గ్రహించియుండినటులఁ గన్పట్టుటలేదనియు, 'తాబట్టిన కుందేటికి మూఁడే కాళ్ళ'ని మొండిపట్టు పట్టినట్టులున్నదనియు, సూర్యసంచారము ననుసరించి తూర్పుదేశమునుండి పశ్చిమదేశమునకు వలసవిధానములు జరగియుండెనని "పాట్టు" (Mr. Pott) పండితుఁడు చేసిన నిరర్థకయూహావలెనే యున్నదనియు నేమేమియో వెక్కసమును వెలిఁబుచ్చియుండెను. (Vide- Origin of Aryans- pp. 53-54) మాక్సుముల్లరుపండితుఁడు చెప్పినవాక్యములు

1 Vide- Origin of Aryans - P, 53.

2 Vide, Origin of Aryans. Page 53

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1887 సంవత్సరము ఆగష్టునెలలో "హితవాక్యములు" (Good Words) అను శీర్షికక్రిందఁ బ్రచురించియుండిరి.

ఇట్టి విపరీతసిద్ధాంతములు ప్రతిపాదింపఁబడకపూర్వము పాశ్చాత్యపండితులచే హిందూదేశమునందలి (ఇండియాదేశమునందలి) ప్రజలు హైందవులు (హిందూదేశజులు), మహమ్మదీయులని రెండుతెగలుగనే విభజింపఁబడి వ్యవహరింపఁబడుచుండినటులను, ఇండియాదేశముపై దండువెడలి జయించి స్థావరమేర్పఱుచుకొనినవార లార్యులనియుఁ దదితరు లాదిమనివాసులనియు భేదజాతులుగ ఇండియాదేశవాసులు పరిగణింపఁబడి యుండలేదనియు, అట్టిభేదముల నిటీవల కాలమున సృష్టిసేయఁబడియుండెననియుఁ గన్పట్టుచున్నది. ఆర్యావర్తగృహము (Aryavartic Home) ను రచియించిన పావగీ పండితుఁడును (Mr. N. B. Pavgee) మద్రాసు రాజధానియందలి పాఠశాలల యుపయోగము నిమిత్తము ఇండియాదేశపు ప్రజల సంగ్రహచరిత్రము (A Brief Histry of the Indian people by W.W. Hunter-special Edition for the Madras schools only - Ed. 1881)నురచియించిన హంటరు పండితుఁడును వ్రాసినవిషయము లద్దానిని బలపఱుచుచున్నవి.

"Mr. Nesfield .... in his, 'Brief view of the Caste system of the North Western Provinces and Oudh'*** uncompromisingly denies the truth of any such divisions of the people of India as the Aryan Conquerors of India, and the aborigines of the Country, and even asserts that, it is the

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

modern doctrine which divides the popuation of India into Aryan and Aboriginal. He further advocates and argues forcibily in favour of the fact that there is essential unity of the Indian race and maintains that the great majority of Brahmins are not of a lighter complexion or of a finer or better bred features than any other caste or distinct in race and blood from the scavangers who swept the roads."$

"నెస్ఫీల్డు పండితుఁడు తానురచించిన పశ్చిమోత్తర రాష్ట్రములు, అయోధ్యలయందలి కులపద్ధతులయొక్క సంగ్రహమైన అభిప్రాయమునందు హిందూదేశమును జయించిన ఆర్యులనియు, ఈదేశమునందలి అదిమనివాసులనియు, ఇండియాదేశమునందలి ప్రజలను విభజనము గావించు సిద్ధాంతమునం దెంతమాత్రము యథార్థములేదని నిశ్చయముగఁ జెప్పుచున్నాఁడు. ఇండియాదేశమునందలి జనులను 'ఆర్యుల' నియు 'ఆదిమనివాసు' లనియు విభజన చేయునది యిక్కాలపు నవీనసిద్ధాంతమై యుండెననియుఁ గూడఁ జెప్పియున్నాఁడు. మఱియు హైందవ(ఇండియనుల) జాతియంతయునొక్కటియేనని బలవత్తరమగు హేతువాదము గావించుచుఁ జెప్పుచున్నాఁడు. అంతియెగాక బ్రాహ్మణులలో నెక్కువమంది యితరకులములవారికన్న నెక్కుడు ప్రకాశమానమగు ముఖవర్చస్విగాని, శ్రేష్ఠమైనట్టియు, యధికమైనట్టియు ముఖవైఖరిగాని కలిగినవారు కారనియు,

$ Vide, Aryavartic Home. page 271

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వీధులూడ్చెడువారికంటెఁ బ్రత్యేకమైనజాతి, వంశము కల
వారు కారనియు సమర్థించుచుండెను " [1]

"European writers formerly divided in Indian population into two races—the Hindus and the Muhammadans. But when we look more closely at the people we find that they consist of four elements. These are, First, the Non-Aryan tribes, sometimes called the Aborigines. * * * Second the descendants of the Aryan or Sanskrit-speaking Race, now called Brahmins and Rajaputs. * * * Third, the Great mixed population, generally known as the Hindus, which has grown out of the Aryan and Non-Aryan elements (chiefly from the latter.) * * * Fourth, the Muhammadans who began to come to India about 1000 A. D.

* * * *

"**The Two races of Pre-historic India:**— The great sources of the Indian population were therefore, the Non-Aryans and the Aryans."[2]

"పూర్వమందు యూరపుఖండవాసులగు గ్రంథకర్తలు హిందూదేశప్రజలను హిందువులు, మహమ్మదీయులని రెండుతెగలుగ విభజించియుండిరి. కాని మనమెక్కువగాఁ బ్రజలనుఁ బరిశీలనమొనర్చిన నాలుగుజాతులుగ నుండినటుల గన్పట్టుచున్నది. అవియెవ్వియన:—మొదటిది:—ఆర్యేతర

1. Vide - Aryavartic Home-page 271

2 A Brief History of the Indian People, by W. W. Hunter. Page 32. (Special Edition for the Madras Schools only. Ed. 1881)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జాతులు. వీనినే యొకొ్కప్పుడు "ఆదినువాసు"లని పేర్కొనియెదరు * * * రెండవది:—ఆర్యులయొక్క లేక సంస్కృతభాషమాటలాడు జాతియొక్క సంతతివారు. వీరే బ్రాహ్మణులు, రాజపుత్రులని యిపుడు పిలువఁబడుచుండిరి. * * * మూఁడవది:—సామాన్యముగ హిందువులని ప్రసిద్ధిఁజెందిన బహుసంఖ్యాకులగు మిశ్రమ జనులు. వీరార్యులు, ఆర్యేతరులనుండి (ముఖ్యముగఁ గడపటివారినుండి) యేర్పడియుండిరి. * * * నాలవది:— క్రీ. శ. 1000 సంవత్సర ప్రాంతమునుండి హిందూదేశమునకు రానారంభించిన మహమ్మదీయులు * * *

* * * *

"హైంద (హిందూదేశముయొక్క వేతిహాసక యుగమునకుఁ బూర్వమునందు రెండుతెగలు:—కావున హిందూదేశమునందలి జనసంఖ్య ఆర్యేతరులు, ఆర్యులను రెండు గొప్పతెగలవారై యుండిరి. *

లూయి జకోలియటను ఫ్రెంచివిద్వాంసుఁడు రచించిన 'లా బైబిల్ డాంసు ల ఇండి'(La 'Bible Dan's Le Inde) అను గ్రంథమున

---

* Vide- హిందూదేశపు ప్రజల సంగ్రహ చరిత్రము by W.W. Hunter page 32— చెన్నరాజధాని యందలి పాఠశాలల యుపయోగమునిమిత్తము ప్రత్యేకముగాఁ బ్రచురము సేయఁబడినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ప్రాచీన నవీన జాతులన్నిటియొక్క భాషాసాంప్రదాయములు, మతసాంప్రదాయములకన్నిటికి మూలాధారములకై వెదకినయెడల ఇండియాలోనే కాన్పించుచున్నవి. ప్రపంచమునకంతటికిని ఇండియా శైశవడోలిక. ఇచ్చటనుండి తనసంతానమును బశ్చిమ దిగంతమునకు సైతముపంపి మన ప్రాథమిక జన్మస్థానమును శశ్వన్నిదర్శనములతో.ఋజువుపఱచునటులఁ దాన భాషను-తనధర్మములను_తన నీతులను_తన వాఙ్మయమును — తనమతమును మనకుఁ బ్రసాదించిన దీజననియే. (ఇండియా దేశమే.) యైయున్న"

దని చెప్పియున్నాఁడు. ఇటులనే పెక్కురు ప్రాచీన వైదేశిక చరిత్రకారులును బండితులునుగూడ హైందవులు (హిందూదేశజులు) ఇండియా దేశమునుండి యితర దేశములకు వలసపోయి స్థిరనివాసము లేర్పాటుఁ గావించుకొనియుండిరనియుఁ బ్రకృత మా దేశములందుండు జాతులవారు వారిసంతతివార లేయనియు సిద్ధాంతములఁ గావించియుండిరి.

ప్రాచీన చరిత్రాంశముల విపులముగఁ బరిశీలించి చూచిన హిందూదేశమునుండియే యితర దేశములకు వలసపోయినటులఁ గాన్పించునేగాని యితర దేశములనుండి ప్రజలు హిందూదేశమునకు వలసవచ్చి స్థిరనివాసము లేర్పాటుఁగావించుకొనినటులఁ గన్పట్టదు. ఒకవేళ యట్టినిదర్శన మేదియేనిఁ గన్పట్టినను నయ్యది హిందూదేశమునుండి యితర దేశములకు వలసపోయిన హైందవుల శాఖవారేఁగిన దేశముయొక్క శీతో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ష్ణాది స్థితులు వారికనుగుణ్యముగ నుండమిచేఁ దమజన్మభూమి యగు హిందూదేశమునకు మరలివచ్చిన సందర్భమున జెప్పఁబడియుండినటులఁ గన్పట్టుచున్నది. హిమప్రళయకాలమున నార్యు లుత్తరధ్రువప్రాంతభూములనుండి దక్షిణముగ హిందూదేశమునకు వలసవచ్చి నివాసమేర్పఱుచుకొని యుండిరని లోకమాన్య బాలగంగాధరతిలకు పండితుడు చెప్పియుండెను. హిందువుల సాంప్రదాయములఁబట్టియు జరిత్రలనుబట్టియు యుగపరిణామకాలములందొక ప్రళయము గలుగుచుండునటులఁ గన్పట్టుచున్నది. ఒక్కొక మహాయుగము కృత, త్రేత, ద్వాపర, కలి యుగములుగ విభజింపఁబడి యుండెను. ఇప్పటికి సృష్ట్యాది 27 మహాయుగములు గడచి 28 మహాయుగము జరుగుచున్నటుల భారతీయ వాఙ్మయము సెప్పుచున్నది. ఇండియాదేశమును వీడి యుత్తరభూములకు వలసపోయిన హైందవులచ్చట మంచు జాస్తిగనుండుటచే యాశీతలమును సహింపఁజాలక తిరిగి దక్షిణాభిముఖులై తమజన్మభూమియగు ఇండియాదేశమునకు తిరిగి వచ్చియుందురని చెప్పఁదగియున్నది. ఉత్తరధ్రువఖండప్రాంతభూములకు వలసపోయిన ఆర్యులగాథయు, హిమప్రళయగాథయు శతపథబ్రాహ్మణమునఁ గలదని చెప్పెదరు. కొన్ని యితరదేశములందును హిమప్రళయగాథలు కలవు.

హిమప్రళయకాలము—దానిగుఱించిన గాథలు.

ఇప్పటికి షుమారు పదివేలసంవత్సరముల క్రిందట హిమప్రళయము వచ్చియుండునని యూహించి హిమప్రళయానంతర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మార్యులు ధ్రువఖండప్రాంత భూములనుండి దక్షిణముగ హిందూదేశమునకు వలసవచ్చియుందురనియు లోకమాన్య బాలగంగాధరతిలకు పండితుని యభిప్రాయమైనటులఁ గన్పట్టుచున్నది. హిమప్రళయము షుమారు పదివేల సంవత్సరముల క్రిందట జరగియుండునని భూగర్భశాస్త్రజ్ఞులు (Geologists) కొందఱూహించియుండుటచే హిమప్రళయ మిప్పటికిఁ బదివేల సంవత్సరముల క్రిందట సంభవించియుండెనని తిలకు పండితుఁ డభిప్రాయపడినటులఁ దోఁచెడిని. యూరపు దేశీయులగు డాక్టరు. క్రోలు (Dr. Croll) మున్నగు భూగర్భశాస్త్రజ్ఞులు (Geologists) కొందఱు హిమప్రళయానంతరకాల మిప్పటికి దాదాపు 240,000 సంవత్సరముల క్రిందటఁ బ్రారంభమై యుండవలయుననియు, గత ముప్పదిలక్షల సంవత్సరములలో ముమ్మారట్టి కాలవైపరీత్యములు కలిగియుండెననియుఁ బ్రథమమున 170,000 సంవత్సరములకును, ఆ పిదప 260,000 సంవత్సరములకు రెండవమారును, అటుతరువాత 160,000 సంవత్సరములకు మూఁడవసారియు అట్టి కాలవైపరీత్యములు కలిగియుండెననియు, మూఁడవమారట్టి కాలవైపరీత్యము కలిగి యిప్పటికి 80,000 వత్సరములు గడచియుండుననియుఁ జెప్పియుండిరి. స్కాట్లండు దేశమునఁ బూర్వకాలమునఁ గలిగిన హిమప్రళయమునకుముందు మానవులుండినటుల భూమినుండి త్రవ్వి తీయఁబడినశిలారూపకమైన జంతుసంబంధములగు వస్తువులందు మానవకళేబర చిహ్నము లగపడుచున్నవనియు, సక్రమముగ లెక్కించి చూచిన గత హిమప్రళయమునుండి 240,000

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరములకాలము గడచియుండునని భూగర్భశాస్త్రజ్ఞుఁడగు ప్రొఫెసరు, జే. డబ్ల్యు. డ్రేపరు (Prof. J. W. Draper) పండితుఁడు చెప్పియుండెను. వీరినిబట్టి చూచిన హైందవుల పురాణాదులయందుఁ జెప్పఁబడిన ప్రళయములు, మహాప్రళయములు గాక అప్పుడప్పుడు మధ్యకాలములలోఁ గాలవైపరిత్యములు కలుగుచు నుత్తరధ్రువప్రాంతములనుండి హిమము (మంచు) చెలరేఁగి దక్షిణముగ వీచి యొక్కొకదిక్కున కొంత భూభాగమును మంచుచేతను, మంచుగడ్డలచేతను గప్పివేయుచు మానవనివాసమునకు దుర్భరముఁ గావించుచు దేశములను నాశము సేయుచుండినటులను జూపట్టెడిని. అట్టి వైపరీత్యములు కలుగుటకు ముందు కొలఁదికాలముక్రిందట నీ హిందూదేశమును వీడి యుత్తరభూములకు వలసపోయిన హైందవులట్టి హిమప్రళయము సంభవించఁగా శీతమును సహింపఁజాలక తిరిగి తమ జన్మభూమియగు హిందూదేశమునకు వచ్చియుందురు. ఆ విషయములే శతపథబ్రాహ్మణమున వర్ణింపఁబడి యుండినటులఁ గన్పట్టుచున్నది. ఉత్తరదేశములకేఁగిన హైందవులు (హిందూదేశవాసులు) తిరిగి దక్షిణముగఁ దమజన్మభూమియగు హిందూదేశమునకు వచ్చునప్పుడు వారలీ హిందూదేశమున కుత్తరముగనుండు హిమవత్పర్వతపంక్తిని జూచి యుత్తరగిరియని పేర్కొనియుండినటులఁ గానిపించుచున్నది. నిక్కువముగ నుత్తరధ్రువప్రాంతభూమియే వారిజన్మభూమియై దక్షిణముగనుండు భూములకు వలసవచ్చుచు మార్గమున నీ హిమవత్పర్వతమును గాంచినపుడు వారిదేశమునకు దక్షిణముగ నుండుటచే నద్దానిని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దక్షిణగిరియని పేర్కొనవలసియుండెను. అటులఁగాకుండ నది వటులో దాము గూలు తెలుంగనట్టి యీపర్వతమును ఉత్తరగిరి యని పిలుచుటయే సంభవింపదు. వారా హిమవత్పర్వతమును ఉత్తరగిరియని పేర్కొనియుండుటచే వారు పూర్వ మీ హిందూదేశవాస్తవ్యులై యుండి యుత్తరభూములకేఁగి తిరిగి తమ దేశమునకు వచ్చుచుఁ బూర్వపు వదంతి ననుసరించి యీపర్వతమును ఉత్తరగిరియని పేర్కొనియుండినటుల నెన్నఁదగి యుండును. లోకమాన్య తిలకుపండితుఁ డార్యులు దక్షిణముగవచ్చి యుండిరను విషయమును మాత్రమే యంగీకరించి వారిరాకను గురించి చెప్పఁబడిన యితరవిషయములను గమనించినటులఁ గన్పట్టదు.

వేదప్రామాణ్యము.

ఆర్యుల జన్మభూమి నిర్ధరించుటకయి వేదములందుఁ బెక్కునిదర్శనములు గాన్పించుచున్నవి. ఋగ్వేదమున నార్యుల జన్మభూమియందు గంగ (Ganges,) యమున (Jumna), సరస్వతి, శతద్రు (Sutlej), పరుష్ణి (Ravi), అసిక్ని (చంద్రభాగ - Chenab), సింధు (Indus) నదులను సప్తనదులున్న టులఁ జెప్పఁబడియున్నది. ఈ సప్తనదులు ప్రవహించు దేశమే యార్యుల జన్మభూమిగాఁ జెప్పఁబడియుండెను. ప్రపంచమునంగల సమస్తదేశములలో నేదేశమునం దీసప్తనదులు ప్రవహించుచుండునో యాదేశమే యార్యుల జన్మభూమియని చెప్పవలసియుండును. అట్టి దేశము ప్రపంచమునంగల దేశము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లన్నిటిలో నా సప్తనదులుగల హిందూదేశము గాక మఱే దేశము కాఁగలదు. కావున "ఇండియా" దేశమే యార్యుల జన్మభూమియని చెప్పఁదగియున్నది. కర్జిన్ మున్నగు విదేశీయ చరిత్రకారుల సిద్ధాంతములుగూడ హిందూదేశమే యార్యుల జన్మభూమియని చెప్పెడు వేదప్రామాణ్యమును బలపఱుచుచున్నవి. ఆర్యులెచ్చటనుండియో హిందూదేశమునకు వలసవచ్చి యుందురను లాసెన్, స్పీగెల్, ష్లెగలు మున్నగు పండితుల సిద్ధాంతములను వేదప్రామాణ్యము మూలచ్ఛేద మొనర్చుచున్నది.

వేదప్రామాణ్యమునుబట్టి యీ సప్తనదులుగల హిందూదేశ మార్యులకు జన్మభూమియని యంగీకరించిన ధ్రువప్రాంత భూములనుండి యార్యులు హిందూదేశమునకు వలసవచ్చి యుందురని తమచేఁ బ్రతిపాదింపఁబడిన సిద్ధాంతమునకు భంగముకలిగించునని భీతిచే లోకమాన్య తిలకు పండితుఁడు వేదములలో సూచింపఁబడిన సప్తనదులు దేవలోకనదులైనటు లూహింపవలయునని గంతువేసియుండిరి. అయ్యవి భూలోకనదులు కావనియు, దేవలోకనదులై యుండవలయుననియుఁ జెప్పుట కెట్టి యాధారములఁ గనబఱచినవారు కారు. పారశీకుల వేదగ్రంథమగు జెండు అవెస్టా (Zend Avesta) లోని సంగతులను బట్టియు హిందూదేశమే సప్తసింధుదేశమని చెప్పఁబడియుండుట తిలకుపండితుని సిద్ధాంతమునకు మఱింత బాధకరముగాఁ గాన్పించుచున్నది. ఆర్యులు హిందూదేశమునకు వచ్చినపుడు తమ ప్రాఁతపురాణములలోని నామములను దాము నూతనముగ స్థావరము గావించుకొనిన దేశములోని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెక్కు ప్రదేశములు నదులు మున్నగువానికిఁ బెట్టియుండిరను కొనుట యెక్కువ సహజముగఁ గన్పట్టుచున్నదని యూహించి సమర్థింపఁబూనిరి కాని యాధారములెవ్వియుఁ గనఁబఱుపమి వారివాదనమంత సమంజసముగఁ గన్పట్టుటలేదు.[1] అటులనే ఆర్యులు ఇండియాదేశమునుండి యితరదేశములకు వలసపోయి యట స్థావరమేర్పాటుచేసుకొని తమజన్మభూమి జ్ఞాపకార్థము ఇండియాదేశములోని నామములనే యటనుండు పలుచోట్ల నదులకు పెట్టియుందురని చెప్పుటకు వారియూహయే నాధారముగఁ జెప్పఁదగియున్నది.

కావున వీని నన్నిటినిబట్టి చూచిన ఆర్యులు లేక హిందువులు, లేక ఇండియాదేశవాసులు, ఇతరదేశములనుండి వలస వచ్చినవారు కారనియు, ఇండియాదేశమును బ్రవేశించి యట నంతకుఁ బూర్వమునుండియున్న జాతులవారిని జయించి దేశమును లోఁబఱుచుకొనినవారలు కారనియు, వారికి హిందూదేశమే జన్మభూమియనియుఁ దెలియుచున్నది. హైందవులే యితరదేశములకు వలసవెళ్లి రాజ్యస్థాపనలు గావించుకొనినటులఁ బెక్కునిదర్శనములు గన్పట్టుచున్నవి.

దస్యు, దాస, రాక్షసాదు లార్యేతరులా?

ఇక దస్యు, దాస, రాక్షసాదులని పేర్కొనఁబడిన దేశవాసు లార్యులుకారా? ఆర్యేతరులా యను విషయ మాలోచింపవలసియుండును.

---

[1] Vide- Arctic Home in Vedas- pages 290-293.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దస్యుశబ్దము దస్ ధాతువునుండి పుట్టినదనియు, దస్ అనఁగా నాశముచేయుటయని యర్థముగాన దస్యులనఁగా నాశముచేయువారని యర్థమును జెప్పుచున్నారు. వేదములందీ దస్యులనుగుఱించి పలుతావులఁ జెప్పఁబడియుండెను. వేదము లకు భాష్యమునురచించిన సాయనాచార్యులవారు దస్యులనఁగా వేదవిదితకర్మల నాచరింపనివారనియుఁ, జోరులనియుఁ, గర్మ విరోధులనియుఁ,గర్మల నాచరించువారిని బాధించువారలనియు, నితరవ్రతముల నాచరించువారనియుఁ బలుతావులఁ జెప్పియు న్నారు. నిరుక్తకారుఁడగు యాస్కాచార్యులవారును దస్యు లన వేదకర్మలను నాశముచేయువారని చెప్పియున్నారు. వేద విదితకర్మల నాచరింపమి యార్యులనుండి బహిష్కరింపబడిన వారలు దస్యులనిపిలువఁబడుచుండినటుల శ్రుతి,స్మృతులవలనఁ దెలియుచున్నది. ఆర్యులైనను బ్రాహ్మణకర్మలనుబరిత్యజించి బ్రాహ్మణ సహచర్యమును విడనాడిన క్షత్రియులు బహిష్కృ తులై వృషలత్వము జెందినందున దస్యులని పిలువఁబడుచుండి నటులమనుస్మృతినిఁబట్టియుస్పష్టముగఁదెలియుచున్నది.[1]ఇంతియ కాక విశ్వామిత్రునియాజ్ఞల నుల్లంఘించిన యాతనికుమారులు కర్మభ్రష్టులగుటంజేసి దస్యులుగాఁబరిగణింపబడినటుల ఐతరేయ బ్రాహ్మణమునందుఁ జెప్పంబడియున్నది.[2] భీష్ముఁడు యుధిష్ఠిరు నకు రాజధర్మములను బోధించుపట్టునఁ గర్మభ్రష్టులగు దస్యుల ధనమును క్షత్రియుఁడు గ్రహింపఁదగదని బోధించియుండెను.

---

[1]Vide— మనుస్మృతి- 10 అ- 45 శ్లో.

[2]See— ఐయితరేయ బ్రాహ్మణత్వము- 7-18.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావున దస్యులు హిందూదేశమునం దార్యజాతికిఁ బూర్వమం దుండు జాతివారు కారనియు, మొఱకుజాతివారు కారనియు, నార్యేతరులు కారనియుఁ గర్మభ్రష్టులగు నార్యులును, వారి సంతతివారును నైనటుల నార్యులచేఁ బిలువఁబడి యుండిరనియు గన్పట్టుచున్నది.

దాసులు.

దాసులును దస్యులవంటివారే యైనటుల శ్రుతిస్మృతులనుబట్టి తెలియంబడుచున్నది. శ్రుతి, స్మృతి, పురాణముల జూచిన దస్యులను దూషించినవిధమున దాసులను దూషించినటులఁ గన్పట్టదు. దాసులును ఆర్యసాంప్రదాయమయినటులఁ జెప్పఁబడియుండెనేగాని యార్యేతరులైనటుల నెచ్చటను జెప్పఁబడి యుండలేదు.

రాక్షసులు.

కర్మభ్రష్టులై క్రూరకర్మల నాచరించుచు లోకభీకరులై ఘోరమగు పాపకార్యములఁ గావించుచుఁ బ్రజలకు భీతికలుగునటులఁ బ్రవర్తించుచుండినవారలను రాక్షసులుగఁ బరిగణింపఁబడియుండినటుల శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాదులనుబట్టి తెలియుచున్నది. వీరును దస్యులవలెనే యార్యులనుండి బహిష్కరింపఁబడి యుండినటులఁ దెలియనగును. తమకుఁ దామే రక్షణము సేసికొందుమని చెప్పుకొనుటచే రాక్షసులని పేరు కలిగియుండినటుల రామాయణమునందు జెప్పఁబడియున్నది.[1]

---

1 See- వాల్మీకిరామాయణము- 7-4-13.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాస్కాచార్యులవారు "ఎవరిబాధలనుండి సర్వజనులు రక్షింపఁబడవలసియుండునో వారేరాక్షసులు" అని చెప్పియున్నారు.[1] వేదములందు రాక్షసులను భయంకరాకారులు, బ్రహ్మద్వేషులు, పాపకర్ములు, యజ్ఞద్వేషులు, నిరీశ్వరులు, క్షుద్రదైవముల నారాధించువారలని చెప్పఁబడియున్నది. వేదములందును, స్మృతులు, పురాణములు మున్నగువానియందును వీరింగూర్చి యల్లే చెప్పఁబడియుండెను గాని యార్యేతరులయినట్టు లెచ్చటను జెప్పఁబడియుండలేదు.

రామాయణమునందు రాక్షసరాజగు రావణుని "అనార్యుఁడని" వాల్మీకి చెప్పియుండుటచే రాక్షసులు ఆర్యేతరులని కొందఱభిప్రాయపడుచుండిరి. రావణునితండ్రి విశ్రవసుబ్రహ్మ. పితామహుఁడు పులస్త్యబ్రహ్మ. వీరు పవిత్రమగు బ్రహ్మర్షులు. ఆర్యులుగఁ బరిగణింపఁబడుచుండిరి. రావణునిచరిత్ర హైందవులందఱకును దెలిసియేయున్నది. బ్రాహ్మణకుమారుఁడగు రావణుఁడు గావించు క్రూరకర్మలవలన రాక్షసుఁడుగఁ బరిగణింపఁబడియుండెను. ఆర్యసాంప్రదాయసిద్ధమగు వేదవిదిత కర్మలను దూషించుచు భిన్నముగఁ బ్రవర్తించి యుండుటచే "అనార్యః" అని వాల్మీకి చెప్పియుండినటుల నెన్నవలసియుండునేగాని యార్యేతరుఁడనిగాని, యార్యజాతికంటె భిన్నమగు జాతీయుఁడనిగాని యుద్దేశించి చెప్పియుండలేదని యెంచఁదగియున్నది. వాల్మీకిరామాయణమును బరికించిచూచిన దుష్టా

[1] See—నిరుక్తము- పూ. ష. 4-18,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్మలై యార్యసాంప్రదాయములకు విరుద్ధముగ ధర్మాధర్మ వివేకరహితముగ దుష్కర్మల నాచరించెడి యార్యులనుసయిత మనార్యులని వాల్మీకి పేర్కొని యుండినటులఁ గన్పట్టును. దశరథమహారాజు తృతీయభార్యయగు కైకేయినిగూడ వాల్మీకి మహర్షి 'అనార్యే' అని తిట్టియున్నాఁడు. అంతమాత్రమున నార్యేతరులను భావమును గ్రహించుట కెంతమాత్రము నవకాశముఁ గన్పట్టదు. రాక్షసులు ఆర్యజాతిలోఁ జేరినవారలై నటుల వేదములయందే ప్రమాణములుగన్పట్టుచున్నవి. ఆర్యులు తాముగావించు యజ్ఞయాగాది క్రతువులకు భంగముఁగావించు క్రూరులగు రాక్షసాదులను నాశము గావించుమని యింద్రునిఁ బ్రార్థించు సందర్భమున,

"అనేకవిధముల మమ్ము హింసఁజేయు నీ ఆర్యజాతి నుండి, యోయింద్రుఁడు మమ్ముఁగాపాడఁగలఁడో యట్టియింద్రునిఁ బ్రార్థించుచున్నాము" అని చెప్పఁబడియున్నది.[1]

మఱియు హైందవార్యుల వాఙ్మయమును బరిశీలన మొనర్చిన మూయరుపండితుఁ డీవిధమునఁ జెప్పియుండెను.

"I have gone over the names of Dasyus and Asuras etc., mentioned in the Rig-Veda, with a view of discovering whether any of them could be regarded as Non-Aryan or indegenous origin but I have not observed any that appear to be of this character"[2]

---

[1] See—ఋగ్వేదము- 8-24-27.

[2] See. Muir's Sanskrit Texts. Vol, II page 387.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ఋగ్వేదమునందుఁ జేర్కొనఁబడిన దస్యులు, అసురులు మున్నగువారు ఆర్యేతర జాతులవారలా లేక ఆర్యులకుఁ బూర్వము హిందూదేశమున సహజముగఁ బుట్టిన యాదిమనివాసులాయని కనుఁగొనఁగోరినవాడనై దస్యులు, అసురులు, మున్నగువారి నామములును, వారిచరిత్రలును, సంపూర్ణముగఁ బరిశీలించి చూచితినిగాని వారట్టివారై నట్లు నాకేమియు నిదర్శనములు గాన్పింపలేదు. [1]

జర్మనీదేశీయుఁడగు రాథ్ (Mr. Rath) పండితు డీరీతిగాఁ జెప్పియుండెను.

" It is but seldom if at all that the explanation of Dasyu, Dasa &c., as referring to Non-Aryans the barbarians is advisable."

"దస్యు, దాసాదు లార్యేతరులనియు మొఱకుజాతులవారనియుఁ గావించెడు వ్యాఖ్యాన మెంతమాత్రమును యోగ్యముగాదు."

వీని నన్నిటినిఁబట్టి చూచిన దస్యు, దాస, రాక్షసాదులు ఆర్యేతరజాతులవారు కారనియు, నార్యులలోఁజేరిన వారలేయనియుఁజెప్ప నొప్పుచున్నది. కావున మంగోలియనులు సిథియనుల సంతతివారగు తురేనియనులుగాని, తదితరులుగాని యితరదేశములనుండి హిందూదేశమునకు వలసవచ్చి యిట నివాసము లేర్పఱుచుకొని యుండలేదనియు, నార్యులను వారలెచ్చటనుండియో వలసవచ్చి యిట నివాసమేర్పఱుచుకొనిన

1 See- Muir's Sanskrit Texts-Vol II page 387

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వారు కారనియుఁ బ్రాచీన హిందూదేశమునందుండు పలు తెగలవారలకు హిందూదేశమే జన్మభూమియనియు, నార్యులని పిల్వఁబడువారలు హిందూదేశజులేననియుఁ బ్రాచీన హైందవులలో నొకతెగవారగు నాంధ్రులును హిందూదేశ జన్మవాసనగల ప్రాచీనహైందవులు లేక ఆర్యులు లేక ఇండియాదేశజుల సంతతివారలే సనియు, నితరదేశములనుండి హిందూదేశమునకు వలసవచ్చిన వారలుగాని వారి సంతతివారలుగాని కారనియు విశదమగుచున్నది. అటులేని బ్రాచీనకాలమున భరతఖండమునం దేభాగ మాంధ్రదేశమైయుండెనో మనము తెలిసికొనవలసి యున్నది.

ఆంధ్రదేశము—ఆంధ్రము—తెలుఁగు.

ప్రాక్తనమున శ్రీకాకొలము, ధాన్యవాటి, ప్రతిష్ఠానపురము లాంధ్రదేశమునకు రాజధానీ నగరములుగ నుండెనని చెప్పుచున్నారు. శ్రీకాకొలము ప్రస్తుతము కృష్ణామండలమున నున్నది. "ధాన్యవాటి"యనునది గుంటూరు మండలమునందలి సత్తెనపల్లితాలూకాలోని యమరావతి కొక మైలుదూరమున నుండిన "ధరణికోట"యై యున్నది. ప్రతిష్ఠానపురము నైజామురాష్ట్రములోని "పైఠాణ్" యని చెప్పుచున్నారు. ఈ పట్టణముల క్రమమునుబట్టి చూచినచోఁ దూర్పు సముద్రప్రాంతమున "శ్రీకాకొలము"ను, దానికిఁ బశ్చిమముగ "ధాన్యవాటియు", ధాన్యవాటికిఁ బశ్చిమ దిశయందుఁ బ్రతిష్ఠానపురమును నుండినటులఁ గన్పట్టుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృష్ణా గోదావరీనదులకు మధ్యనుండెడి ప్రదేశమునందలి తూర్పుభాగమే అనఁగా ప్రస్తుతకాలమునఁ గృష్ణామండలము, పశ్చిమ గోదావరి మండలములని బిలువఁబడు ప్రదేశమును, నైజాం రాష్ట్రమునందలి నలగొండ జిల్లాయును, ఓరుగల్లు జిల్లాలోని కొంతభాగమునుగలిసిన దేశభాగమే పూర్వమాంధ్రుల నివాసమని కొందరు చరిత్రకారు లభిప్రాయపడి యుండిరి. అంతియెగాక ఆనాఁటాంధ్రులు మగధదేశ ప్రాంతముల నుండినవారనియు, దరువాత వారు దక్షిణముగవచ్చి యిట నుండు ఆటవికులను జయించి యీదేశము నాక్రమించుకొని యుండిరనియు నాఁటినుండి యీదేశ మాంధ్రదేశమని పేర్కొనఁబడి యుండెననియుఁ గొందఱభిప్రాయము కలవారలై నటుల గన్పట్టుచున్నది. పాశ్చాత్యవిద్వాంసు లీయభిప్రాయమును దొట్టతొలుత సూచించియుండిరి. దానినే కొందఱు భారతీయ విద్వాంసు లామోదించియుండిరి. ఆంధ్రవంశపురాజులు మగధ యందుఁ బరిపాలన సల్పినటులఁ బురాణములు లోనగువాని యందుఁ జెప్పఁబడియుండుటయే వారట్టు లభిప్రాయపడుటకుఁ గారణంబయ్యెనని తోఁచుచున్నది. మఱియు నాసిద్ధాంతమును బ్రతిపాదించుపట్టున రామాయణకథాకాలమున శ్రీరామచంద్రుఁడు వనవాసముచేయునపు డాతనిమార్గమున దక్షిణాపథంబున నాంధ్రదేశ ముండినటులఁ జెప్పఁబడి యుండలేదనియు, నయ్యది దండకారణ్యముగఁ జెప్పఁబడి యుండెననియు, భారత కథాకాలంబునఁ బాండవమధ్యముని తీర్థయాత్రావిధానమున నీయాంధ్రదేశమునుగుఱించి చెప్పఁబడియుండలేదనియు, నా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారణమున రామాయణ భారత కథాకాలములయందు దక్షిణాపథమునం దాంధ్రదేశము లేదనియుఁ దరువాతికాలములందీ దేశమున కాంధ్రులు త్తరమునుండివచ్చి జయించి నివాస మేర్పఱుచుకొనుటచే నాంధ్రదేశమని పేర్కొనఁబడి యుండె ననియు భావించియుండిరి. రామాయణమునందే కిష్కింధా కాండములో దక్షిణాపథమునందలి దేశములను వివరించు సందర్భమున నాంధ్రదేశప్రశంస గావింపఁబడి యుండెను. మహాభారతమునందును సభాపర్వములో యుధిష్ఠిరుని రాజ సూయయాగ నిర్వహణమునకయి సహదేవుఁడు గావించిన దిగ్విజయ యాత్రావిధానమున నాంధ్రదేశమును, నాంధ్రులును దక్షిణాపథమున నుండినటులఁ జెప్పఁబడి యున్నది.[1] మఱియు భీష్మపర్వమున జంబూఖండ వినిర్మాణపర్వమునం దాంధ్రులయొక్కయు నాంధ్రదేశము యొక్కయు ప్రశంస గావింపఁబడియున్నది.[2] కావున రామాయణ భారత కథా కాలములయం దాంధ్రులును, నాంధ్రదేశమును దక్షిణాథము నందుండినటుల స్పష్టముగఁ జెప్పఁదగియున్నది.

శబ్దకల్పద్రుమమునం దుదాహరింపఁబడిన శక్తిసంగమ తంత్రిమునఁ గనంబడు దేశనామావళిలో

"జగన్నాథాధూర్ధ్వభాగమర్వాక్ శ్రీభ్రమరాంబికాత్।
తావదంధ్రాభిదో దేశః॥"

1 మహాభారతము-సభాపర్వము-అధ్యా-31 శ్లో 72-73.

2 మహాభారతము-భీష్మపర్వము-అధ్యా-9 శ్లో 49.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని యాంధ్రదేశమును,

"శ్రీశయలంతు సమారభ్య చోళేశాన్మధ్యభారతః ।
తైలంగదేశో దేవేశిధ్యానాధ్యయనతత్పరః॥"

అని తైలంగదేశమును నిర్దేశింపఁబడియుండెను. శ్రీశైలమున కుత్తరముగ జగన్నాథక్షేత్రమునకుఁ బైభాగము వఱకునుగల మధ్యదేశ మంధ్రదేశమనియు, శ్రీశైలమునకు దక్షిణముగఁ జోళప్రభువుల రాజ్యమువఱకుఁగల మధ్యదేశము తైలంగదేశమనియుఁ బిలువఁబడుచుండినటులఁ గన్పట్టుచున్నది. దీనింబట్టి యాకాలమునఁ బశ్చిమమున శ్రీశైలమునుండి యుత్తరమున జగన్నాథక్షేత్రము పైభాగమువఱకును దక్షిణమున శ్రీశైలమునుండి తూర్పునఁ గృష్ణానది తూర్పుసముద్రమున గలియు ప్రదేశమువఱకును సరళరేఖలు గీచిన యారేఖలకును నుత్తరమునఁ దెలివాహానదికిని దూర్పున సముద్రమునకును మధ్యనుండు ప్రదేశ మంధ్రదేశమనియు, శ్రీశైలమునుండి కృష్ణానది సముద్రముఁ గలియు చోటువఱకును గీచిన సరళరేఖకు దక్షిణముగఁ జోళరాజ్యమువఱకును నడుమంగల ప్రదేశము తైలంగదేశమనియుఁ బేర్కొనఁబడుచుండినటులఁ గన్పట్టుచున్నవి.

మత్స్యపురాణమున భారతవర్ష వర్ణనము గావింపఁబడియున్నది. అందు భరతవర్షమునఁ బ్రాగ్దక్షిణ పశ్చిమోత్తర భాగములయందును మధ్యభాగమునందునుగల దేశములు వివరింపఁబడియున్నది. మధ్యభాగమునఁగల జనపథములను వర్ణించుపట్టున,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శూరసేనాధకామ్భోజా
ఆన్ధ్రాశ్చైవ సబర్బరాః
మత్స్యాః కిరాతాః కుల్యాశ్చ
కాశీకున్తల కోసలాః ॥ 39 ॥
"అవన్తాశ్చాను లిఙ్గాశ్చ
మూకాశ్చైవామ్బకైస్సహ ।
మధ్యదేశ్యాజనపదాః
ప్రాయశః పరికీర్తితాః ॥40॥" *

అని చెప్పఁబడియుండెను. మఱియు విన్ధ్యావాస్తవ్యుల గుఱించి వివరించుచు నాంధ్రులు విన్ధ్యపర్వతమునకు దక్షిణభాగమున నుండువారలనియె చెప్పబడియున్నది. ‡ కాణ్వాయనుల యనంతరమున నాంధ్రులు మగధరాజ్యమును స్వాధీనపఱుచుకొని మహాసామ్రాజ్యము నేర్పాటుఁ గావించుకొని పాటలీపుత్త్రిమును రాజధానీనగరముగాఁ జేసికొని పరిపాలన సలిపియుండి నటులఁ బురాణములు వాకొనుచున్నవి.

వీని నన్నిటినిబట్టిచూడఁ దొలుత నాంధ్రదేశము శ్రీశైలమునుండి జగన్నాధక్షేత్రపై భాగమువఱకును గల సరళరేఖకును దూర్పున బంగాళాఖాతమునకును నడుమనుండు ప్రదేశమై యుండెననియు, నాకాలమున శ్రీకాకొళము ప్రధాన రాజధానీనగరమును, ధాన్యవాటి రెండవరాజధానీనగరమునునై

---

* మత్స్యపురాణము 113 అధ్యా. 39-40 శ్లో.

‡ మత్స్యపురాణము 113 అధ్యా, 56-60 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండెనని చెప్పఁదగియున్నది. తరువాతికాలమున నాంధ్రులు విజృంభించి పశ్చిమమున రాజ్యమును విస్తరించుకొనియుండి రనియు, నాకాలమునఁ బ్రధానరాజధానీనగరము రాజ్యమధ్యమున నుండుటకయి ధాన్యవాటికి (ధరణికోటకు) మార్చుఁ జేసికొని యుందురనియుఁ గ్రమక్రమముగఁ దమదేశమును నాంధ్రులు వింధ్యపర్వతప్రాంతములవఱకును వ్యాపింపఁజేసికొని యుండిరనియు, నాకాలమునఁ బ్రతిష్ఠానపురమునుగూడ నొక రాజధానీనగరముగఁ జేసికొని పరిపాలన మొనర్చియుందురనియు జెప్పఁదగియున్నది. ఆప్రకారమే యేకాలములందు జరగి యుండినది స్పష్టముగఁ దెలియుటలేదు, కాని పురాణములు చెప్పఁబడుకాలమునాఁటికి వింధ్యపర్వతములవఱకు వ్యాపించి యుండెననియే స్పష్టముగఁ జెప్పఁదగియున్నది. కాణ్వాయనులలోఁ జిట్టచివఱివాఁడగు సుశర్మను సంహరించి పాటలీపుత్త్రమును స్వాధీనపఱుచుకొని మగధమునం దాంధ్రరాజుల పరిపాలనమును నెలకొల్పిన శ్రీముఖశాతకర్ణి ప్రతిష్ఠానపురమును బరిపాలించుచుండిన శాతవాహనవంశజుండని చెప్పఁబడియుండుటనుబట్టి యానాఁటికి శాతవాహనవంశజులు ప్రతిష్ఠానపురమును రాజధానిగాఁ జేసికొని యాంధ్రదేశమును బరిపాలించుచుండినటులఁ గన్పట్టుచున్నది. మఱియు నాంధ్రమహాసామ్రాజ్యమునకుఁ బాటలీపుత్త్రము ప్రధాన రాజధానీనగరముగను బ్రతిష్ఠానపురమును ధాన్యవాటియుఁగూడ సహాయ రాజధానీనగరములుగా నుండినటులఁ గన్పట్టుచున్నది. ఈ విషయములు ముందు ప్రకరణములయందు విపులముగఁ జర్చింపఁబడును.

13

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దాక్షారామము, శ్రీశైలము, కాళేశ్వరములను క్షేత్రములయందుండు శివలింగములు మూఁడింటికి మధ్యనుండు ప్రదేశము త్రిలింగదేశమని పిలువఁబడుచుండినటులఁ గన్పట్టుచున్నది. క్రీ. శ. పదుమూఁడవ శతాబ్దాంతమందుండిన విద్యానాథ మహాకవి

"యైర్దేశస్త్రిభిరేషయాతి మహతీం ఖ్యాతింత్రిలింగాఖ్యయా।
యేషాంకాకతిరాజకీర్తివిభవైః కైలాస శైలాఃకృతాః।
తేదేవాః ప్రసరత్ప్రసాదమధునా శ్రీశైల కాళేశ్వర।
ద్రాక్షారామ నివాసినః ప్రతిదినం త్వచ్ఛ్రేయసేజాగ్రతు॥" 1

అని చెప్పియున్నాఁడు. ఈనాటకమునకుఁ గుమారస్వామి సోమయాజి.

"త్రయోలింగరూపాః శ్రీశైలనాథాదయో దేవా।
యస్మిన్ దేశే త్రిలింగోఽఽంధ్రదేశ,ఇత్యర్థః॥"

అని వ్యాఖ్యానము సేసియుండిరి. క్రీ. శ. పదునేఁడవ శతాబ్దమునందుండిన కాకునూర్యప్ప కవియును,

"కం॥ శ్రీక్షితి ధరకాళేశ
దాక్షారామంబులనఁగఁ దనరారెడు నీ
త్రిక్షేత్రంబుల లింగము
లీక్షితిని త్రిలింగసంజ్ఞ నెన్నిక కెక్కెఁ॥ "

1 ప్రతాపరుద్రీయం. పంచమాంశము. శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"గీ॥ తత్త్రిలింగ నివాసమై తనరుకతన
నాంధ్రదేశంబు దాఁ ద్రిలింగాఖ్యమయ్యె,
దెలుఁగనుచుఁ దద్భవము దానివలనఁ గలిగె,
వెనుకఁ గొందఱు దానినే తెనుఁగునండ్రు॥"

అని చెప్పియుండెను. దీనింబట్టిచూచిన త్రిలింగక్షేత్ర మధ్యస్థమగు దేశము త్రిలింగదేశమని బిలువఁబడుచుండినటులఁ గన్పట్టుచున్నది. ఈ త్రిలింగము లాంధ్రదేశమునఁ గలవు. "సూక్ష్మదృష్టితోఁ బరిశీలించినయెడల నంధ్రదేశమునందీ మూఁడు లింగములు వెలసియుండుటవలనఁ ద్రిలింగదేశమను సంకేత మేర్పడియెఁగాని యీత్రిలింగక్షేత్ర మధ్యస్థమయిన దేశము మాత్ర మంధ్రదేశమని తలంప నవసరము గానరాదు" అని శ్రీ మహోపాధ్యాయ ఆచంట వేంకటరాయసాంఖ్యాయన శర్మగారు చెప్పియుండిరి.[1] మఱియు "అప్పకవి చెప్పినట్లు "త్రిలింగ" శబ్దతద్భవము—"తెలుఁగు"—అని యంగీకరించుట కనకాశమేమియుఁ గానరాదుగాని "తెలుఁగు" శబ్దమునకు సంస్కృతీకృత తద్ధితరూపముగా శక్తిసంగమ తంత్రకారుఁడు 'త్రైలంగ' శబ్దము ప్రయోగించెనని యూహింపఁదగియున్నది" అనియుఁ జెప్పియుండిరి. వీరియూహ సమంజసముగ గన్పట్టుచున్నది. కాని యెట్లులూహించినను త్రిలింగక్షేత్రములు గలిగియుండుటచే నంధ్రదేశము త్రిలింగదేశమనియుఁ దెలుఁగు దేశమనియుఁ బేర్కొనఁబడుచుండినటులఁ

1 శారద Vol. II P 5.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గన్పట్టుచున్నది. అయ్యదియు శ్రీశైలమునకుఁ బ్రాగ్భాగము నందుండు దేశమునకే వర్తించుచున్నది. దీనింబట్టి యాంధ్రి మహాసామ్రాజ్య మస్తమించినవెనుక యీప్రదేశమమాత్రమే యాంధ్రదేశముగఁ బరిగణింపఁబడి యుండెననియు, లేదా ప్రథమమున నియ్యదియే యాంధ్రదేశముగ బరిగణింపబడియుండె ననియు, నూహింపఁ దగియున్నది.

త్రిలింగ దేశాధీశులు కళింగదేశమందలి ప్రాగ్దక్షిణభాగమునుజయించి తమరాజ్యమునం గలుపుకొని రాజ్యమును విస్తరింపించుకొని యుండిరనియు, నట్టియెడ నాకళింగదేశభాగమును "త్రిలింగకళింగము" అని పేర్కొనియుందురనియు, నయ్యదియే క్రమక్రమముగఁ ద్రికళింగమని పేర్కొనఁబడి యుండెననియుఁ జెప్పఁదగియున్నది.

త్రిలింగదేశస్థుల భాష తెలుఁగనియుఁ దెనుఁగనియుఁ బేర్కొనఁబడియుండెను. ఆంధ్రిదేశస్థులభాష గావుననాంధ్రమనియుఁ బేర్కొనఁబడియుండెను తెలుఁగు బాసనే యాంధ్రమని పిలువఁబడుచుండుటను జూడఁ బ్రథమమున నాంధ్రదేశము తెలుఁగు మాతృభాషగాఁగల ప్రజలు నివసించెడి దేశభాగమై యుండెనని విదితమగుచున్నది. అయ్యది శ్రీశైలమునకును దూర్పుసముద్రమునకును మధ్యనుండు ప్రదేశమని స్పష్టముగఁ జెప్పనొప్పును.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamwadi Math, VARANASI,
Acc. No. ....

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఓం.

ఆంధ్రమహాసామ్రాజ్యము

—:o:—

ద్వితీయాశ్వాసము.

ఏకాలమునుండి యాంధ్రులును నాంధ్రదేశమును ప్రశంసింపఁబడియున్నది.

భరతఖండమే యార్యులకు జన్మభూమియనియు, దస్యు దాస, రాక్షసాది జాతులవా రార్యేతరజాతులవారు కారనియు, భరతఖండమునందలియార్యులసంతతిలోఁ జేరినవారలేయనియు, నాంధ్రులును భరతఖండము జన్మభూమిగాఁగల యార్యుల సంతతివారలేయనియు, నాంధ్రుల పూర్వికులగు హైందవు (ఇండియా దేశవాసు)లితర భూభాగములనుండి భరతఖండము నకు వలసవచ్చినవారలుకారనియు గత ప్రకరణమునఁ దెలిసి కొని యుంటిమి. ప్రాచీనార్యులు లేక హైందవులు లేక ఇండి యా దేశస్థుల సంతతిలో నొకశాఖవా రాంధ్రులనఁ బేరితో నెప్పటినుండి వ్యవహరింపఁబడుచువచ్చినది తెలిసికొనుట యన వసరముకాదు. ఆంధ్రులప్రశంస భారత కథాకాలమునందును,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రామాయణ కథాకాలమునందును, వేదకాలమునందును జేయఁబడియున్నది.

రామాయణ కథాకాలము క్రీస్తుపూర్వము 15 వ శతాబ్ద ప్రాంతముననను, భారత కథాకాలము క్రీ. పూ. 12 వ శతాబ్దప్రాంతమునను జరగియుండునని సహేతుకములగు దృష్టాంతములను గనఁబఱుపకనే తమయూహాపోహలచేఁ గుతర్కములఁ గావించుచు సర్ విల్లియం జోన్సు, కర్నల్ విల్ ఫర్డు, విల్సన్ మున్నగు పాశ్చాత్యవిద్వాంసులు ప్రాదిపతికవేసి చెప్పియుండిరి. క్రైస్తవ మతగ్రంథమగు బైబిలునందుఁ జెప్పఁబడిన సందర్భములనుబట్టి సృష్టిక్రమము క్రీ. పూ. షుమారు నాలుగువేల వత్సరములకంటె వెనుకకు నడచుటలేదు. భారత రామాయణ కథాకాలములను గుఱించి విపరీత సిద్ధాంతములను బ్రతిపాదించిన పాశ్చాత్యపండితులెల్లరును క్రైస్తవమతావలంబులై యుండిరి. వారు భారతీయుల వాఙ్మయమును బరిశోధనలు సల్పితిమనుచుండిరి. నిష్పక్షపాతబుద్ధితో న్యాయముగ భారతీయుల వాఙ్మయమునను సరించి సృష్టికాలపరిమితిని పరిగణనముచేసిన బైబిలులోఁ జెప్పఁబడిన సృష్టికాలపరిమితిలోని ప్రతిక్షణమును వత్సరములుగ లెక్కించినను హైందవులచేఁ జెప్పఁబడిన సృష్టికాలపరిమితి పెక్కుకోట్లవత్సరములు వెనుకకుఁబోవును. అద్దానినంగీకరించిన హైందవుల నాగరిక-మత-చరిత్ర-వైభవములు లోనగునవి పాశ్చాత్యదేశీయుల చరిత్రకంటెఁ బెక్కు కోట్ల వత్సరములకుఁ బూర్వమే ప్రపంచచరిత్రయందు దెక్కుడు ప్రాముఖ్యతను వహించియుండినటులఁ గన్పట్టును. బైబిలులో చెప్పఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడిన సృష్టికాలపరిమితియే సరియైనటుల నిర్ధారణము గావించుకొని అట్టి స్వల్పకాలపరిమితిలో హైందవుల చరిత్రను సరిపుచ్చుటకుఁ బ్రయత్నించి యట్లు గావించుట కసంభవముగఁ గన్పట్టుటచే హైందవార్యుల వాఙ్మయమునం దావిషయము లెక్కుడతిశయోక్తులతో నింపఁబడి యుండెననియు, వానిని విశ్వసింపఁదగదనియు, కుతర్కములఁ గావించుచుఁ గాకులలెక్కగా గణితములు వేయుచు నిరాధారములగు నూహాపోహల వెదఁజల్లును భారతీయుల చరిత్రాంశముల కాలములను సృష్టిఁజేసి చరిత్ర నల్లసాఁగిరి. హైందవుల పురాణములు మున్నగు వాఙ్మయమునందుఁ జెప్పఁబడిన రాజవంశముల కాలపరిమితులును, ఆయా వంశములంగల రాజన్యుల పరిపాలనా కాలపరిమితులును, అధికముగాఁ జెప్పఁబడియుండెనఁట! విశ్వసింపఁ దగదఁట! బైబిలులో అబ్రహాము మొదలగువారలు పెక్కువందల వత్సరములు జీవించియుండి పరిపాలనము లొనర్చియుండిరనియుఁ జెప్పిన విషయముల కేమి సమాధాన మొసంగుచుండిరి? క్రైస్తవ మతగ్రంథమగు బైబిలులోఁ జెప్పఁబడిన జీవితపరిమాణములు సరియైనవని నమ్మినచో నట్టి పూర్వరాజన్యులకుఁ జెప్పఁబడిన స్వల్పకాల జీవితపరిమాణము లేల విశ్వసింపఁగూడదో? అట్టి కాలపరిమితి యెట్లు లసంభవమో గ్రహింపఁజాలకున్నారము. ఆ విషయములన్నియు బ్రసక్తాను బ్రసక్తముగఁ జర్చింపఁబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సృష్టికాలపరిమితి—భూగర్భశాస్త్ర పరిశోధనము.

ఇటీవలికాలమునఁ బాశ్చాత్య భూగర్భశాస్త్రజ్ఞులు సృష్టి కాలనిర్ణయ మెట్లుగావించియుండిరో కనుఁగొందము.

సృష్ట్యాదియం దీభూభాగము కరుగఁబడిన ముద్దవలెఁ బెక్కువేల వత్సరములుండియుండెననియు, నా తరుణమున స్థలజల వాయువు లతివేఁడిగ నుండుటచే జీవరాశి నివసించుట కనర్హముగ నుండెననియుఁ గాలక్రమమున నయ్యది చల్లపడి ఘనీభవించి జీవకోటికి వాసయోగ్యమయ్యెననియుఁ జెప్పియుండిరి. భూప్రదేశమట్లు ద్రావరూపముగ నుండు కాలమునకు "అజాయిక్ యుగము" (Azoic Age) అని పేరిడియుండిరి. భూమి ఘనీభవించి గట్టిపడిన పిదపఁ గ్రమముగ నోషధులు, జల వనచరములు, మనుష్యులు జన్మించినట్లును జెప్పుచున్నారు. సృష్టిపరిణామవాదులుగూడ నిదేవిధముగ మత్స్య, కూర్మ, వరాహ, వానరములు వరుసక్రమముగఁ బరిణామమంది మానవు డుత్పత్తియైనటులఁ జెప్పుచున్నారు. హైందవులచేఁ బేర్కొనఁ బడు విష్ణువుయొక్క దశావతారముల వరుసక్రమ మాసిద్ధాంతమును బలపఱుచుచున్నటులఁ గొందఱు సెప్పుచున్నారు. భూమి గట్టిపడి యేర్పడిన భూసారములను, ధాతుసారములను, భూశకలములను బరిశుచేసి భూసృష్టికాలమును సిలూరియన్ యుగము (Silurian Epoch) కాంబ్రియన్ యుగము (Cambrian Epoch) లారెంషియన్ యుగము (Laurentian Epoch) లను మూఁడు యుగములుగ విభజించియున్నారు. భూశకలములం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దలి మొదటి 22,000 అడుగుల వఱకు సిలూరియన్ యుగ మనియుఁ బిదప 18,000 అడుగులు కాంబ్రియన్ యుగ మనియు, నాతరువాత 30,000 అడుగులు లారెంషియన్ యుగమనియు విభజించియుండిరి. ఆయుగములం దొక్కొక్క యుగముమారి మఱియొక యుగము యొక్క స్థితిని బొందుటకు 20 (యిరువది) కోట్ల వత్సరముల కాలపరిమితి పట్టుననియుఁ జెప్పుచుండిరి. ఇట్టి సిద్ధాంతములనుబట్టి చూచిన సృష్ట్యారభం కాల మిప్పటి కఱువదికోట్ల వత్సరములకంటె నెక్కువకాల మైనటులఁ గన్పట్టుచున్నది. సృష్టికాలపరిమితి నిర్ణయమును గుఱించి భూగర్భశాస్త్రజ్ఞులలోఁగూడ యభిప్రాయ భేదము లున్నటులఁ గన్పట్టెడి. రెండవయుగమగు కంబ్రియన్ యుగము ప్రారంభమయి యిప్పటికి షుమారు 7 కోట్ల సంవత్సరము లై యుండుననని ప్రొఫెసరు వాల్కాట్టు (Prof. Walcott) పండితుఁడు చెప్పియుండెను. ప్రొఫెసర్ మేక్గీ (Prof. McGee) పండితుఁడు కంబ్రియన్ యుగము ప్రారంభ మయి యిప్పటికి దాదాపు 60 (అరువది) కోట్ల వత్సరములపై కాల మయియుండుననని చెప్పియుండెను. డాక్టరు క్రోలు (Dr. Croll) మున్నగువారలు తుదకుఁ దటస్థించిన హిమ ప్రళయ మిప్పటికి దాదాపు 240,000 సంవత్సరముల క్రిందట జరగియుండెననియు, గత ముప్పదిలక్షల వత్సరములలో ముమ్మారట్టి కాలవైపరీత్యములు కలిగియుండెననియుఁ బ్రథ మమున 170,000 వత్సరములకును, నాపిదప 260,000 వత్స రములకు రెండవమారును, అటుతరువాత 160,000 వత్సరము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లకు మూఁడవమారున్ను అట్టికాలవైపరీత్యములు గలిగియుండె ననియు, మూఁడవసారి కాలవైపరీత్యము కలిగి యిప్పటికి 80,000 వత్సరములు గడచియుండుననియుఁ జెప్పియుండిరి. పూర్వము స్కాట్లండు దేశమునఁ గలిగిన హిమప్రళయమునకు ముందు మానవులుండినట్లు భూమిలోనుండి త్రవ్వి యెత్తఁబడిన శిలారూపకమగు జంతుశకలములయందు మానవకళేబర చిహ్నములు గానవచ్చుచున్నవనియు, గత హిమప్రళయకాల మిప్పటికి 240,000 వత్సరములకి్రిందట జరగియుండుననియు ప్రొఫెసరు, డబ్ల్యు, డ్రేపరు (Prof. W. Draper) పండితుఁడు చెప్పియుండెను. పాశ్చాత్య సిద్ధాంతముల ననుసరించి పరిశోధనలు సల్పిన పాశ్చాత్య భూగర్భశాస్త్రజ్ఞులే (Geologists) సృష్ట్యారంభ మిప్పటికిఁ బెక్కులక్షలు, కోట్లు వత్సరము లయినటుల నిర్ణయించియుండిరి. అట్టి సిద్ధాంతములనుబట్టియే బైబిలునందుఁ జెప్పఁబడిన సృష్టికాలపరిమితి సరియైనదిగాదని స్పష్టపడుచున్నది. శాస్త్రీయంబగు (Seientific) పరిశోధనలు గావించి పాశ్చాత్య భూగర్భశాస్త్రజ్ఞులే సృష్ట్యారంభకాలము పెక్కులక్షలు, కోట్లు వత్సరములయి యుండునని నిర్ధారణచేసి చెప్పుచుండఁగా హైందవుల (భారతీయుల) పురాణాది వాఙ్మయమునందుఁ జెప్పఁబడిన సృష్టికాలపరిమితి సిద్ధాంతములను ద్రోసిరాజనుచుఁ బాశ్చాత్య చరిత్రకారులచే నూహించి చెప్పఁబడిన సిద్ధాంతములతో భారతదేశ చరిత్రాంశముల కాలనిర్ణయముఁ గావించుట కడుంగడు శోచనీయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హైందవుల సృష్టికాలపరిమితి—ప్రస్తుత కలియుగ ప్రారంభకాలము.

ఇఁక హైందవులచేఁ జెప్పఁబడిన సృష్టికాల నిర్ణయ సిద్ధాంతముల గనుఁగొందము. హైందవులు కాలపరిమాణాను లను మనుస్మృత్యాది స్మృతులయందును, సిద్ధాంత గ్రంథ ముల (Astronomical works) యందును, బురాణములు మున్నగువానియందును జెప్పియుండిరి. ఆకాలమానములను (Time-Tables) సంప్రదాయసిద్ధముగ భరతఖండమునవాడు చుండిరి. వాని ననుసరించియే భారతీయుల వాఙ్మయమునందు అనఁగా—శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాదులయందు—భారత దేశచరిత్రాంశముల కాలనిర్ణయాదులు చెప్పఁబడియుండెను. హైందవుల శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాదులును, జ్యోతిష సిద్ధాంత గ్రంథములును, అహోరాత్రములు మాసములు, వత్సరములు మున్నగువాని పరిమాణములీ విధముగఁ జెప్పు చున్నవి.

స్మృత్యాదుల ననుసరించి.	జ్యోతిషసిద్ధాంతముల ననుసరించి.
18 రెప్పపాట్లకాలము=1 కాష్ఠ	6 ప్రాణములకాలము=1 విగడియ
30 కాష్ఠల ,, =1 కళ	60 విగడియలు ,, =1 గడియ
30 కళలు ,, =1 ముహూర్తము	60 గడియలు ,, =1 అహోరాత్రము
30 ముహూర్తములు=1 అహోరాత్రము	

ఈ అహోరాత్రమే యొక మానవదినమని చెప్పఁబడియున్నది.

30 అహోరాత్రములు = 1 మానవమాసము

15 అహోరాత్రములు = పక్షము (శుక్లపక్షము లేక కృష్ణపక్షము)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(ప్రతి చాంద్రమాసమునందును శుక్లపక్షము మొదలు.)

2 పక్షములు లేక 1 మానవమాసము = పితృదేవతల కొక అహోరాత్రము (శుక్లపక్షము పగటికాలము కృష్ణపక్షము రాత్రికాలము)

12 మానవమాసములు = 1 మానవ సంవత్సరము లేక దేవతలకొక యహోరాత్రము.

6 మానవమాసములు = 1 ఆయనము

6 మానవమాసములు (పుష్యమాసము మొదలు జ్యేష్ఠమాసము వరకు.) = ఉత్తరాయనము లేక దేవతలకు పగటి కాలము

6 మానవమాసములు (ఆషాఢమాసము మొదలు మార్గశిరమాసము వరకు) = దక్షిణాయనము లేక దేవతలకు రాత్రి కాలము

30 మానవ సంవత్సరములు = దేవతలకొక మాసము.

12 దేవమాసములు = 1 దివ్యవర్షము లేక దేవవత్సరము

4800 దివ్యవర్షములు లేక దేవవత్సరములు (ఇందు యుగసంధి సంధ్యాంశ కాలములుచేరియున్నవి) = కృతయుగము

3600 ,, ,, = త్రేతాయుగము

2400 ,, ,, = ద్వాపరయుగము

1200 ,, ,, = కలియుగము

12000 దేవవర్షములు = 1 దేవయుగము లేక మానవమహాయుగము.

1000 దేవయుగములు = బ్రహ్మకొక పగటికాలము

1000 దేవయుగములు = బ్రహ్మకొక రాత్రికాలము

అట్టి 30 అహోరాత్రములు = బ్రహ్మకొక మాసము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

12 బ్రహ్మమాసములు = బ్రహ్మకొక సంవత్సరము
100 బ్రహ్మవత్సరములు=బ్రహ్మజీవితము లేక బ్రహ్మకల్పము.[1]

కృత, త్రేత, ద్వాపర. కలియుగములుచేరినకాలము చతుర్యుగమనియు, మహాయుగమనియుఁ దేవయుగమనియుఁ జెప్పఁబడుచున్నది. కృతయుగమునకు 4800, త్రేతాయుగమునకు 3600, ద్వాపరయుగమునకు 2400, కలియుగమునకు 1200 దేవవర్షముల పరిమితి నిర్ణయించియుండిరి. అనఁగా నాలుగు యుగములు చేరినకాలము 12,000 దేవవర్షములు. ఆకాలము దేవయుగమని పిలువఁబడుచున్నది. అట్టిదేవయుగములు 1000 చేరి బ్రహ్మకొక పవలగుచున్నది. అంతకాలమే రాత్రియగుచున్నది. 12 మానవమాసములు లేక యొకమానవ సంవత్సరము దేవతలకొక యహోరాత్రమగునని చెప్పఁబడి యుండుటచే నొక్కొక్క దేవవత్సరము మానవులకు 360 సంవత్సరముల కాలమగుచున్నది. కావున బ్రహ్మకొకదినము (అహోరాత్రిముల) కాలపరిమితి యెంతయగునో కనుఁగొందము.

యుగము.	దేవవర్షములు.	మానవవర్షములు.
1 కృతయుగము.	4800	17,28,000
2 త్రేతాయుగము.	3600	12,96,000
3 ద్వాపరయుగము.	2400	8,64,000
4 కలియుగము.	1200	4,32,000
1మహాయుగము లేక దేవయుగము.	12,000.	43,20,000.

[1] Vide—మనుస్మృతి. అ I శ్లో 64-74.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కావున బ్రహ్మయొక్క పగటికాలపరిమితి 1000 దేవ యుగములనియు నంతియే పరిమితి రాత్రికాలమనియు చెప్పఁబడి యుండుటచే బ్రహ్మయొక్క యహోరాత్రములు 1000 × 2 మహాయుగములు లేక 2,40,00000 దేవవర్షములు లేక 864,00,00,000 మానవ సంవత్సరము లగుచున్నది.

"శ్లో॥ యత్ ప్రాగ్ద్వాదశ సహస్రముదితం దైవికంయుగమ్।
తదేకసప్తతిగుణం మన్వంతర మిహోచ్యతే॥"[1]

అని మనుస్మృతియందును,

"యుగానాంసప్తతిః సైకామన్వంతర మహోచ్యతే" యని సూర్యసిద్ధాంతమునందును చెప్పఁబడి యుండుటచే పన్నెండువేల దైవికవత్సరములుగల దైవికయుగము డెబ్బది యొక్కమారులు దిరిగివచ్చిన యొక మన్వంతరమగుచున్నది. అనఁగా 8,52,000 (71 × 12000) దేవవర్షములు లేక 30,67,20,000 (71 × 43,20,000) మానవాబ్దము లొక మన్వంతరకాలమగుచున్నది.

హైందవులు ప్రతిదినమును దాము వైదికలౌకిక కర్మలను గావించునపుడు విధాయకముగ దేశకాలసంకీర్తనము గావించుచు సంకల్పమును జెప్పుకొనుచున్నారు. హిందువులు సంప్రదాయముగఁ బ్రతిదినము చెప్పుకొనుచుండు సంకల్పమున నీకాలసంకీర్తనము చేయుచున్నారు.

1మనుస్మృతి- అధ్యా I శ్లో. 79.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

“శ్రీమహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య, ఆద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే శ్వేతవరాహకల్పే, వైవస్వతమన్వంతరే, అష్టావింశన్మహాయుగే కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య ... ... ప్రదేశే ... ... అస్మిన్ వర్తమానేన వ్యావహారిక చాంద్రమానేన...వత్సరే...అయనే...ఋతే...మాసే.....పక్షే.....తిథౌ...వాసరే...నక్షత్రే.....యోగే....కరణే... * * *”

కాలసంభానముంబట్టి ప్రస్తుతము బ్రహ్మయొక్క ద్వితీయ పరార్థమునందు, శ్వేతవరాహకల్పములో, వైవస్వతమన్వంతరమున 28వ మహాయుగమునందలి కలియుగముయొక్క ప్రథమపాదము జరుగుచున్నటులఁ దెలియుచున్నది.

బ్రహ్మకు నాయుర్దాయము 100 బ్రహ్మవత్సరములై యుండెను. ఆ కాలము రెండుభాగములుగ విభజింపఁబడి యుండెను. అందు మొదటిభాగము 50 సంవత్సరములు ప్రథమ పరార్థమనియు రెండవ 50 సంవత్సరములు ద్వితీయపరార్థమనియుఁ బేర్కొనఁబడుచుండెను. బ్రహ్మమానమునందలి దినము లొక్కొక్కటి యొక్కొకకల్పముగఁ బేర్కొనఁబడుచున్నది. అందు శ్వేతవరాహకల్పము ప్రథమదినమయి యుండెను.[1] దీనింబట్టి బ్రహ్మయొక్క ఆయుర్దాయము 51వ సంవత్సరములో ప్రథమదినము జరుగుచున్నటుల బోధపడుచున్నది. బ్రహ్మయొక్క ఆయుర్దాయములో ప్రతిరోజును “స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుస, వైవస్వత, సావర్ణి, బ్రహ్మసావర్ణి, దక్షసావర్ణి, రుద్ర

1 మత్స్యపురాణము- అధ్యా- 288.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సావర్ణి, ధర్మసావర్ణి, భౌమ, భౌత్య" అను పదునాలుగు మన్వంతరములు జరుగుచుండును. బ్రహ్మయొక్క యీ ప్రథమదినమున నాఱు మన్వంతరములు గడచి యేడవ మనువగు వైవస్వతమనువుకాలములో 27 మహాయుగములు గడచి 28 మహాయుగమునందు కలియుగకాలమునఁ బ్రస్తుతము 5030 సంవత్సరము జరుగుచుండెననియు విదితమగుచున్నది. ఇదివఱ కాఱుమన్వంతరముల కాలము గడచియుండినటులఁ జెప్పబడి యుండుటచే (306720000 × 6) 184,03,20,000 మానవ వత్సరములు గడచియుండెననియుఁ బిమ్మట యేడవమనువగు వైవస్వతమనువుకాలములో 27 మహాయుగములు అనఁగా (27 × 4320000) 116640000 మానవాబ్దములు జరగి 28 వ మహాయుగములోని కలియుగమునందుఁ బ్రస్తుతము కలియుగము 5030 మానవాబ్దములు జరుగుచుండెననియుఁ జెప్పఁబడు చున్నది.

ఆర్వురు మనువుల కాలము	...	184,03,20,000	మానవాబ్దములు
సప్తమ మనువగు వైవస్వతమనువు కాలములో 27 మహాయుగముల కాలము		11,66,40,000	
28 మహాయుగమునందలి కృతయుగ కాలము		17,28,000	,,
త్రేతాయుగకాలము	...	12,96,000	,,
ద్వాపరయుగకాలము	...	8,64,000	,,
కలియుగకాలమునందలి ప్రస్తుతాబ్దమువరకు జరగిన వత్సరములు	...	5,030	,,
మొత్తము		196,08,53,030	,,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ కాలపరిమితినిఁబట్టి బ్రహ్మయొక్క 51 వ సంవత్సరము ప్రథమదినమునం దిప్పటికి 196,08,53,030 సంవత్సరములు గడచినటులఁ గన్పట్టుచున్నది. హైందవుల పురాణాది గ్రంథములనుబట్టి బ్రహ్మయొక్క దినాంతమున నొక్క బ్రహ్మప్రళయమును, నొక్కొక మన్వంతరమున నొక్క మహాప్రళయమును, నొక్కొక మహాయుగాంతమున నొక్క యుగప్రళయమును గలుగుచుండునటులఁ దెలియుచున్నది. వైవస్వతమన్వంతరమునసే యిప్పటికి 27 యుగప్రళయములు సంభవించినటులఁ గన్పట్టుచున్నది. బ్రహ్మయొక్క ఆయుర్దాయ కాలమున బ్రతిదినమును 1000 ప్రళయములు సంభవించునటులఁ గన్పట్టుచున్నది. ఇంతవఱకు బ్రహ్మయొక్క ఆయుర్దాయమగు 50 సంవత్సరముల లో $(1000 \times 360 \times 50) + (6 \times 71) + 27 = 18000453$ ప్రళయములు కలిగియుండెనని చెప్పఁదగియున్నది. అందు 18000 బ్రహ్మాండప్రళయములు జరిగియుండినటులను ఒకొక్క బ్రహ్మాండ ప్రళయమునకు మధ్య 432,00,00,000, మానవాబ్దముల కాలపరిమితి యుండినటులను గన్పట్టుచున్నది. ఇట్టి బ్రహ్మకల్పము లిదివఱకెన్ని గడచియుండెనో? ఈ కాలనిర్ణయము క్రీస్తుశకమునకుఁ బూర్వము షుమారు నాలుగువేలసంవత్సరములకంటె నధికముగాని సృష్టికాలపరిమితిని నిర్ధారణచేసికొని, యెన్ని యోకోట్ల సంవత్సరములకిందట నేర్పడిన సృష్ట్యాది నుండి చెప్పఁబడిన హైందవుల చరిత్రను స్వల్పకాల పరిమితి యగు నారువేలవత్సరములలో నిమిడ్చి భారతీయుల చరిత్రను నల్లఁదలఁచిన నెటుల సమన్వయమగును? భారతీయుల సృష్టి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలవిధానము పాశ్చాత్య చరిత్రకారులను విభ్రమచేతస్కుల నొనర్చియుండెననుటకు సందేహములేదు.

హైందవుల యీసృష్టికాల నిర్ణయగణితములను జూచి హాల్హెడు పండితుఁడు

"To such antiquity the mosaic creation is but as yesterday and to such ages the life of Methusulah is no more than a span."

"అట్టి ప్రాచీనతయెదుట మన మోసెసుసృష్టి నిన్న మొన్నటిది మాత్రమే యైయున్నది. ఆ యుగముల గణితమున మన 'మెథూసిలా' జీవితము బెత్తెడుకంటె మించదు" అని విభ్రమము జెందియుండెను. హైందవుల యీసృష్టికాల విధానమునుజూచి సర్ మానియల్ విల్లియమ్సు పండితుఁడు

"The Europeans accustomed as they are to a limited horizon, will find this vast antiquity bewildering. Billons surely are incredible to ears accustomed to a scale, the highest note of which rises no higher than 6000 years. But matters are improving and even these souls will in time come out into a world in which centuries will be replaced by melliniums."

"స్వల్ప పరిమితిగల కాలవిధానమునకలవడిన యూరపు దేశీయులీయగణ్యంబగు ప్రాచీనతను జిత్తవిభ్రమముతోఁ జూచెదరు. ఆఱువేలవత్సరములు మించిన పరంపరను విననట్టి చెవులకు అర్బుదములలెక్క నిశ్చయముగ అవిశ్వసనీయమని తోఁపక తప్పదు. కాని పరిస్థితు లున్ముఖములగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్నవి. ఈ జీవులుసయితము కాలక్రమేణ శతాబ్దములను సహస్రాబ్దములుగ లెక్కించు ప్రపంచమునఁబ్రవేశింతురు."

అని చెప్పియుండెను. ప్రాచీన అమెరికాయను గ్రంథమును రచియించిన "బాల్డ్విన్ పండితుఁడు,

"Archæology and Linguistic Science, not to speak of Geology, make it clear that the period between the beginning of Human Race and birth of Christ would be more accurately stated if the centuries counted in the longest estimate of the rabbinical chronologies could be changed to milleniums."[1]

"భూగర్భశాస్త్ర విచారణ మటుండనిచ్చి—పురాతన వస్తుశాస్త్రమును, వాఙ్మయశాస్త్రమును మానవోత్పత్తి ప్రారంభమునుండి క్రీస్తు జన్మకాలమునకునుంగల మధ్యకాలము యూదియాదేశపు గురుసాంప్రదాయక వంశావళిచే లెక్కింపఁబడు శతాబ్దములను సహస్రాబ్దములుగ మార్చినచో నెక్కుడు ఖచితముగఁ జెప్పఁదగియుండునని స్పష్టపఱుచుచున్నవి" 2

అని చెప్పియున్నాఁడు.

హైందవ సాంప్రదాయముల ననుసరించిచూచిన సృష్ట్యాది నుండి యిదివఱకెన్నియో బ్రహ్మకల్పములు గడచియుండెను.

---

1 Vide. Ancient America p. 181

2 Ibid.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఎన్నియో ప్రళయములు, మహాప్రళయములు జరగియుండెను. ఎన్నిసారులో తిరిగి సృష్టికాఁబడుచువచ్చెను. అయ్యది గణనాతీతమని చెప్పవలసివచ్చుచున్నది. కాని ప్రస్తుత బ్రహ్మకల్పపరిమితిని మాత్రము హైందవుల శ్రుతి, స్మృతి, పురాణేతిహాసాదులును, జ్యోతిష సిద్ధాంత గ్రంథములును, హైందవులు సాంప్రదాయముగాఁ జెప్పుకొనుచువచ్చిన సంకల్పమునందలి కాల సంకీర్తనమును, గణితముచేఁ దెలిసికొనుటకుఁ దోడ్పడుచున్నవి. ప్రస్తుతకాలమున బ్రహ్మయొక్క ఆయుర్దాయములో 51 సంవత్సరమునందలి ప్రథమదినమునం దిప్పటికి 196,08,53,030 సంవత్సరము జరుగుచున్నటుల బోధితమగుచున్నది. ఇయ్యదియే ప్రస్తుత ప్రపంచసృష్ట్యాది వత్సరములుగా బరిగణించెదము. ఈ గణితమునుబట్టి ప్రస్తుతము సప్తమ మన్వంతరమగు వైవస్వత మన్వంతరమున 28 మహాయుగమునందలి కలియుగమున 5030 సంవత్సరము జరుగుచున్నటులఁ దెలియుచున్నది అనఁగాఁ బ్రస్తుతకాలమగు క్రీ. శ. 1929-30 సంవత్సరమున కలియుగాబ్దము 5030 సంవత్సరము జరుగుచున్నటులఁ గన్పట్టుచున్నది.

గోపాలయ్యరుగారి సిద్ధాంతము.

ప్రాచీన హైందవ దేశచరిత్ర కాలనిర్ణయము (Chronology of Ancient India)నురచించినగోపాలయ్యరుగారు (Mr. V. Gopala Aiyer) యుగ కాలనిర్ణయమును గురించి యొక విపరీతసిద్ధాంతమును వెలిబుచ్చియుండిరి. కలి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుగ ప్రమాణము 1000 వత్సరములనియు, సంధ్య సంధ్యాంశ ములకాలములుచేరి 1200 సంవత్సరములు మాత్రమేననియు క్రీ. పూ. 1177 సంవత్సరము చివరభాగములో సంభవించిన దక్షిణాయనకాలమున కలియుగము ప్రారంభమయ్యెననియుఁ, గ్రీ. పూ. 177 సంవత్సరముననో లేక క్రీ. శ. 25 సంవత్సరముననో నంతమయి యుండుననియు, నింత స్వల్పకాలమునఁ గృతయుగము ప్రవేశమయియుండెనని యంగీకరించుటకు హైందవుల కిష్టములేక కలియుగ ప్రమాణముగఁ జెప్పఁబడిన 1000 లేక 1200 సంవత్సరములు దేవవర్షములని నిపుణతగ వ్యాఖ్యానము చేసియుండిరనియు నవ్విధిఁ గలియుగప్రమాణ మతిదీర్ఘ కాలమగు 4,32000 మానవవత్సరములనఁ బెంచియుండిరనియు జెప్పియుండిరి. వీరి విమర్శనావిధానమును గాంచిన కేవలము పాశ్చాత్యసిద్ధాంత రసావేశ పరవశులై వెనుకముందారయఁ దలఁపులేక హైందవశాస్త్రసారము నిస్సారముగఁ దోసివైచి నటులఁ గన్పట్టెడిని. తమ విపరీతసిద్ధాంతమునకు మనుస్మృతి ప్రథమాధ్యాయములోని

"శ్లో॥ చతుర్యాహుస్సహస్రాణి వర్షాణాంతు కృతంయుగమ్।
తస్యతావచ్ఛతీ సంధ్యా సంధ్యాంశశ్చతథావిధః॥" 69

"శ్లో॥ ఐతరేషుస సంధ్యేషు ససంధ్యాంశేషుచత్రిషు ।
ఏకాపాయేనవర్తంతే సహస్రాణి శతానిచ॥" 70

అను శ్లోకము లాధారములని చెప్పియుండిరి. ఈ రెండు శ్లోకముల ననుసరించి కృత, త్రేత, ద్వాపర కలి యుగములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాలుగును,సంధ్య సంధ్యాంశలకాలములతోఁగలిసి క్రమముగా 4800;3600;2400;1200 సంవత్సరముల కాలపరిమాణము కల వని చెప్పఁబడుచున్నవి.

మనుస్మృతి ప్రథమాధ్యాయము 64 మొదలు 73 శ్లోకములును 79 శ్లోకమును కాలపరిమాణములను గుఱించి చెప్పఁబడియున్నవి. వాని నీక్రిందఁ గనఁబఱుపఁబడినవి.

శ్లో॥ నిమేషాదశచాష్టౌచ కాష్ఠాత్రింశత్తుతాః కలా ।
త్రింశత్కలాముహూర్తస్స్యా దహోరాత్రింతుతావతః ॥ 64
అహోరాత్రే విభజతే సూర్యోమానుషదైవికే ।
రాత్రిస్స్వప్నాయ భూతానాం చేష్టాయై కర్మణామహః ॥ 65
పిత్ర్యేరాత్ర్యహనీమాసః ప్రవిభాగస్తు పక్షయోః ।
కర్మచేష్టా స్వహః కృష్ణః శుక్లస్స్వప్నాయ శర్వరీ ॥ 66
దైవేరాత్ర్యహనీవర్షం ప్రవిభాగస్తయోః పునః ।
అహస్తత్రోదగయనం రాత్రిస్స్యా ద్దక్షిణాయనమ్ ॥ 67
బ్రహ్మస్యతుక్షపాహస్య యత్ప్రమాణం సమాసతః ।
ఏకైకశోయుగానాంతు క్రమశస్తన్నిబోధతః ॥ 68
చత్వార్యాహుస్సహస్రాణి వర్షాణాంతు కృతంయుగం ।
తస్యతావచ్ఛతీ సంధ్యా సంధ్యాంశశ్చతథావిధః ॥ 69
ఇతరేషు ససంధ్యేషు ససంధ్యాంశేషు చత్రిషు ।
ఏకాపాయేనవర్తంతే సహస్రాణి శతానిచ ॥ 70
యదేతత్పరిసంఖ్యాత మాదావేవ చతుర్యుగమ్ ।
ఏతద్ద్వాదశ సహస్రం దేవానాం యుగముచ్యతే ॥ 71

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దైవికానాం యుగానాంతు సహస్రం పరిసంఖ్యయా ।
బ్రహ్మమేక మహర్జ్ఞేయం తావతీరాత్రిరేవచ ॥ 72

తద్వైయుగసహస్రాంతం బ్రాహ్మం పుణ్యమహర్విదుః ।
రాత్రించ తావతీమేవతేఽహోరాత్ర విదోజనాః ॥ 73

◆ ◆ ◆ ◆

యత్ప్రాగ్ద్వాదశ సహస్రముదితం దైవికం యుగమ్ ।
తదేకసప్తతిగుణం మన్వంతరమిహోచ్యతే ॥ 79

పూర్వ శ్లోకములయొక్కయుఁ దరువాతి శ్లోకముల యొక్కయు భావములను గమనించకనే 69-70 శ్లోకములు రెంటిని విడఁదీసి చూచినచో నందుఁ జెప్పఁబడిన వత్సరముల సంఖ్య దేవవర్షములయినదియు, మానవవర్షములయినదియు స్పష్టీకరింపఁబడనటులఁ గన్పట్టునుగాని పూర్వోత్తర శ్లోకములను వాని భావములను గమనించిన యా రెండుశ్లోకములందుఁ బ్రశంసింపఁబడిన వత్సరములు దేవవర్షములు ప్రశంసయనియే స్పష్టముగఁ గన్పట్టును. పూర్వోత్తర సందర్భములను గమనించియే పూర్వమునుండియు వ్యాఖ్యాతలందఱును దేవవర్షములనియే చెప్పియుండిరి. ప్రొఫెసరు బూలరు (Prof. Buhler) పండితుఁడు సయితము దేవవత్సరములనియే భాషాంతరీకరించి యుండెను. [1]

ఇదియునుంగాక మహాభారతమునందును నాలుగుయుగముల కాలము 12,000 సంవత్సరములని చెప్పఁబడియుండెనని

1 Sacred Books of the East Series.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాధారమును గనఁబఱచి యుండెను. కాలమానములంగూర్చి మహాభారత మారణ్యపర్వతమునందును శాంతిపర్వమునందును జెప్పఁబడియుండినటులఁ గన్పట్టుచున్నది. ఆరణ్యపర్వము 188 అధ్యాయము 22-27 శ్లోకములయందుఁ గృత త్రేత ద్వాపర కలియుగముల చేరిక 12,000 సంవత్సరములని చెప్పఁబడియుండెను. అయ్యవి మానవవర్షము లయినదియు లేక దేవవర్షము లయినదియు స్పష్టముగఁ జెప్పఁబడి యుండలేదు. ఇప్పట్టునఁ గూడ గోపాలయ్యరుగారు పూర్వోత్తర సందర్భములనారయకనే భారతమునందును నాలుగు యుగములచేరిక 12,000 సంవత్సరములని చెప్పఁబడియుండెననియు, నయ్యవి మానవవత్సరములే ననియు మహాభారతము నాధారముగఁ గనఁబఱచినట్లు తోఁచెడిని. వాని యనంతరము సెప్పఁబడిన శ్లోకమునందు నట్టి 12000 సంవత్సరములుగల నాలుగు యుగముల కాల మొక దేవయుగమనియు నట్టి 1000 దేవయుగముల కాలము బ్రహ్మకొక దినమనియుఁ జెప్పఁబడియున్నది. మహాభారత వ్యాఖ్యానకారుఁడగు నీలకంఠుఁడును 12000 వర్షములు దేవవర్షములనియే చెప్పియుండెను. కాలపరిమాణములను గుఱించి భారతము శాంతిపర్వములో శంకారహితముగఁ జెప్పఁబడి యున్నది. గోపాలయ్యరుగారద్దాని గమనింపకుండుటఁ గడువిచారము. బహుశః తమ సిద్ధాంతమును మూలచ్ఛేదము గావించునను దలంపుతోఁ జేర్కొనక నెమ్మదిగాఁ జారవిడిచియుందురని తోఁచుచున్నది. వీరును హైందవ వాఙ్మయమునందుఁ జెప్పఁబడిన యంశములను, ముందుగనే నిశ్చయించుకొని సిద్ధాంతీకరింపఁ దలఁచిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తమ యభిప్రాయములతో నేకీభవించినంతవఱకు నంగీకరించుచుఁ దాము సేయఁదలఁచుకొనిన సిద్ధాంతములను మూలచ్ఛేదము గావించు వ్యతిరేకాంశముల నన్నిటిని నతిశయోక్తులనియో, క్రొత్తమార్పులనియో, యిటీవల కాలమున నిముడ్పఁబడిన వనియో తోసిరాజను గొందఱు పాశ్చాత్యపండితుల మార్గమునే యవలంబించినట్లుఁ గన్పట్టెడిని. దేవ-మానవ కాలపరిమాణములను గుఱించి భారతమందలి శాంతిపర్వములో నేమి చెప్పఁబడియెనో కనుఁగొందము.

"శ్లో॥ కాష్ఠానిమేషాదశపంచచైవ త్రింశత్తుకాష్ఠాగణయేత్కలాం తామ్।
త్రింశత్కలాశ్చాపి భవేన్ముహూర్తో భాగః కలాయాదశమశ్చయస్స్యాత్ ॥ 12
త్రింశన్ముహూర్తంతు భవేదహశ్చరాత్రిశ్చ సంఖ్యామునిభిః ప్రణీతా ।
మాసస్స్మృతోరాత్ర్యహనీచ త్రింశత్సంవత్సరోద్వాదశమాసయుక్తః ॥
సంవత్సరంద్వేత్వ యనేవదంతి సంఖ్యావిదో దక్షిణముత్తరంచ ॥ 13
అహోరాత్రే విభజతే సూర్యో మానుషదైవికే ।
రాత్రిఃస్వప్నాయ భూతానాం చేష్టాయై కర్మణామహః॥ 14
పిత్ర్యేరాత్ర్యహనీమాసః ప్రవిభాగ స్తయోఃపునః ।
శుక్లోఽహఃకర్మ చేష్టాయాం కృష్ణస్స్వప్నాయ శర్వరీ॥ 15

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దైవేరాత్ర్యహనీవర్షం ప్రవిభాగస్తయోఃపునః ।
అహస్తత్రోదగయనంరాత్రి స్స్యాద్దక్షిణాయనమ్॥ 16
యేతేరాత్ర్యహనీపూర్వే కీర్తితేదైవమానుషే ।
తయోస్సంఖ్యాయ వర్షాగ్రం బ్రహ్మోనక్షామ్యహఃక్షపే॥
దివ్యైర్వర్షసహస్రైస్తు కృతత్రేతాదిసంజ్ఞకమ్ ।
చతుర్యుగం ద్వాదశాని స్తద్విభాగం నిబోధమే ॥ 18
చత్వార్యాహు స్సహస్రాణి వర్షాణాం తత్ కృతంయుగమ్ ।
తస్యతావచ్ఛతీసంధ్యాం సంధ్యాంశశ్చ తథావిధః ॥ 19
ఇతరేషుససంధ్యేషు సంధ్యాంశేషుతత స్త్రిషు ।
ఏకపాదేన హీయంతే సహస్రాణి శతానిచ ॥ 20

◆ ◆ ◆ ◆ ◆

తతఃపరంకృతయుగే త్రేతాయాం జ్ఞానముత్తమమ్ ।
ద్వాపరేయజ్ఞమేవాహు ర్దానమేకం కలేయుగే ॥ 28
ఏతాంద్వాదశసహస్రీం యుగాఖ్యాం కవయోవిదుః ।
సహస్రపరివర్తే తద్బ్రాహ్మం దివసముచ్యతే ॥ 29
రాత్రిమేతావతీంచైవ తదాదావిశ్వమీశ్వరః ।
ప్రళయేధ్యామమావిశ్య సుప్త్వాసోఽన్తేవిబుధ్యతే ॥ 30
సహస్రయుగపర్యంత మహర్యద్బ్రహ్మణోవిదుః ।
రాత్రిం యుగసహస్రాంతాం తేఽహోరాత్రవిదోజనాః॥"‡

వీనింబట్టి మహాభారతమునందును యుగముల కాల పరిమాణములు దేవవర్షములలోఁ జెప్పఁబడి యుండినట్లును

‡ శాంతిపర్వము. 230 అధ్యాయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృత, త్రేత, ద్వాపర, కలియుగములు నాలుగునుగలిసి 12,000 దేవవత్సరముల కాలపరిమితి కలిగియుండినట్లును స్పష్టముగ దెలియుచున్నది. కలియుగ కాలపరిమితి 4320000ల మానవాబ్దములైనటులను దెలియుచున్నది. ప్రస్తుతకాలమున అనఁగా క్రీ.శ. 1929_30 సంవత్సరమునఁ గలియుగాబ్దము 5030 సంవత్సరము జరుగుచున్నటులఁ జెప్పఁబడుచుండుటచేఁ గలియుగము క్రీ. పూ. 3102 సంవత్సర ప్రాంతమునఁ బ్రారంభమయినటులఁ గనుపట్టుచున్నది. హైందవులు జ్యోతిష సిద్ధాంతముల ననుసరించి గణితములనైచి క్రీ. పూ. 3102 సంవత్సరము ఫిబ్రవరి నెల 20 తేది 2 గంటల 27 నిముసముల 30 శెకండ్లకాలమప్పుడు కలియుగ ప్రవేశమయినటుల హైందవగణితశాస్త్రజ్ఞులిదివఱలో స్ఫుటనమొనర్చి చెప్పియుండిరి. అక్కాలమున గ్రహము లేమేరాశియందుండినది చెప్పియుండిరి. కలియుగ ప్రవేశకాలమును గనుఁగొనుటకై లాకైలీ యను ఫ్రెంచి విద్వాంసుఁడు పరిశోధనలుసల్పి హైందవగణితశాస్త్రజ్ఞులచేఁ జెప్పఁబడిన కలియుగకాల ప్రవేశకాలమున నొక్కక్షణమైనను వ్యత్యాసమురాలేదని హైందవుల జ్యోతిశ్శాస్త్ర గణితశాస్త్ర విజ్ఞానమున కచ్చెరునందియుండెను.

ఇతర దేశీయులురచించిన చరిత్రాంశములను, ప్రాచీన జ్యోతిష సిద్ధాంతవేత్తలుజెప్పిన కాలపరిస్థితులను బరిశీలింతము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చరిత్రాధారములు.

సర్ విల్లియం జోన్సు (Sir William Jones)పండితునకుఁ గాశ్మీరదేశమున బాక్ట్రియా (Bacteria)దేశ రాజవంశావళి దొరకియుండెను. అలెక్జాండరు దండయాత్రకుఁ బూర్వము షుమారాఱువేలసంవత్సరముల పైకాలమునుండియుఁ బరిపాలనమొనర్చిన రాజవంశావళులయొక్కయుఁ బరిపాలనగావించిన రాజులయొక్కయు నామధేయములును, సంగ్రహచరిత్రయుఁ జెప్పఁబడియుండెను. అలెక్జాండరు దండయాత్ర క్రీ. పూ. 327 సంవత్సరప్రాంతమున జరిగియుండినటులఁ జరిత్రకారులు చెప్పుచుండిరి. కావున ఈ వంశావళినిబట్టి సృష్టికాల మిప్పటికెన్మిదివేలసంవత్సరముల పైకాలమునకుఁ బోవుచున్నది.

ఈ విషయము గ్రీసుదేశస్థుఁడగు మెగాస్థనీసు (Magasthenese) ను చెప్పియుండెనఁట. ఇందునుగుఱించి కెప్టెన్ ఫ్రాన్సిస్ విల్ఫర్డు(Captain Francis Wilford-afterwards Col. Wilford.)పండితుఁ డీరీతిఁ జెప్పియుండెను.

" The loss of Magasthenes'works is much lamented. From the few scattered fragments preserved by the Ancients, we learn that the history of the Hindus did not go back above 5402 years. The Mss differ; in some we reach 6042; and in others 5402 and three months to the invasion of India by Alexander. Megasthenes certainly made very particular enquiries, since he noted even the months. Which is the true reading, I cannot

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

pretend to determine; however I incline to believe it is 5042, because it agrees best with the number of years assigned by Albumuzar, as cited by Mr. Bailly, from the creation to the flood. This famous astronomer, whom I mentioned before, has derived his ideas about the time of the creation, and of the Flood, from the learned Hindus he had consulted: Magasthenes, according to Pliny and Arrian, seems to say that 5042 years to be reckoned between Dionysius or Deo Nausa and Alexander, and that 153 Kings reigned during that period; but I believe it is a mistake of Pliny and Arrian; for 153 reigns or even generations, could never give so many years."[1]

"మెగాస్థనీసు రచించిన గ్రంథములు రూపఱుట (కనుపడకపోవుట) చాల విచారము గలుగఁజేసినది. ప్రాచీనులు జాగ్రతపఱచిన కొన్నిముక్కలను బట్టి హిందువుల చరిత్ర అలెగ్జాండరు దండయాత్రకుఁ బూర్వము 5402 సంవత్సరములకంటె వెనుకకుఁ బోలేదని మనము తెలిసికొనుచున్నాము. వ్రాఁతప్రతులు భేదించుచున్నవి. కొన్నిటినిఁ బట్టి అలెగ్జాండరు దండయాత్రకుఁ బూర్వము 6042 సంవత్సరములకుఁ జేరుచున్నాము. మఱికొన్నిటినిఁబట్టి 5402 సంవత్సరముల మూఁడు మాసములకుఁ జేరుచుంటిమి. నెలలనుసైతము గమనించుటనుబట్టి మెగాస్థనీసు నిక్కువముగ నెక్కువవిచారణ చేసియుండెను, ఆరెంటిలోనెయ్యది సరియైన సంఖ్యయో నే నిశ్చయించెదనని నటించఁజాలను.

1 Vide Asiatic Researches- Vol. V. pp 191 & 192

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఎటులైనను 'బేయిలీ' క్రోడీకరించినటుల 'అల్బుముజారు' చెప్పిన సృష్ట్యాదినుండి ప్రళయమునఱకుఁగల వత్సరముల సంఖ్యతో నియ్యది సరిపోవుచుండుటచే 5042 అనియే నేను నమ్ముచున్నాను. ఇదివఱలో నేఁ జెప్పిన యీ ప్రఖ్యాతిఁగల సిద్ధాంతి (అల్బుముజారు) సృష్టికాలమును ప్రళయకాలము ననుగుణించి పండితులగు హిందువులతో సంప్రతించి తెలిసికొనియుండెను. 'డయోనిసియాసు' లేక 'డియోనేసు' నకును అలెగ్జాండరునకును మధ్యగల కాలము 5042 సంవత్సరములుగ నెంచనలయునని యు, నాకాలమున 153 రాజులు పరిపాలించియుండిరనియు, మెగాస్థనీసు చెప్పినటుల 'ప్లీని', 'అర్రియను' ల రచనలనుబట్టి తెలియుచున్నది. కాని అయ్యది 'ప్లీని,' 'అర్రియను' లు పొరపాటుగఁ జెప్పియుండిరని నేను నమ్ముచున్నాను. ఏలన 153 రాజులులేక అన్ని వంశములైనను అన్నివత్సరములకాలము పరిపాలన సల్పజాలరు.$

మెగాస్థనీసు రచించిన గ్రంథములు నశించినవఁట! అందులకుఁ గడువిషాదము కలుగుచున్నదఁట! ప్రాచీను లెవ్వరో కొన్నిముక్కలను మాత్రము జాగ్రతపఱచిరట! వారు వ్రాసిన వ్రాఁతలును భేదించుచున్నవఁట. అట్టివానినే యాధారములుగాఁ దీసికొని సిద్ధాంతములు సేయఁబూనిరి. కొన్ని 6042 సంవత్సరములు చెప్పుచున్నవఁట! మఱికొన్ని 5042 సంవత్సరముల మూఁడుమాసములు చెప్పుచున్నవట! 5042 సంవత్స

$ Asiatic Researches - Vol V. pp. 191 & 192.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రముల మూఁడుమాసముల పాఠాంతరమే నిజమనినమ్ముచున్నా రఁట! అందులకు రెండుకారణములఁ జెప్పిరి. అందు

1. నెలలతోఁగూడఁ జెప్పఁబడియుండుటచే 'మెగాస్థనీసు' సంపూర్ణముగ విచారణచేసి వ్రాసియుండురనుట నొక కారణముగను,

2. సృష్టికిని, ప్రళయమునకును గల కాలవ్యవధి 'అల్బు ముజారు' చెప్పిన సంవత్సరముల సంఖ్యతో సరిపోవు చున్నదనుట మఱియొక కారణముగను గన్పట్టుచున్నది.

మాసములతోఁ గూడ వత్సరములను దనకు స్వీయ ముగాఁ దెలియనివిషయముల నెచ్చటనోయుండి యెవ్వరినో, యెప్పుడో, యెట్లో విచారించి చెప్పియుందురని యూహించి పరస్పరభేదములుగల తరువాతికాలపువారి వ్రాఁతలను నమ్ము టకంటె వత్సరములు, మాసములు, రోజులు, గడియలు, విగడియలతోఁగూడ నిర్దుష్టముగ నెన్నిశతాబ్దముల క్రిందటనో చెప్పఁబడిన హైందవగణితము నేల నమ్మఁగూడదో? 'అల్బు ముజారు' హైందవులతో సంప్రతించి సృష్ట్యారంభమునకును ప్రళయమునకును సమమఁగల కాలపరిమితిని వారివలనఁ దెలిసి కొనియుండెనని యూహించి 'అల్బుముజారు' చెప్పిన సంఖ్యనే నమ్మటకంటెఁ బ్రాచీన హైందవులు చెప్పిన సంఖ్య నేల విశ్వ సింపఁగూడదో కారణములఁ జెప్పినవారు కారు.

నూటయేఁబది ముగ్గురు (153) రాజులు 5042 సంవత్స రములకాలము పరిపాలనము జేసియుండఁజాలరఁట! 153 రాజ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వంశములైన నంతకాలము పరిపాలన మొనర్పజాలవఁట! మన యోధుఁడు కారణములు చెప్పినవాఁడు కాఁడు. అట్లు 'మెగాస్థనీసు' చెప్పియుండినట్లు 'ప్లీని' 'అర్రియను'లు వ్రాసినవ్రాతలు తప్పులఁట! బైబిలునందుఁ జెప్పఁబడిన ప్రకారము ఆదాము (Adam) 930 సంవత్సరములు, నోవా, (Noah) 950 సంవత్సరములు, జారిద్ (Jarid) 962 సంవత్సరములు, సేత్ (Seth) 912 సంవత్సరములు, మెతూసిలా (Methusila) 969 సంవత్సరములును, యీ యైదుగురును 4723 సంవత్సరములు పరిపాలనము జేసినటుల చెప్పఁబడియుండెనే! దానిం గూడ మనకోవిదుఁ డసంభవ మనుచున్నాఁడా? ఐఁదుగురు 4723 సంవత్సరములు పరిపాలనము గావించుట నిక్కువమును సంభవమును అగుచో నూటయేఁబదిముగ్గురు (153) 5042 సంవత్సరములుపరిపాలనముసేయుట యసంభవముగునా? అసత్యమగునా? సగటున నొక్కొక్కరి రాజ్యపాలనము (33) ముప్పది మూఁడు సంవత్సరములు మాత్రమే యైయుండెను. అయ్యది అసంభవమా! బైబిలులోఁ జెప్పఁబడిన సంవత్సరములసంఖ్యను బట్టి సగటుపరిపాలనావత్సరములు(Average years of reign) 945 సంవత్సరములనిచెప్పిన సంభవమా? మనవిల్ఫర్డుయోధుఁడు చెప్పినటుల నలెగ్జాండరు దండయాత్రకుఁబూర్వము 5042 సంవత్సరముల క్రిందటనుండియే హిందూరాజుల చారిత్రముఁ చెప్పఁబడియుండునని తలంచినను అయ్యది యిప్పటి కేఁడువేల సంవత్సరముల కధిక కాలమైయున్నది. అంతకుఁ బూర్వము చాల కాలముక్రిందటనే సృష్టిక్రమముజరిగియుండెనని తేలుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్నది. ఇంతకు నీపాశ్చాత్య విమర్శకులమతమునకు వేద గ్రంథమనఁబడు బైబిలునుబట్టి సృష్టిప్రారంభకాల మిప్పటి కాఱువేలసంవత్సరములకంటెఁ బైఁ జూపఁ గానరానందున నీ యల్పకాలములో హైందవులచరిత్ర నిముడ్చుట కెన్నియో పల్టీలు కొట్టవలసివచ్చుచున్నది.

పాశ్చాత్యపండితు లాదర్శముగ నిడుకొనియెడు బైబిలు లోని సృష్టికాలవిధాన మెంతవఱకంగీకారమో తెలిసికొనుట యనావశ్యముగాదు. 'మతమునకును శాస్త్రము (Science) నకునుగల సంఘట్టనచరిత్రము' (History of the Conflict between Religion and Science) ను రచించిన డాక్టరు జాన్ విల్లియం డ్రేపరు (Dr. John William Draper M. A. LLD.) పండితుఁ డిటులఁ జెప్పియుండెను.

"It was generally admitted that the Earth was about four thousand years old at the birth of Christ, but, so careless had Europe been in the study of its ameals, that not until A. D. 527 had it a proper chronology of its own. A Roman Abbot, Dionysius Exignus or Dennis the Less, then fixed the Vulgar Era, and gave Europe its present Christian Chronology."

× × × ×

"Persons who had given much attention to the subject affirmed that there were not less than one hundred and thirty two different opinions as to the year in which the Messiah appeared, and

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

have they declared that it was inexpedient to press for acceptance the Scriptural number too closely, since it was plain, from the great differences in different copies, that there had been no providential intervention to perpetuate a correct reading, nor was there any mark by which man could be guided to the only authenetic version."$

"Geologists having unanimously agreed for perhaps there is not a single dissenting voice, that the Chronology of the Earth must be greatly extended, attempts have been made to give precision to it. Some of these have been based on Astronomical, some on Physical principles. Thus calculations founded on the known changes of the eccentricity of the Earth's Orbit with a view of determining the lapse of time since the beginning of the last glacial period, have given two hundred and forty thousand years."

× × × ×

"The Mosaic time is too short, the order of creation incorrect, the devine interventions too anthropomorphic;............"†

"క్రీస్తు జన్మించునప్పటికి భూమికి షుమారునాలుగువేల వత్సరముల వయస్సుండెనని సాధారణముగ నంగీకరించి యుండిరి కాని క్రీస్తుశకము 527 సంవత్సరమునఁదగిన చరిత్ర కాలనిర్ణయముఁ గావించువఱకుఁ దనచరిత్రమును గుఱించి

$ Vide: History of the conflict between Religion & Science by Dr. J. W. Draper. pp. 183 to 185.

† Ibid pp. 194 - 195

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తెలిసికొను ప్రయత్నములయందు యూరపుదేశమెక్కు-డ శ్రద్ధవహించియుండెను. అప్పుడు "డయోనిసియస్ యక్సిజ్నిసు లేక డెన్నిసు ది లెస్" అను యొకరోమను మహంతు (సన్యాసుల మతాధ్యక్షుఁడు) సామాన్య జనసంబంధనుగు శకకాలము నేర్పాటుఁగావించి ప్రస్తుతముండు క్రైస్తవ చరిత్ర కాలనిర్ణయమును యూరపుదేశమునకుఁ బ్రసాదించి యుండెను."

"ఇవ్విషయమునుగుఱించి యెక్కువ కృషిసల్పినవారలు క్రీస్తు జన్మవత్సరమునుగుఱించి (132) నూటముప్పదిరెంటికిఁ దక్కువగాని భిన్నాభిప్రాయము లుండెననియు, వెవ్వేఱు ప్రతులయందు స్పష్టముగఁ గన్పట్టు గొప్పవ్యత్యాసములను బట్టి వానిలో నేది సత్యమగువ్రాతయో గ్రహించుటకు దైవసాహాయ్యము లేకుండుటచేతను, మానవుఁడు గ్రహించుట కితరాధారములు లేకుండుటచేతను, బైబిలునందుఁ జెప్పఁబడిన వత్సరసంఖ్య నంతసూక్ష్మముగాఁ బరిశీలనమొనర్చుట యయుక్తమనియుఁ బ్రకటించియుండిరి." 1

" భూమియొక్క- చరిత్రకాలమెక్కు-వగాఁ బొడుగింపవలసియుండుననిని భూగర్భశాస్త్రజ్ఞులందఱును జెప్పియుండిరి. అందున కొక్క-రేని భిన్నాభిప్రాయులై యుండలేదు. ఆ కాలమును నిక్క-చ్చిగఁ దేల్చుటకుఁ బ్రయత్నములు సేయబడియుండెను. అట్టి ప్రయత్నములుగొన్ని జ్యోతిష సిద్ధాం

1 History of conflict between Religion & Sceince-by J. W. Draper pp. 183 to 185.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తములమీఁదను, గొన్ని ప్రకృతితత్వములమీఁదను నాధార పడియుండెను. అవ్విధముగ నెనకటి హిమప్రళయకాలము నుండి గడచిన కాలనిర్ణయముఁ గావించు నుద్దేశముతో జ్యోతిశ్చక్రమున భూమండలము తిరుగుమార్గమున కలుగు (కేంద్రచ్యుతులయందుఁ గనుగొనిన) మార్పులను బట్టి కావించిన గణితములాకాలము రెండువందల నలుబదివేల (240,000) వత్సరములని చెప్పుచున్నవి"

* * * * *

"మోసెసు చెప్పినకాలము బహుస్వల్పము. సృష్టి విధానము దోషభూయిష్టమైయున్నది. పలుమారు చెప్పఁ బడిన దైవవాక్యములు ఈశ్వరునికి మనుష్యరూపము నేర్పాటుచేయుటయు నయ్యున్నది"[1]

చూచితిరా! బైబిలులో చెప్పఁబడిన లెక్కలను సూక్ష్మదృష్టితో విమర్శనలుచేయుట అయుక్తమఁట! కావున క్రీస్తుజనన వత్సరమెయ్యదియైనదియు స్పష్టముగ తెలియనప్పటి కిని, వేర్వేరు వత్సరములనియు, నొక్కొక్క-దానికి బహుకాల వ్యత్యాసముఁ కలిగియు, శతాధికభిన్న సిద్ధాంతములు చేయఁ బడియుఁడినను క్రీస్తుశకము 527 సంవత్సరమున నొక కాకుల గణితముచేసి చెప్పిన యొక రోమనుమహంతు సిద్ధాంతముల నాధారముచేసికొని, యెన్నివేల వత్సరములనుండియో నిర్దుష్ట మగు గణితపద్ధతితో చెప్పఁబడిన కాలనిర్ణయ విధానములను

1 History of conflict between Religion and science - by J. W. Draper- pp. 194-195-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రోసిపుచ్చుచుండిరి. హైందవ వాఙ్మయమున రాజుల పరిపాలనా కాలములు జాస్తిగ జెప్పఁబడి యుండినవనియు, విశ్వసింపరాదనియు త్రోసివైచుట కడుసాహసము.

జ్యోతిష. సిద్ధాంతములు.

ప్రాచీన జ్యోతిషసిద్ధాంతములనుబట్టి ఆయాసిద్ధాంతములెప్పుడేర్పడియుండెనో కనుఁగొనుట కేమేని యాధారములు దొఱకునేమో విమర్శింతము. 'వరాహమిహిరుఁడు' పంచసిద్ధాంతికయను సిద్ధాంతగ్రంథమును రచించియుండెను. అందుఁ బ్రాచీన సిద్ధాంతములు పెక్కింటిలో ముఖ్యముగ నైదింటిని గుఱించి విపులముగ చెప్పియుండెను. ఆయా సిద్ధాంతకర్తలాయాసిద్ధాంతములఁ జెప్పునప్పుడుగల వత్సరపరిమాణములను జెప్పియుండిరి. సూర్యసిద్ధాంతమునకు వ్యాఖ్యను రచించుకాలమున సంవత్సర పరిమాణము 365 దినముల 15 గడియల 31 విగడియ 31 పలల 24 విపలల కాలమైయుండినటులఁ జెప్పఁబడియున్నది. ఇయ్యది 365 రోజుల 6 గంటల 12 నిముసముల 36.56 సెకండ్లకాలమగుచున్నది. సూర్యసిద్ధాంతము కృతయుగాదిని రచింపఁబడినటులఁ జెప్పఁబడియుండెను. ఇటులనే పౌలిశమహార్షిచేఁజెప్పఁబడిన పౌలిశసిద్ధాంతకాలమున సంవత్సరపరిమాణము 365రోజుల 6 గంటల 12 నిముసములని చెప్పఁబడియుండెను.[1] రోమశమహార్షిచే రోమశసిద్ధాంత గ్రంథము చెప్పఁబడినది. దీనినే రోమక సిద్ధాంతమని సామాన్యముగ వాడుచుండిరి.

---

1 Varahamihira's Panchasidhantiba-Chap. III p. 4.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ సిద్ధాంతము చెప్పఁబడినకాలమున సంవత్సరపరిమాణము 365 రోజుల 5 గంటల 55 నిముసముల 12 శెకండ్ల కాలముగఁ జెప్పఁబడినది. [1] ఆర్యజ్యోతిష, అర్కజ్యోతిషసిద్ధాంతములు చెప్పఁబడినకాలమున సంవత్సరపరిమాణము 365 రోజుల 5 గంటల 50 నిముసముల 36 శెంకండ్లకాలమై యుండినటులఁ జెప్పఁబడియున్నది. క్రీ. శ. పదునెన్మిదవ శతాబ్దాంతము దుండిన ఫ్రెంచిదేశీయ విద్వాంసుఁడగు లాకైయిలీ(Mons. D La Caillee) పండితుఁడు గణితముచేసి యప్పటికాలమున సంవత్సర పరిమాణము 365 రోజుల 5 గంటల 48 నిముసముల 48 శెంకడ్లకాలమైయుండెనని చెప్పియుండిరి.

సంవత్సరముయొక్క కాలపరిమితి క్రిమక్రిమముగా క్షీణించుచుండునని ప్రాచీనాధునిక జ్యోతిష సిద్ధాంతవేత్తలందఱు నంగీకరించుచుండిరి. ఇట్లు సంభవించు సంవత్సరక్షీణతను గణితమువేసిన 4900 సంవత్సరములకు 40. 5 (40½) శెకండ్లకాలమగునని సిద్ధాంతవేత్తలు చెప్పియుండిరి. క్రీ. శ. పదునెన్మిదవ శతాబ్దాంతమున లాకెయిలీ పండితుఁడు వేసిన సంవత్సర కాల పరిమాణముకంటె ఆర్యజ్యోతిష, అర్కజ్యోతిషసిద్ధాంత కాలములయందలి సంవత్సరపరిమాణ మొకనిముసము, నలువదియెనిమిది శెకండ్లకాల మధికమగును. రోమశసిద్ధాంతకాలమునందలి సంవత్సర పరిమాణము ఆఱు(6) నిముసముల యిఱువదినాలుగు (24) శెకండ్లకాల మెక్కువగను, పౌలిశసిద్ధాంత

[1] పంచసిద్ధాంతికా - Chap. I. p. 15.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలమునందలి సంవత్సరపరిమాణ మిరువదిమూఁడు (23)నిము సముల పన్నెండు (12) శెకండ్లకాల మెక్కువగను, సూర్య సిద్ధాంతమునకు వ్యాఖ్య రచింపఁబడిన కాలమునందలి సంవత్సర పరిమాణ మిరువదిమూఁడు(23)నిముసముల నలువదితొమ్మిది (49) శెంకడ్లకాల మెక్కువగనుండెను.

ఒక కాలమందలి సంవత్సర పరిమాణమునకును మఱి యొక కాలమందలి సంవత్సర పరిమాణమునకును 40. 5($40\frac{1}{2}$) శెకండ్లకాల వ్యత్యాసముండిన యారెండు కాలములమధ్యఁగల కాలవ్యవధి 4900 సంవత్సరము లయియుండునని జ్యోతిష సిద్ధాంతవేత్తలు చెప్పుచుండుటచేఁ గ్రీ. శ. పదునెనిమిదవ శతా బ్దాంతమందుండిన లాకైయిలీ పండితుని కాలమునకును అర్యజ్యో తిష, ఆర్యజ్యోతిష కాలమునకును నడుమంగల కాలవ్యవధి 4900 $\times \frac{2}{81} \times$ (1ని 48 శెకండ్లు లేక $\frac{108}{1}$ శెకండ్లు) =13066 సంవత్సరములు 8 మాసములగుచున్నది. ఇట్లే లాకైయిలీ పం డితుని కాలమునకు—

రోమశ సిద్ధాంతకాలము నకు మధ్యగల కాలవ్యవధి	4900 $\times \frac{2}{81} \times$ 384=46,459 సం. 3 మా. $3\frac{1}{3}$ రోజులు,
పౌలిశసిద్ధాంతకాలము నకు మధ్యగల కాలవ్యవధి	4900 $\times \frac{2}{81} \times \frac{1392}{1}$ = 1,68,414సం. 9 మా. $23\frac{1}{3}$ రో,
సూర్యసిద్ధాంత వ్యాఖ్యకాల మునకు మధ్యగల కాలవ్యవధి	4900 $\times \frac{2}{81} \times \frac{1429}{1}$= 1,72,891 సం. 4 మా. $8\frac{8}{9}$ రోజులు,

అగుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ గణితమునుబట్టి లాకై యిలీ పండితునకుఁ బూర్వము 13066 సంవత్సరముల క్రిందట ఆర్యజ్యోతిష అర్య-జ్యోతిష సిద్ధాంతమేర్పడినకాలమనియు, 46,459 సంవత్సరముల క్రిందట రోమశసిద్ధాంతమేర్పడిన కాలమనియు, 168,414 సంవత్సరముల క్రిందట పౌలిశసిద్ధాంత మేర్పడిన కాలమనియు, 172,891 సంవత్సరముల పై కాలము క్రిందట సూర్యసిద్ధాంతమునకు వ్యాఖ్యరచింపఁబడిన కాలమనియు ధృవపడుచున్నది. చూచితిరా! ప్రాచీన జ్యోతిష సిద్ధాంతవేత్తలచే రచింపఁబడిన సిద్ధాంతకాలము లాయావత్సరములని తేలుటచేఁ బ్రస్తుత సృష్ట్యారంభకాల మిప్పటికి 1,73,000 సంవత్సరముల పై కాలమునకుఁ బూర్వమయి యుండుననియైనను స్పష్టముగ గన్పట్టుచున్నది.

మఱియు యేల్ (Yale) పట్టణమునగల విశ్వభారతీస్థానమునందుఁ బదార్థవిజ్ఞానశాస్త్రకోవిదుఁడగు ఆలోయిస్ కోవరెక్ (Prof. Alois Kovarek) పండితుఁడు లోహాది ఖనిజ పదార్థములయందుఁగల కిరణప్రసారముల శక్తినిఁబట్టి వానివాని యుత్పత్తి కాలనిర్ణయములఁ గావించుచు యూరినైటు (Urinite) అను ఖనిజపదార్థముయొక్క యుత్పత్తి కాలనిర్ణయమును గావించుచుఁ బ్రస్తుత ప్రపంచసృష్టి యిప్పటికి షుమారు 1852 మిలియనుల వత్సరములక్రిందట అనగా—1852000000 (నూటయెనుబదియైదుకోట్ల యిరువదిలక్షల) సంవత్సరములక్రిందట జరగియుండెనని యిటీవల జరిగిన కన్నెక్టికట్ (Connecticut) విద్వత్సభయందు సహేతుకము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గను సాదృశ్యముగను కనుబఱచియుండినటులఁ జెప్పఁబడి యుండెను. [1] ఇయ్యది ప్రాచీన హైందవ సిద్ధాంతగణితములను బట్టి ప్రస్తుత ప్రపంచముయొక్క సృష్టి యిప్పటికి 196 కోట్ల వత్సరముల పై కాలముక్రిందట జరగియుండినటులఁ గన్పట్టు సిద్ధాంతమునే బలపఱచుచున్నది.

మహాభారత యుద్ధకాలము.

హైందవుల పురాణములు మున్నగునవి భారతయుద్ధము కలియుగప్రవేశమునకుఁ బూర్వమే జరగియుండెననియు, నా మహాభారత యుద్ధానంతరము పాండవాగ్రేసరుఁడగు యుధిష్ఠిరుఁడు 37 సంవత్సరములు రాజ్యమును బాలించియుండెననియు, నప్పుడు కలియుగ ప్రవేశముగానుండ శ్రీకృష్ణపరమాత్మని నిర్యాణము జరగియుండెననియు, శ్రీకృష్ణనిర్యాణమును విని పాండవులురాజ్య మర్జునుని మనుమఁడగు పరీక్షిత్తున కొప్పగించి దేశయాత్రగావించి యుండిరనియుఁ, గలియుగ ప్రవేశమయి 25 సంవత్సరములు గడచినతరువాత యుధిష్ఠిరుఁడు స్వర్గస్థుఁడయ్యెననియు, యుధిష్ఠిరుని స్వర్గారోహణ జ్ఞాపకార్థము లౌకికాబ్దము(Laukika Era)ప్రారంభింపఁబడి యుండెననియు, మొదలగు విషయములను చెప్పుచున్నవి. భారతయుద్ధకాల నిర్ణయము ప్రాచీనహిందూదేశచరిత్రకు సంబంధించిన ప్రభుత్వవంశముల రాజవంశముల కాలనిర్ణయమునకేగాక ఆంధ్రులేకాలమునుండి భరతఖండమునందొక ప్రత్యేకపరిపాలనా తెగగను,

---

1. The Hindu Illustrated Weekly of 22 Feb. 1931 page 33.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్రదేశ మొక ప్రత్యేక రాజ్యవిభాగముగను బేర్కొనఁబడు చుండినది తెలిసికొనుట కావశ్యకము. భారతకథాకాలమునందును, రామాయణ కథాకాలమునందును, వేదకాలమునందును నాంధ్రులప్రశంస చేయఁబడియుండుటచే నాయాకాలములఁ దెలిసికొనినయాంధ్రు లేకాలమునుండి ప్రత్యేకముగఁ బరిగణింపఁబడుచున్నదియు నిర్ధారణ కావచ్చును.

రామాయణ కథాకాలము.

రామాయణకథ త్రేతాయుగమునందు జరగినటులఁ జెప్పఁబడుచున్నది. ప్రస్తుతము జరుగుచున్న మహాయుగమునందలి త్రేతాయుగము కాదనియు, సంతకుఁగ్రితము గడచిన మహాయుగమునందలి త్రేతాయుగములో జరగియుండెననియుఁ గొందఱనుచుండిరి. అయ్యది వివాదాంశము. ఈ వివాదము టుండనిచ్చి ప్రస్తుతము జరుగుచున్న మహాయుగమునందలి త్రేతాయుగములోనే రామాయణకథ జరగియుండునని యెంచి నను ఇప్పటివఱకుజరగిన కలియుగాబ్దములు 5030, ద్వాపరయుగ కాలపరిమితి వత్సరములు 864000 లును గలిసి 869030సంవత్సరములక్రిందటఁ త్రేతాయుగము పరిసమాప్తి నొందినట్లుఁ గన్పట్టుచున్నది. రామాయణకథానాయకుఁడగు శ్రీరామచంద్రమూర్తి లోకకంటకుఁడగు రావణవధానంతరము పదునొకండువేల సంవత్సరములు రాజ్యమును బాలించినటులఁ జెప్పెదరు. కావున యిప్పటికి 880030 సంవత్సరములకుఁ బూర్వము అనగా క్రీ. పూ. 8,78,101 సంవత్సరములకు బూర్వము రామాయణ కథా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలము జరగియుండినటులఁగన్పట్టును. భారతీయులచరిత్రాంశము లకు సంబంధించిన యిక్కాలపరిమితియు, నీప్రాచీనతయు, 6000 వత్సరములకు మించని సృష్టిపరిమితిగల కాలవిధానమున కల వాటువడిన కొందఱు పాశ్చాత్యపండితులను విభ్రమమహోద ధినిఁ బడవైచి తలక్రిందులు చేసివైచియుండెననుటకు సంది యము లేదు. వాని నంగీకరించిన నచ్చోవి తాము సేయఁ దలపెట్టిన సిద్ధాంతములకుఁ బ్రతిబంధములుగఁ గన్పట్టుచుండెను. హైందవుల వాఙ్మయమును బూర్తిగ కాల్పనికములన సాహ సించఁజాలకుండిరి. తమ సిద్ధాంతములకుఁ బ్రతిబంధకంబులుగఁ గన్పట్టు విషయములుకొన్ని నూతనసృష్టి యనిరి. కొన్ని అతి శయోక్తులనిరి. కొన్ని యీ మధ్యకాలములో నిముడ్పఁబడి యుండెననిరి. ఇటుల నేమేమియో సమాధానముల వ్రాసియుం డిరి. న్యాయసకాని మానసము ననుసరించి లేఖిని (కలము) సాఁగుచుండునుగదా! కొందఱు భారతీయులుసైతమ నూత్రవాఁ తల నామోదించి వంతపాటలు పాడసాఁగిరి. చిట్టచివఱకు ప్రొఫెసరు వీబరు (Prof. Weber) పండితుఁడు రామాయణ కథ మిథ్యయన సాహసించెను. రామాయణకథ కేవల మార్యుల వ్యవసాయవృత్తిని బోధించు కట్టుకథ యనిరి.[1] గణిత శాస్త్రమునం దొకవస్తువునకు సమానములగు వస్తువులన్నియు నొకదానితో నొకటి సమానములని నిర్వచింపఁబడియుండు దాని నాధారము గావించుకొని వీబరు పండితుఁడు కుతర్కముఁ

1 Vide- Weber's Indian Literature- page 192.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గావించినటులఁ గన్పట్టుచున్నది. వారి వాదపటిమ చదువరులు గమనించుటకై నీక్రింద నుల్లేఖింపఁబడినది.

" But in Ramayana we find ourselves from the very outset in the region of allegory; and we only move upon historical ground in so far as the allegory is applied to an historical fact, namely, to the spread of Aryan Civilisation towards the South, more especially to Ceylone. The characters are not real historical figures, but merely personifications of certain occurances and situations. Sita, in the first place, whose abduction by a giant demon, and subsequent recovery by her husband Rama, constitute the plot of the entire poem, is but the field-furrow, to which we find divine honours, paid in the songs of the Rik, and still more in the Grihya Ritual. She accordingly represents Aryan husbandry, which has to be protected by Rama whom I regard as originally identical with Balarama, " halabhrit," "the Ploughbearer," though the two were afterwards separated against the attacks of the Predatory aboriginese........."§

" రామాయణము మొదటిచుండియు రూపకాలంకార మండలములో నున్నట్లు కనుగొనుచున్నారము. చరిత్రాంశ ములకా రూపకాలంకారము వర్తింపఁజేసినంతవట్టుకు మన మును జరిత్రవిషయమే కనుఁగొందము. అది యేదియన, దక్షిణదేశమున—ముఖ్యముగ సింహళమున—ఆర్యులు

§ Vide. Weber's Indian Literature- page 192.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నాగరకతను ప్రవేశపెట్టుట. అందు చెప్పఁబడిన పేరులు యథార్థ చారిత్రమున జెప్పఁబడియుండు వ్యక్తులుగావు. అయ్యవి సంఘటనలకును, పరిస్థితులకును వ్యక్తిస్వరూపమును గల్పించి నామకరణముల జేసినవై యున్నవి. రాక్షసరాజుచేఁ దొలుత సీత గొంపోఁబడుటయుఁ బిదప భర్తయగు రామునిచేఁ దిరిగిస్వాధీనము జేసికొనఁ బడుటయు నీ కథకంతకును మూలమై యున్నది. సీతయన నాగటిచాలు. దీనినిగుఱించి ఋగ్వేదమునందును, గృహ్యసూత్రములయందును ప్రశంసలు గలవు. కావున నామె యార్యుల వ్యవసాయవృత్తి చిహ్నముగానున్నది. అయ్యది రామునివలన రక్షింపఁబడవలసియుండెను. అదియటుండ నాదిమనివాసులపై నొనర్చిన పోరాటములలో వేర్వేఱుగఁ జెప్పఁబడియుండినను, 'హాలభృతుఁడును నాగలిమోయువాఁడు' నగు 'బలరాముఁడును' రాముడు నొక్కరేనని(ఒకేవ్యక్తియని) నే నెంచుచున్నాను."[1]

హిందువుల పురాణేతిహాసాది గ్రంథములలో శ్రీరామచంద్రమూర్తియు, బలరాముఁడును విష్ణువు యొక్క అవతారములని చెప్పఁబడియుండుటచేతను, బలరామునకు హాలభృతుఁడని మఱియొక పేరుండుటచేతను, హాలభృతుఁడనగా నాగలిమోయువాఁడని యర్థముండుటచేతను, నాగలిని వ్యవసాయదారుఁడు మోయుచుండునుగాన వ్యవసాయదారునకు రాముఁ

1. Weber's Indian Literature-Page 192.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డని వ్యక్తీకరించి యుందురనియు, సీతయన నాగటిచాలని యర్థ ముండుటచేతను, శ్రీరామచంద్రమూర్తి భార్య సీతయని చెప్ప బడియుండుటచేతను, వ్యవసాయదారుఁడు నాగలిచే భూమిని దున్నుటవలన నాగటిచా లేర్పడుచున్నదిగాన భూమిని దున్ని వ్యవసాయమును జేయుపద్ధతిని జెప్పుటకుఁగాను రామాయణ కథ చెప్పఁబడియుండెననియు, గావున రామాయణ మార్యుల వ్యవసాయవృత్తినిబోధించు కట్టుకథయనియు, నిక్కమగు చరిత్రిను తెలియఁజేయునదిగాదనియు, రామాయణకథ మిథ్య యనియు ప్రొఫెసరు వీబరు పండితుఁడు సిద్ధాంతముచేయ సాహసించెను. త్రేతాయుగమునందు జన్మించినట్లు చెప్పఁబడు శ్రీరాముఁడును, ద్వాపరయుగాంతమున జన్మించినట్లు చెప్పఁ బడు బలరాముఁడును నొక్కరేయని తలఁచెదరఁట!

వేదకాలము రామాయణకథాకాలమునకంటె నింకను దాదాపు ముప్పదిలక్షల సంవత్సరములు వెనుకకుఁబోవును. రామాయణ కథాకాలమునకే విభ్రాంతిఁజెందు పాశ్చాత్య పండితులు వేదకాలమంతకంటెను బ్రాచీనమైనదని యొప్పుకొం దురా? వేదములిటీవలి వనిరి. పాణిన్యాచార్యునకుఁ బూర్వము హైందవులకు వ్రాయుటయే తెలియదనిరి. క్రీస్తు జనించుటకుఁ బూర్వము షుమారు 15 శతాబ్దములక్రిందట వేదములుచెప్పఁ బడి యుండుననిరి. సంహితలు, బ్రాహ్మణములు, ఉపనిష త్తులు, మున్నగునవి క్రిమక్రిమముగఁ దరువాతికాలములందుఁ బుట్టఁబడియెననిరి. భారత రామాయణాదులు నిన్నమొన్నటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వనిరి. ఏది యెట్టులున్నను బాశ్చాత్యవిద్వాంసుల వాదోపవాద ముల గమనించిన హైందవవాఙ్మయ, చరిత్రి, నాగరక,విజ్ఞాన, వైదుష్య, వైభవాదులన్నిటియందుఁగల ప్రాచీనతను నిర్మూలముగావించి యాధునికత్వము నారోపించుటయే ముఖ్యోద్దేశముఁగలిగి యట్టి కుతర్కములఁ గావించుచు విపరీతసిద్ధాంతములఁ జేయఁగడంగినటులఁ గన్పట్టకమానదు.

"హిందువుల సంబంధమగు సర్వమున కాధునికత్వము నాపాదించుటయే యూరపుఖండవాసులగు పండితులలోను, బురాతత్త్వవిమర్శకులలోను ఎక్కువమంది యభిప్రాయమైయున్నది."

"The tendency of most European Scholars and antiquarians is to modernise every being Hindu."

అని ప్రొఫెసరు భాండార్కారు పండితుఁడును,

"గారణములరయుటకుముందే నిశ్చయించుకొనఁబడిన యీ సిద్ధాంతములు వానిప్రాచీనతను నాశముచేయుచున్నవి. వారు కోరినదానినే స్వప్నమునఁగాంతురు. వారి స్వప్నములను వారునమ్ముచుందురు" అని చెల్లంగివర్తు చెప్పినటుల వీరిట్లు నిర్ణయించుటకు వీరికేమియధికారముఁగలదో? ఇట్టిసిద్ధాంతము లక్రిమములు. నే నీసందర్భమున సవినయముగ నా యసమ్మతిని తీవ్రముగఁ బ్రికటించుట నా విధియని తలంచుచున్నాను."

"These foregone conclusions are doing damage to its antiquity. To borrow Chellangworth's lan-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

guage "They dream what they desire and believe their own dreams."— "What right has he to express or feel likings"—"I feel bound to lodge my humble but Emphatic protest on this present occasion."

అని జస్టిస్ టిలాంగు (Mr. Justice Telang) పండితుఁడును పాశ్చాత్య విద్వాంసులయొక్కయు జరిత్రకారులయొక్కయు సిద్ధాంతములను విమర్శించి చెప్పినవాక్యములు సత్యములని తోఁపకమానవు.

వేదముల ప్రశంస రామాయణమునందును, భారతమునందును జేయఁబడియున్నది. భారతీయులు మహాభారతయుద్ధకాలము రామాయణ కథాకాలమునకంటె నర్వాచీనమైయుండినటులఁ జెప్పుచుండిరి. మహాభారతయుద్ధము జరిగినదనుట నిర్వివాదాంశము. భారతదేశ చరిత్రాంశములును భారతయుద్ధకాలమునుండియు, నాతరువాతఁ బ్రవేశమైన యిక్కలియుగాదినుండియుఁ జేర్కొనఁబడుచున్నవి. భారతయుద్ధకాలము ప్రాచీన భారతదేశ చరిత్రాంశములఁ గనుఁగొనుటకుఁగూడ నొక యాధారముగఁ గానిపించుచున్నది.

భారతయుద్ధ కాలనిర్ణయము.

భారతయుద్ధకాలమును గుఱించిన సిద్ధాంతములు—వాని విమర్శనములు.

మహాభారతయుద్ధకాలమును క్రీ. పూ. 20 వ శతాబ్దమునుండి మొదటి శతాబ్దమువఱకు నడుమనుండు సంవత్సరము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లలోఁ గొందఱు ప్రాశ్చ పాశ్చాత్యవిద్వాంసులు వారి వారి యిష్టమువచ్చినరీతిని సిద్ధాంతముల నల్లియుండిరి. మాసిడోనియా దేశపురాజగు అలెగ్జాండరుచక్రవర్తి (అలకసుందర చక్రివర్తి) హిందూదేశముమీఁదికి దండయాత్రి సలిపినపుడు ప్రాచ్యదేశమును బరిపాలించుచున్నటుల గ్రీకు చరిత్రకారులచేఁ బేర్కొనఁబడిన సాంద్రకోటస్ లేక సాంద్రసిప్టస్ అను రాజు మౌర్యవంశీయుఁడగు చంద్రగుప్తుఁడై యుండుననియు, మౌర్య చంద్రగుప్తుని పరిపాలనము క్రీ. పూ. 327 సంవత్సరమునుండి ప్రారంభమయి యుండెననియుఁ. జంద్రగుప్తునకుఁ బూర్వము పరిపాలనమొనర్చిన నందుని పరిపాలనాప్రారంభకాలమునకును జంద్రగుప్తుని రాజ్యారంభకాలమునకును మధ్య 100 సంవత్సరముల వ్యవధియుండెననియు, నందుని పట్టాభిషేకమునకుఁ బూర్వము 1015, లేక 1050, లేక 1115 సంవత్సరముల క్రిందట కలియుగకాలము ప్రారంభమైయుండుననియు, మౌర్య వంశ్యుఁడగు చంద్రగుప్తుఁడు క్రీ. పూ. 322 సంవత్సరమున రాజ్యమును బాలించుచుండినటుల నేర్పరించుకొని పురాణములలోఁ జెప్పఁబడిన రాజవంశములయొక్కయు నా యా రాజ వంశములలోఁ బరిపాలన సల్పియుండినటులఁ జెప్పఁబడిన రాజుల యొక్కయుఁ గాలపరిమితులను ముందువెనుకలకుఁ ద్రోచియు గణితములువేసి యావిధి సిద్ధాంతములఁ గావించియుండినటులఁ దోఁచుచున్నది. పరీక్షితుని జన్మమును, యుధిష్ఠిర పట్టాభిషేకమును, మహాభారతయుద్ధమును గలియుగారంభమునకుఁ బూర్వము ముప్పదియేడు సంవత్సరములక్రిందట జరగియుండినటులఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

who had a son by a Sudra woman. He was known as Mahapadma or the famous Nanda, whose eight sons succeeded him. This Nanda family was brought to an end by the Indian Machiavelli, Kautilya or Chanakya. Chandra Gupta was placed on the throne of the Nandas by the King-maker, Chanakya. About this event Mr. V. A. Smith says:—

"Mahanandin, the last of the Dynasty, is said to have had by a Sudra or low caste woman, a son named Mahapadmanandin who usurped the throne, and so established the Nanda Family or Dynasty. This event may be dated in or about B. C. 372."

"The Greek or Roman historians........ ranking as contemporary witnesses throw a light on real history. When Alexander was stopped in his advance at the Hyphasis, in 326 B. C. he was informed.... ....that the King of the Prachi etc., ... was Xandrames or Agramis."

"The reference of this King is evidently to one of the Nandas. The date of the acession of Nanda is calculated from that of Chandra Gupta, Maurya, who ascended the throne in B. C. 322. The Nanda Dynasty according to Mr. Vincent Smith, lasted for 50 years, when it was replaced by the Maurya. So adding 50 to 322, the above figure 372 B.C. is arrived at by Mr. V. A. Smith as the date of the acession of Mahapadma Nanda. But all the Puranas are unanimous in stating that the Nine Nandas reigned for 100 years, and we have taken that in our calculations. The date of

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

acession of Mahapadma Nanda would, therefore, be 422 B. C. instead of 372 B. C."

This 422 B. C. is the starting point backwards and forwards in Puranic calculations.

Chandra Gupta, Maurya, displaced the Nanda Family. The nine Nandas reigned for 100 years. Before that, there was the Sisunaga Dynasty, and before which there was the Pradyota Dynasty, and before that the Brihadradhas. The following table shows the periods of the reigns of these dynasties:—

1. Chandra Gupta	322 B. C.
2. Nanda Dynasty	100 years.
3. Sisunagas	360 ,,
4. Pradyotas	152 (?) ,,
5. Barhadradhas from the time of Chaidyoparicharn	1000 ,,
Total....	1612
Deduct from Chaidya to Sahadeva.	171
Balance....	1441
adding	322
	1763 B.C.,

the year of the Great War.

The Mahabharata War took place when Sahadeva of Barhadradha Family was King. From Vasuchaidya Uparichara up to Sahadeva there was 13 Kings, namely (1) Vasuchaidya Uparichara, (2) Brihadradha, (3) Kusagra, (4) Vrishabha, (5) Punyavan or Pushpavan, (6) Punya or Pushpa, (7) Satya Dhrithi, (8) Dhanusha, (9) Sarva, (10) Sambhava, (11) Brihadradha,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(12) Jarasandha, (13) Sahadeva. After Sahadeva there were 19 or 32 Kings (or 22 according to Mr. Pargitor) upto Ripunjaya, the last. The Great War therefore took place, on the above assumption, one thousand four hundred and forty one years before the accession of Chandra Gupta in B. C. 322 or in other words that the Great War took place in or about 1763 B. C."

"పురాణములలో నందునినుండియే కాలపరిమితిని జేసియుండిరి. శిశునాగులలోఁ గట్టకడపటివాఁడు మహానందుఁడు. ఆతనికి శూద్రవనితయం దొకకుమారుఁడుండెను. ఆతనిపేరు మహాపద్మనందుఁడు. ఆతనికుమారు లెనమండ్రుగురు. వాని యనంతరము పరిపాలించిరి. ఈనందవంశము భారతీయ మెకివెల్లి (Machivelle) యని పేర్వడసిన కౌటిల్యుఁడను నామాంతరముంగల చాణక్యునిచే సంతమొందింపఁబడినది. ఈ విషయముంగూర్చి విన్సెంటు స్మిత్తు (Mr. Vincent Smith) గారిటులఁ జెప్పియుండిరి."

"ఈవంశమునఁ జిగుఱువాఁడగు మహానందునకు శూద్రవనిత లేక తక్కువజాతి వనితవలన మహాపద్మనందుఁడను కుమారుఁడు గలిగెను. ఆతఁడు సింహాసన మాక్రమించుకొని నందవంశమును స్థాపించెను. ఈ విషయము క్రీ.పూ. 372 సంవత్సరములోఁగాని యా ప్రాంతములోఁగాని జరిగియుండవచ్చును."

'సమకాలిక నిదర్శకులగు గ్రీకు రోమను చరిత్రకారులు నిజమయిన చారిత్రకవిషయములు విస్పష్టమొనర్చుచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

న్నారు. క్రీ. పూ. 326 సంవత్సరములో హైఫాసిస్ నదీ ప్రాంతముల ముందుకుజరుగనీకుండ నలెగ్జాండరున కడ్డువడి నపుడు ప్రాచ్యదేశపురాజు గ్జాండ్రేమ్సు (Xandrames) లేక అగ్రిమిస్ (Agramis) అనువాఁడై యుండెనని చెప్పఁబడియున్నది."

"ఈచెప్పఁబడిన రాజు సాక్షాత్తు నందులలో (నందరాజులలో) నొకఁడై యున్నాఁడు. క్రీ. పూ. 322 సంవత్సరమున సింహాసనాధిష్ఠుఁడైన మౌర్య చంద్రగుప్తుని కాలము నుండి నందుఁడు సింహాసనమెక్కిన కాలమువఱకు లెక్కించబడుచున్నది. విన్సెంటు స్మిత్తు పండితుని సిద్ధాంతము ననుసరించి నందునివంశ మేఁబదిసంవత్సరములు పరిపాలించియుండెనని వ్యక్తమగుచున్నది. అంతట రాజ్యము మౌర్యవంశజుల పరమయ్యెను. గనుక విన్సెంటు స్మిత్తు పండితుఁడు 322 సంవత్సరమున కేఁబదిని జేరిచి మహాపద్మనందుఁడు రాజ్యము నకువచ్చిన వత్సరము క్రీ. పూ. 372 సంవత్సరమని తేల్చి యున్నాఁడు. కాని పురాణములన్నియు నైకకంఠముగ నవనందులు 100 సంవత్సరములు రాజ్యమును బాలించినటులఁ జెప్పుచున్నవి. మేమును దాని ననుసరించియే లెక్కవేయు చున్నారము. కనుక మహాపద్మనందుఁడు సింహాసనాధిష్ఠితుడయినవత్సరము క్రీ. పూ. 372 సంవత్సరమునకు బదులు క్రీ. పూ. 422 సంవత్సరమునందె యైయుండును."

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పురాణములందుఁ జెప్పబడినప్రకారము పూర్వోత్తర కాలపరిమితి నిర్ధరించుటకుఁ గ్రీ. పూ. 422 సంవత్సరమే ప్రాదిపదికమై యున్నది."

మౌర్యవంశీయుఁడగు 'చంద్రగుప్తుఁడు' నందవంశమును దొలఁగించెను. నవనందులు 100 సంవత్సరములు పాలించిరి. అంతకుముందు శిశునాగవంశజులును, వారికిఁబూర్వము ప్రద్యోతన వంశజులును, వారికిముందు బార్హద్రథులును బరిపాలించిరి. వారలెంతెంతకాలము పరిపాలించినది యీక్రింది పదకమువలనఁ దెలియగలదు.

1. చంద్రగుప్తుని రాజ్యప్రారంభము. క్రీ. పూ. 322.	
2. నందవంశము	100 సంవత్సరములు
3. శిశునాగులు	360 ,,
4. ప్రద్యోతనులు	152(?) ,,
5. చైద్యోపరిచరుని దగ్గరనుండి బార్హద్రథులు.	1000 ,,
మొత్తం	1612 ,,
చైద్యునిదగ్గరనుండి సహదేవునివఱకు మధ్యగలకాలము తీసివేత.	171 ,,
గాక నిల్వ	1441 ,,
చేర్చవలసినది	322 ,,
మొత్తము	1763 క్రీ. పూ.

భారతయుద్ధకాలము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బార్హ్రద్రథ వంశీయుఁడగు సహదేవుఁడు పరిపాలించు కాలమున మహాభారతయుద్ధము జరగియుండెను. వసుచైద్యోపరిచరునిదగ్గరనుంచి సహదేవునివఱకుఁ బదమూఁడురు రాజులు పాలించియుండిరి. వారు (1) వసుచైద్యోపరిచరుఁడు, (2) బృహద్రథుఁడు, (3) కుశాగ్రుఁడు, (4) వృషభుఁడు, (5) పుణ్యవానుఁడు లేక పుష్పవానుఁడు, (6) పుణ్యుఁడు లేక పుష్యుఁడు, (7) సత్యధృతుఁడు, (8) ధనుషుఁడు, (9) సత్వుఁడు, (10) సంభవుఁడు, (11) బృహద్రథుఁడు, (12) జరాసంధుఁడు, (13) సహదేవుఁడు. సహదేవుని యనంతర మావంశమునఁ జివఱవాఁడగు రిపుంజయుని పర్యంతము 19 లేక 32 రాజులు (పర్గిటరుమతము ననుసరించి 22 రాజులు) పాలించియుండిరి. పైఁజెప్పఁబడిన ప్రకారము క్రీ. పూ. 322 సంవత్సరమునఁ జంద్రగుప్తుఁడు రాజ్యమునకు రాకపూర్వము 1441 సంవత్సరముల క్రిందట మహాభారతయుద్ధము జరగియుండెను. అనఁగా క్రీ. పూ. 1763 సంవత్సరములోఁగాని యాప్రాంతములఁగాని మహాభారతయుద్ధము జరగియుండెను.”

శ్రీ శచంద్రవిద్యార్ణవుఁ డీవిధముగఁ దొలుత సిద్ధాంతము జేసియుండియుఁ బిమ్మట మహాభారత యుద్ధకాలము క్రీ. పూ. 1922 సంవత్సరములో జరగియుండెనని మఱియొక సిద్ధాంతమును జేసియుండెను. ఈ రెండవసిద్ధాంతము చేయు పట్టున నీవిధముగఁ జెప్పియుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"It may be noted here that though the Vishnu Purana repeats the traditional verse that 1050 years was the interval between the inauguration of Nanda, and the birth of Parikshit; yet the totals given by it are approximately, the same as those given by the Matsya Purana. It says the Barhadradhas reigned for 1000 years from Somadi (our figure is 920 years from Somadi to Ripunjaya.) It then gives the reign of Pradyotas as 138 years which coincides with our figure. The Sisunagas reigned for 362 years according to the Vishnu Purana. Thus the total of these figures is 1500 (1000 plus 138 plus 362) years. This would give the year of the Mahabharata War as 1922 B. C. Thus whether we take 1922 B. C. of the Vishnu Purana or 1763 B. C. according to one calculation or 1810 B. C. according to Mr. Pargiter, we can fairly say that the figure 1477 B.C. given in the dictum of the above verse, is untenable. Therefore we repeat that for the present, we take 1922 B. C. as the year of the Great War."

"పరీక్షితుని జన్మమునకును నందుని పట్టాభిషేకమునకును నడుమనుండు కాలము 1050 సంవత్సరములని విష్ణుపురాణమునందొక శ్లోకము చెప్పుచున్నను, నందుఁజెప్పఁబడిన పరిపాలనావత్సరముల మొత్తము మత్స్యపురాణములోఁ జెప్పబడిన మొత్తమునకుఁ గొంచెమించుమించుగ సరిపోవుచున్నదని యిచ్చట మనము గుఱుతింపవలసియుండును. సోమాదికాలమునుండి బార్హద్రథులు 1000సంవత్సరములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిపాలించియుండిరి. (సోమాదినుండి రిపుంజయునివఱకుఁ బరిపాలనావత్సరములు మా లెక్కప్రకారము 920 అయి వున్నవి.) ప్రద్యోతవంశజుల పరిపాలనము 138సంవత్సరములని చెప్పఁబడినది. అయ్యది మాలెక్కకు సరిపోవుచున్నది. విష్ణుపురాణములోఁ జెప్పఁబడినప్రకారము శిశునాగ వంశ్యులు 362 సంవత్సరములు రాజ్యమును బాలించియుండిరి. కనుక వీనిమొత్తము 1500 (1000 + 138 + 362)సంవత్సరము లగుచున్నవి. ఈలెక్క మహాభారతయుద్ధము క్రీ. పూ. 1922 సంవత్సరమున జరగియుండినటులఁ జెప్పుచున్నది. విష్ణుపురాణము ననుసరించి భారతయుద్ధకాలము క్రీ. పూ. 1922 సంవత్సరమనిగాని, మఱియొక గణితముం బట్టి క్రీ. పూ. 1763 సంవత్సరమనిగాని, పర్గిటరు పండితుఁడు చెప్పియుండినటులఁ క్రీ. పూ. 1810 సంవత్సరమనిగాని యెంచినను పై శ్లోకమువలన విదితమగు క్రీ. పూ. 1477 సంవత్సర మనువాదముమాత్రము నిలువనేరదని స్పష్టముగఁ జెప్పఁదగియున్నది. కాఁబట్టి మహాభారతయుద్ధము క్రీ. పూ. 1922 సంవత్సరమున జరిగియుండినట్లు తాత్కాలికముగ సిద్ధాంత పఱుచుచున్నారము.

వీర లెవ్విధముగ లెక్కలువేసి గుణించినను గ్రీకులచేఁ బేర్కొనఁబడిన 'సాంద్రకోటస్' 'సాంద్రసిప్టస్' (Sandracottus Sandracyptus) అను నతఁడు మౌర్యవంశ్యుఁడగు చంద్రగుప్తుఁడని సిద్ధాంతపఱచుకొని భారతయుద్ధకాల నిర్ణయమునకుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గడచిఁగినటుల స్పష్టమగుచున్నది. వీరాధారముగఁ దీసికొనిన విష్ణుపురాణములోని శ్లోకము

"యావజ్జన్మ పరీక్షిత్తు తావన్నందాభిషేచనమ్ ।
ఏకమేవసహస్రంతు జ్ఞేయం పంచాశదుత్తరమ్॥"

అనునదిగానే యుండుననిదోఁచుచున్నది. ఈశ్లోకముయొక్క యదార్థరూపమును కనుఁగొనఁ బ్రయత్నము సేయకున్నను మత్స్యపురాణమునందలి వచనములనుబట్టి మహాపద్మనందుని పట్టాభిషేక కాలమునకును పరీక్షితుని జననకాలమునకును నడుమనుండు కాలవ్యవధి 1500సంవత్సరములై యుండుననియే యంగీకరించి విష్ణుపురాణములోని పాఠాంతరమును ద్రోసివైచి యుండిరి. గ్రీకులచేఁ జెప్పఁబడిన 'సాండ్రకోట్టసు', సాండ్రసిప్టసు' అనునతఁడు మౌర్యవంశీయుఁడగు చంద్రగుప్తుఁడవునా, కాదా, కానిచో నేచంద్రగుప్తుఁడై యుండునను విషయములు గూడఁ జర్చనీయాంశములుగఁ గన్పట్టుచున్నవి.

కల్హణపండితుని సిద్ధాంతము.

ఈసిద్ధాంతము లిట్లుండ వరాహమిహిరాచార్యునిచేఁ జెప్పఁబడిన

"శ్లో॥ ఆసన్ మఖాసుమునయః
శాసతిపృథ్వీం యుధిష్ఠిరేనృపతౌ ।
షడ్ద్వికపంచద్వియుతః
శకకాల స్తస్యరాజ్ఞస్య॥"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనుశ్లోకము నాధారముజేసికొని శకకాలమునకును యుధిష్ఠిరునకును మధ్యగనుండు కాలవ్యవధి 2526 సంవత్సరములని చెప్పఁబడియుండుటచే, మహాభారతయుద్ధము క్రీ. పూ. 2448 (2526-78) సంవత్సరమున జరగియుండినటుల మఱియొక సిద్ధాంతమును గల్హణపండితుఁడు సూచించియుండెను. అందుదహరింపఁబడిన శకకాలము క్రీ. శ. 78 సంవత్సరమునఁ బ్రారంభమయిన శాలివాహన శకకాలమున కంటఁగట్టియే యట్లుసూచించిరని ద్యోతమగుచున్నది. కురుపాండవులు కలియుగము 653 సంవత్సరములు గతించినతరువాత నుండినటులీ క్రింది శ్లోకమును గల్హణపండితుఁడు చెప్పియుండెను.

"శ్లో॥ శతేషుషట్సు సార్థేషు త్ర్యధికేషుచ భూతలే।
కలేర్గతేషువర్షాణా మభూవన్ కురుపాండవాః॥$

పురాణములు మున్నగు ప్రాచీనహైందవ వాఙ్మయము సప్తర్షులు మఘానక్షత్రములో 75 సంవత్సరములుండినపిదప గలియుగము ప్రవేశమై యుండెననియుఁ గలియుగ ప్రవేశమయిన 25 సంవత్సరములతరువాత ఆశ్లేషానక్షత్రమునఁ బ్రవేశించిరనియు, నాకాలమున యుధిష్ఠిరుఁడు స్వర్గారూఢుడయ్యెననియు, నపుడే యుధిష్ఠిరుని జ్ఞాపకార్థము లోకమున లౌకికాబ్దమేర్పాటుకాఁబడియుండెనియుఁజెప్పుచుండ, అనఁగా క్రీ.పూ. (3102–25) =3077 సంవత్సరమున యుధిష్ఠిరుఁడు స్వర్గారూఢుఁడయ్యెననియు, నదియె లౌకికాబ్దము ప్రారంభమనియుఁ జెప్పుచుండ, వానినిబట్టి కురుపాండవులకు జరిగిన మహాభారతయుద్ధము

$ Raja Tarangini- I Tarangam- 5I verse.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కలియుగప్రవేశమునకుఁ బూర్వము జరగియుండినటులఁ గానిపించుచుండ, కల్హణపండితుఁ డావిషయములను గమనించకనే వరాహమిహిరునిశ్లోకమునఁ బ్రస్థావించఁబడిన శకకాలము శాలివాహన శకకాలమను భ్రమప్రమాదమునకులోనయి యుధిష్ఠిరుఁడు కలియుగప్రవేశమయినపిమ్మట 653 సంవత్సరమునవఱకుండెనని సూచించియుండినటులఁ దోఁచుచున్నది. వరాహమిహిరునిచేఁ బేర్కొనఁబడిన శకకాలము శాలివాహన శకకాల పశంసయని కల్హణపండితుఁ డూహించుటయే నిట్టివిపరీత సిద్ధాంత ముపపాదింపఁబడుటకు హేతువయియుండెను.

తిబాటు, సుధాకరద్వివేది పండితుల సిద్ధాంతములు.

మహామహోపాధ్యాయ సుధాకరద్వివేది, డాక్టరు. జి. తిబాటు (Dr. G. Tibaut) మున్నగు పండితులుగూడఁ గల్హణపండితుని త్రోవనేత్రొక్కి భారతయుద్ధకాల నిర్ణయము గావించియుండిరి. వరాహమిహిరునిచేఁ జెప్పఁబడిన "ఆసన్మఘా సుమునయః....." అను శ్లోకమునందును, బృహత్సంహితయందును బేర్కొనఁబడిన శకకాలము శాలివాహనశకకాల ప్రశంసయా, లేక మఱియొక శకకాలప్రశంసయా, మఱియొకశకకాల ప్రశంసయైనచో నయ్యది యేశకప్రశంస, యను విషయనిర్ధారణ మొనర్పవలసియుండును. ఇప్పట్టున వరాహమిహిరుని కాలమును, నాతనికాలమునం దేయేశకములు పేర్కొనఁబడుచుండినదియు యోజింపవలసిన యంశములుగాఁ గన్పట్టుచున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోపాలయ్యరుగారి సిద్ధాంతము.

ప్రాచీన హిందూదేశచారిత్రికకాలనిర్ణయము (Chronology of Ancient India) ను రచించిన శ్రీయుత వి. గోపాలయ్యరుగారు భారతయుద్ధము క్రీ. పూ. 1193 సంవత్సర ప్రాంతమున జరిగియుండునని చెప్పియుండెను. వారాకాల నిర్ణయ సిద్ధాంతమునకుఁ గల్హణపండితుని రాజతరంగిణియందు యుధిష్ఠిరునకును శకకాలమునకును—నడుమంగల కాలవ్యవధిని దెలియఁజేయుచు వరాహమిహిరునిచేఁ జెప్పఁబడిన

"శ్లో॥ ఆసన్ మఖాసుమునయః శాసతిపృథ్వీంయుధిష్ఠిరేనృపతౌ।
షట్ ద్వికపంచద్వియుతః శకకాల స్తస్యరాజ్ఞస్య॥ [1]

అను శ్లోకమునాధారముగాఁ దీసికొని యపార్థమును గల్పన చేసి వారిష్టమువచ్చినట్లు సవరణ లొనర్చియుండిరి. ఈ శ్లోకమునకు హైందవ పాశ్చాత్యపండితులెల్లఋను,

"యుధిష్ఠిరమహారాజు భూమిఁ బరిపాలించునపుడు సప్తర్షిమండలము మఖానక్షత్రమునందుండెను. ఆతని పరిపాలనా కాలమునకును—శకకాలమునకును — మధ్యగల కాలవ్యవధి 2526 సంవత్సరములు" అని యర్థముఁ జెప్పుచుండిరి.

యుధిష్ఠిరుని రాజ్యకాలమునకుఁ దరువాత 2526 సంవత్సరములకు శకకాల మేర్పడియుండెనని యా శ్లోకము ధృవపఱుచుచున్నది. ఇందుఁజెప్పఁబడినయుధిష్ఠిరుడు భారతయుద్ధమునాఁటి పాండవులం దగ్రేసరుఁడని చెప్పుచున్నారు.

---

1 Raja Tarangini- I- 56.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ శ్లోకమునం దుదాహరింపఁబడిన శకకాలము శాలివాహన శకకాలమని కొందఱును, విక్రమార్క శకకాలమై యుండునని కొందఱును జెప్పుచుండిరి. కొందరయ్యవి రెండును గాదనుచుండిరి. శాలివాహన శకకాలమని యెంచినచో యుధిష్ఠిర రాజ్యపాలనము (2526–78) క్రీ. పూ. 2448 సంవత్సరమును, విక్రమార్క శకకాలమని యెంచినచో క్రీ. పూ 2583 (2526 + 57) సంవత్సరమును గావలసియుండును. అయ్యది గోపాలయ్యరుగారు చేయఁదలఁచుకొనిన సిద్ధాంతమున కతిరిక్తముగఁ గనుపట్టుచున్నది. అందుఁ దప్పుపడిన దనిరి. నాలవ పాదమునందొకమాత్ర తక్కువనిరి. కల్హాణపండితుఁడు పొరపడి యొక మాత్ర తక్కువవైచెనఁట! తమ సిద్ధాంతమున కెట్టుపకరించునాయని యోజించి ''శకకాల' యనుదానిని 'శాక్యకాల' యని సవరించిరి. 'శాక్యకాల'మన 'శాక్యముని' (గౌతమబుద్ధుఁడు) క్రీ. పూ. 543 సంవత్సరమున నిర్యాణముఁ జెందినటుల వాకొనిరి. 'శాక్యకాల'మని సవరణచేసినను దాము చేయఁదలఁచిన సిద్ధాంతమునకింకను బ్రతిబంధకముగనే తోఁచెను. ఏలన యుధిష్ఠిరునికాలము క్రీ. పూ. 3067 (2526 + 543) సంవత్సరమునకు పోవుచున్నది. కానిండు! అట్టులుంచినను గొంచెము యదార్థమునకుఁ దగ్గఱగానే యుండియుండును. కాని వారియుద్దేశ మొకసంవత్సరమున జరగియుండునని సిద్ధాంతము సేయఁదలఁచినటులఁ జూపట్టెడిని. వారనుకొనినట్లు భారత యుద్ధము క్రీ. పూ. పన్నెండవ శతాబ్దమునకెట్లు సరిపోల్పనగునాయని యోచించిరి. మూఁడవపాదమునఁ జెప్పఁబడిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వత్సరసంకేతమున కపార్థము గల్పించిరి. "షట్ ద్వికపంచద్వి యుత"యనువానికి 25 × 26 అని అర్థముచేసి 650 అనిరి. ఆ మొత్తమునకు శాక్యముని నిర్యాణవత్సరమగు 543ను గలిపి 1193 (650 + 543)జేసి భారతయుద్ధకాలము క్రీ. పూ. 1193 సంవత్సరమయియుండెననిరి. భారతయుద్ధానంతరము 16 సంవత్సరములకుఁ గలియుగప్రవేశమనిరి. కలియుగ ప్రవేశకాలము క్రీ. పూ. 1177 (1193_16) సంవత్సరమనిరి.

వరాహమిహిరునిచేఁ బ్రస్తావించఁబడిన శకకాలమే శక ప్రశంసయనున దటుండనిచ్చి, గోపాలయ్యరుగారి సవరణయు, వ్యాఖ్యానమును, ఎంతవఱకు సమంజసములో కనుగొందము. ఆ శ్లోకమునందలి శకకాలప్రశంస శాలివాహన శకకాలప్రశంస కాదని మఱియొక శకకాలప్రశంస యయ్యుండెననియు వారి యభిప్రాయమైనటుల స్పష్టము. కల్హణపండితునిచేఁ గోడీకరింపఁబడిన శ్లోకముయొక్క నాలవపాదమున నొకమాత్ర తక్కువని 'శకకాల' యనుదానిని 'శాక్యకాల'యని సవరణచేయుట యొకవిషయము, ఒకవృత్తముయొక్క అంతమందుండు లఘువు గురువునకు సమమనుసంగతిని గమనించకను, దామునేయు సవరణచే నొకమాత్ర యెక్కువగుననియైనను యోజించకను మన అయ్యరుగారు తన సిద్ధాంతమున కనుకూలముగ గనుపించునట్లు సవరణచేయుట యావశ్యకమని తలంచి 'శాక్యకాల' మనుటకుంగల కారణముల గనుబఱచకనే సవరణ గావించియుండిరేగాని యా శ్లోకము ఛందోబద్ధమనుట వారికిఁదోఁపకుండుటఁ గడు విచారకరము. ఆ శ్లోకముంజెప్పిన వారియుద్దేశమును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'శకకాల'మనియే కాన్పించుచున్నది. కల్హాణపండితునకుఁ బూర్వ మీశ్లోకమును సిద్ధాంతవేత్తలెందఱో యుదహరించియుండిరి. అయ్యరుగారు సూచించినటుల నిజముగ నాశ్లోకము లక్ష్యలక్షణములకుఁ దత్సంప్రదాయములకు భిన్నముగా నుండియే యుండినఁ బేరెన్నికఁగాంచిన కవిశ్రేష్ఠులగు వరాహమిహిరుఁడద్దాని గ్రహింపఁజాలకుండెనందమా ? కల్హణాది పండితులద్దాని గనుఁగొనఁజాలకుండి రందమా? శాస్త్రీయవిమర్శ (Scientific Criticism)శక్తి వారికిలేదని యనవచ్చునా? క్రీ. పూ. పన్నెండవ శతాబ్దకాలమునకు భారతయుద్ధకాలమును గొంపోవలెనను అయ్యరుగారి నిశ్చితాభిప్రాయమును గనుఁగొనఁజాలకుండిరనవచ్చునా? ఈ శ్లోకము లక్ష్యలక్షణ సమన్వితముగ నుండెననియు నందుఁ దప్పేమియుఁ గాన్పింపదనియుఁ బలువురు పండితులు చెప్పియుండిరి- చెప్పుచుండిరి.

మఱియు 'షట్ ద్వికపంచ ద్వియుత' అను దానికి 25 × 26 అని అర్థముసేయుట మఱియొక విషయము. అట్లేల గణితము సేయవలసియుండునో అయ్యరుగారు కారణముల నేమియుఁ జూపియుండలేదు. 'ఆఱు, రెండు, అయిదు, రెండు' అను నాలుగంకెలుగలిసి 15 (6 + 2 + 5 + 2) అనియేలఁ జెప్పఁగూడదు? లేక ఆనాలుగంకెల నొకదానితో నొకటి గుణించిన వచ్చెడులబ్ధము 120 (6 × 2 × 5 × 2) అనియేలఁజెప్పరాదు? లేక 1512 (6 × 252) అనియో, గాక 1250 (625 × 2)అనియో యేలఁజెప్పఁగూడదు. ఒకవిధముగ యోచించినచో నాయంకెలుకలిసిన మొత్తమనికాని యొకటితోనొకటి గుణించఁగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చెడు లబ్ధమనిగాని యర్థముఁజెప్పినఁ జెప్పవచ్చునేమోకాని 26 ను 25 చే గుణించిన వచ్చెడు మొత్తమని చెప్పుటకేమియు నాధారములు గాన్పింపవు. హిందువులగణితశాస్త్రనియమముల ననుసరించి యంకెల మొత్తములను జెప్పనపుడు కుడినుండి యెడమవైపునకు లెక్కించుకొనవలయునను బద్ధతి ననుసరించి యాశ్లోకమునఁ జెప్పఁబడిన 'షట్ద్వికపంచద్వి' యను వాక్యము 2526 సంఖ్యను జెప్పుటకయియే యైయుండెనని స్పష్టీకరించి చెప్పదగియుండునేగాని గోపాలయ్యరుగారు సూచించినట్లు 26 ను 25 చే గుణించిన వచ్చుసంఖ్య యనుభావముతో మాత్రము చెప్పఁబడి యుండలేదని స్పష్టముగఁ జెప్పఁదగియున్నది. అందలి భాషాసౌలభ్యముంబట్టి 2526 అనుటకంటె వేఱువిధముగ నర్థముజెప్పుట కవకాశములేదు. కలియుగము క్రీ. పూ. 3102 సంవత్సరమున బ్రారంభమయినదనియు, బ్రస్తావనశ్లోకములోని సంఖ్య 2526 సంఖ్యయనియుఁ గల్హణపండితుని యభిప్రాయమైనటుల గోపాలయ్యరుగారే యొప్పుకొనియుండిరి. ఈసందర్భములఁబట్టియే కలియుగకాలముంగాని, భారతయుద్ధకాలముం గాని క్రీ. పూ. పన్నెండవ శతాబ్దమునం దయియుండినటులఁ దాము చేయఁదలచుకొనిన సిద్ధాంతమున కననుకూలముగనున్నందున గోపాలయ్యరుగారు శ్లోకపాదము తప్పని సవరణగావించి సంఖ్యార్థసూచకవాక్యమున కపార్థములు గల్పించియుండిరని చెప్పవలసివచ్చుచున్నది.

గోపాలయ్యరుగారు కల్హణపండితునిచే రాజతరంగిణియం దుదాహరింపఁబడిన శ్లోకము ననుసరించియేగాక సిద్ధాంత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేత్తలగు వరాహమిహిరాదులచే సూచింపఁబడిన అయనగతులు మున్నగు వానింగూర్చి భారతమునఁ జెప్పబడియుండు గ్రహ గతులు మున్నగువానిం గూర్చియుఁ జర్చించియుండిరి. వీరే గాక భారతయుద్ధకాల నిర్ణయము గావింపఁగడంగిన పెక్కురు పాశ్చాత్య విద్వాంసులు గర్గ, పరాశరులకాలనిర్ణయము భారత యుద్ధకాల నిర్ణయమునకుఁ దోడ్పడుననియుఁ, బారాశర్యాది సిద్ధాంతవేత్తలు వారి వారి సిద్ధాంతగ్రంథములయందు సూచించిన గ్రహగతులు, అయనగతులు మొదలగువానిఁ జర్చించి యుండిరి. భారతీయుల వాఙ్మయమునందును, శాసనాదుల యందును, జేర్పఁబడిన శకకాలములను గుఱించియుఁ జర్చించి యుండిరి. వీనివిషయమై వారుచేసిన విమర్శలు, సిద్ధాంతములు ఎంతవఱ కంగీకరింపవలసియుండునో మనము తెలిసికొనవలసి యుండును. హైందవుల సిద్ధాంతగ్రంథములు మున్నగునవి వెవ్వేఱుకాలములయందు రచింపఁబడియుండెను. అందుఁ గాలనిర్ణయములు గావించుకొనుటకుఁ గొన్ని శకములు, గ్రహ గతులు అయనగతులు ఇంకను బెక్కుతార్కాణలు సూచింపఁ బడియున్నవి. చరిత్రపరిశోధకు లాయాశకములను వారివారి స్వేచ్ఛననుసరించి యూహించి కాలనిర్ణయమునకు గడంగినట్లు తోఁచుచున్నది. ఇట్లొక శకమున కింకొక శక మంటగట్టుటచే నాయాగ్రంథములయందుఁ జెప్పఁబడినటులఁ గాలనిర్ణయమును గావించుకొనఁజాలకను, ఆ విధముగ వీరికిఁదోఁచు కాలనిర్ణయ ములు వారిచేఁజెప్పఁబడిన చరిత్రాంశములకు సరిపోమిచేఁ బ్రాచీన హైందవ చరిత్రకారుల కాలనిర్ణయములు సంధిగ్ధము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లుగ నుండెననియుఁ జరిత్రాంశములకు విరుద్ధములనియుఁ దేలికగాఁ ద్రోసివేయుచు వారి వారి యిష్టము ననుసరించి సిద్ధాంత ప్రతిపాదనలకుఁ గడంగినట్లు జూపట్టెడిని. అట్టి సిద్ధాంతప్రతిపాదనలలో నొకరికొకరు తీసిపోవుటలేదు. ప్రాచీన హైందవ చరిత్రకారుల సిద్ధాంతముల యాథార్థ్యమును గనుఁగొను ప్రయత్నములు పూర్తిగాఁ గావింపఁబడియుండలేదు. కొందఱు ప్రయత్నములఁ గావించి యీ నూతన విపరీతసిద్ధాంతములఁ బ్రతిఘటించుచు వచ్చియుండిరి కాని యీ ప్రతిఘటింపుల లెక్కఁగొనరైరి. భరతఖండమునఁ గలియుగాదినుండియుఁ, గలియుగాబ్దములు, యుధిష్ఠిరశకము, లౌకికాబ్దములు, శకకాలము, శకనృపకాలము, శకభూపకాలము, శకారికాలము, హర్షశకము, విక్రమార్కశకము, శాలివాహనశకము మున్నగు శకములఁ బెక్కంటినిఁ బ్రాచీనార్వాచీన హైందవులు తమ వాఙ్మయమునందును, శాసనాదులయందును, బేర్కొనియుండిరి. భరతఖండమునందలి వెవ్వేఱు దేశములయందు వెవ్వేఱు శకవత్సరములను బేర్కొనియుండినట్లు జూపట్టుచున్నది. ఏ యే శకములే యే వత్సరమునఁ బ్రారంభమయినదియు, నే యే కాలములయం దే యే శకవత్సరము లుపయోగింపఁబడి యుండినదియు మనము తెలిసికొనఁగలిగినచో భారతదేశ యథార్థచరిత్రకాల నిర్ణయము కరతలామలకమగును. అట్లు పెక్కుశకముల కాల నిర్ణయముఁ గావించి ప్రాచీనహైందవ వాఙ్మయమునంగల వ్రాఁతలను సమన్వయమొనర్చినచోఁ బాశ్చాత్య విద్వాంసులు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రసాదించిన వితండవాదములు, విపరీతసిద్ధాంతములు, పశ్చిమ మార్గముం బట్టుననుటకు సందియము లేదు.

హైందవ వాఙ్మయమునుబట్టియు, సాంప్రదాయములను బట్టియు భారతయుద్ధకాలము క్రీ. పూ. 3139_40 సంవత్సర మనియుఁ గలియుగప్రవేశకాలము క్రీ. పూ. 3102 సంవత్సరమని యుఁ దెలియుచున్నది. యుధిష్ఠిరశకము భారతయుద్ధానంతరము యుధిష్ఠిరుని పట్టాభిషేకముతోనే ప్రారంభమయినటులఁ జెప్పఁ బడియున్నది. యుధిష్ఠిరుని రాజ్యాంతమునుండి యుధిష్ఠిరశక మారంభమయినట్లు కొందఱభిప్రాయులై యుండెనని చెప్ప నగును.

లౌకికాబ్దము లేక సప్తర్షియుగము.

లౌకికాబ్దమునే సప్తర్షిశకమనియు, సప్తర్షియుగమనియు, లోకకాలమనియుఁ జెప్పెదరు. జ్యోతిశ్చక్రకాలయమునంగల సప్తర్షిమండల చలనమునుబట్టి ప్రాచీనహైందవ సిద్ధాంతు లీశక కాలము నేర్పాటుఁగావించినటులఁ దెలియుచున్నది. కాశ్మీర దేశప్రాంతమున నీశకమును సాంప్రదాయముగ వాడుచుండిరి. రాజతరంగిణ్యాదిగ్రంథములం దీశకప్రశంస చేయఁబడియుం డెను. సప్తర్షిమండల మొకనక్షత్రమునుండి మఱియొకనక్షత్రము నకుఁబోవుట కొకశతాబ్దకాలము అనఁగా 100 సంవత్సరముల కాలముపట్టునని చెప్పఁబడియున్నది. అద్దానినే కాలగణితము నకుఁ బ్రధానముగ దీసికొని ప్రాచీనహైందవ గ్రంథకర్తలు కాల నిర్ణయములఁ జేసియుండిరి. యుధిష్ఠిరుని రాజ్యకాలమునం దీస

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

_ప్తర్షిమండలము మఘానక్షత్రమందుండినటులఁ జెప్పఁబడియుండెను. కలియుగప్రవేశమై 25 సంవత్సరములు జరగినపిమ్మట ఆశ్లేషానక్షత్రమునఁ బ్రవేశించినట్లును, ఆకాలమున యుధిష్ఠిరుఁడు స్వర్గారోహణుఁడైనట్టును, యుధిష్ఠిరునిజ్ఞాపకార్థము లౌకికాబ్దమేర్పాటుకాఁబడినట్టును జెప్పఁబడియున్నది. ఈ శకాబ్దములనే యుధిష్ఠిరశకాబ్దములుగఁ గొందఱెంచినట్లును గన్పట్టుచున్నది. కలియుగరాజ వృత్తాంతమున—

"శ్లో॥ పంచవింశతి వర్షేషు
ప్రయాతేషుకలౌయుగే ।
యుధిష్ఠిర జ్ఞాపనార్థం
లౌకికోఽబ్దః ప్రవర్తితః॥[1]

యని చెప్పఁబడియున్నది. మఱియు మత్స్యపురాణ భాషాంతరీకరణమున కనుబంధములు రచించిన శ్రీ శచంద్ర విద్యార్ణవులు

"శ్లో॥ కలేర్గతైః సాయకనేత్రవర్షైః ।
సప్తర్షివర్యాస్త్రిదివం ప్రయాతాః।
లోకేహిసంవత్సర పత్రికాయాం।
సప్తర్షిమానం ప్రవదంతి సంతః॥"

యనియుఁ జెప్పియున్నారు.

ఈ లౌకికాబ్దము (సప్తర్షియుగము లేక సప్తర్షిశకము)ను గుఱించి పురాణము లన్నింటియందును దాదాపు నొకేరీతిగఁ

---

1 Kaliynga Raja Vruthantam- Chapter 3.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జెప్పఁబడియున్నది. కలియుగ రాజవృత్తాంతమునందుఁ నదేవిధముగఁజెప్పఁబడియున్నది. ఈ శకమునుగుఱించి చెప్పఁబడిన విషయములు ప్రాచీన భారతదేశ చరిత్రాంశముల దెలిసికొనుటకు దోడ్పడునుగాన నా విధానము నీక్రిందఁ గనఁబఱుపఁబడినది.

"శ్లో॥ సప్తవింశతిపర్యంతే కృత్స్నే నక్షత్రమండలే ।
సప్తర్షయస్తుతిష్ఠంతి పర్యాయేణ శతంశతమ్॥
సప్తర్షీణాం యుగంహ్యేతద్దివ్యయా సంఖ్యయాస్మృతమ్।
సమాదివ్యాః స్మృతాః సప్తదివ్యామాసాః షడేవహి॥
ఋక్షాదృక్షం శతేనాఽబ్దైర్యాతి చిత్రశిఖండినః ।
దివ్యః సప్తర్షికాలోఽయం క్రమాదేవం ప్రవర్తతే॥
సప్తర్షీణాంతుయౌ పూర్వౌ దృశ్యేతేహ్యుదితౌదివి ।
తయోస్తుమధ్యే నక్షత్రం దృశ్యతేయత్ సమంనిశి॥
తేనసప్తర్షయోయుక్తా స్తిష్ఠన్త్యబ్దశతం నృణామ్ ।
నక్షత్రాణామృషీణాంచ యోగస్యైతన్నిదర్శనమ్॥
యదాదేవర్షయః సప్తమఖాసువిచరింతిహి ।
తదాప్రవృత్తశ్చ కలిర్ద్వాదశాబ్దశతాత్మకః ॥
యస్మిన్ కృష్ణోదివం యాతస్తస్మిన్నేవహివత్సర ।
ప్రతిపన్నం కలియుగమితిప్రాహుః పురావిదః ॥
యావత్సభగవాన్ విష్ణుఃపస్పర్శేమాంవసుంధరామ్।
తావత్ పృథ్వీం పరాక్రాంతం సమర్థోనాఽభవత్కలిః॥
యదామఖాభ్యోయాస్యంతి పూర్వాషాఢాం మహర్షయః।
తతః ప్రభృత్యేవకలిర్వృద్ధిం యాస్యతి నిశ్చితమ్॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యదాయుధిష్ఠిరోరాజా శక్రప్రస్థే ప్రతిష్ఠితః ।
తదాసప్తర్షయః ప్రాపుర్మఘాః పితృహితేరతాః ॥
పంచసప్తతివర్షాణి ప్రాక్కలైః సప్తతేద్విజాః ।
మఘాస్వాసన్ మహారాజే శాసత్యుర్వీం యుధిష్ఠిరే ॥
పంచవింశతి వర్షేషు గతేష్వధకలాయుగే ।
సమాశ్రయిష్యన్త్యాశ్లేషాం మునయస్తేశతం సమాః॥
తస్మైవధర్మపుత్రోపి మహాప్రస్థాన మాస్థితః ।
భువంపరిభ్రమన్నంతే స్వర్గమారోక్ష్యతి ధ్రువమ్ ॥
తదైవలౌకికాబ్దేపి సప్తవింశ శతాత్మకః ।
ధర్మపుత్ర జ్ఞాపకార్థం లోకేతావత్ప్రవర్తితః॥
సప్తవింశాన్ధ్రనృపతేః కాలే భావ్యస్యతేపునః ।
ఆశ్లేషాంసమ్ప్రయాస్యంతి యుగస్యాంతేసురర్షయః॥
సప్తర్షయో మఘాయుక్తాః కాలేయాధిష్ఠిరేశతమ్ ।
శ్రవణేతేభవిష్యంతి కాలేనందస్య భూపతేః॥
చతుర్వింశేఽధనక్షత్రే భవిష్యంతి శతంసమాః ।
అన్ధ్రరాజ్యారంభకాలా దారభ్యైతేసురర్షయః ।
మహాపద్మాభిషేకస్తు యావజ్జన్మ పరిక్షితః ।
ఏకమేవ సహస్రంతు జ్ఞేయం పంచశతోత్తరమ్॥
అన్ధ్రరాజ్యోపక్రమాంతు యావన్నంధాభిషేచనమ్ ।
అన్తరంతచ్ఛతాన్యష్టౌ ప్రమాణజ్ఞైః సమాఃస్మృతాః ॥
యదాపునర్వసుం యాస్యన్త్యేతే సప్తర్షయఃపునః ।
తదా శ్రీగుప్తవంశ్యానాం రాష్ట్రం దైన్యంగమిష్యతి॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పూర్వాభాద్రాం యదా తేతు ప్రవేక్ష్యంతి పునర్ద్విజాః।
గుప్తేభ్యో మాగధం రాజ్యం తదాపాలాన్గమిష్యతి॥[1]

ఆశ్లోకములభావ మీావిధముగఁ జెప్పఁదగియున్నది-

1. నక్షత్రమండలమునఁగల యిఱువదియేఁడు నక్షత్రములను సప్తర్షులు (అనఁగా సప్తర్షిమండలము — దీనినే పాశ్చాత్య సిద్ధాంతులు—ఉర్సామేజర్ (Ursa Major) లేక గ్రేట్ బేర్ (The Great Bear) అని చెప్పెదరు) ఒక్కొక్క నక్షత్రమునందు శతవత్సరములపర్యంతము నిలుచుచుఁ జుట్టివచ్చుచున్నారు.

2. ఇదియే సప్తర్షియుగము. అయ్యది యేఁడు దివ్యవత్సరములు ఆఱు దివ్యమాసములసంఖ్య ప్రమాణముకలదిగ పరిగణింపఁబడుచున్నది.

(ఒక్కొక దివ్యవత్సరము లేక దేవవర్షము 360 మానవ వత్సరముల కాలమునకు సమానమగునని యిదివఱలో గనఁబఱిచియుంటిని. ఆ గణితమునుబట్టి సప్తర్షియుగ కాలము 2700($360 \times 7\frac{1}{2}$)మానవాబ్దములగుచున్నది)

3. ఒక్కొక్క నక్షత్రమునుండి సప్తర్షు లింకొకనక్షత్రమునకుఁ బోవుటకు శతవత్సరములుపట్టును. ఈరీతిగ సప్తర్షికాలము లెక్కింపఁబడుచున్నది.

4. ఈ సప్తర్షిమండలములోని పూర్వనక్షత్రములు రెంటిమధ్యను సరిగా యర్ధరాత్రమున నేనక్షత్రముండునో యానక్షత్రమున సప్తర్షులుండినట్లు లెంచవలయును.

1. Kaliyuga Raja Vrittantam, Bha, III Chap: III.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

5. ఆనక్షత్రమునందు సప్తర్షులు 100 మానవవత్సరము లుందురు. ఇదియే సప్తర్షి కాలమును లెక్కించుటకు నిదర్శనము.

6. ఈవిధముగ దేవర్షు లేడ్వురును మఖానక్షత్రమునఁ జరించునపుడు పన్నెండువేల దేవసంవత్సర ప్రమాణముగల కలియుగము ప్రారంభమగుచున్నది.

7. శ్రీకృష్ణభగవానుఁ డేవత్సరమున దివంగతుండయ్యెనో యప్పుడే కలియుగము ప్రారంభమైనట్లు ప్రాచీనపండితులు చెప్పుచున్నారు.

8. శ్రీవిష్ణుభగవానుఁడు పృథ్విని పాదములచే స్పృశించుచున్నంతకాలము ప్రపంచమునఁ గలిప్రవేశించుట కశక్తుఁడుగ నుండెను.

9. సప్తర్షులు మఖానక్షత్రమునువదలి పూర్వాషాఢకుఁ జేరినపుడు నిశ్చయముగ కలియుగ మభివృద్ధియగును. (కలిరాజ్యము వృద్ధియగుట నిశ్చయము.)

10. శక్రప్రస్థమున (ఇంద్రప్రస్థమున)! యుధిష్ఠిరుఁడు పట్టాభిషిక్తుఁడైనపుడు సప్తర్షులు పితృహితమగు మఖానక్షత్రమును బ్రాపుచేసికొని సంచరించుచుండిరి.

11. కలియుగప్రవేశమునకు 75 సంవత్సరముల పూర్వము సప్తర్షులు మఘానక్షత్రమునఁ బ్రవేశించిరి. సప్తర్షులు మఖయందుండినకాలమున యుధిష్ఠిరుఁడు రాజ్యమును బాలించెను.

(సప్తర్షులు క్రీ. పూ. 3177 (3102 + 75) సంవత్సరమున మఖానక్షత్రమునఁ బ్రవేశించినట్లు గన్పట్టుచున్నది.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

12. కలియుగములో 25 సంవత్సరములు గడచినపిదప సప్తర్షులాశ్లేషానక్షత్రముంజేరి 100 సంవత్సరము లుందురు.

(క్రీ. ము. 3077–(3102—25) సంవత్సరమున ఆశ్లేషానక్షత్రమునుజేరి క్రీ. పూ. 2977 సంవత్సరమువఱకచటనుందురు—దీనినిబట్టి సప్తర్షి మండలము వెనుకకు నడచుచుండినట్లు బోధితమగుచున్నది.

13. ధర్మజుఁడు (యుధిష్ఠిరుఁడు) భూప్రదక్షిణము గావించి సప్తర్షులు మఖానక్షత్రిమును విడిచి యాశ్లేషానక్షత్రముంజేరినకాలమునందే స్వర్గారోహణముఁ గావించెను. ఇది నిశ్చయము.

(యుధిష్ఠిరుఁడు స్వర్గారోహణము గావించుట-అనఁగా, స్వర్గస్థుఁడగుట క్రీ. పూ. 3077 సంవత్సరమగుచున్నది.)

14. అపుడు లోకమునందు ధర్మజుని (యుధిషిరుని) జ్ఞాపకార్థమిఱువదియేఁడువందల (2700) వత్సరముల కాలపరిమాణముఁగల లౌకికాబ్ద మేర్పాటుకాఁబడి తదాదిప్రచారములోనుండును.

(దీనింబట్టి లౌకికాబ్దప్రారంభకాలము క్రీ. పూ. 3077 వ సంవత్సరమైనటులఁ దెలియుచున్నది.)

15. దేవర్షులు నక్షత్రమండలము నొకమారు చుట్టి తిరిగి రెండవ మారు ఆశ్లేషానక్షత్రమున కాంధ్రవంశమునందలి యిఱువదియేఁడవ (27) యాంధ్రరాజు రాజ్యపాలనాకాలమునకు వచ్చి చేరెదరు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(దీనింబట్టి సప్తర్షులు తిరిగి రెండవమారు ఆశ్లేషానక్షత్రిమునకు క్రీ. పూ. 377 (3077_2700) సంవత్సరమునకు వచ్చెదరనియు నప్పు డిఱువదియేడవ (27) ఆంధ్రరాజు పరిపాలనాకాలమై యుండెననియు విదితమగుచున్నది.)

16. యుధిష్ఠిరుని కాలమునందు సప్తర్షులు మఖానక్షత్రమున 100 సంవత్సరములుండిరి. నందభూపతికాలమునందు సప్తర్షులు శ్రవణానక్షత్రిమునం దుండెదరు.

(ఈ సప్తర్షులు వెనుకకు నడచుచుండినట్లుజెప్పఁబడియుండుటచే మఖానక్షత్రిము మొదలు శ్రవణానక్షత్రిమువఱకు వెనుకకు లెక్కించిన 15 నక్షత్రములు దాఁటియుందురు. ఒక్కొక నక్షత్రమున నూ ఱేఁడులుందురని చెప్పఁబడియుండుటచే 1500 సంవత్సరముల పై కాలమగును. కనుక యుధిష్ఠిరుని కాలమునుండి నందభూపతి కాలమువఱకు 1500 సంవత్సరములు గడచియుండునని తేలుచున్నది_అనఁగా నందభూపతి క్రీ. పూ. 1577 (3077_1500) సంవత్సర ప్రాంతమున రాజ్యపాలనము జేయుచుండినటులఁ గన్పట్టుచున్నది.)

17. ఆంధ్రిరాజుల రాజ్యారంభ కాలమునుండి సప్తర్షు లిఱువది నాలుగవ నక్షత్రిమునుండి ప్రారంభింతురు.

(సప్తర్షి మండల చలనముంబట్టి మఖానక్షత్రము ప్రారంభము జేసికొని వెనుకకు లెక్కించిన నిఱువదినాలుగవ (24) నక్షత్రము చిత్తానక్షత్రమగును. ఆంధ్రిరాజుల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిపాలనా కాలమునందు సప్తర్షులు చిత్తానక్షత్రమునం దుండినట్లు గస్పట్టుచున్నది.

18. పరీక్షితుని జన్మకాలమునుండి మహాపద్మని పట్టాభిషేక కాలమువఱకును పదియైదునందల (1500) సంవత్సరముల కాలమని తెలిసికొనవలయును.

(పరీక్షితుఁడు యుధిష్ఠిరుని తమ్ముఁడగు నర్జునుని మనుమఁడు—అర్జునుని కుమారుఁ డభిమన్యుఁడు. అభిమన్యునికుమారుఁడా పరీక్షిత్తు. ఈ పరీక్షిత్తు మహాభారత యుద్ధకాలమునఁ దల్లిగర్భమునం దుండినట్లు దెలియుచున్నది. భారతయుద్ధానంతర మీతఁడు జన్మించినట్లు చెప్పఁబడియున్నది. మహాభారత యుద్ధకాలమును, బరీక్షిత్తు జన్మకాలమును నొకేసంవత్సరమందని చెప్పఁదగియున్నది. నందవంశమునకు మూలపురుషుఁడగు నంద భూపతియే మహాపద్ముఁడనియు, మహాపద్మనందుఁడనియుఁ బేర్కొనఁబడియుండెను.)

19. నందభూపతి పట్టాభిషేకకాలమునుండి యాంధ్రరాజుల రాజ్యప్రారంభ కాలమువఱకు నెన్మిదివందల (800)సంవత్సరములకాలము గడచెనని ప్రామాణికులు చెప్పియుండిరి.

20. సప్తర్షిమండలము తిరిగి పునర్వసు నక్షత్రమునకు వచ్చినపుడు శ్రీ గుప్తవంశీయుల రాజ్యము దీనగతిఁజెందును.

(సప్తర్షిమండలము రెండవమారు పునర్వసు నక్షత్రమునకు క్రీ. పూ. 177 సంవత్సరమున వచ్చి క్రీ. పూ. 77

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరమువఱ కుండును. ఈ మధ్యకాలములో గుప్త వంశీయుల రాజ్యము క్షీణించుటకుఁ బ్రారంభమగును.

21. సప్తర్షి మండలము మరలఁ బూర్వాభాద్ర నక్షత్రమునకు వచ్చినపుడు మగధరాజ్యము గుప్తవంశీయుల పాలనము నుండి 'పాల' వంశీయుల పాలనముక్రిందకుఁబోవును.

(దీనినిబట్టి సప్తర్షి మండలము రెండవమారు పూర్వాభాద్రా నక్షత్రమునకు వచ్చినపుడు గుప్తవంశీయుల రాజ్యకాలము పరిసమాప్తినొంది పాలవంశపురాజుల పరిపాలన మారంభమగునని తెలియుచున్నది. సప్తర్షి మండలము రెండవమారు పూర్వాభాద్రా నక్షత్రమునకు క్రి. శ. 725 సంవత్సరమునకు వచ్చును. అప్పటికి మగధరాజ్యమునందు గుప్తవంశీయుల రాజ్యపాలనము సంపూర్ణముగనశించి పాలవంశీయుల హస్తగతమగునని చెప్పఁబడియుండెను.)

పైఁజెప్పఁబడిన విషయములంబట్టి లౌకికాబ్దము కలియుగ మిఱువదియైదు (25) సంవత్సరములు గడచినపిమ్మట సప్తర్షిమండలము ఆశ్లేషానక్షత్రమునకు వచ్చినకాలమున యుధిష్ఠిరుఁడు స్వర్గస్థుఁడైనట్లును, ఆసమయమున యుధిష్ఠిరుని జ్ఞాపకార్థము లోకమునఁబ్రారంభింపఁబడియప్పటినుండియుఁబ్రచారమునందుండినట్లును దెలియుచున్నది. కలియుగప్రవేశమై యిప్పటికి 5030 సంవత్సరము లయినట్లు హైందవ సాంప్రదాయసిద్ధంబగు చరిత్రలవలనఁ దెలియుచున్నది. క్రీ. పూ. 3102 సంవత్సర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మునఁ గలియుగప్రవేశమనియుఁ, గ్రీ. పూ. 3077-76 సంవత్సరము లౌకికాబ్దప్రారంభమనియుఁ దేలుచున్నది.

సప్తర్షియుగ మశ్వనీనక్షత్రమునుండి ప్రారంభమగుచున్నదని కొందఱును, భారతయుద్ధమునకుఁ బూర్వము మఖానక్షత్రమున సప్తర్షులున్నపుడు అనఁగా భారతయుద్ధమునకుఁ బూర్వము 2700 సంవత్సరములక్రిందటఁ బ్రారంభమైనదని మఱికొందఱును జెప్పుచుండిరి. ఎవరిసిద్ధాంతము లెట్టులుండినను 'లౌకికాబ్దము' కలియుగము ప్రవేశమయి 25 సంవత్సరములు గడచినపిమ్మట సప్తర్షులు మఖానక్షత్రమునువిడిచి యాశ్లేషానక్షత్రమునకు వచ్చినపుడు యుధిష్ఠిర స్వర్గారోహణము జరగియుండెననియు, నాకాలమునుండియే యుధిష్ఠిరుని జ్ఞాపకార్థము లోకమునఁ బ్రచురము సేయఁబడియుండెననియుఁ జెప్పఁబడియుండుటచేతను, మహాభారత యుద్ధకాలమునందు సప్తర్షులు మఖానక్షత్రమునందుండినట్లు జెప్పఁబడి యుండుటచేతను, గలియుగమునందలి చరిత్రాంశముల కాలనిర్ణయమునకయి యప్పటినుండియె సప్తర్షియుగమును గణితము సేయఁబడినది. ఇంతమాత్రమున కలియుగారంభకాలమునకుఁ బూర్వము సప్తర్షియుగము లేదనిగాని యట్టి యుగమును బ్రామాణికులు గణితముజేసియుండలేదనిగాని యెంచుట కెంతమాత్రమవకాశములేదు. కొందఱు ప్రామాణికులు కలియుగ వృత్తాంతముల కాలనిర్ణయము మహాభారతయుద్ధకాలమునుండి యీ సప్తర్షిమండలచలనముంబట్టి గణితము సేసియుండుటచే నావిధానమునేయవలంబించినచో యదార్థకాలనిర్ణయమును గ్రహించుట కవకాశముం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డును. మఱియొకవిధమున గణితముచేసిన కాలములు తాఱు మాఱగుటయేగాక యదార్థకాలనిర్ణయముఁ గావించుట కడుం గడు దుస్తరముగదా!

రాజతరంగిణి రచనకాలము.

కల్హణపండితుఁడు 'రాజతరంగిణి'యను గ్రంథమును రచించుకాలమును దెలియఁజేయుచు నీవిధముగఁ జెప్పియుండెను.

శ్లో॥ లౌకికాబ్దే చతుర్వింశే
శకకాలస్య సాంప్రతమ్।
సప్తత్యాఽధికంయాతం
సహస్రం పరివత్సరాః॥ $

(ప్రస్తుతకాలమున లౌకికాబ్దము 24 సంవత్సరమున 1070 శకకాలవత్సరము జరుగుచున్నదని యాశ్లోకముయొక్క భావమయి యున్నది.)

లౌకికాబ్దము (Laukika Era) క్రీ.పూ. 3077 సంవత్సరమునఁ బ్రారంభమైనట్లు గాన్పించుచున్నదని యిదివఱలో సూచించియుంటిని. శాలివాహనశకము క్రీ. శ. 78 సంవత్సరమునుండి ప్రచారమందుండెను. కల్హణుఁడు రాజతరంగణిని రచించిన కాలము శకకాలము 1070 సంవత్సరమయినట్లు జెప్పుకొనియుండెను. శకకాలమన శాలివాహనశకమని కల్హణుని యభిప్రాయమయినట్టు లిదివఱలో దెలిసికొనియుంటిమి. శాలి

$ Raja Tarangini- Taranga I vers. 52.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాహన శకారంభకాలమునకు లౌకికాబ్దములు 3154 (3077 + 77) సంవత్సరములు గడచియుండినటులఁ జెప్పఁదగియుండును. కావున రాజతరంగిణి వ్రాయుకాలమునకు లౌకికాబ్దములు 4224 (3154 + 1070) సంవత్సరములు గడచియుండెను. ప్రస్తుత సంవత్సరముఁ బేర్కొను సందర్భమున సామాన్యముగ శతసంఖ్యనువదలి చెప్పెడు పద్ధతియే యుండెను. క్రీ. శ. 1929 సంవత్సరమును సామాన్యముగ 29 సంవత్సరమని పేర్కొనుచుందుము. అట్లే లౌకికాబ్దము 4224 సంవత్సరమును జెప్పుటకయి 24 సంవత్సరముయుండెనని కల్హణపండితుఁడు చెప్పియుండినటుల విదితమగుచున్నది. అట్లు కాదనినచో లౌకికాబ్దము శాలివాహనశకము 1070—24=1046 సంవత్సరమునందనఁగాఁ గీ. శ. 1124 (1046 + 78) సంవత్సరమునఁ బ్రారంభమైనటులఁ జెప్పవలసివచ్చును. యుధిష్ఠిరుఁడు క్రీ. శ. 1124 సంవత్సరమునఁ బరమపదించెననియు, భారతయుద్ధము క్రీస్తుశకము పన్నెండవ శతాబ్దప్రాంతమున జరగియుండెననియుఁ, జెప్పవలసివచ్చును. ఇయ్యది చరిత్రాంశము లన్నింటికిని విరుద్ధముగ నుండుటయే గాక కల్హణుని సిద్ధాంతమునకే విరుద్ధముగ నున్నది. కావున కల్హణపండితుఁడు లౌకికాబ్దము 4224 సంవత్సరములో రాజతరంగిణిని రచియించియుండెననియు దానినే 24 సంవత్సరముగఁ జెప్పియుండెననియుస్పష్టమగుచున్నది. క్రీ. పూ. 3077 సంవత్సరమున 'లౌకికాబ్ద'మారంభమైయుండెనను సిద్ధాంతమును గల్హణపండితుని సంఖ్యావిధానము బలపఱుచుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మఱియు శకకాలమన శాలివాహన శకకాలమని కల్హణపండితుని యభిప్రాయమైనట్లును గన్పట్టుచున్నది.

వరాహమిహిరుఁడు పేర్కొనిన శకకాలము శాలివాహన శకకాలమా?

ఇందుఁ గల్హణపండితుఁ డుపయోగించిన శకకాలము శాలివాహన శకకాలమైనట్లు లంగీకరించిన వరాహమిహిరుఁడు బృహత్సంహితయందుఁజెప్పిన 'ఆసన్మఘాసుమునయః'అను శ్లోకమందలి శకకాలమునకును శాలివాహనశకమని యెందుల కెన్నఁగూడదని కొందఱికి సంశయ మొదవవచ్చును. అట్టి నిరర్థక సంశయములచేతనే కొందఱు చరిత్రకారులు—వారు వీరననేల! కల్హణపండితుఁడుస్సైతము—శాలివాహన శకమని భావించియే కాలనిర్ణయమునఁ బప్పులోఁగాలువైచి భారతదేశ చరిత్రాంశములఁ గొన్నిఁటిఁ దాఱుమాఱుజేసియుండిరి. వరాహమిహిరునికాలమును, వరాహమిహిరుని కాలమువఱకుండు శకములును, వరాహమిహిరుని కాలమునాఁటికి శాలివాహనశక మేర్పడియుండినది లేనిది, గమనించిన వాస్తవమగు చరిత్రాంశముల నెఱుంగుటకుఁ దోడ్పడును.

వరాహమిహిరుఁడు పేర్కొనినశకకాలము శాలివాహన శకముగాకుండిన మఱియేశకకాలమైయుండును? యుధిష్ఠిరకాలమునుండి శకకాలమువఱకు నడుమంగల కాలవ్యవధి 2526 సంవత్సరములని వరాహమిహిరునిచేఁ జెప్పఁబడిన శ్లోకార్థమైయుండెను. యుధిష్ఠిరుఁడు కలియుగ ప్రవేశమైన 25 సంవత్సరము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లకుఁ బరమపదించినట్టు లాసంవత్సరమునవే-అనఁగా క్రీ. పూ. 3077 (3102-25) సంవత్సరమునుండి—యుధిష్ఠిరుని జ్ఞాపకార్థము లోకములోఁ 'శాకికాబ్దము' ప్రచురము కాఁబడియుండెననియుఁ దెలిసికొని యుంటిమి. కావున వరాహమిహిరునిచే చెప్పఁబడిన శకకాలము క్రీ. పూ. 550 (3076-2526) సంవత్సరప్రాంతమునం దేర్పడియుండినటులఁ జెప్పఁదగియుండును. వరాహమిహిరుఁడుబృహత్సంహితయందు శకకాలమనియు,శకభూపకాలమనియు, శకేంద్రకాలమనియు, శకనృపకాలమనియుఁ బేర్కొనియుండెను. వీని నన్నింటి నొక శకమును గుఱించియే చెప్పియుండినట్లు దోఁచుచున్నది. ఇంకఁ గ్రీ. పూ. 550 సంవత్సరప్రాంతమున నేదియైన శకకాలమేర్పడియుండెనేమో చరిత్రాంశముల నారయుదము.

శ్రీహర్షశకము లేక శ్రీహర్షవిక్రమాదిత్యశకము.

అలెగ్జాండరు దండయాత్రకుఁ బూర్వమే హిందూదేశముపై శకనులు, (పారశీకులు) దండెత్తివచ్చినట్లును వారిలో హిస్టాస్పసు (విష్టరాశ్వుఁడు)కుమారుఁడగు డెరయసు(Darius-ధైర్యబాహుఁడు) సింధునదినిదాఁటి భరతఖండముయొక్క వాయువ్యభాగమునఁ గొంతప్రదేశము నాక్రమించుకొని రాజ్యమును స్థాపించికొనియుండినట్లును, ఆప్రదేశము గ్రీకులదండయాత్రానంతరమున నక్షత్రవుల (Satrapies) రాజ్యమని పేర్కొనఁబడియుండినట్లును తెలియుచున్నది. ఆదేశముధైర్యబాహుని (డెరయస్ హిస్టాస్పసు) యనంతరము కొన్నితరములవఱకు వారియధీనమందుండినట్లును, క్షయార్షుఁడు(Xerxes I),ఆర్తక్షత్రు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(Artaxerxes I)ల పరిపాలనాకాలములయందుక్షీణదశనొంది యుండినట్లును దెలియుచున్నది. క్రీ. పూ. 457 సంవత్సరమున మాళవదేశ ప్రభువగు శ్రీహర్షవిక్రమాదిత్యుఁడు శకనుల నోడించి భరతఖండమునుండి తఱిమివైచి దేశమును స్వాధీన పఱుచుకొనియుండినట్లు జెప్పఁబడియున్నది. ఆ కాలమున శ్రీహర్షవిక్రమాదిత్యుఁడు భరతఖండమునఁ బ్రఖ్యాతివహిసియుం డెను. ఈ శ్రీహర్షవిక్రమాదిత్యుఁడు 'శకారి' యనియు, 'శకాంతకుఁడ'నియు బిరుదు నామములచేఁగూఁడఁ బేర్కొనఁ బడియుండెను. రాజతరంగిణి చరిత్రకారుఁడగు కల్హణపండితుం డీ శ్రీహర్ష విక్రమాదిత్యుని దిగ్విజయమును గుఱించి యుదా హరించి యుండెను. ఇతఁడు (శ్రీహర్షవిక్రమాదిత్యుఁడు) కాశ్మీరమును బరిపాలించిన హిరణ్యుఁడు, మాతృగుప్తుఁడు, ద్వితీయ ప్రవరసేనులకు సమకాలికుఁడనియు, శకనులమీఁద దండయాత్రసలిపి దిగ్విజయమును గాంచియుండెననియు, నా విజయజ్ఞాపకార్థము ఆవత్సరంబున నొక శకమును స్థాపించినట్లు ను జెప్పియున్నాడు.[1]

శకనుల ప్రశంస.

పారశీకులను శకనులని హైందవు లనుచుండిరి. భరత ఖండమునకుఁ బ్రక్కనుండుటచే నా భాగమును బార్శ్వదేశమని పేర్కొనియుండినట్లును, అయ్యది క్రమక్రమముగఁ బారశీకదేశ మని పిలువఁబడుచుండినట్లును గన్పట్టుచున్నది. పార్శ్వదేశ వాసులు పార్శ్వులని పిలువఁబడుచుండినట్లును క్రమేణ పారశీకు

1 Vide. Raja Tarangini- Taranga III vers. 124-129.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లని పిలువఁబడుచువచ్చినట్లును గానిపించుచున్నది. ప్రాచీన హైందవులు భరతఖండమునకుఁ బశ్చిమమందుండు దేశమును మూఁడు భాగములుగఁ బరిగణించి పరిసరంబుననుండు దేశమును పార్శ్వదేశమనియు, మధ్యభాగమును మధ్యదేశమనియుఁ జివఱిభాగమును ఆసురదేశమనియుఁ బేర్కొనియుండినట్లును, దరువాతికాలములయం దీపార్శ్వదేశము 'పారశీకదేశ' మనియు, మధ్యదేశము 'మీడియా' (Mede) దేశమనియు, నాసురదేశము 'అస్సీరియా' దేశమనియు బిలువఁబడుచుండినట్లును స్పష్టమగుచున్నది. ఇమ్మూఁడు దేశములను బారశీకుల పాలనముక్రిందకుఁ జేర్చుకొని సైరసు (కురు) చక్రవర్తి (Cyrus the Great) పారశీకసామ్రాజ్యమును స్థాపించియుండెను. హైందవులు పారశీకులను శకనులనియుఁ బేర్కొనియుండిరి.

శకనులని పేర్కొనఁబడిన పారశీకుల చరిత్రకును, హిందూదేశ (భారతదేశ) చరిత్రకును సంబంధముండినటులఁ గన్పట్టుటచే నాసంబంధ మేమేని మన భారతవర్ష చరిత్రాంశముల కాలనిర్ణయమునకుఁ దోడ్పడునేమో కనుగొందము.

శకనులచరిత్ర—శకసామ్రాజ్యస్థాపనము.

ఇటీవల వీరిచరిత్ర బాబిలోను(Babylon) నందుఁ గనుఁగొనఁబడిన సైరసు (కురువు) శాసనములనుబట్టియు, పెర్సిపోలిసు (Persepolis)నందు నక్షీరుస్తుము (Nakshi-Rustum) నందుఁ గనుగొనఁబడిన ధైర్యబాహు (Darius_డెరయస్) కాలమునాఁటి బీహస్తూౝ (Bihustun) శాసనములనుబట్టియు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రీకు చరిత్రకారులగు స్కైలాక్సు (Scylax) హెరొడోటసు (Herodotus) స్టీసిసు (Ctesis) జనొఫను (Xenophon) మున్నగువారి రచనలనుబట్టియుఁ గొంతవఱకుఁ దెలియుచున్నది.

స్కైలాక్సు (Scylax) డెరయస్ హిస్టాస్పసు (Darius Hystaspes విష్టరాశ్యుని కుమారుఁడగు ధైర్యబాహుఁడు) యొక్క సేనానియైనట్లును, గ్రీ. పూ. 515_509 సంవత్సరముల మధ్యకాలమాప్రాంతమున సింధునదిలో నౌకాప్రయాణములు సలిపి యప్పటి వృత్తాంతములను వ్రాసియుండినట్లును జెప్పెదరు. ఆయన రచించిన చరిత్రయంతయుఁ గాన్పించుటలేదనియు, నచ్చటచ్చటఁ గొన్నిభాగములు మాత్రమే కానవచ్చుచున్నవనియుఁ జెప్పెదరు. హెరొడోటసు (Herodotus) రచించిన చరిత్రి కేవల పారశీకసామ్రాజ్య (Persian Empire) స్థాపనముం గూర్చియు వృద్ధిక్షయములం గూర్చియు రచియింపఁబడిన చరిత్రిమనియే గాకుండఁగ బారసీకముమీఁద దండు వెడలి పారశీకులను జయించిన గ్రీకులవిజయమును గుఱించి చెప్పిన జాతీయకథనమనియుఁ జెప్పనొప్పుచున్నది. ఇతఁడు చాలదేశములఁ దిరిగి తా దెలిసికొనినట్టియు, కనుగొనినట్టియు సంగతులను విపులముగ వ్రాసియుండెనని చెప్పఁబడుచున్నది. ఇతఁడు రచించిన చరిత్రయందు భారతీయ (Indian) సామ్రాజ్యమునకును బారశీక సామ్రాజ్యమునకునుగల సంబంధములఁ గొన్నింటిని జెప్పియుండెను. అలెగ్జాండరు దండయాత్రను గుఱించి యతిశయోక్తులతో రచించిన గ్రీకుపండితుల చరిత్రలవలెఁ గాక నీతఁడు యదార్థములగు సంగతులనే రచి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యించెనని చెప్పెదరు. ఇతఁడు క్రీ. పూ. 490 సంవత్సరప్రాంతమునఁ జనిపోయినట్లును జెప్పెదరు. స్టీసిసు (Ctesis) పారశీక రాజధానీనగరమున ధైర్యబాహు, ఆర్తక్షత్త్రుల పరిపాలనా కాలములందు 17 సంవత్సరములుండినట్లును, హిందూదేశమును గుఱించి 'ఇండికా' యను గ్రంథమును వ్రాసియుండినట్లును జెప్పెదరు. ఇతఁడు పేర్వడసిన వైద్యశిఖామణి. ఇతఁడు రచించిన 'ఇండికా' యనునదియే గ్రీకులు హిందూదేశమును గుఱించి వ్రాసిన ప్రథమగ్రంథమైనటులఁ దెలియుచున్నది. అయ్యది పూర్తిగ లభ్యమగుటలేదుగాని గ్రీకుపండితుఁడగు ఫోటియాస్ (Photios) క్రోడీకరించిన కొన్నిభాగములు మాత్రమే కానవచ్చుచున్నవి. స్టీసిస్ క్రీ. పూ. 398 సంవత్సరమునఁ జనిపోయినట్లు వచింతురు. గ్జనొఫను (Xenophon) యను గ్రీకు చరిత్రకారుఁడు పారశీకసామ్రాజ్య స్థాపకుఁడగు సైరసు (Cyrus కురువు) యొక్కయుఁ, నాతని తరువాత పరిపాలన మొనర్చిన వారియొక్కయుఁ జరిత్రను వ్రాసియుండెను. ఆతఁడు క్రీ. పూ. 430—355 సంవత్సరముల మధ్యకాలమున జీవించియుండినట్లు జెప్పెదరు. వీరందఱును అలెగ్జాండరు దండయాత్రకుఁబూర్వమే పారశీక దేశచరిత్రను వ్రాసియుండిరి. వీరు పారశీకసామ్రాజ్య మేర్పడినకాలమునకు సమీపకాలమున నుండినవారు. గ్రీకుచరిత్రకారు లందఱును బారశీక సామ్రాజ్యము (శకసామ్రాజ్యము) సైరసుచక్రవర్తి (Cyrus the Great) అనువానిచే స్థాపింపఁబడినట్లు జెప్పుచున్నారు. పారశీక సామ్రాజ్య (శకసామ్రాజ్య) స్థాపనమునుగుఱించి చెప్పఁబడిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయములఁ గనుగొందము.

పారశీక సామ్రాజ్యమునకుఁబూర్వము భరతఖండమునకుఁ బశ్చిమముగనుండు దేశము మూఁడురాజ్యములుగ నుండెను. అదివఱలోనుండెడు బాబిలోనియా సామ్రాజ్యము (Babylonian Empire) నశించియుండెను. బాబిలోనియాసామ్రాజ్యము క్రీ. పూ. 2240 సంవత్సరము మొదలు క్రీ. పూ. 1780 సంవత్సరప్రాంతమువఱకును గణుతికెక్కి యుండెనని చెప్పుచున్నారు. అయ్యది క్షీణించుటతోటనే 'అస్సీరియా' సామ్రాజ్యము (Assyrian Empire) బయలుదెఱలెను. అస్సీరియా సామ్రాజ్యమునకుఁ బ్రథమమున నసురపట్టణమును (Assur), దరువాత నైనీవా (Ninevah) పట్టణమును రాజధానీనగరములుగ నుండెను. క్రీ. పూ. 625 సంవత్సరప్రాంతమున బాబిలోనియారాజగు నబోపోలస్సరు (Nabo Polassar) మీడియా (Mede) దేశపురాజగు సువక్షతరుని (Cyaxares-శ్యాక్షరీస్) సాయముంబొంది సామ్రాట్టుపైఁ దిరుగుబాటొనరించి రాజధానీనగరమగు నైనీవా (Ninevah) పట్టణమును బట్టుకొని విధ్వంసముఁగావించి యస్సీరియాసామ్రాజ్యము నడుగంటఁజేసెను. మీడియాదేశస్థులు మీడియను (Medes) లని పిలువఁబడుచుండిరి. వారి దేశమును మధ్యదేశమనియు, వారిని మధ్యగు (మధ్యదేశవాసు)లనియు భారతీయులు పేర్కొనియుండిరి. ఈ మధ్యదేశీయుఁలు (Medes) ప్రవృత్తిని (Phraortes) కుమారుఁడగు దయాకసుని (Deioces) కాలమున రాజ్యస్థాపనముఁ గావించుకొనియుండిరి. దయాకసుని పుత్రుఁడగు రెం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డవ ప్రవృత్తునికాలమున పార్శ్వకులను (పారశీకులను) జయించి తమదేశమునఁ గలుపుకొని పాలించుచుండిరి. ఈ దయాకసుఁడు అస్సీరియా సామ్రాజ్యమును లోఁబఱుచుకొనఁ బ్రయత్నములు సలిపియుండెను గాని కొనసాఁగియుండలేదు. ఆయన కుమారుఁడగు సువక్షతరుఁడు బాబిలోనియారాజునకుఁ దోడ్పడి అస్సీరియాసామ్రాజ్య విచ్ఛిన్నముఁ గావించెను. పిమ్మట అష్కుజా (Ashkuza) రాష్ట్రప్రభువు వీరిని లోఁబఱుచుకొని మీడియను సామ్రాజ్యమును (Median Empire) నెలకొల్పెను. అస్సీరియా సామ్రాజ్యమునుండి విడివడిన బాబిలోనియా మీడియా దేశములు స్వతంత్రతను బ్రకటించి ప్రత్యేకరాజ్యములుగ నేర్పడియుండెను. ఎవరికివారు తక్కినవారినిజయించి దేశము నపహరింప నువ్విళ్లూరుచుండిరి. సువక్షతరుని యనంతరము అహిదంసకుఁడు (Astyages) రాజ్యమునకువచ్చెను. ఈ అహిదంసకుఁడు మెసపొటోమియా (Mesopotomia) మీఁదికి దండెత్తి హరాన్ (Harran) పట్టణమును ముట్టడించెను. బాబిలోనియా రాజ్యమునకు క్రీ. పూ. 555 సంవత్సరమున నబోనిడసు (Nabonidus) రాజయ్యెను. ఈ నబోనిడసు రాజ్యపాలనమున నహిదంసకుఁడుగావించిన దండయాత్రనుండి బాబిలోనియా దేశమును సంరక్షించుకొనుట 'నబోనిడసు'కుఁ గష్టతరముగ నుండెను. ఆ సమయముననే యస్సీరియా దేశపురాజు ఆహిదంసకుని రాజ్యముపై దండువెడలెను. ఈవిధముగ మీడియారాజ్యము బాబిలోనియా, అస్సీరియారాజ్యముల రెంటితోఁ బోరాడుచుండి మీడియా దేశమును జయించునటులఁ గన్పట్టెను. అయినను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జివఱకు మూవురురాజులునుసంధిఁజేసికొని యుద్ధములుచాలించి యుండిరి.

ఇట్లుండ బాబిలోనియా దేశపురాజు అకారణముగను, అనవసరముగను మీడియా దేశముమీఁదికి దండెత్తివచ్చెను. అపుడు మీడియా దేశపురాజగు అహిదంసకుఁ డాతనికడ్డుపడి యుద్ధముసేయవలసివచ్చెను. ఆ యుద్ధములలో అహిదంసకునకు సైరసు (Cyrus) తోడ్పాటై జయమును జేకూర్చెను. ఈ సందర్భమున సైరసను నాతఁడెవ్వఁడో మనము తెలిసికొనఁగోరుట యనవసరముగాదు. ఆతనింగుఱించి హెరొడోటసు (Herodottus) మున్నగు చరిత్రకారులిట్లుఁ జెప్పియుండిరి.

సైరసు చక్రవర్తి.

అహిదంసకుఁడు (Astyages)తనకుమార్తెయగు మానధనాదేవిని (Mandane) భరతఖండము నానుకొనియున్న యిలావృతమునందలి రాజకుమారుఁడగు అత్రిదత్తునకుఁ గాంభోజుఁడను (Cambyses) బేరిడి పారశీకదేశమునకుఁ దన సామంతరాజుగ నేర్పాటుఁజేసియుండెను. కాంభోజుఁడని పేర్కొనఁబడిన యత్రిదత్తునకును మానధనాదేవికిని 'అగ్రిదత్తుఁ' (Agradates)డను కుమారుఁడుగలిగెను. అగ్రదత్తునిజననకాలముంబట్టి మాతామహునకును మతామాహుని రాజ్యమునకును గీడుగలుగునని జ్యోతిషశాస్త్రజ్ఞులు సెప్పుటచే నాబాలుని వధించుటకై అహిదంసకుఁడు తీసికొనివెల్లి తనకు నమ్మినబంటగు మిత్రదత్తున (Mitradates) కిచ్చి శిరచ్ఛేదముఁ గావిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుట కాజ్ఞనొసంగెను. రాజాజ్ఞననుసరించి యా బాలుని వధించుటకై మిత్రదత్తుఁడు తీసికొనివెడల నాతనిభార్యయగు శుని (Cyno) యాబాలుని సౌందర్యాతిశయంబున కచ్చెరువంది జాలిఁగొని తన భర్తనుబ్రార్థించి నిశితకరవాలము పాలుఁగాకుండఁ గాపాడి రహస్యముగఁ బెనుచుచుండెను. మిత్రదత్తుఁడును దనభార్య వేఁడికోలునంగీకరించి మృతుఁడైన మఱియొక బాలుని శిరచ్ఛేదముఁ గావించి యా శిరమును దనయేలికకు గుఱుతుఁజూపి శాంతపఱచెను. ఇట్టులాబాలునిఁ (అగ్రదత్తుని) గొంతకాలమువఱకుఁ దనయింటనే గోప్యముగఁ బెనిచి, యబ్బాలునిఁ దనయింటనే యుంచుకొనిన తద్రహస్యము ప్రభువునకుఁ దెలియవచ్చుననియు, దానఁ దనకు ముప్పువాటిల్లుననియు నెంచి యగ్రదత్తుని తండ్రియగు నత్రిదత్తునిదగ్గఱకుఁ గొంపోయి యాతని కొప్పగించి యా రహస్యమును బోధించెను. అత్రిదత్తుఁడును గడుసంతసమంది యీరహస్యమును వెలిబుచ్చిన అహిదంసకునివలనఁ దమకును ముప్పువాటిల్లునని తలఁచి భరతఖండమునంగల కురుదేశమునుండి యొకబాలకునిఁ దెచ్చి పెంచుకొనుచుండినటులఁ బ్రకటించిరి. ఆబాలునకు బ్రథమనామమగు అగ్రదత్తుఁ డనునామమును మార్చి 'కురువు' (Cyrus - గ్రీకుభాషలో కురుహుః దానినే యింగ్లీషుభాషలో సైరస్ అనియుఁ బేర్కొనియుండిరి.) అను పేరును బెట్టి పిలుచుచుండిరి. అత్రిదత్తుఁడు తాను కురువంశములోఁ జేరినవాఁడనని చెప్పుకొని యుండెననియు, నాకారణమున నీబాలునకుఁ గురువని పేరుపెట్టి యుండెననియు, సూచించియుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సైరసునకు (కురువునకు) యుక్తవయసు వచ్చువఱకు హైందవపద్ధతుల ననుసరించి గురుకులవాసమున విద్యాబుద్ధుల నాతని తండ్రి నేర్పించెను. పిమ్మట మీడియాదేశమునకుఁ గొంపోయి రాజసభలలో మెలంగువిధమును, రాజనీతి మున్నగు విద్యల నేర్పించుటకుఁగాను మాతామహుఁడగు అహిదంసకున కొప్పగించెను. అహిదంసకుఁ డాబాలునిఁ దనదగ్గఱనే యుంచుకొని రాజునకర్హ్వములగు విద్యాబుద్ధుల నన్నింటిని నేర్పించుచుండెను. సైరసు అహిదంసకునకుఁ బరిచర్యలు సలుపుచు నచిరకాలముననే యహిదంసకుని కరుణాకటాక్షవీక్షణములకుఁ బాత్రుఁడగుటయే గాక సర్వజనులచే నుతిఁగాంచెను. రాజానుగ్రహమును— రాజాదరమును— గోరువారెల్లరు సైరసు నాశ్రయించుచుండిరి. సైరసుకోర్కెను అహిదంసకుఁడు గాదనక నెఱవేర్చుచుండెను. సైరసు సకలసద్గుణఖనియని యనిపించుకొనియెను. అహిదంసకుఁ డేమిచేయఁదలఁచినను సైరసుతో నాలోచించియే చేయుచుండెను. అట్టి తరుణమున బాబిలోనియారాజు మీడియాదేశముమీఁదికి దండెత్తివచ్చుటయు నహిదంసకుఁ డడ్డుపడి యుద్ధముసేయవలసివచ్చుటయు, నహిదంసకునకు సైరసు సాహాయ్యపడి జయమును జేకూర్చుటయు సంభవించియుండెను. పారశీకసామ్రాజ్య మేర్పాటుఁగావించిన సైరసుచక్రవర్తి (Cyrus the Great) యీ సైరసనియే గ్రీకు చరిత్రకారులు లోనగువారు చెప్పుచున్నారు.

పిమ్మట మాతామహుని యనుజ్ఞనువడసి సైరసు తండ్రియగు నత్రిదత్తుని కోర్కెప్రకారము తిరిగి పారశీక దేశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మునకుఁ జేరెను. అటఁ దండ్రియగు నత్రిదత్తునకు రాజ్యమును బరిపాలించుటయందుఁ దోడుపడుచుఁ బ్రజల యనురాగము నకుఁ బాత్రుఁడయ్యెను.

ఇటులఁ గొంతకాలము గడవఁగా బాబిలోనియా దేశమునకును మీడియా దేశమునకును మరల యుద్ధము సంప్రాప్తమయ్యెను. ఆ యుద్ధములో సైరసు తన మేనమామయగు సువక్షతరునకు (Cyaxeres) సాహాయ్యముగాఁ బారశీకసైన్యమును దీసికొనివెళ్ళి సాహాయ్యమొనర్చి జయలక్ష్మి వరించునట్లు జేసెను.

సువక్షతరుఁ డహిందసకుని కుమారుఁడు. అహిదంసకుఁడు మీడియాసామ్రాజ్యమున కధీశుఁడైనను వృద్ధుఁడగుటచే నాతని కుమారుఁడగు సువక్షతరుఁడే పరిపాలనము నెరపుచుండెను.

బాబిలోనియా దేశమునకును మీడియా దేశమునకును జరగిన యాయుద్ధమునం దుభయులును దమకు సాహాయ్యము సేయవలసినదని హిందూదేశమునకు రాయబారముల నడపియుండిరి. హిందూదేశపురాజు సైతము న్యాయపక్ష మంగీకరించెదనని వారితోఁ జెప్పి యుద్ధకారణముల నారయుటకై బాబిలోనియా దేశమునకును మీడియా దేశమునకును దన రాయబారుల ననిపి మీడియా దేశపురాజు న్యాయమార్గ మవలంబించియుండినట్లు లెలెంగి హిందూదేశపురాజు తనసైన్యమును బంపి మీడియా దేశపురాజునకే సాహాయ్యముఁ జేసియుండినట్లు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దెలియనగుచున్నది. ఈ యుద్ధముంగూర్చి వ్రాయుసందర్భము న జరిత్రకారు లీవిధముగఁ జెప్పియుండిరి.

"Cyaxeres was no sooner on the throne, than he was engaged in a terrible war. He was informed that the King of Babyloniyans was preparing a powerful army against him, and that he had already engaged several powerful princes on his side and amongst others, Croesus, King of Lydia; that he had likewise sent ambassadors to the King of India, to give him bad impressions of the Medes and Persians, by representing to him how dangerous a closer alliance and union between two nations already so powerful might be, since they could in the end subdue all the nations around them, if a vigorous opposition was not made to the progress of their power."‡

"సువక్షతరుఁడు (Cyaxeres) రాజ్యమును బాలింప వచ్చినవెంటనే యొక ఘోరసంగ్రామమునందు నిమగ్నుఁడు గావలసివచ్చెను. బాబిలోనియాదేశపురాజు తనతో యుద్ధముసేయుట కొఱకు గొప్పసైన్యమును జేకూర్చియుండె ననియుఁ, బరాక్రమధారేయులగు రాజులను దనపక్షమునఁ జేర్చికొని యుండెననియుఁ ముఖ్యముగ 'లిడియా'(Lydia) దేశపురాజగు క్రొయిసెసు (Croesus) యొకఁడనియుఁ, బేరెన్నికగాంచుచున్న మీడియను పారశీకజాతులు రెంటి కిని యేకీభావము గుదురనిచ్చిన నెంతయో యుపద్రవకరం బుగ నుండుననియు, వారియభివృద్ధికిఁ దగినయదనులో బల

‡ Vide. Xenophon's Cyropaedia. L i p. 22

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మైన యడ్డును గలుగఁజేసి భంగపఱచకుండిన వారు తమ పరిసరరాజ్యములనన్నిటిని జయింపఁగలుగుదురనియు వారి మీఁద (అనఁగా మీడియనులు, పారశీకులమీఁద) ఈర్ష్యాసూయద్వేషభావము లుదయించునట్లు లొనర్చుటకై హిందూదేశపురాజునకు రాయబార మంపినట్లును ఆతనికిఁ (సునక్షతరునకుఁ) డెలియవచ్చెను."*

"Cyaxeres, satisfied with this answer, ordered the Indian ambassodors to be introduced. The purport of their speach was, that they were sent by the King, their master, to learn the cause of the war between the Medes and the Babylonians, and that they had orders, as soon as they had heard what the Medes should say, to proceed to the Court of Babylon, to know what motives they had to allege on their part; to the end that the King, their master, after having examined the reasons on both sides, might take part with those who had right and justice on their side. This is making a noble and glorious use of great Power: to be influenced only by justice, to seek no advantage from the division of the neighbours, but declare openly against unjust aggressor, in favour of the injured party. Cyaxeres and Cyrus answered, that they had given the Babylonians no subject of complaint, and that they willingly accepted the mediation of the King of India. It appears in the sequel he declared for the Medes."$

---

* Vide Xenophon's Cyropaedia, L i p. 22

$ Vide- The Rollius "History of Cyrus" Chap. III- page 129.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"సువక్షతరుఁ డాపత్రిత్యుత్తరమునకుఁ దృష్టిఁజెంది హైందవరాయబారులను బ్రవేశపెట్టుట కుత్తరువొసంగెను. వారు తమ యేలికయగు హిందూదేశపురాజుచే మీడియనులకును బాబిలోనియనులకును గల యుద్ధకారణము లెవ్వియో తెలిసికొనుటకు, మీడియనులు జెప్పినపిదప బాబిలోనియను లేమికారణములఁ జెప్పెదరో కనుఁగొనుటకయి బాబిలోనియను రాజసభకు వెడలుట కాజ్ఞనిచ్చి పంపియుండెననియు, వారుభయులు జెప్పు కారణములఁ బరిశీలించిన పిమ్మటఁ దమయేలిక న్యాయధర్మముల నవలంబించు వారి పక్ష మవలంబించుననియు వారి (హైందవరాయబారుల) సంభాషణాసారమై యున్నది. న్యాయ్యముచేతనే సుముఖులగుటయు, నిలుగు పొలుగువారి యంతఃకలహములవలని లాభ మపేక్షింపకుండుటయు, నష్టిఁజెందినవారి కనుగుణ్యముగను, అన్యాయాధర్మకలహ మారంభించిన ప్రథమాపరాధిపయి యుద్ధము బ్రకటించుటయును, ననున వియె౯ గొప్ప యధికారప్రాభవములని తెలియుచున్నది. బాబిలోనియనులు తమయం దారోపించు నేరములులేకుండుటచేతను, దామేమియు నట్టి నేరము గావించియుండలేదనియుఁ, దమ తగవులఁ బరిష్కరించుటకు హిందూదేశపు రాజు మధ్యవర్తిగానుండి పరిష్కరింపఁ దాము మనస్ఫూర్తిగ నంగీకరించుచుంటిమనియు, సువక్షతరుఁడును, సైరసును బ్రత్యుత్తరించిరి. ఆ యుద్ధములో (ఇండియారాజు) మీడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యనులపక్ష మవలంబించి యుద్ధమును బ్రకటించినటులఁ గన్పట్టుచున్నది."[1]

మీడియా దేశమునకును బాబిలోనియా దేశమునకును జరగిన యా ఘోరసంగ్రామమున హిందూదేశపు రాజుచేఁ బంపఁబడిన సైన్యము మీడియా దేశపురాజుపక్ష మవలంబించి పోరాడియుండిరి. బాబిలోనియను లోడింపఁబడిరి. లిడియా (Lydia) దేశపురాజగు క్రొయిసను (Croesus) ను బందీగాఁ బట్టుకొనిరి. లిడియా దేశపు ముఖ్యపట్టణమగు సార్డిసు (Sardis)ను బట్టుకొనిరి. మీడియా దేశపు వృద్ధరాజుకుమారుఁడగు సువక్షతరుఁడు తమకు సంప్రాప్తమైన విజయముచే మదోన్మత్తుఁడై యుండెను. మీడియా దేశీయులు బాబిలోనియనుల పయిఁ దమకుఁ గలిగిన దిగ్విజయమునకు సైరసు కారకుఁడని గ్రహించి యాతనినే యెక్కుడుగ గౌరవింపనారంభించిరి. తనదేశపు బ్రజలు తనకంటె సైరసు నెక్కుడుగ బ్రేమించి గౌరవించుటను జూచినకొలఁది సువక్షతరునకు సైరసునం దసూయజనించి నానాటి కభివృద్ధియై యీర్ష్యగామారి విరోధ భావమంకురించెను. జననకాల విశేషముంబట్టి మీడియాదేశ విధ్వంసకుఁడగునని, జ్యోతిశ్శాస్త్రవేత్తలు చెప్పుటచే శిరచ్ఛేదముఁగావింప ననుజ్ఞనీయఁబడిన తన మేనల్లుఁడగు నగ్రదత్తుఁడే యాతఁడని యనుమానముఁజెంది తనతండ్రియగు అహిదంసకునితో నాలోచనలుఁగావించి కపటోపాయముల సైరసును దుదముట్టింపఁ గుట్రలుపన్నెను. సువక్షతరుఁడు గావించు

1 See Rollins "History of Cyrus" Ch. III p. 129.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుత్రులను సైరసు గ్రహించి మీడియాదేశమునుండి తప్పించు కొని పాఱిపోయి పారశీకదేశమునుజేరి పారశీకులను మీడియా దేశపు రాజుపైఁ దిరుగుబాటొనరించునట్లు ప్రోత్సహించి పార శీకసైన్యముల సాహాయ్యముచే మీడియనుల నెదుర్కొని యుద్ధముసేయ సమకట్టెను. ప్రథమమున మీడియనులు సైరసు నోటుపుచ్చెను. సైరసు తండ్రియగు అత్రిదత్తుఁ డా యుద్ధము లఖోఁ జంపఁబడియెను. మీడియనులు సైరసును వెనుకకుఁ దఱిమి పార్శ్వగడమువఱకు వచ్చియుండిరి. అట్టితఱుణమున మీడియనులు తనపై దండెత్తివచ్చియుండిరనియు, వారితో యుద్ధముసేయ సైన్యనివహంబుల సమకూర్చుకొనుటకుం దగు ధనమొసంగవలసినదనియు, దైవకృపచేఁ దనకు జయము సేకూఱినయెడలఁ దనకు సహాయ్యము సేసినందులకుఁ దాను మిత్రభావముతో మెలంగుచు సహాయకారిగా నుందు ననియు, హిందూదేశపురాజునకు సైరసు రాయబారమంపెను. ఈ రాయబారమందినవెంటనే హిందూదేశపురాజు సైరసు నకుందగుసాహాయ్యమొనర్చియుండుటయేగాక, మోమోటమిఁ జెందక వలయునపుడెల్లఁ దెలిపినచో వలయు సాయమంతయుఁ జేసెదనని వాగ్దాన మొనర్చియుండెను. ఇవ్విషయమై చరిత్ర కారులు చెప్పిన విషయముల గమనింపఁ దగియున్నది.

" In this interval, ambassadors from the King of India, with a large sum of money for Cyrus, from the King their master, who has also ordered them to assure him, that he was very glad he had acquainted him with what he wanted; and that he was willing to be his friend and ally; and

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

if he still wanted more money, he had nothing to do but to let him know; and that in short, he had ordered his ambassadors to pay him the same absolute obedience to himself. Cyrus received these obliging offers with all possible dignity and gratitude. He treated the ambassadors with the utmost regard and made them noble presents."$

"ఈ మధ్యకాలములోఁ దమ యేలికయగు హిందూదేశపురాజుచేఁ బంపఁబడిన రాయబారులు సైరసు కిమ్మని పంపిన యమితధనమును దీసికొనివచ్చిరి. తనకు (సైరసుకు) కావలసినదేదియో యెఱింగించినందులకుఁ జాలసంతోషించితిననియు, స్నేహితుఁడుగను, సహాయ్యకారిగను మెలంగుట కిష్టపడియుంటిననియు, నింకను ద్రవ్యమవసరమగు నెడలఁ దనకుఁ దెలియఁజేయుటకంటె నెక్కువేమియుఁ జేయనక్కఱలేదనియు, ముఖ్యముగఁ దనరాయబారులు తనకే విధముగ విధేయులై ప్రవర్తించుచుండిరో యావిధముగనే విధేయులై వర్తించునట్లు లుత్తరువు లిచ్చియుంటిననియు నాతనితో (సైరసుతో) గట్టిగాఁ జెప్పవలసినదని వారికాజ్ఞాపించియుండెను. మహోపకారమగు నాకోర్కెలను సైరసు సంభావ్యమగు మర్యాదపూర్వకంబగు కృతజ్ఞతాసూచకముగ నంగీకరించి రాయబారుల సధికముగ గౌరవించి వారికి గొప్ప పారితోషకముల నొసంగెను."†

హిందూదేశపురాజు సైరసునకుఁజేసిన వాగ్దానము ననుసరించి పలయు సాహాయ్యముఁ జేసియుండెను. ఇండియాదేశపు

$ See - Rollins 'History of Cyrus' - Chap. III p. 136.
†. Rollins "History of Cyrus" Ch. III p 136.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రాజు కావించిన సాహాయ్యముచేత సైరసు మీడియనులతో యుద్ధముసేసి సంపూర్ణవిజయుఁడగుటయేగాక మీడియాదేశ మునుజయించి స్వాధీనముజేసికొనియుండెను. అహిదంసకుఁడును సువక్షుతరుఁడును బారిపోవుచుండ వారిని వెంబడించి పట్టుకొని చెరసాలయందునిచెను. మీడియాదేశమును బారశీకదేశ మునఁ జేర్చుకొని సైరసు పారశీకసామ్రాజ్యమును స్థాపించి యుండెను.

సైరసు మీడియాదేశమును స్వాధీనపఱుచుకొని పార శీక సామ్రాజ్యము (Persian Empire)ను క్రీ. పూ. 550 సంవత్సరమున స్థాపించియుండినట్లు చరిత్రకారు లంగీకరించియుం డిరి. ఈవిషయమునుగుఱించి చరిత్రకారులు కొందఱుసెప్పిన వాక్యములఁ గొన్నింటిఁ బరికింతము.

"Undoubtedly we ought not to regard Cyrus as a prince of the old population, but as a member of the newly immigrated Aryan Nobility; whether he was Persian or Mede must remain a disputed point, but this was immeterial when he once became a prince. It is still uncertain which country he belonged and how great his territory was. Nabonidus terms a 'petty vassal' of the Great Mede; that, however, may only express the contrast between him and the Great King. The Babylonian Chronicle, which deals with the events of this period, calls him, upto the capture

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

of Ecbatana and the overthrow of Astyages "King of Anzan", but afterwards 'King of Parsu (Persia)", Cyrus had in fact, as the tradition puts it, made use of the Persians for his purposes, and had therefore been recognised by them as their leader. Whether the Persians at an early period, as Herodotus implies, were already subject to the Median Kings or now for the first time really took an active part in the internal struggles of Media, Cyrus in any case knew how to avail himself of their help against the Sovereign whom he wished to dethrone."

" We can at least take it for proved that Cyrus—whether himself a Persian or not- was able to overthrow the Median Royal house, only by the help of the Persians. The revolution has no further significance. Since the Medes themselves had taken part in the conspiracy, their position remained untouched, and they were for the future the Governing people by the side of the Persians. The difference between the two peoples was indeed only that between two independent tribes. It is not surprising that Cyrus, now designated himself King of Persians since he was bound to give up the honour and preference to the people who built up his power and supported his claims. But he was soon destined to be more than this,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

and he made the Persians and Medes the ruling people of the Entire East. After Astyages had been taken prisoner by Cyrus, the latter's Empire extended as far as the Lydian frontier."*

" Stripped off its romantic features, Herodotus's narrative of the rise of Cyrus is in fundamental harmony with the new document which we possess on the subject, in the shape of annals inscribed on a Babylonian tablet. According to Herodotus, Cyrus and the Persians revolted; Harpagus, the Mede, who was in league with him, was despatched against him. A part of the Median army fought, but another part went over to Cyrus or fled. In a second battle Astyages was defeated and taken prisoner. Now the tablet tells us among other things "and against Cyrus, the King of Anshan............went and Ishtivigu, his army revolted against him and in hands took, to Cyrus they gave him." Thereupon it proceeds Cyrus took Ecbatana (Pers: Agbatana—and Skt-Agrapattana the chief or capital city.) and carried of rich booty to Anshan. This summary account of Babylonian annalist by no means excludes the supposition that Cyrus had fought a previous

* Vide. The Article on Media & Persians in Harmsworth's History of the World.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

battle against Astyages. Both accounts say that the treachery and faithlessness of the army procured Cyrus the Victory. We might even harmonise the Babylonian document with Ctesis' narrative that Cyrus was first hard pressed and driven back as far as Pasargadae, if there were not other grounds, quite apart from its fabulous embellishments, which render this account improbable."

"The date of the overthrow of Astyages, and the taking of Ecbatana is, according to Babylonian tablet, the sixth' year; and as it is in the highest degree possible that the years in this memorial are those of the Babylonian King Nabunaid (Nabonidus?) we must place these events in the year 550 B. C."†

"సైరసు ఆదిమవాసులలోని రాజకుటుంబమునఁ జేరిన వాఁడు గాఁడనియు, నూత్నముగా వలసవచ్చిన యార్యుల రాజకుటుంబములం జేరినవాఁడనియు రూఢిగా నెన్నవచ్చును. ఆతఁడు పారశీకుఁడా లేక మీడియావాస్తవ్యుఁడా యనునది వివాదాంశముగ నుండవలసినదే! కాని యాతఁడు రాజై నందున బ్రభుస్థాన మాక్రమించికొని ప్రభువుగ నెన్నఁబడినపు డావిషయము ప్రధానముగాదు. ఆతఁ డేదేశస్థుఁడో యాదేశ విస్తీర్ణమెంతయో యిప్పటికిని స్పష్టముగఁ దెలి

† Vide. Encyclopaedia Brittanica, 9th. Ed, Vol. XVIII - p; 565 - Article on Persia.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుటలేదు. మీడియాసామ్రాజ్యమునం దొక చిన్న సామంతుఁడని "నబోనిడసు" చెప్పియున్నాఁడు. అది యాతనికిని పెద్దరాజునకును (సామ్రాట్టునకును) గల తారతమ్యమును గనఁబఱుపవచ్చును. ఆ కాలమునందలి చరిత్రాంశములఁ దెలియఁజేయు బాబిలోనియాదేశ చరిత్రమాతనిని (సైరసును) ఎక్బటనమును బట్టుకొని అహిదంసకుని (Astyages) జయించువఱకును అంజాన్ దేశపురాజనియు, దరువాతికాలమున పార్సు (పర్షియా) దేశపు రాజనియుఁ బేర్కొనుచున్నది. వాస్తవముగ సంప్రదాయ చరిత్రలు చెప్పుచున్నటుల సైరసు తన యుద్దేశమును నెఱవేర్చుకొనుటకుఁ బారశీకుల నాధారముఁ గావించుకొనియుండెను. అక్కారణముచేతనే వారు (పారశీకులు) సైరసును దమనాయకునిగా నేర్పాటుఁజేసికొనియుండిరి. హెరొడోటసు (Herodotus) అభిప్రాయపడినటులఁ బారశీకులు ప్రాచీనకాలమునందు మీడియనురాజులకు లోఁబడియుండినవారైనను లేక మీడియాదేశములోని యంతఃకలహములలోఁ బాల్గొనుట కదియేప్రారంభమని యెంచినను సైరసు తాను రాజ్యభ్రష్టునిఁ గావింపఁదలఁచిన చక్రవర్తిపైఁ దిరుగుబాటొనరించి తానేవిధముగ వారి సహాయ్యముఁ బొందవలసియుండెనో గుర్తెఱిఁగియుండెను."

"సైరసు పారశీకుఁడైనను గాకున్నను బారశీకుల సహాయ్యముచే మీడియాదేశపు రాజకుటుంబము వారిని సింహాసన భ్రష్టులను గావించియుండెనని స్పష్టముగ నెంచవచ్చును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అంతకంటె నా తిరుగుబాటు అధికముగఁ గనఁబడచదు. ఆ కుట్రలో మీడియనులుగూడఁ జేరియుండుటచే వారిస్థితి యందేమియు మార్పు కలుగలేదు. పారశీకులతోఁబాటు భవిష్యత్కాలమునఁ బరిపాలకులుగ నుండిరి. పారశీకరాజ కుటుంబములకును మీడియాదేశపు రాజకుటుంబములకును భేదభావ మంకురించియుండలేదు. వారుభయులమధ్యఁ గలభేదము రెండు ప్రత్యేక తెగలవారనుటమాత్రమే! తనకు సాహాయ్యపడి తన యధికారము నెలకొల్పుటకుఁ దోడ్పడిన పారశీకులకు ముందుగా గౌరవముచూపించు టకై సైరసు పారశీకులకురాజునని చెప్పికొనియుండుట యేమియు వింతగాదు. కాని యచిరకాలములోనే యింత కంటె నెక్కువగానుండు అదృష్టముండెను. పారశీకులు మీడియనులు ప్రాగ్దేశమునంతయుఁ బరిపాలించువారుగఁ జేసెను. సైరసు అహిదంసకుని బందీగాఁ దీసికొనిన తరువాత సైరసురాజ్యము లిడియా (Lydia) దేశమువఱకును విస్తరించియుండెను."[1]

"అద్భుతముగఁ జెప్పఁబడిన సంగతులనువిడిచిచూచిన 'సైరసు' అభివృద్ధినిగుఱించి హెరొడోటసుచెప్పిన చరిత్ర మావిషయమునుగుఱించి మనకు లభ్యమైన బాబిలోని యను శాసనములోని ముఖ్యాంశములకు సరిపోవుచున్నది. హెరొడోటసు మతానుసారముగ సైరసును బారశీకులును దిరుగుబాటొనరించిరి. సైరసుతోఁ గుట్రలోఁజేరిన మీడి

1 "The Article on Media & The Persians" in Harmsworth's History of the World.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాదేశస్థుఁడగుహార్పేగసు సైరసుతో యుద్ధముసేయుటకు బంపఁబడియెను. వీఁడియనుసైన్యములో గొంతభాగము పోరాటముసలిపిరి. మిగిలినభాగము సైరసుతోఁజేరుటయో పారిపోవుటయో సంభవించెను. రెండవయుద్ధములో అహిదంసకుఁ డోడింపఁబడి బందీగాఁ బట్టుకొనఁబడియెను. ఇష్టువిగ్గు, అన్షాన్ రాజగు సైరసుమీఁదికిఁ బోరాటమునకు వెళ్లెననియు, నాతనిసైన్యము తిరుగుబాటొనరించి సైరసుతోఁజేరి యాతనికి, ఓబిలెటు (బాబిలోనియా నూతన శాసనము) చెప్పుచున్నది. పిమ్మట సైరసు ఎక్బటనమును (Ecbatana- అగ్రపట్టణమును) స్వాధీనపఱచుకొని కొల్లఁగొట్టినధనమును అన్షామునకుఁ దీసికొనిపోయినట్లును జెప్పుచున్నది. బాబిలోనియా చరిత్రకారునిచేఁ జెప్పఁబడిన యా సంక్షేపచరిత్ర మహిదంసకునకును సైరసునకును, అంతకుముందు యుద్ధములు జరగియుండుననను నూహ నెంత మాత్రమును ద్రోసివేయుటలేదు. ఆ రెండు చరిత్రిలును సైన్యముయొక్క ద్రోహమును, విశ్వాసఘాతుకమును, సైరసునకు జయమును జేకూర్చెననియే చెప్పుచున్నవి. ప్రప్రథమమున సైరసునకడ్డువడి పశర్గడేయి (Pasargadae) వఱకును దఱుముకొని పోబడియెనని స్టీసిసు (Ctesis) చెప్పినకథతో బాబిలోనియను పత్రములోనికథ సరిపోవుచున్నది.

"అహిదంసకుని రాజ్యభ్రష్టతయు, ఎక్బటనమును Ecbatana-అగ్రపట్టణమును)పట్టుకొనుటయు నాఱవ (6)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరమైయుండెనని బాబిలోనియను ఓబిలెటు (శాసనము) వలనఁ దెలియుచున్నది. జ్ఞాపకార్థమేర్పఱిచిన యిప్పత్రిమునఁ జెప్పఁబడిన వత్సరములు బాబిలోనియా రాజగు నబునాయిడ్ లేక నబోనిడసు (Nabunaid or Nabonidus) కాలమునుండి లెక్కింపఁబడినట్టు లన్నివిధముల నెన్నదగియుండుటచే నీసంగతి (అనఁగా అహిదంసకుని రాజ్యభ్రిష్టత, అగ్రపట్టణమును పట్టుకొనుట, పారశీక సామ్రాజ్యము సైరసుచే నెలకొల్పఁబడుట) క్రీ. పూ. 550 సంవత్సరములో జరగియుండెనని చెప్పవలెను §

మీడియాసామ్రాజ్యాంతమును, పారశీకసామ్రాజ్యము నెలకొనిన క్రీ. పూ. 550 సంవత్సరము ప్రపంచ ప్రాచీనచరిత్రియందుఁ జాల ముఖ్యమగు వత్సరము. మీడియను సామ్రాజ్యమును పాలించిన కడపటి రాజులగు నహిదంసకుఁడు, సువక్షతరుఁడు ననువారల రాజ్యభ్రష్టులఁ గావించి మీడియను సామ్రాజ్యమును రూపుమాపి పారశీకులను మీడియనులను సమ్మేళనముఁ గావించి సింహాసనాధిష్ఠితుఁడయి పారశీకసామ్రాజ్యమును స్థాపించిన సైరసుచక్రివర్తి (Cyrus the Great) తన రాజ్యప్రారంభకాలమునుండి యనఁగాఁ గ్రీ. పూ. 550 సంవత్సరమునుండి శకకాలము లెక్కించునటులఁ జేసియుండెననియు, విస్మరింపఁజాలని యా శకకాలప్రారంభమును బ్రపంచమందలి యన్ని దేశములవారునులన్ని జాతులవారును నంగీకరించి

§ "The Article on Persia" in Encyclopaedia of Brittanioa. (9th. Edn.) Vol. XVIII p 565.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండిరనియు, గ్రీకుచరిత్రకారుఁడగు హెరొడోటసు చెప్పి యున్నాఁడు. ఇట్టి స్థితిలో నాకాలమునందలి హైందవులును సైరసునకు సువక్షతరునికాలమునందే బాబిలోనియనులతోఁ బోరాడునపుడును, బిమ్మట మీఁడియనురాజగు నహీదంసకుని మీఁదను ఆతని కుమారుఁడగు సువక్షతరుని మీఁదను దిరుగు బాటొనరించి పోరాటములు సలుపునపుడును, సైన్యమును బంపియు, వలయు ధనమొసంగియు సాహాయ్యముఁ జేసినట్టియుఁ బారశీకసామ్రాజ్య స్థాపనమొనర్చుట కన్నివిధములఁ దోడ్పడి నట్టియు, హిందూదేశపు రాజులును నాదేశపుఁ బ్రజలును, నా కాలమునఁ దమ దేశములయందుఁగూడ నీ శకకాలమును సంతోషముగ నంగీకరించియుండురనుట సహజము. "ఆసన్ మఘాసుమునయశ్శి" అను శ్లోకమునఁ బ్రస్తావించఁబడినట్టియు, జ్యోతిశ్శాస్త్రవేత్తలగు వరాహమిహిరుఁడు మున్నగువారల సిద్ధాంతగ్రంథములయందుఁ బేర్కొనఁబడినట్టియు, శకకాలము, శకేంద్రకాలము, శకనృపకాలము, శకభూపకాల మనునవి యన్నియుఁ గ్రీ. పూ. 550 సంవత్సరమున సైరసుచక్రివర్తిచే నేర్పాటుఁచేయఁబడిన పారశీకసామ్రాజ్యస్థాపనతోఁ బ్రారంభింపఁబడిన శకకాల ప్రశంసయనియే కానిపించుచున్నది. ఆ కాలమునందలి హైందవచరిత్రకారులును, సిద్ధాంతవేత్తలును, జరిత్రకారులును, సిద్ధాంతగణితములు మున్నగువానిని తెలుపుటకై పేర్కొనిన శకకాల మదియేయైనట్లు గన్పట్టుచున్నది.

ప్రాచీనాధునిక చరిత్రకారులందఱును సైరసు చక్రివర్తిచేఁ బారశీకసామ్రాజ్యస్థాపనము క్రీ. పూ. 550 సంవత్సర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మునఁ గావింపఁబడియుండినట్లు లంగీకరించిన విషయమే! ప్రాచీన గ్రీకుపండితుల ట్లే చెప్పియుండిరి. బాబిలోనియా శాసన మట్లే చెప్పుచున్నది. పారశీకులనే శకనులనియు, శకరాజుల నియు హైందవులనుచుండిరి. నూతన సామ్రాజ్యమును నెల కొల్పికొని నూతనశకమును బ్రారంభించుటచే నాతనిని శక రాజు (శకనులరాజు) అనియుందురనియుఁ జెప్పఁదగియున్నది. కావున శకనులని పేర్కొనంబడుచుండిన పారశీకుల శకమును శకకాలమనియు, (శకనులకాలమనియు) శకేంద్రకాలమనియు, శకనృపతి కాలమనియు, శకభూపకాలమనియు, బ్రాచీన హైందవులు పేర్కొనియుండిరనియుఁ జెప్పఁదగియున్నది. మఱి యు హైందవులు తమదేశ చరిత్రాంశములను తమశకాబ్దముల తోడఁ గాకుండ విదేశీయ శకాబ్దములతోఁగూడ సంబంధము గలుగఁజేసి పేర్కొనిన భవిష్యత్ కాలమునఁ గాలనిర్ణయమున కెక్కుడు సహకారిగనుండుననితలంచి యట్లు తమదేశమునాను కొనియున్న విదేశీయులగు శకనుల శకాబ్దములతోడను సంబం ధము గలుగఁజేయుచు వారిశకకాలమును బేర్కొనుచుండి నట్లును దలంపనై యున్నది.

వరాహమిహిరుఁడు మున్నగువారు సూచించిన శకకా లము శాలివాహనశకకాలమనియెంచి కొందఱు పాశ్చాత్య, హైందవ చరిత్రకారులును, బండితులును, భారతయుద్ధ కాల నిర్ణయమును గావించియుండిరి. కలియుగ ప్రవేశకాలము క్రీ. పూ. 3102 సంవత్సరమని యొప్పికొనియుండిరి. కొందఱొప్పి కొనక విపరీతసిద్ధాంతము లొనర్చియుండిరి. "ఆసన్ మఘా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సుమునయయగ"అనుశ్లోకమునఁ బ్రస్తావించబడిన శకకాలము శాలివాహన శకకాలమనుభ్రమచేఁ గ్రీ. పూ. 2448 (2526_78) సంవత్సరములకిందట యుధిష్ఠిరుని కాలమైనట్లును, గలియుగ ప్రవేశమయినపిమ్మట 653 సంవత్సరముల ప్రాంతమునఁ గురుపాండవులయుద్ధము జరగియుండినట్లును గల్హణపండితుఁడు సూచించియుండెను. ఇయ్యది ప్రాచీనహైందవ వాఙ్మయమునందుఁ జెప్పఁబడిన విషయములకు విరుద్ధముగనున్నది. భారతయుద్ధానంతరము 36 సంవత్సరములయనంతరము శ్రీకృష్ణనిర్యాణముతో కలియుగ ప్రారంభమైయుండెననియు ననఁగాఁ గల్హణుని యభిప్రాయము ననుసరించియును గ్రీ. పూ. 3102 సంవత్సరమునఁ గలియుగ మారంభమైయుండెననియుఁ జెప్పఁబడియుండెను. కల్హణుని గణితమునే సరియనియెంచినచో శ్రీకృష్ణనిర్యాణమయినపిమ్మట 653 సంవత్సరములకు భారతయుద్ధమున శ్రీకృష్ణుఁడు పాండవులపక్షమునఁ బార్థునిరథసారథియై తోడ్పడినటులఁ జెప్పవలసి వచ్చుచున్నది. కలియుగప్రవేశమయి 25 సంవత్సరములు గడచినపిమ్మట ననఁగా 26 సంవత్సరమున యుధిష్ఠిరుఁడు స్వర్గారూఢుఁడైనట్లును, లోకములో యుధిష్ఠిరుని జ్ఞాపకార్థ మప్పటినుండి లౌకికాబ్దము ప్రారంభింపఁబడియుండినట్లును జరిత్రలు చెప్పుచున్నవి. కావున కల్హణపండితుని సిద్ధాంతము చరిత్రాంశములకు విరుద్ధముగఁ గన్పట్టుటయేగాక యసంభవముగఁగూడఁ గన్పట్టుచున్నది.

వరాహమిహిరునిచేఁ జెప్పఁబడిన "ఆసన్మఘాసుమునయగ"అను శ్లోకమునుబట్టి యుధిష్ఠిరునకును శకకాలమునకును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మధ్యఁగల కాలవ్యవధి 2526 సంవత్సరములని తెలియుచున్నది. ఆశ్లోకమునఁ జేర్కొనిన శకకాలము శకసామ్రాజ్యఁప్రారంభ కాలమునుండియునాసామ్రాజ్యస్థాపకుఁడగు సైరసుచే క్రీ.పూ. 550 సంవత్సరమున నేర్పాటుసేయఁబడిన శకకాలమయియుండు నని సమ్వయముచేసినచో యుధిష్ఠిరునికాలము క్రీ. పూ. 3076 (2526 + 550) సంవత్సరమున ఫలితమైనట్లు గన్పట్టుచున్నది. కలియుగ ప్రవేశమయి 25 సంవత్సరములు గడచిన తరువాత ననఁగా 26 సంవత్సరమున యుధిష్ఠిరుఁడు స్వర్గస్థుడైనట్లు చెప్పఁ బడియుండుటచే క్రీ. పూ. 3102 సంవత్సరమునఁ గలియుగము ప్రారంభమయినటులఁ జూపట్టెడిని. ఇవియన్నియుఁ. బ్రాచీన హైందవచరిత్రలు, పురాణేతిహాసములు, ఐతిహ్యములు మున్న గునవి చెప్పుచున్నటులఁ గలియుగకాలము మున్నగువానికి సరి పోవుచున్నవి. కాన వరాహమిహిరుఁడు మున్నగువారలు చెప్పిన శకాలము, శకకేంద్రకాలము, శకనృపకాలము, శక భూపకాలము లనునవి క్రీ. పూ. 550 సంవత్సరమున సైర సుచే స్థాపింపఁబడిన శకసామ్రాజ్యకాలమనియె స్పష్టముగఁ జెప్ప నొప్పుచున్నయది. అయ్యది ప్రాచీనహైందవ వాఙ్మయ మునం దుదహరింపఁబడిన గణితములకును, గాలనిర్ణయముల కును సరిపోవుచున్నది. కలియుగ ప్రవేశకాలమునకుఁ బూర్వము 37 సంవత్సరములక్రిందట మహాభారతయుద్ధము జరగియుండ నట్లు జెప్పఁబడియుండుటచేఁ క్రీ. పూ. 3139 (3102 + 37) సంవత్సరమున మహాభారతయుద్ధము జరగియుండెనని చెప్పఁదగి యున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వరాహమిహిరుని కాలము.

ఇఁక వరాహమిహిరుని కాలమును గనుంగొనఁ బ్రయత్నింతము. వరాహమిహిరుఁడు హోరాశాస్త్రము, సిద్ధాంతద్వాదశము, బృహత్సంహిత, లఘుజాతకము, పంచసిద్ధాంతిక మొదలగు గ్రంథముల రచియించెను. పంచసిద్ధాంతికను శకనృపకాలము 427 సంవత్సరమున రచియించినటులఁ గొందఱు సెప్పుచుఁ బంచసిద్ధాంతికలోని యీ క్రిందిశ్లోక మాధారమునుచున్నారు.

"శ్లో॥ సప్తాశ్వివేదసంఖ్యం శకకాల మపాస్యచైత్రశుక్లాదా
అర్ధాస్తమితేభానౌ యవనపురే సోమదివసాద్యాః॥"[1]

వరాహమిహిరుఁడు అహర్గణితమును జేయువిధమును జెప్పుసందర్భమున జరుగుచుండు శకకాల సంవత్సరములనుండి 427 మినహాయించి పై శ్లోకములయందు నిర్వచింపఁబడిన విధమున గణితముసేయుమని చెప్పియుండెను. దీనింబట్టి వరాహమిహిరుఁడు గణితముచేయునప్పటికి శకకాలము 427 సంవత్సరములు గడచియుండెననియు నపుడే యాగ్రంథమును రచించియుండెననియు నూహించి చెప్పుచు నయ్యదియే యాతనికాలమనుచున్నారు.

వరాహమిహిరుఁడు శకకాలము 509 సంవత్సరమునఁ జనిపోయినటు లామరాజు చెప్పియుండెననుచున్నారు. వీనియందుఁ బేర్కొనఁబడిన శకకాలవత్సరములు శాలివాహన శకవ

1 Panchasidhantika Ch, I- V. 8:

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్సరములనియెంచి శాలివాహనశకము క్రీ. శ. 78 సంవత్సర మున ప్రారంభమైనట్లు జెప్పఁబడియుండుటచే వరాహమిహిరు నిచే బంచసిద్ధాంతికయందుఁ జెప్పఁబడినసంఖ్య 427 అపుడు జరుగుచున్న శకకాలవత్సరమని భావించి వరాహమిహిరుఁడు జన్మించినవత్సరము క్రీ. శ. 505 (427 + 78) సంవత్సరమయి యుండెననియు, నాతఁడు మరణించినకాలము క్రీ. శ. 587 సంవత్సరమయియుండెననియుఁ గొందఱు పాశ్చాత్య భారతీయ పండితులు సిద్ధాంతములుచేసియుండిరి. వారిచేఁ బేర్కొనఁబడిన శకకాలవత్సరములు శాలివాహన శకవత్సరములని యేలయెంచవలయునో కారణములు చెప్పినవారుకారు. క్రీ. పూ. 57 సంవత్సరమున శకస్థాపనముఁగావించిన విక్రమశకవత్సరములనిగాని క్రీ. పూ. 457 సంవత్సరమున శకస్థాపనముఁగావించిన శ్రీహర్ష వర్ధన విక్రమాదిత్య శకవత్సరములనిగాని భరతఖండమున వాడుకలోనుండు మఱియేయితర శకవత్సరములనిగాని యేలచెప్పఁ కూడదో కారణములను జూపించినవారుకారు. వరాహమిహిరుఁడు క్రీస్తుశకము తరువాతఁ జాలకాలమునకుఁ బుట్టినవాఁడని చూపింపఁదలఁచిన తమయుద్దేశ్యమునకు దాదాపు సరిపోవుచున్నందున శాలివాహన శకవత్సరములనిచెప్పియుంటిమన్న సహేతుకముగఁ గన్పట్టునేమో? వరాహమిహిరుని పంచసిద్ధాంతికలో శకకాలము 427 అని తెలియజేయు 'సప్తాశ్వివేద' సంఖ్యావాచకమును, వరాహమిహిరుని చరమకాలము శకకాలము 509 సంవత్సరమని ఆమరాజు చెప్పియుండినట్లు చెప్పఁబడు సంఖ్యావాచకమును సరియైనవేనాయనువిషయ మాలోచనీయము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కా ళి దా సు.

రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, ఋతుసంహారము, శాకుంతలము, మాళవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము, శ్రుతబోధ, శృంగారతిలకము, జ్యోతిర్విదాభరణము, ఉత్తరకాలామృతము, శృంగార రసాష్టకము, సేతుబంధము, కర్పూరమంజరి, శ్యామలాదండకము, పుష్పబాణవిలాసము, ప్రశ్నోత్తరమాల, కుంతేశ్వరదౌత్యము, రాక్షసకావ్యము, నవరత్నమాల, స్వరశాస్త్రసారమను శత్రుపరాభవశాస్త్రము మున్నగునవి కాళిదాసకవికృతములని చెప్పుచున్నారు. శాకుంతల, విక్రమోర్వశీయ, మాళవికాగ్నిమిత్రములను నాటకత్రయ గ్రంథకర్తయగు కాళిదాసును, రఘువంశము, మేఘసందేశము, కుమారసంభవములను గావ్యత్రయకర్తయగు కాళిదాసును వేర్వేఱువ్యక్తులని కొందఱనుచున్నారు. జ్యోతిర్విదాభరణకర్తృత్వము కాళిదాసున కారోపింపఁ గొందఱనుమానించుచుండిరి. కాళిదాస నామధేయులు ముప్వురు పలువురున్నటులఁ దెలియుచున్నది. పరిశోధనలుసల్పినచో నంతకధికముగనుండిన నుండవచ్చును. ఈవిషయమిట్లుండఁ గాళిదాసనామముగల కవియే లేఁడనియు, నయ్యది బిరుదు నామమనియు గొందఱనుచున్నారు. ఏది యెటులున్నను గాళిదాసకర్తృత్వమున కారోపింపఁబడినగ్రంథముల కర్తయగు కాళిదాసొక్కఁడా లేక భిన్నభిన్నవ్యక్తులాయను సంశయము వొడముచున్నది. శత్రుపరాభవ శాస్త్రమున మాత్రము గ్రంథకర్త తనపితృగోత్రములను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ ఆసీత్కాశ్యపవంశజోఽర్క తనయాతీరాధివాసోద్విజః।
శ్రౌతస్మార్తవిచారసార చతుర శ్రీభానుభట్టస్సుధీః ।
తత్పుత్రోహరిభక్తినిర్మల తనుర్జ్యోతిర్విదామగ్రణీ ।
శాస్త్రం శత్రుపరాభవాఖ్యమ కరోచ్ఛ్రీ కాళిదాసః కవిః॥"

అని చెప్పుకొనియున్నాఁడు. కాని తక్కిన గ్రంథములయందా యా గ్రంథకర్తయని చెప్పఁబడు కాళిదాసు పితృగోత్రనామములవాఙ్మానసగోచరములుగనున్నవి. మఱియుఁ గాళిదాసు జననాదికములను గుఱించి వింతకథలఁ బెక్కింటిని జెప్పుచుండిరి. వాని నిజానిజములెట్లున్నను వీ రేకాలపువారై యుండినదియుఁ జరిత్రాంశముల నారయఁ దెలిసికొనుట యనవసరముగాదు. శత్రుపరాభవ శాస్త్రకర్తయగు కాళిదాసు జ్యోతిర్విదాభరణ కర్తయగు కాళిదాసునకంటె భిన్నుఁడనియుఁ దరువాతివాఁడనియుఁ దెలియుచున్నది. జ్యోతిర్విదాభరణకర్తయగు కాళిదాసును, ఉత్తరకాలామృతకర్తయగు కాళిదాసును, మాళవాధీశుఁడగు విక్రమార్కుని కాలమునందుండినటులఁ జెప్పుకొనియున్నారు. ఈ రెండుకావ్యములకర్తయు నొకే వ్యక్తియై యుండునని తోఁచెడిని. కాళిదాసు ఉత్తరకాలామృతమును విక్రమార్కునికిఁ గృతియిచ్చిచెప్పినట్టందలి ప్రథమశ్లోకములగు

"శ్లో॥ శ్రీమద్వక్త్రచతుష్టయాచ్యుత హరస్వర్నాయకాద్యైస్సురైః । కార్యారంభవిధౌ సమర్చిత పదద్వంద్వం ద్విపేంద్రాననం।పాశాద్యాయుధలడ్డుకప్రవిలసద్ధస్తైశ్చతుర్భిర్యుతం।
శ్రీమద్విక్రమ సూర్యపాలనవరం వందే భవానీసుతమ్ ॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో॥ కామేశస్య సువామభాగనిలయాం భక్తాభిలేష్టార్థదాం।
శంఖం చక్రమథాభయంచవరదం హస్తైర్దధానాం శివాం।
సింహస్థాం శశిఖండమౌళి లసితాం దేవీం త్రినేత్రోజ్వలాం।
శ్రీమద్విక్రమ సూర్యపాలనవరాంవందేమహాకాళికామ్॥"

అను వానివలనఁ దెలియుచున్నది.

జ్యోతిర్విదాభరణమును రచించిన కాళిదాసు దానది వరలో రఘువంశాది కావ్యత్రయమును రచియించియుండి నట్లును, శకేశ్వరుఁడగు రూమకేశాధిపతిని మహాసంగ్రామమున జయించి ఉజ్జయినిని గ్రహించినవాఁడును, శంక్వాది పండిత శ్రేష్ఠులను, అనేకమందిమహాకవులను, వరాహమిహిరాది జ్యోతిర్విదులను బోషించువాఁడును ఉజ్జయినీచక్రవర్తియు నగు విక్రమార్కునకు స్నేహితుఁడై నట్లును, విక్రమార్కునాస్థాన మందుండు నవరత్నములలో దానొకఁడై నట్లును, జెప్పుకొని యున్నాఁడు.

"శ్లో॥ యోరూమకేశాధిపతిం శకేశ్వరం
జిత్వాగృహీతోజ్జయినీం మహాహవే।
ఆ నీయసంభ్రామ్య ముమోచతం త్వహో
శ్రీ విక్రమార్కస్సమసహ్య విక్రమః॥

శ్లో॥ శంక్వాదిపండితవరాః కవయస్త్వనేకే
జ్యోతిర్విదస్యమభవంశ్చవరాహపూర్వాః ।
శ్రీవిక్రమార్కనృపసం సదిమాన్యబుద్ధి
స్తైరప్యహంనృపసఖాకిల కాళిదాసః॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో॥ కావ్యత్రియం సుమతికృద్రఘువంశపూర్వం ।
పూర్వం తతస్మృతిహితం శ్రుతికర్మవాదం ।
జ్యోతిర్విదాభరణకాల విధానశాస్త్రం ।
శ్రీ కాళిదాసకవితో హితతోబభూవ॥

* * *

శ్లో॥ ధన్వంతరిక్షపణకామరసింహ శంకు
వేతాలభట్ట ఘటకర్పర కాళిదాసాః।
ఖ్యాతోవరాహమిహిరో నృపతేస్సభాయాం
రత్నానివై వరరుచిర్నవ విక్రమస్య॥*

మఱియు నీజ్యోతిర్విదాభరణమును గలియుగాబ్దము 3068 సంవత్సరమున రచియించినటుల జెప్పియున్నాఁడు.

శ్లో॥ వర్షేఃసింధురదర్శనాం బరగుణై ర్యాతేకలౌసంస్థితే(3068)
మాసేమాధవసంజ్ఞితేఽత్రవిహితోగ్రంథక్రియోపక్రమః॥♦

కలియుగము 3068 సంవత్సరములు గడచుచుండఁగా మాధవమాసమునందనఁగా వైశాఖమాసమునం దీగ్రంథరచన నుపక్రమించినటుల జెప్పుకొనియున్నాఁడు. ఇప్పుడు కలియుగాబ్దము 5030 సంవత్సరము జరుగుచున్నది. కావున రఘువంశాదికావ్య కర్తయగు కాళిదాసు జ్యోతిర్విదాభరణ మిప్పటికి 1962 (5030—3068) సంవత్సరములకిందట ననఁగాఁ క్రీ. పూ. 33 (1962—1929) సంవత్సరమున రచించినటు లగపడుచున్నది.

---

* (జ్యోతిర్విదాభరణం—22 ఆశ్వాసము.)
♦ జ్యోతిర్విదాభరణము 22—ఆశ్వాసము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ మహాకవి తాను మాళవదేశాధీశుఁడగు విక్రమార్కు నాస్థానమునందుండినట్లు స్పష్టముగఁ జెప్పఁకొనియుండెను. మాళవదేశాధీశుఁడగు విక్రమార్కుఁడు క్రీ. పూ. 57 సంవత్సరమున విక్రమశకము నేర్పాటుసేసినటులఁ బ్రాచీనచరిత్రలు చెప్పుచున్నవి. విక్రమార్కు నాస్థానమునందుండు నవరత్నములలోఁ దానొకఁడనని జ్యోతిర్విదాభరణమునఁ జెప్పియుండిన

"శ్లో॥ ధన్వంతరిక్షపణకామరసింహ శంకు
వేతాళభట్ట ఘటకర్పర కాళిదాసాః
ఖ్యాతో వరాహమిహిరోనృపతేః సభాయాం
రత్నానివై వరరుచిర్నవ విక్రమస్య॥

అను శ్లోకమునుబట్టి ప్రఖ్యాతిఁజెందిన వరాహమిహిరుఁడు, మహాకవి కాళిదాసునకును, మాళవదేశాధీశుఁడగు విక్రమార్కునకును సమకాలికుఁడయినట్లు స్పష్టమగుచున్నది. నవరత్నములగు వరాహమిహిర కాళిదాసాదుల నాస్థానపండితులుగాఁ గల యీ విక్రముఁడెప్పటివాఁడై నదియు స్పష్టముగఁ దెలిసికొనఁ గలిగిన వరాహమిహిర కాళిదాసాదులకాలమును గనుఁగొనుటకు సాహాయ్యకారిగనుండును.

నే పా ళ వం శా వ ళీ ప్ర శం స.

నేపాళదేశమును బరిపాలించిన రాజవంశములలో నాఱవదియగు ఠాకురువంశమునఁ దొల్లింటిప్రభువగు నంశువర్మ పరిపాలన మొనర్చుకాలమున మాళవాధీశుఁడగు విక్రమాదిత్యుఁడు నేపాళదేశమునకు వచ్చినట్లును నొకశకము నేర్పాటుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గావించినట్టును నేపాళవంశావళి చెప్పుచున్నది. * ఈ వంశావళి క్రీ. పూ. 3102 సంవత్సరమునఁ బ్రవేశమైన కలియుగప్రవేశమునకుఁ బూర్వమునుండియు పదియేఁడవ శతాబ్దమువఱకు నేపాళదేశమును బరిపాలించిన రాజవంశములయొక్కయు నానావంశములలోఁజేరిన పరిపాలకులయొక్కయు, వంశావళులను, వారివారి రాజ్యపరిపాలనాకాలపరిమితులు మున్నగు విషయములను జెప్పుచున్నది. అందు నేపాళదేశమునుబరిపాలించిన మొదవరాజవంశము సూర్యవంశమనియు,నావంశమునభూమివర్మ మొట్టమొదటివాఁడనియు, నాయన కలియుగము 1389 సంవత్సరమున బట్టాభిషిక్తుఁడయ్యెననియుఁ జెప్పఁబడియున్నది. భూమివర్మ క్రీ. పూ. 1713 (3102-1389) సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడై యుండెను. ఆ యా రాజవంశములలోఁ బరిపాలించిన రాజుల పరిపాలనాకాలములు కలియుగాబ్దములలోఁ జెప్పఁబడియున్నవి. ఆ వంశావళియందుఁ జెప్పఁబడిన కాలపరిమితులను బట్టి సూర్యవంశములో నిఱువదియేడవ ప్రభువగు శివదేవవర్మ క్రీ. పూ. 338 సంవత్సరమునఁ బరిపాలన సలుపుచున్నటుల స్పష్టముగఁ గన్పట్టుచున్నది. ఆఱవవంశమగు ఠాకురువంశములో మొట్టమొదటిప్రభువగు నంశుమంతుఁడు కలియుగాబ్దము 3000 సంవత్సరమునఁ బట్టాభిషిక్తుండయినటుల స్పష్టముగఁ జెప్పఁబడియుండెను. అయ్యది క్రీ. పూ. 101 సంవత్సరమగుచున్నది. అంశుమంతుఁ డఱువదెన్మిదేఁడులు పరిపాలన మొనర్చినట్లు చెప్పఁబడియుండెను. కావున అంశుమంతుఁడు క్రీ. పూ. 101

---

* Nepal Vamsavali- published in Indian Antiquery vol, XIII pp. 411-428

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరము మొదలు క్రీ. పూ. 33 సంవత్సరమువఱకు రాజ్యమును బాలించినటులఁ జెప్పనగును. ఈ అంశుమంతుని పరిపాలనాకాలమున మాళవాధీశుఁడగు విక్రమాదిత్యుఁడు నేపాళదేశమునకుంజని శకము నేర్పాటుఁగావించెనని చెప్పఁబడియుండుటచే నయ్యది క్రీ. పూ. 101 క్రీ. పూ. 33 సంవత్సరముల మధ్యకాలములోనై యుండునని స్పష్టముగఁ దేలుచున్నది.

ఐదవరాజవంశమగు సూర్యవంశమున కట్టకడపటివాఁడును 31 రాజును అగు విశ్వదేవవర్మకు నంశుమంతుఁ డల్లుఁడయినట్లును, విశ్వదేవవర్మ యనంతరము రాజ్యమునకు వచ్చినట్లును జెప్పఁబడియున్నది. విశ్వదేవవర్మ 51 సంవత్సరములు పరిపాలనసల్పెను. విశ్వదేవవర్మకుఁ బూర్వము విష్ణుదేవవర్మ 47 సంవత్సరములును, నాతనికి ముందు భీమదేవవర్మ 36 సంవత్సరములును, భీమదేవవర్మకు ముందు నరేంద్రవర్మ 42 సంవత్సరములును, నరేంద్రవర్మకుఁ బూర్వము శివదేవవర్మ 61 సంవత్సరములును, బరిపాలన మొనర్చినట్లును జెప్పఁబడియున్నది. కలియుగాబ్దము 3000 సంవత్సరమునం దనఁగాఁ క్రీ. పూ. 101 సంవత్సరమున విశ్వదేవవర్మయనంతర మాతని యల్లుఁడును ఠాకురువంశములో మొట్టమొదటివాఁడు నగునంశుమంతుఁడు పట్టాభిషిక్తుఁడయ్యెనని చెప్పఁబడియుండుటచేఁ విశ్వదేవవర్మ పరిపాలనము క్రీ. పూ. 101 సంవత్సరమునాఁటి కంతమైనట్లు గన్పట్టుచున్నది. కావున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అంశుమంతుఁడు క్రీ. పూ. 101 మొ॥ క్రీ. పూ. 33 వఱకును

నైదవరాజవంశమగు సూర్యవంశములో 31 రాజగు విశ్వదేవవర్మ		,,	152	,,	,,	101	,,
30 ,,	విష్ణుదేవవర్మ	,,	199	,,	,,	152	,,
29 ,,	భీమదేవవర్మ	,,	235	,,	,,	199	,,
28 ,,	నరేంద్రవర్మ	,,	277	,,	,,	235	,,
27 ,,	శివదేవవర్మ	,,	338	,,	,,	277	వరకును

రాజ్యపాలనముఁ గావించినటులఁ దెలియుచున్నది.

ఈ శివదేవవర్మశాసనములందు హర్షశకవత్సరములుదాహరింపఁబడియుండెను. ఇతనికిఁ బరమభట్టారక మహారాజాధిరాజ శివదేవవర్మయని సంపూర్ణబిరుదునామము గలదు. ఇతని శాసనములం దొకదానియం దీతఁడు హర్షశకము 119 సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడయినటులఁ జెప్పికొనియుండెను. డాక్టరు ఫ్లీటు మున్నగుపాశ్చాత్యపండితులీశివదేవవర్మపేర్కొనిన హర్షశకవర్షములు కన్యాకుబ్జమును గ్రీ. శ. 606 సంవత్సరప్రాంతమునఁ బరిపాలనసల్పినట్లుఁ జెప్పఁబడు హర్షవర్ధన శిలాదిత్యునిచే స్థాపింపఁబడిన శకవత్సరములనిచెప్పుచు శివదేవవర్మ క్రీ. శ. 725 (606 + 119) సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడయ్యెనని నిర్ధారణచేయుచుఁ గడుసాహసముతో నేపాళరాజవంశావళియందు కలియుగాబ్దవత్సరములు తప్పుగాఁజెప్పఁబడియెనని త్రోసివేయుచు, చరిత్రాంశముల తాఱుమాఱు గావించియుండిరి. హర్షశబ్దనామసామ్యము కనఁబడినంతమాత్రమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కన్యాకుబ్జమున కధీశుఁడగుహర్షవర్ధనశిలాదిత్యుఁడే యా శకకర్త యని యిమ్మహనీయు లాకాశపంచాగము గుణించి ప్రాచీనవాఙ్మయమునం దుల్లేఖింపఁబడిన చరిత్రాంశములన్నియుఁ దప్పుల తడకయని మనకుఁ బ్రసాదించిన గగనకుసుమహారముల కూర్పెంతవఱకు నిలుచునో కనుఁగొందము.

హ ర్ష శ క ప్ర శం స.

కన్యాకుబ్జమునకురాజగు హర్షవర్ధనశిలాదిత్యుఁడు క్రీస్తుశక మేఁడవశతాబ్దాదిని కన్యాకుబ్జ (కనోజి) రాజ్యమును బరిపాలించియుండినట్లు జెప్పుచున్నారు. ఆయన శకస్థాపనముఁ గావించియుండినట్లు లెచ్చటను చెప్పఁబడియుండలేదు. బాణకవి యాతని యాస్థానపండితుఁడుగనుండి యాతనిచరిత్రమును వ్రాసియుండెను. హర్షవర్ధన శిలాదిత్యుఁడు పరిపాలనసల్పిన కాలమునఁ జైనాదేశయాత్రికుఁడగు హూనుత్సాంగు భరతఖండమునఁ బర్యటనముసలిపినట్లు జెప్పఁబడియుండెను. ఆయన క్రీ. శ. 629 మొదలు 645 సంవత్సరమువఱకుఁ బర్యయటనము సేసినటులఁ జెప్పుచున్నారు. ఆతఁడు భరతఖండముయొక్క చరిత్రాంశములఁ గొన్నింటిని రచించెను. అందుఁ గన్యాకుబ్జ ప్రభువగు హర్షవర్ధనశిలాదిత్యుఁడు శకము నేర్పాటుఁగావించిన టులఁ జెప్పఁబడియుండలేదు. ఇతరచరిత్రలును గన్యాకుబ్జమునఁ బరిపాలనసల్పిన హర్షవర్ధనశిలాదిత్యుఁడు తనపేర నూతనశకము నేర్పాటుఁగావించియుండినట్లు చెప్పకుండినను నాతని యాస్థాన కవియై యాతని జీవితచరిత్రను రచించిన బాణకవియైనను జెప్పకుండునా? ఆకాలమునభారతదేశమునఁ బర్యటనమొనర్చిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హానుత్సాంగేని ఆవిషయమునుజెప్పకుండునా? అది యుపేక్షించియూఱకుండవలసిన విషయమా? కాదు. క్రీస్తుశక మేడవ శతాబ్దాదియందుఁ గన్యాకుబ్జమును బాలించినటులఁ జెప్పబడు హర్షవర్ధనశిలాదిత్యుఁడే యొకనూతనశకస్థాపనముఁగావించియుండినచో వారావిషయమును దప్పక యుదాహరించియేయుండెడి వారు. వారలెవ్వరును హర్షవర్ధనశిలాదిత్యుఁడు శకస్థాపనమొనర్చినటులఁ జెప్పియుండమి కన్యాకుబ్జప్రభువగు హర్షవర్ధనశిలాదిత్యుఁడు శకస్థాపనముఁ గావించియుండ లేదనియు, నేపాళవంశావళిలోఁజేరిన పరమభట్టారక మహారాజాధిరాజ శివదేవవర్మ యొక్క శాసనములో నుదాహరింపఁబడిన హర్షశకమునకును, గ్రీ. శ. ఏఁడవ శతాబ్దమునఁ గన్యాకుబ్జమును బరిపాలించినట్లు జెప్పఁబడు హర్షవర్ధనశిలాదిత్యునకును సంబంధమేమియు లేదని స్పష్టముగఁ జెప్పఁదగియున్నది.

శివదేవవర్మశాసనమునఁ జెప్పఁబడిన హర్షశకప్రశంస కన్యాకుబ్జమునుబాలించిన శ్రీహర్షవర్ధనశిలాదిత్యునకు సంబంధములేదనిచెప్పుచో నీక నది యేశకప్రశంసయై యుండెనో కనుఁగొనవలసియుండును. నేపాళవంశావళి చరిత్రయందుఁ గలి యుగాబ్దవత్సరముల సంఖ్యలను, నా యా వంశములయందుఁ జేర్కొనబడిన యా యా రాజుల పరిపాలనాకాలపరిమితి వత్సరములును, స్పష్టముగఁ జెప్పఁబడినవి. వాని నాధారముగఁ దీసికొని గణితమువేసిన హర్షవత్సరముల జేర్కొనుచు శాసనమును బ్రచురముజేసిన పరమభట్టారక మహారాజాధిరాజ శివదేవవర్మ క్రీ. పూ. 338 సంవత్సరము మొదలు క్రీ. పూ. 277

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరమువఱకుఁ బరిపాలన మొనర్చియుండునని యిదివఱలో గనుఁగొనియుంటిమి. ప్రస్తుతప్రస్తావనశాసనమునుబట్టి యీ శివ దేవవర్మ హర్షసంవత్సరము 119 సంవత్సరమున సింహాసనాధిష్ఠి తుఁడైనట్లు గన్పట్టుటచే నాతనిచేఁ బేర్కొనఁబడిన హర్షశకము క్రీ. పూ. 457 (338 + 119) సంవత్సరమునఁ బ్రారంభమయి నటులఁ జెప్పవలసియుండును.

అటులేని యేఁడవ శతాబ్దాదియందుఁ గన్యాకుబ్జమును బాలించినట్లు జెప్పఁబడు శ్రీహర్షవర్ధనశిలాదిత్యుని ప్రశంస కాదనియే స్పష్టముగఁ జెప్పఁదగియుండును. ఇఁక నే శకవత్సర ములను సూచించుచుండెనో కనుఁగొనవలసియుండును. మాళవ దేశాధీశుఁడగు శ్రీహర్షుఁడు క్రీ. పూ. 457 సంవత్సరమున శకనులనుజయించి భారతదేశమునుండి (భరతఖండమునుండి) తఱిమివైచి హర్షశకము నేర్పాటుఁ గావించియుండినట్లు లిది వఱలోఁ జెప్పియుంటిమి. ఆ దిగ్విజయము తరువాత శ్రీహ ర్షుఁడు ‘శకారి’ యనియు, ‘శకాంతఁకుడ’ నియు ‘విక్రమాదిత్యుఁడ’నియు బిరుదు నామములనుగూడ బొంది యుండెను. భరతఖండమునఁ గొంతభాగము నాక్రమించు కొని నూతనరాజ్యము నేర్పాటుగావించుకొని పరిపాలించుచుం డిన విదేశీయులగు శకనులను శ్రీహర్షుఁడు జయించి భారతదేశ మునుండి పారదోలియో—లేక లోఁబఱచుకొనియో—తిరిగి హిందూరాజన్యుల పరిపాలనముక్రిందకు గొనివచ్చుట హైంద వులెల్లఱును సంతసింపఁదగినవిషయమే యైయున్నది. అయ్యది దేశచరిత్రియందుఁ బ్రధానమగుమార్పుగ నెంచఁదగియుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అక్కారణమునఁ దనవిజయసూచకముగ నేర్పాటుగావింపబడిన శకమును హైందవరాజులెల్లలు సంగీకరించి తమతమదేశముల యందు వాడుకొనుచుండిరనిన యసంభవమేమియుఁ గన్పట్టదు. అటులనే నేపాళదేశమునందును హర్షశకమును బేర్కొనియుండి రనుటకు సందేహమేమియుఁ గానరాదు. కనుకనే శివదేవవర్మ హర్షశకవత్సరముల ప్రశంస గావించియుండెనని చెప్పనగును. మాళవదేశాధీశుఁడగు శ్రీహర్షునిచే స్థాపింపఁబడిన శకము క్రీ. పూ. 457 సంవత్సరమునం బ్రారంభమైయుండుటచేతను, శివ దేవవర్మ హర్షవత్సరములు 119లో పట్టాభిషిక్తుఁడయినటులఁ జెప్పఁబడియుండుటచేతను, శివదేవవర్మ క్రీ. పూ. 338 (457-119) సంవత్సరమునఁ బట్టాభిషిక్తుఁడైనటులఁ గన్పట్టుచున్నది. ఇయ్యది నేపాళవంశావళియందుఁ బేర్కొనఁబడిన కలియుగాబ్దముల గణితమునుబట్టినచ్చెడు శివదేవవర్మపరిపాలనా ప్రారంభ కాలము క్రీ. పూ. 338 సంవత్సరమునకు సరిపోవుచున్నది.

ఈ హర్షశకప్రశంస హైందవవాఙ్మయమునంగాక సుప్రసిద్ధ మహమ్మదీయ చరిత్రకారుఁడగు "అల్బెరూనీ" పండితుఁడు రచించిన హిందూదేశచరిత్రమునందును గావింపబడియుండెను. హర్షశకము ముఖ్యముగ నేపాళదేశమునందును, ఉత్తర హిందూదేశమునందును వ్యవహరింపఁబడుచుండినటులఁ జెప్పియున్నాఁడు. పారశీకులు ప్రధానముగ నేర్పఱుచుకొనిన యాదగర్దు (Yazdagard) వత్సరము (Gauge Year) 400 వత్సరమును హిందూదేశమునందప్పటికి వాడుకలోనుండిన ముఖ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శకముల వత్సరములకుసరిపోల్చి చెప్పియుండెను. ఆ సంవత్స
రము అనఁగా 400 సంవత్సరము

శ్రీహర్షశకము	1488	సంవత్సరమును
విక్రమశకము	1088	,,
శాలివాహనశకము	953	,,
కలియుగాబ్దము	4132	,,

అయి యుండెనని చెప్పియున్నాడు.[1]

పారశీకుల ప్రమాణవత్సరమగు 400 సంవత్సరము క్రీ. శ. 1031 సంవత్సరమని చరిత్రకారులంద ఱొప్పుకొనుచున్నారు. ఈ మహమ్మదీయ చరిత్రకారుఁడు చెప్పినగణితమునుబట్టి

కలియుగము	క్రీ. పూ.	3102	సంవత్సరమునను
శ్రీహర్షశకము	,,	457	,,
విక్రమశకము	,,	57	,,
శాలివాహనశకము	క్రీ. శ.	78	,,

ప్రారంభమయ్యుండినటుల స్పష్టపడుచున్నది.

హైందవ ప్రాచీనవాఙ్మయ చరిత్రలయం దుల్లేఖింపఁ బడిన చరిత్రాంశములను గనుఁగొనుపట్టున నా యా వాఙ్మయ చరిత్రలయందుఁ జెప్పఁబడిన శకాబ్దములను గాలపరిమితులను గణితపద్ధతులను గనుఁగొనుటయు, వాని ననుసరించిన సరియగు కాలనిర్ణయముసేయుట కనువగునా కాదా యని చూచుటయు, వీనికి నన్యములగు నిదర్శనము లెవ్వియైననున్నవేమో తెలిసి

1 Vide. 'Alberuni's' India, - translated & published by Dr. E. C. Sachan - Vol II- Chap 49- pp. 5-7.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొనుటయు, నితరదేశచరిత్రజ్ఞులరచన లెవ్వియేనిఁగలవేమో లక్షించుటయు, వీని నన్నింటిని విమర్శించి సమన్వయముఁజేసి కాలనిర్ణయ సిద్ధాంతములఁజేయ గడంగుటయుఁ జరిత్రకారుల కర్తవ్యము. తాము ముందుగనే యూహించి నిశ్చయించిన యభిప్రాయముల కనుకూలించునట్లు లేదేనొక శకకాలమున కింకొక శకకాల మంటఁగట్టి ప్రాచీనహైందవులచేఁ జెప్పఁబడిన కాలనిర్ణయములను జరిత్రాంశములను దాఱుమాఱొనర్చి ప్రాచీనహైందవవాఙ్మయము, చరిత్రలు, పురాణములు మున్నగునవన్నియు దోషభూయిష్టములనియు, హంసపాదులుపెట్టి వ్రాయఁబడినవనియు, గొండంతల గోఱంతలఁగావించి, కుతర్కములఁజేయుచుఁ ద్రోసి రాజనఁ జూచుటయు, విపరీతసిద్ధాంతములఁ గావించుటయుఁ జరిత్రకారుల ధర్మము గాదు. నేపాళరాజవంశావళిని ద్రోసిరాజనుటయు, నందుఁ జేర్కొనబడిన రాజులలో నొకరగు శివదేవవర్మ తన శాసనములందొకదానియందు హర్షశకము 119 సంవత్సరమున సింహాసనాధిష్ఠితుఁడయినట్లు జెప్పుకొనియుండుటచేనామసామ్యము నాధారముగాఁదీసికొని కన్యాకుబ్జమును బాలించిన శ్రీహర్షవర్ధనశిలాదిత్యునిచే నొకశకము స్థాపింపఁబడినట్లును, శివదేవవర్మశాసనమునఁ జేర్కొనఁబడినవత్సరము లాశకవత్సరములే యనియు లోకమును భ్రమింపఁజేయుచు డాక్టరు ఫ్లీటు మున్నగువారిచేఁ బ్రసాదింపఁబడిన గగనకుసుమహారమునందలి కుసుమములు తమంతటఁ దామువిడివడి యెట్లు భూపతనమగుచుండెనో కనుఁగొంటిరా? క్రీ. శ. 1031 సంవత్సరమున భారతదేశ చరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రను రచించిన అల్బెరూనీ పండితుఁడప్పటికి భారతదేశమున వాడుకలోనుండిన బెక్కుశకములను వానివత్సరములను బ్రశంస గావించియుండెనేగాని కన్యాకుబ్జమును (కనోజి - Kanouj)ని బరిపాలించిన హర్షవర్ధశిలాదిత్యుఁ డొకశకమును స్థాపించియుండి నట్లుగాని, యట్టి శకవత్సరము లెచ్చటనైనను వాడుకలోనుండి నట్లుగాని చెప్పియుండలేదు. అయ్యదియుఁ గన్యాకుబ్జమును బాలించిన హర్షవర్ధన శిలాదిత్యుఁ డొకశకమును స్థాపించియుం డలేదనియు, నాతనిపేరుతో హైందవులొకశకమును బ్రశంసించి యుండలేదనియుఁ బ్రబలనిదర్శనముగ జెప్పఁదగియున్నది. కావున డాక్టరు ఫ్లీటు (Dr. Fleet) మున్నగువార లద్దానింగూర్చి చేసిన కాలనిర్ణయవిధానము సరికాదనియు, దప్పనియు, స్పష్టముగఁ జెప్పఁదగియున్నది.

వి క్ర మ శ క ప్ర శం స.

మహమ్మదీయ చరిత్రకారుఁడగు "ఆల్బెరూనీ" పండితుఁడు విక్రమశకము క్రీ. పూ. 57 సంవత్సరమునఁ బ్రారంభమయినట్లు జెప్పియుండెను. క్రీ. పూ. 57 సంవత్సరమునుండి ప్రచారమందుండిన విక్రమశకము ఉజ్జయినీ ప్రభువగు విక్రమాదిత్యునిచేఁ బ్రచారముసేయఁబడిన శకమైయుండినట్టులంద ఱంగీకరించి యుండిరి. కాన మాళవదేశాధీశుఁడగు విక్రమాదిత్యునిచే నేర్పాటుఁజేయఁబడిన విక్రమశకము క్రీ. పూ. 57 సంవత్సరమునఁ బ్రారంభమయినటుల స్పష్టముగఁజెప్పదగియున్నది. ఇయ్యదియుఁ గలియుగాబ్దము 3000 సంవత్సరమున సింహాసనాధిష్ఠితుఁడై క్రీ. పూ. 101 సంవత్సరము మొదలు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రీ. పూ. ౩౩సంవత్సరమువఱకు నేపాళదేశమున రాజ్యపాలనమొన రించిన యంశుమంతుని పరిపాలనాకాలమున మాళవదేశాధీశుఁడగు విక్రమాదిత్యుఁడు నేపాళదేశమునకు వెడలి యొకశకము నందు నేర్పాటుఁజేసియుండెనని చెప్పఁబడిన చరిత్రాంశమునకును సరిపోవుచున్నది.

ప్రొఫెసరు మాక్సుముల్లరు (Prof. Max Muller) పండితుఁడు వరాహమిహిరాదిసిద్ధాంత శాస్త్రవేత్తలు వారి సిద్ధాంతగ్రంథములయం దుదాహరించిన శకకాలము శాలివాహనశకకాలమే యనిభావించి క్రీ. పూ. 57 సంవత్సరమున విక్రమశకమును స్థాపించిన విక్రమాదిత్యుని యాస్థానపండితులుగనుండు నవరత్నములలో వరాహమిహిరుఁడొక్కఁడై యుండినచో నా విక్రమాదిత్యుఁడు క్రీ. శ. ౬ఱవశతాబ్దమందుండిన వాఁడుగ నుండవలెనని చెప్పియుండిరేగాని కారణములఁ జూపెట్టినవారుకారు. ప్రొఫెసరు వీబరు (Prof. Weber)పండితుఁడీ విక్రమాదిత్యునిఁ గ్రీ. శ. 1050 సంవత్సరమునఁ బరిపాలించుచున్న భోజుఁడేనని చెప్పసాహసించిరి. కాని నిదర్శనములఁ జూపినవారుకారు. క్రీ. పూ. 57 సంవత్సరమున మాళవదేశమును బరిపాలించిన విక్రమాదిత్యునకే భోజుఁడను నామాంతరముండియుండునని యేలచెప్పఁగూడదో? ఇందులకు ముఖ్యకారణమిదివఱలోఁ జెప్పినట్లు హైందవప్రాచీనత కాధునికత్వము నారోపింపఁదలంచుటయేనని స్పష్టముగఁ జెప్పనొప్పును. హైందవప్రాచీన చరిత్రాంశములవాస్తవమును గనుఁగొనుటకు సక్రమ పరిశీలనావిమర్శలనుగావించినట్లు గన్పట్టదు. అటులఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గావించకపోవుటయేగాక క్రీ. పూ. 57 సంవత్సరమునఁ బ్రారం భమైన విక్రమశకము యథార్థముగ నాసంవత్సరముననే ప్రారంభమైయుండలేదనియుఁ, గీస్తుశకప్రారంభమైనయాఱవశతాబ్దముననో పదియవశతాబ్దముననో సిద్ధాంతవేత్తలు సిద్ధాంతములఁజేయుచుఁ దమసిద్ధాంతములకుఁ బ్రాచీనతను గలుగఁజేయుటకై కల్పించుకొనిన యొక సాంకేతికశకమనియుఁ బాశ్చాత్య పండితులును వారి యనుయాయులును గొందఱు చెప్ప సాహసించిరి. ప్రొఫెసరు వీబరుపండితుని వితండవిమర్శనావిధానమును గనఁబఱచుటకై మఱియొక విషయమును గనఁబఱచెదను. అయ్యదియు శకకాలనిర్ధారణప్రశంశకు సంబంధించియుండుటచే నిచటఁ జెప్పవలసివచ్చుచున్నది.

భాస్కరాచార్యుల కాలప్రశంస.

మహేశ్వరోపాధ్యాయుల (మహాదేవుని) కుమారుఁడగు భాస్కరాచార్యులు (భాస్కరుఁడు) సిద్ధాంతశిరోమణి, కర్ణకుతూహలము, లీలావతీగణితము, బీజగణితము మున్నగు గ్రంథముల రచించియుండెను. భాస్కరాచార్యులు సిద్ధాంతశిరోమణియందలి గోళాధ్యాయమునఁ దానాగ్రంథమును రచించుట కారంభించినకాలమును, దన జననకాలమును దెలుపుచు నీ క్రిందిశ్లోకమును జెప్పియున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ రసగుణపూర్ణ (1036) మహీసమ శకనృపసవయేఽభవన్మమోత్పత్తిః
రసగుణవర్షేణ (36) మయా సిద్ధాంతశిరోమణీరచితః॥"[1]

శకనృపకాలము 1036 సంవత్సరమునఁ దాను జన్మించినట్లును దనకు 36 సంవత్సరముల వయసున సిద్ధాంతశిరోమణి గ్రంథమును రచించినట్లును జెప్పుకొనియుండెను. సిద్ధాంతశిరోమణి శకనృపకాలము 1072 సంవత్సరమున రచింపఁబడినట్లు దెలియుచున్నది. ఇందుఁ జెప్పఁబడిన శకనృపకాలము శాలివాహన శకాబ్దమున కంటఁగట్టి భాస్కరుఁడు క్రీ.శ. 1114 (1036 + 78) సంవత్సరమున జన్మించియుండెననియు, "సిద్ధాంతశిరోమణి" గ్రంథమును క్రీ. శ. 1150 (1072 + 78) సంవత్సరమున రచించియుండెననియు, మన పాశ్చాత్యపండితులును వారియనుయాయులగు భారతీయపండితులును గొందఱు వ్రాసియుండిరి. సుప్రసిద్ధమహమ్మదీయచరిత్రకారుఁడగు ఆల్బేరూనీ పండితుఁడు హిందూదేశచరిత్రను వ్రాసియుండెనని తెలిసికొనియుంటిమి. అతఁడాచరిత్రను గీ. శ. 1031 సంవత్సరమున వ్రాసియుండెను. ఇయ్యది పాశ్చాత్యపండితులసిద్ధాంతము ననుసరించి భాస్కరుని జన్మవత్సరమని చెప్పబడు సంవత్సరమునకుఁ బూర్వము 84 (1114-1030) సంవత్సరములక్రిందటనే వ్రాయఁబడియుండినటుల స్పష్టముగఁ గన్పట్టుచున్నది.

---

1 సిద్ధాంతసిరోమణి—గోళాధ్యాయము. p. 401. Verse 58. (Lucknow Editn.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆల్బేరూనీపండితుఁడు మహాదేవుని(మహేశ్వరోపాధ్యా యుని) కుమారుఁడగు భాస్కరునిచే రచింపఁబడిన కర్ణసార మను (కర్ణకుతూహలము) గ్రంథము తమదేశములో గ్రీస్తుశక ము తొమ్మిదవ శతాబ్దప్రాంతముననే ప్రచారములోనుండినటులఁ జెప్పియున్నాడు. దీనివలనఁ బాశ్చాత్యపండితులచే భాస్కరుని జన్మకాలమని చెప్పఁబడినసంవత్సరమునకుఁ బూర్వము షుమా రు మూఁడుశతాబ్దములకాలముక్రిందటనే ప్రచారములోనుండి నటులఁ దెలియుచున్నది. ఇయ్యది భాస్కరాచార్యుని జన్మ కాలము క్రీ. శ. 1114 సంవత్సరమని పాశ్చాత్యపండితులచేఁ జేయఁబడిన సిద్ధాంతములను మొదలంట నిర్మూలముఁగావించు చున్నది. ఆల్బేరూనీపండితుని రచనలు భాస్కరునిచేఁ జేర్కొ నఁబడిన శకనృపకాలము శాలివాహనశకకాలము గాదనియు మఱియొకశకకాలమైయుండుననియు స్పష్టముగభోధిం చుచున్నవి. ఇవ్విషయము ప్రొఫెసరు వీబరు(Prof. Weber) పండితుని కలవరపరచినది. రామాయణకథ మిథ్యయని చెప్పు టకు సాహసింపఁ దొడ్పడినవాదపటిమ వారికిచట నుపకరించి నదిగాదు. ఆకాశపంచాంగముల గుణించి యూహాపోహాలచే హైందవప్రాచీనచరిత్ర కాలనిర్ణయములుగావించి నిర్మింపఁదలఁ చిన యాకాశహర్మ్యము నేలఁగూలిపోవుచున్నది. ఈ విషమ సమస్యకు సమాధానముజెప్పుట యసంభవముగాఁ గన్పట్టినది. ఈ విషమసమస్యను బరిష్కరించుటకుఁ దన యసమర్థతను దా నొప్పుకొనుచున్నానని వీబరుపండితుఁడే చెప్పుకొనియుండెను.[1]

1 Weber's History of Indian Literature - p. 262.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అయ్యది శాలివాహనశకకాలముగాదని వాస్తవమగు కాలనిర్ణయమునకుఁగడంగిన తాము తలఁచినట్లు హైందవచరిత్ర,సిద్ధాంతములు మున్నగువాని కాధునికత్వమారోపించుటకుమారు ప్రాచీనతనుదెచ్చిపెట్టుట సంభవించును. శకనృపకాలము, శకకాలముల ప్రశంస శాలివాహనశకముగాదనియు, మఱి యేయితర శకప్రశంసయో యైయుండుననిచెప్పిన నింకను బ్రాచీనత గలుగఁజేసినట్టుఁలగును. చివఱకు సమాధానము చెప్పుటకుందగుమార్గముఁగానక ఆల్బేరూనిచేఁ బేర్కొనఁబడినమహాదేవుని కుమారుఁడగు భాస్కరుఁడును, గర్ణకుతూహల గ్రంథకర్తయు సిద్ధాంతశిరోమణి గ్రంథకర్తయు నగుమహాదేవుని కుమారుఁడగు భాస్కరుఁడును వేర్వేరువ్యక్తులని చెప్పుటకంటె మఱియొక మార్గము గానవచ్చుటలేదనిరి.[1] మనలనుగూడ నట్లే విశ్వసింపుమనిరి.

శకకాలము, శకేంద్రకాలము, శకనృపకాలము, శకభూపకాలము లన నొక్కటేననియు, నది పారశీకులు సైరసు (Cyrus the Great) నాయకత్వమునఁ బారశీకసామ్రాజ్యమును నెలకొల్పిన క్రీ. పూ. 550 సంవత్సరమునుండి యేర్పడిన శకకాలమనియు నిదివఱలోఁ గనుఁగొనియుంటిమి. వరాహమిహిరునిచేఁ బేర్కొనఁబడిన శకకాలమయ్యదియై యున్నది. వరాహమిహిరునిచే రచింపఁబడిన బృహత్సంహితను బట్టియే వరాహమిహిరుఁడు శకకాలము, శకేంద్రకాలము, శకభూప

1 Weber's History of Indan Literature p. 262.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలము, శకనృపకాలముల నొక్కటిగనే భావించి చెప్పినటులఁ గన్పట్టుచున్నది.

"శ్లో॥ శతాని వర్షాణి శకేంద్రకాలా
చ్ఛతాని రుద్రైర్గుణయేచ్చతుర్భిః।
నవాష్టపంచాష్టయుతాని కృత్వా
విభాజయేచ్ఛూన్యశరాగరామైః॥ 20
లబ్ధేనయుక్తం శకభూపకాలం
సంశోధ్యషష్ట్యా విషయైర్విభజ్య
యుగాని నారాయణపూర్వకాణి
లబ్ధాని శేషాః క్రమశః సమాస్యుః॥$" 21

ఈ శ్లోకములందు శకేంద్రకాలము (శకచక్రవర్తికాలము (Era of Saka Emperor) శకభూపకాలము (శకరాజుకాలము—Era of Saka King) అనునవి రెండును శకకాలము నకుఁ బర్యాయపదములుగ నుపయోగించినటులఁ గన్పట్టుచున్నది. సిద్ధాంతశిరోమణియందు భాస్కరునిచేఁ జేర్కొనఁబడిన శకకాలము నదియేయైనట్లు గానిపించుచున్నది. అట్లైని చరిత్రాంశములు సరిపోవునేమో కనుఁగొందము. భాస్కరుఁడు శకనృపకాలము 1036 సంవత్సరమున జన్మించెను. అనఁగా క్రీ. శ. 486 (1036—550) సంవత్సరమున జన్మించినట్లును, సిద్ధాంత శిరోమణి గ్రంథమును గ్రీ. శ. 522 (486 + 36) సంవత్సరమున రచియించినట్లును తేలుచున్నది. కర్ణకుతూహలమును శకనృపకాలము 1105 సంవత్సరమున రచియించినట్లు జెప్పఁబడి

$ బృహత్సంహిత. III Chapter.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండుటచే గ్రీ. శ. 555 (1105—550) సంవత్సరమున రచియించినటులఁ జెప్పఁతగియున్నది. ఇయ్యది ఆల్బేరూనీ పండితుఁడు హిందూదేశచరిత్రను రచించుటకుఁబూర్వ మైదుశతాబ్దములకాలముకిందట నైయుండెను. తమదేశమునందుఁ గ్రీ. శ. తొమ్మిదవశతాబ్దములో భాస్కరునిచే రచింపబడినకర్ణసారము (కర్ణకుతూహలము) ప్రచారమందుండినటులఁ జెప్పియుండెను. అయ్యది భాస్కరుఁడు కర్ణకుతూహలమును రచించిన దాదాపు మూఁడుశతాబ్దములకాలము తరువాతిదని చెప్పఁదగియున్నది. భరతఖండమున నాఱవశతాబ్దమున రచింపఁబడిన గ్రంథము విదేశములయందు బ్రచారముజరుగుట కా కాలమునందు మూఁడుశతాబ్దములు పట్టినదనిన యసంభవమేమియు లేదు. వాస్తవమున నాకాలమునందు విదేశీయులిద్దానిప్రాముఖ్యతనుగ్రహించి తమదేశమునందుఁ బ్రపంచించుటకెక్కువ కాలవ్యవధి పట్టియుండును. బహుశః మహమ్మదీయులీభరతఖండముపై దండయాత్రలుసల్పుటకుఁ బ్రారంభించినకాలమునఁ దీసికొనివెళ్లియుందురని స్ఫురించుచున్నది. భాషాభేదములంబట్టి మహమ్మదీయులు కర్ణకుతూహలమనుదానినే కర్ణసారమని పిలిచినమాత్రమున నయ్యవి రెండును వేర్వేరుగ్రంథములని యెంచుటకు వీలులేదు. ఆల్బేరూనీ పండితుఁడు చెప్పినవిషయములనుబట్టి చూచిన నయ్యవి భిన్నగ్రంథములని యనుమానించుటకేని గారణములు గన్పట్టవు. భాషాభేదముంబట్టి గ్రీకు చరిత్రకారులు పేర్కొనిన సాండ్రసిప్టసు, సాండ్రకుప్టసు, సాండ్రకోటసు నామధేయములు చంద్రగుప్తుని నామధేయములనియు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాలింబోౖత్రాయనునది పాటలీపుత్త్రిమునకుఁ బేరనియు నెంచి నట్లు మహమ్మదీయ చరిత్రకారుఁడగు ఆల్బేరూనీ పండితుఁడును, దదితర మహమ్మదీయులును గర్ణకుతూహలమునే కర్ణసారమని పేర్కొనియుండినట్టు లేలయెన్నకూడదు? అట్టులెంచుటయే నన్నివిధముల సమంజసమని కన్పట్టుచున్నది. చరితాౡంశములకును సరిపోవుచున్నది. ఆల్బేరూనీచేఁ బేర్కొనఁబడిన మహాదేవుని కుమారుఁడగు భాస్కరునిచే రచింపఁబడిన కర్ణసారమును, మహాదేవునికుమారుఁడగు భాస్కరునిచే రచింపఁబడిన కర్ణకుతూహలమును నొకేగ్రంథమనియు, వాని రచించిన భాస్కరుఁడొక్కఁడేననియుఁ జెప్ప నొప్పుచున్నది. ఈ భాస్కరునిచేఁ జెప్పఁబడిన శకనృపకాలము శకసామ్రాజ్యమును స్థాపనంబొనర్చిన శకనులరాజగు సైరసుచక్రివర్తి (Cyrus the Great)చే స్థాపింపఁబడిన శకవత్సరముల ప్రశంశయనియు, స్పష్టముగఁ జెప్పనొప్పుచున్నది.

మహేశ్వరోపాధ్యాయుల (మహాదేవుని) కుమారుఁడగు భాస్కరాచార్యులు రచించిన సిద్ధాంతశిరోమణి కాలమానాధ్యాయమునఁ దనకాలమున వర్తమానకాల దినగణితమును గుఱించి చర్చించుసందర్భమున—

"శ్లో॥ యాతాః షణ్మనవఃయుగాని భమితాన్యన్యద్యుగాంఘ్రిత్రయం । నందాద్రిందు గుణాశ్చ విక్రమనృపశ్యాంతే కలేర్వత్సరాః॥"[1]

అని చెప్పియుండెను.

---

1 సిద్ధాంత శిరోమణి - కాలమానాధ్యాయము. శ్లో. 28.

30

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కలియుగము 3179 సంవత్సరమున విక్రమనృపుఁ డంత మొందెనని చెప్పియున్నాఁడు. దీనింబట్టి విక్రమనృపుఁడు క్రీ.శ. 78 (3179-3101) సంవత్సరమున నంత మొందినటులఁ దెలియు చున్నదిగదా! ఈ శ్లోకమునందలి 'విక్రమనృపస్యాంతే' యను దానికి మారు 'శకనృపస్యాంతే' యను పాఠాంతముతో కలకత్తాయందుఁ బ్రకటితమైన యొక ముద్రితప్రతియందుఁ గన్పట్టుచున్నది. హైందవసాంప్రదాయమునుబట్టి శాలివాహనుఁడు విక్రమార్కునితో యుద్ధముఁజేసి సంహరించి తద్విజయచిహ్నముగ నొకశకమును స్థాపించినటులఁ గన్పట్టుచున్నది. శాలివాహనునకు శకనృపుఁడను నామధేయముండినటుల గన్పట్టదు. విక్రమనృపస్యాంతేయను పాఠాంతరమేసరియని చెప్పఁదగియున్నది. శకకాలమన శాలివాహనశకమని లోకమును భ్రమింపఁజేయుచున్న సిద్ధాంతము ననుసరించి యీ శ్లోకమందలి 'విక్రమనృపస్యాంతే' యనుదానిని 'శకనృపస్యాంతే' యని యనవసరముగ సవరణచేసినట్లు గన్పట్టుచున్నది. కావున 'విక్రమనృపస్యాంతే' యను పాఠాంతరమే సరియైనదని చెప్పఁదగియుండును. దీన విక్రమార్కుఁడు కలియుగము 3179 సంవత్సరమున నన క్రీ. శ. 78 (3179-3101) సంవత్సరమునఁ జనిపోయినట్లు భాస్కరాచార్యులచేఁ జెప్పఁబడియుండెను. అయ్యది యితర చరిత్రాంశములకును సరిపోవుచున్నది.

భట్టోత్పలుని కాలప్రశంస.

వరాహమిహిరునిచే రచింపఁబడిన బృహత్సంహితయను సిద్ధాంతగ్రంథమునకుఁ జింతామణి యను పేరితో "భట్టోత్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లుఁడు" వివృత్తిని (వ్యాఖ్యను) రచియించియుండెను. అందు భట్టోత్పలుఁడావివృత్తిని శాకే 888 సంవత్సరము చైత్రశుక్ల పంచమి గురువారమునాఁడు రచియించినట్టు లీక్రింది శ్లోకముం జెప్పియుండెను.

"శ్లో॥ చైత్రమాసస్య పంచమ్యాం
సితాయాం గురువాసరే
వస్వష్టాష్టమితేశాకే (888)
కృతేయం వివృతిర్మయా॥"

భట్టోత్పలుఁడు కళ్యాణవర్మ, బ్రహ్మగుప్తుఁడు, మంజుల గుప్తుఁడు మున్నగు సిద్ధాంతవేత్తలఁ బేర్కొనియుండెను. దీనిం బట్టి వారండఱును భట్టోత్పలునకుఁ బూర్వమునందుండిన వారని స్పష్టముఁగ జెప్పఁదగియుండును. భట్టోత్పలునిచేఁ బ్రశంసచేయఁబడిన 'వస్వష్టాష్టమితేశాకే' యనునది 888 శకవత్సరములనియు, ఆ శకవత్సరములు క్రీ. పూ. 550 సంవత్సరమునఁ బ్రారంభింపఁబడిన శకసామ్రాజ్యకాలమునుండి ప్రారంభమైన శకవత్సరములై యుండునని యెంచిచూచిన భట్టోత్పలుఁడు వివృత్తిని(చింతామణిని) రచియించినది క్రీ. శ. 338 సంవత్సరమైనటులఁ గన్పట్టుచున్నది. ఇయ్యది వరాహమిహిరుఁడు క్రీస్తుశక మాఱవశతాబ్దమునందుండినవాఁడని చెప్పు చరిత్రకారులవాదమునకు భంగకరముగ నుండెను. భట్టోత్పలుని చింతామణిగ్రంధమును బాపుదేవశాస్త్రిగారు ప్రచురించి యుండిరి. అం దీశ్లోకమును బైఁజెప్పిన విధముగనే ప్రచురించి యుండిరి. బొంబాయిలో నాగరలిపితోడను, జెన్నపురియందుఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దెలుఁగు లిపితోడను బ్రకటింపఁబడిన చింతామణి గ్రంథముల యందును బై శ్లోక మావిధముగనే ప్రచురింపఁబడినది. వరాహ మిహిరుఁడు క్రీ. శ. ఆఱవశతాబ్దమునం దున్నవాఁడని మహా మహోపాధ్యాయ సుధాకరద్వివేది పండితులవా రభిప్రాయమును వెలిబుచ్చియుండిరి. అది పాశ్చాత్యపండితులు లోనగువారు శకకాలమన క్రీ. శ. 78 సంవత్సరమునుండి ప్రారంభమైన శాలి వాహన శకవర్షములై యుండుననెడి భ్రమతోఁ గావించిన సిద్ధాంతములంబట్టి గైకొనినటులఁ గన్పట్టెడిని. ఏ తదభిప్రాయ మునను సరించి యాశ్లోకమునఁ జెప్పఁబడిన శకవర్షములు శాలి వాహనశకవర్షములకంటెఁగట్టి భట్టోత్పలుఁడు క్రీ. శ. 966 (888 + 78) సంవత్సరమునఁ జింతామణియనుపేరితో వివృతిని రచియించినట్లు జెప్పఁదలచిరి. కానివారికిఁ గంఠగతంబగు గొప్ప చిక్కొకటి తటస్థించినది. భట్టోత్పలుఁడు తాను చైత్రశుక్ల పంచమి గురువాసరమునాఁ డావివృతిని (చింతామణిగ్రంథ మును) రచియించినట్లు స్పష్టముగఁ జెప్పియుండెను. క్రీ. శ. 996 సంవత్సరమునందలి చైత్రశుక్ల పంచమితిథి గురువాసరము కాదయ్యెను. ఈ ఘోరవిపత్తునుండి తప్పించుకొనుటకు మార్గ ముంగానక మన సుధాకరద్వివేదిపండితులవారు ప్రథమపాఠమునే తమకనుగుణ్యముగ మార్పఁగావింపఁదలఁచి

"శ్లో॥ ఫాల్గుణస్యద్వితీయా యా మసితాయాంగురౌదినే ।
వస్వష్టాష్టమితే శాకేకృతేయం వివృతిర్మయా॥"*

అని దిద్దియుండిరి.

---

* సుధాకరద్వివేదిపండితునిచే బ్రచురింపబడిన గణకతరంగిణి—పొరట 22.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీ సుధాకర ద్వివేదిపండితులవా రనుకొన్నయట్లు క్రీ. శ. 996 సంవత్సరమున భట్టోత్పలుఁడు చెప్పినతిథి గురువాసరము కాలేదు, ఆ సంవత్సరమునం దేమాసములోనేని శుక్లపంచమితిథి గురువాసరమై యుండునేమోనని యన్వేషించినను గానరాలేదు. చివఱకు మాసమును, పక్షమును, దిథిని, అన్నింటిని మార్పుఁజేసియుండిరి. తాముఁ గావించిన మార్పును బట్టి సరిపోవుననిరి, మన ద్వివేదిగారు సిద్ధాంతగ్రంథమునకు వ్యాఖ్యను వ్రాయఁబూనినపుడు ముందుఁగాఁ దాము నిర్ధారణ సేయఁదలపెట్టిన సిద్ధాంతములతో సరిపోవుటలేదని మూలమును ఛేదించియుఁ, దలలు విఱచి మార్పులుచేసియు, మసిపూసి నేరేడుపండును జేయఁదలంచుటకంటెఁ దమకుండు గణితశాస్త్ర పరిజ్ఞానమును విమర్శనాశక్తిని నుపయోగించి పరిశీలనచేసి భట్టోత్పలునివంటి సుప్రసిద్ధ సిద్ధాంతవేత్త తాను సూచించిన కాలమును దెలియఁజేయుపట్టున కనంబఱచిన మాస, పక్ష, తిథి, వాసరములు చెప్పుటయం దట్టిఘోరమగు తప్పువ్రాఁత వ్రాసియుండునా? కానిచో దాని యాదార్థ్యమేమి? యని ముందు వెనుక లారసి సిద్ధాంతీకరించియుండిన ఋజుమార్గావలంబులై యుందురుగదా! భట్టోత్పలుఁడు గ్రంథమునురచించిన మాస, పక్ష, తిథి, వారములు తెలిసియే సక్రమముగనే చెప్పియుండెను. ఇంత స్వల్పవిషయమును దెలిసికొనఁజాలక భట్టోత్పలుఁడు పొరఁబడియుండెననుట కేమాత్రమవకాశముఁ గన్పట్టదు. లేఖకరి లోపమనుటకును నవకాశములేదు. అన్నిప్రతులయందు నొకేరీతిగ నుండెను. గణితమువేసి చూచిన క్రీ. శ. 338 సంవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్సరమునందలి చైత్రశుక్ల పంచమితిథి గురువాసరమై యుండి నటులఁ బెక్కురుసిద్ధాంతులు చెప్పుచుండిరి. శ్రీయుత నారాయణశాస్త్రిగారును అట్లే చెప్పియుండిరి.[1] భట్టోత్పలుఁడు వివృతిని(చింతామణిని)రచించినటులఁ జెప్పఁబడిన మాస, పక్ష, తిథి, వారములుగల సంవత్సరము క్రీ. శ. 338 సంవత్సరమునందలి ఆ యా మాస, పక్ష, తిథి, వాసరములకు సరిపోవుచున్నటులఁ జెప్పఁబడుచుండుటచే భట్టోత్పలునిచేఁ జెప్పఁబడిన శకకాలము 888 సంవత్సరము క్రీ. పూ. 550 (888-338) సంవత్సరమునఁ బ్రారంభమైయుండు శకకాలమయినట్లు స్పష్టముగఁ జెప్పనొప్పుచున్నది. కావున భట్టోత్పలునిచేఁ బేర్కొనఁబడిన శకకాల ప్రశంస, శకసామ్రాజ్యముతోఁ బ్రారంభమయిన శకకాలవత్సరముల ప్రశంసయనియే చెప్పఁదగియున్నది. భట్టోత్పలుఁడు చెప్పిన సంవత్సర, మాస, పక్ష, తిథి వారములన్నియు సక్రమముగనుండఁగా వానినిసవరించుటకు మనద్వివేదిగారు సాహసించినందులకుమాత్రము మన మబ్బురంపడవలసివచ్చుచున్నయది. అటుపైని అపార్థములఁ గల్పించి విపరీతసిద్ధాంతముల నొనర్చినందులకు విచారపడవలసివచ్చుచున్నది. వారి గణకతరంగిణి 129 పొరటలో "వస్వష్టాష్ట (888) శాకే, చైత్ర, శుక్ల, పంచమ్యాంగురౌ" యనియే చెప్పియుండిరి. అచ్చట మార్పు సేయఁబడిన పూర్వశ్లోకవిషయమును సమన్వయముఁ జేసి చెప్పినవారుకారు. అద్దానింగూడ పూర్వశ్లోకానుసారముగ దిద్దినవారునుంగారు. ఇయ్యదియే వారివాదదౌర్బల్యమును నిరాఘాట

1 Age of Sankara by T. S. Narayana Sastry.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముగ సూచించుచున్నది. భట్టోత్పలుఁడు వరాహమిహిరుని బృహత్సంహితకుఁ జింతామణియనుపేరితో వివృతిని రచించిన క్రీ. శ. 838 సంవత్సరమునకుఁబూర్వమే వరాహమిహిరుఁడుం డినట్లును, బృహత్సంహితను రచించియుండినట్లును స్పష్టముగఁ జెప్పనొప్పుచున్నది. ఇయ్యది క్రీస్తుశక మాఱవశతాబ్దమున వరాహమిహిరుఁడుండినటులఁ గావింపఁబడిన సిద్ధాంతమును మూలచ్ఛేదముఁ గావించుచున్నది:

ఆర్యభట్టు కాల ప్రశంస.

వరాహమిహిరుఁడు సిద్ధాంతవేత్తయగు నార్యభట్టుచే రచియింపఁబడిన యార్యభట్టీయ మను సిద్ధాంతగ్రంథమును పేర్కొనియుండెను. ఆర్యభట్టు క్రీ. శ. ఐఁదవ శతాబ్దాంత మందుండినటులఁ గొందఱుప్రాచ్యపాశ్చాత్య పండితులు సిద్ధాంతములు గావించుచు నార్యభట్టీయమునుపేర్కొనియుండుటచే వరాహమిహిరుఁడు క్రీ. శ. ఆఱవ శతాబ్దమునం దుండియుండె నను సిద్ధాంతమును బలపఱుచుచున్నదని చెప్పుచుండిరి. వరాహ మిహిరునిచే పేర్కొనఁబడిన యార్యభట్టకాలమునందుండినది కనుఁగొందము. ఆర్యభట్టొక సిద్ధాంతగ్రంథమునురచించి యుం డెను. దానినే ఆర్యభట్టీయమని పేర్కొనుచున్నారు. అం దీరీ తిగాఁ జెప్పఁబడియుండెను.

"శ్లో॥ షష్ట్యబ్దానాంషడ్భిర్యదావ్యతీతాస్త్రయశ్చయుగపాదాః।
అధికావింశతిరబ్దాస్త దేహ మమజన్మనోఽతీతాః॥"‡

‡. ఆర్యభట్టీయము—కాలక్రియాపాదము శ్లో. 10.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కలియుగము 360 (60 × 6) సంవత్సరములకుఁ దా నిఱువది (20) సంవత్సరముల వయసుకలిగి యుండినట్లు ఆర్య భట్టు చెప్పుకొనియున్నాఁడు. కలియుగము 360 సంవత్సరము క్రీ. పూ. 2742 (3102-360) సంవత్సరమగుచున్నది. అప్పటి కిఱువదిసంవత్సరముల వయస్సుకలవాఁడనని చెప్పుకొనియుండు టచేఁ గ్రీ. పూ. 2762 సంవత్సర మాతనిజన్మకాలమైనట్లుఁ దెలియుచున్నది.

శ్రీ సుధాకరద్వివేది పండితుఁడు ప్రచురించిన గ్రంథ మున నీశ్లోకము ప్రథమపాదమునందలి వత్సరసంఖ్యను సవరణ చేసి నీవిధముగఁ బ్రచురించియుండెను.

"శ్లో॥ షష్ట్యబ్దానాం షష్టిర్యదా
వ్యతీతాస్త్రయశ్చయుగపాదాః
అధికావింశతిరబ్దా
స్తదేహ మమజన్మనోఽతీతాః॥"

ఇట్లు మార్పుఁగావించిన యీశ్లోకముంబట్టి "కలియు గము 3600 (360 × 60) సంవత్సరములు గడచునాఁటికిఁ దన కిఱువది (20) సంవత్సరముల ప్రాయమని యార్యభట్టు చెప్పు కొనినట్లు గన్పట్టుచున్నది. ఈ శ్లోకమున సుధాకరద్వివేది పండి తుఁడు గావించిన సవరణసరియైనదాయను విషయము యోజిం పవలసియున్నది. కలియుగము 3600 సంవత్సరము క్రీ. శ. 498 (3600-3102) సంవత్సరమగుచున్నది. ఈసవరణముబట్టి యా ర్యభట్టు క్రీ. శ. 498 సంవత్సరమునాటికి 20 సంవత్సరముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాయముగలిగియుండినట్లు జెప్పఁదగియుండును. ఆర్యభట్టీయ మునఁ గలియుగాబ్దముల ప్రశంసమాత్రమే చేయఁబడియుం డెను. మఱి యే యితర శకవత్సరప్రశంసచేయఁబడియుండలేదు. క్రీ. శ. 498 సంవత్సరమునాఁటికి శాలివాహనశకము, విక్రమా ర్క శకము, హర్షశకము, మున్నగు శకములెన్నియో వాడుక లోనుండి యుండినట్లు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. క్రీ. శ. 498 సంవత్సరమునకుఁ బూర్వమున రచియింపఁబడిన గ్రంథములలో నా యా గ్రంథకర్తలప్పటికి వాడుకలోనుండిన శకవత్సరముల ప్రశంసగావించియుండఁగా నార్యభట్టు ఇతర శకప్రశంసగావిం చక కలియుగాబ్దములనుమాత్రమే బేర్కొనుటను బట్టిచూడ ఆర్యభట్టు సిద్ధాంతగ్రంథమును రచించుకాలమున నితరశకము లెవ్వియుఁ బ్రారంభమై యుండలేదని బోధపడుచున్నది.

శ్రీ సుధాకరద్వివేదిపండితుఁడు పాశ్చాత్యవిద్వాంసుల మార్గముననుసరించి వరాహమిహిరుఁడు క్రీ. శ. 505 సంవ త్సరమునఁ బంచసిద్ధాంతికను వ్రాసియుండెనను సిద్ధాంతము నవ లంబించియుండెను. ఆర్యభట్టు కలియుగము 360 సంవత్సర మున నుండెనని యంగీకరించిన యార్యభట్టుచే రచింపఁబడిన సిద్ధాంతములఁ బేర్కొనిన వరాహమిహిరుఁడు క్రీ. శ. ఆఱవ శతాబ్దమునకుఁ బూర్వమునందుండె ననెడి యన్యసిద్ధాంతముల కనుకూలముగనుండెను. ఎటులైనను వరాహమిహిరునిచేఁ బే ర్కొనఁబడిన యార్యభట్టు క్రీస్తుశక మైదవశతాబ్దమున నుండి నటులఁ జూపించిన వరాహమిహిరుఁడంతకుఁ బూర్వముండి నటులఁ జెప్పెడు సిద్ధాంతములు నిరాధారములని కనబఱుప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చుననియుఁ దమసిద్ధాంతమును బలపఱుచుకొనవచ్చుననుఁ దలంపుతో 'షష్ట్యబ్దానాం షడ్భిర్యదా' యను శ్లోకభాగమును 'షష్ట్యబ్దానాం షష్ఠిర్యదా' యని సవరణగావించి యుండినటులఁ గన్పట్టుచున్నది. ఆర్యభట్టీయము ప్రాచీన వ్రాతప్రతులలో 'షష్ట్యబ్దానాం షడ్భిర్యదా' యను పాఠాంతరమే కన్పట్టుచున్నది.

వీరు సూచించినటుల ఆర్యభట్టు క్రీ. శ. 498 సంవత్సరమునను, వరాహమిహిరుఁడు క్రీ. శ. 505 సంవత్సరమునను సిద్ధాంతగ్రంథముల రచియించియుండిరనియే యెంచెదము. అటులైన ఆర్యభట్టును, వరాహమిహిరుఁడును సమకాలికులై యుండినటుల గన్పట్టుచున్నదని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. ఆర్యభట్టుకంటె వరాహమిహిరుఁడు వయోవృద్ధుఁడైనట్టును గన్పట్టుచున్నది. ఆర్యభట్టు సిద్ధాంతగ్రంథమును రచియించిన తరువాత నేఁడుసంవత్సరములకు వరాహమిహిరుఁడు పంచసిద్ధాంతికను రచియించినటులఁ జెప్పవలసియుండును. వరాహమిహిరుఁడు తన సిద్ధాంత గ్రంథమునఁ బ్రాచీనసిద్ధాంతుల సిద్ధాంతములను జేర్కొను సందర్భమున ఆర్యభట్టీయము ప్రాచీనసిద్ధాంతగ్రంథములలో నొక్కటియైనటులఁ జెప్పియుండెను. ఆర్యభట్టు తనకు సమకాలికుఁడై యుండి తనతోపాటుసిద్ధాంతగ్రంథమును వ్రాయ గడంగి తనకంటె నాలేఁడులుముందు సిద్ధాంతగ్రంథమును రచించినమాత్రనే యాతనిసిద్ధాంతమును బ్రాచీనసిద్ధాంతముగా నంగీకరించి వరాహమిహిరుఁడు ప్రస్తుతించియుండునా? అటులెన్నఁటికిని జరగియుండనేరదు. ఆ కాలమునందు జ్యోతిర్విదాభరణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును రచించిన కాళిదాసుసైతము సమకాలీనులుగానుండు వరాహమిహిరాదుల సిద్ధాంతములఁ బేర్కొనవలసినప్పుడు

"మత్వావరాహమిహిరాది మతైరనేకైః"

అనియే చెప్పియుండెనుగాని తనకంటె ముందుగ వరాహమిహిరుఁడు సిద్ధాంతగ్రంథముల రచియించియుండినను వరాహమిహిరుని ప్రాచీనసిద్ధాంత గ్రంథకర్తగ పరిగణించియుండెనా? లేదు. సమకాలికుల నెప్పుడటులఁ జెప్పియుండరు. తనకన్న నెన్నియో శతాబ్దములకుఁబూర్వ మాతఁడు (ఆర్యభట్టు) సిద్ధాంతగ్రంథమును రచియించియుండినంగాని యాతనిని (ఆర్యభట్టుని) బ్రాచీనసిద్ధాంతవేత్తగా వరాహమిహిరుఁ డంగీకరించియుండఁడు. అట్లు లంగీకరించియుండుననుటయు నసంభవము. కాన వరాహమిహిరుఁ డార్యభట్టీయము ప్రాచీనసిద్ధాంతములలో నొక్కటిగఁ జెప్పియుండుటనుబట్టియే యార్యభట్టు క్రీ. శ. ఐఁదవశతాబ్దాంతమున నన క్రీ. శ. 498 సంవత్సర ప్రాంతమునందుండినవాఁడు కాఁడనియు నంతకుబూర్వ మెన్నియో శతాబ్దముల క్రిందటం గల సిద్ధాంతగ్రంథకర్తయనియు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. కలియుగము 3600 సంవత్సరమని సుధాకర ద్వివేదిపండితుఁడు గావించిన సవరణ సత్యేతరమనియు విదితమగుచున్నది. కలియుగము 360 సంవత్సరమునం దార్యభట్టుండినట్లు జెప్పెడు పాఠాంతరమేసరియని స్పష్టముగఁ జెప్పఁదగియున్నది. ప్రాచీన సిద్ధాంతవేత్తలలో నార్యభట్టొక్కరని చెప్పఁబడిన వరాహమిహిరుని వాక్యములే అద్దానిని బలపఱుచుచున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జోన్సుపండితుని సిద్ధాంతము.

పరాశర సిద్ధాంతములోఁ జెప్పఁబడిన కాలపరిస్థితులను బట్టి క్రీస్తుశకారంభమునకుఁబూర్వము పన్నెండు శతాబ్దముల కంటె నధికకాలముక్రిందట భారతయుద్ధము జరగియుండఁ జాలదని సర్ విల్లియం జోన్సు (Sir William Jones) పండితుఁ డొకవ్యాసమునం దీవిధముగఁ జెప్పియుండెను.

"It is now clearly proved that the first Purana contains an account of the deluge, between which and the Mahommedan conquests, the History of genuine Hindu Government must, of course be comprehended; but we know from an arrangement of seasons in the astronomical works of Parasara that the War of the Pandavas could not have happened earlier than the twelfth Century before Christ, and Seleucus must, therefore, have reigned about nine Centuries after the war. Now the age of Vicramaditya is given..............."†

"ప్రథమపురాణము ప్రళయమునుగుఱించి చెప్పుచున్న టు లిప్పుడు స్పష్టముగ ఋజువుకాఁబడుచున్నది. ఆ ప్రళయ మునకును మహమ్మదీయుల విజయమునకును నడుమ నిజ మైన హైందవరాజ్యచరిత్ర మిముడ్పఁబడవలెను. పరాశరుని సిద్ధాంతగ్రంథమునఁ జెప్పఁబడిన కాలపరిస్థితులనుబట్టి పాం డవుల మహాసంగ్రామము క్రైస్తవశకమునకు పన్నెండుశతా

† Asiatic Researches, Vol. IV p 6

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బ్దములకంటెఁ బూర్వకాలమున జరగియుండనేరదు. కావున నాయుద్ధమునకు దాదాపు తొమ్మిదిశతాబ్దముల కాలము తరువాత సెల్యూకసు పరిపాలించి యుండవలెను. ఇప్పుడు విక్రమాదిత్యునికాలము తెలిసికొనఁబడినది. * * * "[1]

ఆ వ్యాసముననే మఱియొకచోట

"…. …. …. …. and may in round numbers consider the twelve and three hundredth years before Christ as two certain Epochs between Rama who conquered Silan, a few centuries after the flood, and Vicramaditya who died at Ujjain fifty seven years before the beginning of our Era".[2]

" * * * ప్రళయకాలముతరువాతఁ గొన్ని శతాబ్దములకు సిలోనును జయించిన రామునకును, మన శక కాలమునకుముం దేఁబదియేఁడవవత్సరమున "ఉజ్జయిని" లోఁజనిపోయిన విక్రమాదిత్యునకును—మధ్యకాలములోఁ గ్రీస్తుజననమునకుఁబూర్వము పన్నెండువందలు(B.C. 1200), మూఁడువందలు (B.C. 300) సంవత్సరములు రెండును రెండుముఖ్యకాలములుగఁ బరిగణింపవచ్చును." [3]

వీరు ప్రథమపురాణమన నేదియో చెప్పినవారుకారు. పురాణములు, కల్పప్రళయములు, మహాప్రళయములు, ప్రళయములు మున్నగు పెక్కుప్రళయములనుగుఱించి చెప్పుచున్నవి.

1 Asiatic Researches Vol. IV p. 6.
2 Asiatic Researches: Vol. IV p 11
3 Asiatic Researches Vol. IV. p. 11.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అందేప్రళయమో, యెంతకాలముక్రిందటజరగియుండెనో చెప్పినవారుకారు. బైబిలునందుఁ జెప్పఁబడినప్రళయమని వారియభిప్రాయమైనట్లు లెంచినను అయ్యది క్రీ. పూ. 3000 సంవత్సరముల పైకాలముక్రిందట జరగియుండినట్లుఁజెప్పఁబడియుండెను. ప్రాయశః వారు బైబిలులోఁ జెప్పఁబడిన ప్రళయముగనే గ్రహించినట్లు గన్పట్టుచున్నది. మాళవదేశాధీశుఁడగు విక్రమాదిత్యుఁడు "ఉజ్జయిని" యందుఁ గ్రీ. పూ. 57 వ సంవత్సరమునఁ జనిపోయినట్లు సిద్ధాంతము సేసియుండిరి. ఆధారముల గనంబఱచినవారుకారు. క్రీ. పూ. 57 వ సంవత్సరప్రాంతమున విక్రమాదిత్యుఁడను ప్రభువుండినట్లు లొప్పికొనినందులకైనను సంతసింపవలసినదే! విక్రమాదిత్యుఁడు క్రీ. పూ. 57 సంవత్సరమున శకమునేర్పాటుఁగావించినట్లును క్రీ. శ. 78 సంవత్సరమువఱకు జీవించియుండినట్లు జెప్పుచుండిరి. విక్రమాదిత్యుఁడు క్రీ. పూ. 57 సంవత్సరమున శకమునేర్పాటుఁ గావించినట్లును, 135 సంవత్సరములు పరిపాలనమొనర్చినట్లును, క్రీ. శ. 78 సంవత్సరమున శాలివాహనునిచే నోడింపఁబడినట్లును అయినీఆక్బరీయను గ్రంథమున ఆబుల్ ఫజల్ అల్లామీ పండితుఁడు చెప్పియున్నాఁడు.[1] ఇట్టిసందర్భములలో విక్రమాదిత్యుఁడు క్రీ. పూ. 57 సంవత్సరమునఁ జనిపోయినట్లు నిరాధారముగ సిద్ధాంతముం జేయుట వింతఁగఁ దోఁపకమానదు. అట్టి నిరాధారసిద్ధాంతముల నంగీకరించుటకంటె పరిహాసాస్పద మింకొకటి కన్పట్టదు.

1. Ain-i- Akbari by Abul Fazal Allami- Translated by E. C. Sachan Vol. II p. 15.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇట్టి సిద్ధాంతమునుగావించుపట్టున జోన్సుపండితుఁ డీవిధముగఁ జెప్పియుండెను.

"A Sanskrit history of the celebrated Vicramaditya was inspected at Benares by a Pandit who would not deceive me and could not himself have been deceived: nor have my friends in that city been able with all their exertions to produce a copy of it."†

"సంస్కృతమున రచియింపబడిన విక్రిమాదిత్యుని చరిత్రను గాశీపట్టణము (వారణాసి) నందొక పండితునిచేఁ జూడఁబడినది. ఆయన నన్ను మోసముచేసియుండఁడు. ఆయనయు మోసపోయియుండఁడు. ఆ పట్టణమునందలి నా స్నేహితులెంత యత్నించినను దానిప్రతిని సంపాదింపఁజాలక పోయిరి."

చూచితిరా! ఈ పండితుని యభిప్రాయమున కనుకూలమగునట్లు జెప్పిన వాక్యములయం దెంతవిశ్వాసమో! అట్టివాక్యముల నొడివినవారియం దెంతనమ్మకమో! వారీ చర్చకుఁబూనికొనకపూర్వ మెన్ని మోశతాబ్దములక్రిందటవ్రాసిన పండితుల వ్రాతలయం దేల యట్టినమ్మకముండకూడదు? తమపండితునిచేఁ జెప్పఁబడినచరిత్రను దాము చూచియుండలేదు. దానికొఱకై యెందఱుప్రయత్నించినను సంపాదింపఁజాలకుండిరఁట! అట్టి రూపహీనమగు చరిత్రగలదని నామరహితమగు పండితుఁడెవ్వఁడో చెప్పినవాక్యములనమ్మి యిట్టి విపరీతసిద్ధాంతముల గావిం

† Asiatic Researches Vol. IV- p. 7.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుట, అట్టి సిద్ధాంతములనే వేదవాక్యములుగనమ్మి ప్రక్కతాళ ములునై చుట, వానింబురస్కరించికొని నిజచరిత్రాంశముల వెల్లడిఁజేయు వాఙ్మయమంతయు ననుమానాస్పదమనితోసిపుచ్చుటయుఁజూడఁ జోద్యముగఁ గన్పట్టకమానదు.

సర్ విల్లియం జోన్సు పండితుఁడు పరాశరుని సిద్ధాంతగ్రంథమునఁ జెప్పఁబడిన కాలపరిస్థితులనుబట్టి మహాభారతయుద్ధకాలము క్రీస్తు పుట్టుటకుఁబూర్వము పన్నెండవ శతాబ్దముకంటె నెక్కువకాలముక్రిందట జరగియుండనేఱదని యూహించి చెప్పియుండిరి. అట్టి యూహకుఁ గారణములు చెప్పినవారు కారు. పరాశరునిచేఁజెప్పబడిన కాలపరిస్థితు లేవియో వారివ్యాసమున స్పష్టముగఁ జెప్పినవారు కారు. పరాశరునకును భారతయుద్ధమునకును గలసంబంధమేమిటో చెప్పినవారు కారు. బహుశః భారతయుద్ధవీరులగు పాండవులకుఁ బితామహుఁడుగఁ జెప్పఁబడిన వ్యాసులవారి తండ్రియగు పరాశరుఁడని జోన్సుపండితుఁడు భ్రమపడియుండునని తోఁచుచున్నది. ఆ పరాశరుఁడే యీ పరాశరుఁడని వారివ్యాసమున ఋజుమార్గములఁ గనంబఱచియుండలేదు. హైందవవాఙ్మయమునుబట్టి భారతయుద్ధకాలమునందుండినట్లు జెప్పఁబడిన వ్యాసులతండ్రి పరాశరుఁడని నమ్మినపు డావాఙ్మయమునఁజెప్పిన పరాశరునికాల మేలనమ్మఁగూడదు? వ్యాసులు (వ్యాసమహర్షి) భారతయుద్ధకాలమునకుఁ బూర్వ మెన్నియోవేల సంవత్సరములనుండి యుండినట్లు జెప్పఁబడియుండెనే? అయ్యది నిజముకాదనుటకేమికారణములఁ గనఁబఱచియుండిరి. పరాశరస్మృతి, విష్ణుపురాణము మున్నగువాని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విరచించిన పరాశరమహర్షియే యిప్పరాశరసంహిత లేక పరాశరతంత్రమునురచించిన పరాశరుఁడనిచెప్పుట కేమియాధారములను జూపించుచుండిరి. అట్టి యాధారములును గన్పట్టవు. హైందవవాఙ్మయమును విమర్శించిచూచిన సిద్ధాంతకర్తలలోఁ బరాశరనామధేయులు వేర్వేరుకాలములయందుఁ బెక్కురుండినట్లు గన్పట్టుచున్నది. సిద్ధాంతగ్రంథమగు పరాశరసంహిత, లేక పరాశరతంత్ర గ్రంథకర్తయగు పరాశరుఁడే కురుపాండవుల పితామహుఁడనిచెప్పబడు వ్యాసమహర్షితండ్రియగు పరాశరమహర్షి యని విశ్వసింపవలసినదిగాఁ గోరుచుండిరి. వారు పోయినపోకడలనే తక్కుంగల పాశ్చాత్యపండితులును బోయియుండిరి. కాని మహాభారతయుద్ధ కాలనిర్ణయమునం దొకరివత్సరముతో నింకొకరేకీభవింపరైరి. బృహత్పరాశరహోరాశాస్త్రము, మధ్యపరాశరీయము, లఘుపరాశరీయము, వృద్ధపరాశరీయమున్నగు వేర్వేరు సిద్ధాంతగ్రంథములు గన్పట్టుచున్నవి. ఆయాగ్రంథముల రచించిన పరాశరులు వేర్వేరువ్యక్తులుగాఁ గన్పట్టుచున్నారు. వారిలో నెవరినైనను వ్యాసమహర్షితండ్రియగు పరాశరమహర్షి యనిచెప్పుట కేమియు నాధారములు గన్పట్టుటలేదు. సిద్ధాంతగ్రంథములుగాక యితరగ్రంథములను రచించిన పరాశరనామధేయులెందఱో గాన్పించుచుండిరి. మనయిష్టమువచ్చినట్లు వారి నామసామ్యమునుబట్టి యెవ్వరినామమైనను బరాశరమహర్షి నామమునకంటఁగట్టి క్రీస్తునకుఁబూర్వము పన్నెండవశతాబ్దమున కేగాక క్రీస్తుశకారంభమైన తరువాత నిప్పటివఱకేవత్సరమునకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ల్గాగవలయునన్న న్గావత్సరమునకు లోఁగుటకువీలగునని వేఱుగఁ జెప్పనవసరములేదు.

ఇట్టులనే సిద్ధాంతశాస్త్రకర్తయగు గర్గునిచేఁ జెప్పఁబడిన కాలపరిస్థితులనుబట్టి మహాభారతయుద్ధకాలము నిర్ధారణ సేయఁబడవచ్చునని కొందఱు పాశ్చాత్యవిద్వాంసులు రాద్ధాంతములు సల్పియుండిరి. ప్రాయశః వారును శ్రీకృష్ణబలరాముల గురువని చెప్పఁబడిన గర్గాచార్యులవారేయని యభిప్రాయులైనట్టులఁ గన్పట్టుచున్నది. ఈ గర్గసిద్ధాంతగ్రంథము సంపూర్ణముగ లభించుటలేదుగాని, తరువాతకాలపు సిద్ధాంతవేత్తలు గర్గసిద్ధాంతములోనివని గ్రోడీకరించుచుండిన కొన్ని శ్లోకములు మాత్రమే కానవచ్చుచున్నవి. వరాహమిహిరుని బృహత్సంహితకుఁ జింతామణియను వివృతిని (వ్యాఖ్యానమును-Commentary) రచించిన భట్టోత్పలుఁడు గర్గునియభిప్రాయముగూడఁ దమ యభిప్రాయముతో నేకీభవించినట్లు గ్రోడీకరించిన

"శ్లో॥ యదానివర్తతేఽప్రాప్తో
ధనిష్ఠా ముత్తరాయణే ।
ఆశ్లేషార్ధం దక్షిణో ప్రాప్త
స్తదావిద్యాన్మహాభయమ్॥"

అను శ్లోకమునననుసరించి గర్గునికాలమునందును బరాశరుని కాలమునందువలె నుత్తరాయన దక్షిణాయనములు ప్రవేశించియుండెనని కొందఱు చెప్పుచున్నారు. ఆశ్లోకమునకు

"సూర్యుఁడు ధనిష్ఠానక్షత్రమును జేరకపూర్వ ముత్తరాయనగతుఁడైనను, ఆశ్లేషార్థమునకుఁ జేరకపూర్వము దక్షి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ణాయనగతుఁడై నను మహాభయమువాటిల్లునని తెలిసికొన వలెను."

అనియర్థము చెప్పఁదగియుండునేగాని గర్గునికాలములో నుత్తరాయన దక్షిణాయనము లావిధముగ జరగియుండెనని యే మాత్రమును సూచించుటలేదు. అట్లు లెంచుటకును అవకాశముఁ గాన్పించుటలేదు. గర్గుని యభిప్రాయములును బరాశరుని యభిప్రాయములును నేకీభవించినట్లుఁ జెప్పఁబడిన మాత్రిన సిద్ధాంత గ్రంథకర్తయని చెప్పఁబడు గర్గునకును శ్రీకృష్ణుని గురువని చెప్పఁబడు గర్గాచార్యునకును నెవ్విధంబగు సంబంధముకలదని చెప్పుటకు నవకాశముఁ గన్పట్టుటలేదు. ఈ సిద్ధాంతగ్రంథకర్తయగు గర్గుఁడు శాలిశూకుని భేర్కొనియుండె ననియు, శాలిశూకుఁడు అశోకునియనంతరము పరిపాలించియుండెననియుఁ గావున గర్గుఁడు క్రీ. పూ. 323 సంవత్సరము కంటె ముందున్నవాఁడని చెప్పుట కవకాశములేదనియు, కావున శ్రీకృష్ణుని గురువని చెప్పఁబడు గర్గాచార్యులే యీ గర్గుఁడని చెప్పుట కవకాశములేదనియు గోపాలయ్యరుగారు మున్నగువారలు కొందఱుచేసిన సిద్ధాంతములనుబట్టియే తేలుచున్నది. కాని ప్రొఫెసర్ వీబరు మున్నగు పాశ్చాత్యవిద్వాంసులమార్గము ననుసరించి గోపాలయ్యరుగారు వేదాంగజ్యోతిషమునందలి శ్లోకమునొకదాని నాధారముచేసికొని పరాశరునికాలమునందువలె వేదాంగజ్యోతిషగ్రంథకర్త కాలమునందునుగూడ నుత్తరాయనము ధనిష్ఠానక్షత్ర ప్రారంభమునందును, దక్షిణాయన మాశ్లేషార్ధమునందును బ్రారంభమైనట్లుఁ జెప్పుచు దాని ననుసరించి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతయుద్ధకాల నిర్ణయమునకుఁ గడంగియుండెను. భాష్యము లలోసైతము మహామహోపధ్యాయ సుధాకరద్వివేది పండితుఁడు ప్రకటించిన యాజుషజ్యోతిషగ్రంథమునం దాశ్లోకవిధముగనున్నది.

"శ్లో॥ ప్రపద్యేతే శ్రీవిష్టాదౌ
సూర్యచంద్రమసావుదక్ ।
సార్పార్ధే దక్షిణార్కస్తు
మాఘశ్రవణయోః సదా॥"

ఆసంపుటమునందే దానితోఁగలిపి ప్రకటింపఁబడిన అర్కజ్యోతిషగ్రంథమున మూఁడవచరణము 'సార్పార్ధేదక్షిణార్కస్య' యను స్వల్పమార్పుచే నాశ్లోకమేయున్నది. వీనింబట్టి సిద్ధాంతగ్రంథకర్తయగు పరాశరునివలె వేదాంగజ్యోతిష గ్రంథకర్త క్రీస్తుశకమునకుఁబూర్వము 14 లేక 12వ శతాబ్దములలో జీవించియుండెనని చెప్పుచుండిరి.

ఈ సిద్ధాంతగ్రంథములలోఁ జెప్పబడిన కాలపరిస్థితుల నాధారముగ దీసికొనిన మహాభారతయుద్ధకాలనిర్ణయమునకు సాహాయ్యపడునని పాశ్చాత్యవిద్వాంసులు చెప్పియుండిరి. ఆ పరిస్థితులంబట్టి కురుపాండవుల మహాసంగ్రామము క్రీస్తుశకమునకుఁబూర్వము పదునాల్గవశతాబ్దాదిలో జరగియుండునని చెప్పియుండిరి. కాలిబ్రూకు, ఆర్కిడీకన్ ప్రాట్టు, బెంట్లీ మున్నగు పాశ్చాత్యపండితులు పరాశరునకును వరాహమిహిరునకును నడుమఁ బదునాఱువందలయెనుబది సంవత్సరముల కాలవ్యవధియుండినటులఁ గన్పట్టుచున్నదనియు, వరాహమిహిరునిచేఁ బేర్కొ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నఁబడిన కాలపరిస్థితులు కలియుగము 3660 సంవత్సరమునం దుండెననియు, వారిచి త్తమువచ్చినట్టులూహించి వరాహమిహి రునికాలము క్రీ. శ. 499 సంవత్సరప్రాంతమున నై యుండె ననియు, మహాభారతయుద్ధము క్రీ. పూ. 1181 (1680_499) సంవత్సరప్రాంతమున జరగియుండుననియుఁ జెప్పియుండిరి. వీరు అయనచలనపరిమితి సంవత్సరమునకు 50″ వికళలకాలపరిమితిగాఁ దీసికొనియుండిరి. గోపాలయ్యరుగారు వరాహమిహిరుని కాల మునకును బరాశరుని కాలమునకును నడుమ 1672 సంవత్సర ముల కాలవ్యవధియుండెనని చెప్పుచు మహాభారతయుద్ధకాలము క్రీ. పూ. 1173 (1672-499) సంవత్సరమునకు లాఁగియుండిరి. వీరు కేవలము పాశ్చాత్యపండితులు చెప్పినటుల వరాహమిహి రుఁడు కలియుగము 3660 సంవత్సరము ప్రాంతమునందుండిన వాఁడనియు సిద్ధాంతగ్రంథక ర్తయగు పరాశరుఁడే వ్యాసమహ ర్షి తండ్రియగు పరాశరుఁడనియు నమ్మి యావిధముగ సిద్ధాంత మొనరించియుండిరి. అయనచలనపరిమితి సంవత్సరమునకు 50. 24″ వికళలకాలముగ వీరు గ్రహించియుండిరి.

పరాశరునికాలమున గనంబఱుపఁబడిన కాలపరిస్థితులు భారతయుద్ధకాలనిర్ణయమునకుఁ దోడ్పడుచున్నవని రాద్ధాంత ములుసల్పుచుఁ బలువురుపాశ్చాత్య, హైందవవిద్వాంసులు సిద్ధాంతముల బ్రతిపాదించియుండుటచే వేదాంగజ్యోతిష, ఆర్య జ్యోతిష కాలములందును, గర్గపరాశర్యాదుల కాలములయం దున్నటులఁ జెప్పఁబడిన కాలపరిస్థితులను గ్రహించుట యవసర మని తోఁపకమానదు. మఱియు వరాహమిహిరునికాలము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నందుఁ జెప్పఁబడిన కాలపరిస్థితులనుబోల్చి, యక్కాలనిర్ణయముఁ గావించియుండినందున వరాహమిహిరుని కాలమునందుండినట్లు చెప్పఁబడిన కాలపరిస్థితులను గమనించిన వరాహమిహిరుఁ డేకాలమునందుండినదియు, గ్రహించుటకనువగును. దానిం బట్టి విక్రమాదిత్యునికాలమును దెలిసికొనుటకును సహాయకారిగనుండును. గనుక వానినోకించుక పరిశీలనముచేయుదము.

వరాహమిహిరుఁడు తన కాలమునఁ గనుఁగొనిన యుత్తరాయన దక్షిణాయన ప్రవేశకాలపరిస్థితులను బృహత్సంహితయందుఁ జెప్పియున్నాఁడు. వానినే యీసిద్ధాంతములఁ బ్రసాదించినవారలందఱు క్రోడీకరించుచు విమర్శనలు సల్పియుండిరి. ఆ శ్లోకములు నీ క్రిందఁ గనఁబఱుపఁబడుచున్నవి.

"శ్లో॥ ఆశ్లేషార్ధా దక్షిణ ముత్తర
మయనం రవేర్ధనిష్ఠాద్యమ్ ।
నూనం కదాచిదాసీత్
యేనోక్తం పూర్వశాస్త్రేషు॥ ౧

శ్లో॥ సాంప్రతమయనం సవితుఃకర్కట
కాద్యంమృగాది తశ్చాऽన్యమ్ ।
ఉక్తాభావో వికృతిః
ప్రత్యక్ష పరీక్షణై ర్వ్యక్తిః॥ ౨

శ్లో॥ దూరస్థ చిహ్న వేధాదుద
యేఽస్తమయే పివాసమాస్రాంశోః।
ఛాయాప్రవేశ నిర్గమ
చిహ్నైర్వామండలే మహతి॥ ౩

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో॥ అప్రాప్య మకరమర్కో
వినివృత్తో హన్తి సాపరాం యామ్యామ్ ।
కర్కటకమసంప్రాప్తో
వినివృత్తశ్చోత్తరాంసైన్ద్రీమ్॥" ౮

1. "ఒకానొకప్పుడు సూర్యుఁడాశ్లేషార్ధమునకువచ్చినపుడుదక్షిణాయనమును, ధనిష్ఠాదికివచ్చినపు డుత్తరాయనమును ప్రారంభమయ్యెను. పూర్వశాస్త్రము లిట్లేచెప్పుచున్నవి.

2. ఆధునికకాలమున (ప్రస్తుతకాలమున) సూర్యుఁడు కర్కటకరాశిలో నాదియందుఁ బ్రవేశించినపుడు దక్షిణాయనమును, మకరాదియందు ప్రవేశించినపుడుత్తరాయనమును ప్రారంభమగుచున్నది. పూర్వము జరగినదానికి భిన్నముగా జరుగుచున్నదని నీక్రిందఁ జెప్పఁబడినప్రకారము పరీక్షచేసి తెలిసికొనవచ్చును.

3. సూర్యోదయాస్తమయములగుచోట్ల దిఙ్మండలమున దూరముగా నొకగుఱుతు నేర్పాటుఁజేసికొని చూచుటవలనఁగాని, లేక, యొకగొప్పవలయాకారమును రచించి దాని కేంద్రస్థానము(Centre)న నొకగడనుఁబ్రాఁతి యాగడయొక్క నీడను జూచుటవలనఁగాని సూర్యగతిని గనుఁగొనవచ్చును.

4. మకరమునకు రాకముందు సూర్యగతిమారినచోఁ బశ్చిమ దక్షిణ దిక్కులయందుఁ గీడుసంభవించును. అటులనే కర్కటకమునకు రాకముందు సూర్యునిగతి మారినచోఁ బ్రాగుత్తరదిశలయందుఁ గీడుమూడును."

అని యాశ్లోకముల భావమైనటులఁ గన్పట్టుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సిద్ధాంతవేత్తలు చెప్పిన గణితములను సులభముగఁ దెలిసికొనుటకై నీక్రిందివిషయములు గనంబఱుపఁబడినవి.

ఖగోళశాస్త్రజ్ఞులు (Astronomers) జ్యోతిశ్చక్రమును (క్రాంతివృత్తమును—Zodaic or Ecliptic) పన్నెండు రాసులుగ విభజించియుండిరి. వానికి 1. మేషము, 2. వృషభము, 3. మిథునము, 4. కర్కాటకము, 5. సింహ, 6. కన్య, 7. తుల, 8. వృశ్చికము, 9. ధనస్సు, 10. మకరము, 11. కుంభము, 12. మీనములని వరుసగా నామంబులిడియుండిరి.

జ్యోతిశ్చక్రమును నిఱువదేడు (27) నక్షత్రములుగను విభజించియుండిరి. వానికి "అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశీర్ష, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఘ, పుబ్బ, (పూర్వఫల్గుణి), ఉత్తర(ఉత్తరఫల్గుణి), హస్త, చిత్త్రి, స్వాతి విశాఖ, అనూరాధ, జ్యేష్ట, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణ, ధనిష్ఠ, శతభిష, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి యని వరుసగా నామంబు లిడియుండిరి.

ఒక్కొక నక్షత్రకాలము నాలుగుభాగములుగ విభజించియుండిరి. వానిని నక్షత్రపాదములందురు. ఒక్కొకరాశితొమ్మిది నక్షత్రపాదముల చేరికమైయుండెను.

జ్యోతిశ్చక్రమును (క్రాంతివృత్తమును) 360 భాగములుగ విభజించియుండిరి. ఒక్కొకభాగమును నఱువది (60) విభాగములుగను (వీనినేకళలనియుఁ బేర్కొనియుండిరి), ఒక్కొక విభాగమును (కళను) నఱువది (60) యంతర్భాగములుగను (వీనినే వికళలని చెప్పియుండిరి) విభజించియుండిరి. పాశ్చాత్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సిద్ధాంతములననుసరించి భాగములను డిగ్రీలనియు, కళలను మిని ట్లనియు, వికళలను సెకండ్లనియుఁ బేర్కొనుచుండిరి.

మాసమునకు ముప్పదితిథులుగ పరిగణించుచుండిరి. జ్యోతిశ్చక్రమును (గ్రాంతివృత్తమును) ముప్పదిభాగములుగ విభజించియుండిరి. వానినే తిథికాలమని చెప్పియుండిరి. ఒక్కొక తిథికాలము 12 (360 ÷ 30) డిగ్రీల కాలమైయున్నది.

కావున ఒక్కొకరాశికాలము 30(360 ÷ 12)డిగ్రీలును, ఒక్కొకనక్షత్రకాలము 13 డిగ్రీల 20 మినిట్లును (360 ÷ 27 = 13°–20′), ఒక్కొక నక్షత్రపాదము 3 డిగ్రీల 20 మినిట్లు (13°–20′) ÷ 4 = 3°–20′) కాలమును అగుచున్నది.

గర్గ, పరాశర, వరాహమిహిరుల కాలనిరూపణ.

ఇఁక బరాశర, గర్గ, వరాహమిహిరాదులచేఁ జెప్పఁబడిన అయనగతుల కాలపరిస్థితులను, ఇప్పటికాలమునంగల అయనగతులపరిస్థితులను విమర్శించి వానింబట్టి వారలేయేకాలములయందున్నదియుఁ గనుఁగొనుటకుఁ బ్రయత్నింతము.

పరాశర, గర్గులకాలమునందాశ్లేషార్థమున సూర్యుఁడు ప్రవేశించినపుడు—అనగాఁ గ్రాంతివృత్తమున 113°–20′ (113 భాగలు 20 కళలు)కు సూర్యుఁడువచ్చినపుడు దక్షిణాయనము ప్రారంభమయ్యెననియు, ధనిష్ఠాదియందు సూర్యుఁడు ప్రవేశించినపు డనఁగాఁ గ్రాంతివృత్తము 293°–20′(293భాగల 20 కళలు)నందు సూర్యుఁడు ప్రవేశించినపు డుత్తరాయనము ప్రారంభమయ్యెననియుఁ జెప్పుచుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వరాహమిహిరునికాలమునఁ గర్కటకాదియందు సూర్యుఁడుండినపుడు దక్షిణాయనము ప్రారంభమయ్యెననియు (బునర్వసునక్షత్రమంతమునకు ననఁగాఁ గ్రాంతివృత్తమున 93°-20' నకు సూర్యుఁడువచ్చినపుడు దక్షిణాయనము ప్రారంభమయ్యెననియు), మకరాదియందుత్తరాషాఢనక్షత్ర మధ్యభాగమునకు ననఁగాఁ గ్రాంతివృత్తమున 273°-20' నకు సూర్యుఁడువచ్చిపుడుత్తరాయనము ప్రారంభమైయుండినట్లును జెప్పఁబడియున్నది.[1]

వరాహమిహిరుఁడు ప్రాచీన సిద్ధాంతములనుగుఱించి ప్రస్తావించుచు నాకాలమునందాశ్లేషార్థమునకు సూర్యుఁడు వచ్చినపుడు దక్షిణాయనము ప్రారంభమయ్యెననియుఁ బ్రస్తుతకాలమున ననఁగాఁ దాను పంచసిద్ధాంతికను రచించునపుఁడు పునర్వసునక్షత్ర మంతమునకు సూర్యుఁడువచ్చినపుఁడు దక్షిణాయనము ప్రారంభమగుచున్నదనియుఁ బంచసిద్ధాంతికయందు జెప్పియున్నాఁడు.

శ్లో॥ ఆశ్లేషార్ధాదాసీద్యదా
నివృత్తిః కిలోష్ణ కిరణస్య ।
యుక్తమయనం తదాఽఽసీత్
సాంప్రతమయనం పునర్వసుతః॥[2]

వరాహమిహిరుని బృహత్సంహితకు వివృత్తినిరచించిన భట్టోత్పలుఁడు సిద్ధాంతభేదములను గుఱించిచెప్పుచు నాశ్లోక

1. Varahamihira's Panchasidhantika chap II - V. 63.
2 Panchasidhantika. Chap. III - V. 59.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మును గ్రోడీకరించి పరాశరునికాలమునందువలె బ్రాచీనసిద్ధాంతుల కాలమునందును నాశ్లేషానక్షత్రము మూఁడవపాద ప్రారంభమునందు దక్షిణాయనము ప్రారంభమైయుండెననియు, వరాహమిహిరునికాలమునఁ బునర్వసునక్షత్ర మంతమునందు దక్షిణాయనముప్రారంభమైయుండెననియుఁ జెప్పియున్నాఁడు.[1]

ప్రకృతకాలమున ననఁగాఁ గలియుగము 5030 సంవత్సరమునకు సరియగు శుక్లసంవత్సరమున నుత్తరాయన దక్షిణాయన ప్రారంభకాలము లెప్పుడగుచున్నవో కనుఁగొందము. శుక్లసంవత్సర మార్గశీర్షబహుళ సప్తమీ యాదివారమునాఁడు 17 ఘడియల 13 విఘడియలకాలమప్పుడు మకరాయన ప్రారంభమని సిద్ధాంతముసేసియున్నారు.[2] మార్గశీర్షబహుళ షష్ఠి శనివారమునాఁడు 39 గడియల 52 విగడియల కాలమప్పుడు సూర్యుఁడు మూలానక్షత్ర తృతీయపాదమునందుఁ బ్రవేశించుననియు, మార్గశీర్షబహుళనవమి మంగళవారమునాఁడు 56 గడియల 12 విగడియలకాలమునకు మూలానక్షత్ర చతుర్థపాదమునఁ బ్రవేశించుననియుఁ జెప్పఁబడియున్నది. దీనింబట్టి సూర్యుఁడు మూలానక్షత్ర తృతీయపాదములోనుండఁగా నుత్తరాయనుఁడగుట కారంభమగునట్లుఁ గన్పట్టుచున్నది. ఆగణితమును బట్టిచూచిన మూలానక్షత్ర తృతీయపాదములో 37 గడియల 21 విగడియలకాలము గడచినపిమ్మట నుత్తరాయనగతుఁడగు

1 Bhattotpala's Vivritti Chintamani - Chap. II - P. 41.

2. Huindu Almanac for the year Sukla corresponding to 1929-30- Published by Messrs. P. Doraswami Aiyangar and his Son Mr. P. Srinivasa Varadan, B. A.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నటులఁ దెలియుచున్నది. ఒక్కొకనక్షత్రపాదము జ్యోతిశ్చక్రమున 3°_20′ (3 డిగ్రీల 20 మినిట్లు) పరిమితియగునని తెలిసికొనియుంటిమి. మూలానక్షత్ర తృతీయపాదమున 37 గడియల 21 విగడియలకాలము గడచినందున నాపాదమునందు సూర్యుఁడుండునటులఁ జెప్పఁబడినసంఖ్య 196 గడియల 20 విగడియల కాలమునుబట్టి

$$\frac{3^\circ_20'}{196 \text{ గ } 20 \text{ విగ}} \times \frac{37 \text{ గ}.\ 21 \text{ విగ}}{1} = \frac{200 \times 2241}{11780} = \frac{44820}{1178}$$

$= 38\frac{78'}{1178}$) 38 కళల (38 మినిట్లు) పరిమితిగడచునటులఁ జెప్పదగియున్నది. జ్యోతిశ్చక్రమున మూలానక్షత్రి తృతీయపాద ప్రారంభము 246°_40′ (246 భాగల 40 కళల)నందే వైయున్నది. కావున జ్యోతిశ్చక్రమున 246°_40′ + 0° - 38′ = 247° _ 18′ (247 భాగల 18 కళల) యందు సూర్యుఁడుండగా నుత్తరాయన మారంభమగునట్లు గన్పట్టుచున్నది.

ఇటులనే దక్షిణాయనము శుక్లసంవత్సర జ్యేష్టశుక్ల చతుర్దశీ శుక్రవారమునాఁడు 56 గడియల 24 విగడియలకాలమప్పు డారుద్రనక్షత్ర ప్రథమపాదమునందు సూర్యుఁడు ప్రవేశించినట్లును, జ్యేష్టబహుళ ద్వితీయా యిందువాసరమునాఁడు 43 గ. 43 విగడియల కారుద్రానక్షత్రి ద్వితీయపాదమునందు సూర్యుఁడు ప్రవేశించినట్లును జెప్పఁబడియున్నది. ఈ గణితమునుబట్టి సూర్యుఁడు ప్రథమపాదములో నుండఁగా దక్షిణా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యన మారంభమయినట్లు గన్పట్టుచున్నది. ఆరుద్రనక్షత్ర ప్రథమపాదములో సూర్యుఁడు ప్రవేశించినపిమ్మట 42 గడియల 24 విగడియలకు దక్షిణాయన మారంభమయినట్లు దెలియుచున్నది. ఆ నక్షత్రపాదమున సూర్యుఁడుండుకాలముంబట్టి గతించినగడియలను గణితమువేయఁగా నారుద్ర ప్రథమపాదమున 38, మినిట్లుఁ బరిమితిగడచినట్టు లగపడుచున్నది. ఆరుద్ర ప్రథమపాదము జ్యోతిశ్చక్రమున 66°-40′ (66 భాగల 40 కళలు లేక 66 డిగ్రీల 40 మినిట్లు) యందుఁ బ్రారంభమగుచున్నది. కావున 66°-40′ + 0°-38′ = 67°-18′ (67 డిగ్రీల 18 మినిట్ల) యందు సూర్యుఁడు ప్రవేశించినపుడు దక్షిణాయన ప్రారంభకాలమైయుండెనని చెప్పఁదగియున్నది.

కావున మనకాలమున ననఁగా గ్రీ. శ. 1929-1930 సంవత్సరములకు సరియగు శుక్లసంవత్సరమున జ్యోతిశ్చక్రమున మూలానక్షత్రము తృతీయపాదములో 247 -18′ (247 డిగ్రీల 18 మినిట్లు) యందు సూర్యుఁడు ప్రవేశించినపు డుత్తరాయనమును, నారుద్రానక్షత్ర ప్రథమపాదములో 67°-18′ (67డిగ్రీల 18 మినిట్ల) యందు సూర్యుఁడు ప్రవేశించినప్పుడు దక్షిణాయనమును బ్రారంభమైయుండినట్టు లగపడుచున్నది.

గర్గపరాశరాదుల కాలములందును, వరాహమిహిరుని కాలమునందును, బ్రకృతకాలమునందును సంభవించిన యుత్తరాయన దక్షిణాయన ప్రారంభకాలములు స్పష్టముగ నీక్రిందఁ గనఁబఱుపఁబడినవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

	దక్షిణాయన ప్రారంభకాలము.	ఉత్తరాయన ప్రారంభకాలము.
1. గర్గపరాశరాదుల కాలమున.	ఆశ్లేషానక్షత్రము మూఁడవపాదము ప్రారంభమున క్రాంతివృత్తమున 113°–20′ నకు సూర్యుఁడు వచ్చినపుడు	ధనిష్ఠాదియందుఁ గ్రాంతివృత్తమున 293°-20′నకుసూర్యుఁడు వచ్చినపుడు.
2. వరాహమిహిరుని కాలమున.	కర్కాటకాదియందన పునర్వసునక్షత్ర మాంత్యమునఁ గ్రాంతివృత్తమున 93°-20′నకు సూర్యుఁడువచ్చినపుడు	మకరాదియందన నుత్తరాషాఢా నక్షత్రమర్ధభాగమునఁ గ్రాంతివృత్తమున 273°-20′ నకు సూర్యుఁడు వచ్చినపుడు.
3. ప్రకృతకాలమునఁ గలియుగము 5030 సంవత్సరము. క్రీ.శ.1929_30 శుక్ల సంవత్సరమున.	ఆరుద్ర ప్రథమపాదమునందు గ్రాంతివృత్తమున 67°–18′ నకు సూర్యుఁడు వచ్చినపుడు.	మూలానక్షత్రతృతీయ పాదమునందుఁ గ్రాంతివృత్తమున 247°-18′నకుసూర్యుఁడు వచ్చినపుడు.

వీనింబట్టి గర్గపరాశరులకాలమునందుఁ బ్రారంభమయినట్లులూహింపఁబడిన యుత్తరాయన దక్షిణాయనప్రారంభకాలములకును, వరాహమిహిరునికాలమునందుఁ జెప్పఁబడిన యుత్తరాయన దక్షిణాయన ప్రారంభకాలములకును గ్రాంతివృత్తమున నిఱువదిభాగల (20 డిగ్రీల) కాలవ్యత్యాసము గనుపించుచున్నది. ఈ వ్యత్యాసము సూర్యునియొక్క అయనగతి లేక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అయనచలనము(Precession of the Equinoxes or Retrograde motion of the Sun) ను బట్టి కలుగుచున్నటుల సిద్ధాంతులు చెప్పుచున్నారు.

అయనచలనమువలనఁ గలిగెడు కాలవ్యత్యాసమును గురించి సిద్ధాంతులు భిన్నాభిప్రాయులుగానుండిరి. సూర్యసిద్ధాంతము ననుసరించి 54" (యేబదినాలుగు వికళలు) కాలమనియుఁ వరాహమిహిరునిమతము ననుసరించి 50" (యేఁబది వికళలు) కాలమనియు, ఫ్రెంచివిద్వాంసుఁడగు యమ్. లి. వెర్రియర్ (M. Le. Verrier) పండితుని మతము ననుసరించి 50. 24" (50 $\frac{24}{100}$ వికళలు)కాలమనియుఁ దెలియుచున్నది, న్యూకాంబు, (Newcomb) బెల్ (Bell), యంగు (young) మున్నగు నవీనసిద్ధాంతు లొక్కొకవత్సరమునకు 50. 2585" అనఁగా 50 26"(50$\frac{26}{100}$వికళలు) గాలవ్యత్యాసము కలుగుచున్నదనియుఁ జెప్పుచున్నారు. వరాహమిహిరునిచేఁ జెప్పఁబడిన కాలవ్యత్యాసమునకును బ్రకృతకాలమునందలి సిద్ధాంతులచేఁ జెప్పఁబడు కాలవ్యత్యాసమునకునుగల తారతమ్యత బహుస్వల్పముగ నుండుటచేతను, ఈ రెండుసిద్ధాంతములలో నెద్దాని నవలంబించినను మొత్తముమీఁద బహుస్వల్పకాలముమాత్రము వ్యత్యాసము వచ్చునట్టు లగపడుచున్నందునను, వరాహమిహిరుఁ డుదహరించిన కాలపరిస్థితులనుబట్టి వారివారి కాలములకుగల తారతమ్యముల నెఱుంగుటకు వరాహమిహిరుని మతముననుసరించి అయనగతివలనఁ గలిగెడు వ్యత్యాసము సంవత్సరమునకు 50" (ఏఁబది వికళల) కాలమనియే గణితముచేయుదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరాశరాదుల కాలములోఁ గ్రాంతివృత్తమున 113°-20' (113భాగల 20 కళల) యందు దక్షిణాయన మారంభమై యుండెననియు, వరాహమిహిరుని కాలములోఁ గ్రాంతివృత్తమున 93°-20'(93భాగల 20 కళల) యందు దక్షిణాయనమారంభమై యుండెననియుఁ బ్రకృతకాలములోఁ గలియుగాబ్దము 5030 సరియగు క్రీ. శ. 1929_1930 శుక్లసంవత్సరమునందుఁ గ్రాంతి వృత్తమున 67°_18' (67 భాగల 18 కళల)యందు దక్షిణాయన మారంభమయియుండెననియుఁ దెలిసికొనియుంటిమి. వీనింబట్టి పరాశరాదులకాలమునకును బ్రకృతకాలమునకును నడుమ (113°_20')_(67°_18')=46°_2' (46 భాగల 2 కళల కాలవ్యత్యాసముండినట్లును, బరాశరాదుల కాలమునకును వరాహమిహిరుని కాలమునకును నడుమ (113°_20')_(93°_20')=20° (ఇఱువదిభాగల) డిగ్రీలకాలవ్యత్యాసమున్నట్లును, వరాహమిహిరుని కాలమునకును బ్రస్తుతకాలమునకును నడుమ (93°_20')_(67°_18')=26°_2'(26 భాగల రెండు కళల) కాలవ్యత్యాసమున్నట్లును గన్పట్టుచున్నది.

అయనచలనముంబట్టి సంవత్సరమునకు 50" (ఏఁబదివికళల) కాలవ్యత్యాసము గలుగుచుండునను వరాహమిహిరుని సిద్ధాంతము ననుసరించియే కాలవ్యత్యాసములఁ గనుగొందము.

గర్గ పరాశరులకాలము—

50" (50 వికళలు) వ్యత్యాసముండిన కాలవ్యవధి 1 సంవత్సరమయినచో,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

46°_2, లేక 165720" వికళల వ్యత్యాసముండిన } $\frac{165720}{50} = 3314\frac{2}{5}$

=3315 సంవత్సరము లగుచున్నది.

దీనింబట్టి గర్గపరాశరాదుల కాలమందున్నట్లు లూహింపఁబడిన దక్షిణాయనప్రవేశకాల పరిస్థితులిప్పటికి 3315 సంవత్సరములక్రిందట సంభవించియుండినట్లుఁ జెప్పఁదగియున్నది. అట్టి కాలపరిస్థితులుగలకాలమే గర్గపరాశరులకాలమని చెప్పినచో నయ్యది క్రీ. పూ. 1385 (3315_1930)సంవత్సరమగుచున్నది.

వరాహమిహిరుని కాలము—

50" వికళల వ్యత్యాసముండిన కాలవ్యవధి 1 సంవత్సరమయినచో,

26°_2′ లేక 93720″ వికళల వ్యత్యాసముండిన } కాలవ్యవధి $\frac{93720}{50} = 1874\frac{2}{5}$

or 1875 సంవత్సరములగుచున్నది.

వరాహమిహిరునిచేఁ జెప్పఁబడిన దక్షిణాయనప్రవేశకాలమిప్పటికి 1875 సంవత్సరములక్రిందటఁ దటస్థించియుండినట్టు లగపడుచున్నది. అయ్యదియే వరాహమహిరునికాలమని చెప్పఁదగియున్నది. కాన నది క్రీ. శ. 55 (1930_1875) సంవత్సరప్రాంతమయినట్టు లగపడుచున్నది.

వరాహమిహిర, గర్గపరాశరాదుల నడుమనుండు కాలవ్యవధిని గనుగొందము.

34

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

50'' వికళల కాలవ్యత్యాసముండిన కాలవ్యవధి 1 సంవత్సరమయిచో

20°-0' లేక 72000'' వికళలకాలవ్యత్యాసముండిన } కాలవ్యవధి $\frac{72000}{50}$=1440 సంవత్సరములగుచున్నది.

ఉత్తరాయన ప్రారంభకాలముంబట్టి చూచినను పరాశరాదుల కాలమునకును బ్రకృతమునకును 46°-2' (46 భాగల 2 కళల) కాలవ్యత్యాసమును, వరాహమిహిరుని కాలమునకును బ్రకృతమునకును 26°-2' (26 భాగల 2 కళల) కాలవ్యత్యాసమును, గర్గపరాశరాది సిద్ధాంతులకును, వరాహమిహిరునకును నడుమ 20°-0' (20 భాగల) కాలవ్యత్యాసమును గాన్పించుచున్నది. ఆ కాలవ్యత్యాసములనుబట్టి గణితమువేసిచూచినను నాయాకాలముల వ్యత్యాసములు దక్షిణాయనకాల వ్యత్యాసములంబట్టి తేలినమొత్తములకే సరిపోవుచున్నది.

స్వామి కన్నుపిళ్ళగారి సిద్ధాంతము.

వరాహమిహిరుఁడు క్రీ. శ. 550 సంవత్సరప్రాంతమునందుండినటుల దివాన్ బహద్దరు స్వామి కన్నుపిల్లె గారి యభిప్రాయమైనట్టు లగపడుచున్నది. వారిసిద్ధాంతము నీ క్రిందఁ గనుఁ బఱుపఁబడినరీతిఁ జెప్పియుండిరి.

" At present, Dakshinayana, or the Summer Solastice, falls on June 22, and according to Table IV C Vol. I of Indian Ephemeries, the Sun's mean longitude on 22nd June 1916, or the

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

71st completed day of the Indian Solar year, is 67. 8 degrees or 68. 1 degrees, if we include the equation. Now since each Nakshatra is $13\frac{1}{3}$ degrees in extent, it follows that the Sun's Nakshatra, when he has attained 67.8 degrees of longitude, is past the fifth Nakshatra and in the beginning of the Sixth or Ārdrā Nakshatra. It is a simple sum in Arithmetic, that when the Sun's Nakshatra at Dakshinayana was Āsleshā-rdha or Sarpārdha, i.e., the middle of Āslēsha, his longitude must have been $113\frac{1}{3}$ degrees (since the longitude of the commencement of Āslēsha Nakshatra is by Eye-Table S page 156 supra, 106° - 40' and its end 120° - 0').

We know from modern Astronomy that the movement of the precession is 50" of an arc per annum to the west, or one degree for every 72 years. Accordingly for the precession to have moved through an arc corresponding to the interval between $113\frac{1}{3}$ and $67\frac{3}{4}$ degrees i.e., $45\frac{7}{12}$ degrees, it must have taken $45\frac{7}{12} \times 72 = 547 \times 6 = 3282$ years. Roughly, according to this calculation, the Vedanga Jyotisha observation must have been made 3300 years before 1916 i.e., about 1400 B. C.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Now, supposing we had no information from Varahamihira himself as to when he lived, but only knew from his works that at Summer Solastice in his days the Sun was at 90 degrees and in Punarvasu Nakshatra, whereas now he is in Ardra Nakshatra and in 68 degrees longitude we might argue that the difference between these longitude i.e., 22 degrees multiplied by 72 i.e., 1584 would give us the number of years before 1916 A. D., when Varahamihira lived. The result would be A. D. 332 or Circa A. D. 300, whereas Varahamihira actually wrote about A. D. 550. Allowing the same proportion of error for previous Epochs, the antiquity of Vedanga Jyotisha observation noted in paragraph 10, may also have to be reduced by 250/1620 i. e., 2/13; in other words, from 3300 years to 2792 years before now i.e., from B. C. 1400 to B. C. 850. Using the precessional factor of modern Astronomy, one degree for 72 years, Mr. Tilak in his Orion, and Professor Jacobi in an article first published in a German Scientific Journal and reproduced in the Indian Antiquary for 1894 (page 158), simultaneously declared that the Vedanga Jyotisha preceeded Varahamihira's time by 1896 years, and that there was a still earlier

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

period when correct astronomical observations had been made in India, and that was when the Vernal Equinox was in Mrigasira Nakshatra, longitude 53° — 20' instead of in Aswani, 0° degree longitude, as in Varahamihira's, and that that Epoch must have preceeded Varahamihira's own Epoch by $53\frac{1}{3} \times 72 = 160 \times 24 = 3960$ years i.e., that the observation was made, and the Veda in which it is supposed to be alluded to, was composed (not within, because writing came long after,) about B. C. 3500, i. e., 5400 years before now: this period also may have to be cut down by 2/13, 5400 years being reduced to the time of 900 or 1000 years and the Vedic antiquity brought down from B. C. 3500 to the region of B. C. 2500. The later date more nearly approximates what we might call the Philologist's Vedic Period (according to Maxmuller, Weber, Macdonnel's Indian Literature 1909, page 11 etc.) as distinguished from the astronomer's Vedic Period."$

" ప్రకృతకాలమున దక్షిణాయనము జూన్ నెల 22 తేది యారంభమగును. హైందవపంచాంగము ప్రథమసంపుటము నందలి IV. C పతకమునుబట్టి క్రీ. శ. 1916 సంవత్సరము జూన్ నెల 22తేదీన అనఁగా హైందవ సౌరమానవత్సరము

$ Swami Kannu Pillai's Indian Ephemeria Vol. I Part I pp: 444-445

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నందలి 71 నాఁడు పూర్తియగుసరికి సూర్యుని సరాసరివిషువాంశ 67. 8° డిగ్రీలు లేక సమీకరణసహితముగ 68. 1 డిగ్రీలయి యున్నది. ప్రతినక్షత్రముయొక్క పరిమితి 13⅓ డిగ్రీలు (భాగలు) అగుటచే సూర్యుని విషువాంశ 67. 8 డిగ్రీలయినపుడు సూర్యుఁడై ఁదునక్షత్రిములనుదాటి యాఅవ నక్షత్రమగు నార్ద్రానక్షత్ర ప్రారంభమందుండియుండును. దక్షిణాయన ప్రవేశకాలమున సూర్యుఁడుండు నక్షత్రము 'ఆశ్లేషార్థము లేక సార్పార్ధము' అనఁగా నాశ్లేషానక్షత్రమధ్యభాగమయినచో నాశ్లేషానక్షత్రము 106°-40' (106 భాగల 40 కళల) విషువాంశతోఁ బ్రారంభమయి 120° (120 భాగలు) డిగ్రీలతో నంతమగుచుండుటచే సూర్యుని విషువాంశ 113⅓° డిగ్రీలయి యుండవలయును.

నవీనఖగోళ సిద్ధాంతములనుబట్టి అయనచలనము 50" వికళలకాలము పశ్చిమమునకు జరుగుచున్నట్లు మనము తెలిసికొనుచున్నారము. 72 సంవత్సరముల కొకడిగ్రీయగును. అదేవిధముగ 113⅓ డిగ్రీలకును 67¾ డిగ్రీలకును నడుమనుండు 45 $\frac{7}{12}$ డిగ్రీల వలయభాగము వెనుకకరుగుటకు 45 $\frac{7}{12}$ × 72=547 × 6=3282 సంవత్సరములు పట్టును. ఈగణితపద్ధతినిఁబట్టి వేదాంగజ్యోతిషములోఁ జెప్పఁబడినకాలస్థితి క్రీ. శ. 1916 సంవత్సరమునకుఁ బూర్వము కొంచెమించుమించుగ 3300 సంవత్సరములక్రిందట ననఁగా క్రీ. పూ. 1400 సంవత్సరప్రాంతమునఁ గనిపెట్టబడియుండవలయును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తానెపుడు జీవించియుండినది వరాహమిహిరుఁడు చెప్పి కొని యుండలేదనియు, నాయన రచించిన గ్రంథమునుబట్టి యాతనికాలమున దక్షిణాయనము సూర్యుఁడు 90 డిగ్రీల విషువాంశయందుఁ బునర్వసునక్షత్ర మందుండఁగాఁ బ్రారంభమై యుండెననిమాత్రమే మనము తెలిసికొనఁగలిగిన యెడలఁ బ్రకృతకాలమునందు సూర్యుఁ డార్ద్రానక్షత్రమున 68 డిగ్రీల విషువాంశయందుండుటచే నీరెండు విషువాంశల వ్యత్యాసము 22 డిగ్రీలను 72చే హెచ్చింపఁగవచ్చిన మొత్తము 1584 మనకును i e. 1916 సంవత్సరమునకును వరాహమిహిరుని జీవితకాలమునకును మధ్యనుండు కాలవ్యత్యాససంవత్సరపరిమాణమని మనము వాదించియుండుము. దీనిఫలితము వరాహమిహిరుఁడు క్రీ. శ. 332 లేక క్రీ. శ. 300 ప్రాంతమునాఁటివాఁడని కనుపించును. కాని వరాహమిహిరుఁడు క్రీ. శ. 550 సంవత్సరమునఁ దనగ్రంథమును రచించెను. ఇంతకుఁ బూర్వకాలములయందుఁగూడ నీవ్యత్యాసమునకుఁ దగినట్లు దామాషాగాఁ దోసిపుచ్చినయెడలఁ బై 10 పేరాలోఁ జెప్పఁబడిన వేదాంగజ్యోతిషము యొక్క ప్రాచీనతయందును 250/1620 (2/13) వంతు తగ్గింపవలసియుండును. దీనింబట్టి 3300 సంవత్సరములనుండి 2792 సంవత్సరములకు ననఁగాఁ గ్రీ. పూ. 1400 సంవత్సరమునుండి 850 సంవత్సరమునకుఁ దగ్గింపవలసియుండును. నవీన ఖగోళశాస్త్రసిద్ధాంతములననుసరించి యొకడిగ్రీలకాలము 72 సంవత్సరములుగఁ బరిగణించి తిలకుపండితుఁడు ఓరి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యన్ (Orion) గ్రంథమునందును, ప్రొఫెసర్ జాకోబీపండి తుఁడు ప్రధమములోజర్మన్ సైన్టిఫిక్ జర్నలునందునుబిమ్మట 1894సంవత్సరము ఇండియన్ ఆంటిక్వేరి 158పొరటలందునుఁ బ్రకటింపఁబడినట్టి వ్యాసమునందును, వేదాంగజ్యోతిష కాలము వరాహమిహిరుని కాలమునకుఁబూర్వము 1896సంవత్సరములక్రిందట జరగియుండెనని యేకకాలమునందే చెప్పియుండిరి. మఱియు నంతకంటె హిందూదేశములో నిష్కర్షయగు ఖగోళపరిస్థితులచేఁ గనుఁగొనఁబడిన ప్రాచీనకాల మొక్కటికలదనియు, నయ్యది మహావిషువ (హరిపద) మై యుండెననియు, నయ్యది వరాహమిహిరుని కాలమునందువలె నశ్వనీ నక్షత్రము 0 (సున్న) విషువాంశయందుఁగాక మృగశీర్షానక్షత్రమున 53°-20' (53 భాగల 20 కళల) విషువాంశమందు జరగినకాలమనియు, నా కాలము వరాహమిహిరుని కాలమునకంటె $53\frac{1}{3} \times 72 = 160 \times 72 = 3960$ సంవత్సరములు ముందయియుండుననియు, నాపరిస్థితి కనిపెట్టఁబడినకాలమును, జెప్పఁబడిన (వ్రాయబడిన కాలము కాదు. ఏలన వ్రాత చాలకాలముతరువాత యేర్పడెను గనుక) కాలమును గ్రీ. పూ. 3500 సంవత్సరములప్రాంతమున ననఁగా నిప్పటికిఁ బూర్వము 5400 సంవత్సరముల క్రిందట నయియుండుననియుఁ జెప్పియుండిరి. ఈ కాలము నందుసైతము 2/13 వంతు త్రోసివేయువలసియుండును. 5400 సంవత్సరములలో 900 లేక 1000 సంవత్సరములు తగ్గించి వేదకాలప్రాచీనతను గ్రీ.పూ. 3500 సంవత్సరముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లనుండి క్రీ. పూ. 2500 సంవత్సరప్రాంతమునకు తగ్గించి తీసికొనిరాఁబడియుండెను. ఈ తుదివత్సరము ఖగోళసిద్ధాంతుల వేదకాలమునకు భేదించుచు శబ్దవ్యుత్పత్తి శాస్త్రవేత్తలచేఁజెప్పఁబడు వేదకాలమునకు దాదాపు చేరువలోనున్నది. (మాక్సుముల్లరు, వీబరు, మాక్డొనల్ గార్ల హైందవవాఙ్మయము (1909) 11 పొరటనుండి చెప్పఁబడినదానినిబట్టి).[1]

స్వామి కన్నుపిళ్ళెగారును వరాహమిహిరునిచేఁ బేర్కొనఁబడిన శకకాలము క్రీ. శ. 78 సంవత్సరమునఁ బ్రారంభమయిన శాలివాహన శకకాలమనియేతలంచి క్రీ. శ. 550 సంవత్సరమున వరాహమిహిరుఁడు గ్రంథమును రచించినటుల నిర్ధారణచేసికొని యా సిద్ధాంతమునే ధృవపఱచుటకయి గడంగినట్టులగపడుచున్నది. మఱియుఁ 'బునర్వసుతళ్గి' అనఁగాఁ బునర్వసు నక్షత్ర నాలవపాద మారంభమున దక్షిణాయనము ప్రారంభమయినట్టుదీసికొని గణితముచేసియుండిరి. వీరిగణితమునుబట్టి వరాహమిహిరుఁడు క్రీ. శ. 332 సంవత్సరమునందుండినట్లు విదితమగుచున్నది. అయ్యది తాము తలంచినటులఁగాక, తమకు మార్గదర్శకులనితలంచిన పాశ్చాత్యవిద్వాంసులచేఁ దలంచినటులఁ గ్రీ. శ. ఆఱవశతాబ్దమున వరాహమిహిరుడుండెనని కావించిన సిద్ధాంతమునకుఁ బ్రతిబంధకముగనుండెను. ఇంకఁగుతర్కములుగావింప మొదలిడిరి. వరాహమిహిరుఁడే క్రీ. శ. 550సంవత్సరమున గ్రంథమును రచియించియుండినట్లు జెప్పియుండెనఁట! ఆతనిగ్రంథమునఁ జెప్పఁబడినకాలపరిస్థితులు క్రీ. శ. 332

1 Swami Kannu Pallai's Indian Ephemeris vol. 1 Part 1 pp. 444-445.

35

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంవత్సరముననుండినట్టు లగపడుచున్నదఁట! ఆ భేదమాతని సిద్ధాంతముల ననుసరించిచేసిన గణితపద్ధతియందలి దోషము వలనఁగలిగినదఁట! ఆ దోషమునలనగలిగిన వ్యత్యాససంవత్సర ములంబట్టి వేదాంగజ్యోతిష ప్రాచీనతను, వేదకాలప్రాచీనతను దగ్గింపవలెనఁట! ఇయ్యది వారిమతమునకుఁ బ్రామాణ్యగ్రంథ మగు బైబిలునందలి ప్రాచీనతకంటె హైందవుల విజ్ఞానము, శాస్త్రపరిచయము,నాగరికత మున్నగునవి మిగులఁ బ్రాచీనము లయినట్టులగపడుటచే నద్దానినడంచి యాధునికత్వమారోపించు నుద్దేశ్యముతోఁ దమ కుతర్కవాదపటిమ నామూలాగ్రముగ వినియోగపఱిచినట్టు లగపడకమానదు. వాల్మీకి మహర్షి చే జెప్పఁబడిన రామాయణ కథానాయకుఁడగు శ్రీరామచం ద్రుని జాతకముంబట్టి శ్రీరాముని కాలనిర్ణయము గావించు పట్టునను, హైందవుల జాతకములపద్ధతిని గుఱించి చెప్పసందర్భ ముల ననుసరించియు వారి నిజాభిప్రాయము స్పష్టమగును. వాల్మీకులవారిచేఁ జెప్పఁబడిన గ్రహసంపుటి సరికాదని చూప ప్రయత్నించియుఁ గ్రీ. శ. ఆఱవశతాబ్దమువఱకు సూర్యచం ద్రుల గతులుతక్కఁ దక్కిన గ్రహగతులను గుఱించి హైంద వులకుఁ తెలియనే తెలియదనియు, గ్రహముల పేళ్లైనను దెలి యునని చెప్పుటకు సందేహింపవలసియుండుననియుఁ గ్రీస్తు జన నమునకుఁ బూర్వముజరగిన యలెగ్జాండరు దండయాత్రకాల మునందు గ్రీసు, రోము దేశములయందుఁ బ్రచారమందుండిన ఛాల్డియను జ్యోతిశ్శాస్త్రము హిందూదేశమునందుఁ బ్రవేశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పెట్టఁబడియుండెననియు మున్నగు సంగతులను జెప్పియుండిరి.[1] ఎట్టులైననేమి శ్రీరాముని జననము క్రీ. పూ. 964 సంవత్సరమున నయి యుండుననిచెప్పిన శ్రీరామచంద్రమూర్తి జననకాలమునకుఁ జెప్పఁబడిన గ్రహసంపుటికి దాదాపు చేరువలోనుండుననిరి. క్రీస్తు జననమునకుఁ బూర్వము 3000 సంవత్సరమునుండి యీవలికాలమునం గ్రమముగ నా గ్రహసంపుటిగల వత్సరములేదని యిట్టి కుతర్కములు గావించుటకంటె హైందవులు శ్రీరామునిజనన మిప్పటికి దాదాపు యెన్మిదిలక్షల వత్సరముల పై కాలము క్రిందటనయియుండెనని చెప్పుచుండఁ గ్రీస్తు జననమునకుఁ బూర్వము 3000 సంవత్సరముల పై కాలములో నేవత్సరమైనను శ్రీరాముని జననకాలమును దెలియఁజేయుచుఁ జెప్పఁబడిన గ్రహసంపత్తి గలిగియుండెనేమో కనుఁగొనియుండిరా? లేదు. అట్టి ప్రయత్నములుసేసి విమర్శించి నిజమును గనుఁగొనుటకుబదులు అలెగ్జాండరు హిందూదేశముమీఁదికి దండయాత్ర సలుపక పూర్వము హైందవులకు గ్రహముల నామములే తెలియవనిరి. పాశ్చాత్యుల దగ్గఱనుండి క్రీస్తుశకమునకుఁ గొలఁదికాలమావలనో లేక యీవననో కొన్నిసంగతులను గ్రహించి వరాహమిహిరునికాలముననో లేక తరువాతికాలముననో యిట్టి గ్రహసంపత్తిని సృష్టించి గ్రంథములలో నిముడ్చియుందురనిరి. క్రైస్తవ మతప్రామాణ్యగ్రంథమగు బైబిలునుబట్టి సృష్టిక్రమము సుమారాఱువేల వత్సరములకంటెఁ బైకిఁబోవుటలేదు. అయ్యదియేవారు పరమావధిగఁదీసికొని చర్చించినట్లు లగపడు

1 Indian Ephemeries Vol. I part I paras 244 - 45 page 99 F & para 280 page 113.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్నది. వీరు నిష్పాక్షికభావముతో న్యాయమార్గమునఁ బరిశోధనలు సల్పిరనిగాని విమర్శనలు చేసియుండిరనిగాని చెప్పుటకవకాశముఁ గన్పించుటలేదు. హైందవప్రాచీనత, విజ్ఞాన, వైభవములు మున్నగునవన్నియుఁ గ్రీస్తుశకారంభకాలమునకంటె నెక్కుడు ప్రాచీనతగలవికావనియుఁ బాశ్చాత్యులవలన హైందవులు వాని నేర్చుకొనియుండిరనియుఁ జూపు నుద్దేశమున నట్టి సిద్ధాంతముల నేర్పరించుటకుఁ బ్రియత్నములు సలిపియుండినట్లు లగపడుచున్నది. వరాహమిహిరునిచేఁ బేర్కొనఁబడిన శకకాలము శాలివాహనశకకాలమని చెప్పుటకేమియు నాధారములఁ గనంబఱిచి యుండలేదు. వరాహమిహిరుఁడు చెప్పినవాక్యముల కపార్థములు గల్పింపక, వరాహమిహిరుఁడు పేర్కొనిన శకకాలము శాలివాహనశకకాలమని ముందుగ నిర్ధారణఁజేసికొనక ఆ శకకాలమేదియైయుండునని సక్రమముగఁ బరిశోధనలుఁగావించియుండినచో సరియైన సిద్ధాంతమునకే వచ్చియుందురని చెప్పఁదగియున్నది.

వరాహమిహిరుఁడు బృహత్సంహితయందు "సాంప్రతమయనం సవితుః కర్కటకాద్యం మృగాదితశ్చాన్యమ్" అని చెప్పియుండుటచేతను, గర్కటకరాశి పునర్వసునక్షత్ర తృతీయపాదము చివఱనుండి ప్రారంభమగుచుండుటచేతను వరాహమిహిరునికాలమునందు దక్షిణాయనము పునర్వసునక్షత్ర నాలవపాదారంభమునఁ బ్రారంభమయినటుల నెన్ని కొండఱు గణితముచేసి 90° డిగ్రీలు విషువాంశయందు దక్షిణాయన మారంభమయినట్లు జెప్పియుండిరి. దీనింబట్టి ప్రకృతకాలమున నారుద్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రథమపాదములో 67°-18′ (67° డిగ్రీల 18 మినిట్లు) విషువాంశయందు దక్షిణాయన ప్రవేశమైయుండెనని తేలుటచే వరాహమిహిరునికాలమునకును బ్రకృతకాలమునకును మధ్య 22°-42′ {(90°-0′)-(67°-18′)} కాలవ్యత్యాసమున్నట్టులగపడుచున్నది. 50″ వికళల వత్యాసముండిన నొకసంవత్సరము కాలవ్యవధియగుటచే 22°-42′ (యిరువదిరెండుడిగ్రీల నలుఁబదిరెండుమినిట్లు) లేక 81720″ వికళల వ్యత్యాసముండిన కాలవ్యవధి $\frac{81720}{50}$ = 1634 సంవత్సరములగుచున్నది. ఈ సిద్ధాంతమునుబట్టి వరాహమిహిరునికాలమునకును బ్రకృతకాలమునకును నడుమ 1634 సంవత్సరములు గడచియుండెనని కాన్పించుటచే వరాహమిహిరుఁడు క్రీ. శ. 295 (1929-1634) సంవత్సరప్రాంతమునందుండినట్టు లగపడుచున్నది. ఈ కాలనిర్ణయ (వరాహమిహిరుఁడు క్రీ. శ. 295 సంవత్సరప్రాంతమునందుండినవాఁడని చెప్పుట) మితర సిద్ధాంతములలో దేనికిని సంబంధించుటలేదు. క్రీ. శ. మూఁడవశతాబ్దాంతమున శకకర్తయగు విక్రమాదిత్యుఁడను రాజు పరిపాలనమొనర్చుచుండినట్టు లగపడదు. మఱియు వరాహమిహిరునిచే పంచసిద్ధాంతికయందుఁ జేర్కొనఁబడిన శకకాలము 427 సంవత్సరమునకు సరిపోవుటలేదు. అయ్యది శాలివాహనశక ప్రశంసయనియెంచిన క్రీ. శ. 505 సంవత్సరమగుచుండెను. ఈ సిద్ధాంతమునుబట్టి వరాహమిహిరుఁడుగావించిన శకకాలప్రశంస క్రీ. పూ. 132 (427-295) సంవత్సరమున నారంభమైన వేఱొక శకకాలప్రశంసయని కాన్పించును. క్రీ. పూ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

132 సంవత్సరమున శకమొకటి ప్రారంభింపఁబడినట్లు చరిత్రాంశములవలనఁ దెలియుటలేదు.

పంచసిద్ధాంతికయందు

"శ్లో॥ ఆశ్లేషార్ధాదాసీద్యదా
నివృత్తిః కిలోష్ణకిరణస్య
యుక్తమయనంతదాసీత్
సాంప్రతమయనం పునర్వసుతః॥

అని చెప్పఁబడియుండెను. "సాంప్రతమయనం పునర్వసుతః" అనిచెప్పుటచే నారెండుపాఠములనుగలిపి పునర్వసు మూఁడవ పాదము చివఱనుండియే కర్కాటక మారంభమగుచున్నదిగాన పునర్వసు నాలవపాదము మొదటినుండియే దక్షిణాయన మారంభమయినట్టు లనువదించియుండిరి.

వరాహమిహిరుని బృహత్సంహితావిధానమును, బంచసిద్ధాంతకావిధానమును జక్కఁగాఁ బరిశీలించినచో జ్యోతిష సిద్ధాంతములను బంచసిద్ధాంతికయందెక్కుడు విపులముగను, వివరముగను వర్ణించిచెప్పినట్టులగపడును. కావుననే బృహత్సంహితయందు 'కర్కాటకాద్యమ్' అని చెప్పియుండియు ఎక్కుడు వివరముగ పంచసిద్ధాంతికయందు 'పునర్వసుతః' అని చెప్పియుండినట్టు లగపడుచున్నది. 'పునర్వసుతః' యన పునర్వసు మూఁడవపాదము చివఱనుండియనిగాని నాలవపాద ప్రారంభమునుండి యనిగాని భావింపఁదగియుండునా ? వరామిహిరుని యభిప్రాయమయ్యదియై యుండునా?అని గమనింపవలసియుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డును. మఱియు 'కర్కటకాద్యమ్' యనిచెప్పుటచేఁ గర్కట కారంభమునుండియని యభిప్రాయమా? యను విషయమును గూడ నాలోచింపవలసియుండును.

ఆదియందనఁగా సామాన్యముగఁ బ్రథమకాలమునందని యర్థముఁ జెప్పదగియుండును. అట్టి యభిప్రాయముతోనే వరాహమిహిరుఁడు చెప్పినట్టులగపడును. "కల్యాదౌనందనామానః కేచిదాసన్ మహీభుజః" అని చెప్పఁబడినపుడు నంద రాజు కలియుగప్రవేశకాలమైన 1500 సంవత్సరములకుఁ దరు వాతఁ బరిపాలనమొనర్చినటులఁ జెప్పుచు "కల్యాదౌ" యన కలియుగముప్రవేశమైన ప్రథమదినమునుండి యను భావముతో జెప్పఁబడియుండెనని యెంచఁదగునా? కాదు. ప్రథమకాలమందని చెప్పవలసియుండును. అట్టి యభిప్రాయముతోనే "కల్యాదౌ" యను దానియందలి "ఆది" శబ్ద ముపయోగించినట్టు లెంచ వలసియుండునని ప్రొఫెసర్ విల్సనుమున్నగు పాశ్చాత్యవిద్వాం సులున్నై తము చెప్పియుండిరి. అటులనే "కర్కటకాద్యమ్" అనఁగాఁ గర్కటకరాశి ప్రథమభాగమందనిభావము సూచింపఁ దగియుండును.

"పునర్వసుతః" యనఁ బునర్వసు ప్రారంభమునుండి యనిగాని పునర్వసు చివఱనుండియనిగాని యర్థముఁ జెప్పఁదగి యుండునేగాని మఱియే మధ్యభాగమునుండియనిగాని చెప్పు టకు భాష యవకాశమిచ్చుటలేదు. కర్కటకాదియందు దక్షి ణాయన మారంభమగునని వరాహమిహిరుఁడు స్పష్టముగఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జెప్పియుండుటచేఁ బునర్వసు ప్రారంభము కర్కటకరాశియందుండమిచేఁ బునర్వసు ప్రారంభమునుండి యని వరాహమిహిరుని యభిప్రాయము కానేరదనియుఁ బునర్వసు నక్షత్రమంతమునం దనఁగా నాలవపాదము చివఱనుండి యను భావముతోఁ జెప్పియుండెననియు స్పష్టముగఁ జెప్పఁదగియుండును. కావున వరాహమిహిరునికాలములో దక్షిణాయనము పునర్వసు చతుర్థపాదాంతమున 93°_20' (93 భాగల 20 కళల) యందుఁ సూర్యుఁడు ప్రవేశింపఁగనే ప్రారంభమయినట్టు జెప్పఁదగియుండునే గాని 90° (తొంబది భాగల) యందుఁ బ్రారంభమయినదని చెప్పుట కవకాశము గాన్పింపదు.

కావున వరాహమిహిరుఁడు తన కాలమునందుండినటులఁ జెప్పియుండిన కాలపరిస్థితులనుబట్టియే క్రీ. శ. 55 సంవత్సరప్రాంతమున నుండినటుల స్పష్టముగా గాన్పించుచున్నది. వరాహమిహిరునకు సమకాలికులని చెప్పఁబడు కాళిదాస, విక్రమాదిత్యులును ఆ కాలమునందుండినటులఁ జెప్పఁదగియున్నది.

మహాభారతయుద్ధకాలము స్వామి కన్నుపిళ్ళగారి సిద్ధాంతము.

స్వామి కన్నుపిళ్లగారు మహాభారతయుద్ధము క్రీ. పూ. 2402 సంవత్సరప్రాంతమున జరగియుండునని సిద్ధాంతముఁ జేసియుండిరి. వీరి సిద్ధాంత మెంతవఱకంగీకారార్హమో యోచింతము. ఆ సందర్భమున వా రీవిధమునఁ జెప్పియుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" 6. The date first mentioned, 3084 B. C. might seem to be a plausable date because it is only 18th year distant from the first year of Kaliyuga 3102 B. C. But in all probability the Kaliyuga of Mahabharata was not the same as the Kaliyuga (18th. February 3102 B. C.) which was devised by the astronomers of Varahamihira's time in the fifth or sixth century A. D. and which was the assumed date when all the planets were in mean longitude O. We have the Suryasidhanta as an authority for the statement (Suryasidhanta 1-57) that "at the end of the Golden Age (Tretayuga) all the planets by their mean motion, excepting, however, their nodes and apsides, are in conjunction in the O degree of longitude." What is true of the Golden age must be equally true of the beginning of the Kaliyuga, because according to the assumptions of Indian astronomy in the various siddhantas, every planet completes an integral number of revolutions between the beginning of one Yuga and the end of the same. Such was the reason why the astronomers of Varahamihira's time fixed upon the midnight between the 17th and 18th February 3102 B. C. as the date of O Kaliyuga according to Suryasidhanta, and sunrise on 18th. February 3102 B. C. as O Kaliyuga according to other siddhan-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

tas. Of course these astronomers know that the Mahabharata referred to Kaliyuga as the beginning of a new order of things. But they probably thought that as the date of Mahabharata Kaliyuga was left in Vacuo, it was open to them to fill it up in any manner they pleased, provided it suited the purposes of astronomical computations. Varahamihira alone in a well known passage which he professes to quote from Garga, appears to have held a definite opinion as to the period of Yudhistara's reign, but unfortunately the Verse in which he states this opinion have been the subject of numerous and divergent interpretations. The apparent meaning is that "Yudhistara's reign preceeded the Saka Era by 2526 years", that is, that Yudhistara flourished Circa 78 minus 2526 years = 2448 B. C. This figure has been contraverted by Mr. Gopala Aiyer as well as by Mr. Vaidya, but there is one consideration in favour of it. Varahamihira, or rather his authority, says that **Sapta Rishis** were at the time in Magha Nakshatra and nobody has attempted to discover what this means. The Sapta Rishis were supposed to spend 100 years in each Nakshatra in succession. This is a pure convention, equalent to a reckoning by centuries because the ancient astronomers know very well

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

that the Sapta Rishis i.e., the constellation Ursa Major or Great Bear had no motion of the kind. It is exceedingly probable that the conventional motion of the Sapta Rishis through the Nakshatras was made to start like the motions of the planets, with the first Nakshatra was in all probability Krittika and not Aswani according to modern usage. The astronomers of Varahamihira's time knew that Krittika was the first Nakshatra in Vedic times, and in quoting a nakshatra for the Sapta Rishis in the reign of Yudhistara, they probably conferred to the ancient usage, rather than to their own fixation of Aswani as the first Nakshatra. If so, Magha would be the eighth Nakshatra and would mean the beginning of the eighth centuary reckoned from O Kaliyuga i.e., from 3102 B. C. This takes us to 2402 B. C. which is not very distant from 2448 B. C., the date recorded in Varahamihira's Verse."$

"6. తొల్దొల్దఁ జెప్పఁబడిన క్రీ. పూ. 3084 సంవత్సరము కలియుగారంభ సంవత్సరమగు క్రీ. పూ. 3102 సంవత్సరమునకుఁ బదునెన్మిదేఁడుల దవ్వునందుండుటచే సరియైన వత్సరమని కనుపించవచ్చును. కాని ఐఁదవ లేక ఆఱవ శతా

$ Indian Ephemeries, Vol, I Part I - Pages 482 - 83. Para 6 of appendix V.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బ్దమందలి వరాహమిహిరుని కాలమునంగల సిద్ధాంతులచేఁ గల్పింపఁబడినట్టియు, గ్రహములన్నియు మధ్యగతులనుబట్టి 0 (zero) విషువాంశయందుండునట్లు లూహింపఁబడినట్టియు, తేదీతో (క్రీ. పూ. 3102 సం. ఫిబ్రవరి 18 తేదీతో) నారంభమగు కలియుగము మహాభారత కలియుగముకాదు. స్వర్ణయుగాంతమున (త్రేతాయుగాంతమున) గ్రహములన్నియుఁ దమ నీచగతులను బట్టి 0 (సున్న) డిగ్రి విషువాంశయందుఁ గలిసియుండునని చెప్పుటకు సూర్యసిద్ధాంత మాధారము (సూర్యసిద్ధాంతము 1-57.) స్వర్ణయుగ సందర్భమున వాస్తవమయిన విషయము కలియుగ విషయమునం గూడ వాస్తవమయి యుండవలయును. ఏలన హైందవ ఖగోళశాస్త్రమునఁ బలువిధసిద్ధాంతములందుఁ గావింపఁబడిన యూహలనుబట్టి యొక యుగాదినుండి తద్యుగాంతము వఱకు ప్రతిగ్రహమును జ్యోతిశ్చక్రమునఁ గొన్నిమారులు సంపూర్ణముగఁ జుట్టి వచ్చుచున్నది. అయ్యదియే వరాహమిహిరుని కాలమందున్న ఖగోళశాస్త్రజ్ఞులు సూర్యసిద్ధాంతము ననుసరించి క్రీ. పూ. 3102 సంవ్సరము ఫిబ్రవరినెల 17-18 తేదులమధ్య అర్ధరాత్రమున కలియుగము 0 (సున్న) వత్సరమారంభమయియుండుననియు, నితర సిద్ధాంతముల ననుసరించి క్రీ. పూ. 3102 సంవత్సరము ఫిబ్రవరి 18 తేది సూర్యోదయముతోఁ గలియుగము 0 (సున్న) వత్సరము (కలియుగాది) ప్రారంభమయియుండుననియు, నిర్ణయించుటకుఁ గారణమయియుండెను. కలియుగము నూతన మా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్పుల కారంభమని మహాభారతము చెప్పియుండెనని యా ఖగోళశాస్త్రజ్ఞు లెఱుంగుదురు. ప్రాయశః మహాభారతము కలియుగారంభవత్సరమును నంధకారమున (శూన్యములో) విడిచిపెట్టుటచే (స్పష్టముగఁ జెప్పియుండని కారణముచే)— జ్యోతిషసిద్ధాంతములకు సరిపుచ్చుచు వారిష్టమువచ్చినరీతిగఁ బూర్తిచేయవచ్చునని వారు తలంచియుందురు. గర్గసిద్ధాంతములోనిదని యొక సుప్రసిద్ధ శ్లోకమును గ్రోడీకరించియుండుటచే వరాహమిహిరునకు యుధిష్ఠిరుని పరిపాలనాకాలమును స్పష్టముగఁ దెలిసియుండినట్లు లగపడుచున్నది. కాని యందువిషయమై క్రోడీకరించిన శ్లోకము పెక్కు భిన్నాభిప్రాయముల కాస్పదమయ్యెను. దానికి తేటయైనయర్థము "యుధిష్ఠిరుని పరిపాలనము శకకాలమునకుఁ బూర్వము 2526 నంవత్సరముల క్రిందట" నని యైయున్నది. కావున యుధిష్ఠిరుఁడు క్రీ. శ. 78 లో 2526 నంవత్సరములు తీసివేసిన వచ్చెడు క్రీ. పూ. 2448 సంవత్సరమున వర్ధిల్లియుండెను. గోపాలయ్యరుగారును వైద్యాగారును ఈ వత్సరముకాదని వాదించియుండిరి. కాని యీవత్సరమనుటకొక కారణము గలదు. ఆకాలమునందు సప్తర్షులు మఘానక్షత్రమునందుండినట్లు వరాహమిహిరుఁడు లేక అతనిచేఁ జెప్పబడిన ప్రమాణశ్లోకము సూచించుచున్నది. ఇయ్యది యేమయియుండునాయని కనుగొనుట కెవ్వఱును బ్రయత్నించియుండలేదు. వరుసగ నొక్కొక్క నక్షత్రమునందు సప్తర్షులు శతవత్సరములుందురని తలంచుచుండిరి. ఇయ్యది శతాబ్దములను లెక్కించు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొనుటకయి యేర్పఱుచుకొనిన సాంకేతికముమాత్రమైయు న్నది. ఏలన, ప్రాచీనఖగోళశాస్త్రజ్ఞులు సప్తర్షులకు (Ursa Major or Great Bear ఉర్సామేజరు లేక గ్రేటుబేరు నకు) అట్టిచలనమేమియులేదని స్పష్టముగ నెఱుంగుదురు. కలియుగారంభ తేదీని ప్రథమనక్షత్రమునుండి గ్రహముల చలనమారంభించి నక్షత్రములన్నింటిని జుట్టివచ్చునటులనే వానికి నట్టిసాంకేతికచలనమేర్పాటుఁజేసియుండిరనుట యె క్కువగ నమ్మఁదగియున్నది. నవీనాచారము ననుసరించి యశ్వనీ నక్షత్రముగాక కృత్తికానక్షత్రమే ప్రథమనక్షత్రమై నటుల సంభావించఁదగియున్నది. వరాహమిహిరునికాలము నందలి ఖగోళశాస్త్రజ్ఞులు వేదకాలమునఁకృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రమై యుండినటు లెఱుంగుదురు. యుధిష్ఠిరుని కాలమున సప్తర్షులేనక్షత్రమునందుండినది చెప్పుటకుఁబ్రథ నక్షత్రమనితాము నిర్ధారణచేసినటు లశ్వనీనక్షత్రమునుండి గాక బహుశః ప్రాచీనపద్ధతి నవలంబించి చెప్పియుందురు. అటులేనిఁ గృత్తికనుండి ప్రారంభించిన మఘానక్షత్రమెన్మి దవనక్షత్రమగును. మఘానక్షత్రమున సప్తర్షులు ప్రవేశించి రనినఁ గలియుగము ౦(సున్న)వత్సరము(క్రీ.పూ.3102 సంవ త్సరము) నుండి యెనిమిది శతాబ్దములు గడచెనని భావమి చ్చుచున్నది. ఇయ్యది మనలఁ గ్రీ. పూ. 2402 సంవత్స రమునకుఁ గొంపోవుచున్నది. అయ్యది వరాహమిహిరుని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లోకమునందుఁ జెప్పఁబడిన వత్సరమున కెక్కువ దూరములో లేదు." 1

స్వామికన్ను పిళ్లగారు యుధిష్ఠిరకాలనిర్ణయమును భారతయుద్ధకాలనిర్ణయమును గావించుపట్టున ప్రధమమునుండియు నెన్నియో నిరాధారములగు నూహాలతో సిద్ధాంతప్రతిపాదనలకు గడంగియుండిరి. భారతమునఁ జెప్పఁబడిన గ్రహాస్థితులను బట్టి కలియుగాదియగు క్రీ. పూ. 3102 సంవత్సరమునుండి యీవలివత్సరములలో నేవత్సరమైన సరిపోవునేమోనని వెదకిరట! క్రీ. పూ. 3084; 1316; 1079; వత్సరములలో భారతములోఁ జెప్పఁబడినటుల గ్రహములు వక్రగతిలోనుండినవిగాని గ్రంధకర్త యీవత్సరములనుగుఱించి చెప్పియుండలేదనియు, నా గ్రహాగతులను భారతములో నిటీవల నెవ్వరో నిఱికించియుండిరనియు మామూలుపదముల నేకరువుబెట్టియుండిరి.† వీరు కలియుగము క్రీ. పూ. 3102 సంవత్సరమున నారంభమయినట్లు లొప్పికొనుచున్నారు. హైందవులు కలియుగ ప్రవేశమునకుఁ బూర్వము భారతయుద్ధము జరగియుండెనని చెప్పుచుండఁగాఁ గ్రీ. పూ. 3102 సంవత్సరమునకుఁ బూర్వమందే వత్సరమందైన నాగ్రహాగతుల పరిస్తితులుగల వత్సరముండునేమోయని పరికింపక తరువాతివత్సరములలో వెదకిచూచిన యట్టి వత్సరము గాన్పించునా? కాన్పింపదు. అందులకు ముఖ్యకారణము భారతయుద్ధకాలము హైందవులు చెప్పునంతటి

1 Indian Ephemeries vol. I Part, I pp. 482-83.

† Indian Ephemeries - Vol I Parr I p. 482 Para 5.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రాచీనకాలమునందు జరగియుండలేదని చూపించుటకై ముం దుఁగా నిశ్చితాభిప్రాయులై యుండుటయే! అట్టి అభిప్రాయమును బలపఱుచుటకై ప్రాచీనహైందవ వాఙ్మయమున నున్న యంశ ములు సరిగావనియు నిటీవల నిఱికింపఁబడినవనియును చెప్పఁదలఁ చిరి. జ్యోతిశ్శాస్త్రవేత్తలు చెప్పు కలియుగమును, భారతమునఁ జెప్పఁబడిన కలియుగమును నొక్కటిగాదనియు వేర్వేరనియు వీ రూహించి సిద్ధాంతప్రతిపాదనలకుఁ గడంగుటను బట్టియే వీరి భావము వెల్లడియగుచున్నది. కలియుగ ప్రారంభమగు క్రీ. పూ. 3102 సంవత్సరమునకును గ్రీ. పూ. 3084 సంవత్సరమునకును బదునెన్మిదేఁడుల వ్యత్యస్తముండుటచే నది కాఁజాలదఁట! జ్యో తిశ్శాస్త్రవేత్తలచేఁ జెప్పబడిన కలియుగము భారతమునఁ జెప్పఁ బడిన కలియుగముగాదని వీ రూహించుటకు గల యాధారము లేమిటో చెప్పినవారు కారు. జ్యోతిశ్శాస్త్రవేత్తలు నిర్ధారణఁ జేసిన కలియుగము గ్రహములన్నియు 0 (సున్న) నీచవిషువాంశ యందున్నపు డారంభమైనటుల నెంచిరఁట! వీని కాధారముల గనంబఱచినవారు కారు. ఆకాశపంచాంగమొకదాని బరి కల్పించి నమ్మవలసినదనుచున్నారు. స్వర్ణయుగాంతమున గ్రహ ములన్నియుఁ దన నీచగతులనుబట్టి 0 (సున్న) డిగ్రీ విషువాంశ యందుండెనని సూర్యసిద్ధాంతము చెప్పుచున్నదనియు, త్రేతా యుగాంతమున గ్రహములన్నియు 0 (సున్న) డిగ్రి విషువాంశ యందుండిన విషయము వాస్తవమైన—వీరి మతమద్దికాదని స్ఫురితము—కలియుగారంభములోఁగూడ నట్లుండుట వాస్తవ మఁట! ఇది వీరియూహ. ఆ కారణమువలననే సూర్యసిద్ధాంతము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ననుసరించి శాస్త్రవేత్తలు కలియుగము క్రీ. పూ. 3102 సంవత్సరము ఫిబ్రవరినెల 17-18 తేదులనడుమ నర్ధరాత్రిమున ప్రారంభమయియుండునని చెప్పియుందురఁట! తదితర సిద్ధాంత వేత్తలు 18 తేది సూర్యోదయముతో నారంభమయ్యెనని చెప్పిరఁట! ఇయ్యవి మొదటియూహనుండి పుట్టిన చిల్లరయూహాలు! కలియుగప్రారంభకాలమును గ్రహగతులనుబట్టి చెప్పుటకు శ్రమపడిన జ్యోతిశ్శాస్త్రవేత్త లావిషయములంగూడ స్పష్టముగఁ జెప్పకుందురా! త్రేతాయుగాంతమున గ్రహములన్నియు మధ్యగతులను బట్టి O (సున్న) విషువాంశయందుండెనని చెప్పిన సిద్ధాంతులు ద్వాపరయుగాంతరమునఁగూడ గ్రహములన్నియు నట్లేయుండిన ఏలఁజెప్పకుందురు? అటులఁ జెప్పకుండుటనుబట్టియే యట్టిస్థితి ద్వాపరయుగాంతమునఁ గలిగియుండలేదనిగాని, కలుగదనిగాని స్పష్టముగ స్ఫురించుచున్నది. గ్రహములన్నియుఁ బ్రతి యుగాంతమందును అట్టులొకేయంశయందుండునని గ్రంథకర్తయొక్క యుద్దేశ్యమైనట్లే చెప్పక త్రేతాయుగాంతమున మాత్రము గ్రహములన్నియుఁ దమ నీచగతులనుబట్టి O (సున్న) విషువాంశయందుండెనని యేలఁ బ్రత్యేకించి చెప్పును? దీనింబట్టియే గ్రంథకర్తయుద్దేశ్య మయ్యదికాదనియు, లేదా, గ్రంథకర్త త్రేతాయుగాంతపుఁ బరిస్థితుల నెఱింగినవాఁడై ద్వాపరయుగాదిలోనుండినవాఁడయి యుండవలెననియుఁ జెప్పఁదగియుండును. అటులఁ గాదనిన బ్రతియుగాంతమందును గ్రహములన్నియుఁ దమ నీచగతులను బట్టి (సున్న) O డిగ్రి విషువాంశయందుండునను నభిప్రాయముగలవాఁడు కాఁడనియు స్పష్టముగఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జెప్పఁదగియుండును. అట్టియభిప్రాయమే గ్రంథకర్తకుఁ గలిగి యుండిన స్పష్టముగ నావిధముగఁ జెప్పియుండునేగాని త్రేతా యుగాంతమున నట్టి పరిస్థితులు గలిగియుండెనని ప్రత్యేకించి చెప్పవలసిన యగత్యము గన్పట్టదు. మఱియుఁ బ్రతియుగము నకుంగల పరిమాణవత్సరములసంఖ్య భేదముగనే చెప్పఁబడి యుండెను.

ఒక్కొకగ్రహము 0 (సున్న) డిగ్రి విషువాంశనుండి క్రాంతివృత్తమును జుట్టివచ్చుటకుఁ బెక్కువత్సరములుపట్టును. ఆ యా గ్రహగతులనుబట్టి యొకమారుచుట్టివచ్చు వత్సరముల సంఖ్యలలో భేదములుండును. ఒక్కొకగ్రహ మొకమారు క్రాంతివృత్తము జుట్టివచ్చుకాలమున కా గ్రహయుగమని పే ర్కొనుచున్నారు.

ఇటులనే కుజయుగము 355 సంవత్సరములనియు
బృహస్పతియుగము 344 సంవత్సరములనియు
బుధయుగము 363 సంవత్సరములనియు
శుక్రయుగము 235 సంవత్సరములనియు
శనియుగము 383 సంవత్సరములనియు

మన పిళ్లగారే చెప్పియుండిరి.§ గ్రహములన్నియుఁ దొలుత 0 డిగ్రీయందుఁ బ్రారంభించి తిరిగి యన్నియు 0 డిగ్రియందుఁ జేరుట కెన్నివత్సరములోపట్టును. అట్టు లిదివఱకెన్ని మాఱులోఁ దిరిగియుండెను. అయ్యది గణితముచే నెఱుంగదగినవిషయము.

---

§ His Indian Ephemeries Vol. I Part I Page 128 - (1922 Ed.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రేతాయుగాంతమున గ్రహములన్నియుఁ దమ నీచగతులను బట్టి ౦ విషువాంశయందుండెనని చెప్పఁబడియుండగా నట్టి స్థితి యిదివఱ కెంతకాలముక్రిందట గలిగియుండినట్లు లగపడుచున్న దో పేరిఁగల జ్యోతిషసిద్ధాంత గణితశాస్త్ర పరిజ్ఞానముచేఁ జూచియుండిరా? లేదు. అట్లు గావించిన ప్రాచీనహైందవచరిత్ర మతిపురాతనకాలమునకుంబోవును. కలియుగ ప్రవేశమునకుఁ బూర్వము 37 సంవత్సరములక్రిందట భారతయుద్ధము జరగి యుండినటులఁ జెప్పఁబడుచుండ, కలియుగము క్రీ. పూ. 3102 సంవత్సరములనుండి ప్రారంభమయ్యెనని చెప్పుచు భారతయుద్ధ కాలమునందుండినట్లు చెప్పఁబడిన గ్రహసంపుటికై యీవలికా లమున నన్వేషించిన నేమిప్రయోజనము? గణితముచేఁ గనుఁ గొనుటకు నియమములేర్పడియుండఁగా నట్టినియమముల ననుస రించి గణితముసేసి వాస్తవమారయుటకు బ్రయత్నింపక నొక యుగాంతమునం దట్లుజరగియుండినఁ గలియుగారంభమునగూడ నట్లే జరగియుండవలెనని యూహించి భారతమునఁ బ్రశంసింపఁ బడిన కలియుగారంభకాలమును, సిద్ధాంతవేత్తలచేఁ జెప్పఁబడు కలియుగ ప్రారంభకాలమును వేర్వేరనితలఁచి భారతయుద్ధ కాలనిర్ణయమునకుఁ గడంగియుండిరి. తాము నిర్ధారణసేయుదలం చిన భారతయుద్ధకాలమునందున్నట్లు చెప్పఁబడిన గ్రహస్థితులు ప్రతిబంధకముగ నుండుటచే నయ్యవి యిటీవలికాలమునవిముడ్చి రనియు, సరిగాలేవనియు తోఁసివైచినట్లు గన్పట్టుచున్నది.

వరాహమిహిరునిశ్లోకమునఁ బ్రస్తావింపఁబడిన శక కాలము శాలివాహనశకమని సిద్ధాంతముఁ గావించుకొని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రీ. పూ 2448 సంవత్సరమున యుధిష్ఠిరుని పరిపాలనాకాల మైయుండునని వరాహమిహిరుఁ డభిప్రాయ పడియుండెననియు, సప్తర్షులు మఘానక్షత్రమునం దుండినట్లు జెప్పఁబడిన విషయములం గమనింపకయే యట్టియభిప్రాయమును వెలిబుచ్చి యుండినట్లు నిర్ధారణచేసుకొని పిళ్లగారీసిద్ధాంతప్రతిపాదనకుఁ గడంగినట్టు లగపడుచున్నది. యుధిష్ఠిరుఁడు పరిపాలనం బొనర్చుకాలమున సప్తర్షులు మఘానక్షత్రమునం దుండినట్లుజెప్పుచు, యుధిష్ఠిరుని పరిపాలనాకాలమునకును శకకాలమునకును, మధ్యగల కాలవ్యవధి 2526 సంవత్సరములని చెప్పిన వరాహమిహిరుఁడుగాని తదితరులుగాని యద్దాని గమనింపలేదనుట సమంజసమా? లేక వరాహమిహిరునిభావమును మన పిళ్లగారు గ్రహింపలేకుండిరనుట సమంజసమా? సప్తర్షులు మఘానక్షత్రమందుండిరని చెప్పినవిషయమును గనుఁగొనుట కెవ్వరును బ్రయత్నించి యుండలేదఁట! సప్తర్షిమండలమునకుఁ దక్కిన గ్రహములకువలె చలనములేనట్లు బ్రాచీనహైందవులకు స్పష్టముగఁ దెలియునఁట! శతాబ్దముల కాలగణితమునకై హైందవసిద్ధాంతులు సాంకేతికముగ నేర్పఱుచుకొని యుండిరఁట! గ్రహగతులనుబట్టి కాలభేదములఁ దెలిసికొనుట కవకాశముండినట్లు బ్రాచీనహైందవు లెఱుంగుదురని సూచించినందులకేని హైందవులు సంతసింపవలసి యుండును. చలనములేని సప్తర్షిమండలమును గాలగణితమునకు సాంకేతికముగ నేర్పాటుఁజేసికొనిన నేమిప్రయోజనమని ప్రాచీన హైందవసిద్ధాంతులట్లు గావించియుండిరో కారణములఁ జెప్పినవారు కారు. పురాణములయందును, గలియుగ రాజవృత్తాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాది ప్రాచీన హైందవవాఙ్మయమునందును సప్తర్షులు వేర్వేరు కాలములందు వెవ్వేరు నక్షత్రములందుండినట్లు జెప్పఁబడి యున్నది. వానిని వీరు గమనించినట్టు లగపడదు. వీరూహించి చెప్పినట్లు సప్తర్షిమండలమునకుఁ జలనముండినట్లు ప్రాచీన హైందవ శాస్త్రజ్ఞు లెఱుంగకుండిన చరిత్రాంశముల కాలనిర్ణయమును దెలియఁజేయు సందర్భమున వెవ్వేరుకాలములలో వెవ్వేరు నక్షత్రములందు సప్తర్షులుండినటులఁ జెప్పుటయే సంభవింపదు. వీరియూహనుబట్టి సప్తర్షిమండలమునకుఁ జలనములేదని ప్రాచీన హైందవసిద్ధాంతు లెఱుంగుదురనితలంచినను ఒక్కొక నక్షత్రమొక శతాబ్దకాలమువఱకు సప్తర్షిమండలమునకు దగ్గఱగ నొక నిర్ణీతస్థానమునఁ గన్పట్టుచుండుననియు, నాకారణమున సప్తర్షులానక్షత్రమందుండినట్లు సాంకేతిక మేర్పఱచుకొని యుందురనియు స్పష్టముగఁ జెప్పవలసియుండును. సప్తర్షిమండలముండు నక్షత్రమును, ఆ నక్షత్రమున సప్తర్షిమండలముండునని చెప్పఁబడిన వత్సరములకాలపరిమితియు సక్రమముగ లేవని మన పిళ్ళగారు చెప్పుటలేదు. వారి వాదమదియని కానిపించుటలేదు. సప్తర్షిమండలమునకు స్వతస్సిద్ధముగఁ జలనముండెనని ప్రాచీన హైందవులెఱింగియుండి సప్తర్షియుగ ప్రశంసచేసియుందురనితలంచినను లేక నక్షత్రచలనములఁబట్టి యొక్కొక నక్షత్రము ప్రతిదినము నొక శతాబ్దకాలపర్యంతము సప్తర్షిమండలమునకు సమముగ నొక నిర్ణీతస్థానమునఁ గన్పట్టుచుండుననియు నా కారణమున సప్తర్షిమండల మానక్షత్రమందుండునని సాంకేతికముగ సప్తర్షియుగ ప్రశంసచేసియుందురనియుఁ దలంచినను, ప్రాచీన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హైందవ గ్రంథకర్తలచేఁ జెప్పఁబడిన సప్తర్షియుగ ప్రశంసనుబట్టి కాలనిర్ణయములకుఁ గడంగిన నెట్టి ప్రతిబంధకమును గన్పట్టదు.

ప్రాచీనహైందవ గ్రంథకర్తలు ప్రాచీన చరిత్రాంశముల కాలముల నెఱుంగుటకై యీ సప్తర్షిమండలచలనము ననుసరించి లేక పిళ్ళగారూహించినట్లు సప్తర్షిమండల సాంకేతికయుగ ప్రశంసనుబట్టి కొన్ని గుఱుతుల నిచ్చియుండిరి. యుధిష్ఠిరుని రాజ్యకాలమున సప్తర్షులు మఘానక్షత్రమునందుండిరనియు, మఘానక్షత్రమునందుండిన శతవత్సరములకు యుధిష్ఠిరశతమనియుఁ గలియుగము ప్రవేశించి యిఱువదియైదు వత్సరములు గడచిన పిమ్మట ఆశ్లేషానక్షత్రమునకు వచ్చియుండిరనియు, నక్కాలమున యుధిష్ఠిరుఁడు స్వర్గారోహణుఁడయ్యెననియు, నదిమొదలు యుధిష్ఠిర జ్ఞాపకార్థము లౌకికాబ్దమేర్పాటుకాఁబడియుండెననియు, నిఱువదేఁడవ యాంధ్రరాజు పరిపాలనాకాలమున మరల నాశ్లేషానక్షత్రమునఁ బ్రవేశించిరనియు, నందభూపతి రాజ్యకాలమున శ్రవణానక్షత్రమునందుండిరనియు, నాంధ్రరాజుల రాజ్యారంభకాలమున కిఱువదినాల్గవ నక్షత్రముననుందురనియుఁ బునర్వసునక్షత్రమునకు రెండవమారువచ్చినప్పుడు గుప్తవంశమువారి రాజ్యము దీనగతిఁజెందుననియు మున్నగు విషయములెన్నియో చెప్పఁబడియున్నవి. సప్తర్షిమండలమునకుఁ జలనములేదనిగాని-సప్తర్షిమండల సాంకేతికయుగగణితమువలనఁ బ్రయోజనము లేదనిగాని-ప్రాచీనహైందవ గ్రంథకర్తలును, సిద్ధాంతవేత్తలును దలంచియుండిన కాలనిర్ణయమును గావించుపట్టున పనిలేక, ప్రాలుమాలక కాకులలెక్కవేసి యుండిరందుమా? లేక దాని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భావమును గ్రహించుకొనఁజాలక మనము కాకులలెక్క గణిత ముచే నాకాశపంచాంగమును గుణించుటకు సాహసించుచుంటి మందుమా? వీరి వాదమునందు మనము గమనింపవలసినవిషయ మింకొకటికలదు.

వేదకాలమునందుఁ గృత్తికానక్షత్రము ప్రాథమికనక్షత్ర ముగ హైందవులు పరిగణించినట్లు వరాహమిహిరునికాలము నందలి సిద్ధాంతవేత్త లెఱుంగుదురఁట! వేదకాలమునందు జ్యో తిషసిద్ధాంతములకుఁ గృత్తికానక్షత్రమును బ్రథమనక్షత్రముగ హైందవు లెంచియుండిరనుట యింకొకయూహ! వేదములు మున్నగువానియందు యజ్ఞయాగాది క్రతువుల నాచరింప నా రంభింపవలసినకాలములను, అట్టివాని నాచరించుటకు ప్రాముఖ్య మగునక్షత్రములను జెప్పుసందర్భమున నక్షత్రములన్నిటియందు గృత్తికానక్షత్రమునకుఁ బ్రాముఖ్యతనిచ్చి ప్రథమస్థానమిచ్చి యుండినట్టు లగపడునేగాని జ్యోతిషసిద్ధాంతములకుఁ బ్రథమ స్థాన మివ్వఁబడియుండినట్టు లగపడదు.

వేదకాలమునందు గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రము గాఁ బరిగణింపఁబడియుండినట్లు వరాహమిహిరుని కాలమునం దలి సిద్ధాంతవేత్తలు గుర్తెఱిఁగియే ప్రాచీనపద్ధతిననుసరించి సప్త ర్షిమండలమును గృత్తికానక్షత్రమునుండి లెక్కించి యుధిష్ఠిరుని పరిపాలనాకాలమున మఘానక్షత్రమునందుండెనని చెప్పియుండి రనుట స్వామికన్ను పిళ్ళెగారి మఱియొక నిరాధారమగు నూహ. ఆయూహ నాధారముజేసికొని కృత్తికానక్షత్రము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుండి లెక్కించినచో మఘానక్షత్ర మెనిమిదవనక్షత్రమగుచున్న దనియు, నొక్కొకనక్షత్ర మొక్కొకశతాబ్ద కాలమైయుండుటచే యుధిష్ఠిరునికాలము కలియుగారంభమునకు దరువాత యేడువందల సంవత్సరములకుఁబిదప నగుననియుఁ, గలియుగము క్రీ. పూ. 3102 సంవత్సరమునఁ బ్రారంభమగుటచే యుధిష్ఠిరుని పరిపాలనాకాలము క్రీ. పూ. 2402 (3102—700) సంవత్సర ప్రాంతమున నైయుండుననియుఁ జెప్పియుండిరి. మహాభారతయుద్ధకాలము క్రీ. పూ. 2402 సంవత్సర ప్రాంతమున నైయుండునను భావమును గనంబఱచియుండిరి. వీరు ముందుగా నిర్ధారణచేసికొనిన సంవత్సరమునకు భారతయుద్ధకాలమును సరిపుచ్చుటకై నిరాధారములగునూహలను గల్పించుకొనియుండిరి. తక్కిన గ్రహములవలె సప్తర్షిమండలము సామాన్యగతిని ముందుకు నడువక చిత్రముగ వెనుకకునడచుచుండునని హైందవ సిద్ధాంతులు జెప్పియుండిరి. సప్తర్షిమండలము వెనుకకునడచుచుండునట్లు హైందవుల సిద్ధాంతమయియుండెనని పాశ్చాత్య సిద్ధాంతులునైత మంగీకరించియుండిరి. సప్తర్షిమండల చలనమునుగుఱించి కర్నల్ విల్ఫర్డు (Col. Wilford) పండితుఁడు,

"The Hindus have thought proper to connect their chronology with an astronomical period of a most strange nature. It is that of Seven Rishis or Seven Stars of the Wain, which are supposed to go through the Zodaic in a retrograde motion in the space of 2700 years." $

$ Vide- Asiatic Researches- Vol. IX. p. 83.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"హైందవులు తమచరిత్రాంశముల కాలముల నత్యద్భుతమైన జ్యోతిషసిద్ధాంతసంబధమగు యుగముతో సంధించి చెప్పుట (సంబంధము కలుగఁజేసి చెప్పుట) యుక్తమనితలంచియుండిరి. అయ్యది, 2700 సంవత్సరముల కాలపరిమితితోఁ గ్రాంతి వృత్తమును (జ్యోతిశ్చక్రమును) వెనుకనడకతోఁ జుట్టివచ్చునను సప్తర్షులు లేక సప్తర్షి నక్షత్రములచలనముతో సంబంధము కలుగఁజేయుటయే యైయున్నది."

అని చెప్పియుండెను.

ఇట్టిస్థితిలో పిళ్లెగారి వాదముననుసరించి, కృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రమని ప్రాచీనసిద్ధాంతులెంచి, యుధిష్ఠిరుని రాజ్యకాలమున మఘానక్షత్రమునందు సప్తర్షులుండిరని చెప్పియుండినట్లు లెంచినను, సప్తర్షులు వెనుకకునడచుచు జ్యోతిశ్చక్రమును జుట్టివచ్చుచుందురని వారిచేతనే చెప్పఁబడియుండినందునఁ గృత్తిక మొదలు మఘానక్షత్రమిఇరువదియొకటవ(21)నక్షత్రమగుచున్నది. ఇరువదియొక్క నక్షత్రమును జుట్టివచ్చుటకు 2100 సంవత్సరముల కాలముపట్టునుగదా! కావున వీరివాదము ననుసరించి కలియుగాదిని గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రమైయుండిన యుధిష్ఠిరుని పరిపాలనాకాలము కలియుగారంభమైన పిమ్మట 2100 సంవత్సరములకగునని చెప్పవలసివచ్చును. అయ్యది క్రీ. పూ. 1002 (3102–2100) సంవత్సరము కావలసియుండును. దీనింబట్టి స్వామికన్ను పిళ్లగారిచే సూచింపఁబడిన మహాభారతయుద్ధ కాలనిర్ణయము, కలియుగకాలనిర్ణయము, యుధిష్ఠిరుని పరిపాలనాకాలనిర్ణయము సరియైనట్లు లగపడుటలేదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సరికాదనియే చెప్పఁగగియుండును. ప్రాచీనహైందవసిద్ధాంత ములీస ప్తర్షియుగము నొక సాంకేతికయుగముగానెంచి యుధిష్ఠిరుని రాజ్యకాలమున సప్తర్షులు మఘానక్షత్రమునందుండినట్లు చెప్పి యుండిరని దలంచినను పిళ్లగారు తాము సిద్ధాంతముసేయుకాల మున నట్టి ప్రాచీనహైందవసిద్ధాంతముల ననుసరించి సప్తర్షు లేనక్షత్రమునందుండిరో కనుఁగొనియుండిరా? దానింబట్టి కాలని ర్ణయముసేయఁ గడంగియుండిరా? లేదు. అట్టి పరిశీలనాపద్ధతి నవలంబించిచూచినచోఁ దా మనుకొనినట్లు యుధిష్ఠిరరాజ్యపాల నము, మహాభారత యుద్ధకాలము క్రీ. పూ. 24 వ శతాబ్ద మునకుం దీసికొనివచ్చుట కవకాశముండనేరదని యెంచి యట్టి సక్రమ పరిశీలనావిధానమునకుఁ గడంగక ప్రాచీనహైందవ జ్యోతిషసిద్ధాంతముల బైపైనస్పృశించి నిరాధారమగు నూహా తరంగములలో మునిఁగితేలుచు గగనాంతరసౌధము బ్రవేశించి యాకాశపంచాగము చేఁబూని కాలనిర్ణయమునకు గడంగి నటు లగపడుచున్నది.

జ్యోతిషసిద్ధాంతములకుఁ గృత్తికానక్షత్రము ప్రథమ నక్షత్రమా?

కృత్తికానక్షత్రము నక్షత్రములన్నింటియందును బ్రథమ నక్షత్రమని ప్రాచీనహైందవులు జ్యోతిషసిద్ధాంతములకుంగూడఁ బరిగణించియుండిరని కొంద ఱితరచరిత్రకారులును భ్రాంతిపడి నట్లు లగపడుచున్నది. స్వామికన్ను పిళ్లగారును వారి మార్గ మునే బట్టినట్లు లఁగపడును. నక్షత్రములన్నింటియందుఁ గృత్తి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కానక్షత్రమని వేదములు మున్నగువానియం దెట్లుచెప్పఁబడి యుండెనో యోజించినట్టులగపడదు. తైత్తిరీయ బ్రాహ్మణ మున నక్షత్రములలోఁ గృత్తికానక్షత్రమునకుఁ బ్రథమస్థానమీఁ బడినందున వేదకాలమునఁ గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్ర ముగ జ్యోతిషసిద్ధాంతములకుఁ బరిగణింపఁబడియుండినట్లు గోపా లయ్యరుగారు చెప్పియుండిరి. వారు సాక్ష్యముగాఁ గనఁబఱచిన భాగము లట్టియూహకవకాశ మేమాత్రము నిచ్చుటలేదు. తైత్తిరీయ బ్రాహ్మణమున

"కృత్తికాస్వగ్నిమా దధీత । ఏతద్వా అగ్నేర్నక్షత్రమ్। యత్ కృత్తికాః । స్వాయామేవైనం దేవతాయామా ధాయ । బ్రహ్మవర్చసీభవతి । ముఖంవా ఏతన్నక్షత్రా ణామ్। యత్ కృత్తికాః । యఃకృత్తికాస్వగ్నిమాధత్తే ముఖ్యఏవభవతి । అథొఖలు॥"*

"అగ్నిర్వా అకామయత । అన్నాదొదేవానాం స్యామితి। స ఏతమగ్నయే కృత్తికాభ్యః పురోడాశమష్టా కపాలం నిర్వపేత్॥"†

అని చెప్పఁబడియున్నది. ఇటులనే మఱికొన్ని తావులలో

"అగ్నిర్నఃపాతుకృత్తికాః"; "అగ్నయేస్వాహా"; "కృత్తి కాభ్యఃస్వాహా"; "అగ్నిరగ్నేప్రథమోదేవతానామ్"; "అగ్నిః ప్రథమః ప్రాశ్నాతు"; "అగ్నిర్ముఖం ప్రథ

---

* తై. బ్రా. I. 1-2-1.

† తై. బ్రా. III. 1-4.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మో దేవతానామ్"; "అగ్నిర్యజ్ఞం త్రివృతం సప్తతంతుమ్"; అగ్నిరైతు ప్రథమో దేవతానామ్";

అనియుఁ జెప్పబడియున్నది. వీని నన్నింటినిబట్టిచూచిన వేదవిహితకర్మల నాచరించుపట్టునను, యజ్ఞ యాగాదిక్రతువుల నాచరించునప్పుడును, అగ్నియందు హోమముసేయుటయే ప్రాముఖ్యముగ నెన్నఁబడియుండుటచే నా యా ఖర్మలకు నగ్ని దేవుని ముఖ్యదైవతముగ నెంచి యగ్ని దేవుఁడధిపతిగానుండిన కృత్తికా నక్షత్ర మట్టికర్మలనాచరించుపట్టున ప్రధాననక్షత్రముగ నెంచి యుండినట్లు లగపడుచున్నదిగాని జ్యోతిశ్శాస్త్రసిద్ధాంత నిరూపణలయందుఁ గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రముగఁ బరిగణింపఁబడియుండినట్లు లగపడదు. గర్గసంహితయందు సైతము

" తేషాంచ సర్వేషాం నక్షత్రాణాం కర్మసుకృత్తికాః ప్రథమాచక్షతే । శ్రవిష్ఠాతుసంఖ్యాయాః పూర్వాలగ్నానామ్ । అనూరాధం పశ్చిమమ్ । విద్యానాం రోహిణీ సర్వనక్షత్రాణామ్ । ముఖాఃసౌర్యాణామ్ । భోగ్యానాం చాఽర్యమా॥"

యని చెప్పఁబడియున్నది. దీనింబట్టి వేర్వేరుకార్యములయందు వేదవిహితకర్మల నాచరించుపట్టున వేర్వేరు నక్షత్రములకుఁ బ్రథమస్థానముల నేర్పాటుసేసియుండినట్లు లగపడుచున్నది. ఆ కారణముచే నా యా నక్షత్రములు జ్యోతిషసిద్ధాంతగణితముల కా యా కాలములయందుఁ బ్రథమనక్షత్రములుగఁ బరిగణింపఁబడుచుండినట్లు లూహించుటకెంతమాత్ర మవకాశముండ నేరదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తిలకుపండితుని సిద్ధాంతము.

శ్రీబాలగంగాధర తిలకు పండితుఁడును మహాభారత యుద్ధకాలమున మహావిషువము లేక మేషాయనము కృత్తికా నక్షత్రమున సూర్యుఁడు ప్రవేశింపఁ బ్రారంభమయినట్టు లభిప్రాయపడి మహాభారతయుద్ధము క్రీస్తుజననమునకుఁ బూర్వము పదునాల్గవశతాబ్దములో జరగియుండునని సూచించియుండెను. మహాభారత మనుశాసనీకపర్వములో శ్రార్ధకర్మలు, దానధర్మములు మున్నగునవి యేయేకాలములందుఁ గావించిన నెక్కుడుఫలితముకలుగునో చెప్పెడుసందర్భమున సంక్రమణకాలములం గావించిన నెక్కుడుఫలితము కలుగునని చెప్పఁబడియుండుటచే వాని నాధారముఁ జేసికొని మహాభారతకాలమునందు మేషాయనము కృత్తికానక్షత్రమునఁ బ్రారంభమయ్యెనని యభిప్రాయపడినట్టు లగపడుచున్నది. విశ్వామిత్రుఁడు త్రిశంకునికొఱకు బ్రతిసృష్టిఁగావించినట్లును శ్రవణానక్షత్రమునుండి నక్షత్రములను సృష్టించినట్లును మహాభారత మాదిపర్వతమునందు శకుంతలోపాఖ్యానముం జెప్పుసందర్భమునఁ జెప్పఁబడియుండుటచేతను, అశ్వమేధపర్వమునందు సృష్టిక్రమమును, బ్రారంభమును జేర్కొనఁబడియుండుటచేతను మహాభారతకాలమున నుత్తరాయనము శ్రవణానక్షత్రమునకు సూర్యుఁడువచ్చినపుడు ప్రారంభమయినట్టు లభిప్రాయపడి మహాభారతము క్రీస్తుశకమునకుఁబూర్వమైదవశతాబ్దములో వ్రాయబడినట్లును జెప్పియుండిరి. ‡ వీరు

---

‡ గీతారహస్యము 556-557 పుటలు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేదాంగజ్యోతిషకాలము క్రీ. పూ. 1400 సంవత్సరముల క్రిందటనై యుండునని సూచించియుండిరి. వేదాంగజ్యోతిషకాలమునందు సూర్యుఁడు ధనిష్ఠానక్షత్రమునఁ బ్రవేశించుకాలమున నుత్తరాయన మారంభమయినట్లు జెప్పఁబడియుండెననియు, భారతకాలమున శ్రవణానక్షత్రమున సూర్యుఁడు ప్రవేశించునపుడుత్తరాయన మారంభమయ్యుండెననియు నా రెండుకాలములనడుమ నయనచలనముంబట్టి యొక నక్షత్రకాలము (13 భాగల 20 కళలు—అనఁగా 13 డిగ్రీల 20 మినిట్లకాలము) కాలవ్యత్యాసము కలిగియుండెననియు, నయనచలనమునుబట్టి సంవత్సరమునకు 50 వికళల (సెకండ్లు) వ్యత్యాసము గలుగుచుండుటచే 13°—20′కాలము 960 సంవత్సరములు కాలవ్యత్యాసమగుననియు నయ్యది వేదాంగజ్యోతిషకాలమునకును మహాభారతకాలమునకును మధ్యఁగల కాలవ్యత్యాసమయియుండుననియుఁ గావున మహాభారతకాలము క్రి. పూ. 440 (1400—960) సంవత్సరములై యుండుననియు ననఁగా మహాభారతము శాలివాహనశకకాలమునకుఁ బూర్వము షుమారైదుశతాబ్దములక్రిందటఁ బుట్టియుండుననియుఁ దిలకు మహాశయుఁడు చెప్పియుండెను. వీరి సిద్ధాంతము లెంతవఱకంగీకార్హములో కనుఁగొందము.

మహాభారత మాదిపర్వమునందు శకుంతలోపాఖ్యానము చెప్పుసందర్భమున నీ క్రిందిశ్లోకములు చెప్పఁబడియున్నవి.

"శ్లో॥ మహాతేజాః స భగవా
న్
స్థ దైవచ మహాతపాః

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కోపనశ్చ తథా హ్యేనం
జానాతి భగవానపి॥ 27

* * * *

శ్లో॥ చకారన్యంచ లోకం వై
క్రుద్ధో నక్షత్ర సంపదా ।
ప్రతిశ్రవణ పూర్వాణి
నక్షత్రాణి చకారయః॥"* 43

ఈ శ్లోకములఁబట్టి మహా తేజశ్శాలియు, మహా తపోసంపన్నుండును, గోత్రిధోద్రేకమానసుండునగు విశ్వామిత్రుఁడు సృష్టికిఁబ్రతిసృష్టిఁ గావించియుండెననియు, శ్రవణా నక్షత్రము మొదలు నక్షత్రసాంప్రదాయమును సృష్టించియుండెననియు బోధపడుచున్నది. సృష్టిప్రారంభమును గుఱించి సృష్టికర్తయగు బ్రహ్మచెప్పినట్లు మహాభారత మశ్వమేధపర్వమునం దీశ్లోకములు చెప్పఁబడియున్నవి.

"బ్రహ్మోవాచ

శ్లో॥ యదాదిమధ్య పర్యంతం
గ్రహణోపాయ మేవచ ।
నామలక్షణ సంయుక్తం
సర్వం వక్ష్యామితత్వతః॥ ౧
అహః పూర్వం తతో రాత్రిః
మాసాః శుక్లాదయః స్మృతాః ।

---

* మహాభారతము - ఆదిపర్వము. 7 అధ్యా.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రవణాదీని ఋక్షాణి
ఋతవః శిశిరాదయః ॥ ౨

ఈ శ్లోకములననుసరించి, యాదిమధ్యాంతములు గల వాని నాదిమధ్యాంతములఁ గూర్చియు, వాని నామలక్షణముల గుఱించియు వాస్తవము నెఱుకపఱచెదననియుఁ దొల్తొల్తఁబగళ్లు (Day time) కలిగెననియుఁ దరువాత రాత్రికాలము (Night time) కలిగెననియు, మాసారంభమునకు శుక్లపక్షమనియు, నక్షత్రములకు శ్రవణానక్షత్రమును, ఋతువులకు శిశిరఋతువును నాదియనియు బ్రహ్మ చెప్పినట్టు లగపడుచున్నవి.

వీనిని (పై శ్లోకములను) బట్టి అం దుదాహరింపఁబడిన సందర్భములు మహాభారతయుద్ధకాలమునకుఁగాని మహాభారతము రచియింపఁబడిన కాలమునకుఁగాని సంబంధించియుండలేదని స్పష్టముగఁ గన్పట్టుచున్నది. ఆ పరిస్థితులు విశ్వామిత్రుఁడు ప్రతిసృష్టిగావించిన కాలమునందలి పరిస్థితులకుఁగాని, లేక సృష్ట్యారంభ కాలమునందలి పరిస్థితులకుఁగాని సంబంధించియుండినట్టు లగపడుచున్నది. వానినిబట్టి యా పరిస్థితు లెంతకాలముక్రిందటఁ గలిగియుండెనో కనుఁగొనిన యట్టి పరిస్థితులుగల సృష్ట్యారంభ కాలమును గనుఁగొననగును. ఈ శ్లోకములనుబట్టి శ్రవణానక్షత్రము ప్రథమనక్షత్రముగఁ బరిగణించినటులఁ జెప్పియుండిరి. అట్లే ప్రాచీనకాలమునం దొకానొకప్పుడు శ్రవణానక్షత్రమును ప్రథమనక్షత్రముగఁ బరిగణించియుండిరనియే యోచించి చూచెదము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అయనగతియందలి వ్యత్యాసముంబట్టి మహావిషువము లేక మేషాయనము ప్రతిసంవత్సరము 50" (యేఁబది వికళలు) వెనుకకు జరగుచుండును. ఇట్లే యొక నక్షత్రప్రమాణము వెనుకకు జరగినచో $\left\{\frac{13^\circ - 20'}{50''} = \frac{[(13 \times 60) + 20] \times 60''}{50''}\right\} =$ 960 సంవత్సరముల కాలవ్యత్యాసము కలుగుచుండును. 960 సంవత్సరముల పరిమితికాలమున కొకనక్షత్రము వ్యత్యాసము వచ్చును. ఒకానొకకాలమునందు మహావిషువము కృత్తికానక్షత్రప్రారంభమునఁగాని లేక శ్రవణానక్షత్ర ప్రారంభమునఁగాని సంభవించియుండెనని తలంచిన తిరిగి యా నక్షత్రప్రారంభమున సంభవించుటకు 27 × 960=25920 సంవత్సరముల కాలవ్యవధి పట్టును. దీనినిబట్టి యొక యావృత్తి (Rotation) కాలము 25,920 సంవత్సరములయినట్లు లగపడుచున్నది. అట్టి పరిస్థితులుగల కాలమునుండి యిప్పటి కెన్ని యావృత్తులు (Rotations) జరగియుండెనో! మన సిద్ధాంతశాస్త్రములనుబట్టి ప్రస్తుత సృష్ట్యాది యిప్పటికి 196,08,55,030 వత్సరములయినట్లు లగపడుచున్నది.

మహాభారతమందొకప్పుడు శ్రవణానక్షత్రము ప్రథమ నక్షత్రముగఁ జెప్పఁబడియుండినంతమాత్రమున నక్కాలమున శ్రవణానక్షత్రమున సూర్యుఁడు ప్రవేశించఁగనే యుత్తరాయన మారంభమైయుండెనని తిలకుపండితుఁ డభిప్రాయపడుటకుఁ గారణము లేవియో తెలిపినవారు కారు. ఆ యభిప్రాయమునే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యంగీకరించిన వేదములయందును మహాభారతమునందును గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రముగఁ జెప్పఁబడియుండెననిన నాయా కాలములయందుఁ గృత్తికానక్షత్రమున ననఁగా జ్యోతిశ్చక్రమున 26°-40′ యందు సూర్యుఁడు ప్రవేశించఁగనే యుత్తరాయన మారంభమయియుండెనని చెప్పవలసియుండునుగదా? ప్రస్తుతకాలమున మూలానక్షత్రము తృతీయపాదమునందు జ్యోతిశ్చక్రమున 247 భాగల 18 కళల (247°-18′) యందు సూర్యుఁడుప్రవేశించినప్పుడు త్తరాయనమారంభమగుచుండెను. అయనచలనమునందలి వ్యత్యాసమువలనఁ దిలకుపండితుని యభిప్రాయానుసారముగ మహాభారతకాలమునకును ప్రస్తుతకాలమునకును (26°-40′)+(247°-18′)=139°-22′ లేక 501720 వికళల వ్యత్యాసముండినట్లు లగపడుచున్నది. అయనగతినిబట్టి సంవత్సరమునకు 50 వికళల వ్యత్యాసము కలుగుచుండుటచే 139°-22′ (139 భాగల 22 కళల) కాలవ్యత్యాసము 10034 (501720″ ÷ 50″) సంవత్సరముల కాలవ్యత్యాసమగుచున్నది. మహాభారత కాలమునకును బ్రకృతకాలమునకును నడుమ 10034 సంవత్సరముల కాలవ్యవధి యుండినట్లు లగపడుచున్నది. ఈ సిద్ధాంతమునుబట్టి మహాభారత యుద్ధకాలమిప్పటికి 10034 సంవత్సరములక్రిందట ననఁగాఁ క్రీ. పూ. 9105 (10034-1929) సంవత్సరముల క్రిందట నయియుండునని చెప్పవలసియుండును. ఇది యేవిధముగఁజూచినను జరిత్రాంశములకు విరుద్ధమయియే యుండును. దీనింబట్టియే మహాభారతయుద్ధకాలమున సూర్యుఁడు శ్రవణానక్షత్రమునఁ బ్రవేశించినప్పుడుగాని కృత్తికానక్ష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రమునఁ బ్రవేశించినప్పుడుగాని యుత్తరాయన మారంభమయి యుండలేదని స్పష్టముగఁ జెప్పనొప్పుచున్నది. అట్టియూహచేఁ గావింపఁబడిన కాలనిర్ణయము సరిగాదనియుఁ జెప్పనొప్పును.

గోపాలయ్యరుగారి సిద్ధాంతము.

గోపాలయ్యరుగారును బరాశరునిచేఁ జెప్పఁబడిన విష్ణుపురాణమునందలి శ్లోకములనుబట్టి పరాశరుని కాలమునందు మహావిషువము లేక మేషాయనము కృత్తికానక్షత్ర ప్రథమపాదమున సూర్యుఁడుండఁగ సంభవించియుండెనని జెప్పియున్నారు[1] వారీక్రింది శ్లోకముల నాధార మనుచుండిరి.

"శ్లో॥ ప్రథమే కృత్తికాభాగే
యదా భాస్వాన్ తదాశశి।
విశాఖానాం చతుర్థేఽశో
మునేతిష్ఠత్య సంశయమ్॥ 76

శ్లో॥ విశాఖానాం యదాసూర్య
శ్చరత్యంశం తృతీయకమ్।
తదాచంద్రం విజానీయాత్
కృత్తికా శిరసిస్థితమ్॥ 77

శ్లో॥ తదైవ విషువాఖ్యోఽయై
కాలః పుణ్యోఽభిధీయతే।[2]
* * * * 78

1 Chronology of Ancient India by Mr. V. Gopala Aiyer, P. 16 to 22
2 Vishnu Purana - Book II Chap VIII.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈశ్లోకములకు

"ఓమునీ! సూర్యుడు కృత్తికానక్షత్ర ప్రథమభాగము నందును జంద్రుఁడు విశాఖానక్షత్రము చతుర్థభాగమునందును నుండినప్పుడుగాని, లేక సూర్యుఁడు విశాఖానక్షత్రి తృతీయభాగమునందును జంద్రుఁడు కృత్తికానక్షత్ర శిరస్సునందుండినపుడుగాని మహావిషువకాలమని పిలువఁబడుచున్నది. అయ్యదియే మహాపుణ్యకాలమయ్యున్నది."

అని భావమిచ్చుచున్నది.

ఈ శ్లోకములు విష్ణుపురాణము రచియింపఁబడిన కాలమునందుఁగాని యాపురాణమును జెప్పిన పరాశరమహర్షి కాలమునందుఁగాని కృత్తికానక్షత్ర ప్రథమపాదమున సూర్యుఁడుండఁగ మహావిషువ మేర్పడియుండినట్టు లగపడుటలేదు. మహావిషువకాల మెప్పుడుగలుగునో యావిషయముంగూర్చి చెప్పఁబడియుండినట్టు లగపడుచున్నది. శ్రీయుత గోపాలయ్యరుగారు కోడ్రీకరించిన పై శ్లోకములకుఁ బూర్వముననను, దరువాతను గల శ్లోకములనువిడచి యపార్థమును వ్యక్తీకరించఁబూనిరి. వానినిగూడఁ జేర్చిచూచిన గోపాలయ్యరుగారి యభిప్రాయము తప్పనిచెప్పకయే బోధపడఁగలదు. ఆ శ్లోకములు మహావిషువకాలమన నెద్దియో నిర్వచనముసేయుటకును, అట్టి కాలములయందు దానధర్మములు, శ్రార్ధకర్మలు మున్నగుఁవానిని గావించినపుణ్యముగలుగుననియు సూచించుటకై చెప్పబడియుండినట్లు వ్యక్తముకాఁగలదు. ఆ శ్లోకములన్నియు నీక్రిందఁగనంబఱుపఁబడినవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ దక్షిణాంచో త్తరంచైవ
మధ్యమం వైషువం తథా।
శరద్వసంతో ర్మధ్యే
తద్భానుః ప్రతిపద్యతే॥
మేషాదా చతులాదాచ
మైత్రేయ విషువం స్మృతమ్॥
తథాతుల్య మహోరాత్రే
కరోతి తిమిరాపహః।
దశపంచ ముహూర్తంవై
తదే తదుభయం స్మృతమ్॥
ప్రథమే కృత్తికాభాగే
యథాభాస్వాన్ తదాశశి
విశాఖానాం చతుర్థేఃశో
మునేతిష్ఠత్య సంశయమ్॥
విశాఖానాం యదాసూర్య
చ్చరత్యంశం తృతీయకమ్।
తదాచంద్రం విజానీయాత్।
కృత్తికా శిరసిస్థితమ్॥
తదైవ విషువాఖ్యోవై
కాలః పుణ్యోభిధీయతే।
తదా దానాని దేయాని
దేవేభ్యః ప్రియతాత్మభిః॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బ్రాహ్మణేభ్యః పితృభ్యశ్చ
ముఖమే తత్తుదానజమ్ ।
దత్తదానస్తు విషువే
కృతకృత్యోఽభిజాయతే॥ *

“దక్షిణోత్తర మధ్యరేఖ విషువ మనంబడుచున్నది. శరద్వసంతకాలములమధ్య సూర్యుఁడా రేఖకువచ్చినప్పు డయ్యది కలుగుచుండును.

ఓ మైత్రేయా!

మేషాదియు, తులాదియు, విషువములని తెలిసికొనవలసినది. అప్పు డహోరాత్రములు రెండును బదునైదుముహూర్తములకాలముగలిగి సమముగ సూర్యునిచేఁ జేయబడుచున్నవని తెలిసికొనుము.

ఓమునీ! కృత్తికానక్షత్ర ప్రథమభాగమునందు సూర్యుడును, విశాఖా చతుర్థభాగమునందుఁ జంద్రుఁ డుండినపుడును,

విశాఖానక్షత్ర తృతీయభాగమునందు సూర్యుఁడును, గృత్తికానక్షత్ర శిరస్సునందుఁ జంద్రుఁ డుండినపుడును

విషువకాలములని తెలిసికొనవలసినది. అయ్యవియే పుణ్యకాలములని చెప్పఁబడుచున్నవి. అట్టిసమయములందు దానములుచేసిన దేవతలు తృప్తిఁజెందెదరు.

---

*విష్ణుపురాణం అంశ II అధ్యాయం. VIII శ్లో. 78-79)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అట్టి విషువకాలములయందు దేవతలకును, పితృదేవత లకును దర్పణముల విడిచి బ్రాహ్మణులకు దానములఁ గావించిన యట్టి దానాదులు ఫలితము లొసంగు.”

నని యా శ్లోకముల భావమయినట్టు లగపడుచున్నది. విష్ణుపురాణమున కాత్మప్రకాశిక యను పేరుతో వ్యాఖ్యను రచించిన శ్రీధరస్వామివారాశ్లోకముల కీ క్రిందిరీతిని వివరణ ముం జెప్పిరి.

“ఇదానీం మహావిషువాఖ్యాం తత్ప్రాశస్త్యంచాఽఽహ ప్రథమ ఇత్యాది చతుర్భిః। ప్రథమఇతి-ప్రథమే కృత్తికాభాగే మేషాంతే, విశా ఖానాం చతుర్థేంశో వృశ్చికోపక్రమే, తదాశశి అసంశయమ్ యదితి ష్ఠతి, తదా చంద్రార్కయోర్ద్వయో రపిషఢ్రాసివ్యవధానేన విషువావ స్థితిరూపం మహావిషువమితి ॥76॥ శ్లోకద్వయస్యై కాన్వయః॥ విశాఖా నామితి - విశాఖానాం తృతీయకమంశం తులాంతం, కృత్తికాశిరసి మే షాంతం, చందర్రియదివిజానీయాత్, తర్హి సోఽపితథైవ మహావిషువాఖ్యః పుణ్యకాలః॥77॥78॥ బ్రాహ్మణేభ్య ఇతి - అయంచవిషువాఖ్యః కాలః కదాచిదేవభవతి, నసర్వదా। తస్మాదతివిశిష్టమ్। పతంతుదానజం ముఖం దానారం జాతం, వివృతం, దేవాదీనాం ముఖమ్ ॥ శ్లో ॥ ముఖమేతత్తు దేవానామ్, ఇతివాయూక్తేః—అస్మిన్ కాలేదత్తం సాక్షాద్దేవా దీనాం। ముఖాదత్తం భవతీత్యర్థః ॥79॥”

విష్ణుపురాణమునకు మఱియొక వ్యాఖ్యను రచించిన విష్ణు చిత్తుఁ డాశ్లోకముల కీరీతి వ్యాఖ్యను రచించియుండెను.

“ప్రథమ ఇతి—॥శ్రు॥ ముఖంవా ఏతన్నక్షత్రాణాం యత్కృత్తికాః కృత్తికాః ప్రథమం, విశాఖే ఉత్తమమ్ । ఇత్యాది ప్రాక్కాలవిషయ శ్రుతిమూలా విషువద్ద్వయోక్తిః। కృత్తికాద్యేంశేమేషాన్తే। విశాఖా నాం చతుర్ధేంశే వృశ్చికాద్యేంశే ॥76॥ విశాఖానామితి—కృత్తికాశిర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సిమేషాన్తే । విశాఖా తృతీయాంశం తులా న్తమ్ ॥77॥ తద్వైవేతి—అయం చంద్రార్కయో రుభయోరపి విషువాస్థితిరూపో మహావిషువాఖ్యః పుణ్యో దానకాలః॥78॥"

ఇయ్యవి మేషవిషువు, తులావిషువుకాలముల నిర్వచన మొనర్చుటకును, నాకాలము లెప్పుడేపరిస్థితులయం దేర్పడునో తెలుపుటకును నాయాకాలములందు దేవపితృకార్యములును దానాదులనుగావించిన నేప్రయోజనముగలుగునో తెలుపుట కును జెప్పఁబడియుండెనేగాని యాశ్లోకములనుబట్టి పరాశరుని కాలమునఁ గృత్తికానక్షత్రము ప్రథమనక్షత్రముగా నెంచియుం డినట్లుగాని, మహావిషువము కృత్తికానక్షత్ర ప్రథమభాగము నకు సూర్యుఁడు వచ్చినప్పుడేర్పడి యుండెననిగాని చెప్పుట కేమాత్ర మవకాశముకాన్పించుటలేదు. కావున యీ శ్లోక ములందుఁ దెలియఁజేయఁబడిన కాలవివరములు పరాశరులవా రిచే విష్ణుపురాణమును రచియింపఁబడిన కాలమును దెలియఁ జేయుటకయి చెప్పఁబడినవికావనియు, విష్ణుపురాణము వ్రాయఁ బడినకాలమున మహావిషువకాలములు,— అందుఁజెప్పఁబడిన నక్షత్రములలో జరగియుండినట్లు సూచించుటకుఁ జెప్పఁబడినవి కావనియు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. అయ్యవి మహాభారత యుద్ధకాల నిర్ణయమునకుఁగాని, యట్టికాలములందు మహాభా రతయుద్ధము జరగియుండెనని చెప్పుటకుఁగాని లేక మహాభార తము రచియింపఁబడియెననుటకుఁగాని యెంతమాత్రమును దోడ్పడఁ జాలవు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లోకమాన్య బాలగంగాధరతిలకు పండితుఁడు అలెగ్జాండరుచక్రవర్తి (Alexander the Great) దండయాత్రతో గ్రీకులు హిందూదేశమునకు రాకపూర్వము నక్షత్రమండలమునంగల రాశులు (మేషాదిరాశులు) ను గుఱించి హిందువులకుఁ దెలియదనియు, గ్రీకులు హిందూదేశమునకు వచ్చినతరువాతనే జ్యోతిశ్చక్రాలయమునందలి మేషాదిరాశుల నామములును గుఱుతులును గ్రహించియుండిరనియు మున్నగు సంగతులను జెప్పియుండిరి. పాశ్చాత్య చరిత్రకారులు గొందఱు సెప్పుచున్నట్లు క్రీ. పూ. మూఁడవశతాబ్దమునకుముందు హైందవులకు మీన మేషాదిరాశుల సంజ్ఞలను గురించియు, గ్రహగతులు మున్నగు జ్యోతిషసిద్ధాంత విషయముల గుఱించియుఁ దెలియదనియు, వారు గ్రీకులనుండి నేర్చికొనియుండిరనియు వీరియభిప్రాయమైనట్లు స్ఫురించుచున్నది, పాశ్చాత్యపండితులమార్గము ననుసరించిన స్వామికన్నుపిళ్ల మొదలగువారలు కొంద ఱీవిధముననే యభిప్రాయములఁ దెలిపియుండిరి. అట్టియభిప్రాయములన్నియు నిరాధారములని గోపాలయ్యరుగారు కనఁబఱచియుండిరి. తిలకు పండితుఁడు మున్నగువా రూహించిచెప్పినట్లు విష్ణుపురాణము, పరాశరసంహితల గ్రంథకర్తయగు పరాశరుఁడు క్రీ. పూ. (13) పదమూఁడవ శతాబ్దమున వానింజెప్పియుండిరను సిద్ధాంతములు సరియని యెంచినను బరాశరులవారు జ్యోతిశ్చక్రమునంగల రాశులను గుఱించియు, అయనములు, విషువములు మున్నగు వానిని గుఱించియు విపులముగఁ జెప్పియుండుటచే గ్రీకులు హిందూదేశమునకు రాకపూర్వము షుమారు పదిశతాబ్దముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పై కాలముక్రిందటనే, గ్రీకులు ప్రపంచచరిత్రయందొక జాతిగాఁ బరిగణింపఁబడి పేరెన్నికఁగాంచకపూర్వము బహుకాలముక్రిందటనే భారతీయులకు జ్యోతిశ్చక్రమునంగల నక్షత్ర, రాశి, సంజ్ఞలును, గ్రహములు, గ్రహగతులు, అయనములు, విషువములుమున్నగు జ్యోతిషసిద్ధాంత విషయము లన్నియుఁ బరిపూర్ణముగఁ దెలిసియే యుండెననియు, గ్రీకులనుండి హిందువులు వానిందెలిసికొని యుండలేదనియు స్పష్టముగ నిదర్శించుచున్నవి. అటులఁగాదనిన, రాశులు, గ్రహములపేర్లు, గ్రహగతులు, అయనములు, విషువములు మొదలగువానినిగురించి గ్రీకులు "ఇండియాదేశమునకు వచ్చినపిదప గ్రహించినవానినే హైందవజ్యోతిశ్శాస్త్రవేత్త లాయాగ్రంథములం దిటీవలికాలమున నిఱికించియుండిరని చెప్పినచో నట్టి పరిస్థితులంబట్టి ప్రథమమునఁ దొంటిగ్రంథమును రచియించినకాలమును నిరూపింపఁ బూనికొనుట హాస్యాస్పదమని వేఱుగఁజెప్ప నవసరముగాన్పింపదు. ఒకవేళ నట్టిపరిస్థితుల నిటీవలికాలమునం దిఱికింపఁబడినట్లు లెంచినను అట్టిపరిస్థితులంబట్టి యందుఁజెప్పబడిన ఖగోళశాస్త్ర విషయము లేకాలమునం దిఱికించినది తెలిసికొనుతలంపుతో నాపరిస్థితుల ననుసరించి కాలనిర్ణయముఁజేసిన వచ్చుకాలము ఆపరిస్థితులలో జొన్పించినకాలమును దెలియజేయునేగాని తొలుతటిగ్రంథము రచియింపఁబడిన కాలనిర్ణయమునకుఁగాని యందలి కథాకాలనిర్ణయముఁ గావించుటకుఁగాని యెంతమాత్రమును దోడ్పడఁజాలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఓం.

ఆంధ్రమహాసామ్రాజ్యము

—:o:—

తృతీయాశ్వాసము.

ఏకాలమునుండి యాంధ్రులును, నాంధ్రదేశమును ప్రశంసింపఁబడియుండెను.

సప్తర్షిమండలము — కాలనిర్ణయము.

ప్రాచీన హైందవదేశచరిత్రకాలములఁ దెలియఁజేయు పట్టున సప్తర్షు లేయేకాలములయం దేయేనక్షత్రములయందు సంచరించుచుండినదియుఁ బురాణేతిహాసాది హైందవప్రాచీన వాఙ్మయమునందు చెప్పఁబడియున్నది. ఆ యా కాలములను మనము తెలిసికొనఁగలిగిన ప్రాచీన హైందవదేశచరిత్ర యథార్థ కాలనిర్ణయముఁ గావించుట కనువగును.

సప్తర్షిమండల చలనవిధానమును గుఱించియు, ఒక్కొక్క నక్షత్రమున వారు సంచరించు కాలపరిమితిని గుఱించియుఁ గొందఱు భిన్నాభిప్రాయులైనట్టు గన్పట్టుటచే వానింగూర్చి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుంట వివరముగ దెలిసికొనుట యనవసరముకాదు. ఈ సప్తర్షి మండలము తక్కిన గ్రహములవలె ముందునకు నడవక వెనుకకు నడచుచుండునని కొందఱు చెప్పుచుండిరి. వారి మతానుసారము సప్తర్షులు నక్షత్రమండలమున అశ్వినీనక్షత్రమునుండి క్రమముగ భరణ్యాది నక్షత్రములయందు ముందునకు నడువక, వెనుకకు ననఁగా రేవత్యాదినక్షత్రములయందు విలోమముగ సంచరించుచుందురని చెప్పుచున్నారు. మఱికొందఱు అశ్వినీనక్షత్రము నుండి క్రమముగ ముందున కనులోమగతిని సంచరించుచుందురని చెప్పుచున్నారు. హైందవప్రాచీన వాఙ్మయముసంగల చరిత్రాంశముల వివరించుపట్టున కొండొక కాలములందీ సప్తర్షిమండలమున్న నక్షత్రములు పేర్కొనఁబడియున్నవి. అయ్యవి తచ్చరిత్రాంశముల కుండగు కాలనిర్ణయము గావించుట కాధారములుగాఁ బేర్కొనఁబడియుండినట్లు లగపడుచున్నది. కావున నీ సప్తర్షిమండల చలనవిధానమును గుఱించియు, నొక్కొక్క నక్షత్రమునం దెంతకాలముండు నదియుఁ దెలిసికొనినచో నానాకాలముల నిర్ధారణగావించుట కనుకూలించును.

సప్తర్షులు ముందునడకను (Forward motion) సంచరించుచుందురా లేక వెనుకనడకను(Retrograde motion)సంచరించుచుందురా యను రెండుసిద్ధాంతములు గన్పట్టుచున్నవి. ఇట్లుండ సప్తర్షి మండలమునకు చలనమే లేదని కొందఱి సిద్ధాంతమయినట్టుల గన్పట్టుచున్నది. సప్తర్షిమండలమునకు చలనము లేదని ప్రాచీనహైందవసిద్ధాంతము లెఱింగియుండిరనియు, సప్తర్షులొక్కొక నక్షత్రమున శతవత్సరము లుందురని చెప్పుచు శతాబ్దములను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లెక్కించుటకుగాను యేర్పరుచుకొనిన యొకసాంకేతిక యుగ మనియు స్వామికన్నుపిళ్లగారు చెప్పియుండిరి.$ స్వామికన్నుపిళ్లె గారట్టి సాంకేతికయుగమును బట్టి మహాభారతయుద్ధకాలనిర్ణయ మును గావించుటను బట్టియే సప్తర్షిమండలమునకు నైజముగ చలనము లేదని యెంచి నిర్ణీతమగు విధానమున నా సప్తర్షిమండల మునకు సమముగ నొకశతాబ్దకాల మొక్కొకనక్షత్రము గన్నట్లు చుండుననియు నద్దానినే ప్రాచీనహైందవులొక సాంకేతికయుగ ముగఁ గైకొని చరిత్రకాలనిర్ణయములు గావించుచుపట్టున వేరొకని యందురని యెంచి కాలనిర్ణయ విధానమునకుఁగడంగిన యథా ర్థ కాలనిర్ణయములుఁ గావించదగియుండుననుట సిద్ధము.

యుధిష్ఠిరుని కాలమునందును, పరీక్షిత్తు కాలమునం దును సప్తర్షులు మఘానక్షత్రమునం దుండినటులఁ బురాణములు చెప్పుచున్నవి. శ్రుతర్షులుమాత్రము యుధిష్ఠిరపరీక్షితుల కా లములయందు సప్తర్షులు కృత్తికా నక్షత్రమునందుండినట్లు చెప్పి యుండిరనుచున్నారు. వీనింబట్టియే తరువాతకాలమున భిన్న సిద్ధాంతములు బయలు దేఱినట్లు లగపడుచున్నది. వరాహమిహి రుఁడు శ్రుతర్షుల సిద్ధాంతము ననుసరించియుండెననియు, సప్తర్షి మండల మశ్విన్యాదినక్షత్రముల క్రమము ననుసరించి సంచరించు చుండినటుల జెప్పియుండెననియు కొందఱు జెప్పుచున్నారు. కాని వరాహమిహిరుని సిద్ధాంతగ్రంథములట్లు వాకొనుటలేదు. వరా హమిహిరుఁ డదివఱకుండు సిద్ధాంతముల నన్నిటిని గనంబఱు

$ Indian Ephemeris by Dewan Bahadur L. D. Swamikannu Pillai, Vol. I, Part I, page 483 para 6 of Appendix F,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చుచు నాయాసిద్ధాంతముల ననుసరించి కాలనిర్ణయముఁ గావించుట కనుకూలించుమార్గముల దెలియఁజేసియుండెను. ప్రాచీన సిద్ధాంతవేత్తయగు వృద్ధగర్గుని మతానుసారముగ సప్తర్షులు యుధిష్ఠిరునికాలమున మఘానక్షత్రమునం దుండిరనియు, నా యుధిష్ఠిరుని కాలమునకును శకకాలమునకును నడుమగలకాల వ్యవధి 2526సంవత్సరము లయియుండెననియుఁ జెప్పియుండెను.

శ్లో॥ ఆసన్ మఘా సుమునయః శాసతిపృథ్వీమ్ యుధిష్ఠిరే నృపతౌ. షట్ ద్వికపంచద్వియుత శకకాలస్య తస్య రాజ్ఞస్య॥*

ఈ శ్లోకమున వరాహమిహిరునిచేఁ బ్రస్తావింపఁబడిన శకకాలము శాలివాహనశక మను భ్రాంతితో యుధిష్ఠిర కాల నిర్ణయముఁ గావింపఁ గొందఱు ప్రయత్నించియుండిరి. అయ్యది క్రీ. పూ. 550 సంవత్సరమున శకసామ్రాజ్యముఁ నెలకొల్పిన సైరసుచక్రవర్తిచే స్థాపింపఁబడిన శకవత్సరప్రశంసయని యిది వఱలోఁ కనుఁగొనియుంటిమి. వరాహమిహిరుఁ డిచ్చిన యీ కాలగణితమునుబట్టి యిప్పటి కయిదువేల యేడు (2526 + 550 + 1931) సంవత్సరములకు పూర్వము యుధిష్ఠిరుఁడుండి నట్లును, యుధిష్ఠిరునికాలమున సప్తర్షులు మఘయం దుండినట్లును సప్తర్షులొక్కొక నక్షత్రమున శతవత్సరములుండునట్లును జెప్పఁ బడియుండుటచే యుధిష్ఠిరునికాలమున సప్తర్షులు మఘానక్షత్రము నం దిప్పటి కయిదువేల నూఁటయేఁడు వత్సరముల (5007 + 100) క్రిందట బ్రవేశించి యుండిరనియు స్పష్టముగ దెలియు చున్నది. ఈ గణితమునుబట్టి యుధిష్ఠిరునికాలమునుండి ప్రస్తుత

* బృహత్సంహిత. ౧౩. అధ్యా— శ్లో. ౧.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాలమువరకు సప్తర్షు లేబదియొక్క నక్షత్రములయందు సంచరించియుండినటులఁ దెలియుచున్నది.

మత్స్యపురాణమున

"భవిష్యే తే ప్రసంఖ్యాతాః పురాణజ్ఞైశ్రుతర్షిభిః,
సప్తర్షయస్తథా ప్రాంశుః ప్రదీప్తే నాగ్నినాసమాః,
సప్తవింశతి భావ్యానా మాంధ్రాణాంతు యథాపునః."†

అని చెప్పఁబడియుండుటచే "ప్రదీప్తేనాగ్నినాసమాః" అనువాక్యమున కగ్నిదేవు డధిపతిగనుండిన కృత్తికానక్షత్రమునకు సమముగ సప్తర్షులుండిరనియు, వారు మఱల నిఱువదేడవ (27) యాంధ్రరాజుకాలమున కొక యావృత్తి (Rotation or Cycle) పూర్తిగావించి రెండవ యావృత్తియారంభించెదరనియు తర్వాతికాలపువా రభిప్రాయపడి యుధిష్ఠిరుని కాలమునందు లేక పరీక్షితునికాలమునందు సప్తర్షులు కృత్తికయందుండిరని భావించినట్లు లగపడెడిని. ఆశ్లోకములకుఁ దరువాతఁ జెప్పఁబడిన శ్లోకములయందు—

సప్తర్షయో మఖాయుక్తాః కాలే పారీక్షితే శతమ్,
ఆంధ్రాంశే చతుర్వింశా భవిష్యంతి శతంసమాః"*

అని యుల్లేఖింపఁబడియున్నది. ఇయ్యది "పరీక్షిత్తు కాలమున సప్తర్షులు మఘానక్షత్రమునందుండిన కాలము పారీక్షితశతమనియు, నాంధ్రరాజుల ప్రారంభకాలమునకు నిఱువది నాలుగు (24) శతాబ్దములు గడచును" అనియు భావమిచ్చు

---

†మత్స్యపురాణ. ౨౭౧ అధ్యా. ౪౦-౪౧ శ్లో.

*మత్స్యపురాణ. ౨౭౧ అధ్యా ౪౬-౪౭ శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్నది. పరీక్షిత్తుకాలమున సప్తర్షులు మఘానక్షత్రమునం దుండిరని స్పష్టముగఁ జెప్పియుండుటచేఁ గృత్తికా నక్షత్రమున నుండిరనుట గ్రంథకర్తయుద్దేశ్యము కాదని స్పష్టముగఁ దెలియు చున్నది. మఱియు "ప్రదీప్తేనాగ్నినా సమాః" అను వాక్య మునకుఁ "ప్రకాశమాన మగు నగ్ని దేవుఁ డధిపతిగ నుండు కృత్తికానక్షత్రమునకు సమముగ" అనుభావము కాదనియు, నావాక్యమునకు "అగ్నితో సమానముగ ప్రకాశించెడు సప్తర్షులు" అని చెప్పుటకయి విశేషణపదముగఁ జెప్పఁబడియుండె ననియు, బోధితమగుచున్నది. అదియుముంగాక పరీక్షిత్తుకాల మున సప్తర్షులు కృత్తికానక్షత్రమునందుండిరనియు, నావాక్య ముల వెంటనే యేడుశతాబ్దముల కాలవ్యవధినిఁ దెలియఁజేయు నట్లు మఘానక్షత్రమునం దుండిరనియుఁ జెప్పఁబడియుండెననుట యసంగతము. సప్తర్షులు శ్రుతర్షుల మతానుసారముగఁ గృత్తికానక్షత్రమునందును, బురాణవేత్తలు వృద్ధగర్గుఁడు మున్నగు వారి మతానుసారముగ మఘానక్షత్రమునందును పరీక్షితునికాలమున సంచరించుచుండిరని యెంచినను, అందలి వాక్యములం బట్టి వారశ్విన్యాది నక్షత్రముల వరుసక్రమముగ ముందునకు సంచరించుచుందురనుభావ మూహించుటకైన నవకాశము గన్పట్టదు. 'హైందవశకములు' (Book of Indian Eras) అనుగ్రంథమును రచించిన అలెగ్జాండరు కన్నింగుహామ్ పండితుఁడు సప్తర్షియుగమును గుఱించి రచించునపు డీవిషయముం గూర్చి చర్చించుచు యథార్థస్థితిని సమన్వయము గావించుకొనఁ జాలక శ్రుతర్షులు కృత్తికానక్షత్రముగఁ దలఁచినదానినే పురాణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వేత్తలును వృద్ధగర్గాదులును మఘానక్షత్రముగ నెంచియుండి రనియు నాయుభయమతములవారి యుద్దేశ్యమొకేనక్షత్రమును గుఱించి యుద్ఘాటించుటయే యగుననియు సమన్వయమొనర్చు చు సమర్థించితి మనుకొనియుండిరి. కాని యీసప్తర్షియుగకాలములను గనంబఱుచుటయందు వారిచలనమును వెనుకకుంజూపుటకుమారు ముందునకుఁ జూపియుండిరి.[1]

సప్తర్షిమండల చలనమును గుఱించియు, సప్తర్షియుగ కాలపరిమితులను గుఱించియు ప్రాచీనహైందవవాఙ్మయ మేమి చెప్పుచున్నదో కనుఁగొందము.—

" సప్తవింశతిపర్యంతే కృత్స్నే నక్షత్రమండలే,
సప్తర్షయస్తు తిష్ఠంతి పర్యాయేణ శతంశతం.
సప్తర్షీణాం యుగంహ్యే తద్దివ్యయాసంఖ్యయా స్మృతమ్,
సమాదివ్యాః స్మృతాః సప్తదివ్యామాసాః షడేవహి.
ఋక్షాదృక్షం శతేనాద్దైర్యాంతి చిత్రశిఖండినః,
దివ్యః సప్తర్షి కాలోఽయం క్రమాదేవం ప్రవర్తతే.
సప్తర్షీణాంతు యౌ పూర్వౌదృశ్యేతేహ్యుదితేదివి
తయోస్తు మధ్యే నక్షత్రం దృశ్యతేయత్ సమంనిశి.
తేన సప్తర్షయో యుక్తా స్తిష్ఠన్త్యబ్దశతం నృణామ్.
నక్షత్రాణా మృషీణాంచ యోగస్యైతన్నిదర్శనమ్.
యదా దేవర్షయః సప్తమఘా సువిచరంతిహి,
తదా ప్రవృత్తశ్చ కలి ర్ద్వాదశాబ్ద శతాత్మకః.
యస్మిన్ కృష్ణోదివం యాత స్తస్మిన్నేవహివత్సరే,
ప్రతిపన్నం కలియుగ మితిప్రాహుః పురావిదః.

1. Book of Indian Eras by Alexander Cunningham p. 17.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యావత్ స భగవాన్ విష్ణుః పస్పర్శేమాం వసుంధరామ్
తావత్ పృథ్వీం పరాక్రాంతం సమర్థో నాభవత్ కలిః.
యదామఘాభ్యోయాస్యంతి పూర్వాషాఢాం మహర్షయః
తతః ప్రభృత్యేవ కలిర్వృద్ధిం యాస్యతి నిశ్చితమ్.
యదాయుధిష్ఠిరో రాజాశక్రప్రస్థేప్రతిష్ఠితః,
తదాసప్తర్షయః ప్రాపుర్మఘాః పితృహితేరతాః.
పంచసప్తతివర్షాణి ప్రాక్ కలేః సప్తతేద్విజాః,
మఘాస్వాసన్ మహారాజేశాసత్యుర్వీం యుధిష్ఠిరే.
పంచవింశతి వర్షేషు గతేష్వథకలౌయుగే,
సమాశ్రయిష్యన్త్యాశ్లేషాం మునయస్తే శతం సమాః.
తదైవ ధర్మపుత్రోపి మహాప్రసానమాసితః,
భువం పరిభ్రమన్నంతే స్వర్గమారోక్ష్యతి ధ్రువమ్.
తదైవ లౌకికాబ్దేపి సప్తవింశ శతాత్మకః,
ధర్మపుత్ర జ్ఞాపకార్థం లోకేతావత్ ప్రవర్తితః''*

అని కలియుగరాజ వృత్తాంతము చెప్పుచున్నది. ఇయ్యది భవిష్యత్పురాణము ననుసరించియుండెను. ఈ వాక్యములనుబట్టి సప్తర్షులు నక్షత్రమండలమునఁ గల యిఱువది యేఁడు నక్షత్రముల నొక్కొక నక్షత్రమున శతవత్సరముల పర్యంతము నిలుచుచు నక్షత్రమండలమును జుట్టి వచ్చుచున్నారనియు, వీరొకపర్యాయ మీ నక్షత్రమండలము జుట్టివచ్చుకాలము దేవకాలమానమునం దేఁడు వత్సరముల నాఱుమాసము లగుచున్నదనియు, సప్తర్షులలోఁ బూర్వదిక్కునఁ గన్పట్టు నక్షత్రములకు మధ్యభాగమునకు సమముగా నర్ధరాత్రమునఁ జూపట్టునక్షత్రము

* Vide- Kaliyuga Rajavrittantam; Bhaga III, Chap III.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నం బాసప్తర్షులు సంచరించుచుండినట్లు లెంచవలసి యుండు ననియుఁ, కలియుగప్రవేశకాలమున సప్తర్షులు మఘానక్షత్రముున సంచరించుచుండిరనియు, శ్రీకృష్ణభగవాను లీప్రపంచమును వీడి చనినకాలముననే కలిప్రవేశమయ్యెండెననియు, అయ్యదియే కలియుగ మారంభమయియుండెననియు, శక్రప్రస్థమున (ఇంద్రప్రస్థమున) యుధిష్ఠిరుఁడు పట్టాభిషిక్తుఁడగు కాలమున సప్తర్షులు మఘానక్షత్రమునం దుండిరనియు, యుధిష్ఠిరుఁడు పరిపాలన సల్పుకాలమున మఘయందుండిన సప్తర్షులు కలియుగప్రవేశకాలమునకు బూర్వము డెబ్బదియైదు వత్సరముల క్రిందట మఘానక్షత్రమునఁ బ్రవేశించి యుండిరనియు, కలియుగమునం దిఱువదియైదు (25) వత్సరములు గడచిన పిమ్మట సప్తర్షులాశ్లేషానక్షత్రశతమునఁ బ్రవేశించిరనియు, నయ్యదియే యుధిష్ఠిరుఁడు మహాప్రస్థానముఁజేరిన సమయమనియు, యుధిష్ఠిరుని జ్ఞాపకార్థ మప్పటినుండియే యిఱువదియేడు శతాబ్దముల (2700) పరిమితిగల లౌకికాబ్దము ప్రారంభింపఁబడి యుండెనని యుఁ దెలియుచున్నది. మఱియు

"సప్తర్షయస్తు వర్తన్తే యత్ర నక్షత్రమండలే,
సప్తర్షయస్తు తిష్ఠన్తి పర్యాయేణ శతం నృణామ్,
సప్తర్షీణాంతు పర్యాయే తత్స్మృతం దివ్యసఙ్ఖ్యయా,
సమాదివ్యాస్స్మృతాః సప్తదివ్యామాసా షడేవహి.

ఏభిః ప్రవర్తతేకాలో దివ్యాస్సప్తర్షిభిస్తువై,
సప్తర్షీణాంతు యౌ పూర్వౌ దృశ్యేతే హ్యుదితే నిశి,
తయోర్మధ్యేతు నక్షత్రం దృశ్యతే యత్సమం దివి,
తేన సప్తర్షయో జ్ఞేయా యుక్తా వ్యోమ్ని శతం సమాః.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నక్షత్రాణా మృషీణాంతు యోగ శ్చైతన్నిదర్శనమ్,
సప్తర్షయో మఘా యుక్తాః కాలే పారీక్షితే శతమ్." ‡

అని మత్స్యపురాణమునఁ జెప్పఁబడియున్నది. ఈ వాక్యముల ననుసరించి నక్షత్రమండలమునఁగల యేనక్షత్రమున సప్తర్షులుందురో యానక్షత్రమున వారు నూఱేడులదాఁక నుందురనియు, నక్షత్రమండలమును సప్తర్షులు చుట్టివచ్చెదుకాలము దేవకాలమానమున నేఁడువత్సరముల యాఱుమాసముల న్యవధి యగుచున్నదనియు, నర్ధరాత్రమున సప్తర్షి మండలమునఁ బూర్వదిక్కునను నక్షత్రములకు సమముగ నేనక్షత్రము గన్పట్టునో యానక్షత్రమున సప్తర్షులు నూఱేఁడు లుండెదరనియుఁ, బరీక్షిత్తుకాలమున సప్తర్షులు మఘయందుండిరనియు, నాకారణమున మఘయందు సప్తర్షులుండిన శతము పరీక్షిత్తు శతమని పేర్కొనఁబడియుండినట్లును దెలియుచున్నది.

దేవకాలమానమునం దొక దివ్యవత్సరము మానవకాలమానమున మున్నూటయఱువది (360) మానవవత్సరములకు సమానమని యిదివఱలో గనుఁగొనియుంటిమి. కావున యేఁడు దివ్యవత్సరముల యాఱు దివ్యమాసముల కాలము మానవ కాలమానమున నిఱువదియేఁడువందల ($7\frac{1}{2} \times 360 = 2700$) సంవత్సరము లగుచున్నది. సప్తర్షు లొక్కొక్క నక్షత్రమున నూఱేఁడులుందురని చెప్పఁబడియుండుటచే వా రొకతూరి నక్షత్రమండలమునగల యిఱువదియేఁడు నక్షత్రములను చుట్టి

‡ మత్స్యపురాణము. ౨౭౧ అధ్యా. ౪౨-౪౬. శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వచ్చుట కిఱువదియేఁడువందల (27 × 100) సంవత్సరము లగుచున్నది. ఇదియు సప్తర్షియుగమునకు చెప్పబడిన (2700) ఇఱువదియేఁడువందల సంవత్సరముల సంఖ్యకు సరిపోవుచున్నది.

భాగవతపురాణమునందును

"సప్తర్షీణాంతుయౌ పూర్వౌదృశ్యేతే ఉదితౌదివి,
తయోస్తుమధ్యేనక్షత్రం దృశ్యతేయత్సమం నిశి.
తేనైవఋషయోయుక్తా స్తిష్ఠం త్యబ్దశతం నృణామ్,
తేత్వదీయేద్విజాః కాలేహ్యధునా చాశ్రితామఘాః".*

అని చెప్పఁబడియున్నది. విష్ణుపురాణమునందును

"సప్తర్షీణాంతుయౌ పూర్వౌదృశ్యేతేహ్యుదితౌదివి
తయోస్తుమధ్యేనక్షత్రం దృశ్యతే యత్సమంనిశి
తేన సప్తర్షయోయుక్తా స్తిష్ఠం త్యబ్దశతం నృణామ్
తేతుపారీక్షితేకాలే మఘాస్వాసన్ ద్విజోత్తమ". §

అని చెప్పఁబడియున్నది. వాయుబ్రహ్మాండపురాణముల యందును నిట్లే చెప్పఁబడియున్నది.$ వీని నన్నిటినిఁబట్టి చూచినచో, సప్తర్షిమండలమునఁ బూర్వమందున్న నక్షత్రములకు సమముగా నర్ధరాత్రమున నక్షత్రమండలమున నేనక్షత్రము గన్పట్టుచున్నదో యానక్షత్రమున సప్తర్షులుండినట్లు భావింపవలసి యుండుననియు, సప్తర్షు లొక్కొక్కనక్షత్రమున మానవకాల

---

* భాగవతము ౧౨ స్కం. ౨౭. ౨౮ శ్లో.

§ విష్ణుపురాణము ౪, అంశ. ౨౪. అధ్యా ౧౦౫. ౧౦౬. శ్లో.

$ 1. వాయు. 99 అధ్యా 2. బ్రహ్మాండపురాణము. 3. అధ్యా 74.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మానమున శతవత్సరము లుందురనియు స్పష్టముగఁ దెలియు చున్నది.

పరీక్షిత్తు కాలమునందు సప్తర్షులు కృత్తికయందుండిరను శ్రుతర్షులును, మఘయందుండిరను పురాణవేత్తలును, వృద్ధ గర్గాదులును

"సప్తర్షీణాంతుయా పూర్వౌదృశ్యేతే హ్యుదితౌదివి.
తయోస్తుమధ్యేనక్షత్రం దృశ్యతే యత్సమం నిశి."

అను శ్లోకమందలి "పూర్వమునం జూడఁబడెడు నక్షత్రము లేవియో నిర్ధారణగావించుపట్టున భిన్నాభిప్రాయులై యుండినట్టు లగపడుచున్నది. ఈభిన్నాభిప్రాయమే యొకేకాల మందు సప్తర్షులు కృత్తికానక్షత్రమునం దుండిరనుటకును, మఘానక్షత్రమునం దుండిరనుటకును గారణమయినటుల గన్పట్టుచున్నది. "పూర్వే" అనుపదమునకు "ముందరభాగమున లేక మొదట" యనియును, "తూర్పుదిక్కున"అనియు నర్థము జెప్పుట కవకాశము గన్పట్టుచుండెను. అట్టి యవకాశమును బురస్కరించుకొని శ్రుతర్షులు ప్రాంగణమునందుండు నక్షత్రము లకు సమముగానుండు నక్షత్రమున నుండిరనియు, వృద్ధగర్గాదు లును బురాణవేత్తలును దూర్పుదిక్కునందుండు నక్షత్రములకు సమముగానుండు నక్షత్రమున నుండిరనియుఁ జెప్పుటచే నీభేదా భిప్రాయములు కలుగుటకుఁ గారణమైనటు లగపడెడిని. ఈయు భయసిద్ధాంతవాదులును బరీక్షిత్తుకాలమున సప్తర్షులు వేర్వేరు నక్షత్రములయం దుండినట్లు జెప్పియుండిరే గాని యొక్కొక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నక్షత్రమున వారుండు కాలపరిమితియందుగాని, వారి చలన విధానమును గుఱించిగాని భిన్నాభిప్రాయులైనట్టులగుపడుటలేదు. ఉభయమతములవారును సప్తర్షు లొక్కొక నక్షత్రమున నూఱేడు లుందురనియే స్పష్టముగఁ జెప్పియుండిరి. ఈ యిరుతెగలవారి సిద్ధాంతముల గమనించిన శ్రుతర్షులు కృత్తికానక్షత్రమని పేర్కొనిన నక్షత్రమునే వృద్ధ గర్గాదులు మఘానక్షత్రమని వ్రాసొని యుందురను కన్నింగుహామ్ పండితుఁడు గావించిన సమన్వయము సరికాదని స్పష్టముగఁ గన్పట్టును.

సప్తర్షు లేనక్షత్రమునందుండునది కనుగొనుటకయి చెప్పఁబడిన శ్లోకములకు భాగవత పురాణమునకు భావార్థదీపిక యను వ్యాఖ్యను రచించిన శ్రీధరస్వామి

"సప్తర్షీణామితి. అయమర్థ:— ప్రాగగ్రశకటాకారం తారాసప్తకం సప్తర్షిమండలం. తత్రకించిదున్నతే తేషామగ్రస్థానేయోమరీచిః, తతః పశ్చాదానమ్రయుగకంధరాకారో వసిష్ఠ స్సభార్యః. తతః పశ్చాదీషదుత్తర స్థానేయోఽంగిరాః. తతః పశ్చాచ్చతురశ్రతారాచతుష్కే ఐశాన్యే అత్రిః. తతోదక్షిణతః పులస్త్యః. పులస్త్యాత్పశ్చిమతః పులహః. తత ఉత్తరతః క్రతుః. ఏవంసితే తేషాం మధ్యే యౌ పూర్వౌ ఉదయసమయే ప్రథమముదితౌ దృశ్యేతేతౌ పులహక్రతు సంజ్ఞే, తయోస్తుమధ్యే తయోస్తు పూర్వయోస్తు మధ్యేతత్సమం దక్షిణతః సమశాదేవసిత మశ్విన్యాదిషు యదన్యతమం నక్షత్రం దృశ్యతే (౨౭) తే నేతి. తేన తథైవయుక్తాః నృణామబ్దశతమ్ తిష్ఠంతి. తేచ ద్విజాస్త్వదీయే కాలే అధునా మఘా ఆశ్రితా వర్తంతే. (౨౮)"

అని చెప్పియుండెను. ఈ వ్యాఖ్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"తూర్పుదిక్కున కగ్రము గలిగి శకటాకారముగఁ (ఒక చకటా బండియాకారముగ) గన్పట్టు 7 (యేఁడు) నక్షత్రముల సముదాయము సప్తర్షిమండలము. అందు కొంచెము మున్నతిగలిగి వానికగ్రమున అనగా శకటాకారముగ నుండిన యానక్షత్ర సముదాయమున యేడికోల మొదటనుండువాఁడు మరీచి. అతనికిఁ బశ్చిమముగ వంగిన కాఁడిమూఁపువలె నుండువాఁడు భార్యాయుతుఁడగు వసిష్ఠుఁడు. ఆతనికి బశ్చిమంబునఁ గొంచము త్తరముగ (యేడికోలమూల) నుండువాఁడు అంగిరసుడు. ఆతనికి బశ్చిమమున చతురశ్రమముగ గన్పట్టు నాలుగు తారలయం దీశాన్యమునం దుండువాఁడు అత్రి. అతనికి దక్షిణమునఁ బులస్త్యుఁడు. ఆపులస్త్యునకు బశ్చిమమునఁ బులహుఁడు. ఆతనికు త్తరమున క్రతువు. వీరు తూర్పుదిక్కున నుదయమగు సమయమునఁ దొల్దొల్తఁ జూడంబడు వారు పులహాక్రతువులు. వారికి (పులహాక్రతువులకు) మధ్య సమముగా వారికి (పులహాక్రతువులకు) ముందుభాగమున అనగా యెదురుగా దక్షిణముగా నుండిన అశ్విన్యాది నక్షత్రములలో నేనక్షత్రము గన్పట్టునో యా నక్షత్రమున సప్తర్షులుండినట్లు జెప్పబడుచున్నది. అటుల ఒక్కొక నక్షత్రమున వారు (సప్తర్షులు) మానవకాలమున శతవత్సరములుందురు. ఇవ్విధముగ నీ (పరీక్షితుని) కాలమున సప్తర్షులు మఘయందుండిరి."

అని యర్థమిచ్చుచున్నది. మఱియు విష్ణుపురాణమున కాత్మప్రకాశికాఖ్యవ్యాఖ్యనురచించుపట్టున శ్రీధరస్వామి యాశ్లోకములకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"సప్తర్షీణాం స్థితిః శకటాకార కారాసప్తకం మునిమండలం. ప్రాగగ్రే తత్రమండలే ఈషాస్థానీయః ప్రాచ్యాం మరీచిః. తతః పశ్చాన్న ప్రయుగకంధరాకారో వసిష్ఠః సభార్యః. తతః పశ్చాదీషదున్నత ఈషా మూలస్థానీయోఽంగిరాః. తదాసన్న పశ్చిమచతుష్కోణశ్చ ఐశాన్యే అత్రిః. అత్రేర్యామ్యః పులస్త్యః. పులస్త్యాత్పశ్చిమః పులహః తదుదీచ్యశ్చతుష్కో-వాయవ్యే క్రతుః. వసిష్ఠా ద్యామ్యా సూక్ష్మతారా అరుంధతీ. తత్రమండలే ఉక్తంచ పూర్వభాగే మరీచిర్భగవాన్ అపరభాగే స్థితో వసిష్ఠోస్మాత్పర తోఽంగిరాః. తతోఽత్రిస్తస్యాసన్నః. పులస్త్యపులహః క్రతుర్భగవానాసన్నా నుక్రమేణ పూర్వాద్యాస్తారావసిష్ఠవర ముపాశ్రితారుంధతీ సాధ్వీస్థితేతి; ఏవంస్థితే.—యౌ పూర్వోదయే ప్రథమందృశ్యాపులస్త్య క్రతుసంజ్ఞౌ మునీశకటస్య పశ్చాత్యౌ తథాపి పూర్వం ఉదితౌ దృశ్యేతే. మధ్యేగగన మధ్యే-తయోః తాభ్యాం సమంసమదక్షిణోత్తర రేఖాయాం య దశ్విన్యా ద్యన్యతమం నక్షత్రమార్జవే నావతిష్ఠతే,— తేననక్షత్రేణ తేయుక్తాః శతాబ్దంతిష్ఠంతి.—తేషాం ప్రిత్యక్షం శతాబ్దస్థిత్యుక్తిః కలిగతాబ్ద జ్ఞానో ద్దేశార్థా."

అని వివరించి చెప్పియున్నాఁడు. భాగవతపురాణమునకును, విష్ణుపురాణమునకును వ్యాఖ్యనురచించుపట్టున మూలమున గల 'నిశి' యనుశబ్దమును గమనింపక వదలియున్నాఁడు. భాగవతమునకు వ్యాఖ్యయగు భావార్థ దీపికాఖ్యవ్యాఖ్యననుసరించి పులహక్రతువులకు నడుమను సమముగా ముందరి భాగమున నక్షత్రమండలమునం దేనక్షత్రము గన్పట్టునో యా నక్షత్రమునందు సప్తర్షులుండినట్లు లెన్నఁదగియుండునని తెలియుచున్నది. విష్ణుపురాణమునకు వ్యాఖ్య యగు నాత్మప్రకాశి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాఖ్యవ్యాఖ్యననుసరించి పులహక్రతువులకు సమముగ నుత్తర దక్షిణముల కొక సరళరేఖను లిఖించిన యా రేఖ నక్షత్రమండలమునందలి యేనక్షత్రముకు సరిగానుండునో యానక్షత్రము నందు సప్తర్షులుండినటులఁ జెప్పఁదగియుండుననియుఁ దెలియు చున్నది. ఈ సిద్ధాంతము మూలమునఁ జెప్పఁబడిన విషయము నకు భిన్నముగఁ గన్పట్టుచుండెనని వేఱుగాఁ జెప్పనగత్యము లేదు. మూలమునఁ బూర్వమునఁ గన్పట్టు నక్షత్రములకు మధ్యను సమముగ నర్ధరాత్రమునఁ గన్పట్టు నక్షత్రమునందు సప్తర్షులుండినట్టు లెన్నవలసియుండునను భావమును సూచించుచుండ, 'పూర్వా' మనఁ 'దూర్పుదిశయం' దనియా లేక 'ముందరభాగము లేక యెదుటిభాగమునం'దనియా యను భిన్నాభిప్రాయములకు మూలమై భిన్నసిద్ధాంతములు బయలు దేఱె పరీక్షిత్తుకాలమున సప్తర్షులు కృత్తికానక్షత్రమునం దుండిరని శ్రుతర్షులును, మఖానక్షత్రమునం దుండిరని పురాణవేత్తలును, వృద్ధగర్గాదులును సిద్ధాంతములుజేసియుండిరి. ఆరెండు మతములవారును సప్తర్షుల చలనవిధానమును గుఱించియు, వారొక్కొక నక్షత్రమునందుండు కాలపరిమితినిగుఱించియు భిన్నాభిప్రాయులు గాక యేకాభిప్రాయులై యుండిరి. ఎవరి సిద్ధాంతము ననుసరించి కాలనిర్ణయములు గావించినను భేదము గన్పట్టక యొకేరీతిగాఁ గాలపరిమితులు దేలుచున్నవి. ఈ సిద్ధాంతములకును మూలమునకును భిన్నముగఁ బులహక్రతుపులకు సమముగ నుత్తరదక్షిణముల కొక రేఖనులిఖించిన యా రేఖ నక్షత్రమండలమునందలి యేనక్షత్రమునకు సరిగానుండునో యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నక్షత్రమున సప్తర్షులుండినట్లు భావింపవలసియుండునని యాత్మ ప్రకాశికాఖ్యవ్యాఖ్యకారుఁడు కడు ప్రయాసతోఁ గావించిన వ్యాఖ్యనుబట్టి సప్తర్షులు ముందునకు నడచుచుండిరను సిద్ధాంతమబయలుదేఱినట్లు లగపడుచున్నది. ఈవ్యాఖ్యను రచించిన శ్రీధరస్వామి యాశ్లోకములకుఁ బైని చెప్పఁబడిన

"యావ త్పరీక్షితో జన్మ యావ న్నందాభిషేచనమ్,
ఏతద్వర్ష సహస్రంతు జ్ఞేయం పంచాశదు త్తరమ్."

అను శ్లోకమునందుఁ బరీక్షిత్తు జన్మకాలములకును, నందుని పట్టాభిషేకమునకును నడుమంగల కాలవ్యవధియని చెప్పఁబడిన సంఖ్యను తెలియఁజేయు 'ఏతద్వర్షసహస్రంతు జ్ఞేయంపంచశతో త్తరమ్' అను పాదమునందలి 'పంచశతో త్తరమ్' అను వాక్యమునకుమారు లేఖకప్రమాదజనితమగు 'పంచాశదు త్తరమ్' అను పాఠాంతరమునుబట్టి యాశ్లోకములకుఁ దరువాత నందుని పట్టాభిషేకము మొదలు సప్తర్షులు పూర్వాషాఢానక్షత్రమునకు వచ్చువఱకుఁ గలివృద్ధియగునని చెప్పఁబడిన

" విపరీతాని దృష్ట్వాచ నిమిత్తానిహి పాండవః,
యాతే కృష్ణే చకారాథ సోఽభిషేకంపరీక్షితః.
ప్రయాస్యంతి యదాచైతే పూర్వాషాఢాం మహర్షయః,
తదానందా త్ప్రభృత్యేష కలిర్వృద్ధిం గమిష్యతి."

అను శ్లోకములనుబట్టి నందుని పట్టాభిషేకకాలమున సప్తర్షులు పూర్వాషాఢా నక్షత్రమునందుండినట్లు భావించి వానిని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సమన్వయము జేయుతలంపునఁ బ్రయత్నపూర్వకముగ నట్టి వ్యాఖ్యానము గావించియుండినట్టు లగపడెడిని. మఘానక్షత్రము నుండి, క్రమముగ లెక్కించిన పూర్వాషాఢానక్షత్రము పదునొకండవ నక్షత్రమగుచున్నది. దీనినిబట్టి పరీక్షిత్తు జననము మొదలు మహాపద్మనందుని పట్టాభిషేకమునాటికి పదునొకండవశతాబ్దము జరుగుచుండినట్టుల గన్పట్టుటచే దానికనుగుణముగనుండునటుల

"యావత్పరీక్షితో జన్మ యావన్నందాభిషేచనమ్,
ఏత ద్వర్ష సహస్రంతు జ్ఞేయం పంచశతోత్తరమ్."

అను శ్లోకమునందు "పదిహేనువందల వత్సరముల కాల వ్యవధి" యని తెలియజేయు "ఏతద్వర్షసహస్రంతుజ్ఞేయం పంచశతోత్తరమ్" అను వాక్యములను "పదివందల యేబది వత్సరముల కాలవ్యవధి" యని తెలియఁజేయునటుల మూలమునందలి 'పంచశతోత్తరమ్' అను వాక్యమును 'పంచాశదుత్తరమ్' అని సవరణఁజేసియుందురని గన్పట్టుచున్నది. ఇయ్యదియే తర్వాతికాలమునందు సప్తర్షులు వెనుకకు నడచుటలేదనియు, ముందునకు నడచుచుండిరనియు సిద్ధాంతము బయలుదేఱుటకు కారణమయ్యెండెను. శ్రీధరస్వామియు నట్టి భ్రమ ప్రమాదములకు వశుఁడై నటులఁ గన్పట్టెడి. ఈ యాత్మప్రకాశికాఖ్యవ్యాఖ్యనురచించిన శ్రీధరస్వామి భాగవతమునకు భావార్థదీపికాఖ్యవ్యాఖ్యను రచించుసందర్భమున పరీక్షిత్తు జన్మకాలమునకును మహాపద్మనందుని పట్టాభిషేకకాలమునకును నడుమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గల కాలవ్యవధి (౧౧౧౫) పదునోకండువందల పదియైదు వత్సరము లయినటులఁ గన్పట్టు

"ఆరభ్య భవతో జన్మ యావన్నందాభిషేచనమ్,
ఏతద్వర్ష సహస్రంతు శతం పంచదశోత్తరమ్.''*

అను శ్లోకమునకు

"వర్ష సహస్రం పంచదశోత్తరం శతంచేతి కయాఽపివివక్షయా అవాంతరసంఖ్యేయమ్.- వస్తుతస్తు పరీక్షిన్నందయో రంతరం ద్వాభ్యాం నూనంవర్షాణాం సార్ధసహస్రంభవతి. యతః పరీక్షిత్ సమకాలం మాగధంమార్జారి మారభ్య రిపుంజయాంతా వింశతి రాజానః సహస్రవత్సరంభోక్ష్యంతీ త్యుక్తం నవమస్కంధే "యేబార్హద్రథభూపాలాః భావ్యాః సహస్రవత్సరమ్.'' ఇతి తతః పరంపంచప్రద్యోతనా "అష్టాత్రింశోత్తరంశతం,'' శిశునాగాశ్చ "షష్ట్యుత్తరశతత్రయం భోక్ష్యంతి పృథివీమ్'' ఇతి ఆత్రైవోక్తత్వాత్."

అని వ్యాఖ్యను రచించియుండెను. ఈవ్యాఖ్య

"పదునొకండువందలపదియైదు సంవత్సరముల సంఖ్యను విమర్శించిన తప్పుసంఖ్య యగుచున్నది. పరీక్షిత్తునకును నందునకును నడుమఁగల కాలము రెండుతక్కువ పదియైదు వందల సంవత్సరము లగుచున్నది. పరీక్షిత్తునకు సమకాలికుడగు మార్జారిమొదలు రిపుంజయునివఱకిరువదిమంది రాజులు మగధ రాజ్యమును వేయివత్సరములు పరిపాలన సల్పియుండిరి. బార్హద్రథులు వేయివత్సరములు పరిపాలన సల్పియుండిరని నవమస్కం

* భాగ. ౧౨ స్కం. ౨ అధ్యా ౨౬ శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ధమునఁ జెప్పఁబడియుండెను. వారి పిమ్మట నైదుగురు ప్రద్యో తనులు 138 సంవత్సరములును, శిశునాగులు 360 సంవత్సర ములును పృథివిని బాలించియుండిరి.ఆ కారణమున 1115 సంఖ్య తప్పు సంఖ్య యగుచున్నది" అను భావము నిచ్చుచున్నది. కావున ప్రథమపాఠము "ఏతద్వర్ష సహస్రంతు జ్ఞేయం పంచశ తోత్తరమ్" అనియే స్పష్టముగఁ గన్పట్టుచున్నది.

విష్ణుపురాణము 4 వ అంశము 23 వ అధ్యాయమున జెప్పబడిన విషయములనుబట్టి బార్హద్రథులు భారతయుద్ధానం తరము మగధదేశమును 1000 సంవత్సరములు పాలించినట్టును, వారి యనంతరము ప్రద్యోతనులు 138 సంవత్సరములును, ప్రద్యోతనుల యనంతరమున శిశునాగులు 362 సంవత్సరము లును బాలించినటుల 24 అధ్యాయముననను జెప్పఁబడియున్నది. ఈవాక్యములనుబట్టి పరీక్షిత్తు మొదలు మహాపద్మనందుని పట్టా భిషేకమువఱకు 1500 సంవత్సరములు గడచినట్టు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. పిమ్మట పరీక్షిత్తునకును మహాపద్మనందున కునుగల కాలవ్యవధినిఁ దెలియఁజేయుచు "యావత్పరీక్షితో జన్మ....." అను శ్లోకమునఁ జెప్పఁబడిన "ఏతద్వర్షసహ స్రంతుజ్ఞేయం పంచాశదుత్తరమ్" అను వాక్యమునందలి"పం చాశదుత్తరమ్" అను వాక్యము "పంచశతోత్తరమ్" అను వాక్యమునకుమారు లేఖకప్రమాదజనితమని స్పష్టముగాగన్పట్టు చున్నది. అట్లుకాదనిన విష్ణుపురాణమునుజెప్పిన గ్రంథకర్త పరీ క్షిత్తు జన్మకాలమునుండి మహాపద్మనందుని పట్టాభిషేచనము వరకు నడుమఁగల కాలమున పరిపాలనసల్పిన రాజవంశముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొక్కయు రాజులయొక్కయు కాలపరిమితులను 1500 సంవత్సరములుగఁజెప్పుచు వానిమొత్తము 1050 సంవత్సరములని చెప్పియుండెననుట యసంభవమును, నసంగతమును నయియుండును. మఱియు కొన్ని వ్రాతప్రతులయం దీశ్లోకభాగము "ఏతద్వర్షసహస్రంతు జ్ఞేయం పంచశతోత్తరమ్" అనియే గన్పట్టుచున్నది.

ఇట్లు లేఖకప్రమాదజనితమగు భిన్నపాఠాంతరములుగల విష్ణుపురాణమునందలి శ్లోకమునుబట్టి పరీక్షిత్తు జన్మకాలమునకును, నందునిపట్టాభిషేకకాలమునకును నడుమగల కాలవ్యవధి 1050 సంవత్సరము లగునని కన్పట్టుటచేతను, పరీక్షిత్తుకాలమున సప్తర్షులు మఘానక్షత్రమునందుండినట్లు జెప్పబడియుండుటచేతను, నందుని పట్టాభిషేకకాలమున సప్తర్షులు పూర్వాషాఢా నక్షత్రమునందుండిరని భావించి మఘనుండి వరుసక్రమముగఁ బూర్వాషాఢానక్షత్రము పదునొకండవ నక్షత్రమయియుండుటచేతను సప్తర్షులొక్కొకనక్షత్రమున నూఱువత్సరములుందురని చెప్పబడియుండుటచేతను పరీక్షిత్తుజన్మకాలమునుండి నందుని పట్టాభిషేకకాలమునకు పదునొకండవ శతాబ్దము జరుగుచుండినట్టు లగపడుచుండుటచేతను, మూలమునఁగన్పట్టు భిన్నపాఠాంతరముల యథార్థరూపములఁగనుగొను ప్రయత్నములుగావింపక భ్రమప్రమాదములకులోనై ఆత్మప్రకాశికాఖ్యవ్యాఖ్యకారుఁడు సప్తర్షు లేనక్షత్రమున నుండునది కనుగొను విధానమున కడుప్రయాసతో గావించిన వ్యాఖ్యను పురస్కరించుకొని సప్తర్షులశ్వన్యాదినక్షత్రముల వరుసక్రమముగఁదక్కిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రహములవలెనే ముందునకు నడచుచుండినట్లులెంచి కొందఱు సిద్ధాంతములఁ గావించుచుండిరి.

సప్తర్షిమండలము తక్కిన గ్రహములవలె ముందునకు నడువక వెనుకకు నడచుచుండునటుల హైందవుల సిద్ధాంతమయ్యుండెనని కొందఱు పాశ్చాత్యసిద్ధాంతులుసయితమంగీకరించియుండిరి.

సప్తర్షిమండలము వెనుకకు నడచుచుండునా లేక ముందునకు నడచుచుండునాయను సిద్ధాంతభేదములట్లుండ సప్తర్షులేనక్షత్రమునందుండినది కనుగొనువిధానమున నీ దిగువ కనుబరచినరీతిని మూఁడు సిద్ధాంతభేదము లుండినట్టు లగపడుచున్నది.

౧. సప్తర్షులలోఁ దూర్పుదిక్కుగనుండు తారలకుమధ్య సమముగ నర్ధరాత్రమున నేనక్షత్రము గన్పట్టుచుండునో సప్తర్షులానక్షత్రమునందుందురని (ఇయ్యది పురాణవేత్తలు, వృద్ధగర్గాదుల మతమయినటు లగపడుచున్నది. పరీక్షిత్తుకాలమున సప్తర్షులు మఘానక్షత్రమునందుడిరని చెప్పియుండిరి.)

౨. సప్తర్షు లుదయించుసమయమున ముంగలిభాగమునఁ దోలుతోలుతఁగన్పట్టు పులహక్రతువులకుమధ్య సమముగ ముంగలిభాగమున నర్ధరాత్రమునం దేనక్షత్రము గన్పట్టునో యానక్షత్రమున సప్తర్షులుందురని. (ఇయ్యది శ్రుతర్షుల మతమయినటు లగపడుచున్నది. భావార్థ దీపికాఖ్యవ్యాఖ్యకారుఁ డీమతమునసుసరించి చెప్పియుండినట్టు లగపడెడిని. ఈసిద్ధాంతమువలన గలియుగాదిని అనఁగా పరీక్షిత్తుకాలమున సప్తర్షులు కృత్తికానక్షత్రమునందుండిరనుచున్నారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. సప్తర్షు లుదయించుసమయమున ముందరిభాగమున ద్రొల్లొత్తాల(గన్పట్టు పులహ(క్రతువులకుసమముగ దక్షిణో త్తరముల కొక రేఖను లిఖించిన యారేఖ యేనక్షత్రమునందుండునో యా నక్షత్రమున స ప్తర్షులుందురని.(ఇయ్యది విష్ణుపురాణమున కాత్మ ప్రకాశికాఖ్యవ్యాఖ్యకారుఁడు ప్రతిపాదించిన సిద్ధాంతము. ఈ సిద్ధాంతమునుబట్టియుఁ బరీక్షిత్తుకాలమున సప్తర్షులు మఘ యందే యుండిరనుచున్నారు. ఈసిద్ధాంత మే స ప్తర్షులు ముందు నకు నడచుచుందురను సిద్ధాంతము బయలుదేఱుటకుఁ గారణ మయినట్లు లగపడుచున్నది.)

ఈ సిద్ధాంతములననుసరించి ప్రస్తుతకాలమున స ప్తర్షు లే నక్షత్రమున నుండునది కనుఁగొని కాలనిర్ణయముజేయఁ బ్రయ త్నింతము. ప్రథమసిద్ధాంతము ననుసరించి స ప్తర్షులు ప్రస్తుతకా లమున అనఁగా క్రీ. శ. 1929—30 సంవత్సరమునకు సరియగు శుక్ల సంవత్సరమున హస్తానక్షత్రమున నుండినట్లును, రెండవసిద్ధాం తము ననుసరించి ఆర్ద్రానక్షత్రమునందుండినట్లును, మూఁడవ సిద్ధాంతము ననుసరించి పూర్వఫల్గునీ నక్షత్రమున నుండినట్లును గన్పట్టుచున్నది. ఆయాసిద్ధాంతముల ననుసరించి స ప్తర్షులాయా నక్షత్రములఁ బ్రవేశించి యాఱేఁడు(6)లై నట్లు నగపడుచున్నది.

స ప్తర్షు లొక్కొకనక్షత్రముననుండు కాలపరిమితినిగురిం చియు ప్రస్తుతకాలమున కొందరు భిన్నాభిప్రాయులై నట్లుగన్పట్టు చున్నది. పురాణాదులయందును, ప్రాచీనజ్యోతిషసిద్ధాంతగ్రం థములయందును స్థూలదృష్టిన శతవత్సరములకాలము స ప్తర్షు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లొకొక్కనక్షత్రమున నుందురని చెప్పఁబడియుండెను గాని వాస్తవమున నా వత్సరపరిమితి సరికాదనియు, ఒక్కొక్కనక్షత్రమున 160 వత్సరములపర్యంత ముండెదరనియు శ్రీమహోపాధ్యాయ ఆచంట వేంకటరాయ సాంఖ్యాయనశర్మగారు చెప్పియుండిరి.*వీ రట్టియభిప్రాయము గలిగియుండుటకు కారణము కలియుగమునందు 653 సంవత్సరములకు కురుపాండవులుండిరని చెప్పిన కల్హణపండితునివచనము లాధారముగఁగైకొని యుధిష్ఠిరునికాలమున సప్తర్షులు మఘయందుండినటులఁ జెప్పబడియుండుటచేతను, తామూ వ్యాసమును వ్రాయుకాలమున సప్తర్షులు మఘయందుండిరని యెంచి, యుధిష్ఠిరుని కాలమునుండి తమ కాలమువఱకు సప్తర్షులు నక్షత్రమండలము నొకసారి చుట్టివచ్చి తిరిగి రెండవయావృత్తియందు మఘానక్షత్రమునందుండినటుల భావించి, కాలనిర్ణయముగావింపఁ దలపెట్టుటయేగైనటులఁ గన్పట్టెడి. సప్తర్షులొకసారి నక్షత్రమండలమును చుట్టివచ్చి మఘయందుచేరిరనిన పురాణాది ప్రాచీనవాఙ్మయమున చెప్పఁబడిన పరిమితిననుసరించి యుధిష్ఠిరుని కాలమునుండి తమకాలమువఱకు ఇఱువదియేఁడు శతాబ్దములు గడచి యిఱువదెన్మిదవ శతాబ్దము జరుగుచుండినటులఁ గన్పట్టును. దానినిబట్టి క్రీ. పూ. 8 శతాబ్దములో యుధిష్ఠిరుఁడుండినటులఁ జెప్పవలసి వచ్చును. ఈచిక్కును దాటుకొనుటకై పురాణాదులలో చెప్పఁబడిన కాలపరిమితి స్థూలదృష్టితోఁ జెప్పఁబడియుండెననియు సరి కాదనియు త్రోసిపుచ్చి కలియుగాబ్దము 653 సంవత్సరము

* శారద Vol. 2, part 3, 4 & 5.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుండి తమకాలమునకు నలువదినాలవశతాబ్దము జరుగుచున్నట్టు లగపడుచుండుటచే సప్తర్షు లొక్కొక నక్షత్రమున నూటయిరువది సంవత్సరములకంటె యెక్కువకాలముండెదరని గణితము చేసియుండిరి. వీరును సప్తర్షు లేనక్షత్రమున నుండునది కనుఁగొను విధానమున తృతీయసిద్ధాంతము ననుసరించియుండినటులఁ గన్పట్టెడి.

క్రి. శ. 1931 వ సంవత్సరమున సప్తర్షులు పూర్వఫల్గునీ నక్షత్రమున సంచరించుచుండినట్లు బ్రహ్మశ్రీ పోలూరు వెంకట సుబ్బయ్యశాస్త్రిగారిచే గుణింపఁబడిన ప్రజోత్పత్తినామసంవత్సరపంచాంగమునం దిట్లు జెప్పఁబడియున్నది:—

"పౌర్ణమ్యాం మార్గశీర్షేహ్ని దృష్టాస్సప్తర్షయో యుతాః, ఫల్గున్యా పూర్వయా నేత్రాగ్ని గగ నేషు (5032) సమేకలౌ.

సప్తర్షీణాంతు యా పూర్వౌ దృశ్యేతేహ్యుదితేదివి, తయోస్తు మధ్యే నక్షత్రం దృశ్యతే యత్సమంనిశి.

ఋషయస్తేన తిష్ఠంతి శతమ్నం మాసరుద్రకం (1100), తత శ్చభగణ స్తేషాంశా సభా రాబ్దసమ్మతః. (2475:).

యదాపురామఘా స్వాసన్ త్తదాకృష్ణో దివంగతః, యస్మిన్కృష్ణోదివంయాత స్తస్మిన్నేవ తదాహని,

ప్రతిపన్నంకలేర్యుగమితి పరాశరోబ్రవీత్,

చకారసుస్ఫుటంతత్తు కల్యాణానంద భారతీ." †

వీరి సిద్ధాంతమునుబట్టి ప్రస్తుతకాలమున సప్తర్షులు పూర్వఫల్గునీనక్షత్రమునందుండినటులఁ జెప్పుచున్నారు. వీరు మూఁ

---

† ప్రజోత్పత్తినామసంవత్సర పంచాఙ్గమ్. ౨౧ పేజీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డవసిద్ధాంతమగు "సప్తర్షు లుదయించుసమయమున ముంగలి భాగమునఁ దొలుతొలుతఁ గన్పట్టు పులహక్రతువులకు సమముగ దక్షిణోత్తరముల కొకరేఖను లిఖించిన యారేఖ యేనక్షత్రమునందుండునో యా నక్షత్రమున సప్తర్షులుందురు" అని విష్ణుపురాణమునకు వ్యాఖ్యయగు ఆత్మప్రకాశికాఖ్యవ్యాఖ్యకారుని మతము ననుసరించుచుండిరనుట స్పష్టము. ప్రస్తుతకాలమున నీసిద్ధాంతము ననుసరించి పులహక్రతువులకు సమముగ ఉత్తర దక్షిణముల కొకరేఖను లిఖించిన నయ్యది పూర్వఫల్గునీ నక్షత్రమునందుండినట్లే గన్పట్టును. ఈ సిద్ధాంతవాదులును బరీక్షిత్తు కాలమున సప్తర్షులు మఘానక్షత్రమునందుండినటులనే చెప్పుచున్నారు. మఱియు సప్తర్షు లశ్విన్యాదినక్షత్రముల వరుసక్రమముగఁ దక్కిన గ్రహములవలెనే ముందునకు సంచరించుచుందురను సిద్ధాంతమును బ్రతిపాదించుచున్నారు. కలియుగము ప్రవేశమయి యిప్పటికి 5032 (ఐదువేల ముప్పదిరెండు) వత్సరములు అనఁగా నేఁబదియొకటవ శతాబ్దము జరుగుచున్నట్టు లొప్పుకొనుచున్నారు. మహాభారతయుద్ధ మంతకుపూర్వమే జరిగియుండెననియు నొప్పుకొనుచున్నారు. ఇఁక వీరిసిద్ధాంతము ననుసరించి చూచిన పరీక్షిత్తుకాలమునుండి యిప్పటివఱకు సప్తర్షులు నక్షత్రమండలమును రెండుపర్యాయములు చుట్టివచ్చి మూఁడవయావృత్తిలో మఘనుండి రెండవనక్షత్రమగు పూర్వఫల్గునీనక్షత్రమునఁ బ్రవేశించినట్టు లగపడుచున్నది. దీనింబట్టి సప్తర్షు లేఁబదియేఁడు నక్షత్రములలో సంచరించి యేఁబదియావ (27 + 27 + 2) నక్షత్రమునకు వచ్చినట్టు లగపడుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సప్తర్షులొక్కొక్క నక్షత్రమున నూఱుసంవత్సరములకాలము సంచరించెదరని పురాణాది ప్రాచీనవాఙ్మయమునఁ జెప్పఁబడిన పరిమితిననుసరించి పరీక్షిత్తుకాలము మొదలు ప్రస్తుతకాలము వఱకు నేఁబదిమైదు శతాబ్దములు గడచి యేఁబదియాఱవ శతాబ్దము జరుగుచున్నట్టు లగపడుచున్నది. వీ రాధారముగఁ గైకొనిన విష్ణుపురాణమునందు సైతము

"తేన సప్తర్షయో యుక్తా స్తిష్ఠంత్యబ్ద శతంనృణామ్,
తేతు పారీక్షితేకాలే మఘాస్వాసన్ ద్విజోత్తమ" *

అనియే చెప్పఁబడియున్నది. ఆత్మప్రకాశికాఖ్యవ్యాఖ్య కారుఁడును ఆకాలపరిమితి నంగీకరించియే చెప్పియున్నాఁడు. ఈసిద్ధాంతము ననుసరించి కాలనిర్ణయముఁగావించిన కలియుగాదినుండి యిప్పటికి యేఁబదిమైదు శతాబ్దములు గడచిన టుల గన్పట్టుచున్నది. ఇయ్యది కలియుగము ప్రారంభమయి యిప్పటికి 5031 (అయిదువేల ముప్పదియొకటవ) సంవత్సరము జరుగుచున్నదను విషయమునకు ప్రతిబంధకముగ నున్నది. దీనింబట్టి వాస్తవముగజరుగుచున్న కాలపరిమితికంటె నాలుగు శతాబ్దముల పైకాలమెక్కువగ జరుగుచున్నటుల గన్పట్టుచున్నది. ఈచిక్కును దాటుకొనుటకు సప్తర్షులొక్కొకనక్షత్రమున నూఱుసంవత్సరములు సంచరించుచుందురని ప్రాచీనవాఙ్మయమున గన్పట్టు సిద్ధాంతమును రూపుమాపి ఒక్కొకనక్షత్రమునఁ బదునొకండువందల (1100) మాసములుందురనియు, నక్షత్ర

---

*విష్ణు. 4. అం. 24 అధ్యా-106 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మండలమును 2475 (ఇరువదినాలుగునందల డెబ్బదియైదు) వత్సరములకుఁ జుట్టివచ్చెదరనియు,

"తేన సప్తర్షయోయుక్తా స్థిష్యంత్యబ్దశతం నృణామ్".

అను మూలమునందలి శ్లోకపాదమునకు

"ఋషయస్తే వతిష్ఠంతి శతఘ్నంవాసరద్రికం (౧౧౦౦వాసా:)
తతశ్చభగణస్తేషాం శాసభారాబ్దసమ్మితః (౨౪౭౫సం.)"

అనుపాఠాంతరముల నిర్మించి తమసిద్ధాంతము ననుసరించి కాల పరిమితిని సరిపుచ్చుచున్నటు లగపడుచున్నది. ఆత్మప్రకాశి కాఖ్యవ్యాఖ్యను రచించిన శ్రీధరస్వామిమూలమున లేఖకప్ర మాదజనితమగు శ్లోకమునందలి వాక్యములను మార్పుఁగావిం చకయే దానినిసమర్థించుటకై సప్తర్షు లేనక్షత్రమున సంచరించు చుందురో కనుఁగొను విధానమునుగుఱించి కడుప్రయాసపూర్వ కముగఁ బ్రయత్నపూర్వకముగ మూలమునకు భిన్నముగఁ బులహక్రతువులకుఁ సమముగ నుత్తరదక్షిణముల కొకరేఖను లిఖించిన యారేఖ యేనక్షత్రమునందుండునో యానక్షత్రమున సప్తర్షులు సంచరించుచున్నటులఁ దెలిసికొనవలసియుండునని వ్యాఖ్యను రచించియుండెను. కాని తనకాలమున నేనక్షత్రము నందుండినదియుఁ జెప్పినవాఁడుకాఁడు. ఆవిధానము ననుసరించి కాలనిర్ణయములను గావించుపట్టునఁ గల్గెడు ప్రతిబంధకముల నుండి తప్పించికొనుటకై మూలమున చెప్పఁబడినకాలపరిమితు లనే తప్పని తుడిచివైచి నూతనకాలపరిమితుల నేర్పాటుఁగావిం చుటకు మూలములనే మార్చవలసివచ్చుచున్నది. ఇట్లు మనము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతిపాదించు సిద్ధాంతముల కనుకూలించునట్లు మూలమునఁ జెప్పఁబడిన విషయములనే మనయిచ్చవచ్చినటుల మార్పులుఁ గావించుచుండిన ప్రాచీనాధునాతన కాలములకును అధునాతన ప్రాచీనకాలములకును, సరిపుచ్చుట కవకాశములేకుండునా?మన ప్రాచీనవాఙ్మయమునఁగన్పట్టుభిన్న భిన్న పాఠాంతరములు తామట గావింపఁదలఁచిన సిద్ధాంతముల కనుకూలించునట్లు కొందఱు పండితవరేణ్యు లిట్లేమార్పులుఁగావించియుందురని చెప్పెడు వారి వచనములయందేమాత్రమైనను యథార్థముండకపోవునా యని తలంచుట కవకాశములేక పోలేదు.

మఱియు సప్తర్షులొకసారి నక్షత్రమండలమును చుట్టి వచ్చుకాల మొకసప్తర్షియుగమనియు, నీ సప్తర్షియుగము దేవ కాలమానమున నేఁడుదివ్యవత్సరముల యాఱుదివ్యమాసముల కాలమగుచుండెననియుఁ జెప్పబడియుండెను. ఒక్కొక దివ్య వత్సరము మున్నూటయఱువది (360) మానవాబ్దములకాల మనియుఁ జెప్పఁబడియుండెను. ఈ గణితపద్ధతిననుసరించి సప్తర్షి యుగము అనఁగా సప్తర్షులొకసారి 27 (యిఱువదియేఁడు) నక్ష త్రములను జుట్టివచ్చు కాలపరిమితి దివ్యమానవత్సరపరిమితిని బట్టిచూచినను 2700 ($360 \times 7\frac{1}{2}$) ఇఱువది యేఁడువందల మానవాబ్దములగుచున్నది. ఇయ్యది సప్తర్షులొక్కొక నక్షత్ర మున మానవాబ్దమున నూఱేడులుసంచరించుచుందురని మూల మునఁజెప్పఁబడిన పరిమితి కన్ని విధముల సరిపోవుచున్నది. దీనిం బట్టి సప్తర్షులొక్కొకనక్షత్రమునఁ బదునొకండువందల మాస ములుందురనియు, నిఱువదినాలుగువందలడెబ్బదియైదు వత్స

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రములకొకసారి నక్షత్రమండలమును చుట్టివచ్చుచుందురనియు గావించెడు గణితము సరికాదని స్పష్టముగఁ గన్పట్టుచున్నది. మఱియు పరీక్షిత్తుకాలమున మఘయందుండినసప్తర్షులు ప్రస్తుతకాలమునఁ బూర్వఫల్గునియం దుండిరనియు, సప్తర్షులశ్వన్యాది నక్షత్రముల వరుసక్రమముగ ముందుకు నడచుచుందురనియుఁ గావించెడు సిద్ధాంతములును సరిగావనియు కన్పట్టుచున్నది. ఈ సిద్ధాంతప్రతిపాదనకు కారణమగు శ్రీధరస్వామి ఆత్మప్రకాశికాఖ్యవ్యాఖ్యను రచించుకాలమున నాసిద్ధాంతము ననుసరించి సప్తర్షు లేనక్షత్రమునందుండినదియు కనుఁగొని కాలనిర్ణయము గావించిచూచిన తాముసూచించినవిధానమునందలి లోపమును శ్రీధరస్వామి గ్రహించియే యుండును. శ్రీధరస్వామియట్లు కనుఁగొనుటకు ప్రయత్నించినట్లు గన్పట్టుటలేదు. వీరిసిద్ధాంతము ననుసరించిచూచిన పరీక్షిత్తుకాలమున సప్తర్షులు మఘయందు గాక పుష్యమినక్షత్రమునందుండెననియు వెనుకనడకతో సప్తర్షులు సంచరించుచుందురనియు చెప్పిన సరిపోవును.

మఘయందుండినట్లును, శ్రుతర్షులు పురాణవేత్తలు, వృద్ధగర్గాదిసిద్ధాంతులును పరీక్షిత్తుకాలమున సప్తర్షులు కృత్తికయందుండినట్లును జెప్పియుండిరనుచున్నారు. ఈభేదమిదివరలోఁ జెప్పియుండినట్లు సప్తర్షులుండునక్షత్రమును కనుఁగొనువిధానమునందుగల భిన్నాభిప్రాయములఁబట్టి కలిగియుండెను. సప్తర్షులుండు నక్షత్రమును కనుగొను విధానమునఁగల సిద్ధాంతభేదములలో మొదటిసిద్ధాంతమును అనఁగా సప్తర్షులలో తూర్పు దిక్కుగనుండు తారలకు సమముగ నర్ధరాత్రమున గన్పట్టు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నక్షత్రము సప్తర్షులుండు నక్షత్రమనియెడు సిద్ధాంతమును నసరించి పురాణవేత్తలు వృద్ధగర్గాదులును పరీక్షిత్తుకాలమునందు మఘయందుండిరనియు, రెండవసిద్ధాంతమును అనఁగా సప్తర్షులుదయించుసమయమున ముంగలిభాగమునఁ దొలుతోలుతఁగన్పట్టు పులహాక్రితువులకు మధ్యను సరిగా నెదుటిభాగమునం దర్ధరాత్రిమున గన్పట్టునక్షత్రము సప్తర్షులుండు నక్షత్రమనియెడి సిద్ధాంతమునను సరించి శ్రితర్షులు పరీక్షిత్తుకాలమున సప్తర్షులు కృత్తికయందుండిరనియుఁ జెప్పియుండినటు లగపడుచున్నది. అయావిధానముల ననుసరించిచూచిన ప్రస్తుతకాలమున వృద్ధగర్గాదుల మతమునను సరించి హస్తానక్షత్రిమునందును, శ్రితర్షులమతము ననుసరించి ఆర్ద్రానక్షత్రమునందును, సప్తర్షులు సంచరించుచుండినట్లు గన్పట్టుచున్నది. ఇఁక వీనినిబట్టి కాలనిర్ణయముజేయఁ బ్రియత్నింతము.

ప్రిథమసిద్ధాంతమునుబట్టి అనగా వృద్ధగర్గాదుల మతము ననుసరించి ప్రస్తుతకాలమున హస్తానక్షత్రమునను౦డు సప్తర్షులు, తక్కినగ్రహములవలెనే ముందునడకతో సంచరించుచుందురను వారిసిద్ధాంతము ననుసరించిచూచిన మఘనుండి హస్తానక్షత్రము నాలవ నక్షత్రిమగుటచే వార లొకసారి నక్షత్రిమండలమును చుట్టివచ్చి రెండవ యావృత్తిలో హస్తానక్షత్రమునకు వచ్చియుందురని దలఁచిన ముప్పదియొక్క నక్షత్రిములకాలము—అనఁగా నొక్కొక నక్షత్రిమున నూఱేఁడులుందురని చెప్పఁబడియుండుటచే పరీక్షిత్తుకాలమునుండి యిప్పటికి ముప్పదియొకటవ శతాబ్దము జరుగుచుండినటు లగపడును. కలియుగప్రవేశమై యిప్ప

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టికి 5032 సంవత్సరము లయ్యుండెనని యంద రంగీకరించు చున్నారు. పరీక్షిత్తు కలియుగప్రవేశకాలమునకు బూర్వము ము ప్పదియేడు వత్సరముల క్రిందట ననఁగా మహాభారతయుద్ధము జరిగిన సంవత్సరముననే జననమందియుండెనని చెప్పఁబడియుండు టచే పరీక్షిత్తుకాల మిప్పటికి 5032 సంవత్సరములకు తక్కువ కాలము కానేరదు. కావున పరీక్షిత్తుకాలమున మఘయందుం డిన సప్తర్షులు నక్షత్రిమండలమును రెండు పర్యాయములు చుట్టివచ్చి మూడవ యావృత్తిలో హస్తానక్షత్రిమునకు వచ్చి యుండిరని చెప్పవలసివచ్చుచున్నది. అట్టులైన పరీక్షిత్తుకాలము నుండి సప్తర్షులు 58 (27 + 27 + 4) నక్షత్రిముల కాలము- అనఁగా యేఁబదియెనిమిది శతాబ్దములకాలము గడపియుండి నటుల గన్పట్టుచున్నది. ఇయ్యది అన్నివిధముల చరిత్రాంశము లకు విరుద్ధముగ నుండినది. కాలనిర్ణయమున దాదాపుగ నేడు శతాబ్దముల కాలవ్యత్యాసము కన్పట్టుచున్నది. ఈ కాలవ్య త్యాసము సప్తర్షులు గ్రహములన్నిటివలెనే ముందుకు నడచు చుందురను వారి సిద్ధాంతము ననుసరించి గణితముచేయుట వలన కలుగుచున్నది. ఇఁక సప్తర్షులు వెనుకకు నడచుచుందు రను సిద్ధాంతముననుసరించి జూచెదము. మఘనుండి హస్తా నక్షత్రి మిఱువదియైదవ నక్షత్రిమగుచున్నది. సప్తర్షులు మొ దటి యావృత్తిలోనే మఘయందుండిరనిన నిప్పటికి పరీక్షిత్తు కాలమునుండి యిఱువదినాలుగు శతాబ్దములు గడచి యిఱువది యైదవశతాబ్దము జరుగుచున్నటు లగపడును. ప్రస్తుతము కలి యుగాబ్దము 5032 సంవత్సరము జరుగుచుండుటచే సప్తర్షు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లొకసారి నక్షత్రమండలమునుచుట్టివచ్చి రెండవయావృత్తిలో హస్తానక్షత్రమునకు వచ్చినట్లుజెప్పఁదగియున్నది. అటులైనచో సప్తర్షులు పరీక్షిత్తుకాలమునుండి యేఁబదియొక్క నక్షత్రములను చుట్టివచ్చి యేఁబదిరెండవ నక్షత్రమగు హస్తానక్షత్రమున (27 + 25) నుండిరనియు, పరీక్షిత్తుకాలమునుండి యేఁబదియొకటవ శతాబ్దము జరుగుచుండెననియు గన్పట్టుచున్నది. పరీక్షిత్తుకాలమున మఘయందుండిరి. యుధిష్ఠిరునికాలమునను మఘయందుండినట్లును, కలియుగప్రవేశమునకు పూర్వము 75 (డెబ్బదియైదు) వత్సరములకిందట మఘయందు ప్రవేశించియుండిరనియు, కలియుగము 25 (యిరువదియైదు) వత్సరములు గడచినపిమ్మట నాశ్లేషయందు బ్రవేశించియుండిరనియు చెప్పఁబడియుండెను. ప్రస్తుతకాలమున హస్తానక్షత్రమునందుఁ బ్రవేశించి యేఁడుసంవత్సరములు గడచియుండెను. దీనినిబట్టి మఘయందు సప్తర్షు లిప్పటికైదువేల నూటయేఁడుసంవత్సరముల (5032 + 75)కిందట ననఁగాఁ గ్రీ. పూ. 3177 (5107-1930) సంవత్సరమున బ్రవేశించియుండిరనియు, ఆశ్లేషానక్షత్రమున క్రీ. పూ. 3077 సంవత్సరమున బ్రవేశించియుండిరనుటయు సిద్ధము. దీనినిబట్టి సప్తర్షియుగమున ప్రస్తుతము యేఁబదిరెండవ శతాబ్దము జరుగుచుండినటుల గన్పట్టుచున్నది. ఇయ్యది అన్నివిధముల చరిత్రాంశములకు సరిపోవుచున్నది. ఈ గణితమునుబట్టి సప్తర్షులు మఘయందు కలియుగమునకుఁ బూర్వము డెబ్బదియైదు సంవత్సరములకాలమును కలియుగము ప్రారంభమైనతర్వాత 25 (యిరువదియైదు) వత్సరముల వఱకుండినట్లు స్పష్టముగఁ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దెలియుచున్నది. కావున సప్తర్షులు, పురాణవేత్తలు, వృద్ధగర్గాదులు జెప్పినటులఁ బరీక్షిత్తు యుధిష్ఠిరకాలములయందు మఘానక్షత్రమునందుండిరనియు, వారలొక్కొక నక్షత్రమున నూఱేండ్ల పర్యంతము సంచరించుచు వెనుకనడకతో నక్షత్రమండలమును చుట్టివచ్చుచుందురనియుఁ బ్రకృతకాలమున హస్తానక్షత్రమున సంచరించుచుండిరనియు జెప్పఁదగియున్నది.

సప్తర్షు లేనక్షత్రమున సంచరించునది కనుగొనువిధానమున రెండవ సిద్ధాంతము ననుసరించి పరీక్షిత్తుకాలమున సప్తర్షులు కృత్తికానక్షత్రమున నుండినట్లు శ్రుతర్షులయభిప్రాయమైనట్లు లిదివరలో కనఁబరచియుంటిమి. ఆ విధానమున ప్రస్తుతకాలమున సప్తర్షులు ఆర్ద్రానక్షత్రమున సంచరించుచుండినటుల జెప్పియుంటిమి. సప్తర్షిమండలము ముందునకు నడచుచుండునని యెంచిన కృత్తికనుండి ఆర్ద్ర నాలవనక్షత్రమగుచున్నది. కలియుగము ప్రారంభమయి 5032 సంవత్సరము జరుగుచుండుట చేతను, కలియుగప్రారంభమున పరీక్షిత్తుని పట్టాభిషేకమగుట చేతను, పరీక్షిత్తు కాలమునుండి సప్తర్షిమండలము రెండుపర్యాయములు నక్షత్రమండలమునుచుట్టివచ్చి మూడవయావృత్తిలో ఆర్ద్రానక్షత్రమునకు వచ్చియుండినట్లు జెప్పవలసివచ్చుచున్నది. అట్లయినచో నిప్పటికిఏబదియేడు శతాబ్దములుగడచి ఏబదియెనిమిదవ శతాబ్దము(27 + 27 + 4)జరుగుచున్నటులఁ జెప్పవలసివచ్చుచున్నది. ఇయ్యది యథార్థముగ జరగినకాలమునకంటె దాదాపుగ నేడుశతాబ్దములకాల మెక్కుడుగ జరిగినటుల గన్పట్టుచున్నది. ఈవ్యత్యాసము సప్తర్షిమండలము ముందుకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నడచుచుండు నను వారల సిద్ధాంతము ననుసరించి గావించిన గణితమునుబట్టి కలుగుచున్నది. కావున వెనుకకు నడచుచుండు నను సిద్ధాంతము ననుసరించి గణితముజేసిన కృత్తికనుండి ఆర్ద్రి యిఱువదియైదవ నక్షత్రమగుచున్నది. కలియుగము ప్రారంభ మయి యేఁబదియొకటవ శతాబ్దము జరుగుచున్నట్లుఁ జెప్పఁబడి యుండుటచే సప్తర్షిమండలమొకసారి నక్షత్రమండలమును జుట్టివచ్చి రెండవయావృత్తిలో ఆర్ద్రియందు ప్రవేశించియుండె నని చెప్పిన యేబదియొక్క-శతాబ్దములు గడచి యేఁబది రెండవ శతాబ్దము (27 + 25) జరుగుచున్నటులఁ గన్పట్టుచున్నది. ఇయ్యది అన్నివిధముల చరిత్రాంశములకు సరిపోవుచున్నది. కావున సప్తర్షులు వెనుకకు నడచుచుందురనియు, ఒక్కొక్క నక్షత్రమున శతవర్షములుందురనియు స్పష్టముగ గన్పట్టుచున్నది.

ఈ రెండు సిద్ధాంతముల ననుసరించియు సప్తర్షులు వెనుకకు నడచుచుందురని యెంచిన నొకేకాలమునందు వారు (సప్త ర్షులు) కృత్తికానక్షత్రమునందుండిరని శ్రుతిర్షులును, మఘా నక్షత్రమునందుండిరని పురాణవేత్తలును వృద్ధగర్గాదిప్రాచీన సిద్ధాంతులును భావించిచెప్పుటకు సప్తర్షు లేనక్షత్రమునందుం డునదియు కనుఁగొను విధానమున వారిలో వారికిఁగల సిద్ధాంత భేదములే కారణమయియుండెనని స్పష్టముగఁ గన్పట్టుచున్నది.

యుధిష్ఠిరుని కాలము.

ప్రకృతము క్రీ. శ. 1929-30 సంవత్సరమునకు సరియగు శుక్లసంవత్సరమున సప్తర్షులు హస్తానక్షత్రమునందుండినట్లును,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హస్తానక్షత్రమునఁ బ్రవేశించి యూఱేఁడులై నట్లును దెలిసికొని యుంటిమి. సప్తర్షులు వెనుకకు నడచుచుందురని చెప్పఁబడి యుండుటచే హస్తానక్షత్రము యుధిష్ఠిరుని కాలమునందుండి నట్లు చెప్పఁబడిన మఘానక్షత్రమున కిఱువదియైదవ (25) నక్షత్రమగుచున్నది. సప్తర్షులొక్కొక నక్షత్రమున నూఱేఁడు (100) లుందురని చెప్పఁబడియుండుటచే నయ్యది యిఱువది నాల్గు (24) శతాబ్దముల కాలమగుచున్నది. అదియే యుధిష్ఠిరునికాలమని తలంచిన క్రీ. పూ. 470 (2400—1930) సంవత్సరప్రాంతమున యుధిష్ఠిరుని రాజ్యకాలమగునని చెప్పవలసి వచ్చుచున్నది. ఇయ్యది చరిత్రాంశములకన్నిటి కతిరిక్తముగ నుండును. కావున యుధిష్ఠిరుని కాలమునుండి సప్తర్షులొకసారి జ్యోతిశ్చక్రమును జుట్టివచ్చి రెండవయావృత్తి (Rotation) యందు మరల హస్తానక్షత్రమున కిపుడు వచ్చియుందురని చెప్పఁదగియుండును. పురాణములు మున్నగు హైందవవాఙ్మయమునం దట్లే చెప్పఁబడియుండెను. దీనింబట్టి యుధిష్ఠిరుని కాలమునుండి సప్తర్షు లిఱువదేఁడు నక్షత్రములఁ జుట్టివచ్చి తిరిగిమఘలోఁజేరి యటనుండి మరల రెండవ యావత్తిలో నిఱువదినాలుగు నక్షత్రములుదాటి యిఱువదియైదవ నక్షత్రమగు హస్తానక్షత్రమున నిప్పటికాఱేఁడుల క్రిందటఁ బ్రవేశించియుండిరని చెప్పిన యుధిష్ఠిరునికాల మిప్పటికి 51 (27 + 24) నక్షత్రములపై కాలము క్రిందట ననఁగా 5106 {(51 × 100) + 6} సంవత్సరముల క్రిందట నారంభమైయుండునని విశదమగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్నది. అది క్రీ. పూ. 3177 (5106-1929) సంవత్సర మగు చున్నది.

కలియుగప్రవేశమయి యిఱువదియైదు సంవత్సరములు గడచినపిమ్మట సప్తర్షులాశ్లేషానక్షత్రమునఁ బ్రవేశించినట్లును, యుధిష్ఠిరుఁడపుడు స్వర్గారోహణుండైనట్లును, యుధిష్ఠిరుని జ్ఞాపకార్థము లౌకికాబ్దమప్పుడే యేర్పాటుఁగావింపఁబడియుండిన ట్లును జెప్పఁబడియుండెను. మఘానక్షత్రపరిమితి శతవత్సరములగు టచే సప్తర్షులు క్రీ. పూ. 3077 (3177-100) సంవత్సరము నందాశ్లేషానక్షత్రమునఁ బ్రవేశించియుండినట్లుఁ దెలియు చున్నది. అయ్యదియే. అనఁగా క్రీ. పూ. 3077-76 యుధి ష్ఠిరుఁడు స్వర్గారోహణుండైనకాలమును,లౌకికాబ్ద (Laukika Era) మారంభమైనకాలమును నైనట్లును,యుధిష్ఠిరునికాలము క్రీ.పూ.3077 సంవత్సరముతో నంతమైనట్లును గన్పట్టుచున్నది. కలియుగమారంభమయిన 25 సంవత్సరములకుఁ దరువాత యుధిష్ఠిరుఁడు స్వర్గారోహణుండైనట్లు చెప్పఁబడియుండుటచేఁ గలియుగము క్రీ. పూ. 3102 (3077 + 25) సంవత్సరమునఁ బ్రారంభమైయుండెనని చెప్పఁదగియున్నది.

శ్రీకృష్ణనిర్యాణముతోఁ గలియుగము ప్రవేశించె ననియు, శ్రీకృష్ణ నిర్యాణమునువిని యుధిష్ఠిరుఁడు సింహాస నమునం దర్జునుని పౌత్రుఁడును, నభిమన్యునిపుత్త్రుఁడు నగు పరిక్షితుని పట్టాభిషిక్తునిఁగావించి సోదరులతోఁగూడి భూప్రద క్షిణముగావించుటకు బయలుదేఱియుండెననియుఁ జెప్పఁబడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండుటచేఁ బరిక్షితుని పట్టాభిషేకమును, శ్రీకృష్ణనిర్యాణమును గ్రీ. పూ. 3102 సంవత్సరమున జరగియుండెనని చెప్పఁదగియున్నది.

మఱియు భారతయుద్ధానంతరము యుధిష్ఠిరుఁడు ముప్పదియేడేండ్లు పరిపాలన మొనర్చియుండెనని చెప్పఁబడియుండుటచే యుధిష్ఠిరుని పట్టాభిషేకము క్రీ. పూ. 3139 (3102 + 37) సంవత్సరమున జరగియుండుననియుఁ జెప్పఁదగియున్నది. కావున మహాభారతయుద్ధము క్రీ. పూ. 3139 సంవత్సరప్రాంతమున జరగియుండునని చెప్పఁదగియున్నది.

ఇవి యన్నియుఁ బురాణములు మున్నగు హైందవ వాఙ్మయమునందుఁ జెప్పఁబడినకాలములకు సరిపోవుచున్నవి. మఱియు వరాహమిహరుఁడు క్రోడీకరించిన "ఆసన్‌మఘాసుమునయః" అను శ్లోకమునఁ బేర్కొనఁబడిన శకకాలము శకసామ్రాజ్య ప్రారంభకాలమగు క్రీ. పూ. 550 సంవత్సరమున నేర్పాటుకాఁబడిన శకకాలముతో గణితమువేసిన శకకాలమునకును యుధిష్ఠిరునకును మధ్యంగల కాలవ్యవధి 2526 (3076—550) సంవత్సరములగునని చెప్పంబడిన వత్సరసంఖ్యకును సరిపోవుచున్నది. కావున వరాహమిహిరునిచేఁ బేర్కొనఁబడిన శకకాలము, శకనృపకాలము, శకభూపకాలము, శకేంద్రకాలము ననునవి క్రీ. శ. 78 సంవత్సరమునుండి ప్రారంభమైన శాలివాహనశకకాలము కాదనియుఁ, గ్రీ. పూ. 57 సంవత్సరమునుండి ప్రారంభమైన విక్రమార్కశకకాలము కాద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నియుఁ, క్రీ. పూ. 457 సంవత్సరమునుండి ప్రారంభమయిన శ్రీహర్షశకకాలము కాదనియు, క్రీ. పూ. 550 సంవత్సరమున శకనుల సామ్రాజ్యప్రారంభకాలముతో నేర్పాటుకాఁబడిన శక కాలమగుననియుఁ జెప్పఁదగియున్నది.

కావున

1	మహాభారతయుద్ధకాలము	క్రీ. పూ.	3139 సం॥
2	యుధిష్ఠిరుని పట్టాభిషేకము	,,	3139 సం॥
3	పరీక్షితుని జన్మము	,,	3139 సం॥
4	శ్రీకృష్ణుని నిర్యాణము	,,	3102 సం॥
5	కలియుగప్రవేశము	,,	3102 సం॥
6	పరీక్షితుని పట్టాభిషేకము	,,	3102 సం॥
7	యుధిష్ఠిర స్వర్గారోహణము	,,	3077 సం॥
8	లౌకికాబ్దప్రారంభము	,,	3077 సం॥
9	శకకాలము, శకనృపకాలము, శకేంద్రకాలము, శకభూపకాలము - ప్రారంభము—	,,	550 సం॥
10	శ్రీహర్షశకప్రారంభము	,,	457 సం॥
11	విక్రమార్క శకప్రారంభము	,,	57 సం॥
12	శాలివాహనశకప్రారంభము	క్రీ. శ.	78 సం॥

అయినట్లుఁ గన్పట్టుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మహాభారతము—యుద్ధకాలనిర్ణయము.

ఇతరాధారములనుండి కురుపాండవులకు జరగిన మహాభారతయుద్ధకాలము క్రీ. పూ. 3139 సంవత్సరమునందయి యుండునని కనుఁగొని యుంటిమి. భరతఖండమునఁగల రాజులందఱు నేదేనొక పక్షమునవహించి కావించిన యమ్మహాసంగ్రామ మేవత్సరమున జరగియుండినది కనుఁగొనుట కేమేని నాధారములు మహాభారతమునందు గన్పట్టునేమో యన్వేషించి చూతము. మహాభారతయుద్ధమునకుఁ గథానాయకులగు కురుపాండవవీరులను గుఱించియు, వారలకు జరగిన యుద్ధమును గుఱించియు విపులముగవర్ణించి మహాకావ్యమును రచించిన మహనీయమూర్తి యితర విషయములఁ గనుఁగొనుటకుఁ గాల పరిస్థితులను దెలియఁజేసియుండెనని వానింబట్టి పలువురు భారత యుద్ధ కాలనిర్ణయము గావించునపుడు వాదోపవాదములు గావించుచుండ నా ఘోరసంగ్రామ మెపుడు జరగియుండినది తెలిసికొనుటకుం దగినకాలపరిస్థితులఁ దెలియఁజేయకుండెనా? తెలియఁజేయలేదనుకొనుట సంభావ్యమా? కాదు. నిక్కమగు భారతయుద్ధకాలము నెఱుంగుటకుం దగినకాలపరిస్థితులు మహాభారతమునఁ జెప్పఁబడియేయున్నవి. అయ్యవి యేవియో మనము తెలిసికొని భారతయుద్ధకాల నిర్ణయము గావించెదము. అట్లు నిరూపణమగు కాలనిర్ణయము మన మిదివఱలో నితరాధారములంబట్టి తెలిసికొనిన కాలనిర్ణయముతో సరిపోవునేమో కనుఁగొందము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మహాభారతయుద్ధకథన మెఱుంగని భారతీయుఁ డీభరత
ఖండమున లేఁడని తలంతము. అయినను బ్రస్తుత విమర్శనమున
కవసరమగునంతవఱకుఁ గథాభాగమును గైకొందము. మహా
భారతయుద్ధము రాజ్యవిభాగమునకై ధృతరాష్ట్ర నందనులగు
దుర్యోధనాదులకును, బాండుభూపతి నందనులగు యుధిష్ఠిరా
దులకును జరిగియుండెను. దుర్యోధనాదులు కౌరవు లనఁబఱ
గిరి. యుధిష్ఠిరాదులు పాండవు లనఁబఱఁగిరి. దుర్యోధనాదులు
నూర్వు రన్నదమ్ములు. దుర్యోధనుఁడు రారాజుగాఁ బరిపాలన
మొనర్చుచుండెను. దుర్యోధనాదుల తండ్రియగు ధృతరాష్ట్రుఁ
డంధుఁడు. యుధిష్ఠిరునకే ధర్మరాజనియుఁ బేరు. యుధిష్ఠిరు
నకు భీముఁడు, అర్జునుఁడు, నకులుఁడు, సహదేవుఁడు నను
వారు నల్వురు తమ్ములు. శ్రీకృష్ణ బలరాము లిద్దఱును
సోదరులు. వీరు విష్ణ్వంశసంభూతులని చెప్పఁబడియుండెను.
శ్రీకృష్ణుఁడు పాండవులపక్షమున మహాభారతయుద్ధమున బాం
డవమధ్యమునకు రథసారథ్యము వహించియుండెను. దుర్యోధ
నునకును, భీమునకును బలరాముఁడు గదాయుద్ధ విద్యను నేర్పి
యుండెను. శ్రీకృష్ణునకు ధర్మజ భీమార్జునుల తల్లియగు కుంతీ
దేవి మేనత్తయైయుండెను. శ్రీకృష్ణుని సోదరియగు సుభద్ర
యర్జునునకు భార్య.

కౌరవులు పాండవులతోఁ జూదమాడి పాండవుల నోడిం
చిరి. ఆ యోటమికిఁ బ్రతిఫలముగఁ బాండవులు పన్నెండు
సంవత్సరము లరణ్యవాసమును, నొకవత్సర మజ్ఞాతవాస
మును గడపిన తరువాత వారికిని- గౌరవులకును ఘోరసంగ్రా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జరిగియుండెను. ఆయుద్ధమున భారతవర్షమునంగల రాజులెల్లను నేదే నొకపక్ష మవలంబించి యుద్ధముఁ గావించియుండిరి. ఆ యుద్ధమునకు ముందు పాండవులు తమకు రావలసిన యర్ధరాజ్యమును బంచవలసినదని-న్యాయ్యమని, చెప్పి పరిష్కరించుటకయి శ్రీకృష్ణునిరాయబారిగా గౌరవులకడ కంపియుండిరి. శ్రీకృష్ణుని రాయబారమునవలనఁ బ్రయోజన మావంతయు గన్పట్టకుండుటచే యుద్ధమే శరణ్యమయ్యెను. అట్టియెడ నుభయపక్షములవారును యుద్ధసన్నాహములఁ గావించియుండిరి. కురుక్షేత్రమునం దుభయపక్షములవారికిఁ బదునెనిమిది దిననములు యుద్ధముజరగెను. కౌరవులపక్షమున భీష్ముఁడు పదినములు సర్వసేనాధిపత్యము వహించి ఘోరసంగ్రామముఁ గావించి పదియవనాటి సాయంత్రిము పాండవమధ్యమునిచే డిందువడిపోయెను. పిమ్మట ద్రోణుఁడు సర్వసేనానాయకుఁడై యైదుదినములు పోరాడి హతుఁడయ్యెను. అటుపైని రాధేయుఁడు సకల చమూపతియై రెండుదినములు పోరి నిహతుఁడయ్యెను. అంత బదునెనిమిదవనాఁటి పూర్వాహ్ణమున మద్రదేశాధీశుఁడగు శల్యుఁ డధ్వర్యమువహించి మధ్యాహ్నమున విగతజీవుండయ్యెను. ఆనాఁడే సాయంత్రసమయమున దుర్యోధనుఁడు భీమునితోఁగావించిన గదాయుద్ధమున మడిసెను. అమ్మహాసంగ్రామంబునఁ దక్కుంగలరాజన్యులును, బదునెనిమిదక్షౌహిణీల సైన్యమును హతమయ్యెను.

కురుపాండవులకు యుద్ధమే శరణ్యమని యెఱింగి వారి యుద్ధమును జూడ నిచ్చగింపక బలరాముఁడు గంగాతీరమునకుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జేరి పదునెనిమిదవ దినమునఁ దన శిష్యులగు దుర్యోధన భీమసేనులకు గదాయుద్ధము జరుగునని విని వారి గదాయుద్ధకౌశలమును జూచుటకై యుద్ధభూమి కరుదెంచియుండెను. దుర్యోధన వధానంతరము యుధిష్ఠిరుఁడు జయలక్ష్మినిఁ జేపట్టి పట్టాభిషిక్తుండై పరిపాలన మొనర్చియుండెను. పదియవనాఁడు యుద్ధమున భీష్ముఁడు పడిపోయి శరతల్పగతుఁడయి ఉత్తరాయనము వచ్చువఱకును వేచియుండి తదుపరి ప్రాణములఁ బాసెను. మహాభారతయుద్ధానంతరము ముప్పదియాఱు సంవత్సరములు గడచిన పిమ్మట శ్రీకృష్ణనిర్యాణము సంభవించెను. అపుడే కలియుగ మారంభమయ్యెను. శ్రీకృష్ణనిర్యాణమును విని యుధిష్ఠిరుఁడు రాజ్యమేలుటనుమాని కిరీటి పౌత్రుఁడగు (కుమారుని కుమారుఁడగు) పరీక్షితుని పట్టాభిషిక్తుఁ గావించి భూప్రదక్షిణంబొనర్చి కలియుగ మారంభమయి యిరువదియైదు (25) వత్సరములు గడచినతరువాత సప్తర్షు లాశ్లేషానక్షత్రమునఁ బ్రవేశించినపుడు స్వర్గారోహణముఁ గావించియుండెను. ఆయా సందర్భములలో మహాభారతయుద్ధ కథారచయిత చెప్పిన కాల పరిస్థితులను గమనించి చూతము.

1. దుర్యోధను సభకు శ్రీకృష్ణుఁడు కార్తికశుక్ల ద్వాదశినాఁడు రేవతీనక్షత్రయుక్త శుభలగ్నంబున రాయబారిగా వెడలి మరల యానాఁడే యుధిష్ఠిరుని దగ్గఱకు వచ్చినటులఁ జెప్పఁబడియున్నది.

"శ్లో॥ తతోవ్యపేతేతమసిసూర్యే విమల ఉద్గతే ।
మైత్రే ముహూర్తే సంప్రాప్తే మృద్వర్చిషి దివాకరే॥౬॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కౌముదే మాసి రేవత్యాంశరదం తేహిమాగమే ।
స్ఫీతసస్యసుఖేకాలే కల్యస్సత్త్వవతాం వరః ॥౭॥"*

మహాభారతమునకు వ్యాఖ్యను రచించిన నీలకంఠాచార్యులవా రీశ్లోకములకు వ్యాఖ్యను రచించుటలో "కౌముదే మాశి-కార్తికే । రేవత్యాం అర్జునస్య ఫల్గునీజాతస్య రేవతి మైత్రితారాభవతీతి ప్రసిద్ధమ్" అని చెప్పియున్నాఁడు, భీష్మపర్వము 18 అధ్యాయము 2.శ్లోకమునకు వ్యాఖ్యను వ్రాయుచు

"తత్రాఽయంనిష్కర్షః— కార్తిక శుక్లద్వాదశ్యాం రేవత్యా కృష్ణప్రయాణమ్"—

శ్రీకృష్ణుఁడు కార్తికశుక్లద్వాదశి రేవతీనక్షత్రమందు రాయబారమునకయి ప్రయాణించెననుట నిశ్చయము.

అని చెప్పియున్నాఁడు.

2. తరువాత దుర్యోధనుండు యుద్ధప్రయత్నములఁ గావించి తన సైన్యమును అమావాస్య యింక నేడుదినము లుండఁగాఁ బుష్యమీనక్షత్రమున కురుక్షేత్రగామియగుట కాజ్ఞాపించి యుండినటులఁ జెప్పఁబడియున్నది.

"శ్లో॥ ఆజ్ఞాపయంచరాజ్ఞస్తాఁ ।
పార్థివాఁ నష్టచేతసః ।

---

* మహాభారతము-ఉద్యోగపర్వము. 82 అధ్యా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరియాధ్వం వై కురుక్షేత్రం ।
పుష్యోఽ ద్యేతి పునః పునః॥"* 3

3. పిదప నేఁడవనాఁటి యనంతర మమావాస్య నాఁడు ఇంద్రాధిపత్యముంగల నక్షత్రమున యుద్ధమారంభ మయినటులఁ జెప్పఁబడియుండెను.

ఇందాధిపత్యముగల నక్షత్రము జ్యేష్టానక్షత్రమయి యున్నది.

"శ్లో॥ సర్వోషధి వనస్పీతః
పాలవానల్ప మక్షికః ।
నిష్పంకోరస వత్తోయో
నాత్యుష్ణః శిశిరస్సుఖః ॥ ౧౭
సప్తమాచ్చాపిదివసా
దమావాస్యా భవిష్యతి ।
సంగ్రామోయుజ్యతాం తస్యాం
తామాహుః శక్రదేవతామ్ ॥"1 ౧౮

4. మహాభారతయుద్ధ మారంభమైనపిదపఁ బదియవ నాఁటి సాయంత్రము భీష్ముఁడు మూర్ఛాగతుఁ డయ్యెను. (ఇయ్యది మార్గశీర్ష శుక్ల అష్టమి యగుచున్నది.) అంతభీష్ముఁడు శరతల్పగతుండై యుండి యుత్తరాయనము ప్రవేశమైనతరువాత నుసురులఁబాసినటులఁ జెప్పఁబడియున్నది.

---

* మహాభారతము- ఉద్యోగపర్వము. 149 అధ్యా.

1 (మహాభారతము ఉద్యోగపర్వము - ౧౪౧ అధ్యా)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

5. భీష్ముని యనంతరము ద్రోణుఁడు సకల సేనానాయకుండై యైదుదినములు యుద్ధముఁజేసి పదునయిదవ దినమున హతుఁడయ్యెను. (ఇయ్యది మార్గశీర్ష శుక్ల త్రయోదశి యగుచున్నది.)

"శ్లో॥ యుద్ధంకృత్వా మహద్ఘోరం
పంచాఽహాని మహాబలః ।
బ్రాహ్మణో నిహతో రాజన్
బ్రహ్మలోక మితోగతః ॥"1 ౧౪౩

6. పిమ్మటఁ గర్ణుఁడు చమూపతియై రెండుదినములు యుద్ధముఁ జేసి నిహతుఁడయ్యెను. (ఇయ్యది మార్గశీర్ష శుక్ల పూర్ణిమ యగుచున్నది.)

"శ్లో॥ తయోర్ద్వాది వసాయుద్ధం
కురుపాండవసేనయోః ।
కర్ణసేనాపతౌ రాజన్ ।
బభూవాఽద్భుత దర్శనమ్॥"2 ౧౪

7. ఆపిదపఁ బదునెనిమిదవనాఁటి పూర్వాహ్నమున శల్యుఁడును, సాయాహ్నమున దుర్యోధనుండును, యుద్ధముఁ జేసి హతులయిరి. (ఇయ్యది మార్గశీర్ష బహుళప్రతిపత్తు—పాడ్యమి,— యగుచున్నది.)

---

1 ద్రోణపర్వము - ౨౦౩ అధ్యా.

2 కర్ణపర్వము—౧ అధ్యా,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ తతశ్శల్యో మహారాజ కృత్వాకదన మాహవే।
పాండుసైన్యేఽథ మధ్యాహ్నే ధర్మరాజేనపాతితః॥ ౧౦
తతో దుర్యోధనోరాజాహత బంధూరణాజిరాత్ ।
అపసృత్యహ్రదం ఘోరంవివేశరిపూజాద్ భయాత్॥౧౧
అథాఽపరాహ్ణేతస్యాహ్నః పరిహార్యమహారథైః।
హ్రదాదాహూయయుద్ధాయ భీమసేనేనపాతితః॥ ౧౨.
తస్మిన్ హతేమహేష్వాసేహత శిష్టాస్త్రయోరథాః।
సంరంభాన్నిశిరాజేంద్ర జఘ్నుః పాంచాలసైనికాన్॥౧౩"[1]

8. భారతయుద్ధము పదునెనిమిదవనాఁటితో నంతమయ్యెను. కురుయోధులందఱు గతించిరి. పదునెనిమి దక్షౌహిణులసైన్యము నశించెను.

"శ్లో॥ అక్షౌహిణ్యో మహారాజ
దశచాష్టౌ సమాగతాః।
అష్టాదశాహేనహతాః।
కురుభియోధపుంగవైః॥"[2] ౨౯.

పదునాలవనాఁటిరాత్రి ఘటోత్కచుఁడు మరణించెను. ఘటోత్కచుని మరణమునకై యుధిష్ఠిరుఁడు వగచుచుండ వ్యాసమహర్షి దర్శనమిచ్చి యిఁక నైఁదుదినములకు రాజ్యము స్వాధీనమగునని చెప్పినటులఁ జెప్పఁబడియున్నది.

---

1 శల్యపర్వము- ౧ అధ్యా.

2 ఆశ్రమవాసికపర్వము— ౧౧ అధ్యా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ కౌరవాన్ సమరేరాజన్
ప్రతియుధ్యస్వభారత ।
పంచమేదివసేతాత్
పృథ్వీతే భవిష్యతి ॥"[1] 65

9. పదియవనాఁడు యుద్ధములో భీష్ముఁడు శరతల్ప గతుఁడైన తరువాత యేఁబదియెనిమిది (58) దినములు శరతల్పగతుఁడై జీవించియుండెననియు, నుత్తరాయనము ప్రవేశమైన పిమ్మట నసురులఁ బాసెననియుఁ జెప్పఁబడియున్నది.

"శ్లో॥ దిష్ట్యాప్రాప్తోఽసి కౌంతేయ
సహామాత్యోస్ యుధిష్ఠిర ।
పరివృత్తోహి భగవాన్
సహస్రాంశుర్దివాకరః॥ 26
అష్టపంచాశతం రాత్ర్యః
శయనస్యాఽద్యమే గతాః ।
శరేషు నిసితాగ్రేషు
యథావర్షశతం తథా॥"[2] 27

భీష్ముఁడు మహాభారతయుద్ధము ప్రారంభమైన 68 (58 + 10)దినములతరువాత మరణించినటులఁ దెలియుచున్నది. మహాభారతయుద్ధము కార్తీక బహుళ అమావాస్యనాఁడు

---

1 ద్రోణపర్వము - 184 అధ్యాయము.

2 అనుశాసనిక పర్వం - 167 అధ్యా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రారంభమయినటులఁ జెప్పఁబడియుండుటచే భీష్మనిర్యాణము మాఖ శుక్ల అష్టమినాఁడు జరగియుండినటుల స్పష్టమగుచున్నది. నాఁడు రోహిణీనక్షత్రమయినట్టు లగపడుచున్నది.

మహాభారతమునకు వ్యాఖ్యను రచించిన నీలకంఠుఁడు భారతయుద్ధముయొక్క ప్రారంభకాలమును గుఱించి వచించు సందర్భమున భారతయుద్ధము మార్గశీర్ష శుక్ల చతుర్దశినాఁడు మృగశీర్షానక్షత్రమునఁ బ్రారంభమయినట్లును, భీష్ముఁడు పుష్య శుక్ల అష్టమినాఁడు శరఘాతుఁడై యుద్ధముఁ జాలించియుండినట్లును, ద్రోణుఁడు త్రయోదశినాఁడు హతుఁడైనట్లును, దుర్యోధనుఁడు పదునెనిమిదవనాఁడు పుష్యబహుళ ప్రతిపద్దివసంబున హతుఁడైనట్లును, భారతయుద్ధ మానాఁటితోఁ బరిసమాప్తియైనట్లును, భారతయుద్ధము పదునెనిమిదవనాఁడు శ్రవణానక్షత్రమయినట్లును, భీష్ముఁడు మాఘ శుద్ధపంచమినాఁడు దేహత్యాగము గావించియుండినట్లును, జెప్పియున్నాఁడు. దీని నాధారముగాఁ దీసికొని కొందఱు భారతయుద్ధకాలనిర్ణయ సిద్ధాంతములఁ గొన్నిఁటిఁ బ్రతిపాదించియుండిరి. కాన వ్యాఖ్యాతయొక్క సిద్ధాంత మెంతవఱ కంగీకారార్హమో మనము తెలిసికొనుట యావశ్యకమని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. నీలకంఠుఁడు భారత సావిత్రియందలి శ్లోకముల నాధారముగఁ జూపెట్టెను. ప్రథమమున భీష్మపర్వమునందలి

"శ్లో॥ మఘావిషయగః సోమ
స్తద్దినం ప్రత్యపద్యత ।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దీప్యమానాశ్చ సమ్పేతు
దివిసప్త మహాగ్రహాః ॥"1

అను శ్లోకమున కిట్లు వ్యాఖ్యను రచించియుండెను.

"మఖావిషయగః సోమస్తద్దినం ప్రత్యపద్యత" ఇతి మఖాపిత్ర్యం నక్షత్రమ్, తస్యవిషయోదేశః పితృలోకః, తద్గతః సోమః। కురుపాండవ యుద్ధారంభ దినముక్తం భారతసావిత్ర్యాం—

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసి
శుక్లపక్షేత్రయో దశీమ్ ।
ప్రవృత్తం భారతం యుద్ధమ్
నక్షత్రే యమదైవతమ్॥"

ప్రథమే మార్గశీర్షే అత్రత్రయోదశీ శబ్దేన తద్యుక్తా చతుర్దశ్యేవ గ్రాహ్యా ।

"అర్జునేన హతోభీష్మో
మాఘమాశోసితాష్టమి" ఇతి
"త్రయోదశ్యాంతు మధ్యాహనే
భారద్వాజో నిపాతితః॥"

ఇతి చాఽత్రైవ యుద్ధస్య దశమే పంచదశేచాఽహని, తయో భీష్మ ద్రోణయోరష్టమిత్రయోదశీ సంయోగ దర్శనాత్ । అత్రపాషేఽపి మాఖశబ్దోమకరాయనాభిప్రాయేణ, తదానీం తత్సంభవాత్ । "అసితా ష్టమీ" మిదిచ్ఛేదః । అన్యథాసప్తమీద్వాదశ్యో రేవతయో హననం ప్రాప్తోతి। యత్ తు, "అమావాస్యాయాం దుర్యోధన హననం"

1 భీష్మపర్వము - 18 అధ్యాయము - 2 శ్లోకము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అస్యామేవ భారతసావిత్ర్యాముక్తం, తత్రాఽపి "అమావాస్యా"శబ్దః ఇష్టిదినే ప్రతిపద్యేవప్రయుక్తో వేదితవ్యః । యమదైవతే ఇతి భరణీనగ్రాహ్యా, కింతుయుగ్మదేవతం మృగశీర్షమేవగ్రాహ్యమ్ తస్యహి పూర్వదళం శుక్రదేవత్వాత్ ఆసురః । ఉత్తరార్ధం బుధదేవత్వాత్ దేవం, తేన తత్రాసురాణా ముపరమోదేవానామభ్యుదయశ్చ సిద్ధ్యతి। కించ

"శ్లో॥ చత్వారింశ దహాన్యద్య
ద్వేచమేనిః సృతస్యవై ।
పుష్యేణ సంప్రయాతోఽస్మి
శ్రవణే పునరాగతః॥"

ఇతి తత్రైవ యుద్ధారంభాదష్టాదశేఽహని, తీర్థయాత్రాతః ఆగతస్య బలదేవస్య వచనాత్ శ్రవణే యుద్ధసమాప్తి ర్దృశ్యతే । తతః ప్రాచీనే అష్టాదశర్క్షే మృగశీర్షయేవ యుద్ధారంభః సంభవతి, నత్వేకవింశే భరణ్యాం । అష్టాదశదినమధ్యే నక్షత్రత్రయక్షయస్య కల్పయితుమశక్యత్వాత్ । కార్తికీ కృత్తికాయోగానుపాతేన చతుర్దశ్యాం మృగత్వైవ సంభావనాశ్చ । ఏతేన యుద్ధారంభం ప్రకృత్య "మఘావిషయగః సోమస్తద్దినం ప్రత్యపద్యత" ఇతి భీష్మపర్వణి సంజయవాక్యాత్ మఘాయాం యుద్ధారంభ ఇత్యపినరస్తమ్ । బలదేవవాక్యవిరుద్ధత్వాత్ । శబ్దార్థస్తుమఘాపదేన తత్సహచరాః పితరోలక్ష్యంతే । తేనయుద్ధే మృతానాం ఉత్తమదేహ ప్రదానార్థం చంద్రస్తదాపితృలోకే సన్నిహితోఽభూదితి, స్వర్గిణాం దివ్యదేహలాభశ్చంద్రాధీన ఇతిశాస్త్రప్రసిద్ధేః । తథా ద్వాదశ్యాం రాత్రియుద్ధే చంద్రోదయకాలే—

" త్రిభాగమాత్రశేషాయాం
రాత్రౌయుద్ధమవర్తత,"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇతిద్రోణపర్వణ్యుక్తం;తత్ర,‘త్రిభాగే’త్యస్యత్రిముహూర్తశేషాయా మిత్యర్థః। తథా

“అష్టపంచాశతంరాత్ర్యః
శయనశ్యాఽద్య మేగతాః”

ఇతి భీష్మవచనంతు,“మాఘోఽయంసమనుప్రాప్తః,”“త్రిభాగమాత్రః పక్షోఽయం” ఇతి వాక్యానుశేషానుసారాత్, అశతం. శతహీనం తథా శ్యాత్, తథాఅష్టపంచ అష్టపంచాశదాత్రిత్ర్యియోవ్యతీతా ఇతివ్యాఖ్యేయమ్। విలోమశోధనాత్ అష్టపంచాశదనం శతంరాత్రయో-ద్వాచత్వారింశదాత్రిత్ర్యియోవ్యతీతాఇత్యర్థః । తదాచపౌషకృష్ణాష్టమితో మాఘశుక్లపంచమ్యాం తావతీదినసంఖ్యాపూర్యతే । పక్షస్యచతృతీయోభాగోగతోభవతి । తత్రాఽపి,ఏకతిథిక్షయాత్ పంచమ్యాః । ద్విచత్వారింశత్తమత్వంజ్ఞేయం; శేషోభవితుమర్హతీత్యత్ర ‘కార్యశేషో’ దేహత్యాగాదిరేవశేషః, నతుపక్షశేష. ఇతివ్యాఖ్యాజ్ఞేయా। తత్రాఽయంనిష్కర్షః—కార్తీక శుక్లద్వాదశ్యాం రేవత్యాంకృష్ణప్రయాణమ్; తతః పంచమ్యా ఉపరిషష్ఠీమారభ్య సప్తదినానిరణయిత్వా, తదుపర్యష్టమేఽహని అమావాస్యా భవిష్యతీత్యనేన, త్రయోదశదినాత్మకోఽయం కృష్ణపక్షో మహోత్పాద జనకఇతిసూచితం,క్షీణయోశ్చతిథ్యోః పక్షాంతరేపునర్వృద్ధ యాసంఖ్యా పూరణంభవతీతి, మార్గశిరకృష్ణ పంచమీమారభ్యపౌషశుక్లప్రతిపద్ ద్విచత్వారింశీతిథిర్భవతీతి బలదేవవాక్యోక్తాదినసంఖ్యాఽచఅనుగృహీతాభవతి । యత్ తు

“సప్తమాచ్చాపి దివసాదమావాస్యా భవిష్యతి
సంగ్రామం యోజయ త్త్రతాం హ్యేహుఃశక్ర దేవతామ్।
ప్రియాధ్వంవై కురుక్షేత్రం పుష్యేఽద్యేతి పునఃపునః॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇత్యుద్యోగపర్వణి దుర్యోధనవాక్యం, తతశ్చసంగ్రామ మిత్యనేన సంగ్రామే జయసాధనం ధారాబంధాదికం యోజయేదిత్యుక్తమ్. శక్ర దేవతా మిత్యనేన జ్యేష్ఠానక్షత్రయోగఉచ్యతే,సచతిథిద్వయ క్షయాత్. తత్రఅసంభవన్నాపి, తత్రతిథి వదేవ నక్షత్రక్షయాద్వా, తిథినక్షత్రయో రాద్యంత యోగాద్వాజ్ఞేయం, ఇతి సర్వం సమంజసం। మహాగ్రహాః రాహుకేత్వో రూపగ్రహత్వాత్ సప్తైవ॥''

నీలకంఠునిచేఁ జేయఁబడిన యీవ్యాఖ్యయొక్క భావము నీక్రిందఁ గనంబఱుపఁ బడినది.

'మఘావిషయగశ్చ సోమ స్తద్దినం ప్రత్యపద్యత' అని చెప్పుటనుబట్టి మఘానక్షత్రము పితృనక్షత్రము. అయ్యది పితృలోకమును గుఱించియు, సోముఁ డాపితృలోక గతుం డగుటను గుఱించియుఁ దెలుపుచున్నది. కురుపాండవ యుద్ధారంభమును గుఱించి భారతసావిత్రి యీవిధముగఁ జెప్పుచున్నది.

''హేమంతఋతువు ప్రథమమాసమందలి శుక్లపక్ష త్రి యోదశినాఁడు యముఁ డధిపతిగాఁగల నక్షత్రమున భారతయుద్ధము జరగెను''

హేమంతఋతువునందలి ప్రథమమాసమనుటచే మార్గశీ ర్షము. త్రియోదశ శబ్దముచే చతుర్దశియని గ్రహింప వలెను.

'అర్జునేన హతోభీష్మో మాఘమాసో సితాష్టమి'యని యు, 'త్రయోదశ్యాంతు మధ్యాహనే భారద్వాజో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిపాతితః' యనియుఁ జెప్పఁబడియుండుటచేఁ బది, పదు నైదుదినంబుల యుద్ధములనఁగా అష్టమి, త్రయోదశి దినములలో భీష్మద్రోణులు హతులైనటులఁ జెప్పఁబడియుం డుటచేతను, మాఖశబ్దమునకు మకరాయనమను నభిప్రా యము చేసికొని బహుళ అష్టమి యని చెప్పనలయును. గానియెడల సప్తమి ద్వాదశీలగును.

దుర్యోధనుఁడు 'అమావాస్య' నాఁడు హతుఁడైనటుల భారతసావిత్రియందుఁ జెప్పఁబడినది. అమావాస్య శబ్ద మునుబట్టి ఇష్టిదినమగు ప్రతిపత్తుగాఁ దెలిసికొనవలయును. యమదైవతే యన భరణీనక్షత్రమని గ్రహించఁగూడదు. యుగ్మదేవతానక్షత్రము (ఇద్దరధిపతులుగల నక్షత్రము) మృగశీర్షానక్షత్రమని గ్రహింపవలయును. మృగశీర్ష పూర్వ దళమనంబడు ప్రథమ భాగమునకు శుక్రుఁడధిదేవత. అసుర దేవత. ఉత్తరార్థమునకు బుధుఁడు దేవత. సురదేవత. ఇది సిద్ధము. ఏలన—యుద్ధారంభమయిన పదునెనిమిదవ దిన మునఁ దీర్ఘయాత్రనుండివచ్చిన బలదేవుఁడు చెప్పిన

"చత్వారింశదహాన్యద్య ద్వేచమేనిః సృతస్యవై
పుష్యేణ సంప్రయాతోఽస్మి శ్రవణే పునరాగతః॥"

(పుష్యమీనక్షత్రమున బయలుదేఱి నలువదిరెండు (40+2) దిన ములకు శ్రవణానక్షత్రంబున మరలివచ్చితి అని వ్యాఖ్యాత భావ మును సూచించియుండెను.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అను వచనములనుబట్టి శ్రవణానక్షత్రమున యుద్ధము పరిసమాప్తియైనటులఁ గనుపట్టుచున్నది. శ్రవణానక్షత్రమునకుఁ బూర్వము పదునెనిమిదవనక్షత్రమగు మృగశీర్షానక్షత్రమున యుద్ధారంభమయి యుండెను. పదునెనిమిది దినముల నడుమ మూఁడు నక్షత్రములు క్షయముకానేరవు. చతుర్దశీ మృగశీర్షానక్షత్రమున యుద్ధారంభమయినటులఁ జెప్పఁబడుటచే భీష్మపర్వమున 'మఘావిషయగః సోమస్తద్దినం ప్రత్యపద్యత' యని సంజయునిచేఁ జెప్పఁబడిన వాక్యమునుబట్టి మఘానక్షత్రము యుద్ధారంభనక్షత్రము కానేరదు. అయ్యది బలదేవుని వాక్యమునకు విరుద్ధముగ నున్నది. మఘాశబ్దప్రయోగముచే నటనుండు పితృదేవతల నుద్దేశించి చెప్పఁబడియుండెననియు, యుద్ధమున మృతులైనవారికి యుత్తమదేహముల నిచ్చుటకును దేవత్వమును గలుగఁజేయుటకును జంద్రుఁడు పితృలోకమునకు సన్నిహితుఁడై యుండెననియు నెంచవలసియుండును. స్వర్గమున దివ్యదేహమిచ్చుట చంద్రుని యధీనమని శాస్త్రప్రసిద్ధము. మఱియు ద్రోణపర్వమునఁ బదునాలవనాఁటి రాత్రి యుద్ధమునఁ జంద్రోదయకాలమున 'త్రిభాగమాత్రశేషాయాం రాత్రౌ యుద్ధమవర్తత' అని చెప్పఁబడియుండెను. ఇఁట 'త్రిభాగే' యన త్రిముహూర్త శేషకాలమని యర్థమైయుండెను. మఱియు 'అష్టపంచాశతంరాత్ర్యః శయనస్యాద్య మేగతాః', 'మాఘోయంసమనుప్రాప్తః,' 'త్రిభాగమాత్రపక్షోయం' అను భీష్ముని వాక్యములఁబట్టి 'అశతం' అనఁగా శతహీన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనియు, నాకారణమున శతమున కష్టపంచాశద్రాత్రులు తక్కువయను భావమునఁ జెప్పఁబడియుండెననియు,విలోమ శోధనముచే శతమున కేఁబదియెన్మిదిరాత్రులు తక్కువ యన 42 (100—58) రాత్రులని యర్థమనియు భావము. ఆ కారణముచేఁ బుష్యబహుళ అష్టమినుండి మాఖశుక్ల పంచమినాటికి (42) నలువదిరెండు దినముల సంఖ్యయు సరిపోవుచున్నది. పక్షముయొక్క తృతీయభాగము గతించి యుండెనని చెప్పినకారణమున నొక తిథిక్షయము జరిగియుండిన పంచమియగును. నలువదిరెండుదినములని తెలిసికొనునది. 'శేషోభవితు' అనుటచే దేహత్యాగాది కార్యశేష మనియుఁ బత్తు శేషము కాదనియు గ్రహింపవలయును.

కార్తీకశుక్ల ద్వాదశి రేవతీనక్షత్రమునఁ గృష్ణుని ప్రయాణము—రాయబారమునకై సలిపిన ప్రయాణము—పంచమి తర్వాత షష్టిమొదలు ఏఁడు(7)దినములకు యుద్ధమనియుఁ దదుపరి యెన్మిదవనాఁ డమావాస్యముందున్నదనుటఁచేఁ బదమూఁడుదినముల పక్షమనియు భావము. కృష్ణపక్షము మహోత్పాదజనకసూచితము. క్షీణించిన తిథులు మఱియొక పక్షమునఁ దిరిగివృద్ధియగుటచే సంఖ్యాపూరణమగుచున్నది. మార్గశీర్ష కృష్ణపంచమిమొదలు పౌష్యశుక్ల ప్రతిపత్తువఱకు బలదేవునివాక్యము ననుసరించి నలువదియాఱు తిథులుగడచి యుండెనని యెంచవలయును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నీలకంఠుఁ డాధారముగాఁ గై కొనిన భారతసావిత్రి యను గ్రంథ మెవ్వరిచే రచింపఁబడినదియుఁ జెప్పినవాఁడు కాఁడు. దానినుండి తా నాధారములుగాఁ గై కొనినవాక్యములఁ బట్టి భారతము మూలమున స్పష్టముగఁ బలుతావులఁ జెప్పఁ బడిన వాక్యముల కపార్థములు గల్పించియుఁ దా నాధారము లుగఁ దీసికొనిన వాక్యములకు విపరీతార్థములను గావించియు, మహాభారతయుద్ధము మార్గశీర్ష శుక్లచతుర్దశినాఁడు మృగ శీర్షానక్షత్రమునఁ బ్రారంభమయియుండెననియు, మాఘ శుక్ల పంచమినాఁడు భీష్ముఁడు దేహత్యాగముఁ గావించియుండె ననియు రాద్ధాంతముఁజేసియుండెను. ఈ రాద్ధాంతము గావించు పట్టునఁ దా నాధారముగఁ గ్రోడీకరించిన

"హేమంతే ప్రథమే మాసి
శుక్లపక్షే త్రయోదశీమ్
ప్రవృత్తం భారతమ్ యుద్ధమ్
నక్షత్రే యమదైవతే॥"

యను శ్లోకమునందలి 'త్రయోదశి' శబ్దమునకు 'చతుర్దశి' యని యర్థముచేసికొనవలయు ననియు, 'నక్షత్రేయమదైవతే' యను వాక్యమునకు యమనక్షత్రము భరణీయని స్పష్టముగ జ్యోతిశ్శాస్త్రాది గ్రంథములన్నియుఁ జెప్పుచుండఁగా 'మృగ శీర్షా' నక్షత్రముగ నెంచవలయుననియు,

"అర్జునేన హతో భీష్మో
మాఖమాసో సితాష్టమి"

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యను వాక్యమునందలి 'మాఘమాసమునకుఁ బుష్యమాస'మనియు, 'సితాష్టమి'కి 'అసితాష్ట'మనియు నర్థముఁజేసికొనవలయుననియుఁ జెప్పియుండిరి. 'అమావాస్యాం దుర్యోధనహననం' అను వాక్యమందలి 'అమావాస్యాం' అనఁగాఁ 'బ్రతిపత్తు' అని యర్థముసేసికొనవలయునఁట! బలదేవుని వచనములని చెప్పఁబడిన శ్లోకమందలి 'శ్రవణే'అను శబ్దమునకు 'శ్రవణానక్షత్ర'మని యర్థముసేసికొనవలయునఁట! "త్రిభాగమాత్రశేషాయం" అనఁగా మూఁడుముహూర్తముల రాత్రికాలము శేషించియుండినట్లు లర్థమును గల్పించుకొనవలయునఁట! 'అష్టపంచాశతంరాత్ర్యః..........' అను భీష్మవచనమునకు శతమునకు 58 రాత్రులకాలము తక్కువయనియు, 42 రాత్రులకాలమనియు నర్థము సేసికొనవలయునఁట! ఈవిధానమసంగత వ్యాఖ్యానముతో రాద్ధాంతములు గావించిన నీలకంఠుని వక్రగతినే యాధారముగఁగైకొని, భీష్ముఁ డుత్తరాయనము బ్రవేశించువరకు శరతల్పగతుఁడై యుండి ఉత్తరాయనమారంభమయినపిమ్మట దేహత్యాగము గావించియుండెనని చెప్పఁబడియుండుటచే భారతయుద్ధానంతరము కొలఁదిదినములకే మాఘశుక్లపంచమినాఁడు ఉత్తరాయన మారంభమయియుండెననియు, నాకాలపరిస్థితిని నాధారముగాఁ గల్పనచేసికొని గోపాలయ్యరు మున్నగువారలు భారతయుద్ధకాలనిర్ణయమునకు గడంగియుండిరి. కాని గోపాలయ్యరుగారే నీలకంఠుని వ్యాఖ్యానము చాలయసంగతమని త్రోసిరాజనుచు నీలకంఠుఁడు కావలయునని కడుప్రయాసపడి యపార్థమును గల్పించి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భాషాంతరీకరించియుండెననియు, దానిం బూర్వపక్షముగావింపక యూరకుండరాదనియుఁ జెప్పియుండెను.

"The commentator gives such a glaringly far-fetched interpretation, that we need not pause her to discuss it."[1]

నీలకంఠుఁ డీరీతివ్యాఖ్యానముగావించిన భీష్మపర్వము 18 అధ్యాయమందలి రెండవశ్లోకమునకుఁ బూర్వమందుండు

"శ్లో॥ యథాసభగవాన్ వ్యాసః
కృష్ణద్వైపాయనోఽ బ్రవీత్ ।
తథైవ సహితాః సర్వే
సమాజగ్ముర్మహీక్షితః॥" [2]

అనుశ్లోకమునుగలిపి చదివినచో

"మహాత్ముఁడగు కృష్ణద్వైపాయనుఁడు (వ్యాసమహర్షి) భవిష్యత్తును జెప్పినవిధిని క్షితితలమునఁగల రాజులందరునుచేరి యుద్ధభూమికి వచ్చిరి. ఆరోజున సోముఁడు మఖ యందుండ యుద్ధముప్రారంభమయ్యెను. సప్తగ్రహములు ఖగోళమునం దధికకాంతితో వెలుఁగుచుండిరి."

అని యర్థముకాఁగలదు. వ్యాసమహర్షి ముందుగఁ జెప్పినటుల పదమూడుతిథులుగల పక్షాంతమున అమావాస్యనాఁడు యుద్ధమారంభమయినట్లు భీష్మపర్వము తృతీయాధ్యాయమునఁ

---

1 Chronology of Ancient India by Mr. V. Gopala Aiyer - page 98

2 భీష్మపర్వము. 18 అధ్యా. 1 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జెప్పఁబడియున్నది. యుద్ధమారంభమయిన దినముంగూర్చి చెప్పు సందర్భమున

"శ్లో॥ చతుర్దశీం పంచదశీం
భూతపూర్వాంచ షోడశీమ్ ।
ఇమాంతునాభి జానామి
అమావాస్యాం త్రయోదశీమ్ ॥ 32

చంద్రసూర్యవుభౌగ్రస్తా
వేకాహ్నా హి త్రయోదశీమ్ ।
అపర్వణి గ్రహేణైతౌ
ప్రజాః సంక్షపయిష్యతః ॥"* 33

"పక్షమునకు 14 లేక 15 లేక 16 తిథులుండుట యెఱుంగుదుము గాని త్రయోదశినాఁ డమావాస్యయగుట ననఁగాఁ బక్షమునకు 13 తిథులగుట నిదివఱకెప్పు డెఱుంగము. మఱియు నొకేదినమున త్రయోదశినాఁడు సూర్యచంద్రగ్రహణములు కలుగుట యెఱుంగము. పర్వములు కాని కాలములయందు గ్రహణములు కలిగిన ప్రజానష్టమని చెప్పఁదగియున్నది.

అని యీ శ్లోకముల భావమై యున్నది."

ఈ శ్లోకములంబట్టి మహాభారతయుద్ధము వ్యాసమహర్షి భవిష్య దూహించిచెప్పినట్లు 13 తిథులుగల పక్షమునం దమా

---

* భీష్మపర్వము - 3 అధ్యా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వాస్యనాఁడు ప్రారంభమయి యుండెననియు, యుద్ధప్రారంభ దినము అమావాస్యయనియు, నానాఁడు త్రయోదశీ-చతుర్దశీ-అమావాస్యతిథులు మూఁడును గలిసియుండెననియు విస్పష్ట మగుచున్నది.

ఇటులనే మహాభారతయుద్ధానంతరము ముప్పదియాఱు వత్సరములకు యాదవకులక్షయ సమయమందుఁ గన్పట్టినట్లు మౌసలపర్వమునఁ జెప్పఁబడియున్నది.

"శ్లో॥ ఏవం పశ్యన్ హృషీకేశః ।
సంప్రాప్తం కాలపర్యయమ్ ।
త్రయోదశ్యా మమావాస్యాం
తాన్ దృష్ట్వా ప్రాబ్రవీదిదమ్॥ ౧౮.

చతుర్దశీ పంచదశీ
కృతేయం రాహుణా పునః ।
ప్రాప్తే వై భారతే యుద్ధే
ప్రాప్తా చాఽద్య క్షయాయ నః॥ ౧౯.

విమృశన్నేవ కాలం తం
పరిచిన్త్య జనార్దనః।
మేనే ప్రాప్తం సషట్ త్రింశం
వర్షం వై కేశిసూదనః॥" * ౨౦.

గడచిన యూరపు ఘోరసంగ్రామముగూడఁ బ్రతిపత్తు మొదలు పంచదశివఱకు 13 తిథులుగల పక్షముయొక్క చివఱ

---

* మౌసలపర్వము - 3 అధ్యా. 18-20 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దినమగు పూర్ణిమనాఁడు ప్రారంభమయి యుండెను. ఇట్లు 13 తిథులుగల పక్షము లనేకవత్సరములందుఁ గనఁబడుచుండఁ బక్షమునకు 13 తిథులుండునాయని సందేహింప నగత్యములేదని స్వామికన్ను పిళ్లెగారును జెప్పియుండిరి.[1] కావున భీష్మపర్వము 3 అధ్యాయమునఁ జెప్పఁబడిన శ్లోకములనుబట్టి మహాభారత యుద్ధము 13 తిథులుకలిగిన పక్షాంతమగు నమావాస్యనాఁడు ప్రారంభమయియుండినట్లు సుబోధితమగుచున్నది.

ఉద్యోగపర్వమున మహాభారతయుద్ధము కార్తీకకృష్ణ పంచదశి లేక అమావాస్యనాఁ డిందు్రఁడధిపతిగా నుండు నక్షత్రమున ననఁగా జ్యేష్ఠానక్షత్రమునఁ జంద్రుఁడుండఁగఁ బ్రారంభమయి యుండెనని స్పష్టముగఁ జెప్పఁబడినవిషయము, మహాభారతయుద్ధము మార్గశీర్షశుక్ల చతుర్దశినాఁడు మృగశీర్షానక్షత్రమునఁ జంద్రుఁడుండఁగఁ బ్రారంభమయియుండెనని కర్తృనామరహితంబగు భారతసావిత్రినుండి నాధారముగాఁదీసికొని తొలుతఁ దాను నిర్ధారణగావించుకొనిన యభిప్రాయమునకు భంగకరముగనుండుటచే "మఖావిషయగఃసోమ" యను వాక్యమునకుఁ జందు్రఁడు పితృలోకమును సమీపించెనని నీలకంఠుఁడు వ్యాఖ్యానముగావించినటు లగపడుచున్నది. ఈవ్యాఖ్యానముంగూర్చి భారతమును ఇంగ్లీషుభాషయందు భాషాంతరీకరించిన బాబూప్రతాపచంద్రరే(Mr. Babu Pratap Chendra Ray) గారీవిధముగఁ జెప్పియుండిరి.

---

1. Indian Ephemeries - Vol I Part I page 8 - para 29.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" Nilakanta in a long note explains that 'Magha Vishayagah Somah' cannot mean that Soma or the Moon entered the constellation called Magha. He quotes numerous Slokas scattered throughout the Mahabharata that throw light directly or indirectly, on the question of the opening day of the battle and shows that all these lead to a different conclusion. What is meant by the Moon approaching the region of Pitris is that those who fall in battle immediately ascend to Heaven. Of course, they have first to go to the Lunar region for obtaining celestial bodies. All this implies a little delay. Here, however, in the case of those that will fall on the field of Kurukshetra, they would not have to incur even such little delay. Chandramas or Soma approached the region of Pitris so that the fallen warriors might have Celestial bodies very soon, without in fact, any necessity, on their part, to incur the delay of a journey to the Lunar region prior to their ascention to heaven with resplendent bodies. "

" 'మఘావిషయగస్సోమ' అనఁగా మఘానక్షత్రమున జంద్రుఁడు ప్రవేశించియుండెనను నర్థముగాదని వివరించుచు నీలకంఠుఁడు విపులముగ వ్యాఖ్యానమును రచించియుండెను. యుద్ధారంభదినమును గుఱించి మహాభారతమునం దచ్చ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టచ్చటఁ బ్రత్యక్షముగను, బరోక్షముగను జెప్పఁబడిన శ్లోకములఁ బెక్కింటి నుదాహరించియుండెను. అవి యన్నియు వానియందుఁ జూపఁబడిన యభిప్రాయములకంటె భిన్నాభిప్రాయముల నిచ్చుచున్నవని చూపించియుండిరి. పితృలోకమును జంద్రుఁడు డగ్గరించియుండెననుట యుద్ధమున నిహతులయినవారలు వెంటనే స్వర్గమునుఁ జేరెదరని యర్థమిచ్చుచున్నది. వారు ప్రథమమునఁ బితృలోకమునకే పోవలయును. దివ్యశరీరధారులగుట కచ్చటినుండి చంద్రలోకమున కేగవలయును. ఇటులఁగావించుటకుఁ గొంతకాలహరణమగును. భారతయుద్ధమందు నిహతులగువారల కాస్వల్పకాలవ్యవధితోఁగూడ నగత్యములేదు. పితృలోకమునుండి చంద్రలోకమునకేఁగుటకుం దగుకాలవ్యవధి కలుగకుండఁగ భారతయుద్ధమున నిహతులగువీరులు వెంటనే దివ్యశరీరధారులయి స్వర్గారోహణులగుటకుఁగాను చంద్రుఁడు పితృలోకమును డగ్గరించియుండెను.''

ప్రతాపచంద్రరేగారును నీలకంఠుని యభిప్రాయముతో నేకీభవించినట్లు స్ఫురించుచున్నది. కాని అయ్యది యెంతవఱ కంగీకారార్హమో కనుఁగొనవలసియుండును.

శ్రీకృష్ణుఁడు హస్తినాపురమునకు రాయబారిగఁ గార్తీకశుక్ల ద్వాదశినాఁడు రేవతీనక్షత్రమునఁ జంద్రుఁడుండఁగ వెడలియుండినట్లును, బిమ్మటఁ గార్తీకకృష్ణపంచమినాఁడు పుష్యమీనక్షత్రమునఁ జంద్రుఁడుండఁగ దుర్యోధనుఁడు తన సైన్యము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నకుఁ గురుక్షేత్రగామియగుట కాజ్ఞాపించియుండెననియుఁబిమ్మట నేఁడుదినములు గడచినతర్వాత నమవసనాఁ డింద్రు డధిదేవతగా నుండిన నక్షత్రమునం దనఁగా జ్యేష్ఠానక్షత్రమునఁ జంద్రుఁడుండఁగ ఘోరసంగ్రామ మారంభమయి యుండెననియు నుద్యోగ పర్వమున స్పష్టముగఁ జెప్పఁబడియున్నది.* భీష్మపర్వమున 'మఖావిషయగగిసోమ' అను శ్లోకమునుబట్టి సామాన్యముగ మఖయందుఁ జంద్రుఁ డుండఁగ యుద్ధమారంభమయినట్టు లగ పడుచున్నది. దీనింబట్టియే నీలకంఠుఁడు విభ్రమచేతస్కుండై వితండవాదముఁ గావించుట కొక కారణమయినట్లు గన్పట్టెడిని. యుద్ధప్రారంభ మింద్రనక్షత్రమగు జ్యేష్ఠానక్షత్రమునందయి యుండెనని యొకచోటను, పితృనక్షత్రమగు మఖానక్షత్రమందు యని మఱియొకచోటను జెప్పఁబడియుండెననియు భ్రమపడి వానిని సమన్వయముఁజేసికొనఁ బ్రయత్నింపకయే నీలకంఠుఁడు మృగశీర్షా నక్షత్రమునందనియు, గోపాలయ్యరుగారు చిత్తానక్షత్రమందనియు సిద్ధాంత రాద్ధాంతములఁ గావించియుండిరి. కాని యివ్విషయమయి విమర్శనముగావించిన నారాయణ శాస్త్రిగారు

"I think the expression is capable of being reconciled with the other passages of the Mahabharata by explaining "**Magha**" to denote "**Maghavat**" by taking the thing, by a process of Lakshana or Metonomy, to indicate the possessor of the

* ఉద్యోగపర్వము. 142 అధ్యా- శ్లో. 16—18 & 150 అధ్యా. శ్లో. 3

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

thing or the person suggested by it; and then the expression would clearly mean that on that day on which the battle commenced the Moon was in **Jyesta** the special Nakshatra presided over by **Maghavat** or **Indra** ''†

" 'మఖా' శబ్దము లక్షణ లేక తాత్పర్యవృత్తి ననుసరించి యొక వస్తువుయొక్క ఖామందునుగాని లేక దానివలన సూచింపఁబడు వ్యక్తినిగాని తెలియఁజేయు వస్తువునుగాని గైకొనినట్లు 'మఖవత్' (ఇంద్రుఁడు) అను శబ్దమునుఁ దెలుపుటకై గైకొనఁబడియుండెననిన భారతమునం దితర తావులఁ జెప్పఁబడిన వాక్యముల నన్నింటిని సమన్వయము సేయఁదగియుండునని తలంచెదను. అటులేని నివ్వాక్యము 'మఖవత్' లేక ఇంద్రు డధిపతిఁగా నుండిన జ్యేష్ఠానక్షత్రమునఁ జంద్రుఁ డుండఁగ యుద్ధమారంభమయి యుండెనని స్పష్టముగ నర్థమగుచున్నది."

ఇయ్యది మిగుల సమంజసముగను భారతమున స్పష్టముగఁ జెప్పఁబడిన విషయముల వేనికిని విరుద్ధముగాకుండఁగను గన్పట్టుచున్నది. గోపాలయ్యరుగారును 'మఖవత్' అనుటకు బదులు పొరపాటున 'మఖా' యని వ్రాయఁబడియుండుననిరి. ఇంతవఱకు వారి యూహ సరియనియే గాన్పించుచున్నది కాని యింద్రుఁ డధిపతిగనుండిన చిత్తానక్షత్రమునందని యర్థమిచ్చుచున్నదనిరి.

† Age of Sankara. Part I p. 280.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"It may be that "Magha" is an error for "Maghavat". The expression then would mean that the Moon had entered the region of Indra, that is the star Chitra presided over by Indra."*

నీలకంఠుఁడు వ్యాఖ్యానముచేసి చెప్పినట్లు మృగశీర్షానక్షత్రమును, నారాయణశాస్త్రిగారు చెప్పినటుల జ్యేష్ఠానక్షత్రమును గాకుండఁగ గోపాలయ్యరుగారు 'మఘా' యను పదము 'మఘవత్' యను పదమునకుమారు పొరపాటున వ్రాయఁబడియుండునని చెప్పుచుఁ జిత్తానక్షత్రమని యర్థమును జెప్పియుండిరి. ఉద్యోగపర్వమునఁ జెప్పఁబడిన యుద్ధారంభ దినము అమావాస్యయని తెలియఁజేయు వాక్యములను విమర్శించుసందర్భమున 'శక్రదేవతమ్'అనుదాని కింద్రుఁ డధిపతిగనుండు జ్యేష్ఠానక్షత్రమని యొప్పుకొనియుండియుఁ దిరిగి యింద్రనక్షత్రమనుటకుఁ జిత్తానక్షత్రమని చెప్పుట వింతఁగఁ దోఁపకమానదు. అయ్యది వారి వాదదౌర్బల్యమునుగూడ సూచించుననుటకు సందియములేదు. జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంత గ్రంథములయం దింద్రాధిపత్యముగల నక్షత్రము జ్యేష్టానక్షత్రమనియే చెప్పఁబడియుండఁగాఁ జిత్తానక్షత్రమని గోపాలయ్యరుగారు చెప్పుట సమంజసముగఁ గన్పట్టుటలేదు.

వీరు 'మఘా' శబ్దము 'మఘవత్' శబ్దమునకుమారు లేఖకప్రమాదజనిత మయినటులఁ జెప్పియుండిరి. అయ్యది సమంజసముగనే గన్పట్టుచున్నది. ఒకప్రతినిఁజూచి మఱియొకప్రతిని

* Chronology of Ancient India by Mr. V. Gopala Aiyer - page 98

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్రాయుటయందుఁ బ్రధానప్రతియందలి వ్రాతయొక్క యాథార్థ్యస్వరూపమును గ్రహింపజాలకనో, లేక యచ్చటఁగొన్ని యక్షరస్వరూపములు స్ఫుటముగఁ గాన్పింపకుండుటచేతనో యట్టియక్షరములను బూరణముఁ గావించుపట్టున భాషారసజ్ఞాన మెక్కువలేనికారణముననో లేక శాస్త్రపరిజ్ఞానములేని లోపముననో, లేక పూర్వోత్తరసందర్భములను గ్రహింపజాలకనో లేకరి యట్టి శబ్దములను దప్పుగవ్రాసియుండునని చెప్పిన నసంభవమేమియుఁ గన్పట్టదు. 'మఘవత్' శబ్దమనియే కవి యభిప్రాయమైయుండెననియు 'మఖా' శబ్దము లేఖకప్రమాద జనితమనియు నెంచిన యాశ్లోకము

"శ్లో॥ మఘవత్ విషయః సోమ
స్తద్దినం ప్రత్యపద్యత ।
దీప్యమానాశ్చ సమ్పేతు
దివిసప్త మహాగ్రహాః॥"

అని అయియుండును. అట్లు సవరణసేసినచో నీశ్లోకమునకు

"ఇంద్రుని నక్షత్రమునఁ జంద్రుఁ డుండినపుడు యుద్ధమారంభమయ్యెను"

అని యర్థమిచ్చుచున్నది. ఇయ్యది ఉద్యోగపర్వమున

శ్లో॥ సంగ్రామోయుజ్యతాం తస్యాం।
తామాహుః శక్రదేవతామ్॥"

అనిచెప్పఁబడిన వాక్యార్థమునకును సరిపోవుచున్నది. మహాభారతమును రచించిన మహాకవి యుద్యోగపర్వమున భారతయు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్ధము ఇంద్రనక్షత్రమునఁ బ్రారంభ మయియుండెనని స్పష్టముగఁ జెప్పియుండియు భీష్మపర్వమునందు మఖానక్షత్రమునందుఁగాని, లేక మన వ్యాఖ్యాత నీలకంఠుఁ డూహించినట్లు మృగశీర్షానక్షత్ర మునఁగాని, గాక గోపాలయ్యరుగారు చెప్పినటులఁ జిత్తానక్షత్ర మునఁగాని ప్రారంభ మయి యుండెనని చెప్పునంతటి శాస్త్రజ్ఞాన విహీనుఁడని యెంచనగునా? ఎన్నటికట్టులెంచుట కవకాశముఁ గాన్పింపదు. భారతకర్త భీష్మపర్వమునఁగూడ నింద్రనక్షత్రమునఁ జంద్రుఁడుండగా భారతయుద్ధ మారంభ మయియుండినటులఁ జెప్పియుండెనసియు నట్టిసందర్భమున కవిచెప్పిన "మఘవత్ విషయగసోమ" యను వాక్యము లేఖకప్రమాదవశమునఁ గొన్నివ్రాఁతప్రతులయందు 'మఖావిషయగస్యోమ' యని వ్రాయఁబడియుండుననియుఁ జెప్పదగియుండును.

నీలకంఠుఁడు 'మఖావిషయగస్యోమ' అను వాక్య మును విమర్శించు సందర్భమున భారతమునందును నితరగ్రంథ ములందును జెప్పఁబడిన పెక్కువాక్యములఁ గ్రోడీకరించుచు భారతయుద్ధము మార్గశీర్ష శుక్లచతుర్దశినాఁ డారంభమయి యుండెననియుఁ బుష్యబహుళ అష్టమినాఁడు భీష్ముఁడు పడి పోయి యుండెననియుఁ, బదునెనిమిదవనాటిరాత్రితో యుద్ధమం తమయియుండెననియు, నాపదునెనిమిదవనాఁడు తన శిష్యులగు దుర్యోధన, భీమసేనుల గదాయుద్ధముంజూచుటకు బలరాముఁడు వచ్చియుండెననియు, దుర్యోధనుఁడు పుష్యశుక్ల ప్రతిపత్తున హ తుండయ్యెననియు, బలరాముఁడు శ్రవణానక్షత్రమున వచ్చినటు లఁ జెప్పఁబడియుండుటనుబట్టి శ్రవణానక్షత్రమునకుఁ బూర్వము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పదునెనిమిదవ నక్షత్రము మృగశీర్షానక్షత్రమగుటచే భారతయుద్ధము మృగశీర్షానక్షత్రమునఁ బ్రారంభమై యుండెననియుఁ జెప్పియుండెను. మఱియు భీష్ముని వాక్యమునకు భీష్ముఁడు పడిన తర్వాత నలువదిరెండు దినములు జీవించియుండి దేహత్యాగము గావించియుండెననియు, భీష్ముఁడు దేహత్యాగముఁ గావించిన దినము మాఘశుక్ల పంచమి యయియుండెననియుఁ గావున భీష్మునికాలమున నుత్తరాయనము మాఘశుక్ల పంచమియందారంభమయియుండెననియు జెప్పియుండెను.

భారతయుద్ధము మార్గశీర్ష శుక్లపక్ష త్రయోదశినాఁడు యమదేవతా నక్షత్రమునఁ బ్రారంభమయి యుండెననియు, భీష్ముఁ డష్టమిదినమునను, ద్రోణుఁడు త్రయోదశిమధ్యాహ్నమునను నిహతులై యుండిరనియుఁ, జెప్పుటకు భారతసావిత్రియందొక శ్లోకమును రెండువాక్యములను నీలకంఠుఁడు క్రోడీకరించియుండెను. వాని నిదివఱలో గనఁబఱిచియుంటిమి. భారతసావిత్రిని రచించిన కవి యెవ్వరో, యేకాలపువాఁడో, చెప్పఁబడియుండలేదు. తెలియుటయునులేదు. భారతసావిత్రి యనునది పెక్కుకవులు రచించిన గ్రంథములనుండి కొన్ని కొన్ని శ్లోకములను సందర్భానుసారముగఁ గ్రోడీకరించుచు శ్రీకృష్ణుని రాయబారమును గుఱించియు విదురునింట విందారగించుటను గుఱించియుఁ బ్రధానముగఁ గైకొని తెలియఁజేయుటకై వ్రాసినటులగపడుచున్నది. భారతసావిత్రి ప్రతులైన నొకదానితో నొకటి సరిపోవుటలేదు. వేర్వేరుపాఠాంతరములు బహుళములు గాన్పించుచున్నవి. కొన్నిటియందు నూఱుశ్లోకములకంటె

నెక్కువలేవు. కొన్నిటియం దంతకంటెం దక్కువగనే యున్నవి. ఈ భారతసావిత్రియందలి శ్లోకములు పెక్కులు భారతసారము నుండి గైకొనంబడినట్లు లగపడుచున్నది. భారతసారముకూడ నట్లే యితరగ్రంథములనుండి గైకొనిన శ్లోకముల కూర్పయి నట్లు లగపడుచున్నది. దాని నెవ్వరు రచియించినది తెలియుట లేదు. భారతసావిత్రికిఁ దెలుఁగుభాషాంతరీకరణ మొకటి యచ్చు పడియున్నది. భారతసావిత్రి ప్రతులను గుఱించి నారాయణ శాస్త్రిగారీ విధముగఁ జెప్పియుడింరి.

"1834 సంవత్సరము 24 సెప్టెంబరు తేదీనఁ జనిపోయిన నాతండ్రిగారి స్వదస్తూరీనగల వ్రాఁతప్రతియొకటి నాదగ్గర నున్నది. వ్యాఖ్యాతఁ (నీలకంఠుడు) కోడ్రిడీకరించిన వాక్య ములు నాదగ్గరనుండు ప్రతియందలి వాక్యములకు భిన్న ములుగానుండుటచే నడయారు పుస్తకభాండాగారమున నున్న వ్రాతప్రతులను వెదకితిని. అక్కడ తమిళలిపితో రెండుప్రతులును, దెలుఁగులిపితో నాలుగు ప్రతులును గలవు. ఒకవ్రాఁతప్రతికి నింకొక వ్రాఁతప్రతికిని అం దుదా హరింపఁబడిన సంగతులయందును—బుస్తక పరిమాణముల యందును జాలభేదము గానిపించుచున్నది."[1]

"I have got a manuscript of the said work in the handwriting of my revered father, who died on 24th September 1884; and as some of the passages referred to by the commentator are not

1 Age of Sankara - Part I page 283 - 284.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

to be found in identical terms in my copy, I made a special search in the Adyar Library, and found six mss- two in Grantha character and four in Telugu. There is a good deal of difference between one ms. and another, both with regard to the wording and to the extent of the book."[1]

మొత్తముమీద భారతసావిత్రిప్రతులన్నియు

"శ్లో॥ ద్వారవత్యాం స్థితం కృష్ణం
సమాహూయయుధిష్ఠిరః ।
సన్ధ్యర్థం ప్రార్థయామాస
కురూణాం పాండవైః సహ॥"

అనుశ్లోకముతోఁ బ్రారంభింపఁబడి

"శ్లో॥ ఆదౌపాండవ ధార్తరాష్ట్రజననం,లాక్షాగృహేదాహనం
ద్యూతస్త్రీహరణం, వనేవితరణం, మాత్స్యాలయేవర్ధనమ్
లీలాగోగ్రహణం, రణావతరణం, సంధిక్రియాజృంభణం
పశ్చాత్ భీష్మసుయోధనాదిహననం చైతన్ మహాభారతం॥"

అను శ్లోకముతోఁ బరిసమాప్తి గావింపఁబడియున్నవి. ఇయ్యది భారతయుద్ధచరిత్రను సక్రమముగఁ దెలియజేయుచుఁ జెప్పఁబడి యుండలేదని స్పష్టముగఁ గన్పట్టుచున్నది. శ్రీకృష్ణుఁడు దుర్యోధనుసభకు రాయబారిగా వెడలి రారాజుగావించిన యాహ్వానమును సరకుసేయక చతుర్థకులజుఁడగు విదురునింట విందారగించినకథ మొదలుకొని చెప్పుచుండుటచే హీనకులజులయినను

1 Age of Sankara - Part I pp: 283 - 284.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భక్తులనే శ్రీకృష్ణుఁడాదరించునని తెలియజేయుటకై చెప్పఁబడినట్లు లగపడుచున్నది. ఏవిధముగజూచినను భారతమునందు స్పష్టముగఁ జెప్పఁబడిన చరిత్రాంశములఁ గాదనిచెప్పుటకుఁ గర్తృనామరహితమగు భారతసావిత్రి ముఖ్యమగునాధారము గాఁదీసికొనఁదగిన గ్రంథముగాదని కన్పట్టుచున్నది. ఒక ప్రతితో నొకప్రతి సరిపోలక భేదము గన్పట్టుటచే వాని రచించినవారు వారియిష్టమువచ్చినరీతిని బాఠాంతరముల నెక్కించియుందురని తోఁచుచున్నది. భారతవ్యాఖ్యనురచించిన నీలకంఠుఁడాపాఠాంతరములలో నొకదానిని సవరణజేసి కనంబఱచియుండెను. ఆ ప్రతులలోఁ గొన్నిటియందు

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసే
శుక్లపక్షత్రయోదశే।
ప్రవృత్తం భారతంయుద్ధం
నక్షత్రేయమదైవతే॥"

అనియు, మఱికొన్నిటియందు

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసీ
శుక్లపక్ష త్రియోదశీమ్।
భౌమవారే భరణ్యాంచ
సంగరోఽభూత్తదామహా॥"

అనియు, నింకఁగొన్నిటియందు

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసే
శుక్లపక్షే త్రయోదశీమ్।

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రవృత్తం భారతమ్యుద్ధం
కురుపాండవ యోర్మహత్॥"

అనియుఁ జెప్పఁబడియున్నది. యుద్ధవిషయమిూరీతి వర్ణింపఁబడియున్నది.

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసే శుక్లపక్షత్రయోదశీమ్।
పరివృత్తం భారతంయుద్ధం కురుపాండవ యోర్మహత్॥
సప్తమ్యాం పాతితోభీష్మః సంధ్యాయాం దశమేహని।
అష్టమ్యాం భగదత్తశ్చ నవమ్యాంచ జయద్రధః॥
దశమ్యాంచైవ సౌభద్రోమహాయుద్ధే నిపాతితః।
ఏకాదశ్యామర్ధరాత్రే హతోవీరోఘటోత్కచః॥
తతఃప్రభాత సమయేవిరాట ద్రుపదౌహతౌ।
ద్వాదశ్యాంచైవ మధ్యాహ్నేద్రోణాచార్యేరణేహతః॥
త్రయోదశ్యాంతు పూర్వాహ్నే హతోదుశ్శాసనోయుధి।
తస్మిన్నేవ మహాయుద్ధే వర్తమానే చతుర్దశీమ్।
ధనుంజయేనమధ్యాహ్నే కర్ణోవైకర్తనోహతః॥
నిశజ్జతూర్యం హతయోధవీర్యం।
ప్రశాంతదర్పం ధృతరాష్ట్రిసైన్యమ్।
నిరాజతే సూర్యసుతేనహీనమ్।
బృందం గృహాణా మివచంద్రహీనమ్॥
ముఖంకమలపత్రాక్షం యథాశ్రవణవర్జితం।
తథాతత్ కౌరవంసైన్యమ్ కర్ణహీనంనశోభతే॥

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హ తేభీష్మే, హ తేద్రోణే, కర్ణేచవినిపాతితే।
ఆశాబలవతీరాజ్ఞః శల్యోజేష్యతిపాండవాన్॥
ధర్మరాజేనశల్యోఽపిపాతితేధరణీతలే।
మధ్యాహ్నేపంచదశ్యాంతు మద్రరాజోదివంగతః॥
ఉలూకః శకునిశ్చైవ యమాభ్యాంచనిపాతితౌ।
తస్మిన్నేవార్ధరాత్రేతు రాజాదుర్యోధనోహతః॥"
భీమసేనేనగదయా ద్వంద్వయుద్ధేనిపాతితః॥
అథాఽప్యామేవయామిన్యాం ద్రౌణినానిహతస్తథా।
ధృష్టద్యుమ్నః శిఖండీచ ద్రౌపద్యాః పంచచాఽత్మజాః॥
దినానిదశభీష్మాణి, భారద్వాజేన పంచచ।
దినద్వయంతుకర్ణేన, శల్యోనార్ధదినంతథా।
దినార్ధంతు గదాయుద్ధమేతత్ భారతముచ్యతే॥

తెలుఁగున ప్రచురింపఁబడిన భారతసావిత్రియందు యుద్ధ విధానముం గూర్చి యీ విధముగఁ జెప్పఁబడియున్నది.

"మార్గశీర్ష మాసమున శుక్లపక్ష త్రయోదశీ దినమున భరణీనక్షత్రంబున భారతయుద్ధంబు ప్రవృత్తంబయ్యె; అందుఁ గృష్ణపక్ష సప్తమీ దివసంబున భగదత్తుండును, నవమినాఁడు జయద్రథుండును, దశమినాఁ డభిమన్యుఁడును, నేకాదశిదినంబున సైంధవుండును, అర్ధరాత్రంబున ఘటోత్కచుండును, ద్వాదశివేకువజామున విరాట ద్రుపదులును, ఆ మధ్యాహ్నంబున ద్రోణాచార్యుండును, త్రయోదశి దినంబున ననేక రాజసంఘంబులును, చతుర్దశి మధ్యాహ్నంబున దుశ్శాసనుండును, ఆ సాయంసమయంబున మహారథుండైన కర్ణుండును రణంబునంబడె. పిదప దుర్యోధను సైన్యంబు దైన్యంబునొంద, భేరీమృదంగాదివాద్య ఘోషంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లేకవీరాలాపంబులు మాని హర్షములు దొలంగి సూర్యుండులేని దినంబు నుంబోలె, జంద్రుండులేని రాత్రి పగిది కాంతివిహీనంబై కనుపించె. కమలదళంబువంటి కన్నులుకలిగిన దుర్యోధను ముఖంబు కళావర్జితంబయి శోభింపదయ్యె. తదనంతరంబున ఆమావాశ్యయందు శకునియు, నులూకుండును సహదేవుచేతం జెగటారిరి. ఆ మధ్యాహ్నంబున శల్యుండు ధర్మరాజుచేతం బుచ్చె; ఆ సాయంసమయంబున భీమసేనుని గదాఘాతంబునం దొడలు విరిగి దుర్యోధనుండు పడియె. ధృష్టద్యుమ్నుండును శిఖండియు ద్రౌపతీపుత్రు లేవురు నారాత్రియం దశ్వత్థామచేత హతులయిరి. ఈ విధంబున పదునెనిమిది యక్షౌహిణులు పదునెనిమిదినంబుల సమసె.''

ఈ విధి భారతసావిత్రి ప్రతులయం దెద్దానియందుం జూచినను మహాభారతయుద్ధము మార్గశీర్ష శుక్ల త్రయోదశి నాఁడు భరణీనక్షత్రమునఁ బ్రారంభమయ్యెననియు, భీష్ముండు పదియవనాఁడగు సప్తమినాఁటి సాయంకాలమున హతుండయ్యె ననియు, ద్రోణుఁడు ద్వాదశినాఁటి మధ్యాహ్నమునందును, గర్ణుఁడు చతుర్దశినాఁడును, శల్యుఁ డమావాస్య మధ్యాహ్నమునను, నా దినముననే దుర్యోధనుండును హతులైనటులఁ జెప్పఁబడియుండెను. భారతవ్యాఖ్యాతయగు నీలకంఠుని యభిప్రాయమున కయ్యది సరిపడినదికాదు. భారతసావిత్రి నాధారముగాఁ గైకొనినపు డద్దానియందుఁ జెప్పఁబడినట్లు జెప్పవలసియుండెను. అటులఁగాక "హేమంతే ప్రథమేమాసే శుక్లపక్ష త్రయోదశీమ్" అను వాక్యమునందలి 'త్రయోదశి' ని 'చతుర్దశి' యని భావింపవలయుననిరి. యమదేవతానక్షత్రము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భరణీనక్షత్రమని శాస్త్రములు ఘోషించుచుండ మృగశీర్షా నక్షత్రముగ భావింపవలయుననిరి. మృగశీర్షానక్షత్రము యుగ్మ దేవతానక్షత్రమనిరి. రెండు దేవత లధిపతులుగాఁ గల నక్ష త్రము విశాఖానక్షత్రముతక్క నితరనక్షత్రము లేవియును గావు. కడమ నక్షత్రములన్నియు నొక్కొక్క యధిదైవతము కలవై యున్నవి. ఇంద్రాగ్నులు విశాఖానక్షత్రమున కధిదేవ తులు. మృగశీర్షానక్షత్రమునకు సోముఁ డధిదేవతయైనట్లు శాస్త్ర ములుఘోషించుచున్నవి. ఆ విషయమై నీలకంఠుఁడు చెప్పిన వాక్యము లెంతవఱకు విశ్వసనీయములో పండితులు గ్రహింతురు గాక!

భారతయుద్ధము పదియవనాఁటి సాయంత్రము భీష్ముఁడు శరఘాతుఁడై పడిపోయిన విషయము నిర్వివాదాంశము. భారతసావిత్రి ప్రతులయందు

1. 'సప్తమ్యాం పాతితో భీష్మః సంధ్యాయాం దశ మేహని'

2. 'ఫల్గుణేన హతో భీష్మః కృష్ణపక్షేచ సప్తమి'

3. 'ఫల్గుణ్యాంచహతో భీష్మః కృష్ణపక్షేచ సప్తమిమ్॥'

అని భిన్నపాఠాంతరములచే భీష్ముఁడు పదియవనాఁటి సాయం త్రమునఁ గృష్ణపక్ష సప్తమినాఁడు అర్జునునిచే సంహరింపఁబడి నటులఁ జెప్పఁబడియున్నది. నీలకంఠుఁడు చెప్పినటుల

'అర్జునేనహతో భీష్మో మాఘమాసే సితాష్టమిమ్॥'

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అను పాఠాంతరము గన్పట్టదు. భారతసారమునందును భీష్ముని పాటును గుఱించి

"శ్లో॥ ఏవంతుపాతితో భీష్మః సంధ్యాయాందశమేదినే

* * * *

కృష్ణపక్షేతుసప్తమ్యాం అర్జునేన నిపాతితః॥"*

అనియే చెప్పఁబడియున్నది.

భారతయుద్ధము మార్గశీర్షశుక్లపక్ష త్రయోదశినాఁడు ప్రారంభించినటుల భారతసావిత్రి చెప్పుచుండెనని నీలకంఠుని వ్యాఖ్య ననుసరించి చతుర్దశినాఁడు ప్రారంభింపఁబడియుండినట్లు లెంచిచూచినను అటనుండి పదియవనాఁడు నీలకంఠుఁ డుదాహరించినట్లు మాఘశుక్లఅష్టమి యెంతమాత్రము కాఁజాలదు. మాసప్రారంభము శుక్లపక్షప్రతిపత్తునుండి యగునని యెంచిన మార్గశీర్ష కృష్ణపక్షమగును. లేక మాసప్రారంభము కృష్ణపక్ష ప్రతిపత్తునుండి యగునని యెంచిన పుష్యశుక్లపక్షమగును. ఏవిధముగాఁజూచినను మాఘమాసము కానేరదు. మఱియు నీలకంఠుని మతానుసారము భారతయుద్ధము మార్గశీర్షశుక్లత్రయోదశి నాఁడారంభమైనట్లులెంచినను నీలకంఠుఁడుదాహరించిన వాక్యములనుబట్టి భీష్ముఁడు కిరీటివలన మాఘశుక్లఅష్టమినాఁడు నిహతుఁడైనటులఁ జెప్పఁబడియుండుటచే భీష్మునినిర్యాణము భారతయుద్ధము ప్రారంభమయిన 55 (యేఁబదియైదు) రోజుల కయియుండెనని చెప్పవలసివచ్చుచున్నది. నీలకంఠుఁడు వ్యాఖ్యను

* భారతసారము 62 అధ్యా. 91-95 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రచించునప్పుడిట్టిచిక్కులు తటస్థించుటచే పౌషమాసమునకు మారు మకరాయనమని చెప్పు నభిప్రాయమున మాఘమాస మని చెప్పియుండెననియు, 'అసితాష్టమి'కి మారు పొరపాటున 'సితాష్టమి'యని చెప్పఁబడియుండెననియుఁ జెప్పియుండెను. నీలకంఠుఁ డుదాహరించిన 'అర్జునేనహతోభీష్మోమాఘమాసేసితాష్టమి' యనువాక్యమును భీష్మనిర్యాణము జరగిన దినమును దెలుపుటకయి మఱియొక గ్రంథమునఁ జెప్పబడిన వాక్యమును గ్రహించియుండుననియుఁ బొరపాటున భారత సావిత్రినుండిగైకొనినట్టు లుదాహరించియుండుననియుఁ దోఁచుచున్నది. భారతయుద్ధము పదియవనాఁడు భీష్ముఁడుపడినట్లును, పిమ్మట 58 (యేబదియెనిమిది) రాత్రులుజీవించి ఉత్తరాయనము వచ్చినతరువాత దేహత్యాగము గావించినట్లును స్పష్టముగ భారతమునఁ జెప్పఁబడియుండెను. భారతయుద్ధమారంభమయినతరువాత 68 రోజులకు భీష్మనిర్యాణమయినట్టు లగపడుచున్నది. భారతయుద్ధము కార్తీకబహుళ అమావాస్యనాఁడు ప్రారంభమయినట్టు లుద్యోగపర్వమునఁ జెప్పఁబడియుండెను. కార్తీకబహుళ అమావాస్యనుండి యఱువదియెనిమిదవ (68) దినము మాఘశుక్లయష్టమి యగుచున్నది. మార్గశీర్ష,పౌష, మాసములు రెంటినిఁగలిపి గణితముచేసిచూచినచో 59 (యేబదితొమ్మిది) దినములుమాత్రమేయుండును. కావున కార్తీకబహుళ యమావాస్యనుండియు మాఘశుక్లయష్టమికి 68 రోజులు సరిపోవుచున్నవి. అదియునుంగాక హైందవులు సంప్రదాయముగ మాఘశుక్లయష్టమి భీష్మాష్టమియనియు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాఖశుక్లసప్తమి రథసప్తమియనియుఁ జెప్పుకొనుదానికిని సరి పోవుచున్నది. మాఖశుక్లసప్తమినాఁడు సూర్యుఁ డుత్తరాయ ణుఁ డయ్యెననియు నంతకుబూర్వము దక్షిణాయనుఁడుగనే యుండెననియుఁ గన్పట్టుచున్నది. కాన వ్యాఖ్యాత చెప్పినట్లు భీష్ముఁడు మాఖశుక్లపంచమియందు దేహమును బరిత్యజించి యుండెనన్న దక్షిణాయనమందే యైయుండెనని చెప్పవలసియుం డును. అయ్యది భారతమునఁ జెప్పఁబడిన యంశములకుఁ బ్రత్య క్షవిరుద్ధము.

ఇటులనే ద్రోణుని మరణమును గుఱించి

'త్రయోదశ్యాంతుమధ్యాహ్నే భారద్వాజో నిపాతితః' అని చెప్పఁబడినవాక్యము భారతసావిత్రి ప్రతులయందుఁ గాన రాదు. ఇయ్యది ద్రోణుఁడు హతుఁడైనతిథిని మాత్రమే తెలి యఁజేయుచున్నది. ఏమాసమునందలి త్రయోదశియైనదియు నా శ్లోకమునఁ జెప్పఁబడియుండలేదు. మార్గశీర్షశుక్ల త్రయోదశి తిథిని జెప్పు నుద్దేశ్యముతో దానిని రచించిన గ్రంథకర్త చెప్పి యుండినట్లు దోఁచుచున్నది. ఏలన కార్తీకబహుళ యమావా స్యనాఁడు యుద్ధమారంభమయ్యెనని యుద్యోగపర్వమునఁ జెప్పఁ బడియుండెను. ద్రోణుఁడు పదునైదవనాఁటి మధ్యాహ్నమున హతుఁడయ్యెను. కార్తీక కృష్ణపక్షము 13 తిథులు మాత్రమే కలిగియుండెననియుఁ ద్రయోదశి-అమావాస్యతిథు లొక్కనాఁడే కలిసియుండెననియుఁ జెప్పఁబడియుండెను. అట్టి పక్షమునకు వెంటనే వచ్చెడుపక్షమునకు 16 తిథులుండుననియు, మొదటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రెండుదినములయందు నొకేతిథి యుండుననియు జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంతముల ననుసరించి కానిపించుచున్నది. కావున అమావాస్యనుండి త్రయోదశి పదునైదవ (15) దినమగుచున్నది. అయ్యదియు ద్రోణుఁడు మార్గశీర్ష శుక్ల త్రయోదశినాఁడు హతుఁడైనట్లు బలపఱచుచున్నది.

నీలకంఠుఁడు భారతసావిత్రినుండి యుదాహరించిన

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసే శుక్లపక్షత్రయోదశీమ్।
ప్రవృత్తం భారతమ్యుద్ధం నక్షత్రేయమదైవతే॥"

అను శ్లోకము భారతయుద్ధము 15వ దినమున ద్రోణుని యుద్ధమును గుఱించి చెప్పఁబడినట్లు భారతసావిత్రి ప్రతులయందు

1. "హేమంతే ప్రథమేమాసే శుక్లపక్షే త్రయోదశీమ్।
ప్రవృత్తం భారతంయుద్ధం కురుపాండవయోర్మహత్॥"

(హేమంతర్తువునందలి ప్రథమమాసమున—మార్గశీర్ష మాసమున—శుక్లపక్ష త్రయోదశినాఁడు కురుపాండవులకు భారతయుద్ధము ఘోరముగ జరగెను.)

2. "హేమంతే ప్రథమేమాసే శుక్లపక్ష త్రయోదశీమ్।
భౌమవారే భరణ్యాంచ సంగరోభూత్తదామహాన్॥"

(హేమంతర్తువునందలి ప్రథమమాసమున—మార్గశీర్ష మాసమున—శుక్లపక్ష త్రయోదశీ మంగళవారము భరణీ నక్షత్రమున మహత్తరమగు యుద్ధము జరగెను.)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అనియుఁ గన్పట్టెడు పాఠాంతరములనుబట్టి మార్గశీర్షశుక్ల త్రయోదశినాఁడు భారతయుద్ధము మహాఘోరముగ జరిగియుండెననియే భావమిచ్చుచున్నది కాని ఆనాఁడేయుద్ధమారంభమయినట్లు లెంతమాత్రమును జెప్పుచుండుటలేదు.

భారతసావిత్రికి మాతృకయని చెప్పఁబడు భారతసారమునం దీశ్లోకము

"శ్లో॥ హేమంతే ప్రథమేమాసి
శుక్లపక్షే త్రయోదశీమ్ ।
భౌమవారే భరణ్యాంచ
సంగరోఽభూత్తదామహాన్॥"1

అనియే చెప్పఁబడియున్నది. దీనింబట్టియు

"హేమంతర్తువునందలి ప్రథమమాసమగు మార్గశీర్ష శుక్లపక్ష త్రయోదశీమంగళవారము భరణీనక్షత్రమున యుద్ధము మహాఘోరముగనుండెను"

అనియే భావమిచ్చుచున్నది.

భారతయుద్ధ వర్ణనమును బరిశీలించిన పదునైదవనాఁటి యుద్ధము మహాఘోరముగ జరగియుండినట్లు లగపడుచున్నది. పదునాలవనాఁటిరాత్రి యుద్ధముజరగినపిమ్మట దుర్యోధనుఁడు ద్రోణుని నిందించుటయు, మఱునాఁటియుద్ధమునఁ దాను పడిపోవులోపలఁ బాంచాలురనందఱనుసంహరించెదననియు, నెవరేనిఁ

---

1. భారతసారము - 59 అధ్యా. 42 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దప్పించుకొని మిగిలియుండిన నాపనినెఱవేర్చుటయే తనకోరిక యని తనకుమారునకు జెప్పవలయుననియుఁ బ్రతినవట్టి పదు నైదవనాఁడు యుద్ధముసేయఁగడంగినట్లు భారతము వాకొను చున్నది. ఆనాఁటియుద్ధమున ద్రోణుఁడు మధ్యందినమార్తాం డునివగిది దేజరిల్లుచు దన్నెదుర్కొను వైరివీరులనెల్లఁ యమా లయమున కతిథులఁగావించుచు ఘోరయుద్ధముఁ గావించుచుం డెను. పాండవులకెక్కుడు సాహాయ్యకారిగనుండి పోరుచున్న యోధాగ్రేసరులగు విరాట ద్రుపదులు సైన్యయుతముగ సంహరింపఁబడిరి. ద్రోణునెదుర్కొనిన యోధుఁడంతిపురికేఁగు చుండెను. ఇట్లు ద్రోణుండానాఁడు ఘనీభవించిన రౌద్రరస మూర్తియోయనఁ గోటిసూర్యప్రభాభాసితుండయి ప్రతాపా నలంబు నల్దెసల వ్యాపింపఁజేసి పుంఖానుపుంఖంబులుగు బాణ తతి విసరుచుఁ బాండవసైన్యమంతను భస్మీపటలముఁగావించు చుండెను. ద్రోణునెదుర్కొనుట కెవ్వరును సాహసింపఁజాల కుండిరి. అట్టియెడఁ బాండవులెల్లఱు ధైర్యంబుఁదక్కి దిక్కు తోఁచక డిల్లవడియుండిరి. ఆనాఁటి ద్రోణుధాటిని దప్పించు కొనుటకు వేఱుమార్గంబుఁగానక "అశ్వత్థామహతః" అని యుధిష్ఠిరునిచే ననృతవాక్యమును ద్రోణుని చెవిసోకునటులఁ బలికించిరి. తన తనూజుండగు అశ్వత్థామ హతుఁడయ్యెనను విషాదవాక్యమునువిని, యుధిష్ఠిరుం డనృతసల్లాపములఁ గావిం చువాఁడుకాఁడనియు వాస్తవమయి యుండుననియు నమ్మి ద్రోణుఁడస్త్రసన్యాసముగావించెను. ఆ యదనున ద్రుపదనంద నుఁడగు దుష్టద్యుమ్నుఁ డాద్రోణుని సంహరించియుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భారతసారమునఁ జెప్పఁబడినశ్లోక మీపదునైదవ దినమునఁ గురుపాండవులకు జరగిన యమ్మహాఘోర సంగ్రామమును దెలియఁజేయుటకుం జెప్పఁబడియుండినట్లు లగపడుచున్నది. యుద్ధమారంభమయినట్లు భారతమునందుఁ జెప్పఁబడినరీతిని కార్తీకబహుళ అమావాస్యనుండి త్రయోదశి పదునైదవదిన మగుటయుఁ ద్రయోదశినాఁడు యముదైవత నక్షత్రమగు భరణియని చెప్పఁబడియుండుటచే యుద్ధప్రారంభదినము శక్రదైవతనక్షత్రమగు జ్యేష్ఠానక్షత్రమయియుండెనని చెప్పఁబడిన వాక్యమునుబట్టి, భీష్ముఁడు శరతల్పగతుఁడైన పదియవనాఁటి యుద్ధము మొదలు 58 (యేబదియెనిమిది) రాత్రులు గడచిన పిమ్మట మాఖశుక్ల యష్టమిని దేహత్యాగము జేసినట్లు జెప్పఁబడిన భీష్మవచనము ననుసరించి, భీష్ముఁడు శరతల్పగతుఁడైన తర్వాత ద్రోణుఁ డైదుదినములు యుద్ధముసేసి హతుడైనట్లు జెప్పఁబడియుండుటచే ద్రోణుఁడు హతుఁడైన పిమ్మట 53 (58-5) రాత్రులు భీష్ముఁడు జీవించియుండినట్టు లగపడుటచేతను, ద్రోణుఁడు చనిపోయినట్లు జెప్పఁబడిన త్రయోదశి, మార్గశీర్షశుక్ల త్రయోదశి భరణి నక్షత్రమని చెప్పఁబడియుండుటచే నాఁడు మొదలు 53 రాత్రులు గడచిన మరునాఁడు మాఖశుక్ల యష్టమి రోహిణీనక్షత్రమగుచుండినందునను, అయ్యాది భారతమం దుదహరింపఁబడిన దినమునకును నక్షత్రమునకును సరిపోవుచుండుటచేతను, శ్రీకృష్ణుఁడు దుర్యోధను సభకు రాయబారిగా కార్తీకశుక్లపక్ష ద్వాదశీ రేవతీనక్షత్రమున వెడలి యుండినటులఁ జెప్పఁబడియుండుటచే ద్రోణుఁడు హతమైన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భరణీనక్షత్రము రేవతినుండి 29 నక్షత్రములు గడచియుండినను, గార్తికశుక్ల ద్వాదశినుండి యిరువది తొమ్మిదవదినము మార్గశీర్షశుక్ల త్రయోదశి యగుచుండుటచేతను భారతసారమునందును, భారతసావిత్రియందును జెప్పఁబడిన శ్లోకములు భారతయుద్ధమునఁ బదునైదవనాఁటి యుద్ధమునుగుఱించి చెప్పఁబడిన వాక్యములనియు, మాఘశుక్ల యష్టమిని భీష్ముఁడు హతుఁడైనటులఁ జెప్పఁబడిన వాక్యము భీష్ముఁ డుత్తరాయనము ప్రవేశమైనపిమ్మట దేహత్యాగముఁ గావించిన దినమును తెలుపుటకై చెప్పఁబడినవాక్యమనియు, ద్రోణుఁడు హతుఁడైనది మార్గశీర్ష శుక్ల త్రయోదశి భరణీనక్షత్రమయి యుండుననియు స్పష్టముగఁ గన్పట్టుచున్నది. మఱియు వీనింబట్టి శ్రీకృష్ణరాయబారము జరగినతర్వాతఁ బుష్యమీనక్షత్రమున దుర్యోధనుఁడు తనసైన్యమును గురుక్షేత్రమునకు బయలుదేర నాజ్ఞయిడియుండెననియు నటుపిమ్మట నేఁడు (7) దినములకు తర్వాత అమావాస్య రానున్నదనియు, నాదినమున నింద్రాధిపత్యముగల నక్షత్రమున (జ్యేష్ఠానక్షత్రమున) యుద్ధమారంభమయియుండెననియు నుద్యోగపర్వమునఁ జెప్పఁబడియుండినప్రకారము పుష్యమీనక్షత్రము అనఁగా దుర్యోధనుఁడు తనసైన్యమును గురుక్షేత్రమునకుఁజేర నాజ్ఞనిడినదినము కార్తికబహుళ (కృష్ణపక్ష) పంచమియు నటుపిమ్మట నేడుదినములు గడచినతర్వాత యుద్ధారంభమయినటులఁ జెప్పఁబడియుండుటచేతను, యుద్ధారంభమయిన పంచదశితో నాపక్షమునఁ బదమూఁడుతిథులుమాత్రమే కలవనియుఁ ద్రయోదశి, పంచదశితిథు లొక్క నాఁడే కలిసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండెనని చెప్పఁబడియుండుటచేతను యుద్ధారంభదినము కార్తీకబహుళ యమావాస్య (కృష్ణపక్షపంచదశి) నాఁ డగుచున్నది. యుద్ధప్రారంభము మొదలు దుర్యోధనుఁడు హతుఁడయినట్టి పదునెనిమిదవదినము మార్గశీర్షకృష్ణపక్ష ప్రతిపత్తు దివసమగుచున్నది. నాఁడు ఆర్ద్రానక్షత్రమగుచున్నది. మహాభారతవ్యాఖ్యాత చెప్పినటుల శ్రవణానక్షత్రము కాఁజాలదు.

మార్గశీర్షశుక్లచతుర్దశి యుద్ధప్రారంభదినమనియు, నాఁడు మృగశీర్షానక్షత్రమయియుండెననియు, పుష్యబహుళ ప్రతిపత్తు యుద్ధము పరిసమాప్తమయినదినమనియు, నాఁడు శ్రవణానక్షత్రమయియుండెననియు, నీలకంఠుఁడు చెప్పుచున్నాఁడు. అయ్యది జ్యోతిశ్శాస్త్రసిద్ధాంతములకతిరిక్తముగనున్నది. మృగశీర్షానక్షత్రయుత పూర్ణిమగలమాసము మార్గశీర్షమాసమనియు, పుష్యమీనక్షత్రయుత పూర్ణిమగలమాసము పుష్యమాసమనియు శాస్త్రములు జెప్పుచున్నవి. మార్గశీర్ష పూర్ణిమనాఁడు మృగశీర్షా నక్షత్రమగుటయు, పుష్యశుక్ల పూర్ణిమనాఁడు పుష్యమీనక్షత్రమగుటయు సంభవించును. పుష్యబహుళ ప్రతిపత్తునాఁడు ఆశ్లేషానక్షత్రమగును. ఒకానొకప్పుడానాఁడుపుష్యమీనక్షత్రముగాని లేక మఖానక్షత్రముగాని సంభవించుట కవకాశముండునేమోగాని పుష్యమీ నక్షత్రమునకుఁ దరువాతఁ బదునాలవ (14) నక్షత్రమగు శ్రవణానక్షత్రము కాఁజాలదు.

పుష్యమీ నక్షత్రమున వెడలి తాను మరలఁ దనశిష్యులగు దుర్యోధనభీమసేనుల గదాయుద్ధమును జూచుటకై వచ్చితి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నని బలదేవుఁడు చెప్పియుండిన వాక్యములనుబట్టి భారత యుద్ధము పదునెనిమిదవనాఁడు శ్రీవణానక్షత్రిమయి యుండె ననియు నక్కా-రణంబున శ్రవణానక్షత్రిమునకుఁబూర్వము పదునెనిమిదవనక్షత్రిము మృగశీర్షానక్షత్రిమగుచున్నదనియు, భరణీనక్షత్రిము కానేఁరదనియు నీలకంఠుఁడు చెప్పియుండెను. బలదేవుఁడు తిరిగివచ్చినదినము శ్రీవణా నక్షత్రిమయియుండెనా? బలదేవుఁడు శ్రీవణానక్షత్రిమున మరలివచ్చినటులఁ జెప్పియుండెనా? యను విషయ మాలోచింపవలసియున్నది. నీలకంఠుఁడుదాహరించిన

"శ్లో॥ చత్వారింశ దహాన్యద్య
ద్వేచమేనిః సృతస్యవై ।
పుష్యేణ సంప్రయాతోస్మి ।
శ్రవణే పునరాగతః ॥" 1

అను బలదేవుని వాక్యమునకు

"అప్పటికి నలువదిరెండు (40 + 2) దినములకిృందటఁ బుష్యమీనక్షత్రిమునఁ బ్రియాణముచేసి వెడలి తిరిగి శ్రవణానక్షత్రిమున వచ్చినట్లు"

లర్థముసేసికొని శ్రీవణానక్షత్రిమున యుద్ధసమాప్తి యైనట్లును, నంతకుఁబూర్వము పదునెనిమిదవదినము మృగశీర్షానక్షత్రిమయినట్లును, యుద్ధారంభము మృగశీర్షానక్షత్రమయినట్లును, యుద్ధా

1 ద్రోణపర్వము. 34 అధ్యా. 6 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రంభము మృగశీర్షానక్షత్రమునందె యైయుండినట్లును నీలకంఠుఁడు భ్రమపడినట్లు లగపడెడిని. ఈ శ్లోకమున 'శ్రవణే' యను పదము శ్రవణానక్షత్రమను భావముతోఁ బ్రయోగింపఁబడి యుండెనాయనువిషయ మాలోచింపఁదగును.

ఈ శ్లోకమునకు నీలకంఠుఁడొనరించిన వ్యాఖ్యను విమర్శించుచు గోపాలయ్యరుగారీశ్లోకమునకు నీలకంఠుఁడు చెప్పెడు యర్థము సరియనియెంచినచో భారతమునం దితరతావులయందు స్పష్టముగఁ జెప్పఁబడినవిషయములకు విరుద్ధముగనుండెననియు నాకారణమున బలదేవుఁడు యుద్ధమునకుఁబూర్వము తీర్థయాత్రకేఁగినటులఁ జెప్పఁబడినవిషయములును, యుద్ధసమాప్తికాలమున నాతని పునరాగమనమునుగుఱించి చెప్పఁబడిన విషయములును గల్పితములయి యుండుననియు, లేదా ఆశ్లోకము లేఖకప్రమాదజనితమయి యుండెననియు, సమాధానము చెప్పఁదగియుండునని చెప్పియుండిరి. యుద్ధభూమికి సైన్యము కదలిన దినముననే పుష్యమీనక్షత్రమున బలదేవుఁడు తీర్థయాత్రకు వెడలినటుల భారతమునందు స్పష్టముగఁ జెప్పఁబడియున్నది. ఈశ్లోకము సరియనియెంచినచో యుద్ధభూమికిఁజేరుటకు సైన్యము బయలుదేరియుండిన పుష్యమీనక్షత్రమునకుఁ బూర్వమిఱువదియేఁడు దినములకిందటవచ్చిన పుష్యమీనక్షత్రమున బలదేవుఁడు సరస్వతీనదిప్రాంతమునకుఁ దీర్థయాత్రకేఁగియుండెననియుఁ దిరిగి యుద్ధపరిసమాప్తి యగుటకుముందు కొలదిదినములకిందటనే శ్రవణానక్షత్రమున మరలివచ్చినట్లుగ జెప్పవలసి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండుననియుఁ జెప్పియుండిరి. అటులఁగాక ఆశ్లోకమునందుఁ దప్పుగలదనియెంచినచో 'చత్వారింశదహోస్యద్య' యనువాక్యము 'చతుర్వింశత్యహోస్యద్య' అని సవరణచేసిన సరిపోవుననియుఁ దీర్థయాత్రికుఁ జనిననాఁటినుండి నలువదిరెండవదినమునఁగాక యిఱువదినాలవదినమగు యుద్ధపరిసమాప్తిదినమునఁ దిరిగివచ్చియుండుననిచెప్పిన సరిపోవుననియుఁ బుష్యమీనక్షత్రమునఁ దీర్థయాత్రకేఁగినది మొదలు భారతయుద్ధము పరిసమాప్తి జెందినవఱకు నిఱువదినాలవ (24) దినమగుటచేఁ బుష్యమీనక్షత్రమునుండి యిఱువదినాలవనాఁడు రోహిణీ నక్షత్రమగుచున్నది గాన భారతయుద్ధము రోహిణీనక్షత్రమునఁ బరిసమాప్తియయియుండెనని సిద్ధాంతమునుగావించి యాశ్లోకమును

"శ్లో॥ చతుర్వింశత్యహోస్యద్య
చాఽఽఽర్ణ మేనిః స్మృతస్యవై ।
పుష్యేణ సంప్రయాతోస్మి
రోహిణ్యాం పునరాగతః॥"$

అని దిద్దియుండిరి.

ముద్రణాయంత్రములు లేనికాలమున వాగూ్రపకముగ జెప్పుకొనుపట్టునను, అస్పష్టములగు వ్రాతప్రతులఁజూచి వ్రాయునపుడును శబ్దసామ్యములనుబట్టియు, లేక ధ్వనిసామ్యములనుబట్టియు లేక యక్షరసామ్యములనుబట్టియు లేఖకప్రమాద దోషములవలన నొకపదమునకుమారు మఱియొకపదమును

$ Chronology of Ancient India pp. 100-101.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వ్రాయుట సంభవించియుండెననినఁ గొంతవఱకంగీకరింపనై యుండును. అటులనే 'చతుర్వింశత్' అను పదమునకును 'చత్వారింశత్' అను పదమునకును శబ్దసామ్యమేగాక అక్షర సామ్యమును గొంతవఱకుండుటచే 'చత్వారింశత్' అనుపదము 'చతుర్వింశత్' అనుపదమునకుమారు పొరపాటున వ్రాయ బడియుండెనని యెంచుటయు నావిధముగ సవరించుటయు సమంజసముగనేగన్పట్టుచున్నది కాని యాశ్లోకమునందలి 'ద్వేచ' యనుపదమునుమార్చి 'చాఽఽసన్' యనియు, 'శ్రవణే' యనుపదమును 'రోహిణ్యాం' యనియును సవరణలుగావిం చుట కేవియునాధారములు గన్పట్టుటలేదు. భారతయుద్ధము రోహిణీనక్షత్రమునఁ జరిసమాప్తినొందినట్లు సిద్ధాంతప్రతిపాదన గావించుటకయి యట్టిసవరణలు గావింపఁబడియుండెనని విధి లేక చెప్పవలసి వచ్చుచున్నది. ఇటుల మనయిష్టమువచ్చి నట్లు శ్లోకములను సవరించి సిద్ధాంతప్రతిపాదనలు గావింపఁ దలఁచిన యెట్లు సిద్ధాంతమునేయ సమకట్టిన నటులనే చేయఁదగి యుండునని ప్రత్యేకించి చెప్పనగత్యములేదు. మూలమునందలి పదముల మార్చకనే వాని కపార్థములఁగల్పించి నీలకంఠుఁడు వితండవాదములఁ జేసియుండెను. నీలకంఠునియర్థము భారత మునం దితరతావుల స్పష్టముగఁజెప్పఁబడిన విషయములకు విరు ద్ధముగ నుండెనని యాక్షేపించిన మన గోపాలయ్యరుగారు మూలములఁ దాఱుమాఱుజేసి విపరీతసిద్ధాంతములఁ గావించి యుండిరి. ఉభయులకుఁ గల తారతమ్య మిదియ్యదియనియే కన్పట్టుచున్నది. తాఁ గావింపఁదలఁచిన విపరీతసిద్ధాంతముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కనుగుణ్యముగ మూలములఁ దాఱుమాఱుచేసిన నింకను భారతమున జెప్పఁబడిన విషయములకు విరుద్ధముగనుండెనని యొక్కింతయేనిఁ బర్యాలోచించినవారు కారు.

'చత్వారింశత్' అను పదము 'చతుర్వింశత్' అను పదమునకు మారు లేఖకప్రమాదజనితమనియెంచి సవరించినచో భారతమునఁ దక్కిన తావులయం దాసందర్భమును గుఱించి చెప్పఁబడిన విషయములకు సరిపోవునేమో కనుఁగొనవలసియుండును. అట్లు సరిపోయిన నయ్యది లేఖకప్రమాదజనితమని యెంచి సవరణగావింపవలసియుండును.

'చత్వారింశత్' అను పదము 'చతుర్వింశత్' అను పదమునకు మారు లేఖకప్రమాదమువలన వ్రాయఁబడియుండునని తలంచి సవరణగావించిన

"శ్లో॥ చతుర్వింశత్య హాన్యద్య
ద్వే చమేనిః సృతస్యవై।
పుష్యేణ సంప్రయాతోఽస్మి
శ్రవణే పునరాగతః॥"

అని చదువఁదగియుండును. దీనింబట్టి బలదేవుఁడు యుద్ధపరిసమాప్తి దినమునకుఁ బూర్వము 26 (24 + 2) దినముల క్రిందటఁ దీర్థయాత్రాగమనుఁడై తిరిగి యుద్ధపరిసమాప్తి దినమున వచ్చియుండినటుల స్ఫురించుచున్నది. శ్రీకృష్ణరాయబారము కార్తీకశుక్ల ద్వాదశి రేవతీనక్షత్రమున జరగియుండెననియుఁ బిమ్మటఁ బుష్యమీనక్షత్రమున సైన్యము కురుక్షేత్రమునకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బయలుదేరుటఁగాంచి బలదేవుఁడు తీర్థయాత్రాగతుఁడయ్యె ననియు భారతము చెప్పుచున్నది. రేవతీనక్షత్రమున కెనిమిదవ నక్షత్రము పుష్యమీనక్షత్రమగుచున్నది. బలదేవుఁడు శ్రీకృష్ణ రాయబారమునకుఁ బిమ్మటనే తీర్థయాత్రాగతుఁడై నటులఁ జెప్పఁబడియుండెను. శ్రీకృష్ణరాయబారానంతరమే యుద్ధప్రయత్నములఁ గావింపఁబడియుండెను. దుర్యోధనుఁడు తనసైన్యములకుఁ గురుక్షేత్రమునకుఁజేర నాజ్ఞయిచ్చినదియు శ్రీకృష్ణ రాయబారానంతరము వచ్చిన పుష్యమీనక్షత్రమున నయియుండెననియుఁ బ్రసిద్ధము. శ్రీకృష్ణ రాయబారమునకుఁబూర్వము బలదేవుఁడు తీర్థయాత్ర కేఁగియుండినట్టులెంచుట కెంతమాత్ర మవకాశము గన్పించుటలేదు. కావున దుర్యోధనుఁడును, పాండవులును యుద్ధమునకు సన్నద్ధులై కురుక్షేత్రమునకుఁ దమ సైన్యములను జేర్చుట కారంభించిన "పుష్యమీనక్షత్రమున-శ్రీకృష్ణరాయబారానంతరమువచ్చిన పుష్యమీనక్షత్రమున-కురుపాండవులకు సంగరముతప్పదని నిర్ధారణచేసికొని యా సంగ్రామమును దాఁ గాంచుట కిష్టములేనివాఁడై బలదేవుఁడాదినముననే సరస్వతీనదీప్రాంతమునకుఁ దీర్థయాత్రాగతుఁడయ్యె నని చెప్పఁదగియున్నది. భారతమును అటులనేచెప్పుచున్నది.* ఆదినము శ్రీకృష్ణరాయబారమునకుతర్వాత నెనిమిదవ దినమగుచున్నది. అయ్యది కార్తీకకృష్ణ పంచమితిథి యగుచున్నది. బలదేవుఁడు యుద్ధసమాప్తదినమున దిరిగివచ్చినట్లును అప్పటికి 26 దినములకిందటఁ బుష్యమీనక్షత్రమున వెడలియుండి

* ఉద్యోగపర్వము. 157 అధ్యా. 24-25 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నటులఁ జెప్పఁబడియుండుటచేతను, బలరాముఁడు తీర్థయాత్రకుఁ జనిన 9 (26-17) దినములతర్వాత యుద్ధమారంభమయియుండినట్లు లగపడుచున్నది. పుష్యమీనక్షత్రము తరువాత పదియవనక్షత్రము జ్యేష్ఠానక్షత్రమయియున్నది. అయ్యది యింద్ర నక్షత్రము. మఱియుఁ బుష్యమీనక్షత్రమునుండి 26 నక్షత్రము ఆర్ద్రానక్షత్రమగుచున్నది. దీనింబట్టి యుద్ధపరిసమాప్తి దినమున నార్ద్రానక్షత్రమయినట్లు లగపడుచున్నది. ఇంతియ కాక భీష్ముఁడు పదియవనాఁటి యుద్ధమున శరఘాతుఁడై యటుపిమ్మట 58 (యేబదియెనిమిది) రాత్రులుండి దేహత్యాగముఁ గావించియుండినటులఁ జెప్పఁబడియుండుటచే బలదేవుఁడు తీర్థయాత్రకు వెడలినదినమునకు భీష్ముఁడు దేహత్యాగముగావించుట 76 (26 + (58—8)) దినముల తర్వాతనైనట్లు లగపడుచున్నది. బలరాముఁడు తీర్థయాత్రాగతుఁడైన పుష్యమీనక్షత్రమునుండి 76 నక్షత్రములు గడచినటులఁ గన్పట్టుటచే భీష్ముఁడు దేహత్యాగముఁ గావించినది రోహిణీనక్షత్రమునం దేయని తెలియుచున్నది. బలరాముఁడు కార్తిక బహుళ పంచమినాఁడు తీర్థయాత్రాగతుఁడైనట్లు లగపడుటచేతను, అటుపిమ్మట డెబ్బదియాఱు (76) దినముల తర్వాత ఉత్తరాయన ప్రవేశమయినపిమ్మట భీష్ముఁడు దేహత్యాగముఁ గావించినటులఁ జెప్పఁబడియుండుటచేతను భీష్మనిర్యాణదినము మాఘ శుక్ల యష్టమి యగుచున్నది. కావున భీష్మనిర్యాణము మాఘ శుక్ల యష్టమిని రోహిణీనక్షత్రమున జరగియుండెనని చెప్పఁదగి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యున్నది. - ఇయ్యది భీష్ముఁడు హతుఁడైనటుల నీలకంఠుఁడు క్రోడీకరించిన

"అర్జునేన హతో భీష్మో
మాఘమాసే సితాష్టమి"

యను వాక్యమునందలి మాఘశుక్ల యష్టమి దినమునకు సరి పోలుచున్నది. మఱియు నవ్వాక్యము భీష్మనిర్యాణము జరగిన దినమును దెలియఁజేయు సందర్భమునఁ జెప్పఁబడియుండినట్లును, యుద్ధమధ్యమున శరఘాతుఁడై పడిపోయిన దినమును దెలియఁ జేయు సందర్భమునఁ జెప్పఁబడినది గాదనియు, భీష్ముని మరణ మునకుఁ బాండవమధ్యముఁడు కారణభూతుఁడయి యుండుటచే 'అర్జునేన హతో భీష్మో' యని చెప్పంబడియుండెననియుఁ జెప్పఁ దగియున్నది. ఇటుల 'చత్వారింశత్' అను పదము 'చతు ర్వింశత్' యను పదమునకుమారు లేఖకప్రమాదజనితమని యెంచిచూచిన నయ్యది భారతమునందుఁ బలుతావులఁ జెప్పఁ బడిన యంశములన్నిటికిని సరిపోవుచున్నది.

అటులైనచో నా శ్లోకమున 'శ్రవణేపునరాగతః' యను వాక్యము "శ్రవణానక్షత్రమునఁ దిరిగివచ్చినట్టు లర్థమిచ్చు చుండ, దానింబట్టి యుద్ధపరిసమాప్తిదినమున శ్రవణానక్షత్రమై యుండెనని కన్పట్టుచుండ, 'చతుర్వింశత్' అని సవరించిచెప్పిన యుద్ధపరిసమాప్తిదినమున 'ఆర్ద్రా' నక్షత్రమగుచున్నదిగదా సమన్వయమగుటెట్టులని కొందఱికి సందేహముకలుగకమానదు. ఆ శ్లోకమున 'శ్రవణే' యనుపదము శ్రవణానక్షత్రమని తెలుపు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భావముతోఁ బ్రయోగింపఁబడియుండెనా యని విమర్శించి చూచిన యట్టిసందేహమున కవకాశమేకన్పట్టదు. 'శ్రవణే' యను పదమునకు 'విని' యనియు నర్థముఁగలదు.

బలదేవుఁడు తీర్థయాత్రకేఁగి పుణ్యనదియగు సరస్వతీ నదీతీరంబున మహర్షులతోడను బ్రాహ్మణోత్తములతోడను గాలముగడుపుచుండ యుద్ధపరిసమాప్తదినమున నారదుఁడాబల దేవునికడకేఁగి కురుపాండవులకు జరుగుచుండిన యమ్మహా సంగ్రామమునఁ గౌరవపక్షమునఁ బోరుచుండిన యోధవరులపా టును, కృపాచార్య, కృతవర్మ, అశ్వత్థామల పలాయనవిధాన మును, దుర్యోధనుఁడు హతాశుఁడై ద్వైపాయనహ్రదమున దాఁగిన విషయమును, జిట్టచివఱ కా దుర్యోధనుఁ డామడువు నుండి బయలువెడలి భీమసేనునితో గదాయుద్ధమున ద్వంద్వయు ద్ధముగావించుటకుఁ దలపడియెననియు సవిస్తరముగఁ జెప్పియుం డెననియు, అయ్యది విని బలదేవుఁడు తనశిష్యులిద్దఱకు జరుగ నున్న గదాయుద్ధమునుగాంచ కుతూహలుండై తిరిగి కురుక్షే త్రమునకు వచ్చియుండినట్లును సవిస్తరముగ శల్యపర్వమునఁ జెప్పఁబడియుండెను. *

నీలకంఠునిచే నుదాహరింపఁబడిన శ్లోకమును దాని తర్వాతశ్లోకము నీవిధముగఁ జెప్పఁబడియున్నవి.

"శ్లో॥ చతుర్వింశత్యహాన్యద్య
ద్వేచమేనిః సృతస్యవై ।

* శల్యపర్వము. అధ్యా. 36--55.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుష్యేణసంప్రయాతోస్మి
శ్రవణే పునరాగతః॥ ౬.

"శ్లో॥ శిష్యయోర్వై గదాయుద్ధం
దృష్టుకామోఽస్మిమాధవ।
తత స్తదాగదాహస్తౌ
దుర్యోధన వృకోదరే॥"* ౭

ఇందలి 'శ్రవణే'యను పదము 'విని'యను భావమున నుపయోగింపఁబడియుండెనని తలంచిన నాశ్లోకములు

"పుష్యమీనక్షత్రముననే నిచ్చోటుఁబాసి వెడలియుండుటచే నిప్పటికిఋవదియాఱు (24 + 2) దినములయినది. మాధవా! శిష్యులిద్దఱకు గదాయుద్ధముజరుగుననివిని (వినినవాఁడనై) దుర్యోధన వృకోదరుల గదాయుద్ధకౌశలమును గాంచ కోరికగలవాఁడనై తిరిగివచ్చియుంటిని."

అని అర్థమిచ్చుచున్నది. శల్యపర్వము 35 అధ్యాయములో నీ శ్లోకములకుఁబూర్వ మాయధ్యాయప్రారంభములోఁ జెప్పఁబడిన

"శ్లో॥ తస్మిన్ యుద్ధే మహారాజ
సుసంవృతే సుదారుణే
ఉపవిష్టేషు సర్వేషు
పాండవేషు మహాత్మసు॥ ౧.

---

* శల్యపర్వము 35 అధ్యా. 6-7 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తతస్తాలధ్వజోరామ
స్తయోర్యుద్ధ ఉపస్థితే।
శృత్వా తచ్ఛిష్యయోరాజ
న్నాజగామ హలాయుధః॥"[1] ౨.

అను శ్లోకములనుబట్టి హలాయుధుఁడగు బలరాముఁ డాతని శిష్యులిద్దఱకు గదాయుద్ధముజరుగునని వినినవాఁడై వారియుద్ధమునుగాంచుటకు వచ్చెనని చెప్పఁబడియుండినట్లు లగపడుచున్నది. కావున బలదేవునివాక్యముగ నుదాహరింపఁబడిన 'చతుర్వింశత్యహాన్యద్య' యను శ్లోకమునందలి 'శ్రవణే' యనుపదముకూడ 'విని'యను అర్థమునుబోధించు నుద్దేశ్యముతోడనే కవి ప్రయోగించియుండినటుల స్పష్టముగఁ గన్పట్టుచున్నది. ఆశ్లోకములకుఁ బూర్వోత్తరశ్లోకముల సంధానముఁ జేసి సమన్వయముఁగావించిన 'శ్రవణే'యను పదమునకు శ్రవణానక్షత్రమునఁ దిరిగివచ్చియుండెనని యర్థమును స్వీకరించుటకెంతమాత్ర మవకాశముగన్పట్టదు.

ఇఁక ద్రోణపర్వమునందు ద్వాదశినాటిరాత్రి యుద్ధకాలమునఁ జంద్రోదయవర్ణనము గావింపఁబడియుండుటచేతను

"త్రిభాగమాత్ర శేషాయాం
రాత్రౌయుద్ధమవర్నత"

యని చెప్పఁబడియుండుటచేతను త్రిముహూర్తకాలము రాత్రి మిగిలియుండఁగా జంద్రోదయమైనట్లు లగపడుచున్నదనియుఁ

1 శల్యపర్వము 35 అధ్యా. 1-2శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గావున నయ్యది కృష్ణపక్షద్వాదశిరాత్రికాలమయియుండవలయు ననియు నీలకంఠుడు చెప్పియుండెను.

భారతయుద్ధము పదునాలవదినమునఁ బాండవమధ్యముఁడు సూర్యాస్తమయమగులోపల జయద్రథుని సంహరించెదనని శపథముచేసి సంహరించియుండెను. జయద్రథవధచేఁ గౌరవులుగ్రులై పదునాలవనాఁటి సాయంత్రము పొద్దుగ్రుంకుటతో యుద్ధమునుజాలింపక రాత్రికాలమునందుఁగూడ యుద్ధమును గావించియుండిరి. ఆరాత్రి ఘటోత్కచుఁడు వధియింపఁబడియెను. ఆనాఁటిరాత్రి యుద్ధకాలమునఁ జీకటిగానుండుటచేఁ గొంతకాలము విశ్రాంతిదీసికొని యుద్ధముసేయవచ్చునని యర్జునుఁడు కోరినటులఁ జెప్పఁబడియుండుటచేతను, బిమ్మటఁ జంద్రోదయవర్ణనము గావింపఁబడియుండుటచేతను భారతమునందితరాధారములు లేకుండిన నట్టిరాత్రి కృష్ణపక్ష రాత్రియని పక్షాంతరమున స్ఫురింపవచ్చును. ఇవ్విషయమును గోపాలయ్యరుగారు చర్చించుచు

"There is one other conflicting verse which we shall briefly discuss. On the fourteenth night of the War there was a tremendous battle between the contending parties. It is hinted in the Epic that the Moon rose up on that night after three-fourths part of it had expired. This is certainly a mistake for the New Moon having taken place on the fifth day of the War, the Moon should have disappeared below the western horizon

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

about an hour and half before threefourths of the night were over. On the evening of the fourteenth day of the War Arjuna's vow to kill Jayadradha having been fulfilled, the Kurus burning with revengeful thoughts, continued the strife far into the night. The Epic would have us believe that during the first half of the night a tremendous battle raged in total darkness resulting in the death of Ghatotkacha, that both the armies thereafter lay down to sleep for some time and that on the rise of the Moon at about Three O' clock in the morning, both the sides recommended their fighting. It is more probable that the war continued for as long as the Moon was shining and that the armies rested when the Moon had set. The poet was perhaps led to make this mistake by his anxiety to render the night sufficiently horrible for, Rakshasa heroes to fight with their powers of illusion. For, it must be remembered that the Rakshasa Ghatotkacha on the side of Pandavas and the Rakshasa Alayudha on the Kaurava side are represented as having made the night hideous by their powerful uncanny powers, which could be used effectively in total darkness."$

$ Chronolcgy of Ancient India - by Mr. V. Gopala Aiyer. pp. 101 - 102

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పరస్పరవిరుద్ధమైనశ్లోక మింకొకటిగలదు. దానిని సంక్షేపముగా విమర్శించెదము. ఇరుకక్షులకును బదునాలవ నాఁటిరాత్రి ఘోరయుద్ధము జరగెను. ఆరాత్రి మూఁడు భాగములకాలము గడచినతర్వాత చంద్రోదయమైనట్లు మహాకావ్యము (భారతము)న వర్ణింపఁబడియున్నది. నిశ్చయముగ నిది యొకతప్పు. యుద్ధమారంభమయిన మొదవ నాఁడు అమావాస్యయై యుండుటనుబట్టి యానాఁడు (పదునాలవ దినమున) రాత్రికాలము మూఁడుభాగములు గడచుటకు దాదాపుగంటన్నరకుఁబూర్వమే పశ్చిమదిఙ్మండలమున జంద్రుఁ డస్తమించియుండవలయును. పదునాలవ నాఁటిసాయంత్రము జయద్రథుని సంహరించెదనని శపథమును నర్జునుఁడు నెఱవేర్చియుండుటచేఁ గౌరవులుక్రుద్ధులై కక్షసాధించుటకుఁ బొద్దుపోయినను రాత్రిపూఁటయుద్ధము గావించియుండిరి. ఆరాత్రి ప్రథమభాగమున గాఢాంధకారములో ఘోరయుద్ధము జరగియుండెననియు, నాయుద్ధమున ఘటోత్కచుఁడు వధింపఁబడియెననియుఁ దర్వాత నుభయకక్షులవారును గొంతకాలము నిద్రించుటకై విశ్రాంతిఁ దీసికొనియుండిరనియు, రాత్రి దాదాపు (మూఁడు) 3 గంటలకుఁ జంద్రోదయమైనపిమ్మటఁ దిరిగి యుద్ధమారంభించియుండిరనియు నిమ్మహాకావ్యము మనలను విశ్వసింపవలసినదని యనుచున్నది. చంద్రుని ప్రకాశముండినంతవఱకు యుద్ధము జరగియుండెననియుఁ, జంద్రాస్తమయముతోడ యుద్ధముసేయుట చాలించియుండిరనియుఁ జెప్పిన నెక్కుడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సంభవముగఁ గన్పట్టుచున్నది. రాక్షసులు తమ మాయా బలము నుపయోగించి యుద్ధముసేయుట కారాత్రి నిబిడాంధకారముతోఁ గూడుకొనియున్నటులఁ జూపించుటకై కవి యట్టిలోపమును గావించియుండును. పాండవుల పక్షమున రాక్షసయోధుఁడగు ఘటోత్కచుఁడును గౌరవులపక్షమున రాక్షసయోధుఁడగు అలాయుధుఁడును నంధకారమునమహాత్రిమే విజృంభించు, విచిత్రమైనట్టియు విపరీతమైనట్టియుఁ దమ మాయాశక్తులను బ్రయోగింప నారాత్రినంతయు నంధకారబంధురమై భీకరముగనుండునటులఁ గావించి యుద్ధము చేసియుండిరని చెప్పఁబడినవిషయమును మనము జ్ఞప్తియందుంచుకొనవలయును." *

అని చెప్పియుండెను. దీనింబట్టి కవి పొరపడి చంద్రోదయవర్ణనము గావించియుండెననియు, రాక్షసయోధు లానాఁటిరాత్రి ఘోరయుద్ధము గావించియుండిరనియు, నారాక్షసమాయలచే నాఁటిరాత్రి నిబిడాంధకారముగఁ గావింపఁబడియుండెననియు, వాస్తవమున నయ్యది శుక్లపక్షద్వాదశిరాత్రియేయనియు, కృష్ణపక్షరాత్రికాదనియు, గోపాలయ్యరుగారి యభిప్రాయమైనట్టు స్ఫురించుచున్నది.

ఈ చంద్రోదయ వర్ణనవిధానము మహాభారతము ముద్రణ ప్రతులయందు ద్రోణపర్వము 185 అధ్యాయమునఁ గన్పట్టుచున్నది. ఇందునుగుఱించి విమర్శసలిపిన నారాయణశాస్త్రి గారు

---

* Chronology of Ancient India-pp. 101-102 by Mr. V. Gopal Aiyer.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

“ I consulted four mss of Dronaparva in the Adyar Library and in two of them the whole of the 185th. Adhyaya in which this description of the rise of the Moon, is given in all the printed Editions is not to be found at all, though it must be stated the other two mss do contain the passage. Then on carefully going through the various chapters before and after this, it strikes us that the whole of this Adhyaya is entirely unnecessary and uncalled for, and that it must have been a later interpolation by some other poet who wanted to give a description of the rise of the Moon”§

“ నేను అడయారు పుస్తకభాండాగారమున నుండు ద్రోణపర్వము వ్రాఁతప్రతుల నాల్గింటినిఁ జూచితిని. అందు రెంటియం దీచంద్రోదయవర్ణనము గావింపఁబడి నటుల ముద్రణప్రతులయందుఁ గన్పట్టు 185 అధ్యాయము బొత్తుగనే లేదు. తక్కిన రెండుప్రతులయందుఁగలదు. ఈ అధ్యాయమునకుఁ బూర్వమందును బరమందునుగల యధ్యాయములఁ బెక్కింటిని జాగ్రతగఁ బరిశీలించిచూడ నీ యధ్యాయములోని సంగతులచ్చట చెప్పఁబడుట కేమియుఁ బ్రసక్తి కన్పట్టుటలేదు. కావునఁ జంద్రోదయవర్ణనము గావించు కుతూహలముతో నే కవియో నిటీవలి కాలమున నిఱికించియుండునని తోఁచుచున్నది.”

§ **Age of Sankara, Page 300**

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అని చెప్పియున్నారు. పదునాలవనాఁటిరాత్రి మూఁడుముహూర్తముల కాలముండఁగా యుద్ధము మరలబ్రారంభమయ్యెనని చెప్పుటకుఁ గ్రోడీకరించిన

"శ్లో॥ త్రిభాగమాత్ర శేషాయాం
రాత్ర్యాం యుద్ధమవర్తత
కురూణాం పాండవానాంచ
సంహృష్టానాం విశాంపతే॥"

యను శ్లోకమునందలి 'త్రిభాగమాత్ర శేషాయాం రాత్ర్యాం' అను వాక్యమునకు 'రాత్రి మూఁడుముహూర్తముల (ఆఱు ఘటికల) కాలము నిలిచియుండఁగ' నని నీలకంఠుఁ డర్థమును జెప్పియుండెను. ఇయ్యది ద్రోణపర్వము 185 అధ్యాయములోని ప్రథమశ్లోకమయియున్నది. పదునాలవనాఁటిరాత్రి జరగిన ఘోరయుద్ధమును గుఱించి సంగ్రహముగ ధృతరాష్ట్రునితో సంజయుఁడు చెప్పుసందర్భమున 'మూఁడు భాగముల రాత్రి యింకనుండగనే యుద్ధముజరగియుండెను.' అని చెప్పఁబడినట్లు లగపడుచున్నది. 'త్రిభాగమాత్రశేషాయాం రాత్ర్యాం యుద్ధమవర్తత'అను వాక్యమునకు'రాత్రి మూఁడు భాగములు శేషించియుండఁగనే యుద్ధము జరగెను' అను నర్థమును జెప్పఁదగియుండును గాని నీలకంఠుఁడు చెప్పినటుల 'మూఁడుముహూర్తములకాలము రాత్రి శేషించియుండఁగ'నని యర్థమిచ్చుటలేదు. అట్టు లర్థము చెప్పుటకును నవకాశము గన్పట్టుటలేదు. ఆ శ్లోకమును బరికించిన నందు యుద్ధము తిరిగి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రారంభింపఁబడియుండె ననుభావమిచ్చు పదమే కానిపించుట లేదు. 'త్రిభాగమాత్రశేషాయాం' అను వాక్యమునకు "మూఁడుభాగములు గడచిపోఁగా"నని యర్థము చెప్పుటకును నవకాశము గన్పట్టదు. మూఁడుభాగములరాత్రి మిగిలియుండఁగా ననియే యర్థము చెప్పుకొనవలసియుండును. దీనింబట్టి చూచిన "రాత్రి మూఁడుభాగములకాలము శేషించియుండఁగా ననఁగా రాత్రి యొకభాగముకాలమున యుద్ధముజరగెను." అని భావమిచ్చుచున్నది. రాత్రియొకభాగకాలము షుమారు 7½ (యేడున్నర) ఘటికల కాలమగును. అయ్యది సూర్యాస్తమయమయినపిమ్మట మూఁడు(3)గంటలకాలము అనఁగా రాత్రి షుమారు 8½గంటలకాలమపుడు చంద్రోదయమయినట్లు భావింపవలసియుండును. అట్లుఎంచినచో నాఁడు కృష్ణపక్షచవితి రాత్రి యయియుండినట్లు లగపడును. అయ్యది పదునాలవనాటిరాత్రి యని చెప్పఁబడి యుండుటచే భారతయుద్ధము శుక్లపక్ష పంచమిని ప్రారంభమయినటులఁ జెప్పవలసివచ్చుచున్నది. నీలకంఠుఁడు చెప్పినటుల మూఁడుముహూర్తములకాలము రాత్రి శేషించియుండఁగఁ జంద్రోదయమగుట యసంభవము. ఇయ్యది మార్గశీర్షశుక్ల త్రయోదశి భారతయుద్ధ ప్రారంభదివసమును నీలకంఠుని సిద్ధాంతమును మూలచ్ఛేదము గావించుచున్నది. తన సిద్ధాంతమునకుఁ బ్రతిబంధముగఁ గన్పట్టుటచేఁ 'ద్విభాగశేషరాత్ర్యాం'అను వాక్యమునకు విపరీతార్థములను సృష్టించియుండెను. అనుశాసనపర్వమున

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"శ్లో॥ మాఘోఽయం సమనుప్రాప్తో
మాసః సౌమ్యో యుధిష్ఠిర
త్రిభాగశేషః, పక్షోఽయం
శుక్లో భవితు మర్హతి॥"

అని చెప్పఁబడిన భీష్మవచనమునందలి 'మాఘోఽయంసమనుప్రాప్తో మాసః సౌమ్యో యుధిష్ఠిర త్రిభాగశేషః' అను వాక్యములకు

"సౌమ్యశ్చంద్రః। మాసస్యచతుర్భాగకరణే సార్ధసప్తతిథేరేకైక భాగత్వాత్। అష్టస్యార్ధస్యాఽతి తత్వేన ప్రథమభాగస్యవిద్యమానత్వాత్। త్రిభాగశేషో భవితుమర్హతీత్యర్థః। తేనాఽద్యాష్టమీత్యర్థః॥"

అని నీలకంఠుఁడే వ్యాఖ్యను రచించియుండెను. దీనింబట్టి 'త్రిభాగశేషః' అనఁగా నాలుగుభాగములలో మూఁడుభాగములు శేషించియుండుకాలమని నీలకంఠుఁ డొప్పుకొనుట యథార్థము. అట్టియెడఁ 'ద్విభాగమాత్రశేషాయాం రాత్ర్యాం,' అన రాత్రిభాగమును నాలుగుభాగములుసేసిన మూఁడుభాగములకాలము రాత్రి శేషించియుండెనని చెప్పఁదగియుండునేగాని మూఁడు ముహూర్తములకాలము నిలిచియుండెనని భావించుటకేమాత్ర మవకాశమును గాన్పింపదు.

ఇఁక భీష్మనిర్యాణమునుగుఱించి భారతమునఁ జెప్పఁబడిన విషయములను గమనింతము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుర్యోధనుఁడు హతుఁడైనపిదప నాశౌచమునుగడపి యుద్ధమున నిహతులయిన జ్ఞాతులకును, బంధువులకును, యోధవరులకందఱకును గర్మల నాచరించి యుధిష్ఠిరుఁడు హస్తినాపురమునకేఁగి పట్టాభిషిక్తుఁడయ్యెను. తర్వాత సోదరయుతముగ యుధిష్ఠిరుఁడు శ్రీకృష్ణభగవానుని తోడ్కొని శరతల్పశయనుఁడై యున్న భీష్మునిపాలికిం జనియెను. అట్టియెడ శ్రీకృష్ణభగవానుఁడు భీష్మునిఁజూచి

" శ్లో॥ పంచాశతం షట్చకురు ప్రవీర
శేషం దినానాంతవ జీవితస్య ।
తతశ్శుభే కర్మఫలోదయేత్వం
సమేష్యసే భీష్మ విముచ్య దేహమ్॥
ఏతేహి దేవావసవో విమానా
న్యాస్థాయ సర్వేజ్వలితాగ్నికల్పాః ।
అంతర్హితాస్త్వాం ప్రతిపాలయంతీ
కాష్ఠాం ప్రపద్యంత ముదక్పతంగమ్ ॥
వ్యావర్తమానే భగవత్యుదీచీం
సూర్యే జగత్కాల వశంప్రపన్నే ।
గంతాసిలోకాన్ పురుషప్రవీర
నావర్తతేయా నుపలభ్యవిద్వాన్॥[1]

అని చెప్పియుండెను. ఈవాక్యములనుబట్టి

---

[1] శాంతిపర్వము ౫౧ అధ్యా, ౧౪-౧౬ శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"పంచాశతం షట్చకురు ప్రవీర
శేషం దినానాంతవ జీవితస్య"

అని శ్రీకృష్ణుఁడు భీష్మని సంబోధించి చెప్పినట్లు లగపడు చున్నది. ఆవాక్యమునకు, "ఓ కురుప్రవీరుఁడా! నీజీవితమింకను నేఁబదియాఱు (56)దినములు నిలిచియున్న"దని భావమైనటుల సూచించుచున్నది. ఈవాక్యమునకు నీలకంఠుఁడు

"పంచాశతమితి పంచాశతం షట్చేతితవ జీవితసంబంధినాం దినానాం శేషం—పంచషట్చపంచవారమావర్తితాః షడితిరిత్యా త్రింశదితిజ్ఞేయం - తావదేవ అశతం శతావధి - యద్దినానాం శతేన కర్తుం శక్యం తత్త్రిం శతాపికర్తుం శక్య మిత్యర్థః॥ శ్లో॥ అష్ట పంచాశతం రాత్ర్యః శయనస్యాద్యమేగతా ఇతి భీష్మోవక్ష్యతి - తత త్రింశద్రాత్రయః పరం శిష్టాః అష్టా వింశతిరితః పూర్వం వ్యతీతా ఇతిజ్ఞేయం - తదాహి - భీష్మస్య శరతల్ప శయనానంతరం అష్టాదినాని యుద్ధం - తతోదుర్యోధనాశౌచం యుయుత్స్యోః షోడశ దినాని—తేనసహపురం ప్రవిశతాం పాండవానామపితావంతిదినాని- పంచవింశే సర్వేషాం శ్రార్ధదానం—షడ్వింశే పురప్రవేశః—సప్తవింశే రాజ్యాభిషేకః—అష్టావింశే ప్రకృతిసాంత్వనం ఆభ్యుదయికం దానం చ—ఏకోనత్రింశే భీష్మం ప్రత్యాగమనం—తద్దినమారభ్యత్రింశద్దినాని శిష్టానీతిజ్ఞేయం॥ ౧౭॥

అని వ్యాఖను రచియించియుండెను.

నీలకంఠుఁడు 'మఘావిషయగతసోమ' * యన్ను శ్లోకమునకు వ్యాఖ్యను రచించుసమయమునఁ దానుగావింపఁదలచిన

---

* భీష్మపర్వము. 18 అధ్యా. 2 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సిద్ధాంతమున కనుగుణ్యముగ నాశ్లోకమున కపార్థములఁగల్పించి యెంతఁ దలక్రిందులయినను భీష్ముఁడు యుద్ధభూమియందుఁ గూలినపిమ్మట యేఁబదియెనిమిది (౫౮) రాత్రులు జీవించి యుండి జీవములఁబాసినట్లు లిప్పుడొప్పుకొనక తప్పినదిగాదు. ఈ శ్లోకమునకు నీలకంఠుఁడు చెప్పిన వ్యాఖ్యయే వెనుకభీష్మ పర్వమునఁజెప్పినయర్థ మపార్థమని స్థిరపఱచుచున్నది. అట్టి యపార్థముల నాధారముగాఁగొని భారతయుద్ధము మార్గశీర్ష శుక్లత్రయోదశీ మఖానక్షత్రమునఁ బ్రారంభమయ్యెనని కావించిన సిద్ధాంతము మూలచ్ఛేదముఁ గావింపఁబడుచున్నది. ఈశ్లోకమునుబట్టి భీష్మునిజీవితకాల మప్పటికింకను ముప్పదిదినములని కావించిన సిద్ధాంతమే సరియైనదని చెప్పఁదగియున్నది. నీలకంఠుని వ్యాఖ్యనుబట్టి 'పంచాశతంషట్చ' యను వాక్యమును 'పంచాహతంషట్చ,' యనియే భావించి వ్యాఖ్యను రచించినట్లు లగపడెడిని. 'పంచాశతంషట్చ' యను వాక్యమునందలి 'శ' కారము 'హ' కారమునకు మారు లేఖకప్రమాదజనితమయి యుండునట్లు లగపడుచున్నది. అటులేని నవ్వాక్యమునకు ముప్పదిదినములనియే భావము సిద్ధము. నీలకంఠుఁడు వ్యాఖ్యయందు విపులముగఁ గనంబఱచినట్లు భీష్మపతనమునకుఁ దర్వాత నిఱువదితొమ్మిదవ దినమున శ్రీకృష్ణభగవానుఁడు భీష్మునొద్దకుంజని యావాక్యమును జెప్పియుండెను. ఆవాక్యమునకు ననఁగాఁ 'బంచాశతంషట్చ' యను వాక్యమున కేఁబదియాఱుదినములింకను జీవితకాలమని చెప్పియుండినట్టులెంచిన భీష్ముఁడు యుద్ధభూమి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యందుఁ బడినతర్వాత 85 (29 + 56) దినములకు నిర్యాణము జెందినటులఁ జెప్పవలసివచ్చుచున్నది. ఇయ్యది భీష్మవాక్యము నకు విరుద్ధముగనుండుటయేగాక భీష్ముఁడు ఫాల్గుణమాసములో మరణించినట్లు లగపడుటయు, భారతమునం దీవిషయమును గుఱించి చెప్పినయంశములన్నిటికిని విరుద్ధమగుచున్నది. కావున 'పంచాశతంషట్చ' అను వాక్యమునందలి 'శ' కారము 'హ' కారమునకుమారు లేఖకప్రమాదజనితమనియు 'పంచాహతం షట్చ' యను నదియే సరియైనరూపమనియు స్పష్టముగఁ జెప్పఁ దగియున్నది. భీష్ముఁడు శరతల్పగతుఁడైన యనంతర మిఱువదితొమ్మిదవ (29) దినమున శ్రీకృష్ణభగవానుఁడు భీష్ముని జీవితకాలశేషమింకను ముప్పది (30) దినములని చెప్పియుండుటచే భీష్ముఁడు యుద్ధభూమియం దర్జుననిచేఁ గూల్పఁబడిన పిమ్మట నేఁబదితొమ్మిదవ (59) దినమునఁ బ్రాణముల బాసినట్లు స్పష్టమగుచున్నది. ఇయ్యది భీష్ముఁడు ప్రాణములబాయుటకుఁ బూర్వము

"శ్లో॥ అష్టపంచాశతంరాత్ర్యం
శయానస్యాఽద్య మేగతాః
శరేషునిసితాగ్రేషు
యథావర్షశతంతథా॥

మాఘోఽయం సమనుప్రాప్తో
మాసః సౌమ్యోయుధిష్ఠిర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

త్రిభాగశేషః; పక్షోయం
శుక్లో, భవితుమర్హతి॥"*

అని చెప్పినవాక్యములకును సరిపోవుచున్నవి. ఉత్తరాయన మారంభమగుటయెఱింగి యుధిష్ఠిరాదులు భీష్మునికడకేగిన సమయమున భీష్ముఁడావాక్యములు యుధిష్ఠిరునితోఁబల్కియుండెను. ఈవాక్యములనుబట్టి భీష్ముఁడు యుద్ధభూమియందుఁ బడిపోయినపిమ్మట నేబదియెనిమిది (58) రాత్రులు శరతల్పగతుఁడై యుండి యేఁబదితొమ్మిదవ (59) దినమునఁ బ్రాణములఁ బాసినట్లునుఁ అయ్యది మాఘశుక్ల యష్టమినాఁటి మధ్యాహ్నకాలమయినట్లును దెలియుచున్నది. ఇఁటఁ 'త్రిభాగశేషః' యను వాక్యమునకు మాసములో మూఁడుభాగములు నిలిచియుండెనని వ్యాఖ్యాతయగు నీలకంఠుఁడే చెప్పియుండెను. మాఘమాసములో నొకభాగ మనఁగా (7½) ఏఁడున్నరతిథుల కాలము గడచియుండెను. అయ్యది యష్టమి యగుచున్నది. సప్తమి దినముననే యుత్తరాయన మారంభమయియుండెనని యు మఱునాఁడగు అష్టమి దినమున భీష్మనిర్యాణము జరగియుండెననియుఁ దెలియుచున్నది. ఇదియునుంగాక భీష్ముఁడు శరతల్పగతుఁడై యేయోగసాధనమున నంతకాల ముండెనని జనమేజయుఁడు ప్రశ్నింప

"శ్లో॥ శృణుష్వావహితో రాజన్
శుచిర్భూత్వా సమాహితః।

---

*అనుశాసనికపర్వము 167 అధ్యా. 27-28శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భీష్మస్య కురు శార్దూల
దేహోత్సర్గం మహాత్మనః ॥ ౨

ప్రవృత్తమాత్రేత్వయన
ముత్తరేణ దివాకరే
శుక్ల పక్షస్యచాఽష్టమ్యాం
మాఘమాసస్య పార్థివ ॥ 3

ప్రజాపత్యేచ నక్షత్రే
మధ్యం ప్రాప్తోదివాకరే॥
సమావేశ యదాత్మాన
మాత్మన్యేవ సమాహితః ॥” * ౪

అని వైశంపాయనుఁడు చెప్పినవాక్యములకును సరిపోవుచున్నది. ముద్రణ ప్రతులయందును కొన్ని వ్రాఁత ప్రతులయందును మూఁడవ శ్లోక ముత్తరార్థమును నాలవశ్లోకము పూర్వార్థమును వదలివేయబడియున్నవి. కాని కొన్ని ప్రాచీన వ్రాఁత ప్రతులయం దాశ్లోకములు సంపూర్ణముగనే గాన్పించుచున్నవి.

వైశంపాయనుని వాక్యములనుబట్టి భీష్మనిర్యాణము మాఘశుక్ల యష్టమినాఁటి మధ్యాహ్నము ప్రజాపతి యధిపతిగ నుండు నక్షత్రమునందనఁగా రోహిణీనక్షత్రమున జరగియుండి నటులఁ దెలియుచున్నది. భీష్మనిర్యాణము భారతయుద్ధ మారంభమయిన పదియవనాఁటికిఁ దర్వాత నేఁబదితొమ్మిదవదినమున ననఁగా భారతయుద్ధ మారంభమయిన అఱువదియెనిమిది (68)

* శాంతిపర్వము 47 అధ్యా. 2-4 శ్లో.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దినములకు జరగియుండినటులఁ దేలుచున్నది. అయ్యది మాఖ శుక్లయష్టమినాఁటి మధ్యాహ్నము రోహిణీనక్షత్రమయి యుండినటులఁ దెలియుచున్నది. దీనింబట్టి భారతయుద్ధము కార్తీక మాస కృష్ణపక్షఅమావాస్యనాఁడు జ్యేష్ఠానక్షత్రమున ప్రారంభ మయియుండెననియు ధృవపడుచున్నది. మఱియు భారతమునఁ జెప్పబడిన యితరవిషయము లన్నియుంగూడ సరిపోవుచున్నవి. అదియునుంగాక మాఖశుక్లయష్టమి భీష్మాష్టమియనియు, మాఖ శుక్లసప్తమి రథసప్తమియనియుఁ గలియుగమునఁ బ్రథమము నుండియు హైందవులు సంప్రదాయముగ నేఁటివఱకును జెప్పు కొనుచు నాయా తిథులు పర్వతిథులుగ నెన్ను చుండువిష యముగూడ నద్దాని యాథార్థ్యమును ధృవపఱుచుచున్నది. కాని యే వత్సర మాఖమాసమున భీష్మనిర్యాణము జరగి యుండినది మనము తెలిసికొనినంగాని భారతయుద్ధ కాలనిర్ణ యముగావించుట కయ్యది తోడ్పడఁజాలదు. భారతయుద్ధ కాలమును భీష్మనిర్యాణమును నొకేసంవత్సరమున జరగి యుండెనని స్పష్టముగఁ దెలియుచున్నది. భీష్ముఁ డుత్తరాయనము ప్రవేశమైనపిమ్మటనే జీవయాత్రఁ జాలించెను. భీష్మనిర్యా ణమునకుఁ దొలిదినమునందనగా మాఖశుక్ల సప్తమిదినమున నుత్తరాయన మారంభ మయినటులఁ గన్పట్టుచున్నది

భీష్ముఁడు మాఖశుక్లయష్టమినాఁటి మధ్యాహ్నమున రోహిణీనక్షత్రమున నిర్యాణముఁ జెందెనని తెలిసికొనియుంటిమి. మధ్యాహ్నమనుటచేఁ బదునైదు (15) ఘటికల కాలమయి యుండును. అపుడు రోహిణీనక్షత్రమనుటచేఁ జంద్రుఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రోహిణీనక్షత్రమునం దుండెనని తెలియుచున్నది. జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంతవేత్తలు గణితమువేసి యా దినమున రోహిణీనక్షత్రము ముప్పదిరెండు (32) ఘటికలుమాత్రమేయుండెనని చెప్పియుండిరనియు, గడచిన కాళయుక్తి సంవత్సరపంచాంగమును గ్రహగతులను గమనించిన భారతయుద్ధకాలమునఁ జెప్పఁబడిన తిధులకును నక్షత్రములకునుసరిపోవుచుండెననియు, నాపంచాంగమునఁ జెప్పఁబడిన తిథి, నక్షత్రప్రమాణములనుబట్టియు భీష్మనిర్యాణము జరగిన మాఖశుక్ల యష్టమిదినమున ముప్పదిరెండు(32) గడియలకుమించి రోహిణీనక్షత్ర ముండఁజాలదనియు శ్రీనారాయణశాస్త్రిగారు చెప్పియుండిరి. †

అష్టమిదినమున పగలు 15 గడియలకాలమప్పుడు భీష్మనిర్యాణము జరగెనని చెప్పఁబడియుండుటచే నాఁడు భీష్మనిర్యాణమునకుఁబిదప నింకను రోహిణీనక్షత్రము 17గడియలు జరుగవలసియుండెను. దీనింబట్టి భీష్మనిర్యాణకాలమునకుఁ జంద్రుఁడు రోహిణీనక్షత్ర తృతీయపాదమునుగడచి చతుర్థపాదమును బ్రవేశించుట కింకను రెండుగడియల కాలవ్యవధి యుండెను. తృతీయపాదమున పదమూఁడు (13) గడియలులేక 13/15 భాగము గడచియుండెను. రోహిణీనక్షత్రము తృతీయపాదము జ్యోతిశ్చక్రమున 46 భాగల 40 కళల (46 డిగ్రీల 40 మినిట్లు) యందారంభమగుచున్నది. ఒక్కొకనక్షత్రపాదము 3 భాగల

† Age of Sankara part I- Appendix II- pp. 331-332.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

20 కలల (3 డిగ్రీల 20 మినిట్లు) పరిమితియైయుండెను. కావున భీష్మనిర్యాణకాలమునఁ జంద్రుఁడు జ్యోతిశ్చక్రమున $(46^\circ\text{–}40') + 13/15\ (3^\circ\text{–}20') = (46^\circ\text{–}40') + (2^\circ\text{-}53'\text{-}20'')$ $= 49^\circ\text{–}33'\text{–}20''$ (49 డిగ్రీల 33 మినిట్లు 20 శెకండ్లు) యందుండియుండినటులఁ దెలియుచున్నది.

భీష్మ నిర్యాణకాలమునకు మాఘమాసమున యేఁడున్నర ($7\frac{1}{2}$) తిథులకాలము గడచియుండెను. ఇయ్యది చంద్రునకును సూర్యునకునుగల దూరమును దెలియఁజేయును. చంద్రగతినిబట్టి యొక్కొక్క తిథికాలము జ్యోతిశ్చక్రమునఁ బన్నెండు (12) డిగ్రీల పరిమితియైయుండెను. కావున $7\frac{1}{2}$ తిథుల కాలము $12 \times 7\frac{1}{2} = 90$ డిగ్రీల పరిమితియై యుండెను. దీనింబట్టి సూర్యునకును జంద్రునకును గలదూరము 90 డిగ్రీల పరిమితియై యుండెనని తెలియుచున్నది. జ్యోతిశ్చక్రమునఁ జంద్రుడు 49 డిగ్రీల 33 మినిట్లు 20 శెకండ్ల నందుండెనని తెలిసికొనియుంటిమి. కావున భీష్మనిర్యాణకాలమున సూర్యుఁడు జ్యోతిశ్చక్రమున $(49^\circ\text{–}33'\text{–}20'')\text{–}(90^\circ\text{–}0'\text{–}0'') = 319^\circ\text{–}33'\text{–}20''$ నందుండినటు లగపడుచున్నది. అయ్యది శతభిషా నక్షత్ర చతుర్థపాదమునందయి యుండెను. 320 డిగ్రీలతో శతభిషానక్షత్రము చతుర్థపాద మంతమగును. ఉత్తరాయనము రథసప్తమినాఁడు ప్రారభమయియుండెను. ఉత్తరాయనము ప్రవేశమయినపిదప $1\frac{1}{2}$ (ఒకటిన్నర) తిథికాలమునకు భీష్మనిర్యాణము జరగియుండెను. అక్కారణమున $1\frac{1}{2}$ తిథికాలము సూర్యునకు $1\frac{1}{2}$ డిగ్రి పరిమితి యగుచున్నది. కావున భీష్మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిర్యాణకాలమున జ్యోతిశ్చక్రిమున $318^\circ - 3' - 20''$ $\{(319^\circ - 33' - 20'') - (1^\circ - 30' - 0'')\}$ నందు లేక శతభిషా నక్షత్రము చతుర్థపాదమునందు సూర్యుఁ డుండఁగ నుత్తరాయన మారంభమయి యుండెనని తెలియుచున్నది. మహాభారత యుద్ధమారంభమయిన తరువాత 68 దినములకు భీష్మ నిర్యాణము జరగియుండుటచే మహాభారతయుద్ధకాలమునం దుత్తరాయనము శతభిషానక్షత్ర చతుర్థపాదమున జ్యోతిశ్చక్రమున 318 డిగ్రీల 3 మినిట్ల 20 శెకండ్లయందు సూర్యుఁ డుండఁగఁ బ్రారంభమయియుండెనని తెలియుచున్నది.

ప్రకృతకాలమునఁ గ్రీ. శ. 1930 సంవత్సరమునం దుత్తరాయనము మూలానక్షత్ర తృతీయపాదమునందనఁగా జ్యోతిశ్చక్రిమున 247 డిగ్రీల 18 మినిట్లయందు సూర్యుఁడుండఁగఁ బ్రారంభమగుచున్నది. మహాభారత యుద్ధకాలమునం దుత్తరాయన ప్రారంభకాలమునకును బ్రకృతకాలమునం దుత్తరాయన ప్రారంభకాలమునకును $70^\circ - 45' - 20''$ $\{(318^\circ - 3' - 20'') - (247^\circ - 18' - 0'')\}$ డెబ్బదిడిగ్రీల నలుబదియైదుమినిట్ల యిరువది శెకండ్లకాలవ్యత్యాసము గన్పట్టుచున్నది. ఈ కాలవ్యత్యాసము అయనచలనము (Precession of the Eqninoxes)ను బట్టి కలుగుచున్నది. అయనచలనమునుబట్టి యొక్కొకవత్సరమునకు $50 . 26''$ (50 . 26 శకండ్లు) పరిమితి వ్యత్యాసము కలుగునని నవీనజ్యోతిశ్శాస్త్రవేత్తలు (Astronomers) చెప్పియుండిరి. కావున దీనింబట్టి భారతయుద్ధకాలమునం దుత్తరా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యన ప్రారంభకాలమునకును బ్రకృతకాలమునం దుత్తరాయన ప్రారంభకాలమునకునుగల కాలవ్యవధిని కనుగొందము.

50.26 శెకండ్ల వ్యత్యాసముండిన కాలవ్యవధి యొక సంవత్సరమయిన 70 డిగ్రీల 45మినిట్లు 20 శెకండ్లు లేక 254720 శెకండ్ల వ్యత్యాసముండిన కాలవ్యవధి 254720 ÷ 5026 = $5068\frac{2320}{5026}$ లేక 5069 సంవత్సరము లగుచున్నది.

మహాభారత యుద్ధకాలమునకును బ్రకృతకాలమగు క్రీ. శ. 1930 సంవత్సరమునకుఁగల కాలవ్యవధి 5069 సంవత్సరములుగఁ దేలుచున్నది. కావున మహాభారతయుద్ధ కాలము క్రీ. పూ. 3139 (5069–1930) సంవత్సర మయియున్నది.

మహాభారతయుద్ధానంతరము 37 సంవత్సరములకుఁ గలియుగము ప్రవేశమైయుండినటులఁ జెప్పఁబడి యుండుటచేఁ గలియుగ ప్రవేశకాలము క్రీ. పూ. 3102 (3139–37) సంవత్సరమైయుండెనని స్పష్టముగఁ జెప్పనొప్పుచున్నది.

శ్రీకృష్ణనిర్యాణమును గలియుగ ప్రవేశమును బరీక్షిత్తు పట్టాభిషేకము నొకే వత్సరమున జరగియుండినటులఁ జెప్పఁబడియుండుటచే శ్రీకృష్ణనిర్యాణమును, బరీక్షిత్తు పట్టాభిషేకమును గీ్రి. పూ. 3102 సంవత్సరమున జరగియుండెనని స్పష్టముగఁ జెప్పఁదగియున్నది.

మఱియుఁ గలియుగము ప్రారంభమయిన యనంతరము 25 సంవత్సరములు గడచినపిమ్మట యుధిష్ఠిర స్వర్గారోహణమును, యుధిష్ఠిరజ్ఞాపకార్థము లౌకికాబ్ద (Laukika Era)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిర్మాణమును జరగియుండెనని చెప్పఁబడియుండుటచే నయ్యవి క్రీ. పూ. 3077—76 సంవత్సరమున జరగియుండెననియు స్పష్ట మగుచున్నది.

ఇదివఱలో నితరాధారములచేఁ గనుఁగొనిన కాలనిర్ణయములన్నియు నిటుల భారతమునఁ జెప్పఁబడిన కాలనిర్ణయములతో నన్నివిధముల సరిపోవుచున్నవి.

మహాభారతయుద్ధము కురుపాండవులకుఁ గురుక్షేత్రమున జరగినదనుట నిర్వివాదాంశము. మహాభారత యుద్ధకాలమున నాంధ్రదేశ మొకప్రత్యేకపు దేశముగను, నాంధ్రులొకప్రత్యేక పరిపాలకపుఁ దెగవారుగను బేర్కొనఁబడి యుండెను. మహాభారతయుద్ధము క్రీ. పూ. 3139 సంవత్సరమున జరగియుండెనని తెలిసికొనియుంటిమి. కావున క్రీ. పూ. 3140 సంవత్సరమునకుఁ బూర్వమునుండియు భరతఖండమున నాంధ్రదేశ మొక ప్రత్యేకరాజ్యముగ నుండెననియు, నాంధ్రులొక ప్రత్యేక పరిపాలకపుఁ దెగవారుగనుండి ప్రఖ్యాతి వడసియుండిరనియు స్పష్టముగఁ జెప్పనొప్పుచున్నది.

——:o:——

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సవరణపట్టిక.

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
9	18	th	the
13	7	ఆక్యసునది	ఆక్ససునది
20	17	tongue	longue
	23	relie	relic
24	5	ఖండమునఁజుట్టి	ఖండమునఁబుట్టి
	12	యిరేనియన్	ఐరేనియన్
28	19	సిద్ధాతముల	సిద్ధాంతముల
	22	స్మృతె	స్మృత్యై
29	1	నతిరయోక్తులుగఁ	నతిశయోక్తులుగఁ
	23	తమ తమ	తమ మత
31	2	త్రోసిరాజని.	త్రోసిరాజనిరి.
35	4	ఐరాపాఖండ	ఐరోపాఖండ
36	2	Crade	Cradle
41	21	నలవఱచుకొన్నదియు	నలవఱచుకొన్నట్టియు
42	23-24	pastor-nal	pastoral
48	9	వింధావళి	వింధ్యావళి
	21	(Prof. dana)	(Prof. Dana)
68	7	జాబుదేశముపు	జాబుదేశపు
69	16	"ప్రలాస"	"పలాస"
70	19	బాక్ట్రీయాదేశరాజువంశా	బాక్ట్రియాదేశ రాజవంశా
80	7	దానభాషను	దన భాషను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

103	2	హెందవుల	హైందవుల
111	11	వాదము	పాదము
	17	లొక్కక్కటి	లొక్కొక్కటి
	17	యొక్కక కల్పముగఁ	యొక్కొక కల్పముగఁ
114	12	మానియల్	మానియర్
122	7	వరాణాం	వర్షాణాం
	14	సహస్త్రీం	సహస్రం
129	16	ameals	annals
134	6	శతాబ్ధాంతమం	శతాబ్దాంతమం.
149	27	was	were
158	8	పశంసయని	ప్రశంసయని
160	17	యుధిషిరుని	యుధిష్ఠిరుని
163	4	జెప్పనపుడు	జెప్పునపుడు
165	11	నృషకాలము, శకభూషకాలము,	నృపకాలము, శకభూపకాలము,
166	5	గలియుగప్రవేకాలము	గలియుగప్రవేశకాలము
180	20	నక్షత్రపుల	క్షత్రపుల
202	13	పాద్గేశము	ప్రాగ్దేశము
207	17	షిరుఁడు	ష్ఠిరుఁడు
	17	యుధిషిరుని	యుధిష్ఠిరుని
	23	శోకము	శ్లోకము
208	5	సమ్వయము	సమన్వయము
	14	శకాలము	శకకాలము
225	4	హర్షవర్ధశీలాదిత్యు	హర్షవర్ధనశిలాదిత్యు
228	1	శకనృపసవయే	శకనృపసమయే
234	5	పాఠాంతముతో	పాఠాంతరముతో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

240	16	(360×60)	(60×60)
252	5	శ్రీవిష్టాడా	శ్రవిష్ఠాడా
266	2	వత్సరమయిచో	వత్సరమగుచో
271	22	యొకడిగ్రీల	యొకడిగ్రి
272	14	160×72	160×24
274	13	చెప్పుసందర్భ	చెప్పుసందర్భౌ
277	6	నులుఁబడి	నలుఁబడి
296	3	యుధిషిరుని	యుధిష్ఠిరుని
300	6	ఖర్మలకు	కర్మలకు
318	19	యుధిష్ఠిని	యుధిష్ఠిరుని
321	20	సస్త	సప్త
329	1	కౌరాసస్తకం	తారాసప్తకం
	6	వసిషా	వసిష్ఠా
353	7	యుధిషిరుని	యుధిష్ఠిరుని
	12	యుధిషిర	యుధిష్ఠిర
362	10	సహామాత్సో	సహామాత్యో
364	14	మాఘమాశో	మాఘమాసో
365	24	యుద్ద	యుద్ధ
373	5	her	here
383	3	మృరశీర్షా	మృగశీర్షా
	11	స్యోమ	స్సోవ
	13	స్యోమ	స్సోమ
388	18	సిరాజతే	సరాజతే
391	9	పతితులు	పతితలు
411	19	వర్ణత	వర్తత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పేజీ	పంక్తి	తప్పు	ఒప్పు
iii	10	శుధీభాస్వంతునిన్	సుధీభాస్వంతునిన్
iv	5	ఎవ్వానిజనకుండ హీన తేజశ్శాలి	ఎవ్వానిజనకుం డహీన తేజశ్శాలి
viii	4	రూపటినామ రూప	రూపటి నామరూప
xiv	18	పాచ్చాత్య	పాశ్చాత్య
xxii	6	గలిగియుండనట్టులఁ బరిశీలింపకను	గలిగియుండ, నట్టులఁబరిశీలింపకను.
xxiii	8	దాడివెడలి	దాడివెడల
xxv	17	మాతృదేవతయొక్క	మాతృదేశముయొక్క

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamwadi Math, VARANASI.
Acc. No. 7484
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri